# THEORY OF ECONOMICS DEVELOPMENT AND PLANNING
# (DEC21)
# (MA - ECONOMICS)

## ACHARYA NAGARJUNA UNIVERSITY

### CENTRE FOR DISTANCE EDUCATION

NAGARJUNA NAGAR,

GUNTUR

ANDHRA PRADESH

13. Explain Rostowís take-off stage.
రోస్టో ప్రతిపాదించిన ప్లవన దశను వివరింపుము.

14. What are the features of Balanced growth ?
సంతులిత వృద్ధి యొక్క లక్షణాలు ఏవి.

15. Discuss the inter - sectoral resource allocations in India.
భారతదేశములో అంతర్ రంగాల వనరుల కేటాయింపులను గురించి చర్చింపుము.

16. Distinguish between capitalistic and socialistic economies.
పెట్టుబడిదారీ మరియు సామ్యవాద ఆర్థిక వ్యవస్థలను విభేదించుము.

17. Write a brief note on price mechanism in India.
భారతదేశములో ధర యంత్రాంగముపై ఒక సంక్షిప్త వ్యాఖ్య వ్రాయుము.

18. Discuss the functioning of perspective planning in India.
భారతదేశములో దీర్ఘకాలిక ప్రణాళిక పనితీరును చర్చింపుము.

## Section C - (3x15=45 marks)

Answer any THREE questions.
The answers should be in full length essay type.

19. Elucidate the problems of growth of developing economies.
అభివృద్ధి చెందుచున్న ఆర్థిక వ్యవస్థల వృద్ధికి సంబంధించిన సమస్యలను విశదీకరించుము.

20. Critically analyse Kaldorís growth model.
కాల్డార్ ప్రతిపాదించిన వృద్ధి నమూనాను విమర్శనాత్మకంగా విశ్లేషింపుము.

21. Assess the relevance of Leibensteins critical Minimum Effort Thesis to the problems of Developing countries.
అభివృద్ధి చెందుచున్న దేశాల సమస్యలకు లైబెన్స్టీన్ ప్రతిపాదించిన క్లిష్ట కనీస కృషి సిద్ధాంతము యొక్క ఔచిత్యాన్ని మదింపు చేయుము.

22. Critically examine Hirschmanís unbalanced growth strategy.
హర్ష్‌మన్ ప్రతిపాదించిన అసంతులిత వృద్ధి వ్యూహాన్ని విమర్శనాత్మకంగా పరిశీలింపుము.

23. Discuss the suitable choice of techniques to solve the problems of unemployment and poverty in India.
భారతదేశములో నిరుద్యోగిత మరియు పేదరికము సమస్యలను పరిష్కరించుటకు తగిన సాంకేతిక పరిజ్ఞాన ఎంపికను చర్చింపుము.

24. Evaluate Mahalanobis four sector planning model.
మహలనోబిస్ నాలుగు రంగాల ప్రణాళికా నమూనాను మదింపు చేయుము.

# విషయ సూచిక


| | | |
|---|---|---|
| 1. | ఆర్థికాభివృద్ధి - అర్థం, మాపనం | 1.1 - 1.13 |
| 2.ఎ. | అభివృద్ధి చెందుతున్న దేశాల లక్షణాలు | 2ఎ.1-2ఎ.14 |
| 2.బి. | అభివృద్ధి ఎందుతున్న దేశాల మధ్య వైవిధ్యం | 2బి.1 - 2బి.5 |
| 3. | **హేరడ్ - డోమర్ వృద్ధి నమూనా** | **3.1 - 3.7** |
| 4. | **సాంప్రదాయ వృద్ధి నమూనా** | **4.1 - 4.7** |
| 5. | రోస్టో ఆర్థిక వృద్ధి దశలు | 5.1 - 5.7 |
| 5.1 | నవ్య సంప్రదాయ ఆర్థిక వేత్తల వృద్ధి నమూనా | 5.1.1 - 5.1.8 |
| 6.1. | **సాంకేతిక ద్వైత సిద్ధాంతం** | **6.1.1 - 6.1.6** |
| 6.2 | **లూయిస్ ద్వంద్వ రంగ నమూనా** | **6.2.1 - 6.2.9** |
| 6.3 | **హార్వే లెబిన్ స్టీన్ - కనీస పరిష్కార కృషి సిద్ధాంతం** | **6.3.1 - 6.1.13** |
| 6.4 | **నెల్సన్ తక్కువ స్థాయి సమతౌల్య స్థంభన సిద్ధాంతం** | **6.4.1 - 6.4.6** |
| 7. | సంతులిత, అసంతులిత సిద్ధాంతాలు | 7.1 - 7.12 |
| 8.1 | **బిగ్ - పుష్ సిద్ధాంతము (లేదా) రోసెన్ స్టీన్ రొడాన్ భారీ ప్రయత్న సిద్ధాంతము** | **8.1.1 - 8.1.8** |
| 8.2 | **విస్తరణ మరియు బ్యాక్ వాష్ ఫలితముల సిద్ధాంతం** | **8.2.1 - 8.2.6** |
| 9. | ఉత్పత్తి పద్ధతుల ఎంపిక | 9.1 - 9.15 |
| 10. | పెట్టుబడి సూత్రాలు | 10.1 - 10.13 |
| 11. | ప్రణాళిక ఆవశ్యకత - ప్రణాళికల రకాలు | 11.1 - 11.16 |
| 12. | ప్రణాళిక మరియు ప్రభుత్వ రంగ సంస్థల పాత్ర | 11.1 - 11.6 |
| 13. | ప్రణాళిక-ధర నిర్ణయ విధానం | 13.1 - 13.38 |
| 14. | దీర్ఘకాలిక ప్రణాళిక | 14.1 - 14.3 |
| 15. | **భారత పంచవర్ష ప్రణాళికలో వృద్ధి (ప్రణాళిక) నమూనాలు** | **15.1 - 15.19** |

పాఠం - 1

# ఆర్థికాభివృద్ధి - అర్థం, మాపనం

# Meaning & Measurement of Economic Development

## 1.0 లక్ష్యం :

ఈ పాఠ్యాంశాన్ని చదివిన తర్వాత ఈ క్రింది అంశాలను తెలుసుకోగలరు.

☆ ఆర్థికాభివృద్ధి అంటే అర్థం

☆ ఆర్థికాభివృద్ధి నిర్వచనాలు

☆ ఆర్థికవృద్ధికి అర్థం

☆ ఆర్థికాభివృద్ధికి, ఆర్థిక వృద్ధికి గల తేడాలు

☆ ఆర్థికాభివృద్ధి మాపనంకు ఉన్న సూచీలు, వాటి నిర్మాణం, పరిమితులు

## విషయసూచిక :


1.1 పరిచయం

1.2 ఆర్థికాభివృద్ధి అర్థం

1.3 నిర్వచనాలు

1.4 వృద్ధికి, ఆర్థికాభివృద్ధికి గల తేడాలు

1.5 ఆర్థికాభివృద్ధి మాపనం

1.6 జాతీయాదాయ సూచిక

1.7 వాస్తవిక తలసరి ఆదాయ కొలమానం

1.8 ఆదాయ సూచీల పరిమితులు

1.9 కొత్త కొలమానాలు

1.10 సామాజిక మిశ్రమ అభివృద్ధి సూచీ

1.11 ఆడల్మన్, మోరిస్ అధ్యయనం - పరిగణనలోకి తీసుకొన్న చలంకాల వివరాలు

1.12 భౌతిక జీవన ప్రమాణ సూచీ నిర్మాణం

1.13 తలసరి ఆదాయం, భౌతిక జీవన ప్రమాణాల మధ్య సహ సంబంధం

1.14 మానవ అభివృద్ధి సూచీ నిర్మాణం

1.15 2003 మానవ అభివృద్ధి నివేదిక ఆధారంగా, 15 దేశాల అభివృద్ధి విశ్లేషణ మానవ అభివృద్ధి సూచీ, మానవ పేదరిక సూచీ-1, మానవ పేదరిక సూచీ-2, లింగాభివృద్ధి సూచీ, లింగ సాధికార సూచీల నిర్మాణం - అనుబంధంలో

1.16 ముగింపు

1.17 స్వయం సమీక్షా ప్రశ్నలు

1.18 చదువదగిన గ్రంథాలు

## 1.1 పరిచయం

ఆర్థికాభివృద్ధి (Economic Development), ఆర్థికవృద్ధి (Economic Growth), ఆర్థిక సంక్షేమం (Economic Welfare) వంటి పదాలను ఒకదానికొకటి పర్యాయపదాలుగా సామాన్యంగా ఉపయోగిస్తుంటారు. కాని అభివృద్ధి అర్థశాస్త్రంలో ఆయా పదాలకు వేరు వేరు అర్థాలు ఉన్నాయి. ఈ పాఠ్యాంశంలో ఆర్థికాభివృద్ధి (Economic Development) అంటే ఏమిటో తెలుసుకుందాం.

## 1.2. ఆర్థికాభివృద్ధి అర్థం :

ఆర్థికాభివృద్ధిని ఆర్థికశాస్త్రవేత్తలు అనేక రకాలుగా నిర్వచించారు. ఒక దేశ ఆర్థిక వ్యవస్థలో వ్యవస్థాపూర్వక, సాంకేతిక మార్పులతో కూడిన ఉత్పత్తి పెరుగుదలను ఆర్థికాభివృద్ధిగా పేర్కొనవచ్చు. నికర జాతీయ ఉత్పత్తిలో వచ్చే పరిణామాత్మక (Quantitative) మార్పుతో పాటు గుణాత్మక మార్పు (Qualitative) ను ఆర్థికాభివృద్ధిగా పేర్కొంటారు. వస్తువుల స్వరూపంలోనూ, వస్తూత్పత్తికి ఉపయోగించే సాంకేతిక పరిజ్ఞానంలోనూ, ప్రాథమిక (Primary) ద్వితీయ (Secondary) మరియు తృతీయ (Teritiary) రంగాల స్వరూపంలోనూ, వస్తూత్పత్తికి జరిగే వనరుల కేటాయింపులోనూ, ఉత్పత్తి సముదాయంలోనూ, ఉత్పత్తిని, పంపిణీని ప్రభావితం చేసే సామాజిక, రాజకీయ వ్యవస్థలలోనూ, ఉత్పత్తి ఫలాల పంపిణీలోనూ ఏర్పడే గుణాత్మక మార్పులను ఆర్థికాభివృద్ధికి సంకేతంగా చెప్పుకోవచ్చు. అట్లా కాకుండా జాతీయ ఉత్పత్తిలో వచ్చే పరిణామాత్మక మార్పునే పరిగణనలోకి తీసుకొంటే అది ఆర్థికవృద్ధికి సంకేతం అవుతుంది.

ప్రఖ్యాత ఆర్థిక శాస్త్రవేత్త శ్రీమతి హిక్స్ ప్రకారం సాధారణంగా అభివృద్ధి చెందిన దేశాల సమస్యలు జాతీయ ఉత్పత్తి పెరుగుదలకు సంబంధించినవి గానూ, వెనుకబడిన దేశాల సమస్యలు అభివృద్ధికి సంబంధించినవిగానూ ఉంటాయి. అంటే అభివృద్ధి చెందిన దేశాలు అధిక వృద్ధికి కృషి చేయవలసి ఉంటే, వెనుకబడిన దేశాలు పెరుగుదలతో పాటు ఆర్థికాభివృద్ధికి దోహదపడే అన్ని అంశాలకు ప్రాధాన్యతను యిచ్చి, సమగ్ర అభివృద్ధి కోసం కృషి చేయవలసి ఉంటుంది.

## 1.3. నిర్వచనాలు

ఇప్పుడు కొన్ని ముఖ్యమైన నిర్వచనాలు పరిశీలిద్దాం. కిండల్ బర్గర్ అభిప్రాయంలో వృద్ధి అంటే ఉత్పత్తిలో పెరుగుదల. అభివృద్ధి అంటే పెరుగుదలతో పాటు, అట్టి పెరుగుదలను తీసుకొని వచ్చే వ్యవస్థాపూర్వక, సాంకేతిక పద్ధతులలో వచ్చే మార్పులు.

మేయిర్, బాల్డ్‌విన్‌ల ప్రకారం ఆర్థికాభివృద్ధి అనేది ఒక ఆర్థిక వ్యవస్థ యొక్క నిజ జాతీయ ఆదాయం పెరగటానికి దోహదపడే ఒక దీర్ఘకాలిక ప్రక్రియ. ఈ నిర్వచనంలో అభివృద్ధిని ఒక దీర్ఘకాలిక ప్రక్రియగా పేర్కొనటం జరిగింది. నిజ జాతీయ ఆదాయం స్వల్పకాలంలోనే కాక, దీర్ఘకాలంలోనూ పెరుగుతూనే ఉండాలి. అందుకు అవసరమైన ఆర్థిక, సాంకేతిక, వ్యవస్థా పూర్వక మార్పుల వరస పరంపర నిరంతర ప్రక్రియలో భాగం అవుతాయి. రెండు ముఖ్యమైన మార్పులను గురించి ఈ సందర్భంలో చెప్పుకోవచ్చు.

1. జనాభా స్థాయిలోనూ, వివిధ వయో వర్గాలకు చెందిన జనాభా సంఖ్యలోనూ (Age and Composition of the population) వచ్చే మార్పులను బట్టి, ఆదాయపు స్థాయి మరియు దాని పంపిణీ (Level and Distribution of Income) లో వచ్చే మార్పులను బట్టి, ప్రజల అభిరుచులలో వచ్చే మార్పులను బట్టి వివిధ వస్తు సేవలకు డిమాండులో మార్పులు వస్తాయి.

2. క్రొత్తగా వనరులను కనుగొన్నందువలన, మూల ధన సంచయనంలోనూ, జనాభా స్థాయిలోనూ, సంస్థాగత ఏర్పాట్లలోనూ వచ్చే మార్పుల వలన ప్రాథమిక ఉత్పత్తి కారకాల సరఫరాలో మార్పులు వస్తాయి.

పై రెండు రకాల మార్పులు అనేక ఇతర మార్పులు కూడా అభివృద్ధి ప్రక్రియలో అంతర్భాగంగా ఉంటాయని ఈ నిర్వచనంలో చెప్పటం జరిగింది.

బారన్, బుచనన్, ఎల్లిస్‌ల ప్రకారం ఆర్థికాభివృద్ధి అంటే ఒక దేశం యొక్క నిజ తలసరి ఆదాయం పెరిగే ఒక దీర్ఘకాలిక ప్రక్రియ. ఆర్థికాభివృద్ధి అంటే వీరి దృష్టిలో ప్రజల జీవన ప్రమాణాల్లో వచ్చే గణనీయమైన మార్పు. వాస్తవిక జాతీయ ఆదాయం పెరిగినంత మాత్రాన

ప్రజల జీవన స్థితిగతుల్లో మార్పు ఉండకపోవచ్చు. వాస్తవిక తలసరి జాతీయ ఆదాయం పెరిగితేనే ప్రజల జీవన ప్రమాణాల్లో మార్పు వస్తుంది. అందుకు వాస్తవిక జాతీయ ఆదాయ పెరుగుదల రేటు జనాభా పెరుగుదలరేటు కంటే ఎక్కువ ఉండాలి. దీర్ఘకాలంలో నిజ జాతీయ తలసరి ఆదాయంలో పెరుగుదలను తీసుకొని వచ్చే ప్రక్రియనే ఆర్థికాభివృద్ధిగా హిరు పేర్కొన్నారు. సామాజిక వ్యవస్థ అన్ని రకాలుగా పై స్థాయిని చేరుకోవటమే ఆర్థికాభివృద్ధిగా (Upward Mobility of the entire social system) ప్రఖ్యాత్య ఆర్థికవేత్త గున్నార్ మిర్డాల్ నిర్వచించారు. విద్యాపరంగా, ఆరోగ్యపరంగా సాంకేతిక పరంగా, రాజకీయ పరంగా, పంపిణీ పరంగా, ప్రజల జీవన స్థాయి పరంగా, ఉపాధి పరంగా ప్రస్తుతం ఉన్న స్థాయి నుండి ఒక సమాజం మెరుగైన పైపై స్థాయిలకు చేరుకోవటాన్ని ఆర్థికాభివృద్ధిగా మిర్డాల్ అభివర్ణించాడు.

సి.యి. బ్లాక్ ఉద్దేశ్యంలో ఆర్థికాభివృద్ధి అంటే కొన్ని ఆధునీకరణ ఆదర్శాలను (Ideas of Modernisation) సాధించగల్గటం. ఉత్పాదకతలో పెరుగుదల, సామాజిక ఆర్థిక సమానత్వం, ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం, మెరుగైన సంస్థలు, భావాలు, దృక్పధాలు, సామాజిక వ్యవస్థలోని అవాంఛనీయ పరిస్థితులను, అభివృద్ధిని పెంచి పోషించే కారణాలను, పద్ధతులను తొలగించేందుకు అవసరమైన హేతుబద్ధమైన సమన్వయంతో కూడిన విధానాలను అమలు పర్చటం మొదలైనవి ఆధునీకరణ ఆదర్శాలుగా బ్లాక్ పేర్కొన్నారు.

పై నిర్వచనాలను పరిశీలిస్తే ఆర్థికాభివృద్ధి అనేక పదానికి ఎంత విస్తృతమైన, సమగ్రమైన అర్థం ఉందో బోధపడుతుంది. ఆర్థికాభివృద్ధి ఆర్థిక వృద్ధి కంటే సమగ్రమైనది. ఆర్థికాభివృద్ధి అంటే ఆర్థిక వృద్ధి + మార్పు (Growth + Change) ఈ మార్పులు అనేక రకాలుగా ఉంటాయి. అనేక అంశాలలో సమగ్రమైన తిరుగులేని మార్పును తీసుకొని రావటం ఆర్థికాభివృద్ధి అవుతుంది. ఉదాహరణకు వస్తువుల నాణ్యతలోనూ, సామాన్య ప్రజలు వినియోగించే వస్తు సంవిధాన ఉత్పత్తిలోనూ, జీవన స్థాయిలోనూ, ఉత్పాదకతా సామర్థ్యంలోనూ, అక్షరాస్యత ఆరోగ్య స్థాయిలోనూ పరిణామాత్మక, గుణాత్మక మార్పులు అభివృద్ధిని సూచిస్తాయి. అట్లాగే గృహవసతి, తలసరి ఉక్కు వినియోగం, తలసరి విద్యుచ్ఛక్తి వినియోగం, మానవ సంపద ఉపయోగిత, ఉద్యోగితా స్థాయి, పారిశ్రామికీకరణలోనూ వచ్చే పరిణామాత్మక, గుణాత్మక పెరుగుదల ఆర్థికాభివృద్ధిని సూచిస్తాయి. శిశు మరణాల రేటు, పేదరిక స్థాయి, ఆదాయపంపిణీలో అసమానతలు గణనీయంగా తగ్గటం కూడా ఆర్థికాభివృద్ధిలో అంతర్భాగమే ఆర్థికాభివృద్ధి అనేక విధాన లక్ష్యాలతో ముడిపడిన అంశంగా పైన పేర్కొన్న అంశాలను బట్టి గుర్తించవచ్చు. ఆర్థికాభివృద్ధి సాధించటమే ఒక లక్ష్యం అయినపుడు, అనేక ఉప లక్ష్యాలు కూడా గుర్తించవలసి ఉంటుంది. ఆర్థికాభివృద్ధిని వాస్తవిక తలసరి ఆదాయంలో దీర్ఘకాలంలో పెరుగుదలను తీసుకొని వచ్చే ఒక ప్రక్రియగా గుర్తిస్తే నిరపేక్ష పేదరిక స్థాయి (Absolute poverty) ని తగ్గించటమూ, ఆదాయ పంపిణీలో అసమానతలు తగ్గించటమూ ముఖ్యమైన నిబంధనలు (Stipulating) అవుతాయి.

ఆర్థికాభివృద్ధిని ఒక ప్రక్రియగా వర్ణించటంలోని ఆంతర్యాన్ని కూడా తెలుసుకుందాం. పరస్పరం సంబంధం ఉన్న శక్తుల కార్యకారణ సంబంధం వలన అభివృద్ధి కుంటుపడటమో, పుంజుకోవటమో జరుగుతుంది. అభివృద్ధిని కేవలం కొన్ని ప్రత్యేక పరస్థితులు, లక్షణాలును కల్గి ఉండటంగా పేర్కొనటం కంటే, ఒక ప్రక్రియగా చూసినపుడు అభివృద్ధి వెనుక ఉన్న ప్రధానమైన శక్తులను, కారణాలను, వాటి మధ్య ఉన్న సంబంధాన్ని, అవి పనిచేసే తీరును, వాటిని సానుకూలంగా ప్రభావితంగా చేసేందుకు చేపట్టవలసిన చర్యలను, విధానాలను గుర్తించటం తేలిక అవుతుంది.

## 1.4. వృద్ధికి అభివృద్ధికి తేడా

ఆర్థికాభివృద్ధి గురించి విపులంగా తెలుసుకున్నాం. ఆర్థికవృద్ధి గురించి ఇపుడు తెలుసుకుందాం. ఆర్థిక వృద్ధి (Growth) అంటే జాతీయ ఆదాయంలో పెరుగుదల మాత్రమే. పెరుగుదల స్వల్ప కాలికమైతే, అభివృద్ధి దీర్ఘకాలికమవుతుంది. అలాగే సంస్థాగత మార్పులు లేని పెరుగుదలను వృద్ధిగా చెప్పవచ్చు. అభివృద్ధి లేకుండానే వృద్ధి రావచ్చు. ఉదాహరణకు మధ్య, ప్రాచ్య దేశాలు అనేకం చమురు ఎగుమతి దేశాలు. అందువలన ఇటీవల కాలంలో వాటి జాతీయ ఆదాయం గణనీయంగా పెరిగింది. కాని ఆ దేశాల్లో వ్యవస్థాగతమైన పద్ధతులలోగాని, ఏర్పాట్లలో గాని గుణాత్మకమైన మార్పులు రాలేదు. ఆ దేశాల్లో ఉత్పత్తుల పద్ధతులలో గాని, సామాజిక రాజకీయ వ్యవస్థలలో గాని గణనీయమైన మార్పులు రాలేదు. ప్రజల జీవన శైలిలోనూ విశేషమైన మార్పులు రాలేదు.

స్థూల దేశీయోత్పత్తి ఎక్కువగా ఉన్నా, సామాన్య ప్రజలకు అందువలన మెరుగైన జీవితాలు, భద్రమైన జీవితాలు లేకపోవచ్చు. వృద్ధి వలన సంపన్న వర్గాలే మరింతగా బలపడి ఉండవచ్చు. కనుక వ్యవస్థాగత మార్పులు లేని స్థూల దేశీయోత్పత్తిలో పెరుగుదల ఆర్థిక వృద్ధి మాత్రమే అవుతుంది.

విదేశీ మూలధనం, విదేశీ సాంకేతిక పరిజ్ఞానం వంటి స్వతంత్ర చలాంకాల వల్ల కూడా వృద్ధిరేటు పెరగవచ్చు. వ్యవస్థాపూర్వక మార్పులు లేకుండానే వృద్ధి రేటు పెరగవచ్చు. యుద్ధ సమయాలలో కూడా వృద్ధి రేటు అధికంగా ఉంటుంది. సామాన్య ప్రజలు ఉపయోగించే వస్తు సముదాయంలో తగినంతగా పెరుగుదల లేకపోయినప్పటికి ఆర్థిక వృద్ధిరేటు ఎక్కువగా ఉండవచ్చు. అభివృద్ధి చెందుతున్న అనేక దేశాల్లో ఆర్థిక, సామాజిక, సాంకేతిక ద్వైవిధ్యం (Dualism) ఉంటుంది. ఆ కారణంగా అభివృద్ధి లేని ఆర్థిక వృద్ధి ఈ దేశాలలో ఒక ప్రత్యేక లక్షణంగా ఉంటుంది. జాతీయాదాయం పెరుగుతున్నప్పటికి, వాస్తవిక తలసరి ఆదాయం పెరుగుతున్నప్పటికి ధనిక, పేద వర్గాల మధ్య, పట్టణ - గ్రామీణ ప్రాంతాల మధ్య, వివిధ సామాజిక వర్గాల మధ్య, వివిధ ప్రాంతాల మధ్య అంతరాలు పెరుగటానికి స్పష్టంగా గమనించవచ్చు. అసమానతలకు, అంతరాలకు కారణమైన సామాజిక, ఆర్థిక, రాజకీయ వ్యవస్థల కొనసాగింపు వలననే అంతరాలు పెరుగుతుంటాయి. వీటన్నిటిలో తగిన మార్పులు తీసుకొని రావటం ఆర్థికాభివృద్ధి క్రిందకు వస్తుంది. ఆర్థికవృద్ధికి ఈ అంశాలతో పని లేదు. జాతీయ ఆదాయంలో పెరుగుదల ఉంటే చాలు. ఆర్థిక వృద్ధిని లెక్కించాలంటే ఉత్పత్తి వృద్ధి రేటును మాత్రమే పరిగణనలోకి తీసుకొంటారు. ఆర్థికాభివృద్ధిని లెక్కించటానికి అది మాత్రమే చాలదు.

## 1.5. ఆర్థికాభివృద్ధి మాపనం (Measurement of Development)

ఆర్థికాభివృద్ధి అనేది ఆర్థిక వృద్ధి కంటే సమగ్రమైనదనీ, అందులో అనేక అంశాలు యిమిడి ఉన్నాయని మనం నేర్చుకున్నాం. ఆర్థికాభివృద్ధిని మాపనం చేయటానికి 1970 వ దశకం వరకు గట్టి ప్రయత్నం జరగలేదు. ఆర్థికవృద్ధిని కొలవటానికి సూచికలను, కొలమానాలను తయారుచేశారు. జాతీయ ఆదాయం, వాస్తవిక జాతీయ ఆదాయం, వాస్తవిక తలసరి జాతీయ ఆదాయం ప్రధాన సూచికలుగా ఉపయోగించారు. 1970 వ దశకం తర్వాత ఆర్థికాభివృద్ధిని కొలవటానికి అభివృద్ధి నిపుణులు, వివిధ అంతర్జాతీయ సంస్థలు వేర్వేరు అభివృద్ధి సూచికలను, సూచీ పట్టీలను తయారుచేశారు. అభివృద్ధి మాపనం చేయటానికి ఉద్దేశించిన కొలమానాలను రెండు రకాలుగా విభజించవచ్చు. ఆర్థిక కొలమానాలు, సాంఘిక కొలమానాలు. జాతీయ ఆదాయం, తలసరి జాతీయ ఆదాయం ఆర్థిక కొలమానాలు భౌతిక జీవన ప్రమాణ సూచిక, మానవ వనరుల అభివృద్ధి సూచిక సాంఘిక కొలమానాలలో ముఖ్యమైనవి.

## 1.6. జాతీయాదాయ సూచిక

సైమన్ కుజ్నెట్స్, మీడ్, జాకబ్ లైనర్, ఫ్రాంకెల్ మొదలగువారు వాస్తవిక స్థూల జాతీయోత్పత్తిని (Real Gross National Product) అభివృద్ధి సూచికగా పరిగణించారు. జాతీయాదాయం ఆర్థికాభివృద్ధిని నిర్ణయించే కారకాలలో ప్రధానమైనది కావటమే ఇందుకు కారణం అని వారు చెప్పారు. జాతీయాదాయం పెరిగినప్పుడు దానితో దగ్గర సంబంధం ఉన్న చలాంకాలు అయిన ఉత్పత్తి సామర్థ్యం మూలధన పరిమాణం, ఉపాధి అవకాశాలు, వినియోగ స్థాయిలు మొదలైనవి పెరుగుతాయి. కనుక జాతీయాదాయాన్ని ఒక అభివృద్ధి సూచికగా తీసుకొనవచ్చునని వారు భావించారు.

ఉత్పత్తిలో పెరుగుదల ఉన్నా లేకపోయినా ధరల పెరుగుదల వలన జాతీయాదాయంలో పెరుగుదల నమోదు అవుతుంది. అందువలన ధరల ప్రభావాన్ని తటస్థం చెయ్యటానికి వాస్తవిక జాతీయాదాయాన్ని సూచికగా తీసుకొన్నారు. వాస్తవిక జాతీయాదాయం అంటే నిలకడ ధరల దగ్గర జాతీయోత్పత్తి విలువను మదింపు చెయ్యటం. అందుకుగాను ఒక ఆధార సంవత్సరాన్ని (Base Year) తీసుకొని, ప్రతి సంవత్సరానికి ఒక ధరల సూచీనని తయారు చేస్తారు.

$$\text{ప్రస్తుత సంవత్సర ధరల సూచీ} = \frac{\text{ప్రస్తుత సంవత్సరంలోని ధరలు}}{\text{ఆధార సంవత్సరంలోని ధరలు}} \times 100$$

వచ్చిన సూచీ సంఖ్య ఆధారంగా ప్రస్తుత సంవత్సర వాస్తవిక ఆదాయాన్ని గణిస్తారు

$$\text{ప్రస్తుత సంవత్సర వాస్తవిక జాతీయాదాయం} = \frac{\text{మార్కెట్ ధరలలో ప్రస్తుత సంవత్సర జాతీయాదాయం}}{\text{ప్రస్తుత సంవత్సర ధరల సూచీ}} \times 100$$

కొందరు వాస్తవిక స్థూల జాతీయ ఉత్పత్తి బదులు వాస్తవిక నికర జాతీయ ఉత్పత్తి (Real NNP) ని తీసుకోవటం మంచిదని అనుకొన్నారు. కాని అరుగుదల, తరుగుదల మొత్తాలను మదింపు చెయ్యటంలో ఉన్న గణాంక యిబ్బందులను దృష్టిలో పెట్టుకొని వాస్తవిక స్థూల జాతీయోత్పత్తిని సూచికగా వాడుతున్నారు.

మరి కొందరు ఉత్పత్తుల భౌతిక పరిణామాలను పరిగణనలోకి తీసుకొంటే బాగుంటుందని భావించారు. ఎన్ని టన్నుల ఉక్కు ఉత్పత్తి చేసారో, ఎన్ని వేల మైళ్ళ రహదారులు వేసారో, ఎన్ని కిలోవాట్ల విద్యుచ్ఛక్తి ఉత్పత్తి చేసారో అట్లా ఉత్పత్తి చేసిన వస్తు సేవల భౌతిక పరిణామాన్ని బట్టి ఆర్థికాభివృద్ధిని అంచనా వేయాలని అన్నారు. కాని ఆచరణలో ఇందులో కూడా ఇబ్బందులు ఉండటంతో వాస్తవిక స్థూల జాతీయ ఉత్పత్తి సూచికనే ఎక్కువుగా ఉపయోగిస్తున్నారు.

## 1.7. వాస్తవిక తలసరి ఆదాయం (Percapital Real GNP)

లూయిస్, లైబన్‌స్టీన్, హాబర్లర్, మెయిర్, బాల్డ్విన్ వంటి ఆర్థిక వేత్తలతో పాటు ఐక్యరాజ్య సమితి నిపుణుల బృందం కూడా జాతీయ ఆదాయం కంటే వాస్తవిక తలసరి జాతీయాదాయం మెరుగైన అభివృద్ధి సూచికగా భావించారు. వాస్తవిక తలసరి ఆదాయం దీర్ఘకాలంలో పెరగటమే ఆర్థికాభివృద్ధిగా భావించారు. వాస్తవిక తలసరి ఆదాయంలో పెరుగుదల ఆర్థిక సంక్షేమానికి దారి తీస్తుందని చెప్పారు.

## 1.8. పరిమితులు

జాతీయ ఆదాయ సూచికలకు అది వాస్తవిక జాతీయాదాయం అయినా, వాస్తవిక తలసరి ఆదాయమైనా అభివృద్ధి సూచీకలుగా కొన్ని పరిమితులు ఉన్నాయి. ఆదాయ సూచీ గణనలో ఎన్నో సమస్యలు ఉన్నాయి. జాతీయాదాయాన్ని గణించేటప్పుడు కొన్నిసార్లు ఒకే వస్తువును రెండు మార్లు లెక్కించటం జరుగుతుంది. ద్రవ్యేతర ఉత్పాదక కార్యక్రమాలు జాతీయాదాయ పరిగణనలోకి రావు. ఉత్పత్తి అయిన వస్తువులు ఉత్పాదక వస్తువులా, అనుత్పాదక వస్తువులా, అవి సామాజిక అవసరాలు తీరుస్తాయా లేదా అనేది జాతీయాదాయ సూచికల అధ్యయనం వలన తెలియదు. వివిధ దేశాల జాతీయాదాలను పోల్చడంలోనూ అనేక ఇబ్బందులు ఉన్నాయి. సాపేక్ష ధరలు (Relative prices) లో గల తేడాలు, ఉత్పత్తి చేసే వస్తు సేవల నాణ్యతలో గల తేడాలు, పర్యావరణం పరంగా ఉన్న తేడాలు పెట్టుబడుల స్వభావంలోనూ, ప్రభుత్వ రంగ పరిణామంలో ఉన్న తేడాల వలన జాతీయాదాయ సూచికల ఆధారంగా దేశాల ఆర్థికాభివృద్ధిని పోల్చటమూ కష్టతరం అవతుంది. అంతే కాక అన్ని దేశాల ఉత్పత్తి విలువలను మదింపు చేయటానికి ఒక సాధారణ ద్రవ్యమానం (Common unit of Measurement) లేకపోవటం కూడా సమస్యే.

**వ్యక్తిగత సంక్షేమం - తలసరి ఆదాయం మధ్య ఉన్న సహ సంబంధం :** అలాగే వ్యక్తి సంక్షేమాన్ని వాస్తవిక తలసరి ఆదాయాన్ని బట్టి మదింపు చేయటమూ అంత సులభతరం కాదు. వాస్తవిక తలసరి ఆదాయం పెరిగితే వ్యక్తిగత సంక్షేమం పెరుగుతుందన్న దాఖలా ఏమీలేదు. ఈస్టర్‌లీనే అనే నిపుణుడు వాస్తవిక తలసరి ఆదాయానికి, వ్యక్తిగత సౌఖ్యానికి మధ్యసహ సంబంధం లేదని తన అధ్యయనాల ద్వారా నిరూపించాడు. పై పెచ్చు తలసరి ఆదాయానికి, ఆత్మహత్యల రేటుకు సహ సంబంధం (Correlation) ఉన్నట్లు కొన్ని అధ్యయనాల వల్ల తేలింది. వ్యక్తిగత సంక్షేమాన్ని తలసరి ఆదాయం బట్టి మదింపు చేసే దిశలో ఉన్న సమస్యలు అంత తేలికైనవి కావు. ఇంప్యుటేషన్ సమస్య, ఇండెక్సు నంబర్లు సమస్య మరియు ఆదాయ పంపిణీతో ముడిపడిన సమస్యలు అందరికీ తెలిసినవే. వ్యక్తిగత సంక్షేమాన్ని ప్రభావితం చేసే ముఖ్యమైన అంశం ఆదాయ పంపిణీ. అంతేకాని సగటు ఆదాయం కాదు. సగటు ఆదాయం ఆదాయ పంపిణీలోని అసమానతలను ప్రతిబింబించదు. అందువల్ల కేవలం తలసరి ఆదాయ సూచీ ఆధారంగానే వ్యక్తిగత సంక్షేమాన్ని మదింపు చెయ్యలేము. వ్యక్తిగత సంక్షేమం తలసరి ఆదాయం మీద కంటే వివిధ వర్గాల మధ్య ఆదాయం ఎట్లా పంపిణీ అవుతున్నది అన్న అంశం మీదే ఎక్కువ ఆధారపడుతుందని ప్రొఫెసర్ డుసెన్‌బర్ చెప్పారు. 1970 వ దశకం వరకు స్థూల జాతీయ ఉత్పత్తిలో, తలసరి జాతీయ ఉత్పత్తిలో పెరుగుదల వలన వృద్ధి ఫలితాలు సమాజంలోని అట్టడుగు వర్గాల వారికి అందుతాయని అనుకొన్నారు. వృద్ధి రేటు హెచ్చుగా

ఉంటే ఉపాధి అవకాశాలు, ఇతర ఆర్థిక అవకాశాలు పెరుగుతాయని, అన్ని వర్గాలు వారు ఆర్థిక వృద్ధి వలన అంతో, యింతో ప్రయోజనం పొందుతారని అనుకొనే వాళ్ళు. పేదరికం, నిరుద్యోగం, అసమానతలు వాటంతట అవే ఆర్థిక వృద్ధితో తగ్గుతాయని ఆశించారు. కాని అనుభవం ఇందుకు భిన్నంగా ఉన్నది.

## 1.9. కొత్త కొలమానాలు

1950 వ, 60 వ దశకాల్లో అనేక తృతీయ ప్రపంచ దేశాలు తమ వృద్ధి లక్ష్యాలను అందుకున్నా, ఆ దేశాలు ప్రజల ఆర్థిక స్థితిగతుల్లో చెప్పుకోదగ్గ మార్పులు రాలేదు. అనేక దేశాల్లో నిరపేక్ష పేదరికం, అసమానతలు, నిరుద్యోగం పెరిగాయి. దానితో స్థూల జాతీయ ఉత్పత్తికి ఒక అభివృద్ధి సూచికగా అనవసరమైన ప్రాధాన్యతను యిచ్చినట్లుగా గుర్తించారు. 1970 వ దశకం నుండి ఆర్థికాభివృద్ధిని నూతన దృక్పథంతో విశ్లేషించటం మొదలెట్టారు. పేదరికం, నిరుద్యోగం, అసమానతలు తగ్గటమే అభివృద్ధికి కొలమానాలుగా తీసుకొన్నారు. తలసరి ఆదాయం పెరిగినా, ఇవి తగ్గనట్లయితే దాన్ని అభివృద్ధి అనకూడదని పేర్కొన్నారు. వృద్ధి నిర్వచనం ప్రకారం అనేక దేశాలు అభివృద్ధి పథంలో ముందంజలో ఉన్నా క్రొత్త కొలమానాలైన - పేదరికం, సమానత్వం, ఉద్యోగిత ప్రకారం అనేక దేశాలు అభివృద్ధికి ఆమడ దూరంలో ఉన్నట్లుగా గుర్తించారు. 1980, 90 వ దశకాల్లో పరిస్థితి మరింత జటిలమైంది. అనేక అల్పాయాదాయ దేశాల్లో స్థూల జాతీయాదాయ ఉత్పత్తి పెరుగుదల రేట్లు గణనీయంగా పడిపొయ్యాయి. దానితో ఆర్థికవృద్ధితోనే అన్ని సమస్యలు పరిష్కారం అవుతాయని 80వ దశకంలో చెప్పిన ప్రపంచ బ్యాంకు సైతం పునరాలోచనలో పడి 1991 ప్రపంచ అభివృద్ధి నివేదికలో కేవలం జాతీయాదాయంలో పెరుగుదలే సమస్యలను పరిష్కరించగలదని పేర్కొంది. అభివృద్ధి ముందు ఉన్న సవాలు ప్రజల జీవన ప్రమాణాలను మెరుగుపరచ్చటం. ప్రజల జీవన ప్రమాణాలను మెరుగుపర్చటానికి హెచ్చు ఆదాయాలు కావాలి. కాని అవి మాత్రమే సరిపోవు. మెరుగైన విద్య, ఉన్నతమైన ఆరోగ్య పౌష్టికాహార ప్రమాణాలు, తక్కువ పేదరికం, శుభ్రమైన పర్యావరణం, ఆర్థికావకాశాల్లో సమానత్వం, వ్యక్తిగత స్వేచ్ఛలు పెరగటం, సుసంపన్నమైన సాంస్కృతిక జీవితం మొదలైనవి కావాలి.

ఆర్థికాభివృద్ధి బహుముఖాలు ఉన్న ఒక ప్రక్రియగా (Multi Dimensional process) గుర్తించటంతో జాతీయాదాయ సూచిక, తలసరి ఆదాయ కొలమానాలు అభివృద్ధి కొలమానాలుగా పరిమితంగానే పనికి వస్తాయని ఇప్పుడు భావిస్తున్నారు. తలసరి ఆదాయాన్ని అభివృద్ధి కొలమానంగా వాడటంలో గల పరిమితులను, సాధక బాధకాలు గురించి తెలుసుకున్నాము. మార్కెటులోనికి రాని వస్తుసేవల విలువను పరిగణనలోని తీసుకొనలేకపోవటం అలాగే సంక్షేమ మరియు ఆదాయ పంపిణీ అంశాలను పరిగణనలోకి తీసుకొలేకపోవటం తలసరి ఆదాయ కొలమానం యొక్క ముఖ్యమైన పరిమితులుగా తెలుసుకున్నాం. ఈ లోపాలను సరిచేయటానికి, ఆదాయ సూచీలకు ప్రత్యామ్నాయంగానో, పూరకరాలు గానో సమగ్రమైన సూచీలు తయారు చేయటానికి అనేక ప్రయత్నాలు జరిగాయి. అభివృద్ధిని సాంఘిక, ఆర్థిక, రాజకీయ కారకాల పరస్పర క్రియా (interaction) ఫలితంగా కొలిచేవి, ప్రజల జీవన ప్రమాణాన్ని కొలిచేవిగా సూచీలను రెండు రకలుగా విభజించారు. మొదటి కేటగిరీకి చెందిన వాటిల్లో ఐక్యరాజ్య సమితి సాంఘిక అభివృద్ధి పరిశోధనా సంస్థ (United Nations Research Institute on Social Development - UNRISD) 1970 లో చేసిన అధ్యయనం, ఇర్మా ఆడల్మన్, సింథియా మోరిస్ 1967 లో చేసిన అధ్యయనం ముఖ్యమైనవి. రెండవ కేటగిరీకి చెందిన వాటిల్లో మోరిస్ డి. మోరిస్ అభివృద్ధి చేసిన భౌతిక జీవన ప్రమాణ సూచిక (Physical Quality of Life Index - PQLI), ఐక్యరాజ్య సమితి అభివృద్ధి పథకం (United Nations Development Programme - UNDP), అభివృద్ధి చేసిన మానవ వనరుల అభివృద్ధి సూచీ (Human Development Index) ముఖ్యమైనవి. వీటి గురించి ఇప్పుడు తెలుసుకుందాం.

## 1.10 సామాజిక మిశ్రమ అభివృద్ధి సూచీ

UNRISD 1970లో అభివృద్ధిని కొలవటానికి తగిన సూచికలను ఎన్నుకోవటానికి పెద్ద అధ్యయనం చేశారు. ఈ అధ్యయన ఫలితంగా సామాజిక మిశ్రమ అభివృద్ధి సూచీ (Composite Social Development Index) ను తయారుచేశారు. 73 సూచికలపై పరిశీలన జరిపి, 16 సూచికలను ఎన్నుకొన్నారు. ఇందులో 9 సామాజిక సూచికలు, 7 ఆర్థిక సూచికలు, వాటిని ఈ దిగువన ఇస్తున్నాం.

1. ప్రజల ఆయుర్దాయం
2. 20 వేల జన సంఖ్యకు మించిన ప్రాంతాలలో జనాభా శాతం
3. రోజుకు తలసరి మాంసాహార వినియోగం
4. ప్రాథమిక, సెకండరీ విద్యలో చేరిన విద్యార్థులు
5. వృత్తిపరమైన విద్యలో చేరిన వారి నిష్పత్తి
6. ఒక గదిలో ఉండే సగటు వ్యక్తులు
7. వెయ్యిమంది జనాభాకు వార్తా పత్రికల చలామణీ
8. విద్యుత్, నీరు, గ్యాస్ మొదలైన వాటిని పొందే జనాభా శాతం
9. వ్యవసాయంలో పురుష శ్రామికుడు పొందే వ్యవసాయ ఉత్పత్తి
10. వ్యవసాయంలో గల పురుష వయోజన శ్రామికుల శాతం
11. తలసరి విద్యుత్ వినియోగం
12. తలసరి ఉక్కు వినియోగం
13. తలసరి ఇంధన వినియోగం
14. మాన్యుఫ్యాక్చరింగ్ రంగాలనుండి పొందిన స్థూల దేశీయోత్పత్తి
15. 1960 అమెరికన్ డాలర్లలో తలసరి విదేశీ వ్యాపారం
16. జీతాలు, వేతనాలు పొందే వారి శాతం

సామాజిక మిశ్రమ అభివృద్ధి సూచీకి తలసరి ఆదాయం కంటే సామాజిక ఆర్థిక సూచికలతో ఎక్కువ సహ సంబంధం ఉండటాన్ని UNRISD అధ్యయనంలో కనుగొన్నారు. సామాజిక మిశ్రమ అభివృద్ధి సూచీ ప్రకారం వివిధ దేశాలకు ర్యాంకులు యిచ్చినప్పుడు ఆ ర్యాంకులు తలసరి ఆదాయ ప్రాతిపదికగా వచ్చిన ర్యాంకుల కంటే భిన్నంగా ఉండటాన్ని ఈ అధ్యయనంలో గమనించారు. అభివృద్ధి చెందుతున్న దేశాల కంటే అభివృద్ధి చెందిన దేశాల్లో ఈ సూచీ తలసరి ఆదాయంతో ఎక్కువ సహ సంబంధం ఉన్నట్లు కనుగొన్నారు.

## 1.11 ఆడల్మన్, మోరిస్‌ల అధ్యయన ఫలితాలు :

74 దేశాలకు సంబంధించి 41 చలంకాలను పరిగణనలోకి తీసుకొని ఆడల్మన్, మోరిస్‌లు జరిపిన అధ్యయనం చాలా ముఖ్యమైనది. ఈ చాలంకాలకు, ఆర్థికాభివృద్ధికి గల అంతర్గత సంబంధాన్ని అర్థం చేసుకోవటానికి ఫాక్టర్ విశ్లేషణ (Factor Analysis) ను వారు చేశారు. సామాజిక, రాజకీయ చలంకాలకు, ఆర్థికాభివృద్ధికి గల సంబంధాన్ని వారు విస్తృతంగా అధ్యయనం చేశారు. కీలకమైన కొన్ని చలంకాలకు, అభివృద్ధికి మధ్య సహసంబంధాలను వారు కనుగొనగలిగారు. వారు ఉపయోగించిన చలంకాలను ఈ దిగువన యిస్తున్నారు

**సామాజిక సాంస్కృతిక (Socio - cultural) చలంకాలు :**

1. సంప్రదాయ వ్యవసాయ రంగ పరిణామం
2. ద్వైవిధ్య విస్తృతి (Extent of Dualism)
3. పట్టణీకరణ విస్తృతి

4. సామాజిక వ్యవస్థ స్వరూపం
5. దేశీయ మధ్య తరగతి యొక్క ప్రాధాన్యత
6. సామాజిక గతిశీలత (Social Mobility)
7. అక్షరాస్యత
8. జన మాధ్యమాల వ్యాప్తి తీరు (Extent of Mass communications)
9. సాంస్కృతిక మరియు జాతి పరమైన సారూప్యం
10. సాంఘిక ఉద్రికత్తల తీవ్రత
11. ప్రజనన శక్తి రేటు
12. ఆధునిక దృక్పథం

రాజకీయ చలంకాలు :

13. జాతీయ సమైక్యతా సమైక్య భావన
14. అధికార కేంద్రీకరణ తీరు తెన్నులు
15. ప్రజాస్వామిక సంస్థల బలం
16. ప్రతిపక్ష రాజకీయాలకు, పత్రికా రంగానికి ఉన్న స్వేచ్ఛ
17. రాజకీయ పక్షాల మధ్య ఉన్న పోటీ తీరుతెన్నులు
18. రాజకీయ పక్షాలకు ఉన్న పునాదులు
19. కార్మిక ఉద్యమ బలం
20. సంప్రదాయ ఉన్నత వర్గాల రాజకీయ ప్రాబల్యం
21. సైనిక అధికారులకు ఉన్న రాజకీయ ప్రాబల్యం
22. పాలనా వ్యవస్థ సమర్థత
23. ఆర్థికాభివృద్ధి పట్ల నాయకత్వానికి ఉన్న నిబద్ధత
24. రాజకీయ సుస్థిరత

ఆర్థిక చలంకాలు :

25. తలసరి స్థూల జాతీయ ఉత్పత్తి (1961 సంవత్సరములో)
26. తలసరి వాస్తవిక జాతీయ ఉత్పత్తిలో 50-51, 63-64 ల మధ్య పెరుగుదల రేటు
27. సహజ వనరుల సంవృద్ధి
28. పెట్టుబడుల రేటు
29. పరిశ్రమల ఆధునికీకరణ స్థాయి

30. 1950 నుండి పారిశ్రామికీకరణలో వచ్చిన మార్పు
31. వ్యవసాయరంగ వ్యవస్థా స్వరూపం
32. వ్యవసాయ రంగంలో ఆధునికీకరణ దశ
33. వ్యవసాయ ఉత్పాదకతలో 1950 నుండి వచ్చిన అభివృద్ధి
34. భౌతిక మూలధన సముచిత తత్వం
35. 1950 నుండి భౌతిక మూలధన స్థాయిలో వచ్చిన పెరుగుదల
36. పన్నుల వ్యవస్థ యొక్క కార్యసాధకత
37. 1950 నుండి పన్నుల వ్యవస్థలో తీసుకొనివచ్చిన సంస్కరణలు
38. ఆర్థిక సంస్థల కార్యసాధకత
39. మానవ వనరుల అభివృద్ధి
40. విదేశీ వ్యాపారం యొక్క స్వరూప స్వభావాలు

## 1.12. భౌతిక జీవన ప్రమాణ సూచీ (Physical Quality of Life Index)

ప్రఖ్యాత అభివృద్ధి నిపుణులు మోరిస్ డిమోరిస్ భౌతిక జీవన ప్రమాణ సూచీను అభివృద్ధి చేశారు. ఇందుకు గాను మూడు సూచికలను ఉపయోగించారు. అవి ప్రజల ఆయుర్దాయం (Life Expectancy at Birth), శిశు మరణాల రేటు (Infant Mortality Rate) మరియు అక్షరాస్యత (literacy Rate) వీటిని ఉపయోగించి ప్రజల జీవన ప్రమాణాలను గుణాత్మకంగా కొలిచే ఒక సామాన్య మిశ్రమ సూచీ (Simple Composite Index) ను తయారు చేశారు.

ఇందుకు ప్రతి దేశాలకు ఆయా దేశాల ప్రగతిని బట్టి స్కేలుపై ఒకటి నుండి 100 రేటింగ్ యిచ్చారు. అత్యల్ప స్థాయిని 1 తెలియచేస్తే, అత్యున్నత స్థాయిని 100 తెలుపుతుంది. ప్రజల ఆయుర్దాయం విషయలో ఎగువ అవధి 100 ను 77 సంవత్సరాలుగా, దిగువ అవధి అయిన 1ని 22 సంవత్సరాలుగా నిర్ణయించారు. లలాగే మధ్యస్థాయి అయిన 50 ను 52 సంవత్సరాలుగా నిర్ణయించారు.

శిశు మరణాల రేటు విషయంలో ప్రతి వెయ్యిమందికి 9 ఎగవ అవధిగాను, ప్రతి వెయ్యిమందికి 229 ను దిగువ అవధిగాను నిర్ణయించారు. అక్షరాస్యతా రేటు విషయంలో 100 ను ఎగువ అవధిగాను, 1 ను దిగువ అవధిగాను నిర్ణయించారు. మూడింటికి - ఆయుర్దాయం, శిశు మరణాల రేటు, అక్షరాస్యతా రేటు - సమాన భారాన్ని (Equal Weightage) ని యిచ్చి, మూడు రేటింగ్స్ యొక్క సగటు కనుగొంటే సామాన్య మిశ్రమ సూచీ వస్తుంది.

ఈ సూచీలో మూడు అంశాలు - ఎక్కువ ఆయుర్దాయం, ఆరోగ్యం, అక్షరాస్యత - ప్రజలు ప్రాథమికంగా కొరుకొనేవి. ఆదాయ పంపిణీలో అసమానతలు తగ్గి, విద్యా వైద్య సౌకర్యాలు ప్రజలందరికి అందుబాటులోకి వస్తేగాని ఈ సూచీలోని అంశాలలో గుణాత్మకమైన మార్పులు రావు. అందువల్ల జాతీయాదాయ సూచీల కంటే ఈ సూచీ మెరుగ్గా కన్పిస్తుంది. అనేక అంశాలను కాక ప్రాథమికమైన మూడు అంశాలనే తీసుకొనటం వలన, వాటికి సమానమైన ప్రాధాన్యతను యివ్వటం మూలానా సూచీని తేలికగా నిర్మాణం చేయవచ్చు. సులభంగా అర్థం చేసుకోవటానికి వీలుపడుతుంది.

## 1.13 తలసరి ఆదాయం, భౌతిక జీవన ప్రమాణాల మధ్య సహసంబంధం :

తలసరి ఆదాయానికి, భౌతిక జీవన ప్రమాణానికి మధ్యగల సహసంబంధాన్ని విశ్లేషించటానికి విస్తృతంగా అధ్యయనాలు చేశారు. తక్కువ తలసరి జాతీయ ఉత్పత్తి ఉన్న దేశాల్లో PQLI కూడా తక్కువగా ఉంది. ఎక్కువ తలసరి జాతీయ ఉత్పత్తి ఉన్న దేశాల్లో PQLI ఎక్కువగా ఉంది. అయినప్పటికి గణాంక పరంగా తలసరి ఆదాయానికి, భౌతిక జీవన ప్రమాణానికి మధ్య గణనీయమైన సహసంబంధం

లేదని వెల్లడి అయింది. కొన్ని దేశాల్లో తలసరి ఆదాయం ఎక్కువగా ఉన్నా, భౌతిక జీవన ప్రమాణం పేద దేశాల కంటే తక్కువగా ఉంది. మరికొన్ని దేశాల్లో తలసరి ఆదాయం తక్కువగా ఉన్న భౌతిక జీవన ప్రమాణం ఎక్కువగా ఉంది. తలసరి ఆదాయంలో పెరుగుదల భౌతిక జీవన ప్రమాణాన్ని మెరుగుపరుస్తుందన్న నమ్మకానికి తగిన ఆధారాలు కన్పడలేదు. విద్యా, వైద్య సౌకర్యాలను మెరుగుపరచి, విస్తరించి, వాటిని సామాన్య ప్రజలకు అందుబాటులోనికి తీసుకొని రాగలిగితే భౌతిక జీవన ప్రమాణాంశాలైన ఆయుర్దాయం, ఆరోగ్యం, అక్షరాస్యత స్థాయిల్లో తప్పకుండా అభివృద్ధి సాధ్యమవుతుంది. తలసరి ఆదాయంలో పెరుగుదల అవసరమే కాని, ఆ పెరుగుదల వచ్చేవరకు వేచి చూడకుండా భౌతిక జీవన ప్రమాణాలను మెరుగుపర్చటానికి ప్రత్యేకమైన కృషి చెయ్యాలని అందుకు అవకాశం ఉన్నదని మోరిస్ చేసిన అధ్యయనం వల్ల తేలింది. భౌతిక జీవన ప్రమాణ సూచీని ఉపయోగించి వివిధ దేశాల అభివృద్ధిని పోల్చవచ్చు. పంపిణీ అంశాలు, పరోక్షంగా పరిగణనలోకి వస్తాయి. కనుక జాతీయాదాయ సూచీలోని లోపాలు, పరిమితులు ఈ సూచీలో లేవు. జాతీయాదాయ సూచితో పాటు భౌతిక జీవన ప్రమాణ సూచీకుడా ఉపయోగించి వివిధ దేశాల అభివృద్ధి కృషిని అధ్యయనం చేయవచ్చు. భౌతిక జీవన ప్రమాణ సూచీని ఆదాయ సూచీని ప్రత్యామ్నాయంగా కాక పూరకంగా వాడటం వలననే మంచి ఫలితాలు వస్తాయి.

## 1.14 మానవ అభివృద్ధి సూచీ (Human Development Index)

అభివృద్ధి చెందిన, చెందుతున్న దేశాల్లో సామాజిక ఆర్థికాభివృద్ధిని సమగ్రంగానూ, శాస్త్రీయంగానూ విశ్లేషించటానికి, అంచనా వేయటానికి ఐక్యరాజ్యసమితి అభివృద్ధి కార్యక్రమం (United Nations Development programme - UNDP) ఇటీవల కాలంలో ఒక బృహత్ ప్రయత్నం చేసింది. దాని ఫలితంగానే 1990 నుండి ప్రతి సంవత్సరమూ క్రమం తప్పకుండా UNDP మానవ అభివృద్ధి నివేదికలను తయారుచేసి ప్రచురిస్తుంది. మానవ అభివృద్ధి సూచీని UNDP వారు నిర్మించి మెరుగుపర్చారు.

మానవ అభివృద్ధి సూచీ మానవ వనరుల అభివృద్ధికి సంబంధి ఒక సంక్షిప్త నివేదిక వంటిది. భౌతిక జీవన ప్రమాణ సూచీలో మాదిరిగానే మానవ అభివృద్ధి సూచీ కూడా మూడు ముఖ్యమైన అంశాలకు సంబంధించి ఒక దేశం సాధించిన ప్రగతిని మదింపు వేస్తుంది. ఈ మూడు అంశాలు

1. దీర్ఘకాలం ఆరోగ్యవంతమైన జీవితం కల్గి ఉండటం - దీన్ని ప్రజల ఆయుర్దాయం ఆధారంగా అంచనావేస్తారు.

2. జ్ఞానం - దీన్ని వయోజన అక్షరాస్యతా రేటు (మూడింట రెండు వంతులు) మరియు వివిధ స్థాయిలలోని విద్యా సంస్థలలో విద్యార్థుల నమోదు శాతం (మూడింట ఒక వంతు) యొక్క భారిత సగటు ద్వారా గణిస్తారు.

3. సభ్య జీవన ప్రమాణం - దీనికి తలసరి దేశీయ ఉత్పత్తిని ప్రామాణికంగా తీసుకొంటారు. వివిధ దేశాల ద్రవ్య ప్రమాణాల కొనుగోలు శక్తికి అనుగుణంగా సర్దుబాటు చేసి మరీ తలసరి దేశీయ ఉత్పత్తిని ప్రామాణికంగా వాడతారు.

ఇందులో ప్రతి అంశానికి సంబంధించి పరిణామ సూచికలను (Dimension Indices) తయారుచేస్తారు. ప్రతి అంశానికి సంబంధించిన ప్రగతిని 0 నుండి 1 వరకు స్కేలు మీద నమోదు చేస్తారు. పరిణామ సూచికను ఈ క్రింది ఫార్ములా ప్రకారం అంచనా వేస్తారు.

$$\text{పరిణామ సూచిక} = \frac{\text{వాస్తవిక విలువ - కనిష్ట విలువ}}{\text{గరిష్ట విలువ - కనిష్ట విలువ}}$$

ప్రతి అంశానికి సంబంధించి గరిష్ట, కనిష్ట విలువలు ఈ క్రింది పట్టికలో ఉదహరించబడ్డాయి.

| సూచిక | గరిష్టం | కనిష్టం |
|---|---|---|
| ఆయుర్దాయం (సంవత్సరాలలో) | 85 | 25 |
| వయోజన అక్షరాస్యతా రేటు | 100 | 0 |
| వివిధ స్థాయిలలో విద్యా | 100 | 0 |

| | | |
|---|---|---|
| సంస్థలలో నమోదు రేటు | | |
| తలసరి స్థూల దేశీయ ఉత్పత్తి (Purchasing Power Parity US'$) | 40,000 | 100 |

మానవ అభివృద్ధి సూచీని ఈ మూడు అంశాలకు సంబంధించిన సూచికల సామాన్య సగటుగా లెక్కిస్తారు. మానవ అభివృద్ధి సూచీని అనుసరించి 175 దేశాలను వాటి ర్యాంకులు ఆధారంగా 3 తరగతులుగా విభజించారు. అవి మానవ అభివృద్ధి అల్పంగా ఉన్న దేశాలు (0.0 నుండి 0.50 వరకు), మానవ అభివృద్ధి మధ్యమ స్థాయిలో ఉన్న దేశాలు (0.50 నుండి 0.79 వరకు), మానవ అభివృద్ధి అధిక స్థాయిలో ఉన్న దేశాలు (0.80 నుండి 1.00 వరకు). మన దేశంలోనూ, చైనాలోనూ, మానవ అభివృద్ధి మధ్యమంగా ఉన్నది. దిగువనీయబడిన పట్టికలో మచ్చుకు ఒక 15 దేశాలకు సంబంధించిన మానవ అభివృద్ధి, వాస్తవిక జాతీయోత్పత్తి వివరాలు, ఆయా దేశాల ర్యాంకులను చూడవచ్చు.

## మానవ అభివృద్ధి - 2001

| దేశం | ర్యాంకు | HDI విలువ విలువ | వాస్తవిక తలసరి జాతీయోత్పత్తి | GDP Rank Minus HDI Rank |
|---|---|---|---|---|
| మానవ వనరుల అభివృద్ధి తక్కువగా ఉన్న దేశాలు | | | | |
| సి(ర్రా)లియోన్ | 175 | 0.275 | 470 | 0 |
| ఇథోపియా | 169 | 0.359 | 810 | -2 |
| చాద్ | 165 | 0.376 | 1070 | -8 |
| టాంజానీయా | 160 | 0.400 | 520 | 14 |
| నైజీరియా | 152 | 0.463 | 850 | 13 |
| మానవ అభివృద్ధి మధ్యమంగా ఉన్న దేశాలు | | | | |
| భారత్ | 127 | 0.590 | 2840 | -12 |
| బోట్స్‌వానా | 125 | 0.614 | 7820 | -65 |
| చైనా | 104 | 0.721 | 4020 | -2 |
| జోర్డాన్ | 90 | 0.743 | 3870 | 13 |
| డొమినికా | 68 | 0.776 | 5520 | 18 |
| మానవ అభివృద్ధి హెచ్చుగా ఉన్న దేశాలు | | | | |
| కువాయిట్ | 46 | 0.820 | 18,700 | -17 |
| పోలండ్ | 35 | 0.841 | 9,450 | 17 |
| జర్మనీ | 18 | 0.921 | 25,350 | -5 |
| కెనడా | 8 | 0.937 | 27,130 | 1 |
| నార్వే | 1 | 0.944 | 29,620 | 4 |

5. చాలా తక్కువ తలసరి ఆదాయం వలన కనీస జీవన స్థాయి వద్ద బ్రతుకులు వెళ్ళదీయడం

6. జనాభాలో అత్యధిక శాతానికి పొదుపు శూన్యమవడం

7. ఉన్న కొద్దిపాటి పొదుపు మొత్తాలు భూస్వాముల వద్దే ఉండటం, కానీ వారి విలువలు పరిశ్రమలలోనూ వ్యాపారంలోనూ పెట్టుబడులు పెట్టేందుకు నిరుత్సాహ పరిచేవిగా ఉండడం

8. వ్యవసాయం, అడవులు, గనులు సామాన్యంగా ఉపాధి పరంగా అవశేష రంగాలు (Residuary Sectors) గా కావడం

9. వ్యవసాయరంగంలో ప్రధానంగా ఆహార ధాన్యాలు, ముడి పదార్థాలు ఉత్పత్తి చేయడం మాంస కృత్తులను ఇచ్చే ఉత్పత్తులను తక్కువ ఉత్పత్తి చేయడం

10. ఆహారం, ఇతర అవసరాల కోసమే ఎక్కువ ఖర్చు చేయడం

11. ఆహారధాన్యాలను, ముడి పదార్థాలను ఎగుమతి చేయడం

12. తలసరి విదేశీ వాణిజ్య పరిమాణం తక్కువగా ఉండడం

13. పరపతి సౌకర్యాలు, మార్కెటింగ్ సౌకర్యాలు తక్కువ స్థాయిలో ఉండడం

బి) వ్యవసాయ రంగ లక్షణాలు

1. ఉన్న తక్కువ మూలధనాన్ని సైతం చిన్న కమతాల కారణంగా అవి కూడా మరీ చిన్న భూఖండాలుగా విడగొట్టబడినందున ఆర్థికంగా, లాభదాయకంగా ఉపయోగించుకోలేకపోవడం

2. వ్యవసాయ ఉత్పత్తి పద్ధతులు, పరికరాలు పరిమితంగా ఉండడమే కాక ఆదిమ కాలం నాటివి కావడం

3. ఆధునిక వ్యవసాయానికి పరిమితమైన మార్కెట్ కారణంగా అవకాశాలు తక్కువగా ఉండడం

4. చిన్న చిన్న సంక్షోభాలను కూడా ఎదుర్కొలేని స్థితిలో చిన్న రైతులు ఉండడం, అందువలన ఎంత వీలైతే అంత భూమి నుండి తీసుకోవడానికి ప్రత్నించడం. ఈ కారణంగా భూ సారం దెబ్బతినడం, భూమి కోతకు గురి కావడం

6. ఆస్తులు ఆదాయాలతో పోలిస్తే ఋణభారం అధికంగా ఉండడం

7. సొంత అవసరాలకు పోను అమ్ముకునేందుకు ఉన్న మిగులు తక్కువగా ఉండడం లేక అసలు లేకపోవడం. ఉత్పాదకత తక్కువ కారణంగా ఈ పరిస్థితి ఏర్పడుతుంది.

8. చిన్న కమతాల కారణంగా అవి కూడా చిన్న చిన్న భూ ఖండాలుగావిడగొట్టబడి, దూర దూరంగా ఉన్నందున భూ విస్తీర్ణాన్ని పెంచుకునేందుకు తపన (land hunger) ఎక్కువగా ఉంటుంది.

2. జనాభా లక్షణాలు :

ఎ) ప్రజనన శక్తి (Fertility rate) ఎక్కువగా ఉండటం, సామాన్యంగా 1000 కి 40 పైగా ఉండడం

బి) మరణ రేటు ఎక్కువగా ఉండడం, ఆయుర్దాయం తక్కువగా ఉండడం

సి) పౌష్టికాహార లోపం

డి) పారిశుద్ధ్యత, ప్రజారోగ్య వసతులు అక్కడక్కడా మాత్రమే ఉండడం

ఈ) గ్రామాల్లో ఎక్కువ జనాభా ఉండడం

**3. సాంస్కృతిక మరియు రాజకీయ లక్షణాలు :**

ఎ. వానాకాలపు చదువులు, నిరక్షరాస్యత ప్రబలంగా ఉండటం

బి. బాల కార్మిక వ్యవస్థ బలంగా ఉండడం

సి. మధ్యతరగతి వర్గం లేకపోవడం లేదా బలహీనంగా ఉండడం

డి. మహిళల పట్ల వివక్షత

ఈ. అత్యధిక శాతం జనాభా ప్రవర్తనను సాంప్రదాయమే నిర్ణయించడం. అంటే సమాజంలో సాంప్రదాయందే పైచేయి కావడం

**4. సాంకేతిక మరియు ఇతర లక్షణాలు :**

ఎ. దిగుబడి రేటు తక్కువగా ఉండడం

బి. సాంకేతికమైన శిక్షణ లేకపోవడం మరియు శిక్షణకు కావలసిన వసతులు లేకపోవడం

సి. చాలని, మొరటైన సమాచార, రవాణా సౌకర్యాలు. గ్రామీణ ప్రాంతాల్లో ఈ సమస్య మరీ ఎక్కువ

డి. మొరటైన సాంకేతిక పద్ధతులు.

## 2ఎ.4. గున్నార్ మిర్డాల్

ప్రఖ్యాత ఆర్థికవేత్త గున్నార్ మిర్డాల్ అభిప్రాయంలో అల్పాభివృద్ధిని ఒక సామాజిక వ్యవస్థ (Social System) గా చూడాలి. ఇలాంటి వ్యవస్థలో నెలకొన్న పరిస్థితుల మధ్య కార్యాకారణ సంబంధం ఉంటుంది. కనుక ఏ ఒక్కటి మారినా అన్నీ లేదా కనీసం కొన్ని పరిస్థితులలోనైనా మార్పు వస్తుంది. మిర్డాల్ 6 రకాలుగా ఈ పరిస్థితులను వర్గీకరించారు.

**1. ఆర్థిక సూచికలు :**

ఎ. తలసరి ఉత్పత్తి తక్కువగా ఉండటం

బి. తలసరి ఆదాయం తక్కువగా ఉండడం

**2. ఉత్పత్తి పరిస్థితులు**

ఎ. పరిశ్రమల రంగం చిన్నదిగా ఉండడం

బి. తరహా ననుసరించి ఉండే ప్రతిఫలాలు (Economies of scale) లేకపోవడం

సి. పురాతనమైన మొరటు ఉత్పత్తి పద్ధతులు

డి. ప్రత్యేక నైపుణ్యం (Specialisation) లేకపోవడం

ఈ. శ్రామికునికి లభ్యమయ్యే తలసరి మూలధనం తక్కువగా ఉండడం

యఫ్. మూలధనం ఎక్కువగా అవసరమయ్యే ఉత్పత్తుల కొరత

జి. సాహసం (enterprise) తక్కువగా ఉండడం

హెచ్. భౌతిక మరియు సామాజిక అవస్థాపనా సౌకర్యాలు తక్కువగా ఉండడం

ఐ. దిగుబడి రేట్లు తక్కువగా ఉండటం. ముఖ్యంగా మాంసకృత్తుల దిగుబడి రేట్లు తక్కువగా ఉండడం

జె. ప్రాథమిక రంగ ఉత్పత్తులనే ఎక్కువగా ఎగుమతి చేయడం

కె. తలసరి విదేశీ వాణిజ్య పరిమాణం తక్కువగా ఉండడంల

యల్. శ్రామిక శక్తిని తక్కువ స్థాయిలోనే వినియోగించడం

**3. జీవన పరిస్థితులు**

ఎ. ఆహారం, ఇతర నిత్యావసరాల మీద ఎక్కువ వ్యయం చేయడం

బి. పౌష్టికాహార లోపం (Mal nutrition, under nutrition)

సి. మరణాల రేట్లు ఎక్కువగా ఉండడం

డి. గృహ వసతి సౌకర్యాల లేమి.

ఈ. పరిసరాల అపరిశుభ్రత, పారిశుద్ధ్య, ప్రజారోగ్య సేవలు అధమ స్థాయిలో ఉండడం

యఫ్. ఆరోగ్య సేవలు చాలినంత లేకపోవడం

జి. సాంస్కృతిక సేవలు, సౌకర్యాలు తగినంత లేకపోవడం

**4. అభిరుచులు (Aptitudes)**

ఎ. శిక్షణా వసతులు లేకపోవడం

బి. విద్యాస్థాయి చాలినంత లేకపోవడం

సి. నిరక్షరాస్యత

డి. అజ్ఞానం, మూఢ నమ్మకాలు

**5. జీవితం పట్ల, పని చేయడం పట్ల దృక్పథం :**

ఎ. క్రమశిక్షణా రాహిత్యం

బి. సమయపాలన లేకపోవడం

సి. కుల, మత, జాతి పరమైన పక్షపాతం

డి. మూఢ నమ్మకాలు

ఈ. దూరదృష్టి లేకపోవడం

యఫ్. అభ్యుదయేచ్ఛ లేకపోవడం

జి. సంపదను పెంచుకునే మనస్తత్వాన్ని కలిగి ఉండడం

హెచ్. సాహసం, చొరవ, ఆవిష్కరణాసక్తి తక్కువగా ఉండడం

ఐ. తమ వారితో కాక బయటి వ్యక్తులతో కలసి పని చేయలేకపోవడం

జె. భౌతిక శ్రమను ఏవగించుకోవడం

కె. దాస్య ప్రవృత్తి ఎక్కువగా ఉండడం

యల్. వ్యక్తిగత పరిశుభ్రతా స్థాయి తక్కువగా ఉండడం

యమ్. కుటుంబ నియంత్రణ పద్ధతులు లేకపోవడం

**6. సంస్థాపరమైన ఏర్పాట్లు :**

ఎ. భూ విధానాలు ప్రతికూలంగా ఉండడం

బి. లాభసాటి కాని కమతాల విభజన

సి. శ్రామిక, ఋణ, పెట్టుబడుల మార్కెట్లు తక్కువ స్థాయిలో ఉండటం

డి. జాతీయ, స్థానిక ప్రభుత్వాలు బలహీనంగా ఉండడం

ఈ. రాజకీయ అస్థిరత్వం

యఫ్. అవినీతిమయమైన, అసమర్థ, అరాచక పాలనా వ్యవస్థ

జి. అతిక్రమణకు వీలుకాని, సరళత్వం లేని కుల, వర్గ వ్యవస్థ

హెచ్. అసమానతలు లేని కుల, వర్గ వ్యవస్థ

ఐ. అవకాశాలు లేకపోవడం

జె. నిర్హేతుక న్యాయపాలన

కె. ఒప్పందాలు అమలు చేయకపోవడం

లెబిన్ స్టీన్, మరియు మిర్డాల్ మహాశయులు అల్పాభివృద్ధి దేశాల లక్షణాలను పైన పేర్కొన్న విధంగా సవివరంగా వర్ణించారు. వారి వివరణను బట్టి అల్పాభివృద్ధి దేశాల మౌలిక లక్షణాలను, అభివృద్ధి పథంలో అవి అధిగమించవలసిన రాజకీయ, సామాజిక, సాంస్కృతిక, సాంకేతిక, ఆర్థిక అవరోధాలను గుర్తించవచ్చు.

## 2ఎ.5. అభివృద్ధి చెందుతున్న దేశాల లక్షణాలు

అల్పాభివృద్ధి దేశాలను ఇప్పుడు అభివృద్ధి చెందుతున్న దేశాలుగా పేర్కొంటున్నారు. అభివృద్ధి చెందుతున్న దేశాల లక్షణాలను గురించి వివిధ ఆర్థికవేత్తలు చెప్పిన అంశాలను క్రోడీకరించినట్లయితే ఈ క్రింది వాటిని అభివృద్ధి చెందుతున్న దేశాల ప్రధాన లక్షణాలుగా పేర్కొనవచ్చు. అవి

1. తక్కువ స్థాయి జీవన ప్రమాణాలు
2. తక్కువ స్థాయి ఉత్పాదకత
3. జనాభా పెరుగుదల రేట్లు ఎక్కువ, పరాధీన భారమూ ఎక్కువ
4. అధిక నిరుద్యోగిత, ప్రచ్ఛన్న నిరుద్యోగిత, అల్ప ఉద్యోగిత
5. వ్యవసాయరంగం మీద అధికంగా ఆధారపడటం

దేశాలలో 64 శాతంగాను, అభివృద్ధి చెందిన దేశాలలో 99 శాతం గానూ ఉంది. తృతీయ ప్రపంచ దేశాలలో 300 మిలియన్లపైగా పిల్లలు ప్రాథమిక స్థాయిలోను, మాధ్యమిక స్థాయిలోను బడి మానివేయడం జరిగింది. ఈ దేశాలలోని 842 మిలియన్ల నిరక్షరాస్యులలో 60 శాతం పైగా మహిళలే. అంతేకాక పిల్లలకు పాఠశాలలో చెప్పే చదువు, ఇచ్చే శిక్షణ ఈ దేశాల ఆర్థికాభివృద్ధి అవసరాలకు ఏ మాత్రం సంబంధం లేనిది.

ఇంత వరకు మనం చర్చించిన విషయాల ఆధారంగా ఈ క్రింది లక్షణాలు అభివృద్ధి చెందుతున్న దేశాలకు సామాన్యంగా ఉంటాయని గ్రహించవచ్చు.

1. జాతీయాదాయ స్థాయి తక్కువగా ఉండి, పెరుగుదల రేటు తక్కువగా ఉండడం
2. వాస్తవిక తలసరి ఆదాయ స్థాయి తక్కువగా ఉండటం, అనేక దేశాల్లో దాని పెరుగుదల రేటు స్తంభించటం
3. ఆదాయ అసమానతలు తీవ్రంగా ఉండటం - పై స్థాయిలోని 20 శాతం మంది జనాభా క్రింది స్థాయిలోని 40 శాతం కంటే 5 లేక 10 రెట్లు ఆదాయం పొందటం
4. పై కారణంగా తృతీయ ప్రపంచ దేశాలలో అధిక శాతం నిరపేక్ష పేదరికంలో మ్రగ్గటం. సుమారుగా రెండు బిలియన్ల మంది 370 డాలర్ల కంటే తక్కువ వార్షికాదాయంతో బ్రతుకులు వెళ్ళదీయటం
5. ప్రజానీకంలో ఎక్కువ శాతం మంది అనారోగ్యం, పౌష్టికాహార లోపం, కృశింప చేసే వ్యాధులు, అధిక శిశు మరణాల రేట్లతో బాధపడటం
6. అక్షరాస్యతా శాతం తక్కువగా ఉండటం, మధ్యలో బడి మానివేసే వారి రేటు ఎక్కువగా ఉండటం, విద్యా సౌకర్యాల లేమి, సంబంధం లేని, పనికి రాని విషయాలతో కూడిన పాఠ్య ప్రణాళికలు

ఈ ఆరు లక్షణాల మధ్య ఉండే పరస్పర సంబంధం పేదరికం, అజ్ఞానం, అనారోగ్యాల వ్యాప్తిని బలపరచటమేకాక వీటిని శాశ్వతీకరిస్తుంది.

## 2ఎ.7. తక్కువ స్థాయి ఉత్పాదకత

అభివృద్ధి చెందుతున్న దేశాలలో శ్రామిక ఉత్పాదకత స్థాయి, అభివృద్ధి చెందిన దేశాలతో పోల్చితే చాలా తక్కువ. ఇందుకు తగిన పూరక ఉత్పత్తి కారకాలు (complementary factors) లేకపోవడమో లేక తగినంతగా లేకపోవటమో కారణంగా చెప్పుకోవచ్చు. అంటే భౌతిక మూలధనం, సమర్థవంతమైన యాజమాన్య, నిర్వహణా పద్ధతులను పూరక ఉత్పత్తి కారకాలుగా గుర్తించవచ్చు. వీటితో పాటు అనేక ఇతర అంశాలు కూడా ఉత్పాదకతను ప్రభావితం చేస్తాయి. కార్మికుల, యాజమాన్యం దృక్పధాలు ముఖ్యంగా ప్రయోగం చెయ్యటానికి ఆవిష్కరణలు సాధించటానికి ఆసక్తి, అభ్యుదయేచ్ఛ శారీరక శ్రమ, అధికారం, దోపిడీల పట్ల ఉండే అభిప్రాయాలు ముఖ్యమైనవి. అట్లాగే నిర్వహణా పద్ధతులు ఉత్పాదకత పెంచేందుకు చేపట్టే వ్యవస్థాపరమైన చర్యలు కూడా ప్రధానమైనవే. అలాగే తక్కువ ఆదాయ స్థాయికి తక్కువ ఉత్పాదకతకు మధ్య సహ సంబంధం ఎక్కువగా ఉంటుంది. పౌష్టికాహార లోపం వలన, తగినంత ఆహారం లేకపోవడం వలన పిల్లల మానసిక శారీరక పెరుగుదల వయసుకు తగినట్లు ఉండదు. వీరు శ్రామికులు అయ్యాక వీరి ఉత్పాదకత మీద వాటి ప్రభావం ఉంటుంది. చేసే పనిలో అలసత్వం కారణంగాను, రోజు వారీ పని ఒత్తిడిని తట్టుకోవటానికి కావలసిన భౌతిక, మానసిక సామర్థ్యం లేకపోవటం వలననూ ఉత్పాదకత తక్కువగా ఉంటుంది.

కనుక తక్కువ జీవన స్థాయి, తక్కువ ఉత్పాదకత ఒక దాన్ని మరొకటి బలపరచేవిగా ఉంటాయి. అల్పాభివృద్ధికి కారణంగాను, అల్పాభివృద్ధి ప్రకటితమయ్యే అంశాలుగాను ఉంటాయి. గున్నార్ మిర్డాల్ తన సిద్ధాంతమైన 'వర్తులాకార సంచిత సకారణత్వం' (circular cumulative casusation) లో తక్కువ జీవన స్థాయికి, తక్కువ ఉత్పాదకతకు మధ్య ఉన్న ఒక దాన్ని మరొకటి బలపర్చుకునే చర్యను గురించి వివరిస్తాడు. ఆటువంటి చర్యలు అల్పాభివృద్ధికి కారణం అవుతాయని సోదాహరణంగా నిరూపించారు.

## 2ఎ.8. అధిక జనాభా మరియు పరాధీనత భారం (Dependency Burden)

ప్రపంచ జనాభాలో $\frac{4}{5}$ వ వంతు అభివృద్ధి చెందుతున్న దేశాలలోనూ, $\frac{1}{5}$ వ వంతు అభివృద్ధి చెందిన దేశాలలోనూ ఉన్నారు. అంటే అభివృద్ధి చెందుతున్న దేశాలు అధిక జనాభాతో భాద పడుతున్నాయన మాట. జనన మరణ రేట్లు రెండూ అభివృద్ధి చెందిన, చెందుతున్న దేశాల మధ్య పరస్పరం భిన్నంగా ఉంటాయి. అభివృద్ధి చెందుతున్న దేశాలలో జనన రేట్లు చాలా ఎక్కువగా అంటే ప్రతి వెయ్యికి 30 నుండి 40 వరకూ ఉంటాయి. అదే అభివృద్ధి చెందిన దేశాలలో అందులో సగం కంటే తక్కువగా ఉంటాయి. ప్రతి వెయ్యికి 20 కంటే తక్కువ జనన రేట్లు ఉన్న అభివృద్ధి చెందుతున్న దేశాలు చాలా తక్కువ. కాని జనన రేట్లు అంతకంటే ఎక్కువ ఉన్న అభివృద్ధి చెందిన దేశం మచ్చుకైనా కనపడదు.

మరణ రేట్లు కూడా అభివృద్ధి చెందుతున్న దేశాల్లో ఎక్కువే. అయితే ఇటీవలి కాలంలో మెరుగైన ఆరోగ్య సేవలు అందుబాటులోకి రావటం వలన, అంటు వ్యాధులను కొంతవరకు నియంత్రించినందు వలన మరణ రేట్లలో అభివృద్ధి చెందిన, చెందుతున్న దేశాల మధ్య వ్యత్యాసం బాగా తగ్గింది. అందువలన చైనాను మినహాయిస్తే, మిగిలిన తృతీయ ప్రపంచ దేశాల జనాభా పెరుగుదల రేటు సగటున 2 శాతం ఉంది. చైనాలో 2.3 శాతంగా ఉంది. అభివృద్ధి చెందిన దేశాల్లో జనాభా పెరుగుదల రేటు సగటున 0.5 శాతం మాత్రమే.

జనన రేట్లు ఎక్కువగా ఉండటం వలన అభివృద్ధి చెందుతున్న దేశాల్లో జనాభాలో 15 సంవత్సరాల కంటే తక్కువ వయసు ఉన్నవారు 40 శాతంగా ఉన్నారు. అదే అభివృద్ధి చెందిన దేశాల్లో 15 సంవత్సరాల లోపు వారు 20 శాతం కంటే మించిలేరు. కనుక అభివృద్ధి చెందుతున్న దేశాలలో పనిచేస్తున్నవారు, అభివృద్ధి చెందిన దేశాలలో పనిచేస్తున్న వారి కంటే రెట్టింపు మంది పోషణ భారాన్ని భరించవలసి ఉంటుంది. అయితే 65 సంవత్సరాలు పై బడిన వారి శాతం అభివృద్ధి చెందిన దేశాల్లో అభివృద్ధి చెందుతున్న దేశాలతో పోల్చితే చాలా ఎక్కువగా ఉంటుంది. 15 సంవత్సరాలలోపు వారిని 65 సంవత్సరాల పై బడ్డ వారిని, 15-64 సంవత్సరాల మధ్య వారు పోషించవలసి ఉంటుంది. దీనినే ఆర్థిక పరాధీన భారం (Economic Dependency Burden) గా పిలుస్తారు. ఈ ఆర్థిక పరాధీన భారం అభివృద్ధి చెందుతున్న దేశాలలో 45 శాతంగా ఉంటుంది. తృతీయ ప్రపంచ దేశాలు అధిక జనన రేట్లతో పాటు, అత్యధిక ఆర్థిక పరాధీనతా భారంతో కూడా బాధపడుతూ ఉంటాయి.

## 2ఎ.9. అధిక నిరుద్యోగిత, ప్రచ్ఛన్న నిరుద్యోగిత, అల్ప ఉద్యోగిత

ఈ దేశాల్లో జీవన ప్రమాణ స్థాయి తక్కువగా ఉండటానికి ముఖ్య కారణం లభ్యమయ్యే శ్రామిక శక్తిని పూర్తిగా వినియోగించుకోలేక పోవటమే. అల్ప ఉద్యోగిత రూపంలోనూ, బహిరంగ నిరుద్యోగిత రూపంలోనూ ఇది వ్యక్తీకరణ అవుతుంది. గ్రామీణ, పట్టణ ప్రాంతాలలో పనిచేస్తున్న వారికి వారు చేయగలిగినంత కాలంకంటే తక్కువగానే చేయటాన్ని లేదా పని దొరకటాన్ని అల్ప ఉద్యోగితా అని చెప్పవచ్చు. పనిచేయటానికి సమర్థత ఉండి పనిచేయటానికి ఉత్సుకత చూపిస్తున్నా పని దొరకక పోవటం నిరుద్యోగితగా చెప్పవచ్చు. వీటికి తోడు ప్రచ్ఛన్న నిరుద్యోగిత కూడా అభివృద్ధి చెందుతున్న దేశాలలో ఎక్కువగా ఉంటుంది.

బహిరంగ నిరుద్యోగితా రేట్లు అభివృద్ధి చెందుతున్న దేశాలలో 8 నుండి 15 శాతం వరకు ఉంటాయి. 15-24 సంవత్సరాల మధ్య విద్యార్హతలు ఉన్న వారిలో బహిరంగ నిరుద్యోగితా రేట్లు పై సగటు రేటుకు రెట్టింపు ఉంటుంది. అల్ప ఉద్యోగితా రేటును, ప్రచ్ఛన్న నిరుద్యోగితా రేటును, బహిరంగ నిరుద్యోగితా రేటుకు కలిపితే శ్రామిక శక్తిలో 35 శాతం మేర వినియోగం జరగటం లేదని అధ్యయనాలు తెలియ చేస్తున్నాయి. ఈ దేశాల జనన రేట్లను కూడా పరిగణనలోకి తీసుకుంటే శ్రామికుల సప్లై ఈ దేశాల్లో రాబోయే కొద్ది సంవత్సరాలలో విపరీతంగా పెరిగే అవకాశం ఉంది. వారందరికీ ఉపాధి సౌకర్యాలు కల్పించటం ఈ దేశాల ముందున్న పెద్ద సవాలు. పట్టణ ప్రాంతాలకు, గ్రామీణ ప్రాంతాల నుండి ఉపాధి అవకాశాలను వెదుక్కుంటూ పెద్ద పెట్టున వలసలు పెరుగుతున్నాయి. దానితో పట్టణ ప్రాంతాలలో శ్రామికుల సప్లై సంవత్సరానికి 5 నుండి 7 శాతం మేర పెరుగుతున్నది. కాని పెరుగుతున్న నిరుద్యోగిత, అల్ప ఉద్యోగితలను ఎదుర్కొనటానికి, చదువుకున్న నిరుద్యోగులలో పెరుగుతున్న నిరాశ, నిస్పృహలను నివారించటానికి చేపడుతున్న చర్యలు ఈ సమస్యలను పరిష్కరించలేకపోతున్నాయి.

## 2ఎ.10 వ్యవసాయ రంగం మీద ప్రధానంగా ఆధారపడటం

అభివృద్ధి చెందుతున్న దేశాలలో జనాభాలో అధిక శాతం మంది వ్యవసాయ రంగం మీదే ప్రధానంగా ఆధారపడి గ్రామీణ ప్రాంతాలలో నివసిస్తుంటారు. ఈ దేశాలలో సగటున 65 శాతం మంది గ్రామప్రాంతాలలో ఉంటే, అభివృద్ధి చెందిన దేశాలలో కేవలం 27 శాతం మంది మాత్రమే గ్రామీణ ప్రాంతాలలో ఉంటున్నారు. శ్రామికులలో 58 శాతం మంది అభివృద్ధి చెందుతున్న దేశాలలో వ్యవసాయ రంగంలో ఉంటే, అభివృద్ధి చెందిన దేశాలలో శ్రామికులలో కేవలం 5 శాతం మందే వ్యవసాయరంగంలో ఉన్నారు. అభివృద్ధి చెందిన దేశాలలో స్థూల జాతీయోత్పత్తిలో వ్యవసాయరంగం వాటా 3 శాతం ఉంటే అభివృద్ధి చెందిన దేశాలలో వ్యవసాయ రంగం వాటా 15 శాతంగా ఉంటున్నది. ఉత్పాదకతా రేట్లు చాలా తక్కువగా ఉంటాయి. ఆధునిక, సాంకేతిక విజ్ఞాన కొరత, ఆధునిక పనిముట్లు, యంత్రాలు అందుబాటులో లేకపోవటం ఇందుకు ప్రధాన కారణాలుగా చెప్పవచ్చు. ఉత్పాదకతను పెంచటానికి, భూమి మీద పెట్టుబడులు పెట్టటానికి అనువైన భూ విధానాలు (Land Tenure System) అనుసరించకపోవటము కూడా ఉత్పాదకతా రేట్లు తక్కువ ఉండటానికి కారణం అవుతున్నాయి. చాలా దేశాలలో సగటు కమతాల విస్తీర్ణం ఒకటి నుండి మూడు హెక్టార్ల లోపే ఉంటుంది. ఇంత తక్కువ విస్తీర్ణం గల కమతాలతో హెక్టారుకు పది లేక పదిహేను మందిని ప్రత్యక్షంగానో, పరోక్షంగానో పోషించటం దుర్లభం అవుతుంది.


## 2ఎ.11 ప్రాథమిక రంగ ఉత్పత్తుల ఎగుమతులపై ఆధారపడటం :

అభివృద్ధి చెందుతున్న దేశాలలో అనేకం ప్రాథమిక వస్తూత్పత్తి మీదే ఆధారపడ్డాయి. సహజంగానే వాటి ఎగుమతులు కూడా ప్రాథమిక రంగానికి సంబంధించినవై ఉంటాయి. పెట్రోలియం ఎగుమతి చేసే దేశాలను మినహాయిస్తే ఆసియాయేతర అభివృద్ధి చెందుతున్న దేశాల ఎగుమతులలో 70 శాతం ప్రాథమిక రంగ ఉత్పత్తులే. కేవలం కొన్ని అభివృద్ధి చెందుతున్న దేశాలే పారిశ్రామిక వస్తువులను, సేవలను విదేశాలకు ఎగుమతి చేస్తున్నాయి. తూర్పు ఆసియా దేశాలు సాధించిన ప్రగతి ఎగుమతుల మీద ఆధారపడ్డవే. చైనా, ఇండియా ఇటీవలి కాలంలో ఎగుమతులలో వైవిధ్యాన్ని సాధించగలిగాయి. అనేక అభివృద్ధి చెందుతున్న దేశాలకు ప్రధాన ఆధారం అవి ఎగుమతి చేసే ప్రాథమిక రంగ ఉత్పత్తులే. అయితే ఈ దేశాల ఎగుమతల అభివృద్ధి రేటు, అభివృద్ధి చెందిన దేశాలతో పోలిస్తే చాలా స్వల్పంగా ఉంది. ప్రపంచ వాణిజ్యంలో అతి తక్కువ అభివృద్ధి చెందిన దేశాల వాటా గణనీయంగా పడిపోయింది. అదే సమయంలో అభివృద్ధి చెందిన దేశాల వాటా గణనీయంగా పెరిగింది. ఎగుమతుల అభివృద్ధిలో సాధించిన ప్రగతిలో 1970 దశకంలో కొన్ని OPEC దేశాలు 1980, 90వ దశకాలలో నాలుగు తూర్పు ఆసియా దేశాలు మరికొన్ని క్రొత్త పారిశ్రామికీకరణ చెందిన దేశాలు (NIC) లు ఉన్నాయి. కాని అతి తక్కువ అభివృద్ధి చెందిన చాలా దేశాలలో ఎగుమతులు గణనీయంగా పడిపోయాయి.


## 2ఎ.12. పొదుపు పెట్టుబడుల కొరత

జాతీయ తలసరి ఆదాయాలు స్వల్పంగా ఉండటం వలన అభివృద్ధి చెందుతున్న దేశాలలో పేదరికం ఎక్కువగా ఉంటుంది. కనుక ప్రజలకు పొదుపు చేసే శక్తి తక్కువగా ఉంటుంది. పొదుపు తక్కువైనందున పెట్టుబడులకు కావలసిన మూలధన కొరత ఏర్పడి ఉత్పాదకత తగ్గుతుంది. అందువలన జాతీయాదాయం పెరిగే రేటు కూడా తక్కువగా ఉంటుంది. జనాభాలో పెద్దగా మార్పు లేనపుడు తలసరి ఆదాయం కూడా తక్కువ రేటులో పెరుగుతుంది. అంటే ఈ దేశాలలో పేదరికానికి కారణం పేదరికమే అవుతుంది. ఈ విషయాన్ని నర్క్సే అనే ఆర్థికవేత్త వివరించాడు. మార్కెటు పరిమాణం పరిమితంగా ఉన్నపుడు పెట్టుబడులు పెట్టడానికి ప్రేరణ ఉండదని, మార్కెటు పరిమాణం ఉత్పాదకతపైన అది ఉత్పత్తిలో మూలధనం పైన ఆధారపడతాయని పేర్కొన్నారు. మూలధనం తిరిగి మార్కెటు పరిమాణంపై ఆధారపడి ఉంటుందని ఆయన భావించారు. అభివృద్ధి చెందుతున్న దేశాలు డిమాండువైపు, సప్లై వైపు పేదరికపు విషవలయాలలో చిక్కుకొని ఉంటాయని నర్క్సే సిద్ధాంతీకరించాడు. ఈ పేదరిక విషవలయాలను క్రింద పొందు పరుస్తున్నాం.

**సప్లై దిశ**




**డిమాండు దిశ**




## 2A.13 అవస్థాపనా పెట్టుబడుల కొరత :

ఏ దేశమైనా అభివృద్ధి చెందాలంటే రవాణా, విద్యుచ్ఛక్తి, ఇంధనం, నీరు, మార్కెటు, విద్య, వైజ్ఞానిక, ఆరోగ్య సౌకర్యాలు వంటి వాటిలో అవస్థాపనా పెట్టుబడులు అవసరం. అవస్థాపనా రంగంలో పెట్టుబడులు భారీగా పెట్టవలసి ఉంటుంది. ఈ పెట్టుబడులను ప్రభుత్వమే కల్పించవలసి ఉంటుంది. అనేక అభివృద్ధి చెందుతున్న దేశాలలో అవస్థాపనా సౌకర్యాల కొరత వలన అభివృద్ధి కుంటు పడుతుంది.

## 2ఎ.14 అసంపూర్ణ మార్కెట్లు - అసంపూర్తి సమాచారం

1980, 90 వ దశకాల నుండి అనేక అభివృద్ధి చెందుతున్న దేశాలు స్వేచ్ఛా వాణిజ్య విధానాలను, సరళీకృత ఆర్థిక విధానాలను తమంతటతాముగానో ప్రపంచ బ్యాంకు షరతులకు, ఆదేశాలకు లోబడి అమలు చేస్తున్నాయి. అయితే ఈ విధానల వలన ప్రయోజనం పొందడానికి కొన్ని ప్రత్యేక పరిస్థితులు ఉండాలి. అవి

1. ఒప్పందాలను అమలు పరచగలిగిన న్యాయ వ్యవస్థ అదే విధంగా ఆస్తి హక్కులకు న్యాయ సమ్మతిని ఇవ్వగలిగిన న్యాయ వ్యవస్థ
2. స్థిరమైన నమ్మకమైన జాతీయ కరెన్సీ
3. వివిధ ప్రాంతాల మధ్య వ్యాపార అభివృద్ధికి వీలుగా రవాణా, సమాచారాల వ్యయం గణనీయంగా తగ్గడం
4. వివిధ ప్రాజక్టులకు వాటి లాభదాయకత ఆధారంగా నిధులను, ఋణాలను పంపిణీ చేయగల అభివృద్ధి చెందిన బ్యాంకింగ్, ఇన్సూరెన్స్, పరపతి మార్కెట్లు
5. ఋణ గ్రహీతల నుండి నిధులను తిరిగి రాబట్టుకునేందుకు కావలసిన నియమ నిబంధనలను అమలు చేయగలిగిన వ్యవస్థను కలిగి ఉండడం
6. వినిమయదారులకు, ఉత్పత్తిదారులకు వస్తువుల గురించి, ఉత్పత్తి కారకాల గురించి, వాటి నాణ్యత, ధరలను గురించిన విశ్వసనీయ సమాచారం లభ్యం కావడం.

అనేక అభివృద్ధి చెందుతున్న దేశాలలో పైన పేర్కొన్న వ్యవస్థా పరమైన ఏర్పాట్లు లేవు. మార్కెట్లు అసంపూర్ణంగానూ, సమాచారం అసంపూర్తిగాను ఉండడాన్ని అనేక దేశాలలో గమనించవచ్చు. అసంపూర్ణ మార్కెట్లు, అసంపూర్తి సమాచారం ఆధునిక కాలంలో అల్పాభివృద్ధికి కారణమవుతున్నాయి.

## 2ఎ.15 అంతర్జాతీయ సంబంధాలలో పరాధీనత, దుర్బలత్వం :

ప్రపంచంలో రాజకీయంగాను, ఆర్థికంగాను ధనిక దేశాలదే ఆధిపత్యం. అంతర్జాతీయ ద్రవ్య సంస్థలపైన, అంతర్జాతీయ మార్కెట్లపైన వారిదే పైచేయి. అభివృద్ధి చెందుతున్న దేశాలకు విదేశీ పెట్టుబడుల, సాంకేతిక పరిజ్ఞానపు బదిలీలను, విదేశీ ధన సహాయాన్ని, ధనిక దేశాలు ప్రభావితం చేస్తుంటాయి. ఒక దేశానికి కావలసిన నిధులను, పెట్టుబడులను సాంకేతిక పరిజ్ఞానాన్ని బదిలీ కాకుండా ధనిక దేశాలు నిరోధించగలవు. వారి ఇష్టాను సారం వాటిని బదిలీ చేయగలవు. ఈ కారణంగా అంతర్జాతీయ సంబంధాలలో అభివృద్ధి చెందుతున్న దేశాలు ముఖ్యంగా అతి తక్కువ అభివృద్ధి సాధించిన దేశాలు దుర్బలంగా ఉంటాయి.

ధనిక దేశాల విలువలు, దృక్పధాలు, జీవన పద్ధతులు, సంస్థలు యొక్క ప్రభావం తృతీయ ప్రపంచ దేశాల మీద బలంగా ఉంటుంది. తమ సాంస్కృతిక, సామాజిక అస్తిత్వాన్ని భాషా వైవిధ్యాన్ని అనేక తృతీయ ప్రపంచ దేశాలు కోల్పోయే దిశలో ఉన్నాయి. తృతీయ ప్రపంచ దేశాలకు అనువుకాని రాజకీయ పాలనా వ్యవస్థ, కార్మిక సంఘాల న్యాయ వ్యవస్థ ప్రాశ్చాత్య దేశాల నమూనాలో వలస పాలనా ఫలితంగా ఆయా దేశాలలో నెలకొని ఉన్నాయి.

## 2ఎ.16 ద్వైవిధ్యం (Dualism)

ద్వైవిధ్యం అనేది అభివృద్ధి చెందిన దేశాలలో ఎక్కువగా మనకు కనిపించే లక్షణం. అభివృద్ధి చెందిన ఆధునిక రంగం వెనుక బడిన సాంప్రదాయ రంగాలు ఉంటాయి. ఈ రెండు వైరుధ్యరంగాల సమ్మేళనాన్నే ద్వైవిధ్యంగా పేర్కొనవచ్చు. ఆధునిక సాంకేతిక ఉత్పత్తులు ఆధునిక ద్రవ్య మూలధన మార్కెట్లు, అభివృద్ధి చెందిన బాంకింగ్ రంగం, సాంకేతిక పరిజ్ఞానం, ఆధునిక దృక్పధంతో కూడిన వ్యక్తులు మొదటి రంగం యొక్క లక్షణాలు. వ్యవసాయ రంగంపై ఎక్కువగా ఆధారపడడం, అందులో సనాతన పద్ధతుల ద్వారా వ్యవసాయాన్ని

సాగు చేయడం, సాంప్రదాయక పద్ధతులతో దృక్పధాలతో కూడిన ప్రజలు ఉండడం, వడ్డీ వ్యాపారులపై అసంఘటిత ద్రవ్య మార్కెట్‌పై, వస్తు మార్పిడి పద్ధతిపై ఆధారపడడం మొదలైనవన్నీ మనం రెండవ రంగంలో గమనించవచ్చు. ఈ రంగాన్నే జీవనాధార రంగం అని కూడా అంటారు.

సాధారణంగా అభివృద్ధి చెందిన దేశాలలో రెండు రకాల ఉత్పత్తి పద్ధతులు ఉంటాయి. సాంప్రదాయక ఉత్పత్తి పద్ధతులు, ఆధునిక సాంకేతిక ఉత్పత్తి పద్ధతులు. మొదటివి శ్రమ సాంద్రత గల ఉత్పత్తి పద్ధతులయితే రెండవవి మూలధన సాంద్రత కల ఉత్పత్తి పద్ధతులు. ఈ ఉత్పత్తి పద్ధతుల సమ్మేళనాన్నే సాంకేతిక ద్వైవిధ్యము (Technological Dualism) అంటాము. అలాగే ఈ దేశాలలో అభివృద్ధి చెందిన బ్యాంకింగ్ రంగం ఒక వైపు వడ్డీ వ్యాపారం, అసంఘటిత ద్రవ్యరంగం మరొకవైపు ఉంటాయి. ఈ మిశ్రమాన్నే ఆర్థిక ద్వైవిధ్యం (Financial Dualism) అనవచ్చు. ఈ దేశాలలో సామాజిక ద్వై విధ్యం (Social Dualism) కూడా ఎక్కువగా ఉంటుంది. సాంప్రదాయాన్ని పాటించి, ఉన్న దానితో తృప్తిపడి సామాజిక కట్టుబాట్లను గౌరవించి బ్రతికేవారు ఒక వైపు, ఆధునిక దృక్పధంతో లాభాపేక్షతో ఆదాయ సంపదలను పెంచుకునేందుకు ఏది లాభసాటో అది చేసే వారు మరొకవైపు ఉంటారు. లాభాపేక్షతో పనిచేసేవారికి మంచి చెడుల, పాప పుణ్యాల మీమాంస ఉండదు. లాభ నష్ట ప్రాతిపదిక మీదే వారి జీవన శైలి ఉంటుంది.

## 2ఎ.17. ముగింపు :

అల్పాభివృద్ధిని జాతీయ అంతర్జాతీయ ప్రక్రియగా చూడాలి. పేదరికం, తక్కువ ఉత్పాదకత, జనాభా పెరుగుదల, నిరుద్యోగిత, ప్రాథమిక రంగ ఉత్పత్తుల ఎగుమతి, అంతర్జాతీయ పరాధీనతకు దుర్బలత్వానికి అంతర్గత కారణాలతో పాటు అంతర్జాతీయ కారణాలు కూడా ప్రధానమే. ఆర్థిక సామాజికాభివృద్ధి లక్ష్యసాధన కోసం తృతీయ ప్రపంచ దేశాలు తగిన వ్యూహాన్ని రూపొందించుకోవాలి. దానితో పాటు అంతర్జాతీయ సంబంధాలలో కూడా గణనీయమైన మార్పులు రావాలి. అభివృద్ధి చెందుతున్న దేశాల అవసరాలకు స్పందించే విధంగా అంతర్జాతీయ ఆర్థిక వ్యవస్థ (International Economic Order) లో తగిన మార్పులు వస్తేనే తప్ప అనేక దేశాలు అభివృద్ధి పథంలో ముందుకు వెళ్ళలేవు.

## 2ఎ.18. స్వయం సమీక్షా ప్రశ్నలు

1. అల్పాభివృద్ధిని నిర్వచించండి
2. అభివృద్ధి చెందుతున్న దేశాల లక్షణాలు వివరించండి
3. 'పేదరికానికి కారణం పేదరికమే' వివరించండి
4. అసంపూర్ణ మార్కెట్లు, అసంపూర్తి సమాచారం యొక్క దుష్ఫలితాలు తెలియచేయండి
5. ద్వైవిధ్యం అంటే ఏమిటి - వివరించండి.

## 2ఎ.19. చదువదగిన గ్రంథాలు


(1) Gunnar Myrdal : Asian Drama

(2) Gerald M. Meir : Leading Issues in Economic Development

(3) Benjiman Higgins : Economic Development

(4) Michael P. Todaro : Economic Development

పాఠం - 2 బి

# అభివృద్ధి చెందుతున్న దేశాల మధ్య వైవిధ్యం

## 2 బి.0 లక్ష్యం :

ఈ పాఠ్యాంశాన్ని చదివిన తర్వాత ఈ క్రింది అంశాలను తెలుసుకోగలరు.

- ☆ అభివృద్ధి చెందిన దేశాల మధ్య ఉండే వైవిధ్యం
- ☆ వైవిధ్యం కారణంగా వేరు వేరు విధానాల ఆవశ్యకత

## విషయసూచిక :


2 బి.1 పరిచయం

2 బి.2 విస్తీర్ణం, ఆదాయాలలో తేడాలు

2 బి.3 వలస పాలన నేపథ్యం

2 బి.4 భౌతిక మరియు మానవ వనరులలో వైవిధ్యం

2 బి.5 జాతి మరియు మత పరమైన వైవిధ్యం

2 బి.6 ప్రభుత్వ, ప్రైవేటు రంగాల సాపేక్ష ప్రాధాన్యతలో తేడాలు

2 బి.7 పారిశ్రామిక, వ్యవసాయరంగ స్వరూప స్వభావాల్లో తేడాలు

2 బి.8 రాజకీయ వ్యవస్థ, అధికార పంపిణీలో తేడాలు

2 బి.9 స్వయం సమీక్షా ప్రశ్నలు

2 బి.10 చదువదగిన పుస్తకాలు

2 బి.11 అనుబంధం - దేశాల వర్గీకరణ


## 2బి.1 పరిచయం

అభివృద్ధి చెందుతున్న దేశాలు అన్నీ ఒక మాదిరిగా లేవు. వాటి సమస్యలు స్వాజనీనమైన వాటి మధ్య వ్యవస్థా పూర్వక వైవిధ్యం (Structural Diversity) ఉంది. ఆ దేశాల విస్తీర్ణంలోనూ, చారిత్రక నేపథ్యంలోనూ, భౌతిక, మానవ వనరుల సంపదలో సాంస్కృతిక మత పరమైన అంశాలలోనూ గణనీయమైన తేడాలు ఉన్నాయి. పారిశ్రామిక రంగం యొక్క విస్తృతి, లక్షణాలలోనూ విదేశాల మీద ఆర్థికంగా రాజకీయంగా ఆధారపడటం లోనూ, ప్రభుత్వ ప్రైవేటు రంగాల సాపేక్ష పాత్రలలోనూ దేశాల మధ్య తేడాలు ఉన్నాయి. రాజకీయాధికార పంపిణీలోనూ రాజకీయ, పాలనా వ్యవస్థలోనూ, ప్రజల భాగస్వామ్యంలోనూ అభివృద్ధి చెందిన దేశాల మధ్య గణనీయమైన తేడాలు ఉన్నాయి. ఇప్పుడు ఆ తేడాల గురించి క్లుప్తంగా తెలుసుకుందాం.

## 2బి.2. విస్తీర్ణం, ఆదాయాలలో తేడాలు :

ఒక దేశం యొక్క భౌతిక విస్తీర్ణం, దాని జనాభా, తలసరి ఆదాయం ఆ దేశపు ఆర్థిక సంభావ్యతను (Economic Potential) ను నిర్ణయించటంలో ముఖ్యమైన పాత్ర పోషిస్తాయి. ఈ కీలక అంశాలే ఒక తృతీయ ప్రపంచ దేశానికి మరో తృతీయ ప్రపంచ దేశానికి మధ్య తేడాలను భౌతికపరంగా నిర్దేశిస్తాయి కూడా. ఐక్యరాజ్య సమితి సభ్యులైన 157 అభివృద్ధి చెందుతున్న దేశాలలో 50 లక్షల కంటే తక్కువ జనాభా ఉన్న దేశాలు 87 ఉన్నాయి. 25 లక్షల కంటే తక్కువ జనాభా ఉన్న దేశాలు 58 ఉన్నాయి. 5 లక్షల కంటే తక్కువ జనాభా ఉన్న

దేశాలు 5 ఉన్నాయి. అయితే జనాభాలోనూ, విస్తీర్ణంలోనూ పెద్ద దేశాలైన బ్రెజిల్, భారతదేశం, ఈజిప్టు, నైజీరియా పక్కనే చిన్న దేశాలైన పరాగుయే, నేపాల్, జోర్డాన్, చాద్ ఉన్నాయి. దేశాలు పెద్దవయితే కొన్ని లాభాలు ఉన్నాయి. లభ్యమయే వనరులలో వైవిధ్యం ఉంటుంది. సమాజ వనరులు పుష్కలంగా లభిస్తాయి. పెద్ద జనాభా కారణంగా పెద్ద దేశీయ మార్కెట్ల సౌలభ్యం కూడా ఈ దేశాలకు ఉంటుంది. అందువలన విదేశీ వాణిజ్యం మీద, విదేశాల మీద అంతగా ఆధారపడవలసిన పని ఉండదు. కాని పెద్ద దేశాలలో ప్రాంతీయ అసమానతల సమస్య, ఏర్పాటువాద భావనలు బలంగా ఉంటాయి. పాలనా పరంగా, రాజకీయ పరంగా ఈ దేశాల్లో సంయోజనం (Cohesion) తీసుకొని రావటం పెద్ద సమస్య. దేశాలు పెద్దవయినంత మాత్రాన తలసరి ఆదాయం హెచ్చుగా ఉండవలసిన పని లేదు. వాస్తవానికి పెద్ద దేశాలకు తలసరి ఆదాయాలకు మధ్య సహసంబంధం లేదు. ఉదాహరణకు భారతదేశం సింగపూర్ కంటే జనాభా పరంగా విస్తీర్ణ పరంగా కొన్ని రెట్లు ఎక్కువ. కాని సింగపూర్ తలసరి ఆదాయం భారతదేశం కంటే కొన్ని రెట్లు ఎక్కువ.

## 2బి.3. వలస పాలన నేపథ్యం

ఆఫ్రికా, ఆసియా, లాటిన్ అమెరికా దేశాలు అనేకం ప్రాశ్చాత్య దేశాల వలస పాలన క్రింద అనేక దశాబ్దాలు మ్రగ్గాయి. ముఖ్యంగా బ్రిటన్, ఫ్రాన్స్ దేశాలు, పోర్చుగల్, స్పెయిన్, జర్మనీ, బెల్జియం, నెదర్లాండ్స్ అనేక ఆఫ్రికా, ఆసియా, లాటిన్ అమెరికా దేశాలను తమ వలస దేశాలుగా చేసుకొన్నాయి. శతాబ్దాల వలస పాలన క్రింద దోపిడీకి, నిర్లక్ష్యానికి గురి అయిన కారణంగానే అనేక అభివృద్ధి చెందుతున్న దేశాలలో పేదరికం, అల్పాభివృద్ధి తాండవం చేస్తున్నాయి. వలస పాలకులు ప్రవేశపెట్టిన మూడు ముఖ్యమైన భావనలు ప్రైవేటు ఆస్తి, వ్యక్తిగత పన్నులు, వస్తు రూపంలో కాకుండా ధన రూపంలో పన్నులు చెల్లించటం వలస దేశాల సంప్రదాయ ఆర్థిక రాజకీయ వ్యవస్థలను తీవ్రంగా ప్రభావితం చేసాయి. స్థానిక సమాజాల యొక్క స్వతంత్రతను, స్వయం పాలనా వ్యవస్థలను అవి దెబ్బతీయటమే కాక, అనేక రకాల దోపిడీకి స్థానిక సమాజాలను గురి చేసాయి.

లాటిన్ అమెరికన్ దేశాలకు ఒకే రకమైన వలస చరిత్ర ఉంది. ఆ దేశాలు అనేకం పోర్చుగల్, స్పెయిన్ క్రింద ఉన్నాయి. మిగిలిన వలస దేశాల కంటే లాటిన్ అమెరికా దేశాలకు స్వతంత్రం ముందుగా వచ్చింది. ఈ కారణాల వలన భౌగోళిక పరంగా, జనాభా పరంగా వైవిధ్యం ఉన్నా, ఈ దేశాలు ఇంచు మించు ఒకే రకమైన ఆర్థిక, సామాజిక, సాంస్కృతిక వ్యవస్థలను కల్గి ఉన్నాయి. ఆసియాలో ఇందుకు భిన్నమైన పరిస్థితి నెలకొన్నది. భారతదేశం బ్రిటిషు వారి వలస పాలనలోనూ, వియత్నం ఫ్రెంచి వారి క్రింద, ఇండోనేషియా డచ్ వారి క్రింద, ఫిలిప్పైన్స్ స్పెయిన్, అమెరికాల క్రింద వలస పాలనలో ఉన్నాయి. చైనాలో వివిధ ప్రాంతాలలో వివిధ దేశాల వలస పాలన వివిధ కాలాల్లో ఉంది. వివిధ దేశాల వలస పాలన క్రింద ఉండటం మూలంగానూ, స్థానిక ప్రజల సాంస్కృతిక సామాజిక వైవిధ్యం కారణంగానూ ఆసియా దేశాల సామాజిక ఆర్థిక రాజకీయ వ్యవస్థలలో లాటిన్ అమెరికా దేశాలలో ఉన్నట్లు సారూప్యత లేదు.

## 2బి.4. భౌతిక మరియు మానవ వనరులు

ఒక దేశపు సంభావ్య (potential) అభివృద్ధి ఆ దేశపు భౌతిక మరియు మానవ వనరుల మీద ఆధారపడుతుంది. భౌతిక వనరుల అనుకూలత వలన అభివృద్ధి సాధించిన దేశాలకు ఉదాహరణగా చమురు నిల్వలు సమృద్ధిగా కల అరబ్బు దేశాలను చెప్పుకోవచ్చు. చాద్, యేమన్, హైతీ, బంగ్లాదేశ్ వంటి దేశాలకు భౌతిక వనరులు చాలా పరిమితంగా ఉన్నాయి. భౌగోళిక, వాతావరణ పరిస్థితులు కూడా అభివృద్ధిని ప్రభావితం చేస్తున్నాయి. తైవాన్ ద్వీపం మిగిలిన దేశాల కంటే ఎక్కువ అభివృద్ధిని సాధించడం, సమ శీతోష్ణ దేశాలు ఉష్ణ దేశాల కంటే ఎక్కువ అభివృద్ధి సాధించడం ఇందుకు ఉదాహరణగా చెప్పవచ్చు. అభివృద్ధి చెందుతున్న దేశాలలో కొన్నిటికి వనరులు పుష్కలంగాను, మరికొన్నిటికి పరిమితంగానూ ఉన్నాయి. భౌగోళిక, నైసర్గిక పరిస్థితులు కొన్నిటికి అనుకూలంగాను, కొన్నిటికి ప్రతి కూలంగాను ఉన్నాయి. మానవ వనరుల విషయంలోనూ అభివృద్ధి చెందుతున్న దేశాలకు వైరుధ్యం ఉంది. కొన్ని దేశాలలో జనాభా పరిమితం మరికొన్నింటిలో అపరిమితం. కొన్ని దేశాలలో మానవ వనరుల నైపుణ్య స్థాయి చాలా ఎక్కువగా ఉంటే మరికొన్ని దేశాలలో చాలా తక్కువగా ఉంది. పాలనా పరంగా, రాజకీయ పరంగా కొన్ని దేశాలలో గట్టి వ్యవస్థలుంటే, మరికొన్ని దేశాలలో అస్తవ్యస్త పరిస్థితులు నెలకొని ఉన్నాయి.

## 2బి.5. జాతి మరియు మత పరమైన వైవిధ్యం

జాతి, మతం రెండూ అభివృద్ధి యత్నం విజయవంతం కావడానికి లేక విఫలం కావడానికి దోహదం చేయవచ్చు. అనేక అభివృద్ధి చెందుతున్న దేశాలలో జాతి పరంగా, మత పరంగా వైవిధ్యం ఉంది. అమెరికా, రష్యాల మధ్య దాదాపు 45 సం॥ పాటు సాగిన ప్రచ్ఛన్న యుద్ధం ముగిసాక అనేక దేశాలలో జాతి పరమైన, మత పరమైన ఘర్షణలు చెలరేగాయి. ఇలాంటి సంఘర్షణలు అభివృద్ధి చెందుతున్న దేశాలకు క్రొత్త కాకపోయినా అగ్ర రాజ్యాల ప్రచ్ఛన్న యుద్ధ ప్రభావం ముగిసాక ఇంకా పెరిగాయి. 1990 వ దశకంలో ఆఫ్ఘనిస్తాన్, రువాండా, మొజాంబిక్, శ్రీలంక, ఇరాక్, ఇండియా, సోమాలియా, ఇథియోపియా, లైబీరియా, అంగోలా, బర్మా, సూడాన్, యుగోస్లోవియా, హైతీ, జైరీ, ఇరాక్ వంటి దేశాలలో ఇలాంటి ఘర్షణల వలన అపార ధన నష్టం, ప్రాణ నష్టం జరిగాయి. జాతి పరంగా, మత పరంగా వైవిధ్యం ఎంత ఎక్కువగా ఉంటే రాజకీయ అస్థిరత, అంతర్గత విభేదాలు అంత ఎక్కువగా ఉండవచ్చు. ఇవి అభివృద్ధిని కుంటుపరుస్తాయి. ఇటీవల అభివృద్ధి సాధించిన దక్షిణ కొరియా, తైవాన్, సింగపూరు, హాంగ్‌కాంగ్ వంటి దేశాలు సాంస్కృతిక సజాతీయ దేశాలు.

అలాగని మత పరమైన, జాతి పరమైన వైవిధ్యం అసమానతలకు, అస్థిరత్వానికి దారి తీస్తుందని గట్టిగా చెప్పడానికి కూడా వీలు లేదు. ఎందు కంటే వైవిధ్యం ఎక్కువగా ఉన్న మలేషియా, మారిషస్, జింబాబ్వేలలో వైవిధ్యం ఉన్నా అస్థిరత్వం ఏర్పడలేదు.

వైవిధ్యం అభివృద్ధి యత్నం విజవంతం కావడానికి తోడ్పడుతుందా లేక విషలమవడానికి దారి తీస్తుందా అనేది, వైవిధ్యం ఘర్షణలకు దారి తీస్తుందా లేక సహకారానికి దారి తీస్తుందా అనే అంశంతో ముడిపడి ఉంటుంది.

## 2బి.6. ప్రభుత్వ ప్రైవేటు రంగాల సాపేక్ష ప్రాధాన్యత

అనేక అభివృద్ధి చెందుతున్న దేశాలలో మిశ్రమ ఆర్థిక వ్యవస్థ ఉంది. కొన్ని దేశాలలో ప్రభుత్వ రంగానికి, మరికొన్ని దేశాలలో ప్రైవేటు రంగానికి ఎక్కువ ప్రాధాన్యత ఇవ్వబడింది. ఉదాహరణకు లాటిన్ అమెరికా, ఈశాన్య ఆసియా దేశాలలో ప్రైవేటురంగ పాత్ర ప్రధానం. దక్షిణాసియా, ఆఫ్రికా దేశాలలో ప్రభుత్వరంగానికి ప్రాధాన్యత ఎక్కువ. నిరుద్యోగిత అన్ని దేశాలకూ సమస్య అయినప్పటికీ దానిని పరిష్కరించడానికి అనుసరించే విధానాలలో ఈ దేశాలలో తేడాలు ఉండడం సహజం. ప్రభుత్వ రంగానికి ఎక్కువ ప్రాధాన్యత ఉన్న దేశాలలో గ్రామీణ ఉపాధి కల్పనా కార్యక్రమాలకు ప్రత్యక్ష ప్రభుత్వ పెట్టుబడులు పెంచడానికి కృషి జరుగుతుంది. ప్రైవేటు రంగానికి ఎక్కువ ప్రాధాన్యత ఉన్న దేశాలలో ప్రైవేటు పెట్టుబడులు పెంచడానికి దోహదం చేసే విధానాలను అమలుపరుస్తుంది.

## 2బి.7. పారిశ్రామిక వ్యవసాయ రంగాలు

అభివృద్ధి చెందుతున్న దేశాలు ప్రధానంగా వ్యవసాయక దేశాలు. ఎక్కువ శాతం మంది ప్రజలు వ్యవసాయం మీదే ఆధారపడతారు. ఆసియా, ఆఫ్రికా, లాటిన్ అమెరికా దేశాలలో వ్యవసాయం వృత్తే కాక ఒక జీవన విధానం కూడా. అయితే వివిధ దేశాల వ్యవసాయక వ్యవస్థలో తేడాలున్నాయి. లాటిన్ అమెరికా, ఆఫ్రికా దేశాల మధ్య ఈ తేడాలు గణనీయంగా ఉన్నాయి. ఆసియా, లాటిన్ అమెరికా దేశాల మధ్య భూ విధానాలలో సారూప్యత ఎక్కువ.

పారిశ్రామిక, సేవా రంగాల సాపేక్ష ప్రాధాన్యతలో దేశాల మధ్య తేడాలు చాలా ఎక్కువగా ఉన్నాయి. లాటిన్ అమెరికా దేశాలలో పారిశ్రామిక రంగం పురోగామిగా ఉంది. 1970, 80 వ దశకాలలో తైవాన్, దక్షిణ కొరియా, సింగపూర్‌లు పారిశ్రామికంగా మంచి అభివృద్ధిని సాధించాయి. తృతీయ ప్రపంచ దేశాలలో అతి పెద్దదైన పారిశ్రామిక రంగం ఇండియాలో ఉంది. అయితే దేశ అవసరాలతో పోలిస్తే అది చాలా చిన్నది.

అభివృద్ధి చెందుతున్న దేశాల సమస్యలు ఇంచుమించు ఒకేలా ఉన్నా పరిష్కారాలు మాత్రం వేరు వేరుగా ఉంటాయి. ఆయా దేశాలలోని ప్రాథమిక, సెకండరీ, సేవా రంగాల స్వభావం, నిర్మాణం వాటి మధ్య ఉండే పరస్పర సంబంధం ఆధారంగా వేరువేరు విధానాలను అమలు చేయవలసి ఉంటుంది.

## 2బి.8. రాజకీయ వ్యవస్థ, అధికార పంపిణీ

అభివృద్ధి చెందుతున్న దేశాలలో కేవలం ఆర్థిక విధానాలే అభివృద్ధి పథాన్ని నిర్దేశించలేవు. పాలక వర్గాల ప్రయోజనాలకు అనుగుణంగానే విధానాలు ఉంటాయి. రాజ్యాంగ నియమాల కారణంగానో, జన బాహుళ్యం కోరినందునో, తాత్కాలికంగా అవసరమయినందునో ఆర్థిక సామాజిక మార్పుల కోసం కొన్ని విధానాలను రూపొందించినా పాలక వర్గాల ప్రయోజనాలకు అవి వ్యతిరేకమయితే ఆ విధానాలు అమలుకు నోచుకోవు. కనుక రాజ్యాధికారం ఏ వర్గాల చేతుల్లో ఉన్నదీ అన్నది ప్రధానమైన అంశం అవుతుంది. పెద్ద భూస్వాముల చేతుల్లో అధికారం లాటిన్ అమెరికా దేశాల్లో కేంద్రీకృతమై ఉంది. మధ్య ప్రాచ్యంలో ఆయిల్ షేక్స్, ఫైనాన్షియల్ మొగల్స్ చేతుల్లో అధికారం ఉంది. ఆఫ్రికాలో రాజకీయ నాయకులు, ఉన్నతాధికారుల చేతుల్లోనో ఆసియాలో సంపన్న భూ స్వాములు, పారిశ్రామిక వేత్తల చేతుల్లోనో అధికారం ఉంది. కనుక అభివృద్ధి చెందుతున్న దేశాలలో బలమైన సామాజిక ఆర్థిక మార్పులు తీసుకుని రావాలంటే పోటీ పాలక వర్గాల మద్దతు తప్పనిసరి. లేదా పాలక వర్గాల ప్రాబల్యానికి ధీటుగా బలమైన ప్రజా ఉద్యమాలు నిర్మించబడాలి. ఆర్థిక, సామాజికాభివృద్ధి రాజకీయ, ఆర్థిక, సామాజిక వ్యవస్థలలో సమూలమైన మార్పుల వల్లనే సంభవిస్తుంది.

## ముగింపు

ఈ పాఠ్యాంశంలో అభివృద్ధి చెందుతున్న దేశాలలోని వైవిధ్యాన్ని గూర్చి చర్చించడం జరిగింది. వాటి సమస్యలు పైకి ఒకే విధంగా ఉన్నా ఆయా దేశాలలో నెలకొన్న వైవిధ్యం కారణంగా పరిష్కారాలు వేరు వేరుగా ఉంటాయని తెలుసుకున్నాం.

## 2బి.9. స్వయం సమీక్షా ప్రశ్నలు

1. అభివృద్ధి చెందిన దేశాల మధ్య ఉండే వైవిధ్యాన్ని వివరించండి
2. అభివృద్ధి చెందిన దేశాల సామాన్య లక్షణాలను, వాటి తేడాలను తెలియచేయండి.

## 2బి.10. చదువదగిన గ్రంథాలు

(1) Gunnar Myrdal : Asian Drama
(2) Gerald M. Meir : Leading Issues in Economic Development
(3) Benjiman Higgins : Economic Development
(4) Michael P. Todaro : Economic Development

## 2బి.11 అభివృద్ధి ఆధారంగా దేశాల వర్గీకరణ

ప్రపంచ బ్యాంకు వర్గీకరణ : 10 లక్షల కంటే ఎక్కువ జనాభా కలిగిన దేశాలను 1997 లో వాటి తలసరి ఆదాయం (అమెరికన్ డాలర్లలో) ఆధారంగా 4 కేటగిరీలుగా వర్గీకరించింది.

1. తక్కువ ఆదాయ దేశాలు ($785 కంటే తక్కువ) — (Low Income Countries)
2. మధ్య ఆదాయ దేశాలు ($ 786 - $ 3125) — (Middle Income Countries)
3. ఉన్నత మధ్య ఆదాయ దేశాలు ($ 3126 - $ 9655) — (Upper Middle Income Countries)

4. ఎక్కువ ఆదాయ దేశాలు (> $ 9655) (High Income Countries)

మొదటి మూడు కేటగిరీలలో 107 అభివృద్ధి చెందుతున్న దేశాలు, చివరి కేటరిగిలో 24 మొదటి ప్రపంచ (First world) దేశాలు, రెండు అభివృద్ధి చెందుతున్న దేశాలు (కువాయిట్, అరబ్ ఎమిరేట్సు ఉన్నాయి.)

**ఐక్యరాజ్య సమితి అభివృద్ధి కార్యక్రమం (UNDP) వర్గీకరణ :**

మానవ వనరుల అభివృద్ధి సూచీ ఆధారంగా 174 దేశాలను UNDP మూడు కేటగిరీలుగా వర్గీకరించింది.

1. మానవ వనరుల అభివృద్ధి బాగా ఎక్కువగా ఉన్న దేశాలు (సూచీ విలువ 0.80 నుండి 1.00 వరకు) (High Human Development)
2. మానవ వనరుల అభివృద్ధి మధ్యమంగా ఉన్న దేశాలు (సూచీ విలువ 0.50 నుండి 0.79 వరకు) (Medium Human Development)
3. మానవ వనరుల అభివృద్ధి తక్కువగా ఉన్న దేశాలు (సూచీ విలువ 0.0 నుండి 0.49 వరకు) (Low Human Development)

2003 మానవ అభివృద్ధి నివేదిక ప్రకారం మొదటి కేటగిరీలో 55, రెండవ కేటగిరీలో 86, మూడవ కేటగిరీలో 34 దేశాలు ఉన్నాయి.

ఐక్యరాజ్య సమితి వర్గీకరణ : ప్రపంచ తృతీయ దేశాలను ఐక్యరాజ్య సమితి మూడు రకాలుగా వర్గీకరించింది.

1. అతి తక్కువ అభివృద్ధిని సాధించినవి (మిక్కిలి పేద దేశాలు)
2. చమురు ఎగుమతి చేయని అభివృద్ధి చెందుతున్న దేశాలు (Non-Oil Exporting Countries)
3. చమురు ఎగుమతి చేసే దేశాలు

మొదటి కేటగిరీలో 44, రెండవ కేటగిరీలో 88 మూడవ కేటగిరీలో 13 దేశాలు ఉన్నాయి.

**ఆర్థిక సహకార మరియు అభివృద్ధి సంస్థ (Organisation for Economic Cooperation and Development, OECD)**

OECD అభివృద్ధి చెందుతున్న దేశాలను నాలుగు కేటగిరీలుగా వర్గీకరించింది.

1. తక్కువ ఆదాయం కల దేశాలు (తలసరి ఆదాయం 650 డాలర్ల కంటే తక్కువ) (Low Income countries)
2. మధ్య ఆదాయ దేశాలు (Middle Income countries)
3. క్రొత్తగా పారిశ్రామికంగా అభివృద్ధి చెందుతున్న దేశాలు (Newly Industrialised Countries)
4. చమురు ఎగుమతి చేసే ఒపెక్ దేశాలు

మొదటి కేటగిరీలో 61 దేశాలు, రెండో కేటగిరీలో 73 దేశాలు, మూడో కేటగిరీలో 11 దేశాలు, నాలుగో కేటగిరీలో 13 దేశాలు ఉన్నాయి.

పాఠం - 3

# హేరడ్ - డోమర్ వృద్ధి నమూనా

**లక్ష్యం :**

ఈ పాఠం పూర్తయ్యేటప్పటికి మీరు క్రింది విషయాలు అవగాహన చేసుకుంటారు.

1. హేరడ్ మరియు డోమర్‌ల వృద్ధి నమూనా అనగా ఏమి
2. హేరడ్ - డోమర్ నమూనా యొక్క ప్రమేయాలు మరియు ఈ నమూనాలోని సమిష్టి ఉత్పత్తి ప్రమేయము యొక్క రూపములు
3. హేరడ్ - డోమర్ నమూనా యొక్క పరిమితులు

**విషయసూచిక :**


3.1 విషయ పరిచయం

3.2 హేరడ్ - డోమర్ నమూనా యొక్క ప్రమేయాలు

3.3 హేరడ్ - డోమర్ నమూనా యొక్క పరిమితులు

3.4 సాంకేతిక పారిభాషిక పదాలు

3.5 నమూనా ప్రశ్నలు

3.6 చదువదగిన ఇతర గ్రంథాలు


## 3.1 విషయపరిచయం

ఆర్థికాభివృద్ధికి సాంప్రదాయ ఆర్థిక వేత్త లిచ్చిన వివరణ సంపూర్ణముగానూ లేదు మరియు సంతృప్తికరంగానూ లేదు. వారి యొక్క అవ్యక్త ప్రమేయాలయిన సంపూర్ణ స్టోటీ, అభివృద్ధికి అనుకూలమైన సంస్థలు, ధోరణులు మరియు సామర్థ్యము అప్పటికే ఉంటాయి. తగ్గుతున్న ప్రతిఫలాల సూత్రము, లోప భూయిష్టమైన ఉత్పాదక ఉత్పత్తుల వ్యత్యాసము మరియు స్తబ్దత స్థితి వివాదాస్పదము చాలా దేశాలలో కనిపించిన స్థిరమైన దీర్ఘకాలిక ఊర్ధ్వ ధోరణి ఆర్థిక వ్యవస్థ స్తబ్దత స్థితి వైపునకు కాకుండా దాని నుండి దూరంగా ఉంటుందని తెలియజేశాయి. అందుకే ఆర్థిక విశ్లేషణ సమిష్టి ఆర్థిక సమస్యల నుండి దృష్టిని సూక్ష్మ ఆర్థిక అంశాలవైపు మళ్లించింది. రెండవ ప్రపంచ యుద్ధానంతరం మాత్రమే ఆర్థికాభివృద్ధి గురించిన ప్రశ్న తలెత్తింది. రెండవ ప్రపంచ యుద్ధం తరువాతి సంవత్సరాలలో చాలా దేశాలు రాజకీయ్య స్వాతంత్ర్యాన్ని సంపాదించుకోవటం అవి వాటి ఆర్థిక వెనుకబాటు తనాన్ని గుర్తించేటట్లు చేసి, అవి ఆర్థికాభివృద్ధిని సాధించాల్సిన ఆవశ్యకతను గుర్తించేటట్లు చేసింది. అంతర్జాతీయ శాంతి భద్రతల కొరకు వెనుకబడిన దేశాల అభివృద్ధి ఆవశ్యకతను అభివృద్ధి చెందిన దేశాలు కూడా గుర్తించాయి. దేశ ఆర్థికాభివృద్ధి పైనే సైనిక పటిమ ఆధారపడి ఉంటుంది అన్న నిజాన్ని కూడ గుర్తించారు. పెట్టుబడిదారీ ఆర్థిక వ్యవస్థ పురోగతిలో అస్థిరత్వము, 1930లలోని చేదు అనుభవాలు పునరావృతం అవుతాయేమో అనే భయం మరియు అభివృద్ధి చెందిన దేశాలలో దీర్ఘకాలిక స్తబ్దత ఏర్పడే అవకాశం ఉందేమో అనే భయము ఆర్థిక వేత్తల ఆలోచనలను స్థిర ఆర్థికాభివృద్ధిని సాధించే మార్గాలను అన్వేషించేలా చేసాయి. మానవ మరియు భౌతిక వనరుల సంపూర్ణోద్యోగిత ఆర్థికాభివృద్ధి పైనే ఆధారపడి ఉంటుందని గమనించబడ్డది. కీన్స్ యొక్క స్థూల సమిష్టి విశ్లేషణ వల్ల స్థూల ఆర్థిక సిద్ధాంతాలపై మరల శ్రద్ధ పెరిగింది. కీన్స్ యొక్క ఆలోచనల ఆధారంగా నూతన ఆర్థిక వృద్ధి నమూనాలు రూపొందింపబడ్డాయి. కీన్స్ యొక్క విశ్లేషణ సాధనాలు మార్పు మరియు వృద్ధి ప్రక్రియను

వివరించడంలో దోహదపడ్డాయి. హేరడ్ నమూనా అలాంటి నమూనాలలో మొదటిది. హేరడ్ "An Essay in Dynamic Theory" అన్న ప్రముఖ వ్యాసాన్ని Economic Journal లో మార్చి 1939లో ప్రచురించారు. ఈ వ్యాసము ఆయన 1947లో లండన్ యూనివర్సిటీలో ఇచ్చిన ప్రసంగాలకు ఆధారమయింది. ఆ ప్రసంగాలు 1948లో "Towards A Dynamic Economics" అన్న పేరుతో ప్రచురింపబడ్డాయి. అలాంటి నమూనాలలో మరియొక్కటి అయిన డోమర్ నమూనా వరుసగా 1946, 1947లలో ప్రచురింపబడిన ఆయన వ్యాసాలు "Capital Expansiar, Rate of Growth and Employment" మరియు "Expansion and Employment" లలో వివరించబడ్డది. హేరడ్ మరియు డోమర్ వారి నమూనాలను వేర్వేరుగా రూపొందించనప్పటికీ వారి నమూనాల సారాంశము ఒక్కటే. వాస్తవ జాతీయాదాయంలో నిరంతరాయవృద్ధికి అనువైన పరిస్థితులను నిర్ధారించడమే వారి యొక్క ముఖ్యోద్దేశము. సాంప్రదాయ ఆర్థికవేత్తల లాగానే వీరు కూడా వృద్ధి ప్రక్రియలో మూలధన సంచయనమునకు ప్రాముఖ్యతనిచ్చేరు. మూలధన సంచయనము ఒక వైపు ఆదాయాన్ని సృష్టిస్తుంది. మరియొకవైపు ఆర్థిక వ్యవస్థ యొక్క ఉత్పాదక సామర్థ్యాన్ని పెంచుతుంది. సాంప్రదాయ ఆర్థికవేత్తలు మూలధన సంచయనము యొక్క ఉత్పాదక సామర్థ్యానికి ప్రాముఖ్యతనిస్తూ సరిపోయే డిమాండ్ ఉంటుంది అనిభావిస్తూ డిమాండ్ గురించి ఆలోచించాల్సిన పనిలేదు అని అభిప్రాయపడ్డారు. కాని కీన్స్ తన దృష్టిని సరిపోయే డిమాండ్ అన్న సమస్యపై నిలిపి ఉత్పాదక సామర్థ్యాన్ని గురించి ఆలోచించాల్సిన పనిలేదు అని అభిప్రాయపడ్డారు. కీన్స్ తరువాత రూపొందించిన నమూనాలు కాబట్టి హేరడ్ మరియు డోమర్‌ల నమూనాలు పెట్టుబడి ప్రక్రియలోని రెండు కోణాలను పరిగణలోకి తీసుకున్నాయి.

మూలధన హెచ్చింపునకు పరిమితులు ప్రమేయంతో స్థిర అభివృద్ధి అన్న సమస్యను వివరించే డోమర్ నమూనా పెరుగుతున్న మూలధన నిల్వ యొక్క పూర్తి సామర్థ్య వినియోగానికి అవసరమయ్యే ఆదాయ వృద్ధి రేటును నిర్ధారించడానికి గుణకమును మరియు పెట్టుబడి యొక్క సామర్థ్య సృష్టి ప్రభావాలను విలీనపరచింది. అదే ప్రమేయంతో స్థిర అభివృద్ధికి మార్గముగా హేరడ్ నమూనా ప్రణాళికా పొదుపు మరియు పెట్టుబడుల మధ్య సమానత్వాన్ని సాధించడానికి అవసరమయ్యే ఆదాయ వృద్ధి రేటును నిర్ధారించడానికి గుణకమును మరియు వేగత్వరణ సిద్ధాంతమును విలీనపరచింది. హేరడ్ మరియు డోమర్‌ల మార్గాలు ఒక నాణేనికి రెండువైపులయిన బొమ్మా మరియు బొరుసు లాంటివి. ఎందుకంటే నిజమయిన సమతౌల్య వృద్ధి మార్గానికి మూలధన పూర్తి సామర్థ్య వినియోగమూ అవసరమే మరియు ప్రణాళికా పొదుపు పెట్టుబడుల మధ్య సమానత్వమూ అవసరమే. ఈ విధంగా వివరాలలో తేడా ఉన్నా హేరడ్ డోమర్‌ల నమూనాల సారాంశము ఒకటే. అందుకే హేరడ్ మరియు డోమర్‌ల నమూనాలను కలిపి హేరడ్ - డోమర్ నమూనాగా వివరించడం జరిగింది.

## 3.2 హేరడ్ - డోమర్ నమూనా యొక్క ప్రమేయాలు :

1. ఆర్థిక వ్యవస్థ సంపూర్ణోద్యోగిత స్థాయి వద్ద పనిచేస్తుంది.
2. ప్రభుత్వ వ్యయం, పన్ను విధింపు మరియు విదేశీ వర్తకం లేవు.
3. ఒక యూనిట్ ఉత్పత్తి చేయడానికి అవసరమయ్యే మూలధన మరియు శ్రమ పరిమాణాలు రెండూ కూడా విశిష్టంగా ఇవ్వబడినవి.
4. కాలక్రమంలో శ్రామికశక్తి స్థిరమైనరేటు 'n' తో పెరుగుతుంది. శ్రామిక శక్తి వృద్ధి రేటు 'n' ను ఆర్థికేతరమైన మరియు జన సంఖ్యాక బలాలు నిర్ధారిస్తాయి.
5. ధరలు స్థిరంగా ఉంటాయి
6. మూలధన - ఉత్పత్తి నిష్పత్తి స్థిరంగా ఉంటుంది. దీని యొక్క అర్థం సాంకేతిక ప్రగతి హేరడ్ తటస్థం.
7. సగటు మరియు ఉపాంత పొదుపు ప్రవృత్తులు సమానమే.
8. సర్దుబాటులో వెనుకబాటుతనం ఉండదు.

మూడు సంప్రదాయ కారకాలైన భూమి, శ్రమ మరియు మూలధనములలో ఆర్థిక విధానానికి నిర్వచనం ప్రకారమే భూమి తక్కువ ప్రాధాన్యత కలిగి ఉంది. శ్రామిక శక్తిని ఆర్థికేతరమైన మరియు జన సాంఖ్యక బలాలు నిర్ధారిస్తాయి అన్న ప్రమేయం వల్ల శ్రమ కూడ పరిగణలోకి తీసుకొబడలేదు. అందుకే హేరడ్ - డోమర్ నమూనాలో మూలధనం అనే ఒకే ఒక కారణం వ్యూహాత్మక కారకం, మూలధనం మానవ నిర్మితమైనది మరియు దాని పెంపుదలకు అవకాశం ఉంది. మూలధనాన్ని తేలికగా పరిమాణ సహితంగా నిశ్చయించవచ్చును. కావున నమూనాలో చక్కగా అమరుతుంది. అందువల్ల మూలధనం అనే ఒకే ఒక కారకాన్ని హేరడ్ - డోమర్ నమూనా పరిగణలోకి తీసుకుంది.

ఈ నమూనాలోని సమిష్టి ఉత్పత్తి ప్రమేయము యొక్క రూపము

$Y_t = AK_t$ ---------------- 1

ఇక్కడ Y = వాస్తవిక జాతీయాదాయము

K = మూలధనము

$A = \frac{I}{V}$ = ఉత్పాదకతా నిష్పత్తి లేదా ఉత్పత్తి - మూలధన నిష్పత్తి సూచించే స్థిరాంకము

V = మూలధన - ఉత్పత్తి నిష్పత్తి

t = కాలము

సమీకరణం 1 ని కాలం (t) దృష్ట్యా అవకలనం చేయగా

$$\frac{dy_t}{dt} = A\frac{dk_t}{dt}$$

or

$$\frac{dy_t}{dt} = Asy_t \text{ --------- } 2$$

ఎందుకనగా $\frac{dk_t}{dt} = I_t = S_t = sy_t$

ఇక్కడ I = పెట్టుబడి (మూలధనంలో పెరుగుదల)

S = పొదుపు

$\frac{S}{Y}$ సగటు పొదుపు ప్రవృత్తి

$\frac{\Delta S}{\Delta Y}$ ఉపాంత పొదుపు ప్రవృత్తి

$$s = \frac{s}{y} = \frac{\Delta s}{\Delta y} \text{ or } S = sy$$

$I_t = S_t$ సమతౌల్య స్థితికి నిబంధన

సమీకరణం 2 మొదటి తరగతి అవకలన సమీకరణములిలో చలాంశాలను వేరు చేయ కలిగిన దృష్టాంతము. అంటే

$$\frac{dy_t}{y_t} = As\, dt \text{ --------------- } 3$$

సమీకరణము 3 ను సమాకలనం చేయగా

$$\int \frac{dy_t}{y_t} = \int As\, dt$$

$$\text{or } l_n\, y_t = Ast + c$$

$$\text{or } e^{l_n y_t} = e^{Ast + C}$$

$$\text{or } y_t = e^c\, e^{Ast} \text{ ------------- } 4$$

$t = 0$ దగ్గర $Y_O = e^C$

$e^C$ కి $y_O$ ను సమీకరణము 4 లో ప్రతిక్షేపించగా

$$Y_t = Y_O\, e^{Ast}$$

సంపూర్ణ సామర్థ్య వృద్ధి అన్న అర్థంలో As అర్థవంతమైన సమతౌల్యవృద్ధి రేటు కావాలంటే ఆరంభంలో (అంటే t=0 దగ్గర) మూలధన నిల్వ యొక్క పూర్తి సామర్థ్య వినియోగంను సాధించాల్సి ఉంటుంది. అంటే $Y_O$ అన్నది పూర్తి సామర్థ్య ఉత్పత్తి లేదా t=0 దగ్గర ఉన్న మూలధన నిల్వ ($K_o$) తో $Y_O$ సమతౌల్య సంబంధమును కలిగి ఉండాలి. ఈ సమతౌల్య నిబంధనను $K_O = \frac{I}{A} Y_O$ గా వర్ణించవచ్చును. ఈ నిబంధన అచర సమతౌల్య నిబంధనగా పిలవబడుతుంది.

సమీకరణం $y_t = y_o e^{Ast}$ అనే చరసమతౌల్య నిబంధనకు పూరకంగా అచర సమతౌల్య నిబంధన ఉంటుందని హిక్స్ తెలియజేసారు. ఒక ఆర్థిక వ్యవస్థ సమతౌల్య మార్గాన్ని అనుసరించాలంటే రెండు నిబంధనలను నెరవేర్చాల్సి ఉంటుంది. ఏ ఆర్థిక వ్యవస్థకైనా సమతౌల్య మార్గాన్ని అనుసరించే అవకాశం ఉండదని హిక్స్ భావించేరు. ఒక వేళ చరసమతౌల్య నిబంధన నెరవేరితే అచర సమతౌల్య నిబంధన ఎప్పటికీ నెరవేరదు.

Y = AK అను ప్రమేయము Y = f (K ; L) అనే సమిష్టి ఉత్పత్తి ప్రమేయము యొక్క ప్రత్యేకమైన దృష్టాంతముగా భావించవచ్చు. అంటే

y = min (AK, BL)

అనగా ఉత్పత్తి బ్రాకెట్లలలో ఇవ్వబడిన రెండు సంఖ్యలలో చిన్నది. ఇక్కడ A మరియు B అనేవి $\frac{Y}{K}$ మరియు $\frac{Y}{L}$ అనే స్థిర గుణకములు. పైన పేర్కొన్న ప్రమేయంలో ఉత్పాదకలు $\frac{K}{L} = \frac{B}{A}$ అనే స్థిర నిష్పత్తిలో ఉపయోగింపబడాలి. కావున ఈ ప్రమేయము ఏక ఘాత జాతీయ ప్రమేయము లేకుంటే A మరియు B స్థిరంగా ఉండవు. కాబట్టి ఈ ప్రమేయం మాత్రమే K మరియు L మీద ఆధారపడని స్థిర $\frac{Y}{K}$ ను ఇస్తుంది.

కావున హేరడ్ - డోమర్ నమూనాకు స్థిర ఉత్పాదక గుణకాలే కీలక ప్రమేయము. ఎందుకంటే $\frac{dk}{K} = \frac{dy}{Y}$ కాకుంటే స్థిరవృద్ధి సాధ్యపడదు. హేరడ్ యొక్క అపేక్షించు వృద్ధి రేటు (Warranted Growth rate) ను ఈ విధంగా రాయొచ్చు.

$$g_w = \frac{dk}{K} = \frac{I}{K} = \frac{I/y}{K/y} = \frac{s}{v}$$

హేరడ్ - డోమర్ నమూనా యొక్క ఉపయుక్తత స్థిర $\frac{k}{y}$ నిష్పత్తి మీద ఆధారపడి ఉండదు. ఎప్పుడయితే వారంటెడ్ వృద్ధి రేటును సాధించడం వీలుపడదో అప్పుడు కావాల్సిన ప్రమేయం ఆపేక్షించు $\frac{k}{y}$ నిష్పత్తిలో తగిన మార్పులు తొందరగా రావు, రాలేవు.

వారంటెడ్ వృద్ధి రేటుతో పాటు హేరడ్ పరిచయం చేసిన మరియొక్క భావన సహజవృద్ధి రేటు, $g_n$ సంపూర్ణోద్యోగిత ఉన్నప్పుడు శ్రమ సరఫరాలో వృద్ధి మరియు సాంకేతిక విజ్ఞానంలో మార్పురేటుగా నిర్వచించవచ్చు. ఇవ్వబడిన శ్రమ సరఫరా మరియు ఉత్పాదకతల వృద్ధి రేటుల వద్ద ఒక ఆర్థిక వ్యవస్థ చేరుకోగలిగిన గరిష్ట వృద్ధి రేటు ఇదే. ఒక్కొక్క యూనిట్ ఉత్పత్తికి కావాల్సిన శ్రమ మరియు సాంకేతిక విజ్ఞానం ఇవ్వబడినవి కావున y అయిన జాతీయాదాయం $g_n$ కన్న ఎక్కువైన స్థిరరేటులో పెరగదు. అందుకే y లో క్రమ వృద్ధి జరగాలంటే $g_w$ మరియు $g_n$ ల మధ్య సమానత్వం ఉండాలి. ఒక వేళ $g_w < g_n$ అయితే నిరుద్యోగిత పెరుగుతుంది. పెరుగుతున్న నిరుద్యోగితతో పొసగని సమతౌల్యము అన్న పద్ధతిలో శ్రమమార్కెట్ పనిచేస్తుంది అన్న మరియొక్క ప్రమేయం తీసుకుంటే శ్రమ వృద్ధికి నిబంధన $g_w = g_n$, $g_w = \frac{s}{v}$ మరియు $g_n = \frac{s}{v}$, $g_n$, s మరియు v అన్నియు స్వతంత్రముగా నిర్ణయింపబడతాయి కావున ఇది యాదృచ్ఛికంగా మాత్రమే జరుగుతుంది. అందుకే ఈ ఆర్థిక వేత్తలు సాధారణంగా సంపూర్ణోద్యోగిత క్రమ వృద్ధి సాధ్యపడదు అని చెప్పారు.

## 3.3 హేరడ్ - డోమర్ నమూనా యొక్క పరిమితులు :

జోన్ రాబిన్‌సన్ ప్రకారం హేరడ్ - డోమర్ నమూనా యొక్క పరిమితులేమనగా

1. లాభము మరియు వేతన వాటాల మధ్య ఉన్న భేదాత్మక పొదుపు ప్రవృత్తులను పరిగణలోకి తీసుకోలేదు.
2. సాంకేతిక ప్రగతి ఇటు హేరడ్ తటస్థంగాను లేదా ఆర్థిక వ్యవస్థకు బాహ్యాంశముగాను ఉండవక్కర్లేదు.
3. సాపేక్ష ధరలు మారుతూ ఉంటాయి కావున సూచీ సంఖ్యా సమస్యలు మొత్తము (aggregation) యొక్క ఉపయుక్తతను దెబ్బతీస్తాయి.
4. మూలధనం అనేపదం వేరువేరు భావాలను సూచిస్తుంది. ఒక్కొక్క సారి ఉత్పాదక సామర్థ్యాన్ని ఒక్కొక్కసారి వదులుకున్న సంచయనం వినియోగము (cumulative foregone consumption) ను సూచిస్తుంది.
5. మూలధన వృద్ధి నిరంతరాయముగ ఉండదు. ధోరణిని ఒడుదుడుకుల నుండి వేరుచేయటం కష్టము.
6. ఈ నమూనాలో లాభాలరేటును నిర్ధారించే ఏ సిద్ధాంతమూ లేదు

సోలో హేరడ్ - డోమర్ ఆలోచనా పంథాను గట్టిగా విమర్శించారు. ఏ విషయంలో అనగా దీర్ఘకాలంలో కూడా ఆర్థిక వ్యవస్థ సమతౌల్య వృద్ధి అనే కత్తి అంచుమీద ఉన్నట్లు ఉంటుంది. కీలక కొలబద్దలైన పొదుపు నిష్పత్తి, మూలధన - ఉత్పత్తి నిష్పత్తి మరియు శ్రమ శక్తి పెరుగుదల రేటుల పరిమాణాలు స్థిరంగా ఉండాల్సిన విలువ నుంచి ఏ కొంచెం మారినా పరిణామము పెరుగుతున్న నిరుద్యోగిత లేదా కొనసాగే ద్రవ్యోల్బణం.

ఈ నమూనా దీర్ఘకాలిక సమస్యలను స్వల్పకాలిక సాధనాలతో వివరిస్తుందని సోలో విమర్శించారు. హేరడ్ మరియు డోమర్ దీర్ఘకాలిక అంశమైన వృద్ధిని స్వల్పకాలిక సాధనాలైన గుణకము (multiplier) మరియు వేగత్వరణము (accelerator) లతో వివరించారు.

స్థిర అనుపాతాలు అనే ప్రమేయం అవాస్తవికమైనది ఎందుకంటే వ్యవస్థా పూర్వక సాంకేతిక మార్పులు మరియు సాంకేతికాభివృద్ధి ఉత్పత్తిలో మార్పు తీసుకొస్తాయి అని కూడా సోలో చెప్పారు.

ఈ నమూనా యొక్క మరియొక్క పరిమితి అస్థిరత మరీ హెచ్చుగా చెప్పబడినది. సమతౌల్య మార్గము నుండి ఏర్పడే కొద్ది అతిక్రమణలు ఆర్థిక వ్యవస్థ యొక్క సమతూకమును కదల్చవు అని Hugh Rose చెప్పారు. సమతౌల్య రేటు వేగంగా పెరిగితే సమతౌల్య మార్గము నుండి ఏర్పడే అతిక్రమణల నిరపేక్ష పరిమాణము పెరిగినా కూడా దాని ప్రాముఖ్యత అనురూపంగా తగ్గుతుందని Jorgenson చెప్పారు.

## 3.4. సాంకేతిక పారిభాషిక పదాలు (Technical terms)

| | | |
|---|---|---|
| Accelerator | - | వేగత్వరణం |
| Acceleration Principle | - | వేగత్వరణ సిద్ధాంతము |
| Average property to save | - | సగటు పొదుపు ప్రవృత్తి |
| Capacity Creating effects | - | సామర్థ్య సృష్టి ప్రభావాలు |
| Capital output ratio | - | మూలధన ఉత్పత్తి నిష్పత్తి |
| Differentiation | - | అవకలనం |
| Equilibrium | - | సమతౌల్యము |
| First order differential equation | - | మొదటి తరగతి అవకలన సమీకరణము |
| Fixed coefficients | - | స్థిర గుణకములు |
| Fixed proportions | - | స్థిర అనుపాతాలు |
| Flow equilibrium condition | - | చర సమతౌల్య నిబంధన |
| Full capacity growth | - | సంపూర్ణ సామర్థ్య వృద్ధి |
| Full capacity utilisation | - | పూర్తి సామర్థ్య వినియోగము |
| Integration | - | సమాకలనం |
| Linearly homogeneous function | - | ఏకఘాతస జాతీయ ప్రమేయం |
| Macro aggregate analysis | - | స్థూల సమిష్టి విశ్లేషణ |
| Marginal properity to save | - | ఉపాంత పొదుపు ప్రవృత్తి |
| Multiplier | - | గుణకము |
| Natural growth rate | - | సహజ వృద్ధి రేటు |

| | | |
|---|---|---|
| Planned investment | - | ప్రణాళికా పెట్టుబడి |
| Planned savings | - | ప్రణాళికా పొదుపు |
| Productive Capacity | - | ఉత్పాదక సామర్థ్యము |
| Prolonged inflation | - | |
| Real national income | - | వాస్తవ జాతీయాదాయం |
| Relative Prices | - | సాపేక్ష ధరలు |
| Secular stagnation | - | దీర్ఘకాలిక స్తబ్దత |
| Steady growth | - | స్థిర అభివృద్ధి |
| Steady long - run up trend | - | స్థిరమైన దీర్ఘకాలిక ఊర్ధ్వ ధోరణి |
| Stock equilifrium condition | - | అచర సమతౌల్య నిబంధన |
| Tools of analysis | - | విశ్లేషణా సాధనాలు |
| Warranted growth | - | ఆపేక్షించు వృద్ధి రేటు |

## 3.5 నమూనా ప్రశ్నలు

1. హేరడ్ - డోమర్ నమూనా రూపొందించటానికి దారి తీసిన పరిస్థితులను వివరించి, హేరడ్ - డోమర్ వృద్ధి నమూనాను విమర్శనాత్మకంగా వివరింపుము

2. హేరడ్ - డోమర్ వృద్ధి నమూనాలో వృద్ధి మార్గము కనుగొనబడిన పద్ధతిని వివరించండి. మరియు ఈ నమూనా యొక్క పరిమితులను పేర్కొనండి

3. హేరడ్ - డోమర్ వృద్ధి నమూనాను వివరించి, ఆ నమూనా సరైన వృద్ధి మార్గమును సూచించడంలో సఫలీకృతమైందా, లేదా వివరించండి.

## 3.6. చదువదగిన గ్రంథాలు


(1) Hamberg, D : Models of Economic Growth
Harper & Roa

(2) Hicks, J.R. : Capital and Growth, Oxford Clarendon press

(3) Solow, R.M. : A Model of Growth in sen, A.K. (ed.) Growth Economics Penguin series

పాఠం - 4

# సాంప్రదాయ వృద్ధి నమూనా

## లక్ష్యం

ఈ పాఠం పూర్తయ్యేటప్పటికి మీరు క్రింది విషయాలు అవగాహన చేసుకుంటారు.

1. సాంప్రదాయ వృద్ధి నమూనా అనగా ఏమి, దానితో ముడిపడి ఉన్న అంశాలు.
2. సాంప్రదాయ వృద్ధి మార్గాల జాడ
3. సాంప్రదాయ ఆర్థిక వేత్తల వృద్ధి నమూనా పరిమితులు

## విషయసూచిక :


4.1 విషయ పరిచయం

4.2 సాంప్రదాయ ఆర్థిక వేత్తల వృద్ధి నమూనా పరిమితులు

4.3 సాంకేతిక పారిభాషిక పదాలు

4.4 నమూనా ప్రశ్నలు

4.5 చదువదగిన గ్రంథాలు


## 4.1 విషయపరిచయం

ఇప్పటికాలంలో ఆర్థికాభివృద్ధి అన్న పదానికి ఎంతో ప్రాముఖ్యత ఇస్తున్నాము. ఆ పదాన్ని వర్తమాన కాలంలో ఏ అర్థంతో వాడుకున్నామో దాని గురించి తెలియని కాలంలో కూడా ఆర్థిక చరిత్రలో విస్తరణ విషయంతోను దాని implications ను వివరిస్తునూ, కొన్ని ముఖ్య రచనలు జరిగినవి. కాని క్రమ పద్ధతిలో ఆర్థికాభివృద్ధి విశ్లేషన ఆడం స్మిత్ యొక్క మహా కావ్యము "An Inquiry into The Nature And Causes of The Wealth of Nations" తో మొదలైనది. ఈ పుస్తకం వివిధ దేశాల సంపద అభివృద్ధిలో ఉన్న తేడాలపై ఎక్కువ దృష్టి సారించింది. అప్పటి నుండి ఆర్థికవేత్తలు వివిధ దేశాల అభివృద్ధి రేటులలో ఉన్న తేడాల గురించి విచారణ మొదలు పెట్టారు. స్మిత్ మహా కావ్యము వెలువడటానికి కారణం 18 వ శతాబ్దములో ఇంగ్లాండ్ నవ్య ఆర్థిక వ్యవస్థగా అభివృద్ధి చెందడం మొదలై వ్యవసాయక, పారిశ్రామిక విప్లవంతో వేగవంతం అవ్వడమే. ఒక శతాబ్దము తరువాత ఈ ప్రక్రియ పశ్చిమ యూరప్, అమెరికా సంయుక్త రాష్ట్రాలకు, 19 వ శతాబ్దం ఆఖరికి జపాన్‌కి విస్తరించింది. 1817లో రికార్డో వృద్ధి సిద్ధాంతాన్ని స్మిత్ అభిప్రాయాలను ఆధారంగా తీసుకుని మెరుగుపరిచారు. తరువాత 1863లో మార్క్స్ పెట్టుబడిదారీ విధానం పతన సిద్ధాంతాన్ని స్మిత్ మరియు రికార్డోల పెట్టుబడిదారీ విధానం అభివృద్ధి సిద్ధాంతాలను ఆధారంగా తీసుకుని రూపొందించారు. 1870 నుండి 1920 వరకు ఆర్థికవేత్తల దృష్టి ఆర్థికాభివృద్ధి అన్న సమస్యనుండి ఇతర సమస్యలైన విదేశీ వర్తకం, సహజ వనరులు, సంపూర్ణోద్యోగిత మొదలైన వాటివైపు మరలింది. వృద్ధి వివరణను ఆ కాలంలో నిర్లక్ష్యం చేయడానికి కొంత వరకు కారణం పశ్చిమ యూరప్, ఉత్తర అమెరికాలో వృద్ధి ఫలవంతంగా జరుగుటయే. ఈ పరిమాణము సాంకేతిక విజ్ఞానం (Technology) లో వ్యవస్థాపకులు ప్రవేశపెట్టిన మార్పుల వలన ఏర్పడింది మరియు ఇది రికార్డో యొక్క క్షీణ ప్రతిఫలాలు, సాంప్రదాయ ఆర్థిక వేత్తల స్తబ్ధత స్థితికి వ్యతిరేకము. వ్యవస్థాపకులు సాంకేతిక విజ్ఞానంలో తెచ్చిన మార్పుల వల్ల వృద్ధి జరగడం షుంపీటర్ సిద్ధాంతానికి ఆధారమయింది.

ఆర్థికాభివృద్ధి గల కారణాలు మరియు వృద్ధిని కొనసాగించే కారకాలు ఏవి అన్న అంశాలకు సంబంధించి 18 మరియు 19 వ శతాబ్దాలలో ఆర్థికవేత్తల ఆలోచనల గురించి తెలుసుకోవాల్సిన అవసరం ఉన్నది. ఆ ఆలోచనలు వర్తమాన కాలానికి అనువుగా లేకపోయినా వాటి గురించి తెలుసుకోవాల్సిన అవసరం ఉన్నది. ఎందుకంటే తరువాత ఆ రంగంలో వివరించబడ్డ సిద్ధాంతాలు అంతకన్నా మెరుగయినవి అవునా, కాదా అన్నది నిర్ధారించడానికి వారి యొక్క ఆలోచనలలో భేదాలు ఉన్నా స్మిత్, రికార్డో, మార్క్స్ మరియు షుంపీటర్‌లను సాంప్రదాయ ఆర్థికవేత్తలుగా పరిగణించి వృద్ధికి సంబంధించి వారి యొక్క ఉద్దేశ్యాలను తెలుసుకోవాల్సి ఉంది.

సాంప్రదాయ ఆర్థిక వేత్తలు ఆర్థికాభివృద్ధి మరియు పెట్టుబడిదారీ విధానం అభివృద్ధికి సంబంధించిన అంశాలు గురించి వివరించారు. బ్రైట్ సింగ్ ఆర్థికాభివృద్ధి విషయంలో వారి యొక్క మూలాభిప్రాయాలు ఈ క్రింది అంశాలలో ముడిపడి ఉన్నాయని పేర్కొన్నారు.

1. పొదుపు మరియు మూలధన సంచయనము

2. సాంకేతికాభివృద్ధి

3. వ్యవస్థాపకుని పాత్ర

4. డిమాండ్ మరియు మార్కెట్ విస్తరణ యొక్క ప్రాముఖ్యత

5. సంస్థాగత కారణాలు

6. పెట్టుబడిదారీ విధానం యొక్క పతనం

ఆర్థిక వ్యవస్థ పురోగామి స్థితి నుండి స్థబ్ధత స్థితికి మార్పు చెందుటయే సాంప్రదాయ ఆర్థిక వేత్తల విశ్లేషణలో ముఖ్యాంశము. ఈ పరిణామాన్ని అర్థం చేసుకోవటానికి పైన పేర్కొన్న అంశాల గురించి వివరంగా తెలుసుకోవాల్సిఉంది.

**1. పొదుపు మరియు మూలధన సంచయనము :** సాంప్రదాయ ఆర్థిక వేత్తల ప్రకారం మూలధన సంచయనం ఆర్థికాభివృద్ధికి ముఖ్యకారణం. మూలధన సంచయనం పొదుపు నుండి ఏర్పడుతుంది. పొదుపు ఉత్పత్తి మరియు వినియోగముల మధ్యఉన్న తేడా లాభాలే పొదుపుకు మూలము. శ్రామికులను, భూమిని ఉత్పత్తి కోసం వినియోగించే వ్యవస్థాపకులకు లభించే బహుమతే లాభాలు. ఆర్థిక వ్యవస్థ యొక్క మొత్తము ఉత్పత్తిలో కొంత భాగం శ్రామికులకు వేతన రూపంలోను, కొంతభాగం భూ స్వాములకు భాటకం రూపంలోను చెల్లించబడుతుంది. కాబట్టి లాభాల స్థాయి మొత్తం ఉత్పత్తిలో శ్రామికుల మరియు భూస్వాముల భాగం మీద ఆధారపడి ఉంటుంది. ఈ ఆర్థిక వేత్తల ప్రకారం శ్రామికుల డిమాండ్‌కు అనుగుణంగా శ్రామికుల సరఫరా సవరణ దానికదే జరుగుతుంది. కాబట్టి శ్రామికుల సరఫరాలో కొరత మరియు మిగులు గురించి ఆలోచించాల్సిన అవసరం లేదు. ఈ వ్యవస్థలో వేతన రేటు జీవనాధారస్థాయి దగ్గర స్థిరపడుతుంది. వేతన రేటులో పెరుగుదల శ్రామికుల సరఫరాను పెంచుతుంది మరియు వేతన రేటులో తగ్గుదల శ్రామికుల సరఫరాను తగ్గిస్తుంది. దీని అర్థం జీవనాధార వేతనస్థాయి దగ్గర శ్రామికుల సంపూర్ణోద్యోగిత ఉంటుంది. ఈ విధంగా శ్రామికులకు మొత్తం ఉత్పత్తిలో లభించే భాగం, భూస్వాములకు లభించే భాగము పోను వ్యవస్థాపకులకు చెందే లాభాలనుండి ఏర్పడే పొదుపు పెట్టుబడిగా మారుతుందని ఊహ.

మూలధన సంచయన రేటు లాభాల స్థాయి మీద ఆధారపడి ఉంటుంది. ఎందుకంటే అధిక లాభాలు సంచయనమునకు ప్రేరణ కాని సంచయనమునకు, లాభాలకు మధ్య స్థిరమైన సంబంధము లేదు. రెంటి మధ్య ధనాత్మక సహసంబంధం ఉంటుంది. అందుకే లాభాలు పెరుగుతున్నంతకాలం మూలధన సంచయనము జరుగుతుంది, ఆర్థికాభివృద్ధి జరుగుతుంది. లాభాలు ఎప్పుడయితే నెమ్మదిగా పొదుపరులు అంగీకరించే కనిష్ఠ స్థాయికి చేరుకుంటాయో మూలధన సంచయనము తగ్గి వృద్ధి ఆగిపోతుంది.

ఈ విశ్లేషణ నుండి ఏమి అర్థమవుతుందంటే సాంప్రదాయ ఆర్థికవేత్తల ఆర్థికవృద్ధి నమూనాలో లాభాల ధోరణి ముఖ్యమైన విషయము పొదుపు యొక్క మంచి గుణాలకు స్మిత్ ఎంతో ప్రాముఖ్యతనిచ్చేరు. స్మిత్ మూలధనం పొదుపుతో పెరుగుతుంది మరియు వృధా ఖర్చులు, దుష్ప్రవర్తనతో తగ్గుతుందని అని చెప్పారు. రికార్డో కూడా ఎక్కువ లాభాల రేటు వ్యవస్థాపకులను వాళ్ల ఆదాయంలో కొంతభాగాన్ని

పొదుపుచేయుటకు ప్రేరేపించి మూలధన సంచయన వృద్ధికి దారితీస్తుంది అని చెప్పారు. మార్క్స్ లాభాల రేటు పెట్టుబడిని ప్రభావితం చేస్తుందని చెప్పారు. సాంప్రదాయ ఆర్థికవేత్తలందరూ లాభాలమీద ఆధారపడే మూలధన సంచయనం ఆర్థికాభివృద్ధిలో ఎంతో ప్రముఖపాత్ర కలిగి ఉంటుంది అని అంగీకరించారు.

2. సాంకేతికాభివృద్ధి: మూలధన సంచయనం ఆర్థికాభివృద్ధికి ముఖ్య కారణం. ఎందుకనగా మూలధనం సంచయనం సాంకేతిక విజ్ఞానంను మెరుగుపరచి తద్వారా శ్రామిక ఉత్పాదకతను పెంచుతుంది. శ్రామిక ఉత్పాదకత శక్తిని శ్రమ విభజన పెంచుతుందని స్మిత్ సూచించారు. స్మిత్ అభిప్రాయం ప్రకారం యాంత్రీకరణలో పెరుగుదల మరియు శ్రమ విభజన శ్రామికుల సరఫరాలో పెరుగుదల వల్ల సాధ్యపడుతుంది. యంత్రము శ్రమకు ప్రత్యామ్నాయము కాదు, యంత్రము శ్రమకు పూరకము. శ్రమ సాంద్రత సాంకేతిక జ్ఞానము మార్కెట్ క్రమ విస్తరణకు కారణం అవుతుంది. మార్కెట్ క్రమ విస్తరణ క్రమ ఆర్థికాభివృద్ధికి దారితీస్తుందని స్మిత్ చెప్పారు.

రికార్డో ప్రకారం సాంకేతికాభివృద్ధి మరియు జనాభా పెరుగుదల మధ్య ఉన్న పోటీ పెట్టుబడిదారీ వ్యవస్థ వృద్ధికి కారణమవుతుంది. పెరుగుతున్న జనాభా అవసరాలు తీరాలంటే తక్కువ సారవంతమైన భూములను సాగులోకి తీసుకురావటం, సారవంతమైన భూములను మిక్కుటంగా సాగు చేయటం చేయాల్సి ఉంటుంది. ఏది జరిగినా శ్రామికుల ఉపాం ఉత్పాదకత తగ్గుతుంది. సాంకేతికాభివృద్ధి మాత్రమే దీనిని జరగకుండా చేయగలదు.

సాంకేతికాభివృద్ధి అవసరాన్ని మార్క్స్ కూడా గుర్తించారు. పెట్టుబడికి మరియు సాంకేతిక విజ్ఞానం మధ్య సంబంధాన్ని గురించి స్పష్టంగా పేర్కొన్నారు. మిగులు విలువ పెట్టుబడికి వనరు. సాంకేతికాభివృద్ధికి శ్రామిక ఉత్పాదకతను పెంచుతుంది కాబట్టి పెట్టుబడి పెరుగుతుంది. పెట్టుబడిలో పెరుగుదల నవకల్పనలకు దారితీసి లాభాల రేటును పెంచుతుంది.

3. వ్యవస్థాపకుని పాత్ర : సాంప్రదాయ ఆర్థికవేత్తలందరిలో వ్యవస్థాపకుడు ఆర్థికాభివృద్ధిలో ముఖ్య పాత్ర వహిస్తాడు అని చెప్పింది షుంపీటర్. షుంపీటర్ చక్రీయ ఉత్పత్తి వ్యవస్థ (Circular Organisation of Production) అనే ఆలోచనను ప్రవేశపెట్టారు. దాని ప్రకారం ఆఖరి ఉత్పత్తి విలువ ఉత్పత్తి సాధనాల వ్యయాల మొత్తమును మించితే వ్యవస్థాపకుని లాభం చేకూరుతుంది. లాభాలు ఎంత పెరిగితే వ్యవస్థాపకుని చురుకుదనం అంతగా పెరిగి అభివృద్ధి కూడా అంత చురుకుగా సాగుతుంది. మిగులు పెరుగుదల క్రొత్త వస్తువులు ఉత్పత్తి చేయబడటము, క్రొత్త మార్కెట్ కనుగొనబడటము, ముడి సరుకుల కొత్త వనరులు కనుగొనబడటము లాంటి నవ కల్పనల మీద ఆధారపడి ఉంటుంది.

4. మార్కెట్ విస్తరణ మరియు డిమాండ్ : శ్రమ విభజన, యంత్ర వినియోగము మరియు ఉత్పత్తి పెరుగుదల మార్కెట్ విస్తరణ వల్ల జరుగుతాయని స్మిత్ సూచించారు. డిమాండ్‌లో క్రమ వృద్ధి లేకుంటే బహిర్గత ఆదాలు ఏర్పడవు. దేశీయ మార్కెటులో డిమాండ్ చరమసీమ (saturation) కు చేరుకున్నా, అంతర్జాతీయంగా మార్కెట్ విస్తరణ ఆర్థికాభివృద్ధి కొనసాగటానికి దోహదం చేస్తుంది. సాధించిన అభివృద్ధిని కొనసాగించాలంటే డిమాండ్ ముఖ్యమని మాల్థస్, మార్క్స్ చెప్పారు.

స్మిత్ పొదుపు యొక్క మంచి గుణాలకు ప్రాముఖ్యతనిచ్చారు. కాని మాల్థస్ మొత్తము వినియోగము శ్రామికుల వినియోగము మరియు పెట్టుబడిదారుల వినియోగము యొక్క మొత్తము అని చెప్పూ, పెట్టుబడిదారుల వినియోగంలో తగ్గుదల మొత్తము డిమాండులో తగ్గుదలను కలిగిస్తుందని చెప్పారు. పెట్టుబడి అవకాశాలు లభించినంతవరకు పెట్టుబడి పెరుగుతూ పొదుపులో పెరుగుదలకు దారితీస్తుంది. పెట్టుబడి అవకాశాల పరిధి స్థాయిని చేరుకున్న తరువాత కూడా పొదుపు ఇంకా కొనసాగితే వినియోగం ఎంత తగ్గుతుందంటే పెట్టుబడికి ప్రతికూలత ఏర్పడుతుంది.

మార్క్స్ వినియోగంలో ముఖ్యవాటా శ్రామికులదవుతుందని అభిప్రాయపడ్డారు. శ్రామికుల వినియోగం వేతన నిధి మీద ఆధారపడి ఉంటుంది. అందుకే ఆర్థికాభివృద్ధి కొనసాగాలంటే వేతన నిధిలో పెరుగుదల మొత్తము ఆధాయానికి అనుపాతంగా ఉండాలి.

5. సంస్థాగత కారణాలు : సరియైన పరిపాలనా వ్యవస్థ, స్థిరమైన ప్రభుత్వము, సరిగా నిర్వహించబడే ఆర్థిక సంస్థలు, వ్యక్తులు మరియు ఆస్తులకు రక్షణనివ్వగలిగిన న్యాయ వ్యవస్థ, ఉత్పత్తి సాధనాల సమర్థ నిర్వహణ సరళమైన చక్కగా నిర్వచింపబడిన భూమి హక్కు మరియు వారసత్వ వ్యవస్థ, అనుకూలమయిన సమాజ ధోరణి ఆర్థికాభివృద్ధికి ముఖ్యమైన అవసరాలు.

స్మిత్ ప్రకారం ఆర్థికవ్యవస్థను అనాగరిక స్థితి నుండి అత్యున్నత సంపద కలిగిన స్థాయికి చేర్చటం మరియొక్క ముఖ్య అవసరము. ఇది జరిగితే శాంత, సరళ పన్నులు మరియు సరైన న్యాయ వ్యవస్థ వాటంతటఅవే వస్తాయి. మాల్టస్ జనాభా పరిమాణమును ప్రభావితం చేసే సామాజిక మరియు వ్యవస్థా పూర్వక అంశాలు మరియు ప్రజా ధోరణులను చేర్చేవి వీటితో పాటు మాల్టస్ ప్రజల యొక్క సత్ప్రవర్తనను కూడా ఆర్థికాభివృద్ధికి తోడ్పడే అంశంగా పేర్కొన్నారు.

**6. పెట్టుబడిదారీ విధాన పతనం :** సాంప్రదాయ ఆర్థిక వేత్తలందరూ అంతిమంగా పెట్టుబడిదారీ విధానం పతనమవుతుందని చెప్పారు. స్మిత్ స్థిర ప్రతిఫలాలు ఉంటాయని భావించారు. దీనితో పాటు పెట్టుబడిదారుల మధ్య పెరిగే పోటీ మరియు వనరులు అయిపోవుటవలన పెట్టుబడిదారీ విధానం పతనమవుతుందని స్మిత్ చెప్పారు. స్మిత్ మూలధన నిల్వ పెరుగుదల వేతనాల పెరుగుదలకు దారితీసి లాభాలు తగ్గేల చేస్తుందని చెప్పారు. లాభాల రేటు నష్టభయాన్ని భరించడానికి సరిపోయినంత వరకు సంచయనం జరుగుతుంది. నష్ట భయాన్ని భరించడానికి సరిపోని లాభాల రేటు పొదుపును నిరుత్సాహ పరుస్తుంది. ఈ విధంగా మూలధనానికి డిమాండ్ పెరుగుతున్న పోటీ మరియు తక్కువ లాభాల స్థాయి వల్ల పడిపోతుంది. పొదుపుకు డిమాండ్ లేకపోవడం వల్ల వడ్డీ రేటు తగ్గుతుంది. వడ్డీరేటులో తగ్గుదల పొదుపును, సంచయనాన్ని తగ్గిస్తుంది. సంచయనము ఆగిపోయినపుడు భవిష్యత్తులో వృద్ధికి అవకాశాలు సన్నగిల్లుతాయి. ఆర్థికవ్యవస్థ క్రమంగా స్తబ్ధత స్థితికి చేరుకుంటుంది.

రికార్డో క్షీణ ప్రతిఫలాలుంటాయని భావిస్తూ పెట్టుబడిదారీ విధానం పతనాన్ని వివరించారు. పెరుగుతున్న జనాభా తక్కువ సారవంతమైన భూములను సాగులోకి తీసుకురావడం, సారవంతమైన భూములను మిక్కుటంగా సాగుచేయటం అవసరమయ్యేటట్లు చేస్తుంది. శ్రామికుల ఉపాంత ఉత్పత్తి తగ్గుతుంది. వేతనము జీవనాధార వేతనముకన్నా తగ్గటానికి అవకాశం లేనందువల్ల, పెరుగుతున్న జనాభావల్ల వేతన నిధిలో పెరుగుదల కనిపిస్తుంది. తక్కువ సారవంతమైన భూముల సాగు భాటకాన్ని పెంచుతుంది. వేతన నిధి మరియు భాటకంలో పెరుగుదల లాభాలు పడిపోయేటట్లు చేస్తుంది. లాభాలు తగ్గటం వల్ల పెట్టుబడి ఆగిపోతుంది, సాంకేతికాభివృద్ధి కుంటుపడుతుంది, వేతన నిధి పరిమాణం తగ్గుతుంది, జనాభా పెరుగుదల ఆగిపోతుంది. చివరకు ఆర్థిక వ్యవస్థ స్తబ్ధత స్థితికి చేరుకుంటుంది. స్మిత్ చెప్పినట్లుగా ఆర్థిక వ్యవస్థ నెమ్మదిగా, నిలకడగా స్తబ్ధత స్థితికి చేరుకోదు అని రికార్డో అభిప్రాయం. సాంకేతికాభివృద్ధి పతనాన్ని అప్పుడప్పుడు తాత్కాలికంగా తప్పిస్తుంది.

వృద్ధి యొక్క వివరణలో మార్క్స్ పెట్టుబడిదారీ విధాన పతనాన్ని రెండు కోణాల నుండి వివరించారు : సామాజిక మరియు ఆర్థిక కోణాలు. ఆర్థిక కోణం గమనిస్తే మిగులు విలువ మూలధన నిల్వను రెండు విధాలుగా పెంచుతుంది. మూలధన సాంద్రత మరియు సాంకేతికాభివృద్ధి శ్రామికుల ఉత్పాదకతను పెంచుతాయి. దీనివల్ల తగ్గే శ్రామికుల ఆవశ్యకత వేతనాలలో పెరుగుదలను అండగిస్తుంది. ఉత్పాదకతలో పెరుగుదల వల్ల పెరిగిన ఉత్పత్తి మరియు వేతనములో పెరుగుదల ఉండక పోవడం సరఫరా కన్నా వినియోగస్థాయి తక్కువగా ఉండేటట్లు చేస్తాయి. దీని వల్ల లాభాలు తగ్గి పెట్టుబడిదారీ విధానం పతనమవుతుంది.

షుంపీటర్ ప్రకారం వ్యవస్థాపకత్వానికి అననుకూల వాతావరణం వల్ల పెట్టుబడిదారీ విధానం పతనమవుతుంది. సామాజిక, రాజకీయ పరిస్థితులు వ్యవస్థాపకునికి అనుకూలించినంత కాలం వృద్ధి జరుగుతుంది. నూతన ఉత్పాదన వ్యవస్థ పద్ధతుల అభివృద్ధి, సరళీకృత అభిప్రాయాల వ్యాప్తి, పెరుగుతున్న పన్ను విధింపు, ప్రభుత్వంచే లాభాల నియంత్రణ, కార్మిక సంఘాల వల్ల పెరిగే వేతనాలు, శ్రామిక తరగతిపై పెరుగుతున్న ప్రభుత్వ శ్రద్ధ, ప్రస్తుత సామాజిక స్థితిపై మేధావుల విమర్శ పెట్టుబడిదారీ విధానం పతనానికి దారి తీస్తాయి. ఆర్థిక కారణాల కన్నా వ్యవస్థాపూర్వక కారణాలే పెట్టుబడిదారీ విధానం అంతమయ్యేటట్లు చేస్తాయని షుంపీటర్ పేర్కొన్నారు.

ఈ వివరణ చరిత్ర మొత్తం ఏకస్వామ్యం కాని పెట్టుబడిదారీ వాతావరణంలో జరిగిందని సాంప్రదాయ ఆర్థికవేత్తలు అభిప్రాయపడ్డారని తెలియజేస్తుంది. సాంప్రదాయ ఆర్థిక వేత్తల నమూనాలో ముఖ్యవిషయము ఆర్థిక వ్యవస్థ పురోగామి స్థితి నుండి స్తబ్ధత స్థితికి చేరుకొనుట మరియు అంతిమంగా పెట్టుబడిదారీ విధానం పతనమవటం.

ఇర్మా ఏడెల్‌మన్ సాంప్రదాయ ఆర్థికవేత్తల నమూనాలలో వృద్ధి మార్గాల జాడను (growth paths traced) క్రింది విధంగా వివరించారు.

ఆడం స్మిత్ : $Y = y\left[K_0, L_0, N_0, \alpha_1, \ldots\ldots\ldots, \alpha_n ; \bar{U}(t)\right]$.

డేవిడ్ రికార్డో : $Y = y\left[K_O, N_O, L_O, \alpha_1, \ldots\ldots, \alpha_n ; \bar{U}(t)\, \bar{S}(t)\right]$

కార్ల్‌మార్క్స్ : $Y = y\left[K_O, L_O, S_O, U_O, t; \alpha_1, \ldots\ldots, \alpha_n\right]$

షుంపీటర్ : $Y = y\left[K_O, N_O, S_O, U_O; t; \alpha_1, \ldots\ldots, \alpha_n ; \bar{L}(t)\right]$

ఇక్కడ $Y$ = ఉత్పత్తి

$y$ = ప్రమేయము

$K$ = మూలధనం

$N$ = భూమి

$L$ = శ్రమ

$S$ = సాంకేతికాభివృద్ధి

$U$ = సంస్థాగత కారణం

$t$ = కాలము

$K_o, L_o, N_o, S_o$ మరియు $U_o$ = ఆరంభ స్థితులు

$\alpha_1, \ldots\ldots, \alpha_n$ = నిర్మాన సంబంధ కొలబద్దలు

$\bar{U}(t)$ = సంస్థాగత పర్యావరణంలో చారిత్రాత్మక మార్పులు

$\bar{S}(t)$ = బహిర్గతంగా నిర్ణయింపబడిన సాంకేతిక కారణాలు

$\bar{L}(t)$ = బహిర్గతంగా నిర్ణయింపబడిన శ్రామికవృద్ధి

## 4.2 సాంప్రదాయ ఆర్థికవేత్తల వృద్ధి నమూనా పరిమితులు :

సంప్రదాయ ఆర్థిక వేత్తలు ఆర్థికాభివృద్ధిని ప్రభావితం చేసే అంశాలుగా వేటిని పేర్కొన్నారో అవి ఆనాటి నుండి ఈనాటి వరకు హేతుబద్ధంగానే కనిపిస్తున్నాయి. కాని ప్రపంచంలోని చాలా దేశాల్లో పెట్టుబడిదారీ ఆర్థిక వ్యవస్థలలో విపరీత పెరుగుదల, శ్రామికుల జీవన స్థితిగతులలో క్రమమైన అభివృద్ధి, పెట్టుబడిదారులు శ్రామికుల మధ్య తగ్గుతున్న వ్యత్యాసము ఇవన్నీ పెట్టుబడిదారీ విధానానికి సంబంధించి సాంప్రదాయ ఆర్థికవేత్తల అభిప్రాయాలకు వ్యతిరేకంగా ఉన్నాయి.

సాంప్రదాయ ఆర్థిక వేత్తలలో కొందరైన స్మిత్, మార్క్స్, మాల్థస్ ఆర్థిక వెనుకుబాటు తనానికి కారణాలు ఆసియా దేశాలైన భారతదేశం మరియు చైనాలలోని పరిస్థితులను దృష్టిలో పెట్టుకుని వివరించారు. కాని ఎక్కువ మంది ఆర్థికవేత్తలు వాళ్ల చుట్టుప్రక్కల ఉన్న దేశాలలోని పరిస్థితులను బట్టి ప్రభావితమయ్యేరు.

వ్యవస్థాపకునికి సంబంధించి ఈ ఆర్థికవేత్తల ఆలోచనా, ముఖ్యంగా షుంపీటర్ యొక్క ఆలోచనా, ఇప్పటి అభివృద్ధి చెందని దేశాలకు ఏమాత్రం వర్తించదు అని ఒక విమర్శ ఉన్నది.

సాంప్రదాయ ఆర్థిక వేత్తల దృష్టిలో పెట్టుబడి కొనసాగటానికి అవకాశాలు మరియు తలసరి ఆదాయం యొక్క హెచ్చుస్థాయి రెండు ప్రమేయాలపై ఆధారపడి ఉంటుంది. అవి క్షీణ ప్రతిఫలాలు మరియు మాల్థస్ జనాభా సిద్ధాంతం. 19 వ శతాబ్దములో సాంకేతికాభివృద్ధి మరియు అభివృద్ధి చెందుతున్న చాలా దేశాలలో ఉత్పత్తిలో వేగంగా ఉన్న వృద్ధి ఆర్థిక మార్పు, స్తబ్దత స్థితి వైపునకు కాకుండా దాని నుండి దూరంగా ఉంటుందని తెలియచేసాయి. దీని అర్థం క్షీణ ప్రతిఫలాలకు వ్యతిరేక దిశలో పనిచేసే సాంకేతికాభివృద్ధిని సాంప్రదాయ ఆర్థికవేత్తలు

తక్కువగా అంచనా వేశారు. మాల్థస్ సిద్ధాంతము కూడా పశ్చిమ దేశాలలో జనాభాలో మార్పులను వివరించలేకపోయింది. ఈ సిద్ధాంతాన్ని పరిగణనలోకి తీసుకోకపోతే శ్రమకు జీవనాధార వేతనము చెల్లించబడుతుంది అన్నదానికి ఆధారం ఉండదు. అందుకే ఆర్థికాభివృద్ధికి సంబంధించి సాంప్రదాయ ఆర్థికవేత్తల ముగింపు పశ్చిమ దేశాలలో ఆర్థిక ప్రవర్తనకు సంబంధించి ఆచరణ యోగ్యంకాని ప్రమేయాల మీద ఆధారపడి ఉన్నది.

అంతేకాక సాంప్రదాయ ఆర్థిక వేత్తలు మొత్తము డిమాండును నిలపడము అన్న సమస్యను వివరించలేకపోయారు. వారి ప్రకారం అధిక అంచనా మరియు వర్తక మార్గాలలో సంభవించే ఆకస్మిక మార్పులు ఆర్థిక మాంద్యానికి దారితీస్తాయి. చాలా మంది ఆర్థికవేత్తలు పూర్తి ఉద్యోగితను నిలపడం సాంప్రదాయ ఆర్థికవేత్తలు చెప్పినంత సులభంకాదు అని అభిప్రాయపడ్డారు.

సాంప్రదాయ ఆర్థికవేత్తల సిద్ధాంతాలలో ఎక్కువభాగం అభివృద్ధి ఎలాంటి పరిస్థితులలో జరుగుతుందని వివరించారంటే అభివృద్ధి నెమ్మదిగా జరగటానికి అనువైన ఆర్థిక వాతావరణం ఉంటుంది. సంపూర్ణపోటీ ఉంటుంది. అభివృద్ధికి అనుకూలమైన సంస్థలు, ధోరణులు మరియు సామర్థ్యము అప్పటికే ఉంటాయని ఈ పరిస్థితులు లేకపోతే సాంప్రదాయ ఆర్థికవేత్తల సిద్ధాంతాలలోను, ఆర్థిక విధానాల సిఫార్సులలోనూ మార్పులు తీసుకురావాల్సిన అవసరం ఉంటుంది.

## 4.3. సాంకేతిక పారిభాషిక పదాలు (Technical terms)

| | | |
|---|---|---|
| **Aggregate Consumption** | - | మొత్తము వినియోగము |
| **Aggregate demand** | - | మొత్తము డిమాండ్ |
| **Aggregate income** | - | మొత్తము ఆదాయము |
| **Capitalism** | - | పెట్టుబడిదారీ విధానము |
| **Capital accumulation** | - | మూలధన సంచయనము |
| **Capital intensive technology** | - | మూలధన సాంద్ర సాంకేతిక విజ్ఞానము |
| **Capitalist economy** | - | పెట్టుబడిదారీ ఆర్థిక వ్యవస్థ |
| **Circular Organisation of Production** | - | చక్రీయ ఉత్పత్తి వ్యవస్థ |
| **Classical economists** | - | సాంప్రదాయ ఆర్థికవేత్తలు |
| **Complements** | - | పూరకాలు |
| **Constant returns** | - | స్థిర ప్రతిఫలాలు |
| **Diminishing returns** | - | క్షీణ ప్రతిఫలాలు |
| **Division of labour** | - | శ్రమ విభజన |
| **Economic depression** | - | ఆర్థికమాంద్యం |
| **Entrepreneur** | - | వ్యవస్థాపకుడు |
| **External economics** | - | బహిర్గత ఆదాలు |
| **Forms of productive organisation** | | |
| **Full employment** | - | సంపూర్ణోద్యోగిత |

| | | |
|---|---|---|
| Growth model | - | వృద్ధి నమూనా |
| Growth path | - | వృద్ధి మార్గము |
| Innovations | - | నవ కల్పనలు |
| Investments | - | పెట్టుబడి |
| Labour intensive technology | - | శ్రమ సాంద్ర సాంకేతిక విజ్ఞానము |
| Labour productivity | - | శ్రమ ఉత్పాదకత |
| Marginal productivity | - | ఉపాంత ఉత్పాదకత |
| Means of production | - | ఉత్పత్తి సాధనాలు |
| Monopoly | - | ఏకస్వామ్యము |
| Output | - | ఉత్పత్తి |
| Perfect competition | - | సంపూర్ణపోటీ |
| Progressive state | - | పురోగామి స్థితి |
| Rent | - | భాటకం |
| Stationary state | - | స్తబ్దత స్థితి |
| Subsistence wage rate | - | జీవనాధార వేతన రేటు |
| Substitutes | - | ప్రత్యామ్నాయాలు |
| Supply of Labour | - | శ్రమ సరఫరా |
| Technology | - | సాంకేతిక విజ్ఞానము |

## 4.4. నమూనా ప్రశ్నలు

1. సాంప్రదాయ ఆర్థికవేత్తల వృద్ధి నమూనాలను విమర్శనాత్మకంగా వివరింపుము
2. సాంప్రదాయ ఆర్థికవేత్తల దృష్టిలో ఆర్థికాభివృద్ధిని ప్రభావితం చేసే అంశాలు ఏవి ? వాటిని వివరింపుము
3. సాంప్రదాయ ఆర్థికవేత్తల వృద్ధినమూనాని వివరించి, ఆ నమూనా సంతృప్తికరమేనా, కాదా విశ్లేషింపుము

## 4.6. చదువదగిన గ్రంథాలు


(1) Adelman, I : Theories of Economic Growth and Development, Stanford University Press

(2) Bright Singh, Dr. : Economics of Development, Asian Publishing House

(3) Higgins, B : Economic Development : W.W. Norton & Company Enc

(4) Meier, G.M & Baldwin, R.E. : Economic Development Theory, History and policy Jom Wiley&Sons, Inc.

# 5. రోస్టొ ఆర్థికవృద్ధి దశలు

## (Rostow's Sages of Economic Growth)

**విషయసూచిక**

**5.1 రోస్టొ గుర్తించిన వృద్ధి దశలు**

**5.1.1 సాంప్రదాయక సమాజం**

**5.1.2 ఉత్థాన అవస్థకు ముందు స్థితులు**

**5.1.3 ఉత్థాన అవస్థ**

**5.1.4 పరిపక్వ స్థితి వైపు పయనము**

**5.1.5 వినియోగము విస్తారమయ్యే దశ**

**5.2 సాంకేతిక పదాలు**

**5.3 నమూనా ప్రశ్నలు**

**5.4 చదువదగిన గ్రంథాలు**

పెట్టుబడిదారీ విధానం ఉద్భవించిన మొదట్లో ఆర్థిక చరిత్రవేత్తల రచనలు పారిశ్రామిక విప్లవం యొక్క సులభమైన వివరణకు ప్రతిచర్యగా చెప్పుకోవచ్చును. ఈ రకమయిన పరిశోధనతో ఉన్న ఇబ్బంది ఏమిటంటే ఇది అజ్ఞానానికి దారితీస్తుంది. మనకు 16వ శతాబ్దంలో వ్యాపార, విత్త మరియు పారిశ్రామిక పెట్టుబడిదారీ విధానానికి కనుక నిదర్శనాలు కనిపిస్తే 18 మరియు19వ శతాబ్దాలలో ఉన్న వేగవంతమైన ఆర్థికవృద్ధికి వివరణను ఇవ్వలేము. 18వ శతాబ్దంలోను మరియు 17 లేక 16 వ శతాబ్దం లోను ఉన్న ఆర్థిక వ్యవస్థాపన మరియు కార్యకలాపాల మధ్య ప్రధానమైన తేడాలేదు. అనటం ఏమీ ఉపయోగకరం కాదు. రొస్టొ అనే ఒక ప్రముఖ ఆర్థిక చరిత్రవేత్త ఆర్థికవృద్ధి ఆరంభము గురించి చారిత్రాత్మక విజ్ఞానాన్ని ఇచ్చే సరికొత్త సంకలనాన్ని తన పుస్తకము" **The Stages of Economic Growth : A Non - Communist Manifesto**" లో ఆవిష్కరించేరు. రొస్టో ప్రకారం ప్రతి దేశ ఆర్థిక వ్యవస్థ చరిత్రను లేదా ఒక్కొక్కసారి ప్రాంతాల చరిత్రను కొన్ని దశలుగా విభజించడము ఉపయోగకరంగా ఉంటుంది. ఆ దశలు చివరకు ఆర్థికవృద్ధి సిద్ధాంతాన్ని ఏర్పరుస్తాయి.

## 5.1 రోస్టొ గుర్తించిన వృద్ధి దశలు

1) సాంప్రదాయక సమాజం (The Traditional Society)

2) ఉత్థానఅవస్థకు ముందు స్థితులు( The Pre-conditions for take off)

3) ఉత్థాన అవస్థ (The Takeoff)

4) పరిపక్వ స్థితి వైపు పయనం (The Drive to Maturity)

5) వినియోగము విస్తారమయ్యే దశ (The Age of High Mass Conjunction)

### 5.1.1 సాంప్రదాయక సమాజం :

సాంప్రదాయక సమాజమును దేనియొక్క నిర్మాణమైతే ప్రీన్యూటొనియన్ సైన్స్ మరియు సాంకేతిక పరిజ్ఞానము మీద ఆధారపడ్డ పరిమిత ఉత్పత్తి ఫలాల పరిధిలో అభివృద్ధి చెయ్యబడ్డదో దానిగాను మరియు భౌతిక ప్రపంచంవైపు ప్రీ న్యూటోనియన్ తీరులు గాను నిర్వచించవచ్చు. దీనియొక్క అర్థం అలాంటి సమాజాల్లో కొద్ది ఆర్థికమార్పు ఉంటుందని కాదు. నిజం చెప్పాలంటే ఎక్కువ భూమిని సాగులోనికి తీసుకురావచ్చు.వర్తక తరహా మరియు రీతి విస్తరించబడవచ్చు. తయారైన ఉత్పత్తులను అభివృద్ధి చెయ్యొచ్చు. వ్యవసాయక ఉత్పాదకతను జనాభా మరియు వాస్తవిక ఆదాయంలో పెరుగుదలతో పాటు పెంచవచ్చు. కాని కాదనలేని నిజం ఏమిటంటే ఆధునిక శాస్త్ర,సాంకేతిక పరిజ్ఞానమును క్రమంగా వినియోగించుకోవాల్సిన ఆవశ్యకత వల్ల తలసరి సాధించతగిన ఉత్పత్తికి ఒక పరిమితి ఉన్నది. అక్కడ నవకల్పనాభిలాష మరియు నవకల్పనలకు కొరతలేదు కాని ప్రీ న్యూ టోనియన్ కాలం యొక్క భౌతిక ప్రపంచంవైపు దృష్టి మరియు సాధనాల యొక్క కొరత ఉన్నది.

అలాంటి సమాజాల సామాజిక నిర్మాణము వరుస క్రమంలో ఉండేది. ఆ సమాజాల్లో కుటుంబ మరియు తెగ సంబంధాలు ప్రధాన పాత్ర వహించేవి. రాజకీయ శక్తి కొన్ని ప్రాంతాల్లో పెద్ద సైనికపరివారము మరియు ప్రభుత్వ ఉన్నతాధికారులు బలపరిచే భూస్వాముల ఆధీనంలో కేంద్రీకృతమై ఉండేది. రాజ్యానికి,రాజ వంశస్థులకు వ్యవసాయమే ఆదాయానికి ముఖ్యవనరు. ఆ ఆదాయం దేవాలయాలు మరియు ఇతర స్మారక చిహ్నాల నిర్మాణానికి, విలాసవంతమైన వివాహాలు మరియు అంత్యక్రియలకు,యుద్ధాలు చెయ్యడానికి ఖర్చు పెట్టబడుతూ ఉండేది.

### 5.1.2 ఉత్థాన అవస్థకు ముందు స్థితులు

ఈ దశ అభివృద్ధిని నిలపడానికి అవసరమయ్యే ముందు స్థితులను సృష్టించే సంధికాలం. ఉత్థాన అవస్థకు ముందు స్థితులను ప్రవేశపెట్టే శక్తులు నాలుగు. అవి

1) కొత్త విద్య లేదా పునరుజ్జీవన ఉద్యమం
2) కొత్త రాజ్యము
3) కొత్త ప్రపంచము, మరియు
4) కొత్త మతము లేదా సంస్కరణోద్యమము

ఈ శక్తులు విశ్వాసము మరియు అధికారము స్థానములో హేతువాదము మరియు సంశయములకు దారి ఏర్పరచి భూస్వామ్య వ్యవస్థను అంతము చేసాయి. ఇదే జాతీయ రాజ్యాల ఏర్పాటుకు దారితీసింది మరియు సాహసానికి ఊపిరిపోసింది. దీనివల్ల నవ్యకల్పనలు ఏర్పడి కొత్త వర్తక సంబంధమైన నగరాల్లో బూర్జువా తరగతి లేదా ఉన్నతవర్గం ఏర్పడింది. అందుకే ఈ శక్తులు సామాజిక ధోరణులు, నిర్మాణము, విలువలు మరియు ఆశలలో మార్పులు తీసుకుని వచ్చుటలో ముఖ్యపాత్ర వహిస్తాయి, ముందు స్థితులు అంతర్గతంగా కాకుండా బహిర్గత దాడి వల్ల ఏర్పడతాయి.

పారిశ్రామికీకరణను నిలపడానికి అవసరమయ్యే ముందు స్థితులకు మూడు పారిశ్రామికే తరంగాలలో విప్లవాత్మక మార్పులు అవసరం.

1) మార్కెట్ విస్తరణకు, సహజవనరులను సద్వినియోగపరచడానికి మరియు రాజ్యాము మంచి పరిపాలన అందించే విధంగా సాంఘిక వ్యవస్థ మూలధనం యొక్క ఏర్పాటు, ముఖ్యంగా రవాణాలో .
2) పెరుగుతున్న సాధారణ మరియు పట్టణ జనాభా అవసరాలను తీర్చగలిగే పెరుగుతున్న వ్యవసాయ ఉత్పాదకతను ఇచ్చే

వ్యవసాయంలో సాంకేతిక విప్లవం.

3) సమర్ధవంతమైన ఉత్పత్తి మరియు సహజవనరుల ఎగుమతుల ద్రవ్య సహాయంచేత దిగుమతులలో విస్తరణ మూలధన దిగుమతులలో కలిపి.

ఆధునిక పరిశ్రమ యొక్క విస్తరణకు మరియు అవిచ్ఛిన్న అభివృద్ధికి లాభాలు ఫలవంతమైన పెట్టుబడి మార్గాలకు మళ్లింపబడటము అవసరం.

వెనుకబడిన దేశాలు మరియు వలస ప్రాంతాలలో ముందు స్థితులను సృష్టించడానికి అవసరమయ్యే రాజకీయశక్తులకు అధికవివరణ అవసరం. మార్పు తీసుకురావటానికి అవసరమయ్యే బలమైన శక్తి విదేశీ ఆధిపత్యము పట్ల ఉండే భయానికి ప్రతి చర్య వలస ప్రాంతాల్లో వలస పాలకులు వారి యొక్క అవసరాలను తీరడానికి అనుసరించే విధానం మార్పుకు కారణమవుతుంది. ఆధునిక విద్యవిస్తరణ ప్రజల ఆలోచనలలో, విజ్ఞానంలో మరియు ధోరణులలో నెమ్మదిగా మార్పును తీసుకువచ్చింది. పెరుగుతున్న జాతీయతావాదం వలస పాలనను వ్యతిరేకించేటట్లు చేస్తుంది. బలమైన అంతర్జాతీయ ప్రదర్శన ప్రభావం ప్రజలు ఆధునిక ఆధునిక పరిశ్రమ మరియు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం యొక్క ఉత్పత్తులను కోరుకునేటట్లు చేస్తుంది.

### 5.1.3. ఉత్థాన అవస్థ

రోస్టో ఉత్థాన అవస్థను స్వల్పకాలంలో నిశ్చయమైన పర్యవసానం కలిగిన ఉత్పత్తి పద్ధతులలో వచ్చే విప్లవాత్మక మార్పులతో నేరుగా ముడిపడి ఉండే పారిశ్రామిక విప్లవంగా నిర్వచించారు. సుమారుగా రెండు దశాబ్దాల స్వల్పకాలంతో ఈ అవస్థ ముగుస్తుంది.

**ఉత్థాన అవస్థకు నిబంధనలు :** – ఉత్థాన అవస్థకు అవసరమయ్యే పరిస్థితులేవనగా

**(i) జాతీయాదాయములో 10% కన్నా ఎక్కువ నికర పెట్టుబడి రేటు**

రోస్టో వివరించిన విధంగా ఆర్థిక వ్యవస్థ యొక్క ఆర్థికాభివృద్ధి తొలిదశలలో ఉపాంత మూలధన – ఉత్పత్తి నిష్పత్తిని 3.5: 1 గాను, జనాభా పెరుగుదలను సంవత్సరానికి 1–1.5%గాను అనుకుంటే తలసరి నికర జాతీయ ఉత్పతి(Per capita NNP) ని నిలపాలంటే NNP లో 3.5 మరియు 5.25% ల మధ్య పెట్టుబడి పెట్టాల్సి ఉంటుంది. సంవత్సరానికి 2% చొప్పున NNP లో పెరుగుదల ఉంటే NNP లో 10.5 మరియు 12.5%ల మధ్య పెట్టుబడి ఉండాల్సిన అవసరాన్ని పై ప్రమేయాలు తెలియచేస్తున్నాయి. అదే రకమైన జనాభా పరిస్థితులలో స్తబ్ధత నుండి బలమైన మార్పు తలసరి NNP లో వచ్చినప్పుడు జాతీయాదాయంలో నుండి పెట్టాల్సిన పెట్టుబడి భాగం దాదాపుగా 5% నుడి 10% కు చేరుకోవాల్సి ఉంటుంది. ఉత్థాన అవస్థలో పెట్టుబడి నమూనాలో మార్పువల్ల మూలధన – ఉత్పత్తి నిష్పత్తి తగ్గుతుంది మరియు జాతీయాదాయంలో నికర పెట్టుబడి భాగం 5–10% ఉంది. జనాభా పెరుగుదల కన్నా ఎక్కువ ఉంటుంది.

**2) ప్రధాన రంగాల అభివృద్ధి**

ఆర్థిక వ్యవస్థలో ఒకటిలేదా అంతకన్నా ఎక్కువ ప్రధానరంగాల అభివృద్ధి ఉత్థాన అవస్థకు అవసరము. ఏ ఆర్థిక వ్యవస్థలోనైనా మూడు రంగాలు ఉంటాయి. అవి :

ఎ) ప్రాథమిక వృద్ధి రంగాలు – మిగతా ఆర్థివ్యవస్థలోకన్నా ఈ రంగాలలో వృద్ధిరేటు ఎక్కువగా ఉంటుంది. దీనికి కారణం నవకల్పనలకు మరియు కొత్త లేదా అన్వేషింపబడని వనరులను వినియోగించుకోవడానికి అవకాశాలు ఉండటము.

బి) అనుబంధ వృద్ధి రంగాలు – ప్రాథమిక వృద్ధి రంగాలలో అభివృద్ధిమూలంగా ఈ రంగాలలో వృద్ధి జరుగుతుంది.

సి) వ్యుత్పన్నమయిన వృద్ధి రంగాలు (Derived Growth Sectors) – మొత్తము ఆదాయము, జనాభా, పారిశ్రామిక ఉత్పత్తిలో వృద్ధితో స్థిర అనుబంధం మూలంగా ఈ రంగంలో వృద్ధి జరుగుతుంది.

రోస్టో ప్రకారం ప్రధానరంగాలలో వేగవంతమైన వృద్ధికి ముఖ్య కారణాలు

ఎ) అక్రమ నిల్వలు ఉంచకపోవటం, వినియోగాన్ని తగ్గించడం, మూలధనాన్ని దిగుమతి చేసుకోవడం లేదా వాస్తవిక ఆదాయాలలో పెరుగుదల వల్ల ప్రధానరంగాల ఉత్పత్తుల యొక్క ఫలప్రద డిమాండులో పెరుగుదల.

బి) ఈ రంగాలలో సమర్థత విస్తరణతోపాటు కొత్త ఉత్పత్తి ఫలం ప్రవేశపెట్టబడాల్సి ఉంటుంది.

సి) ప్రధానరంగాలలో ఉత్థాన అవస్థకు సరిపడే ఆరంభ మూలధనం మరియు పెట్టుబడి లాభాలు. మరియు


డి) ఈ ప్రధాన రంగాలు సాంకేతిక మార్పుల ద్వారా ఇతర రంగాలలో ఉత్పత్తి విస్తరణను ప్రవేశపెట్టాల్సి ఉంటుంది.

### (iii) విస్తరణను ఉపయోగించుకునే సాంస్కృతిక పరిధి

ఆధునిక రంగ విస్తరణకు ప్రేరేపణలను వినియోగించుకొనే సాంస్కృతిక పరిధి యొక్క ఉనికి లేదా అవసరము ఉత్థాన అవస్థకు అవసరము. దీనికి అవసరమైన నిబంధన తయారైన వస్తువులకు ఫలప్రద డిమాండును పెంచుటకు మరియు ప్రధానరంగాల విస్తరణ ద్వారా బహిర్గత ఆదాలు ఏర్పడటానికి పెరుగుతున్న ఆదాయం నుండి ఎక్కువ పొదుపు ఏర్పడేటట్లు చెయ్యడము.

ఉత్థాన అవస్థను ఈ క్రింది పటము వివరిస్తుంది. క్షితి జాక్షము మీద నికర జాతీయ ఉత్పత్తి (NNP) శీర్షాక్షము మీద పొదుపు, నికర పెట్టుబడి మరియు మూలధనములు సూచించబడినవి. 'S' పొదుపు రేఖను సూచిస్తుంది. $K_0Y_0$ మరియు $K_1Y_1$ లు మూలధన ఉత్పత్తి నిష్పత్తులను సూచించే రేఖలు. పటాన్ని సులువుగా వివరించడానికి ఈ రేఖలు అధోముఖవాలుతో గీయబడినవి. ఈ రేఖలు స్థిర మూలధన – ఉత్పత్తి నిష్పత్తిని సూచించడానికి సమాంతరముగా గీయబడినవి, అనగా $\frac{Ok_0}{Oy_0} = \frac{Ok_1}{Oy_1}$

$\frac{Ty_0}{y_0y_1}$ ఉపాంత మూలధన – ఉత్పత్తి నిష్పత్తి.



ఉత్థాన అవస్థకు ముందు స్థితిలో సమాజము యొక్క పొదుపు రేఖ బాగా తక్కువ వాలు కలిగి ఉంటుంది మరియు మూలధన – ఉత్పత్తి నిష్పత్తి రేఖ ఎక్కువ వాలు కలిగిఉంటుంది. '0' (సున్నా) కాలమందు $OI_0$ ఉన్న నికర పెట్టుబడి పెంచే మూలధన సంచయనము 'I' కాలమందు ఉత్పాదకంగా ఉండి NNP ని $Oy_1$ కు పెంచుతుంది. ఉత్థాన అవస్థలో పెట్టుబడి $OI_0 = T_1Y_1$ అయినప్పుడు ఒక ప్రధాన రంగ అభివృద్ధి, ఉత్పత్తి పద్ధతులలో గొప్పమార్పును తెచ్చే రాజకీయ విప్లవము, జాతీయఆదాయములో 10% మించిన నికర పెట్టుబడిలాంటి ఏదో ఒక ప్రేరేపకము ఇంకా వేగంగా ఉత్పాదకమూలధనవృద్ధికి దారితీసిమూలధన – ఉత్పత్తి నిష్పత్తిని $\frac{T_1y_1}{y_1y_2}$ కు తగ్గిస్తుంది. దీని మూలంగా పెట్టుబడిరీతిలో వచ్చిన మార్పు మూలధన ఉత్పత్తి నిష్పత్తిరేఖ తక్కువ వాలు కలిగి ఉండేవిధంగా చేస్తుంది.ఆరేఖ $T_1y_2$ . NNP $OY_2$ కు మరియు నికర పెట్టుబడి $OI_0 = T_2y_2$ పెరుగుతుంది. ఆర్థిక వ్యవస్థ ఉత్థాన అవస్థకు చేరుతుంది. ఆ స్థాయి నిలబడటానికి ఈ వృద్ధిరీతి కొనసాగడం అవసరము.

### 5.1.4 పరిపక్వస్థితి వైపు పయనము

రోస్టో ఈ స్థితిని ఎప్పుడయితే సమాజం ఆధునిక పరిజ్ఞానాన్ని ఫలప్రదంగా సమృద్ధిగా ఉన్న వనరుల వినియోగంలో ఉపయోగిస్తుందో ఆ కాలంగా నిర్వచించేరు. ఈ స్థితి నాలుగు దశాబ్దాల కాలాన్ని కలిగి ఉంటుంది. పాత ఉత్పత్తి పద్ధతుల స్థానాన్ని కొత్తవి ఆక్రమిస్తాయి. కొత్త ప్రధానరంగాలు సృష్టించబడతాయి. జాతీయాదాయములో 10% కన్నాబాగా ఎక్కువగా నికర పెట్టుబడిరేటు ఉంటుంది. అనపేక్షితమైన ఆదుర్లను (Un expected shocks) తట్టుకునే విధంగా ఆర్థిక వ్యవస్థ ఉంటుంది. సాంకేతిక విజ్ఞానం పరిపక్వమైన స్థితిలో దేశం ఉన్నప్పుడు మూడు ముఖ్యమైన మార్పులు చోటు చేసుకుంటాయి. అవి

1) శ్రమశక్తి యొక్క లక్షణం మారుతుంది. శ్రమ శక్తి నిపుణత పెరుగుతుంది. ప్రజలు గ్రామీణ ప్రాంతాలలో కన్న పట్టణ ప్రాంతాలలో నివసించడాన్ని ఇష్టపడతారు. నిజవేతనాలు పెరగడం మొదలవుతుంది. శ్రామికులు మరింత ఆర్థిక మరియు సామాజిక భద్రత కోసం సంఘటితమవుతారు.

2) వ్యవస్థాపనము యొక్క లక్షణంమారుతుంది. మొరటు మరియు అత్యంతశ్రమ పడే యాజమానుల బదులు నాగరిక, సౌజన్యము మరియు సమర్థత కలిగిన కార్యనిర్వాహకులు ఉంటారు.

3) పారిశ్రామికీకరణ యొక్క అద్భుతాల పట్ల సమాజము అనాసక్తిని కనపరిచి మరింతమార్పుకు దోహదంచేసే ఆవిష్కరణలను కోరుకుంటుంది.

### 3.1.5 వినియోగము విస్తారమయ్యే దశ

శివారు ప్రాంతాలకు వలస మరియు వాహనాలు, మన్నిక వినియోగ వస్తువులు మరియు గృహోపకరణాల విస్తార వాడకము ఈ దశయొక్క లక్షణాలు ఈ దశలో సమాజము యొక్క దృష్టి సరఫరానుండి గిరాకీ వైపు, ఉత్పత్తి సమస్యల నుండి వినియోగసమస్యలవైపు మరియు సమాజశ్రేయస్సు వైపు మళ్ళుతుంది. పరిపక్వ దశానంతరం శ్రేయస్సు పెరుగుదలకు మూడు శక్తులు అవసరం అవి :

1) దేశ సరిహద్దులను దాటి ఆ దేశము యొక్క శక్తిని మరియు అధికారాన్ని ఇనుమడింపచేసే జాతీయవిధానాన్ని అనుసరించ-వ్సి ఉంటుంది.

2) పురోగామి పన్ను ద్వారా జాతీయాదాయము యొక్క సమపంపిణీ,పెంచబడిన సామాజిక భద్రత మరియు శ్రమశక్తికి విశ్రాంతి ద్వారా శ్రేయోరాజ్యాన్ని నిర్మించాల్సి ఉంటుంది

3) చౌకధరలకే వాహనాల లభ్యత, నివాసవసతులు,మరియు విద్యుచ్ఛక్తితో నడిచే లెక్కకు మించిన గృహోపకరణాలను ఇచ్చే ప్రధానరంగాలు మరియు కొత్త వ్యాపార కేంద్రాలను సృష్టించే నిర్ణయాలను తీసుకోవాల్సి ఉంటుంది.

అలాంటి సమాజాలలో మన్నిక వినిమయ వస్తువుల విస్తార వినియోగము, కొనసాగిన సంపూర్ణోద్యోగిత మరియు పెరుగుతున్న భద్రతా భావం జనాభా పెరుగుదల రేటు పెరగడానికి దారితీసాయి.

**విమర్శ**

రోస్టొ ఆర్థికచరిత్రను 5 దశలుగా విభజించుటలో ప్రామాణికత్వమును ఆర్థికవేత్తలు చాలామంది ప్రశ్నించారు. రోస్టొ వృద్ధి దశలు చెప్పబడిన విధంగా ఒకదశ పూర్తయిన తరువాత ఆదేక్రమంలో వృద్ధి దశలు కోనసాగుతాయా లాంటి ప్రశ్నలు ఉద్భవించాయి. అవి రోస్టొ వృద్ధి దశల సిద్ధాంతము మీద విమర్శకు దారితీశాయి వాటిలో కొన్నిటిని పరిశీలిద్దాము.

1) అభివృద్ధికి సాంప్రదాయసమాజము అనే దశ అవసరంలేదు. అమెరికా,కెనడా,ఆస్ట్రేలియా లాంటి దేశాలు సాంప్రదాయసమాజము అనేదశతో నిమిత్తం లేకుండా అంతకు ముందే అభివృద్ధి చెందిన బ్రిటన్ నుండి ఉత్థాన అవస్థకు ముందు స్థితులను అంది పుచ్చుకున్నాయి, అందుకే దేశ అభివృద్ధికి మెదటి దశ అవసరం లేదు.

2) ఉత్థాన అవస్థకు ముందు స్థితులు అవసరంలేదు. ఉదాహరణకు,ఉత్థాన అవస్థకు ముందు వ్యవసాయ విప్లవం మరియు రవాణారంగంలో సామాజిక వ్యవస్థా మూలధన సంచయనముజరగాలి అని చెప్పటము అర్థ రహితము.

3) ఒకదశలో ఏమి జరిగిందో తరువాతి దశలలో కూడా అదే కొనసాగింది.చాలా దేశాల అనుభవం మనకు తెలియచెప్పేదేమిటంటే వ్యవసాయరంగంలో అభివృద్ధి ఉత్థాన అవస్థలో కూడా కొనసాగింది, న్యూజిలాండ్ మరియు డెన్మార్క్ దేశాల్లో ఉత్థాన అవస్థకు కారణంగా వ్యవసాయాభివృద్ధి ఆపాదించబడింది. అదేవిధంగా రవాణారంగంలో సామాజిక వ్యవస్థా మూలధనం, ముఖ్యంగా రైల్వేస్‌లో ఉత్థాన అవస్థకు ముఖ్యకారణంగా రొస్టొ చేతే పేర్కొనబడింది.

4) ఎక్కువగా చర్చించబడిన మరియు వివాదాస్పదమైన దశ ఉత్థాన అవస్థకు సూచించబడిన కాలవ్యవధి సందేహాస్పదము విఫలము అవటానికి గల అవకాశాలను పరిగణలోకి తీసుకోలేదు.వివిధ దేశాల్లో ఆధునిక ఆర్థికాభివృద్ధి ప్రాథమిక దశల లక్షణాలపై చారిత్రాత్మక వారసత్వము, ఆధునిక ఆర్థికాభివృద్ధి ప్రక్రియలోకి ప్రవేశించే సమయము, వెనుకబాటుతనం యొక్క తీవ్రత మరియు ఇతర కారణాల యొక్క ప్రభావాన్ని ఉత్థాన అవస్థ విశ్లేషణలో విస్మరించారు.

ఉత్థాన అవస్థకు అవసరమైన నిబంధనలు కూడా కొన్ని పరిమితులకు లోనై ఉన్నాయి. పెట్టుబడి వృద్ధిరేటు నిర్ణయము అకారణమైనది.కొన్ని ప్రత్యేకరంగాలు మాత్రమే ప్రధానరంగాలు కాలేవు, జాతీయాదాయములో 10% కన్నా ఎక్కువ పెట్టుబడి రేటు మరియు విస్తరణను ఉపయోగించుకునే సాంస్కృతిక పరిధి అనే నిబంధనల మధ్య పెద్దగా తేడా లేదు.

5) పరిపక్వస్థితి వైపు పయనం అనే దశ కలవర పెట్టేది మరియు తప్పుదారిలో నడిపించేది.ఈ దశ ఉత్థాన అవస్థ వైఖరులనే కలిగి ఉంటుంది.

6) వినియోగము విస్తారమయ్యే దశ కాలక్రమానుసారముకాదు. ఉదాహరణకు ఆస్ట్రేలియా,కేనడాలు పరిపక్వదశకు చేరు కోకముందే వినియోగము విస్తారమయ్యే దశకు చేరుకున్నాయి.

ఉత్థాన అవస్థ వెనుకబడిన దేశాల పారిశ్రామికీకరణకు తగినది అయినా కాని వెనుకబడిన దేశాలవైపునుండి గమనించినప్పుడు ఉత్థాన అవస్థకు కొన్ని పరిమితులున్నాయి. వెనుకబడిన దేశాల సమిష్టి మూలధన అవసరాలను లెక్కించుటలో రోస్టో స్థిర మూలధన ఉత్పత్తి నిష్పత్తిని భావించారు.ఇది స్థిర ప్రతిఫలాలను సూచిస్తుంది. కాని వెనుకబడిన దేశాలలో క్షీణ ప్రతిఫలాలు ఉంటాయి. ఉత్థాన అవస్థ కనిష్టంగా సాధించాల్సిన అంశం నిరుద్యోగ నిర్మూలన. నిరుద్యోగ నిర్మూలన గురించి ఉత్థాన అవస్థలో మాట్లాడబడలేదు. వెనుకబడిన దేశాలకు వర్తింపబడుతున్నప్పుడు ఉత్థాన అవస్థ సందేహార్ధమును కలిగి ఉన్నది. ఉత్థాన అవస్థలో చెప్పిన విధంగా వెనుకబడిన దేశాల విషయంలో ఆర్థికాభివృద్ధి అయత్నకృతమైనదికాదు. ఈ దేశాలలో ఉత్థాన అవస్థ పృధ్వినుండి వేరు పడి పృధ్వితో సంబంధం లేకుండా గాలిలో ఎగిరే తేలికపాటి జంతువులాంటిదికాదు. ప్రతి వెనుక బడిన దేశం పయనించాల్సిన బాధాకరమైన క్రమము ఉత్థాన అవస్థ.

## 5.2 సాంకేతిక పదాలు

| | | |
|---|---|---|
| Attainable output per head | - | తలసరి సాధించతగిన ఉత్పత్తి |
| Constant returns | - | స్థిర ప్రతిఫలాలు |
| Durable consumer goods | - | మన్నిక వినిమయ వస్తువులు |
| Effective demand | - | ఫలప్రద డిమాండు |
| Entrepreneurship | - | వ్యవస్థాపనము |
| Household devices | - | గృహోపకరణాలు |
| Manufactures | - | తయారైన ఉత్పత్తులు |
| Primary growth sectors | - | ప్రాథమిక వృద్ధి రంగాలు |
| Social overhead capital | - | సాంఘిక వ్యవస్థా మూలధనం |
| Supplementary growth sectors | - | అనుబంధవృద్ధి రంగాలు |

## 5.3 నమూనా ప్రశ్నలు

1. రోస్టో వృద్ధి దశలను విశ్లేషణాత్మకముగా వివరింపుము.

## 5.4 చదువదగిన గ్రంథాలు


1. Higgins, B. : Economic Development, W.W. Norton & Company Inc.
2. Meier, GM : Leading Issues in Development Economics, oxford university press.
3. Meier,G.M. and Baldwin, R.E. : Economic Development : Theory, History and Policy, John Wiley & Sons Inc.


డా|| కె. నిర్మలా దేవి.

# 5.1 నవ్య సంప్రదాయ ఆర్థికవేత్తల వృద్ధి నమూనా

**విషయసూచిక**

5.1.1 నవ్య సంప్రదాయ ఆర్థికవేత్తల వృద్ధి నమూనాను అవలంబించిన ప్రమేయాలు

5.1.2 సమతౌల్యవృద్ధి మార్గమును సాధించుట

5.1.3 నవ్య సంప్రదాయ ఆర్థికవేత్తల నమూనా పరిమితులు

5.1.4 సాంకేతిక పదాలు

5.1.5 నమూనా ప్రశ్నలు

5.1.6 చదువదగిన గ్రంథాలు

హేరడ్ మరియు డొమర్‌ల వృద్ధి నమునాలలో ముఖ్యమైన లోపము స్థిరమైన మూలధన- ఉత్పత్తి నిష్పత్తి లేదా మూలధన -శ్రమ నిష్పత్తి. ఎందుకంటే ఈ ప్రమేయము వలననే ఆర్థికవ్యవస్థ కత్తి అంచుమీద ఉన్న విధంగా ఉంటుంది. హేరడ్- డొమర్ వృద్ధి నమునా యొక్క పరిమితులను అధిగమించడానికి నవ్య సంప్రదాయ ఆర్థికవేత్తలు సహజవృద్ధి రేటును చేరుకునేవిధంగా సమతౌల్యవృద్ధిరేటులో సవరణను పరిష్కారంగా పేర్కొన్నారు. ఆ సవరణ ఉత్పత్తి గుణకాలలో మార్పుల ద్వారా ముఖ్యంగా ఉత్పత్తి యొక్క మూలధన సాంద్రతలో మార్పుల ద్వారా జరుగుతుంది. ఇది జరగడానికి ఉత్పత్తి ఫలము మూలధనము మరియు శ్రమల ప్రతినియుక్తతను అనుమతించే విధంగా ఉండాలి, కారకాల సాపేక్షధరలు కారకాల ప్రతినియుక్తతను తీసుకురావడానికి సరిపోయేంత సరళంగా ఉండాలి. ఈ విధంగా వివరింపబడే నమూనా ప్రకారం వారంటెడ్ వృద్ధిరేటుకు సహజవృద్ధిరేటుకు మధ్య ఉండే విరుద్ధముకు అవకాశం ఉండదు మరియు కత్తి అంచుతలంపు అనే అనిశ్చలమైన సంతులత తొలిగిపోయి వ్యవస్థ చివరకు క్రమ విస్తరణస్థితిని సమీపిస్తుంది. ఈ నమూనాలో పొందిన వృద్ధి మార్గము ప్రకారం జాతీయాదాయ వృద్ధిరేటు శ్రమ సరఫరా మరియు సాంకేతిక పరిజ్ఞానవృద్ధిరేటుల మీద ఆధారపడి ఉంటుంది. ఈ విధంగా సమతౌల్యస్థితిలో వారంటెడ్ మరియు సహజవృద్ధిరేటులు సమానంగా ఉంటాయి. ఒకవేళ అసమానత ఉంటే, మూలధన- ఉత్పత్తి నిష్పత్తిలో మార్పులు సమతౌల్యస్థితికి తిరిగివచ్చేలా చేస్తాయి.

సాధారణంగా సోలో,స్వేన్,మీడ్‌లను నవ్య సంప్రదాయ ఆర్థికవేత్తలుగా పేర్కొంటాము. దానికి కారణం వారి ఆర్థిక నమూనా కొంతవరకు సాంప్రదాయంగాను, కొంతవరకు కనీసియన్‌గాను ఉంటుంది. ఈ నమూనా సంపూర్ణపోటీ మరియు కారకాలు వాటి ఉపాంత ఉత్పత్తులతో సమానమయిన పారితోషికాలను పొందుతాయి అన్న ప్రమేయాలమీద ఆధారపడి నిర్మింపబడటములో సాంప్రదాయంగా కనిపిస్తుంది. ఈ నమూనా పెట్టుబడిని ఎప్పుడూ వాంఛనీయమైన స్థాయిలో అట్టి పెట్టగలిగే కినీసియన్ విధానం అనే ప్రమేయం మీద ఆధారపడి ఉండటంతో కినీసియన్‌గా కనిపిస్తుంది. సంప్రదాయ ఆర్థికవేత్తల ఆలోచనలను కినీసియన్ పద్ధతులు, ఆలోచనల సహాయంతో తిరిగి వివరించిన నవ్య సంప్రదాయ ఆర్థికవేత్తలు వృద్ధి నమూనాను మేలైన విధంగా చూపించి వృద్ధినమూనాలు పనిచేసే విధానాన్ని ఇంకా స్పష్టంగా అర్థచేసుకునేటట్లు చేసారు.

## 5.1.1 నవ్య సంప్రదాయ ఆర్థికవేత్తల నమూనాను వివరించడానికి అవలంబించిన ప్రమేయాలు

1. స్థిరమైన మరియు హెచ్చించడానికి అలవికాని ఉత్పత్తి కారకాలు లేవు. ఈ ప్రమేయానికి సంప్రదాయ ఆర్థికవేత్తల యొక్క స్థిరమైన భూమిసరఫరా అనే ప్రమేయానికి మధ్య వ్యత్యాసం ఉన్నది.

2. అవిచ్ఛిన్నం మరియు రెండుసార్లు అవకలనం చేయబడే ఉత్పత్తిఫలమును భావించడమైనది. సాంకేతికమార్పు మూలంగా కాలక్రమంలో మారే (Shift అయ్యే) కాబ్ డగ్లస్ తరహా సమిష్టి ఏకఘాత ఉత్పత్తి ఫలంను అవలంభించడమైనది. ఆ ఉత్పత్తి ఫలము యొక్క రూపము.

$$y_t = A_t K_t^{\alpha} L_t^{1-\alpha}$$

ఇక్కడ $y_t$ =t అనే సంవత్సరంలో జాతీయ ఉత్పత్తి

$k_t$=t అనే సంవత్సరంలో మూలధన సంచయనము

$L_t$=t అనే సంవత్సరంలో శ్రమ

$\alpha$ and $1-\alpha$ ఉత్పత్తి వ్యాకోచత్వాలు మరియు వరుసగా మూలధన, శ్రమల సాపేక్ష ఆదాయవాటాలు (Constants)

t=0 దగ్గర $A_t=1$ మరియు $A_t > 1, \frac{dA}{dt} > 0$ అన్ని t>0 విలువలదగ్గర

3. కారకాల ధరలు మరియు కారకాల అనుపాతాలు పూర్తిగా మారతాయి.

4. ఏకఘాత ఉత్పత్తి ఫలం అన్న ప్రమేయము యొక్క అర్థం కారకాల చెల్లింపులు వాటి ఉపాంత ఉత్పత్తులతో సమానము. అందుకే ఆయిలర్ సిద్ధాంతమును ఈ ఉత్పత్తి ఫలం తృప్తిపరుస్తుంది.

5. సాంకేతిక పరిజ్ఞానం exponential గా g అన్న రేటుతో పెరుగుతుంది. అంటే $A_t = e^{gt}$

6. హిక్స్ తటస్థ సాంకేతిక మార్పును భావించడమైనది.

7. శ్రమశక్తి బహిర్గతంగా నిర్ణయించబడుతుంది. మరియు స్థిరమైన exponential rate, n, తో పెరుగుతుంది. అంటే

$$L_t = L_0 e^{nt}$$

ఇక్కడ $L_0$= ఆరంభశ్రమస్థాయి

n= శ్రమ యొక్క సహజవృద్ధిరేటు.

8. కీన్స్ యొక్క ప్రమేయమయిన పొదుపు మరియు పెట్టుబడుల మధ్య అభేదతను భావించడమైనది. స్థిరమైన పొదుపు ప్రవృత్తి వల్ల పెట్టుబడి ఆదాయానికి అనుపాతంగా ఉంటుంది. ఆ విధంగా $I_t = s_t$

మరియు $I_t = \frac{dk_t}{d_t} = S_t = sy_t$

9. ఉత్పత్తి మరియు కారకాల మార్కెట్లలో సంపూర్ణపోటీ ఉంటుంది.

10. మూలధన మరియు శ్రమల సంపూర్ణోద్యోగిత సాధారణంగా ఉంటుంది.

### 5.1.2 సమతౌల్యవృద్ధి మార్గమును సాధించుట

నమూనా యొక్క కొన్ని ప్రమేయాలను, ఉత్పత్తి ఫలాన్ని ఇక్కడ పరిగణనలోకి తీసుకుందాము. అవి

$A_t = e^{gt}$ ................(1)

$L_t = L_o e^{nt}$ .............. (2)

$I_t = \frac{dk_t}{d_t} = S_t = sy_t$.......(3)

$y_t = A_t k_t^{\alpha} L_t^{1-\alpha}$............ (4)

సమీకరణాలు (1) మరియు (2) నుండి సమీకరణము (4) ను క్రింది విధంగా రాయొచ్చు.

$y_t = e^{gt} k_t^{\alpha} (L_o e^{nt})^{1-\alpha}$

$= k_t^{\alpha} L_0^{1-\alpha} e^{[g+n(1-\alpha)]t}$.....(5)

సమీకరణము (5) ను సమీకరణము (3) లో ప్రతిక్షేపించగా

$\frac{dK_t}{d_t} = sk_t^{\alpha} L_0^{1-\alpha} e^{[g+n(1-\alpha)]t}$............. (6)

$g + n(1-\alpha) = a$ గా మరియు $L_0^{1-\alpha} = b$ గా అనుకుందాము. అప్పుడు సమీకరణము (6) ను క్రింది విధంగా రాయొచ్చు.

$\frac{dk_t}{d_t} = sbe^{at} k_t^{\alpha}$

లేదా $\frac{1}{k_t^{\alpha} be^{at}} dk_t = sbe^{at} dt \left[d(e^{at}-1)+k\right]^{\frac{\alpha}{1-\alpha}}$..........(7)(11)

సమీకరణము(7) ను రెండు వైపుల సమాకలనం చేయగా

$\int \frac{1}{k_t^{\alpha}} dk_t = \int s\,be^{at} dt$

లేదా $\int k_t^{-\alpha} dk_t = s\,b \int e^{at} dt$

లేదా $\frac{k_t^{1-\alpha}}{1-\alpha} = \frac{sb}{a} e^{at} + c$ ............ (8)

t=0 దగ్గర $\frac{k_0^{1-\alpha}}{1-\alpha}=\frac{sb}{a}+c$

లేదా $c=\frac{k_0^{1-\alpha}}{1-\alpha}-\frac{sb}{a}$

c ను సమీకరణం (8) లో ప్రతిక్షేపించగా

$$\frac{k_t^{1-\alpha}}{1-\alpha}=\frac{sb}{a}e^{at}+\frac{k_0^{1-\alpha}}{1-\alpha}-\frac{sb}{a}$$

$$=\frac{sb}{a}(e^{at}-1)+\frac{k_0^{1-\alpha}}{1-\alpha}$$

లేదా $k_t^{1-\alpha}=\frac{sb(1-\alpha)}{a}(e^{at}-1)+k_0^{1-\alpha}$ ...........(9)

సమీకరణం (9) ఇరువైపుల $\frac{1}{1-\alpha}$ అన్న ఘాతంతో పెంచగా

$$k_t=\left[\frac{sb(1-\alpha)}{a}(e^{at}-1)+k_0^{1-\alpha}\right]^{\frac{1}{1-\alpha}} \quad .....(10)$$

సమీకరణము (10) ని సమీకరణము (5) లో ప్రతిక్షేపించగా

$$y_t=\left[\frac{sb(1-\alpha)}{a}\left(e^{at}-1\right)+k_0{}^{1-\alpha}\right]^{\frac{\alpha}{1-\alpha}} = be^{at}\left[d\left(e^{at}-1\right)+k\right]^{\frac{\alpha}{1-\alpha}} \text{.....................(11)}$$

ఇక్కడ $b=L_0^{1-\alpha}$

$a = g+n(1-\alpha)$

$d=\frac{sb(1-\alpha)}{a}$

మరియు $K=k_0^{1-\alpha}$

సమీకరణము(11) ను రెండు వైపులా కాలం (t) తో అవకలనం చేయగా

$$\frac{dy_t}{d_t} = be^{at}\frac{\alpha}{1-\alpha}\left[d(e^{at}-1+k\right]^{\frac{\alpha}{1-\alpha}-1} ade^{at} + abe^{at}\left[d(e^{at}-1)+k\right]^{\frac{\alpha}{1-\alpha}}$$

$$= ad\frac{\alpha}{1-\alpha}e^{at}[d(e^{at}-1)+k]^{-1}y_t + ay_t$$

$$= ay_t\left[1+de^{at} / \frac{\alpha}{1-\alpha}\ \frac{1}{d(e^{at}-1)+k}\right] \qquad \text{..........(12)}$$

సమీకరణము (12) నుండి ఉత్పత్తి యొక్క అనుపాత వృద్ధిరేటు

$$\frac{1}{y_t}.\frac{dy_t}{d_t} = a + ad\frac{\alpha}{1-\alpha}\ \frac{1}{d-\frac{d-k}{e^{at}}} \qquad \text{.........(13)}$$

$t \to \infty$ అయితే సమీకరణము (13)

$$Lt\frac{1}{y_t}\frac{dy_t}{dt} = a + \frac{a\alpha}{1-\alpha}$$

as $t \to \infty$

$$= \frac{a - a\alpha + a\alpha}{1-\alpha}$$

$$= \frac{a}{1-\alpha} \qquad \text{.........(14)}$$

a కు $g+n(1-\alpha)$ను సమీకరణము (14)లో ప్రతిక్షేపించగా

$$Lt\frac{1}{y_t}\frac{dy_t}{d_t} = \frac{g+n(1-\alpha)}{1-\alpha}$$

as $t \to \infty$

$$= \frac{g}{1-\alpha} + n$$

లేదా $\frac{1}{y_t}dy_t = (n + \frac{g}{1-\alpha})dt$ .............(15)

సమీకరణము(15) ను రెండువైపులా సమాకలనం చేయగా

$$\int \frac{1}{y_t} dy_t = \int \left( n + \frac{g}{1-\alpha} \right) dt$$

లేదా $\angle n y_t = (n + \frac{g}{1-\alpha})t + c$

t=0 దగ్గర $\angle n y_o + c$

c కు $\angle n y_o$ ను ప్రతిక్షేపించగా

$$\angle n\ y_t = (n + \frac{g}{1-\alpha})t + \ln y_o \text{............} \quad (16)$$

సమీకరణము (16)ను రెండువైపులా e ఘాతానికి హెచ్చింపగా


$$e^{\ln} y_t = e^{(n+\frac{g}{1-\alpha})t + \ln y_o}$$

లేదా $y_t = y_o\ e^{(n+\frac{g}{1-\alpha})t}$ ................. (17)

ఈ విధంగా సమీకరణము (17) సమతౌల్యవృద్ధి మార్గము యొక్క జాడను తెలియచేస్తుంది. ఆ సమీకరణము నుండి జాతీయ ఉత్పత్తి యొక్క వృద్ధిరేటు శ్రమ సరఫరా మరియు సాంకేతిక పరిజ్ఞానం వృద్ధిరేటుల యొక్క ప్రమేయము అని అర్థం అవుతుంది. మరియు సమతౌల్యవృద్ధి సహజవృద్ధిరేటువద్ద జరుగుతుంది. దీర్ఘకాలంలో వృద్ధిరేటు జాతీయ ఉత్పత్తి నుండి పొదుపు మరియు పెట్టుబడులకు కేటాయించబడే భాగం మీద ఆధారపడక స్వతంత్రముగా ఉంటుంది.

పై వ్యవస్థనుండి $\frac{y}{y} = \frac{k}{k} = n + \frac{g}{1-\alpha}$ అని చూపించవచ్చును. $\frac{k}{k} = \frac{sy}{k}$ అన్నది వారంటెడ్ వృద్ధిరేటు. సమతౌల్యంలో $\frac{sy}{k} = n + \frac{g}{1-\alpha}$ అన్న నిజము నుండి వారంటెడ్ మరియు సహజవృద్ధిరేటుల సమానత్వమునకు నిదర్శనము కనిపిస్తుంది. ఒకవేళ ఆరంభస్థితిలో వారంటెడ్ మరియు సహజవృద్ధిరేటుల మధ్య తేడా ఉన్నా మూలధన ఉత్పత్తి నిష్పత్తిలో మార్పు సమతౌల్యవృద్ధిని తిరిగి స్థాపిస్తుంది. ఈ పటంలో $n + \frac{g}{1-\alpha}$ గా గుర్తించబడ్డ బాణము ఉత్పత్తి, మూలధనము, పెట్టుబడి మరియు పొదుపుల స్థిరవృద్ధిరేటులను తెలియజేస్తుంది. ఆ విధంగా ఉత్పత్తి శ్రమ మరియు మూలధన శ్రమ నిష్పత్తుల వృద్ధిరేటు $\frac{g}{1-\alpha}$. ఆర్థికవ్యవస్థను బిందువు'I' వద్ద ఉంచేవిధంగా ఒకవేళ మూలధన - శ్రమ నిష్పత్తి ఉంటే అన్ని చలాంశాలు వాటి యొక్క సాపేక్షవాటాలతో సహా వాటి స్థిరరేటులతో పెరుగుతాయి. ఒకవేళ ఆరంభంలో ఆ నిష్పత్తి సమతౌల్య నిష్పత్తి కాకపోతే ఆర్థికవ్యవస్థ సమతౌల్య మార్గానికి మళ్ళేవిధంగా పెట్టుబడిరేటు సర్దుకుంటుంది. ఈ విధంగా నవ్య సంప్రదాయ ఆర్థికవేత్తల సమతౌల్యవృద్ధి హేరడ్ -డోమర్ నమూనా సమస్య అయిన వారంటెడ్ మరియు సహజవృద్ధిరేటుల మధ్య విభిన్నత నుండి తప్పించుకుంటుంది. ఉత్పత్తి

కారకాల అనుపాతంలో మార్పు ద్వారా వారంటెడ్ వృద్ధిరేటులో మార్పు తీసుకురాగలిగే అవకాశం దీనిని కల్పిస్తుంది.




## 5.1.3 నవ్య సంప్రదాయ ఆర్థికవేత్తల నమూనా పరిమితులు

1. కేంబ్రిడ్జి ఆర్థికవేత్తలు, ముఖ్యంగా జాన్ రాబిన్సన్, కాల్డర్‌లు,నవ్య సంప్రదాయ ఆర్థికవేత్తల నమూనాను ఈ విధంగా విమర్శించారు. మొదటిగా వారు ఉత్పత్తి ఫలము యొక్క ఉనికిని విమర్శించారు. తరువాత వారు ఉపాంత ఉత్పాదకతా పంపిణీ సిద్ధాంతము వాస్తవానికి వర్తించదు అని విమర్శించారు.

2. లిటిల్ ప్రకారము ఆర్థికవ్యవస్థకు ఉత్పత్తి ఫలమును నిర్వచించటము సాధ్యముకాని పని. ఎందుకంటే యంత్రాలు మరియు చెప్పాలంటే ఆహారము(Food) భౌతికంగా సమిష్టి పరిమాణములో ఇంత అని చెప్పటము కష్టము.మరియు యంత్రము - ఆహారముల అనుపాతము మారుతున్నప్పుడు ఒకే ఉత్పత్తి సూచిక ఉండదు. అందుకే నవ్య సంప్రదాయ ఆర్థికవేత్తలు ప్రవేశపెట్టిన సమిష్టి ఉత్పత్తి ఫలము మరియు సమిష్టి కారకాలను విమర్శించారు.

3. మూలధనము యొక్క ప్రస్తుత విలువకు కొలమానము ఆక్షేపణీయము. ప్రస్తుత విలువను కనుగొనుటకు ఒక వడ్డీరేటును భావించుకోవాల్సి ఉంటుంది. కాని సమిష్టి ఉత్పత్తి ఫలం నుండి మూలధనము యొక్క ఉపాంత ఉత్పత్తియే వడ్డీరేటు. ఇది చక్రీయ కారణత్వమును కలుగచేస్తుంది.

4. చలనసిద్ధాంతములో ఉత్పత్తి ఫలమును వినియోగించడానికి ప్రయత్నిస్తే ఇబ్బందులెదురవుతాయి అని హిక్స్ భావించారు.

## 5.1.4 సాంకేతిక పదాలు

| | | |
|---|---|---|
| Capital intensity | - | మూలధనసాంద్రత |
| Circular reasoning | - | చక్రీయ కారణత్వము. |
| Dynamic Theory | - | చలనసిద్ధాంతము |
| Factor substitution | - | కారకాల ప్రతినియుక్తత |
| Growth path | - | వృద్ధిమార్గము |

| | | |
|---|---|---|
| Linear homogeneous Production function | – | ఏకఘాత ఉత్పత్తిఫలం |
| Natural growth rate | – | సహజ వృద్ధిరేటు |
| Production Co-efficients | – | ఉత్పత్తి గుణకాలు |
| Relative factor prices | – | కారకాల సాపేక్షధరలు |
| Relative Shares | – | సాపేక్ష వాటాలు. |

**5.1.5 నమూనా ప్రశ్నలు**

1) హేరడ్ –డొమర్ వృద్ధి నమూనా పరిమితులను నవ్య సంప్రదాయ ఆర్థికవేత్తల నమూనా అధిగమించ గల్గినదా? వివరింపుము

2) నవ్య సంప్రదాయ ఆర్థికవేత్తల నమూనాలో వృద్ధి మార్గము జాడను కనుగొనుము.

3) నవ్యసంప్రదాయ ఆర్థికవేత్తల నమూనాను విమర్శనాత్మకంగా వివరింపుము.

**5.1.6 చదువదగిన గ్రంథాలు**


1. Fergusion,C.E. : The Neoclassical Theory of Production and Distribution, Cambridge University Press.
2. Hamberg, D. : Models of Economic Growth, Harper & Row, New York.
3. Hicks,J.R. : Capital and Growth, Oxford, Clarendon Press.
4. Little,I.M.D. : " Classical Growth" in Oxford, Economics papers, Vol.-9, Oxford University Press.
5. Robinson, J. : " The Production Function and the Theory of Capital" in collected Economic Essays, Vol.2, Oxford University Press.


డా॥ కె. నిర్మలా దేవి.

# సాంకేతిక ద్వీత సిద్ధాంతం

## లక్ష్యం

ఈ పాఠ్యాంశం చదువుట వలన వెనుకబడిన దేశాలలో నిరుద్యోగిత సమస్యను గురించి (Benjmen Higgins) బెంజిమన్ హిగ్గిన్స్ అనే ఆర్థిక శాస్త్రవేత్త ద్వంద్వ సాంకేతిక పరిజ్ఞాన సిద్ధాంతమును వివరించెను. ఈ సిద్ధాంతంలో సాంకేతిక పరిజ్ఞానం వలన పేద దేశాలలో సంభవించే శ్రామిక ఉద్యోగిత సమస్యలను వివరించెను. వివిధ రకములైన ఉత్పత్తి కారకాలు మరియు ఉత్పత్తి ఫలం ద్వారా వెనుకబడిన దేశాలలో నిరుద్యోగిత పెరుగుతుందని వివరించారు. హిగ్గిన్స్ తన సిద్ధాంతంలో సాంప్రదాయ ఉత్పత్తి ఫలం మరియు పారిశ్రామిక ఉత్పత్తి ఫలం ద్వారా ఉత్పత్తి అను ఉద్యోగితను ఏ విధంగా పెంచవచ్చునో ఈ సిద్ధాంతంను చదువుట ద్వారా తెలుసుకుంటారు.

## విషయసూచిక :


6.1.1 ఉపోద్ఘాతం

6.1.2 సాంప్రదాయ గ్రామీణ రంగం లక్షణాలు

6.1.3 పారిశ్రామిక రంగంలో ఉత్పత్తి ఫలం

6.1.4 సాంప్రదాయ రంగంలో ఉత్పత్తి ఫలం

6.1.5 విమర్శనాత్మక పరిశీలన

6.1.6 ముగింపు

6.1.7 ముఖ్యపదాలు

6.1.8 నమూనా ప్రశ్నలు

6.1.9 చదువదగిన గ్రంథాలు


## 6.1.1 ఉపోద్ఘాతం

ద్వంద్వ ఆర్థిక వ్యవస్థల సాంఘీక ద్వీత సిద్ధాంతమును (Bocke) వివరించారు. కాని ఈ సిద్ధాంతం వెనుకబడిన దేశాలలో ఉన్న నిరుద్యోగ సమస్యకు పరిష్కారంను సూచించుటలో విఫలమైనది. హిగ్గిన్స్ అనే ఆర్థికవేత్త వెనుకబడిన దేశాలలో నిరుద్యోగిత సమస్య పరిష్కారానికి సాంకేతిక ద్వీత సిద్ధాంతమును (Theory of Technological dualsis) ప్రతిపాదించెను. ఈ సిద్ధాంతం ద్వారా వెనుకబడిన దేశాలలో సాంకేతిక ద్వీతము వలన పేద దేశాలలో శ్రామిక ఉద్యోగిత సమస్యలు సంభవిస్తున్నాయని వివరించారు. నిరుద్యోగిత పరిమాణం అనేది వివిధ రకములైన ఉత్పత్తి ఫలం వలన, ఉత్పత్తి కారకాల వలన, వెనుకబడిన మరియు అభివృద్ధి చెందిన స్వదేశీ రంగాలలో పెరుగుతుంది. G.M. మీర్ (Meier) ప్రకారం సాంకేతిక ద్వీతము అనేది నిర్మాణాత్మక నిరుద్యోగిత లేదా సాంకేతిక నిరుద్యోగిత పై ఆధారపడి ఉంటుంది. ఈ స్థితిలో సమిష్టి డిమాండ్ కొరత వలన కాక వనరులు మరియు సాంకేతిక పరిజ్ఞానం అదుపులో వుంచుట వలన ఉత్పాదక ఉద్యోగిత అవకాశాలు చాలా తక్కువగా ఉన్నాయి. ఈ సాంకేతిక ద్వీత సిద్ధాంతం (R.S. Eckaus) ఇకాస్ వివరించిన ఉత్పత్తి కారకాల నిష్పత్తి సమస్యతో విలీనం అయి ఉంది. వెనుకబడిన దేశాలలో సమిష్టి డిమాండ్ కొరత వలన కాకుండా అసంపూర్ణమైన మార్కెట్ వ్యవస్థ వలన, ఉత్పత్తి కారక ప్రత్యామ్నాయాలలో అవకాశాలు తక్కువ స్థాయిలో ఉండుట వలన, ఉత్పత్తి కారకాల అననుకూలత వలన నిరుద్యోగ

సమస్యలు పెరుగుతున్నాయి. (Kindlebergu) కిండిల్ బర్గర్ ప్రకారం కారక (factor) స్థాయి వద్ద సంభవించిన నిర్మాణాత్మక అసమతౌల్య స్థితి వలన వెనుకబడిన దేశాలలో అల్ప ఉద్యోగిత (Under employement) సమస్య ఉంది అని వివరించారు.

ప్రమేయాలు :

హిగ్గిన్స్ సాంకేతిక ద్వైత సిద్ధాంతము ఈ ప్రమేయాలు ఆధారంగా వివరించెను

1. రెండు వస్తువులు తీసుకున్నారు

2. రెండు ఉత్పత్తి కారకాలు

3. రెండు రంగాలు - ఎ. ఆధునిక రంగం

- బి. సాంప్రదాయ రంగం

4. ఆధునిక, సాంప్రదాయ రంగంలో వివిధ రకాలైన ఉత్పత్తి ఫలం ఉపయోగం

ద్వైతము వలన పరిమితి ఉత్పాదక ఉద్యోగిత అవకాశాలు వనరులు మరియు సాంకేతిక ఆదువు వలన ఏర్పడ్డాయి కాని సమిష్టి డిమాండ్ కొరత వలన కాదు. వెనుకబడిన దేశాలు ద్వైతము, ఉద్యోగిత సమస్య, అల్పఉద్యోగిత సమస్యకు పరిష్కారం కల్పిస్తుంది.

ఉత్పాదక వనరులు, వివిధ రకాలైన ఉత్పత్తి ఫలంలో రెండు రంగాలలో ఉండుట వలన ద్వైత సాంకేతిక పరిజ్ఞానం వలన ఉత్పాదకత ఉద్యోగితా అవకాశాలు పెరుగుతాయి. వెనుకబడిన దేశాలలో నిర్మాణాత్మక అసమతౌల్యం అవేవి ఉత్పారకాల, ధరల సంబంధం, కారకాల లభ్యతపై ఆధారపడి ఉన్నాయి. వెనుకబడిన దేశాలలో నిరుద్యోగిత ఉత్పత్తి కారకాల నిష్పత్తిలో అసమతౌల్యాని గల రెండు కారణాలు.

1. అసంపూర్ణమైన ధర వ్యవస్థ

2. డిమాండ్ నిర్మాణాలు (లేదా) సాంకేతిక పరిజ్ఞానంలో నిరోధకాలు

సాంప్రదాయ గ్రామీణ రంగం అనుసరిస్తున్న లక్షణాలు : -

1. వ్యవసాయము, చేనేత పరిశ్రమలు లేదా చిన్న తరహా పరిశ్రమలు కలిగి ఉన్న గ్రామీణ రంగం

2. శ్రామికులు మరియు మూలధనం సంయుక్త నిష్పత్తి ఎక్కువగా ఉండుట, ఎక్కువ సాంకేతిక పరిజ్ఞానంల వస్తువుల ఉత్పత్తి. అందువలన సాంకేతిక చలాంకాల ఉత్పత్తి గుణకం.

3. శ్రామికులు లభ్యత ఎక్కువగాను, శ్రమ సాంద్రత పద్ధతులు గల ఉత్పత్తి వనరులు

ఆధునిక రంగంలో తోటలు (Planatations) ఘనులు (Mines), పెట్రోలు నిల్వలు మరియు భారీ తరహా పరిశ్రమలు ఉన్నాయి. వీటి లక్షణాలు


1. మూలధన సాంద్రత కలిగిన ఉత్పత్తి ప్రక్రియలు

2. ఉత్పత్తిలో స్థిర సాంకేతిక గుణకము అనేది తక్కువ స్థాయి సాంకేతిక ప్రత్యామ్నాయం వలన.

### 6.1.3. పారిశ్రామిక రంగంలో ఉత్పత్తి ఫలం

రెండు ఉత్పత్తి కారకాలనైన శ్రామికులు, మూలధనంను ఉపయోగించి రెండు వస్తువులను ఉత్పత్తి చేస్తుంది. రెండు రంగాలలో పారిశ్రామిక రంగం తోటలు, ఘనులు, పెట్రోలియం, శుద్ధి కర్మాగారం కలిగి ఉంది. ఇది మూలధన సాంద్రత కలిగి, స్థిర సాంకేతిక గుణక లక్షణం కలిగి ఉంది. వేరొక రంగం ఆహార ఉత్పత్తి, చేనేత, చిన్న తరహా పరిశ్రమలను కలిగి ఉంది. వివిధ సంయుక్త మూలధన శ్రామికులను ఎక్కువ సాంకేతిక పరిజ్ఞానం ఉపయోగించి ఉత్పత్తి చేయును. దీనికి స్థిర చలాంకాల సాంకేతిక లక్షణం కలదు.

పటం : 6




పటం 6 లో x అక్షంపై శ్రామికుల (L) Y అక్షంపై మూలధన యూనిట్లు సూచిస్తున్నాయి. a,b,c, అనే బిందువులు స్థిర నిష్పత్తి మరియు ఉత్పాదక మూలధనం మరియు శ్రామికులు. $q_1$ అనే సమోత్పదక రేఖ ఒక నిశ్చయమైన ఉత్పాదకత స్థాయిని చూపిస్తుంది. a బిందువు అరుదైన సంయుక్త ఉత్పత్తి కారకాలను ఉపయోగించి మొత్తం ఉత్పాదకతను తెలియజేస్తుంది. OE విస్తరణ రేఖ ద్వారా పెరుగుతున్న వివిధ రకాలైన ఉత్పత్తి రేఖలు $q_1$ $q_2$ $q_3$. OE విస్తరణ రేఖ వాలు ద్వారా మూలధనం మరియు శ్రామికులను పెంచుట ద్వారా ఉత్పత్తి పెరుగుతుంది.

OE అనేవి ఈ రంగంలో విస్తరణ ప్రక్రియ (path) మరియు మూలధన సాంకేతిక ఉత్పాద నిష్పత్తిని పోల్చిన దాని వాలు (పరిధి) స్థిరంగా ఉంటుంది.

రెండు ఉత్పత్తి కారకాలను ఒకేసారి మొత్తంగా ఉపయోగించుట వలన మూలధనం, శ్రామికులు లభ్యత నిష్పత్తి అనేది స్థిర మూలధన శ్రామిక నిష్పత్తికి సమానంగా ఉంటుంది. వాస్తవిక ఉత్పత్తి కారకాలు OE కి కుడివైపుకి F వద్ద ఉన్నట్లైతే ఈ రంగంలో శ్రామిక నిరుద్యోగిత ఉంది. $oq_1$ యూనిట్లు ఉత్పత్తికి ఈ రంగం $OK_1$ యూనిట్ల మూలధనంను, $OL_1$ యూనిట్ల శ్రామికులను ఉపయోగిస్తుంది. $OL_2$ యూనిట్ల శ్రామిక లభ్యత ఉండుట వలన అదనపు శ్రామిక సప్లయి వలన ఉత్పత్తి పద్ధతులపై ఎటువంటి ప్రభావం ఉండదు. అందువలన $L_1L_2$ యూనిట్ల శ్రామికుల నిరుద్యోగులుగా ఉండును. కాబట్టి ఈ మిగులు శ్రామికులు సాంప్రదాయ రంగంలో ఉద్యోగితను సాధిస్తారు. ఉత్పత్తి విస్తరణ వలన మూలధనం పెరిగి శ్రామికులు ఎక్కువగా ఉద్యోగితను కలిగి ఉండును.

సాంకేతిక గుణకములు స్థిర ధృడత్వం కాక కొంతవరకు సరళత్వమును కలిగి ఉంటాయి. ఉద్యమిత దారులు ఉత్పత్తి కారకాలలో చిన్న మార్పు వచ్చిన వారు ఉపయోగించే ఉత్పత్తి పద్ధతిలో ఏ మార్పు ఉండదు. ఉత్పత్తి కారకాలు అధిక మొత్తంలో మార్పులు జరిగిన ఉద్యమిత దారులు శ్రామిక సాంద్రత పద్ధతులను ఉపయోగిస్తారు. చిన్నమొత్తంలో ఉత్పత్తి కారకాలలో మార్పులు జరిగిన ఉత్పత్తి పద్ధతులు త్రీవ పరిణామాలకు దారి తీస్తుంది. ఉద్యమితదారులు స్థిర సాంకేతిక గుణకమునకు ప్రాధాన్యత ఇస్తారు.


ఈ విశ్లేషణ ద్వారా సాంకేతిక ద్విత్వము వలన వెనుకబడిన దేశాలలో నిరుద్యోగిత ప్రచ్ఛన్న నిరుద్యోగిత పెరుగుతుంది. పారిశ్రామిక విదేశీ మూలధనం, పారిశ్రామికీకరణ వలన పారిశ్రామిక విస్తరణ జరుగుతుంది. వెనుకబడిన దేశాలలో మూలధన సంచయనం కంటే జనాభా వృద్ధి రేటు ఎక్కువగా పెరుగుట అనేది నిరుద్యోగితకు మూల కారణం.

## 6.1.4. సాంప్రదాయ రంగంలో ఉత్పత్తి ఫలం :

వెనుకబడిన దేశాలలో నిరుద్యోగిత మరియు ఉద్యోగిత సమస్యను సాంకేతిక ద్విత్వము పరిష్కరించలేదు. గ్రామీణ రంగంలో తక్కువ ప్రోత్సాహంతో శ్రామిక పొదుపు నవకల్పలను ప్రవేశపెట్టారు. హార్వే లెబన్‌స్టీన్ ప్రకారం మూలధన సాంద్రత పరిశోధన ప్రభావం సాంకేతిక పద్ధతుల ఎంపిక పై ఉంటుంది. ఈ ప్రభావం వలన మూలధనంతో పోల్చిన శ్రామిక వ్యయం ఎక్కువగా ఉంటుందని లెబన్‌స్టీన్ వివరించారు. సాంప్రదాయ రంగంలో శ్రామిక మూలధన నిష్పత్తి తక్కువగా ఉండుట వలన పరిశోధనలకు మరియు మెరుగుదలకు తక్కువ అవకాశాలు ఉన్నాయి.

సాంప్రదాయ రంగంలో సాంకేతిక పద్ధతులు ఎంపికలో సాంకేతిక ప్రగతి ప్రభావం ఉండదు. సాంకేతిక గుణకాలు మారుతూ ఉంటాయి.

**పటం : 6**




x అక్షంపైన శ్రామికులను y అక్షంపైన మూలధనం సూచించాము. ఉత్పత్తి చలాంకముల గుణకమును సమోత్పాదక రేఖలు $Q_1$ $Q_2$ $Q_3$ $Q_4$ ద్వారా సూచించాము. మూలధనం మరియు శ్రామిక సంయుక్తత ఉత్పత్తి కారకాలు మరియు వాటి సాపేక్ష ధరలపై ఆధారపడి ఉంటుంది. శ్రామిక మూలధన సంయుక్తాలు ఒకే రకమైన ఉత్పత్తి ఫలంను తెలియజేస్తాయి. ఈ మూలధనం మెరుగైన భూమిని కలిగి ఉంటాయి.

ప్రతి రంగంలో ఉత్పత్తి $Q_1$ స్థాయి నుండి మొదలవుతుందని అనుకున్న EPQ విస్తరణ (path) అనేది పారిశ్రామిక రంగంలో మూలధన సంచయనం వలన జరుగుతుంది. కొన్ని దేశాలలో పారిశ్రామిక రంగంలో మూలధన వృద్ధి కంటే జనాభా వృద్ధి ఎక్కువ

ఉంటుంది. జనాభా పెరుగుతున్నపుడు. సాంకేతిక గుణకం స్థిరంగా ఉన్న ఉద్యోగిత అవకాశాలు విస్తరిస్తాయి. కాబట్టి పెరిగిన జనాభా వారి జీవన స్థాయి కొరకు సాంప్రదాయ లేదా వ్యవసాయ రంగంలో ఉద్యోగిత కలిగి ఉండాలి. ఇంతేకాక పారిశ్రామిక రంగం నుండి శ్రామికులు వ్యవసాయ రంగంనకు వలస పోవుట వలన సాంకేతిక పద్దలు శ్రామిక సాంద్రత సాంకేతిక పద్ధతులను అవలంబించాలి.

ప్రారంభంలో ఏ ఉత్పత్తి కారకం లభ్యత లేదా కొరత ప్రభావం వ్యవసాయ రంగం లేదా గ్రామీణ రంగం విస్తరణ ప్రక్రియపై ఉండదు. వలస వలన జనాభా పెరుగుట వలన ఎక్కువ భూమిని సారవంతం చేయాల్సిన అవసరం ఉంది. శ్రామికుల భూమి స్థిర సాపేక్షత కలిగి ఉంటాయి. వ్యయవసాయ రంగంలో భూమి మాత్రమే మూలధనమైన ఒక కుటుంబ సాగుకు అవసరమైన భూమి కొరతగా ఉంది. దీని వలన అభిలషణీయమైన కలయిక (combinisation) శ్రామికులు మరియు మూలధనంను ఉపయోగించుట వలన ఉత్పత్తి $Q_1$ నుండి $Q_3$ కి పెరుగుతుంది. ఈ రంగంలో మారుతున్న సాంకేతిక గుణకాల వలన ఉత్పత్తి ప్రక్రియ ఎక్కువ శ్రామిక సాంద్రత కలిగినది. ఈ శ్రామిక సాంద్రత పద్ధతి వలన లభ్యత కలిగిన భూమిని మొత్తం వినియోగించుకునే స్థితి సంభవిస్తుంది. దీని ఫలితంగా శ్రామిక ఉపాంత ఉత్పాదకత శూన్యమయి ప్రచ్ఛన్న నిరుద్యోగిత ఏర్పడుతుంది. ఈ పరిస్థితిలో వ్యవసాయదారులకు లేదా చిన్న ఉద్యమదారులు మూలధనం పెట్టుబడి ద్వారా (లేదా) శ్రామిక సాంద్రత పద్ధతులను ప్రవేశపెట్టుటకు ఎటువంటి ప్రోత్సాహకాలను, పద్ధతులను తయారుచేయలేదు. గ్రామీణ ప్రాంతాలలో సాంఘీక ఆర్థిక సంక్షేమం, ఉత్పత్తి పద్ధతులు, శ్రామిక ఉత్పాదకత నిశ్చలంగా ఉంటాయి.

దీర్ఘకాలంగా గ్రామీణ రంగంలో ప్రచ్ఛన్న నిరుద్యోగిత చాలా గంభీర్య సమస్యగా మారుతుంది. హిగ్గిన్స్ ప్రకారం రెండు దశాబ్దాలలో పారిశ్రామిక రంగంలో పోల్చిన గ్రామీణ రంగాలలో చాలా తక్కువ సాంకేతిక ప్రగతి ఉంది అని వివరించారు. దీని వలన ప్రచ్ఛన్న నిరుద్యోగిత వలన స్థితి గ్రామీణ రంగాల స్థితి మరింత దిగజారిపోతుంది. ప్రభుత్వ విధానం (లేదా) వ్యాపార సంస్థలద్వారా నిర్ణయించిన కృత్రిమమైన ఎక్కువ వేతనాలరేటు వలన గ్రామీణ రంగంలో ప్రచ్ఛన్న నిరుద్యోగం సమస్య మరింత పెరుగుతుంది. పారిశ్రామిక రంగంలో శ్రామిక ఉత్పాదకతతో పోల్చిన వేతనరేటు ఎక్కువగా ఉంటుంది. కాబట్టి ఉద్యమదారులకు అవసరం లేకపోయినా శ్రామిక పొదుపు పద్ధతులను అవలంభిచాల్సిన వస్తుంది. ఎప్పుడైతే మిగులు శ్రామికులను ప్రారిశామిక రంగం తీసుకొన్నట్లైన సామర్థ్యత తగ్గుతుంది.

కాబట్టి సాంకేతిక ద్వితీయ ఒక రంగానికీ ప్రాధాన్యత ఇచ్చుట వలన వెనుకబడిన దేశాలలో నిరుద్యోగిత పెరుగుతుంది. గ్రామీణ రంగంలో జనాభా పెరుగుదల వలన, పారిశ్రామిక రంగంలో స్థిర ఉత్పత్తి కారకాల వలన నిరుద్యోగిత పెరుగుతుంది.

## 6.1.5. విమర్శనాత్మక పరిశీలన :

ఈ సిద్ధాంతం ద్వారా హిగ్గిన్స్ వెనుకబడిన దేశాలలో పారిశ్రామిక రంగం మరియు సాంప్రదాయ రంగం అభివృద్ధి గురించి వివరించారు. పారిశ్రామిక రంగం విస్తరణ, సాంకేతిక ద్వితము వలన నిరుద్యోగ సమస్యను పరిష్కరించలేము. శ్రామిక సాంద్రత పద్ధతులను ఉపయోగించి మిగులు శ్రామికులను సాంప్రదాయ రంగంలో తీసుకొని ఎక్కువ మూలధన సంచయనం ద్వారా నిరుద్యోగ సమస్యను పరిష్కరించవచ్చు. ద్వంద్వ ఆర్థిక వ్యవస్థలో ప్రచ్ఛన్న నిరుద్యోగిత అనేది పెరుగుతుంది అని వివరించినప్పటికీ ఈ సిద్ధాంతం కొన్ని విమర్శలకు గురి అయినవి.

1. పారిశ్రామిక రంగంలో గుణకములు స్థిరంగా ఉంటాయి అనే ప్రమేయం అవాస్తవమైనది. వాస్తవానికి ఈ ఆధునిక యుగంలో మార్పులు సంభవించుట వలన ఉత్పత్తి కారకాల మధ్య ప్రత్యామ్నాయం ఉండుట వలన ఈ సిద్ధాంతం సరియైనదికాదు.
2. కారకాల ధరలు ఉత్పత్తి వనరులపై ఆధారపడవు. ఉత్పత్తి కారకాలు, ఉత్పత్తి ఫలంలో తేడాల వలన సాంప్రదాయ రంగంలో ప్రచ్ఛన్న నిరుద్యోగిత ఏర్పడుతుంది. కాని కారకాలు ధరలు పూర్తిగా ఉత్పత్తి ఉత్పాదకతమై ఆధారపడవు.
3. స్థాపనా కారణాలను ఈ సిద్ధాంత వివరణలో హిగ్గిన్స్ విస్మయించారు.
4. శ్రామిక స్వీకరణ పద్ధతుల ఉపయోగంను నిర్లక్ష్యం చేశారు. పారిశ్రామిక రంగంలో దిగుమతి చేసుకున్న సాంకేతిక పద్ధతులు అన్ని కూడా మూలధన సాంకేతిక పద్ధతులుకాదు. ఇవి శ్రామిక సాంద్రత సాంకేతిక పద్ధతులు.

ఉదా : జపాన్ దేశంలో వ్యవసాయ రంగం అభివృద్ధి మూలధన సాంకేతిక పద్ధతి ద్వారా సంభవించలేదు. మెరుగైన విత్తనాలు, సాగుచేయుటకు మెరుగైన పద్ధతులను అనుసరించుట వలన, ఎరువుల ఉపయోగం పెంచుటవలన అభివృద్ధి సాధించారు.

5. ప్రచ్ఛన్న నిరుద్యోగిత సందిగ్ధ స్థితిలో ఉంది. హిగ్గిన్స్ సిద్ధాంతం ప్రకారం సాంకేతిక ద్వితము సందిగ్ధ స్థితిలో ఉంది.

## 6.16. ముగింపు :

హిగ్గిన్స్ సిద్ధాంతం పలు విమర్శలకు గురి అయినప్పటికి వెనుకబడిన దేశాలలో ప్రచ్ఛన్న నిరుద్యోగితకు గల కారణాలను ఈ సిద్ధాంతంలో వివరించారు. ఈ వెనుకబడిన దేశాలలో నిర్మాణాత్మక మరియు సాంకేతిక నిరుద్యోగితకు సాంకేతిక ద్వితమే కారణము. ఈ సిద్ధాంతము ఆచార్య Boeke సాంఘీక ద్వితము కంటే మిన్న అయినది.

## 6.1.7. ముఖ్య పదాలు

| | | |
|---|---|---|
| Technological dualsim | - | సాంకేతిక ద్వితము |
| Under employment | - | అల్ప ఉద్యోగిత |
| Disguised unemployment | - | ప్రచ్ఛన్న నిరుద్యోగిత |
| Traditional sector | - | సాంప్రదాయ రంగం |
| Industrial sector | - | పారిశ్రామిక రంగం |
| Production function | - | ఉత్పత్తి ఫలం |
| Restraints | - | నిరోధకాలు |
| Effective demand | - | సాపేక్ష డిమాండ్ |
| Factor endowments | - | ఉత్పత్తి కారకాల లభ్యత |
| Fixed technical coefficient | - | స్థిర సాంకేతిక గుణకము |
| Incentives | - | ప్రోత్సాహకాలు |
| Invention | - | పరిశోధన |
| Innovation | - | నవ రూప కల్పన |
| Expansion process | - | విస్తరణ ప్రక్రియ |
| Labour intensive technique | - | |
| Capital Intensive technique | - | |
| Marginal productivity of labour | - | శ్రామిక ఉపాంత ఉత్పాదకత |
| Ambiguous | - | సందిగ్ధ స్థితి |

## 6.1.8. నమూనా ప్రశ్నలు :

1. హిగ్గిన్స్ సాంకేతిక ద్విత సిద్ధాంతమును విమర్శనాత్మకంగా వివరించుము
2. Boekes సాంఘీక ద్విత సిద్ధాంతంకంటే సాంకేతిక ద్విత సిద్ధాంతము మెరుగైనదని వివరించండి

## 6.1.9. చదువదగిన గ్రంథాలు


(1) Berjamin Higgens : Economic Development problem principles&Polices, Universal books stall

(2) Gerald. M. Meier : Leading issues in Economic Development, Oxford University Press

(3) Suman. K. Mukherjee : Text Book of Economic Development orient - Longman

(4) R.K. Lekhi : The Economics of Development and planning, kalyani publications

(5) B.N. Ghosh & Rama Ghosh : Economics growth, Development and planning, Deep & Deep Publication

(6) M.L. Jhengan : The Economics of Development and Planning, Vriuda Publication (P) ltd.

# లూయిస్ ద్వంద్వ రంగ నమూనా

## లక్ష్యం

ఈ పాఠ్యాంశం చదువుట వలన రెండు రంగాలు కలిగిన ఆర్థిక వ్యవస్థలో ఆర్థికాభివృద్ధి ఆధునిక, స్వదేశీ రంగాల ద్వారా ఎలా జరుగుతుంది అనే ప్రశ్నకు సర్.లు. ఆర్థర్ లూయిస్ ఈ రెండు రంగాలకు మధ్య గల సంబంధాన్ని బట్టి వివరించిన సిద్ధాంతము గురించి, ఆర్థిక విస్తరణ ప్రక్రియ గురించి, మూలధన సాంకేతిక ప్రగతి మరియు ఉత్పాదకతకు మధ్యగల సంబంధము, పొదుపు మరియు వృద్ధి ముగింపు విధానం గురించి తెలుసుకుంటాము.

## విషయసూచిక :


6.2.1 ఉపోద్ఘాతం

6.2.2 ప్రమేయాలు

6.2.3 నమూనా వివరణ

6.2.4 ఆర్థిక విస్తరణ ప్రక్రియ విధానం

6.2.5 మూలధన సాంకేతిక ప్రగతి ఉత్పాదకతకు మధ్యగల సంబంధం

6.2.6 రాజ్యము మరియు ప్రైవేటు పెట్టుబడిదారుల పాత్ర

6.2.7 పొదుపు పాత్ర

6.2.8 బ్యాంక్ క్రెడిట్ పాత్ర

6.2.9 వృద్ధి ముగింపు ప్రక్రియ

6.2.10 విమర్శనాత్మక పరిశీలన

6.2.11 ముగింపు

6.2.12 ముఖ్యపదాలు

6.2.13 నమూనా ప్రశ్నలు

6.2.14 చదువదగిన గ్రంథాలు


## 6.2.1 ఉపోద్ఘాతం

ఆర్థిక వ్యవస్థలో ద్వంద్వ ఆర్థిక విధానం అమలులో ఉన్నట్లైన భవిష్యత్‌లో ఆదేశం యొక్క అభివృద్ధి ఏ విధంగా ఉంటుందో, అదే విధంగా ఆధునిక మారక రంగము ఏ విధంగా విస్తరిస్తుంది మరియు స్వదేశీ రంగము యొక్క ప్రాముఖ్యత తగ్గుదల ఎలా ఉంటుంది అనే ప్రశ్నలు ఉత్పన్నమయ్యే అవకాశమున్నందున సర్. డబ్ల్యూ. ఆర్థర్ లూయిస్ ఈ రెండు రంగాల మధ్య గల సంబంధాన్ని వివరించాడు. లూయిస్ ప్రకారం ఏ ఆర్థిక వ్యవస్థలో అయిన అభివృద్ధి సాధించాలి అంటే ఈ రెండు రంగాలు అయినటువంటి ఆధునిక రంగము లేదా పెట్టుబడి రంగము మరియు స్వదేశీ లేదా జీవనాధార రంగములలో అభివృద్ధి జరుగవలెను. ఆర్థిక విస్తరణ విధానాలను ద్వంద్వ ఆర్థిక వ్యవస్థలో విశ్లేషించడానికి లూయిస్ "పెట్టుబడి రంగము" మరియు "పెట్టుబడేతర రంగము"ల మధ్య సంబంధాన్ని బట్టి వివరించారు.

### 6.2.2. ప్రమేయాలు

1) ఆర్థిక వ్యవస్థలో శ్రామిక సప్లయి అనేది అపరిమితంగా ఉంటుంది

2) ఆర్థిక వ్యవస్థలో రెండు రంగాలు మాత్రమే ఉంటాయి. ఒకటి పెట్టుబడీదారీ రంగం మరియు రెండవది జీవనాధార రంగం

3) నైపుణ్యంలేని శ్రామికులకు శిక్షణ ఇవ్వటానికి అయ్యే వ్యయం స్థిరంగా ఉంటుంది.

4) విస్తరిస్తున్న పెట్టుబడి రంగంలో ఉత్పత్తి అనేది లాభాల గరిష్ఠీకరణ సిద్ధాంతంపై ఆధారపడి ఉంటుంది.

5) పెట్టుబడిదారీ రంగంలో ప్రతిఫలాలు అనేవి పెట్టుబడి మరియు పునఃపెట్టుబడి, శ్రామిక వేతనాల ద్వారా నిర్ణయించబడుతుంది.

6) జీవనాధార రంగం మూలధనంను, పునఃపెట్టుబడిని ఉపయోగించుకొనదు.

7) జీవనాధార రంగం తలసరి ఆదాయం పెట్టుబడిదారీ రంగంలో తలసరి ఆదాయం కంటే తక్కువగా ఉంటుంది.

8) పెట్టుబడిదారీ రంగంలో అభివృద్ధి చెందుతున్నప్పుడు ౬ ౅కి అవసరమైన శ్రామికులను జీవనాధార రంగం నుండి పొందుతారు.

9) పెట్టుబడిదారీ రంగంలో శ్రామికులకు ఇచ్చే వేతనాలు జీవనాధార రంగంలోని శ్రామికుల వేతనాలపై ఆధారపడి ఉంటాయి.

ఈ ప్రమేయములపై ఆధారపడి లూయిస్ తన నమునాను వివరించెను.


### 6.2.3. నమూనా వివరణ

లూయిస్ ప్రకారం ఆర్థిక వ్యవస్థలో పెట్టుబడిదారీ రంగము మరియు పెట్టుబడేతర రంగము అనే రెండు రంగాలు ఉంటాయి. జీవనాధార రంగము లాభాలను పునఃపెట్టుబడి పెట్టదు. శ్రామికులను లాభాలకోసం నియమించదు. ఇది స్వదేశీ రంగం లేదా సాంప్రదాయక రంగం లేదా స్వయం ఉపాధి రంగం. ఈ రంగంలో ఉత్పత్తి అనేది పెట్టుబడి రంగంలోని ఉత్పత్తి కంటే చాలా తక్కువగా ఉంటుంది. ఈ వ్యయవసాయ రంగంలో ఉపాంత ఉత్పాదకత (Marginal Productivity) (0) సున్నా కావచ్చును. అందువలన వ్యవస్థ పూర్వక అంశాల వలన కుటుంబ వ్యవసాయ క్షేత్రము (Family farm) సహకార వ్యవసాయం శ్రామికులు సగటు ఉత్పత్తిని వినియోగించుకోవడం జరుగుతుంది. అనగా ఎవరు యొక్క ఉపాంత భౌతిక ఉత్పాదకత (Marginal Physical Produchrity) తక్కువగా ఉంటుందో వారు కూడా సగటు ఉత్పత్తిని అనుభవించడం వలన శ్రామికుల సగటు ఉత్పాదకత, ఉపాంత ఉత్పాదకత తక్కువగా ఉంటుంది.

పెట్టుబడి రంగం విస్తరిస్తున్న దశలో ఈ రంగానికి అవసరమైన శ్రామికులను పెట్టుబడేతర రంగాల నుండి పొందుతారు అనేది రెండు రంగాల మధ్యగల ప్రాథమిక సంబంధం, శ్రామికులు అపరిమితం అనే ప్రమేయం ప్రకారం పెట్టుబడిదారులు ఎంతమంది శ్రామికులను అయిన నియమించడం జరుగుతుంది. నిర్ణీత వేతన స్థాయి వద్ద శ్రామిక సప్లయి రేఖ అంతములేని వ్యాకోచత్వం కలిగి ఉంటుంది (infinity elastic) పెట్టుబడి రంగంలోని వేతనాలు పెట్టుబడేతర రంగంలోని వేతనాల స్థాయి కంటే ఎక్కువగా ఉంటాయి. అందువలన శ్రామికులు పెట్టుబడేతర రంగం నుండి పెట్టుబడి రంగంనకు బదిలీ అవటం జరుగుతుంది. పెట్టుబడేతర రంగములో వేతనాలు ప్రారంభంలో పెరగవు. ఎందుకనగా (1) శ్రామికులు ఎక్కువగా పెట్టుబడేతర రంగం పై ఆధారపడి ఉండటం వలన (2) అపరిమితైన శ్రామికులు ఉండటం వలన వ్యవసాయ రంగం (పెట్టుబడేతర రంగం) పై ఆధారపడే వారు ఎక్కువగా ఉండటం వలన ప్రచ్ఛన్న నిరుద్యోగిత ఏర్పడుతుంది. వారి యొక్క ఉపాంత ఉత్పాదకత సున్నాగా ఉంటుంది.

(3) స్త్రీలు కుటుంబ రంగం నుండి వాణిజ్య రంగంలోనికి రావటం వలన పెట్టుబడి రంగం నైపుణ్యంలేని శ్రామికులను ఉపయోగించుకొంటూ వారి యొక్క రంగాన్ని అభివృద్ధి పరచటం జరుగుతుంది. శ్రామికుల యొక్క వేతనాలు జీవనాధార రంగంలో వారి యొక్క వేతన స్థాయి కంటే పెట్టుబడి రంగంలో ఎక్కువ ఉంటుంది. ఈ వేతన స్థాయి సగటు ఉత్పాదకత వ్యయం కంటే ఎక్కువగా ఉండటం వలన శ్రామికులు పెట్టుబడిరంగానికి బదిలీ అవుతారు. పెట్టుబడి రంగం మరియు జీవనాధార రంగంల మధ్య 30% వరకు వేతనాల తేడా ఉంటుంది. ఈ విధంగా శ్రామికులు బదిలీ అయ్యేవరకు శ్రామిక సప్లయి రేఖ పూర్తి వ్యాకోచంగా (Perfectly elastic) గా ఉంటుంది.

పటం : 6.2.3. (ఎ)




OA అనేది జీవనాధార రంగంలో శ్రామికుల యొక్క వేతన స్థాయి. OW అనేది పెట్టుబడి రంగంలో శ్రామికుల యొక్క వేతన స్థాయి. WS రేఖ అనేది శ్రామికుల సప్లయి పూర్తి వ్యాకోచత్వం కలిగి ఉన్నది అని తెలియజేస్తుంది. మూలధనంవకు గల డిమాండు శ్రామికుల యొక్క ఉపాంత ఉత్పాదకత ప్రస్తుత వేతనాలకు సమానం అయ్యే వరకు శ్రామికులను నియమించడం జరుగుతుంది. OW అనేది పెట్టుబడి రంగంలో ప్రస్తుత వేతన స్థాయి. ఇక్కడ $OL_1$ వరకు శ్రామికులను పెట్టుబడి రంగంలో నియమించుకోవటం జరుగుతుంది.

పెట్టుబడి రంగంలో శ్రామిక ఉత్పాదక మొత్తం = $ON_1P_1L_1$

మొత్తం వేతన స్థాయి = $OWP_1L_1$

పెట్టుబడి రంగం మిగులు = $ON_1P_1L_1 - OWP_1L_1 = WP_1N_1$

## 6.2.4. ఆర్థిక విస్తరణ ప్రక్రియ

పెట్టుబడిదారుల యొక్క మిగులు విలువతో ఆర్థికాభివృద్ధి జరుగుతుంది. పెట్టుబడి రంగంలోని లాభము లేదా మిగులును పునః పెట్టుబడి పెట్టడం జరుగుతుంది. మిగులు $WN_1P_1$ ని పెట్టుబడిగా పెట్టటం వలన అధిక సంఖ్యతో శ్రామికులను నియమించడం జరుగుతుంది. శ్రామికులను $OL_1$ నుండి $OL_2$ కు పెంచడం జరుగుతుంది. ఈ శ్రామికుల యొక్క ఉపాంత భౌతిక ఉత్పాదకతని (MPP) పైకి జరిగిన రేఖ $N_2D_2$ తెలియజేస్తుంది. ఇక్కడ మొత్తం ఉత్పాదకత $ON_2P_2L_2$

మొత్తం వేతన స్థాయి $OL_2WP_2$

పెట్టుబడి రంగం మిగులు = $ON_2P_2L_2 - OL_2WP_2 = WN_2P_2$

దీనిని పునఃపెట్టుబడి పెట్టటం వలన ఉపాంత భౌతిక ఉత్పాదకత (MPP) $N_3D_3$ కి పెరుగుతుంది. శ్రామికులు $OL_2$ నుండి $OL_3$ పెరుగుతారు. పెట్టుబడి రంగం మిగులు $WN_3P_3$ ఇక్కడ వేతనస్థాయి $OL_3WP_3$. ఈ విధంగా జీవనాధార రంగంలోని మిగులు

శ్రామికులు పెట్టుబడి రంగంలో నియమితం అయిపోయే వరకు జరుగుతుంది అప్పటి వరకు శ్రామిక సప్లయి రేఖ పూర్తి వ్యాకోచ సప్లయి రేఖగా ఉంటుంది. వేతనాలు, ధరల స్థాయి స్థిరంగా ఉన్నంత వరకు పెట్టుబడి రంగంలో లాభాలు పెరుగుతూ ఉంటాయి. అందువలన జాతీయ ఆదాయం పెరుగుతుంది. లాభాలు పెరుగుతుంటే మూలధన సంచయనం పెరుగుతూ ఉంటుంది.

## 6.2.5. మూలధన సాంకేతిక ప్రగతి మరియు ఉత్పాదకతకు మధ్యగల సంబంధం :

ఆచార్య లూయిస్ మూలధన సాంకేతిక ప్రగతి మరియు ఉత్పాదకత మధ్య ఉన్న సంబంధాన్ని వివరిస్తూ, వాటి నిల్వలు అభివృద్ధికి నిర్ణయకాలుగా పరిగణిస్తారు. మూలధన వృద్ధికి మరియు సాంకేతిక పరిజ్ఞాన వృద్ధికి మధ్య తేడాను వివరించుట అవసరమే కాదు కష్టం కూడా ఆచార్య లూయిస్ అభిప్రాయం ప్రకారం పెట్టుబడి రంగంలో కాకుండా మిగిలిన రంగాలలో సాంకేతిక ప్రగతి వృద్ధి అనేది ముఖ్యమైనది. ఎందుకనగా సాంకేతిక ప్రగతి వృద్ధి వల్ల వేతనాలలో పెరుగుదల ఉంటుంది. దీని వలన పెట్టుబడి రంగం మిగులు తగ్గుతుంది. కాని పెట్టుబడి రంగంలో సాంకేతిక ప్రగతి మరియు మూలధనం, పని అన్ని ఒకే పద్ధతిలో పెరిగితే మిగులు మరియు ఉద్యోగిత పెరుగుతుంది. మూలధన సంచయనం మరియు సాంకేతిక ప్రగతి అనేది వేతనాల పెరుగుదల కాకుండా, జాతీయ ఆదాయంలో లాభాల వాటాను పెంచుతుంది. సాంకేతిక ప్రగతిని ప్రవేశపెట్టాలి అంటే ఎక్కువ పెట్టుబడి అవసరం ఉంటుంది. ఈ పరిజ్ఞానం అనేది శ్రామిక ఆదా పరిజ్ఞానం లేదా మూలధన పరిజ్ఞానం పెట్టుబడి ఏదైనా అయినా ఎక్కువ పెట్టుబడి కావాలి. మూలధనం మరియు సాంకేతిక ప్రగతి అనేవి ఒక దానితో ఒకటి కలిసి వృద్ధిని సాధించవచ్చు. కావున ప్రస్తుత విశ్లేషణలు మూలధన ఉత్పాదకత వృద్ధి మరియు సాంకేతిక పరిజ్ఞానం వృద్ధి అనేవి ఒకే రకమైన దృగ్గోచర విషయాలుగా పరిగణిస్తారు. అంతే కాక వీటి ఉద్దేశ్యం వేతనాలు కాకుండు ఉద్యోగితను లాభాలను మాత్రమే పెంచటం.

## 6.2.6. రాజ్యము మరియు ప్రవేటు పెట్టుబడిదారుల పాత్ర :

వెనుకబడిన దేశాలలో మిగులు శ్రామికులు ఉన్నప్పటికీ జాతీయ ఆదాయంలో 40 శాతం ఎక్కువ ఆదాయం వచ్చేవారు కేవలము 10 శాతం మాత్రమే పొదుపు చేస్తున్నారు. వేతనాల ద్వారా మరియు జీతము ద్వారా ఆదా చేసేవారు 3 శాతం మాత్రమే ఉన్నారు. భూస్వాములు, వ్యాపారరులు, వడ్డీ వ్యాపారము, క్రైస్తవ మత గురువులు, సైనికులు, రాజ వంశీయులు అందు ఆదిపత్యం కలిగిన వర్గాలవారు. ఈ వర్గం వారు ఉత్పాదకత పెట్టుబడి కంటే దుబారా వినియోగం ఎక్కువగా చేస్తారు. కాబట్టి రాజ్యం, పెట్టుబడిదారులు మరియు స్వదేశీ ప్రైవేటు పెట్టుబడిదారులు వచ్చిన లాభాల నుండి మూలధనాన్ని తయారు చేస్తారు. స్వదేశీ ప్రైవేటు పెట్టుబడిదారుల క్రొత్త అవకాశాలయినటువంటి మార్కెట్ విస్తరణ, శ్రామికుల ఉత్పాదకతను పెంచే క్రొత్త సాంకేతిక నైపుణ్యా పద్ధతి ద్వారా పెట్టుబడిదారులకు మిగులు వస్తుంది. కాబట్టి ప్రైవేటు పెట్టుబడి రంగం కన్నా రాజ్య పెట్టుబడి రంగం మూలధనంను ఎక్కువగా పెంచుతుంది. జీవనాధార రంగం వారు పన్ను విధానం నుండి అవకాశాలు ఎక్కువగా మూలధన ఉత్పాదకతను కలిగి ఉంటే మిగులు వేగంగా పెరుగుతుందని అంతేకాక పెట్టుబడి దారీ వర్గం కూడా పెరుగుతుంది.

## 6.2.7. పొదుపు పాత్ర :

ఆర్థిక వ్యవస్థ యొక్క అభివృద్ధిలో పొదుపు అనేది అతి కీలకమైన పాత్ర నిర్వహిస్తుంది. ఒక వేళ పెట్టుబడిదారులు కనుక వారి లాభాలను పునఃపెట్టుబడి పెట్టకపోయిన మొత్తం ఉత్పత్తి విస్తరించదు మరియు ఉద్యోగిత కూడా పెరగదు. ఆచార్య లూయిస్ ప్రకారం ఆర్థికాభివృద్ధి సిద్ధాంతంలో కేంద్రీకృతమైన సమస్య ఏమిటంటే ప్రజలు ఇంతకుముందు పెట్టుబడి మరియు పొదుపు అనేవి 4 లేదా 5 శాతం లేదా అంతకంటే తక్కువ శాతం జాతీయ ఆదాయంలో నుండి పొదుపు చేశారు. కాని ఇవి స్వచ్ఛంధ పొదుపుగా మారి జాతీయ ఆదాయంలో 12 శాతం నుండి 15 శాతం అంతకంటే ఎక్కువ ఉంది. ఇది కేంద్రీకృతమైన సమస్య ఎందుకంటే ఆర్థిక అభివృద్ధిని శీఘ్రమైన మూలధన సంచయనం అనేది ముఖ్యమైన విషయం. ఎప్పుడైతే జాతీయ ఆదాయంలో సాపేక్ష పెరుగుదలను విశ్లేషించగలమో అప్పుడే పారిశ్రామిక విప్లవం గురించి వివరించలేము. ఒక ఆర్థిక వ్యవస్థ యొక్క వృద్ధి అనేది ఆ దేశ ప్రజల యొక్క ఆదాయం పెరుగుదలపై ఆధారపడి ఉంటుందని, ఇది ఎందుకంటే పెట్టుబడి రంగం కనుక ఆర్థిక వ్యవస్థలో విస్తరించినట్లైన జాతీయ ఉత్పత్తి మరియు ఉద్యోగిత పెంచుతుంది. ఇదంతా కూడా పొదుపులో పెరుగుదల వలన జరుగుతుంది.

ఆచార్య లూయిస్ ప్రకారం ఎవరైతే లాభాలు (లేదా) భాటకమును పొందుతారో వారే పొదుపు చేయాలి. కాని ఈ దేశాలలో ఎవరైతే భాటకమును పొందుతారో వారు వారి వినియోగములో ఎక్కువ దుబారా చేసే వారుగా ఉండుట వలన పొదుపు చేయలేరు. కావున పొదుపు రేటు తక్కువగా ఉంటాయి. ఆచార్య లూయిస్ ప్రకారం పొదుపు పెరుగుదల అనేవి ఆ ఆర్థిక వ్యవస్థ యొక్క జాతీయ ఆదాయంనకు అనుపాతంగా ఉంటుంది. ఇది ఎందుకంటే జాతీయ ఆదాయంలో లాభాల వాటా పెరుగుతుంది. కాబట్టి పొదుపు పెరుగుదల అనేది జాతీయ ఆదాయ పెరుగుదలపై ఆధారపడి ఉంటుంది.

వెనుకబడిన దేశాలలో పేదరికానికి ముఖ్య కారణం ఆ దేశాలలో పెట్టుబడి రంగం అనేది చాలా చిన్న రంగం. ఈ దేశాలలో కనుక పెట్టుబడి రంగం పెద్దదిగా ఉన్నట్లైన జాతీయ ఆదాయంలో లాభాలు ఎక్కువగా ఉంటాయి. అంతేకాక పొదుపు మరియు పెట్టుబడి కూడా ఎక్కువగా ఉంటాయి. లూయిస్ ప్రకారం పెట్టుబడి రంగం పెరుగుదల వలన ఆదాయ అసమానతలు పెరిగే అవకాశం ఉంది. వాస్తవానికి ఆదాయ అసమానతలు అనేవి అభివృద్ధి చెందిన దేశాలకంటే వెనుకబడిన దేశాలలో ఎక్కువగా ఉంది. ఎందుకనగా వ్యవసాయ భాటకాలు అనేవి ఎక్కువగా ఉన్నవి కాబట్టి వెనుకబడిన దేశాలలో పొదుపు సామర్థ్యతనేది అందరూ అనుకున్నట్లే తక్కువ కాదు అనే విషయాన్ని లూయిస్ కూడా నమ్మారు.

## 6.2.8. బ్యాంక్ క్రెడిట్ పాత్ర :

లాభాల నుండి మాత్రమే మూలధనం సృష్టింపబడదు. ద్రవ్య సప్లయి అయినటువంటి బ్యాంక్ క్రెడిట్‌లో పెరుగుదల వలన కూడా మూలధనం సృష్టింపబడుతుంది. బ్యాంక్ సృష్టి అనేది నిజ ఆదాయ వృద్ధిని వేగత్వరం చేస్తుంది. ఇది ఉత్పత్తిని మరియు ఉద్యోగితను పెంచుతుంది. ఇది వెనుకబడిన దేశాలకు ముఖ్యమైనది. ఎందుకనగా ఈ దేశాలలో నిరుపయోగమైన వనరులు మరియు మిగులు శ్రామిక సప్లయి ఉన్నారు. వెనుకబడిన దేశాలలో మూలధన సంచయనం పై బ్యాంక్ క్రెడిట్ ప్రభావం అనేది లాభాలలో పునఃపెట్టుబడికి సమానమైనది. ఉద్యోగిత, ఉత్పత్తిని సార్థక డిమాండ్ మరియు కొనుగోలు శక్తిని పెంచుటలో మా బ్యాంక్ క్రెడిట్ సహాయం చేస్తుంది. కాని బ్యాంక్ క్రెడిట్ పరిమితుల వలన ధరలలో ద్రవ్యోల్బణం పెరుగుతుంది. ఎప్పుడైతే మిగులు శ్రామికుల మూలధన సంచయనం పెంచి క్రెడిట్ ద్రవ్యంత వేతనాల చెల్లిస్తే ద్రవ్య పరిమాణ సరఫరా పెరుగుతుంది. కాల వ్యవధి మరియు ధరల పెరుగుదల వలన వినియోగ వస్తువుల ఉత్పత్తి ద్రవ్య సప్లయిను చేరుకోలేదు. కాని ఈ ద్రవ్యోల్బణ స్థితి అనేవి ఎక్కువ కాలం కొనసాగదు. స్వచ్ఛంధ పొదుపు ద్రవ్యోల్బణ పెట్టుబడికి సమానం అయినపుడు ద్రవ్యోల్బణం పూర్తిగా తగ్గుతుంది. ఈ క్రింది కారణాల వలన ద్రవ్యోల్బణం ప్రక్రియ అనేది అభివృద్ధి కొరకు పూర్తి ద్రవ్యత్వం కలిగి ఉంటుంది.

1. స్వచ్ఛంద పొదుపు అనేది ద్రవ్యోల్బణ పెట్టుబడికి సమాన స్థాయి వరకు పెంచుట

2. లాభాలను పెంచి వాటి నుండి క్రొత్త పెట్టుబడిని పరపతి చేయుట

3. అదనపు కొనుగోలు శక్తిని అభివృద్ధి పరపతి పన్ను ద్వారా ప్రభుత్వం పొందవచ్చును.

4. ద్రవ్యోల్బణం ధరలను నిరోధించి వినియోగ వస్తువుల యొక్క ఉత్పత్తి పెంచుట

అన్ని వేళలా అభివృద్ధికి ద్రవ్యోల్బణం దోహదపడదు. దీని వలన ప్రతికూలమైన నిరాశ చెల్లింపుల శేషం, విదేశీ మారక సమస్యలు మరియు ఆర్థిక అసమానతలు అనేవి ద్రవ్యల్బణం వలన వచ్చే సమస్యలు. కాబట్టి లూయిస్ ప్రభుత్వం ఉచితమైన ప్రభావితం చేయగల సాధనాలకు అనుకూలంగా ఉండాలని చెప్పారు. కాబట్టి ద్రవ్యల్బణం వెనుకాత్మకమైనది కాక అభివృద్ధి చెందేదిగా ఉంటుంది.

## 6.2.9. వృద్ధి ముగింపు ప్రక్రియ :

1. జీవనాధార రంగంలో మిగులు శ్రామికులు పూర్తిగా నియమించే వరకు మాత్రమే పెట్టుబడి రంగంలో ఆర్థికాభివృద్ధి అనేది ఉంటుంది.

2. ఈ జీవనాధార రంగంలో అదనంగా ఉన్న శ్రామికులు అందరూ పెట్టుబడి రంగంలో నియమితం అయిన తర్వాత జీవనాధార రంగంలో శ్రామికుల యొక్క సగటు ఉత్పాదకత పెరుగుతుంది. అదనంగా పెట్టుబడి రంగంలో శ్రామికులను నియమించాలి అని అనుకొన్నట్లైన వారిక అదనపు వేతనాలు ఇవ్వవలసి ఉంటుంది. అప్పుడు పెట్టుబడి రంగం యొక్క లాభాలు తగ్గుతాయి.

3. వర్తక నిబంధనలు పెట్టుబడి రంగానికి వ్యతిరేఖంగా ఉంటుంది. ఎందుకనగా పెట్టుబడి రంగం ఆహారాన్ని ఉత్పత్తి చేయదు. ఆహారానికి డిమాండ్ పెరుగుతుంది. అందువలన వాటి యొక్క ధరలు పెరుగుతాయి. కనుక పెట్టుబడి రంగంలోని శ్రామికుల నిజ వేతనాలు తగ్గుతాయి. అందువలన వర్తక నిబంధనలు వ్యతిరేఖంగా పనిచేసి శ్రామికుల యొక్క వేతనాలు పెంచుతాయి. అందువలన పెట్టుబడి రంగంలోని శ్రామికుల వేతనాలు పెరుగుతాయి.


4. పెట్టుబడి రంగంలోని శ్రామికులు ఎక్కువ వేతనాల కోసం ప్రయత్నిస్తారు. వారి వేతనాలు పెరిగినట్లయితే పెట్టుబడి రంగంలోని మిగులు తగ్గిపోతుంది. ఈ విధంగా ఆర్థిక వ్యవస్థలో వృద్ధి అనేది నిలకడగా ఉంటుంది.

## 6.2.10 విమర్శనాత్మక పరిశీలన :

లూయిస్ చెప్పిన ప్రమేయాలు అయినటువంటి శ్రామిక వేతనం స్థిరంగా ఉంటుందని, మిగులు శ్రామికులు అయిన కొంత వరకు జీవనాధార రంగం నుండి పెట్టుబడి రంగమునకు శ్రామిక సప్లయి జరుతుంది అనేవి అవాస్తవమైన ప్రమేయాలు. ఎందుకంటే పెట్టుబడి రంగంలో శ్రామిక సప్లయి పెరిగే కొలది వారి వేతనాలు పెరగడానికి వర్తక సంఘాలు (Trade Unions) తోడ్పడతాయి.

పెట్టుబడి రంగంలో వచ్చే లాభాలను పునఃపెట్టుబడి పెట్టడం జరుగుతుంది. అయితే ఈ పెట్టుబడి శ్రమ సాంద్రత కలిగిన ఉత్పత్తి ఫలంలో కాకుండా మూలధన సాంద్రత సాంకేత పద్ధతి కలిగిన ఉత్పత్తి ఫలం ఉపయోగిస్తే లూయిస్ నమూనా అనువైనదికాదు.

పటం. 6.2.6.



పై పటంలో OB అనేవి పెట్టుబడేతర రంగంలోని వేతన స్థాయి మొత్తం ఉత్పత్తి $OP_1 Q N_1$, వేతనాలు $OW Q N_1$. పెట్టుబడి రంగం మిగులు $WP_1Q$. పునఃపెట్టుబడి పెట్టినప్పుడు మూలధన సాంద్రత సాంకేతిక పద్ధతిని ఉపయోగిస్తే ఉత్పత్తి పెరిగింది. కాని శ్రామిక సంఖ్య స్థిరంగా ఉంది. అనగా శ్రామిక సంఖ్య $ON_1$. ఉత్పత్తి మొత్తం $OP_2 Q N_1$

3. లూయిస్ వ్యవసాయాభివృద్ధిని పరిగణలోనికి తీసుకోవడం జరుగలేదు. ఈ నమునా ద్వారా పెట్టుబడి రంగం ద్వారానే ఆర్థికాభివృద్ధిని తెలియజేసింది కాని వ్యవసాయరంగాన్ని పరిగణలోకి తీసుకోలేదు. పెట్టుబడేతర రంగం నుండి మిగులు శ్రామికులను పెట్టుబడి రంగంలోనికి బదిలీ చేసినప్పుడు వ్యవసాయ రంగంలో మిగులు శ్రామికులు తగ్గి వ్యవసాయ రంగంలో శ్రామికుల యొక్క సగటు ఉత్పాదకత పెరుగుతుంది. అందువలన కూడా ఆర్థికాభివృద్ధి జరుగుతుంది.

4. లూయిస్ తన నమూనాలు అపరిమిత శ్రామిక సప్లయి అనే ప్రమేయం తీసుకోవడం జరిగింది. అయితే వీరు నైపుణ్యంలేని శ్రామికులు వారిని పారిశ్రామిక రంగంలోనికి తీసుకొని శిక్షణ ఇవ్వడం అనేది చాలా కష్టమైన విషయం మరియు అభివృద్ధి చెందుతున్న ఆర్థిక వ్యవస్థలో ఇవిచాలా వ్యయంతో కూడినవి. అంతేకాక దీర్ఘకాలం పడుతుంది కాబట్టి ఇది చాలా కష్టం.

5. లూయిస్ ప్రకారం వ్యవస్థాపకులు తమ యొక్క లాభాలను పునఃపెట్టుబడి పెడతారు అనే ప్రమేయం పై నమూనాను వివరించెను. కాని అభివృద్ధి చెందుతున్న దేశాలలో వ్యవస్థాపకులు కొరతగా ఉంటారు.

6. పెట్టుబడిదారులు మరియు వలస శ్రామికుల మధ్య ఆర్థిక అసమానతలు ఎక్కువగా ఉంటాయి. వెనుకబడిన దేశాలలోని పెట్టుబడిదారులు తమ యొక్క లాభాలను పునఃపెట్టుబడి పెట్టకుండా విలాసవంతమైన వస్తువులను కొనుగోలు చేస్తారు. అందువలన లూయిస్ చెప్పిన ఆర్థికాభివృద్ధి జరుగకపోవచ్చు.

7. ఉత్పత్తి ప్రక్రియలో శ్రామికుల బదిలి అనేది ఎంతో కష్టమైన పని. ఒక వేళ వేతనాలు ఎక్కువ అయినప్పటికి శ్రామికులు వారంతట వారే జీవనోపాధి రంగం నుండి పెట్టుబడి రంగంనకు బదిలీకారు.

8. అల్పాభివృద్ధి చెందుతున్న ఆర్థిక వ్యవస్థలో లాభాలు అనేవి తగ్గుతాయి. ఎందుకంటే అక్కడ వేతన వస్తువుల యొక్క ధరలు పెరగడం వలన పెట్టుబడి రంగం యొక్క లాభాలు తగ్గి వారి యొక్క పెట్టుబడులు తగ్గిపోతాయి. అందువలన గుణకము ప్రక్రియ అనేది అల్పాభివృద్ధి దేశాలలో తక్కువగా ఉంటుంది.

9. లూయిస్ సమిష్టి డిమాండ్ సమస్యను గురించి వివరించలేదు. లూయిస్ ప్రకారం పెట్టుబడి రంగం ఉత్పత్తి మొత్తాన్ని వారే వినియోగించుకుంటారు లేదా ఎగుమతి చేస్తారు. కాని పెట్టుబడి రంగం వారు ఉత్పత్తిని జీవనాధార రంగం కొరకు ఉంచుతారు అనే విషయం లూయిస్ పరిగణలోనికి తీసుకోలేదు. వెనుకబడిన దేశాలలో లాభాల పెరుగుదల అనేది పెరిగే పెట్టుబడి వలనెని ఖచ్చితంగా చెప్పలేము. ఇవి అంచనా వ్యాపార కార్యక్రమాలను ప్రోత్సహించవచ్చు.

10. అల్పాభివృద్ధి దేశాలలో పెట్టుబడి రంగం మాత్రమే పొదుపు చేస్తున్నది అనేది నిజమైనది కాదు. RBI అధ్యయనం ప్రకారం 1962-63 లో మొత్తం దేశీయ పొదుపులో సహకార పొదుపు ఖాతా 7 శాతం కాగా కుటుంబ రంగం పొదుపు 74.6 శాతం ఉంది. అదే విధంగా జపాన్ దేశంలో ఎక్కువ పొదుపు అనేది తక్కువ ఆదాయం ఉన్న వర్గాల వారు చేస్తున్న విషయాన్ని లూయిస్ అంగీకరించారు. ప్రదర్శన ప్రభావం వలన (Demonstations effect) అల్పాదాయ వర్గాలు పొదుపును భవిష్యతు దృష్ట్యా ఎక్కువగా చేస్తారు. కాని అధిక ఆదాయ వర్గాల వారు ఎక్కువ వినియోగము కోసం ఖర్చు పెడతారు.

11. అధిక జనసాంద్రత కలిగిన వెనుకబడిన దేశాలలో ఉపాంత ఉత్పాదకత సున్నా అనే ప్రమేయంను ఆచార్య షుల్జ్ (Prof. Schultz) అంగీకరించలేదు. ఇలా అయినా జీవనాధార వేతనం సున్నా అవుతుంది. వాస్తవానికి ప్రతి ఒక్క శ్రామికుడు జీవనాధార వేతనాన్ని డబ్బు రూపంలో తీసుకుంటాడు. కాబట్టి ఎంత మంది శ్రామికులు పెట్టుబడి రంగానికి బదిలీ అయినారో తెలుసుకొనుట కష్టం.

12. ఎంత మంది శ్రామికులను గ్రహించారు అనేది పునఃపెట్టుబడి మిగులు పై ఆధారపడి ఉంటుంది. వెనుకబడిన దేశాలను శ్రమసాంద్రత సాంకేతిక పద్ధతిని తప్పక పెట్టుబడిదారులు అవలంబించవలసిన అవశ్యకత లేదు. కావున వారు మూలధన సాంద్రత

సాంకేతిక పద్ధతిని అవలంభించి నికర మూలధన ఉత్పాదకతను పెంచుతూ, ఉపాంత ఉత్పాదకత పెరుగుతూ ఉన్నప్పటికి శ్రామికులు ఉద్యోగిత పెరగదు. అల్పాయదేశాలలో భూస్వాములు కూడా వ్యవసాయ రంగంలో కూడా యంత్రాలను ఉపయోగిస్తున్నారు. ఈ విధమైన మార్పు ద్వారా వ్యవసాయ మరియు పరిశ్రమ రంగాలలో శ్రామికులు ఒక సంస్థలో నిమగ్నమవకుండా అన్ని ఇతర పనులు చేయుటకు అవకాశం కలదు.

13. Dr. A.M. ఖుస్రో ప్రకారం ఈ నమునా వెనుకబడిన దేశాల పారిశ్రామీకరణకు సరిపోదు. ఎందుకంటే స్వభావ పొదుపు శక్తి అనేది ప్రచ్ఛన్న నిరుద్యోగితలో కావాలి.

(1) వ్యవసాయదారుడు ధరను గ్రహించలేకపోవుట

(2) విక్రయమయిన మిగులులో తగ్గుదల

(3) వ్యవసాయేతర రంగం సప్లయిలో పెరుగుదలలేకపోవడం. ఇది ఎందుకనగా వ్యవసాయదారులు దాచుకొనుట, అధిక మొత్తంలో అమ్మే మరియు అప్పటికప్పుడు అమ్మే వ్యాపారస్తులు పెరుగుట వలన.

14. లూయిస్ ప్రకారం పెరుగుతున్న ఆదాయంలో పన్ను విధానం కూడా పెరుగుతున్నది అనేది అంగీకరించలేదు. ఎందుకంటే వెనుకబడిన దేశాలలో పన్ను విధానం సమర్ధవంతంగాను, మరియు అభివృద్ధి అయి ఉండదు. కాబట్టి ఇవి మూలధన సంచయనమునకు అవరోధము.

### 6.2.11. ముగింపు :

లూయిస్ ఆర్థిక అభివృద్ధి నమునా అనేది అల్పాదాయ దేశాలలో మూలధన సంచయనం పాత్రను తెలియజేస్తుంది. ఈ దేశాలలో శ్రామికులు మిగులుగాను, మూలధనం కొరతగాను ఉంది. ఈ నమూనాను విశదీకరించడానికి లూయిస్ అంశాల మధ్య గల సంబంధాన్ని వివరించెను. జనాభావృద్ధి, సాంకేతిక ప్రగతి, పెట్టుబడి వలన లాభం, ఋణాలను సృష్టి, అంతర్జాతీయ వ్యాపారం మొదలైన ఈ అంశాల వలన ఈ నమునా వాస్తవికమయినది. ఈ నమునా గ్రామీణ మరియు పట్టణాల మధ్య నిర్మాణ మరియు ఆర్థిక తేడాలను తెలియజేస్తుంది. ఈ నమునా శ్రామికుల బదిలీలను తెలియజేస్తుంది.

### 6.2.12. ముఖ్య పదాలు

| | | |
|---|---|---|
| Dual economy | - | ద్వంద్వ ఆర్థిక వ్యవస్థ, ద్వివిద్య ఆర్థిక వ్యవస్థ |
| Unlimited Supply of labour | - | అపరిమితమైన శ్రామిక సప్లయి |
| Capitalist sector | - | పెట్టుబడి రంగం |
| Subsistent - sector | - | జీవనాధార రంగం |
| Marginal Productivity | - | ఉపాంత ఉత్పాదకత |
| Marginal Physical Productivity | - | ఉపాంత భౌతిక ఉత్పాదకత |
| Disguised Unemployment | - | ప్రచ్ఛన్న నిరుద్యోగిత |
| Perfectly elastic | - | పూర్తి వ్యాకోచం |
| Capital intensive technology method | - | మూలధన సాంద్రత సాంకేతిక పద్ధతులు |
| Surplus | - | మిగులు |

| | | |
|---|---|---|
| Capital formation | - | మూలధన సంచయనము |
| Terms of Trade | - | వర్తక నిబంధనలు |
| Process of economic expansion | - | ఆర్థిక విస్తరణ ప్రక్రియ |
| Multiplier | - | గుణకము |

## 6.2.13. నమూనా ప్రశ్నలు :

1. లూయిస్ యొక్క అపరిమితమైన శ్రామిక సప్లయి సిద్ధాంతమును వివరించుము
2. ద్వంద్వ ఆర్థిక వ్యవస్థలో అభివృద్ధి నమునాను వివరించుము

## 6.2.14. చదువదగిన గ్రంథాలు


(1) Gerald. M. Meier : Leading issues in Economic Development, Oxford University Press

(2) Benjamin Higgins : Economic Development problems, principles & polices,universal book stall

(3) Lekhi & Jogisder Singh : Agricultural Economics

(4) B.N. Ghosh & Rame Ghosh : Economics growth Development and Planning, Deep & Deep Publication

(5) R.K. Lekhi : The Economics of Development and Planning, Kalyani publishers

(6) M.L. Jhengan : The Economics of Development and Planning, Vrinda Publication (P) ltd.

(7) Suman. K. Mukherjee : Text Book of Economic Development Orient long man

పాఠం - 6.3

# హార్వే లెబిన్ స్టీన్ - కనీస పరిష్కార కృషి సిద్ధాంతం

**లక్ష్యం :**

ఈ పాఠ్యాంశంను చదువుట వలన వెనుకబడిన దేశాలలో అభివృద్ధి సమస్యను 'కనీస పరిష్కార కృషి' అనే సిద్ధాంతం ద్వారా ఏ విధంగా తొలగించవచ్చు అనే అంశాన్ని హార్వే లెబిన్‌స్టీన్ ఈ నమూనాలో వివరించెను. పేదరిక విషవలయం అనేది వెనుకబడిన దేశాల యొక్క ముఖ్య సమస్య. ఇది జడత్వ అనుభూతి వాతావరణంను ప్రజలలో కలిగిస్తుంది. అభివృద్ధి చలాంకము ఆదాయాల, ఉద్యోగిత, పొదుపు మొదలైనవి వెనుక దిశకు గమనశీలత కల్గిన అభివృద్ధి ప్రక్రియ కూడా వ్యతిరేఖ గమనశీలత దిశగా నడిపిస్తున్నాయి. కాబట్టి వెనుకబడిన దేశాలలో ఉన్న జడత్వమును తొలగించుటకు కనీసకృషి అవసరం అని లెబన్ స్టీన్ ఈ సిద్ధాంతం ద్వారా ప్రతిపాదించెను. ఈ పాఠ్యాంశంను చదువుట ద్వారా అల్పాభివృద్ధి దేశాలలో ఉత్తేజకములు అఘాతము ప్రభావం ఏ విధంగా ఉంటుందో తెలుసుకోవచ్చు. వృద్ధి కారకాలైన శూన్య కార్యకలాపములు, ధనాత్మక ఫలిత కార్యక్రమాలు ఉత్తేజక శక్తిని ప్రోత్సహించుట కనీస పరిష్కార పెట్టుబడి కావాలి. ఈ పెట్టుబడిని ఏక కాలంలో పెట్టకుండా చిన్న మోతాదులుగా విభజించి వాటిని అభిలషణీయ సమయంలో పెట్టాలి. ఈ కనీస పెట్టుబడి పరిమాణం అంచనాకు జనాభా పెరుగుదల మూలధన ఉత్పత్తి నిష్పత్తి అవసరం అనే విషయాలను తెలుసుకుంటాము.

**విషయసూచిక :**


6.3.1 ఉపోద్ఘాతం

6.3.2 ఉత్తేజకములు మరియు అఘాతములు

6.3.3 పెట్టుబడి స్థాయి పటం వివరణ

6.3.4 సిద్ధాంతం వివరణ

6.3.5 కనీస పరిష్కారం పరిమాణం

6.3.6 దృక్పధము, ప్రేరేపణ, ప్రోత్సాహకాలు

6.3.7 వృద్ధి కారకాల పాత్ర

6.3.8 జనాభా మరియు ఆర్థిక వృద్ధి

6.3.9 పటం ద్వారా ప్రేరేపణ వివరణ

6.3.10 కనీస కృషికి కావలసిన నిర్ణయ కారకాలు

6.3.11 విమర్శనాత్మక పరిశీలన

6.3.12 ఆచరణలో సమస్యలు

6.3.13 ముగింపు

6.3.14 ముఖ్యపదాలు

6.3.15 నమూనా ప్రశ్నలు

6.3.16 చదువదగిన గ్రంథాలు

### 6.3.1 ఉపోద్ఘాతం

"కనీస పరిష్కార కృషి" సిద్ధాంతమును (Theory of critical minimum effort) 1957లో హార్వే లెబిన్‌స్టీన్ అనే ఆర్థికవేత్త ప్రతిపాదించెను. ఈ సిద్ధాంతం ద్వారా వెనుకబడిన దేశాల సమస్యను కనీస పెట్టుబడి ద్వారా తొలగించవచ్చు అని లెబిన్‌స్టీన్ అభిప్రాయం ప్రతిపాదించెను. వెనుకబడిన దేశాలలో పేదరిక విషవలయం అనేది ముఖ్య సమస్యగా ఉంది. ఈ సమస్య వలన ప్రజలలో జడత్వం ఏర్పడుతుంది. కొన్ని అభివృద్ధి చలాంకాలైన ఆదాయం, ఉద్యోగితా, పొదుపు మొదలైనవి చేయటం వెనుక దశకు గమనం కలిగి ఆర్థిక ప్రక్రియను కూడా వ్యతిరేఖ దిశకు నడిపిస్తున్నాయి. కాబట్టి వెనుకబడిన దేశాలలో ఏర్పడిన జడత్వమును తొలగించుటకు "కనీస కృషి" అనేది అవసరం. లెబన్ స్టీన్ ప్రకారం ఆర్థిక వ్యవస్థ వెనుకబడిన దశ నుండి అభివృద్ధి వైపుకు ఆర్థిక వ్యవస్థ స్థిర పారంపర్య వృద్ధి అనేది అన్ని సమయాలలో సరియైనది కానప్పటికి ఇదే సమయంలో ఆర్థిక వ్యవస్థ వృద్ధి ఉత్తేజకాలను పొందిన స్థాయి అనేది కనీస స్థాయి కంటే గరిష్టంగా ఉంటుంది. కొంచెం కొంచెం కృషితో వెనుకబడిన దేశాలలో ఉన్న పేదరిక విఫలము ఛేదించుటకు వీలుకాదు అనే విషయాన్ని అందరూ అంగీకరించారు. ఇదే విధంగా క్రమమైన వృద్ధి విధానం కూడా లోపభూయిష్టమైనది. కాబట్టి ఆర్థిక వ్యవస్థలో వృద్ధి సాధించాలి అంటే కనీసం వేగవంతమైన కృషి తప్పక ఉండాలి.

వెనుకబడిన దేశాలలో మూలధనం మరియు మూలధన కొరతను తగ్గించలేకపోవుట వలన ఇవి పేద దేశాలుగా ఉన్నాయి. కాబట్టి లెబన్‌స్టీన్ ప్రకారం ఈ దేశాలలో వెనుకబడిన తనం అనేది స్థిరత్వ స్థితి కలిగిన కొన్ని కారణాలపై ఆధారపడి ఉంది. దీర్ఘకాల అభివృద్ధి సాధించలేకపోవడానికి పేదరిక పరిమాణం ఎక్కువగాను, కృషి పరిమాణం తక్కువగా ఉండుట అనేది ముఖ్యమైన కారణం. భారీ లేదా స్థూల ఆర్థికాభివృద్ధి మాత్రమే ఈ పేదరిక విషయములను చేధించగలదు. అల్పాదాయం వలన మార్కెట్‌లో సంభవించిన పరిమితులు అవరోధాలను తొలగించుటకు మరియు సంపూరకమైన ప్రణాళికలో బహిర్గత ఆదాలను, అంతర్గత ఆదాలను పొందుటతో పాటు ఆర్థిక అభివృద్ధి కూడా పెంచాలి.

కాబట్టి కనీస కృషి ద్వారానే పేదరిక విషవలయాన్ని చేధించవచ్చును. తద్వారా ఆర్థిక వ్యవస్థలో ప్రగతి సాధ్యమవుతుంది. హార్వే లెబన్ స్టీన్ తన కనీస కృషి సిద్ధాంతమును ఈ క్రింది అంశాలపై ఆదారపడి ఉంటుంది.

1. తలసరి ఆదాయంతో పోల్చిన వెనుకబడిన ఆర్థిక వ్యవస్థలో కృత్రిమ నిలకడ సమతౌల్య స్థితి ఉంటుంది.
2. వెనుకబడిన ఆర్థిక వ్యవస్థలో సమతౌల్యస్థితి విచ్ఛిన్నం అయిన సూటిగా గాని, వ్యతరేఖంగా గాని శక్తులు 'లేదా' ప్రేరితాలు ప్రభావం వలన తలసరి ఆదాయంలో తగ్గుదల ఉంటుంది.
3. వెనుకబడిన ఆర్థిక వ్యవస్థల ఆదాయం తగ్గించే శక్తుల ప్రభావం ఆదాయం పెంచే శక్తుల ప్రభావం ఎక్కువగా ఉంటుంది. కాబట్టి ఈ వెనుకబడిన దేశాలలో అసమతౌల్య స్థితి ఉంటుంది.
4. ఏ కాల వ్యవధిలోనైన ఆదాయ తగ్గుదల శక్తిల ప్రభావం నిరపేక్ష గరిష్టం కన్నా తలసరి ఆదాయం యొక్క నిరపేక్ష గరిష్ఠం ఎక్కువగా ఉంటుంది.

కాబట్టి దీర్ఘకాలంలో స్థిర పారంపర్య వృద్ధి మరియు తలసరి ఆదామును పెంచుటకు కనీస కృషి అవసరం ఎంతైనా ఉంది.

### 6.3.2. ఉత్తేజకములు (Stimulants) మరియు అఘాతములు (Shocks) :

లెబన్ స్టీన్ అభిప్రాయం ప్రకారం ప్రతి ఆర్థిక వ్యవస్థ ఉత్తేజకములు మరియు అఘాతములు అనే రెండు శక్తులనే ప్రభావితంనకు లోనయి ఉంటుంది. ఉత్తేజకములు ఆదాయ స్థాయి, ఉత్పత్తిని, ఉద్యోగితను, పెట్టుబడిని మొదలైన వాటిని పెంచుతాయి. ఈ ఉత్తేజకములు అభివృద్ధి శక్తిని ప్రోత్సహిస్తాయి. ఉత్తేజకములు 'తలసరి ఆదాయం పెంచే శక్తి' అని కూడా అంటారు. ఈ ఉత్తేజకములు అనేవి ఆర్థికాభివృద్ధి తొందరగా మరియు సుళువుగా సాధించుటకు ఉపయోగపడే శక్తులు. అదే విధంగా అఘాతములు ఉత్పత్తి స్థాయిని, ఆదాయం, ఉద్యోగితను తగ్గించే శక్తిగా పరిగణించారు. ఈ అఘాతములు అభివృద్ధిని కృంగదేసే శక్తులు. కాబట్టి వీటిని తలసరి ఆదాయం తగ్గించే శక్తి అని కూడా


అంటారు. ఇది ఆర్థికాభివృద్ధికి వ్యతిరేకంగా పనిచేస్తుంది. అఘాతముల ప్రభావం ఉత్తేజకముల ప్రభావం కంటే ధృడంగా ఉన్నట్లైన ఆర్థిక వ్యవస్థను వెనుకబడిన ఆర్థిక వ్యవస్థ అంటారు. ఉత్తేజకములకు తలసరి ఆదాయాన్ని సమతౌల్య స్థాయి కంటే ఎక్కువగా పెంచే సామర్థ్యం కలదు. ఉత్తేజకముల పరిమాణం చాలా ఎక్కువగా ఉంచుట వలన వెనుకబడిన దేశాలు దీర్ఘకాల ఆర్థికాభివృద్ధిని సాధించుట లేదు. తలసరి ఆదాయం తగ్గించే శక్తులు పైస్థాయిలో ఉన్నప్పటికీ ఆదాయం పెంచే శక్తులకు ఎటువంటి స్థాయిలేదు. ఆదాయంలో చిన్న మార్పులు ఉత్తేజిక శక్తిని కూడా మారుస్తాయి. ఉత్తేజకములు మధ్య పంపిణీ అనేది కనిష్ఠ వ్యయంపై ఆధారపడి ఉంటుంది. కనీస కృషిని పెరిగిన ఆదాయం ద్వారా కూడా కొలవ వచ్చును.

ఉత్తేజకములను మరియు అఘాతములను తత్వశాస్త్ర ప్రకారం కూడా వివరించారు. ఆదాయం తగ్గించే శక్తులను చెడు శక్తులు **(Bad force)** మరియు ఆదాయం పెంచే శక్తులను మంచి శక్తులు **(Good force)** అని అంటారు. ఆదాయం తగ్గించే శక్తులు ప్రారంభదశలో అభివృద్ధికి వ్యతిరేకంగా ఉన్నా దీర్ఘకాలంలో ఆదాయం పెంచే శక్తి ఆదాయ తగ్గుదల శక్తిని అధిగమిస్తుంది. కనుక అభివృద్ధి ప్రక్రియ ఆర్థిక వ్యవస్థలో మొదలవుతుంది. ఉత్తేజకములు అఘాతములకంటే ఎక్కువగా ఉన్నప్పుడు కనీస కృషి ఒక స్థాయికి చేరుకుంటుంది. లెబన్ స్టీన్ సిద్ధాంతం ప్రకారం వాస్తవిక పెట్టుబడి స్థాయి ఆచర స్థాయి కంటే తక్కువగా ఉన్నట్లైన స్థిర పారంపర్య వృద్ధి సాధ్యంకాదు. కాబట్టి ఆర్థిక వ్యవస్థలో స్థిర పారంపర్య వృద్ధి సాధించాలి అంటే వాస్తవిక పెట్టుబడి స్థాయి అనేది ఆచరణ పెట్టుబడి స్థాయి కంటే ఎక్కువగా ఉండాలి.

## 6.3.3. పెట్టుబడి స్థాయి పటం వివరణ

పటంలో X అక్షంపైన కాలాన్ని Y అక్షంపైన తలసరి ఆదాయమును తీసుకోవటం జరిగింది.

**పటం. 6**




పటంలో OC అనేది సమతౌల్య స్థాయి తలసరి ఆదాయం. OM అనేది కనీస పరిష్కార తలసరి ఆదాయం. Oa అనేది పెట్టుబడి స్థాయి అని అనుకున్నట్లైన ఈ స్థాయి కనీస పరిష్కార తలసరి ఆదాయం స్థాయి కంటే చాలు తక్కువ స్థాయిలో ఉంది. ఈ స్థాయిలో ఆదాయ తగ్గుదల శక్తులు లేదా అఘాతములు అనేవి ఆదాయ పెంచే శక్తులు లేదా ఉత్తేజకముల కంటే ధృడంగా ఉన్నాయి. ఈ పెట్టుబడి ఆర్థిక వ్యవస్థలో స్థబ్దత లేదా నిశ్చల స్థితి నుండి చలన స్థితికి తీసుకొని రాలేదు. తలసరి ఆదాయం C బిందువు వరకు పెరిగి తర్వాత తగ్గుతుంది. పెట్టుబడిని OM స్థాయి వరకు పెంచినట్లైన అఘాతముల కంటే ఉత్తేజకముల ప్రభావం ధృడంగా ఉండుట వలన ఆర్థిక వ్యవస్థలో పోషకత్వపు వృద్ధి సంభవిస్తుంది. కాబట్టి కనీస కృషి స్థాయి కంటే తక్కువ స్థాయి పెట్టుబడితో ఆర్థిక వ్యవస్థలో పోషకత్వపు వృద్ధిని


సాధించలేదు. కనీస పరిష్కార కృషితో పరిష్కారం అనగా పెట్టుబడి స్థాయి కనీసం తలసరి ఆదాయాన్ని om స్థాయికి పెంచకల్గిన అనుకొన్న వృద్ధి సాధించవచ్చు. ప్రారంభ పెట్టుబడి ద్వారా తలసరి ఆదాయాన్ని ob స్థాయికి పెంచినట్లైన తర్వాత పెట్టుబడి స్థాయి కనీస పరిష్కారం cd ద్వారా తలసరి ఆదాయాన్ని పెంచుతుంది.

ఈ పటం వివరణ ద్వారా లెబన్ స్టీన్ తన సిద్ధాంతంలో స్థిరపారంపర్య వృద్ధి వెనుకబడిన దేశాలలో పేదరిక విషవలయాన్ని చేదించవచ్చు అని వివరించారు.

## 6.3.4. సిద్ధాంతర వివరణ


వెనుకబడిన దేశాలు ఉత్తేజములు, అఘాతముల ప్రభావం కలిగి ఉంటాయి అని లెబన్‌స్టీన్ అంగీకరించారు. దీర్ఘకాలంలో ఈ ఉత్తేజముల అఘాతములు చాలా చిన్నదిగా ఉన్నట్లైన అభివృద్ధి ప్రక్రియలేదు. కాబట్టి అభివృద్ధికి కనీస కృషి అవసరం.

వెనుకబడిన దేశాలలో పేదరిక విషవలయమును ఛేదించుటకు, వెనుకబడిన తనమునకు మిగిలిన అసంపూర్ణలను నిరోధించుటకు కనీస పరిష్కా కృషి భారీ స్థాయిలో ఉన్నట్లైన ఆర్థికవ్యవస్థలో అభివృద్ధి సాధ్యమవుతుంది. ఈ క్రింది పటం ద్వారా ఉత్తేజకములు, అఘాతములు మధ్య పరస్పర సంబంధం వాటి మధ్య పోరాట స్థాయిని తెలుసుకోవచ్చును.



పటం 6లో x అక్షంపైన తలసరి ఆదాయం మరియు ప్రేరిత పెట్టుబడి పెరుగుదలను మరియు y అక్షంపైన తలసరి ఆదాయం ప్రేరిత పెట్టుబడి తగ్గుదలను సూచిస్తున్నాయి. xt xt అనే రేఖ తలసరి ఆదాయం పెంచే శక్తులను, zt zt అనే రేఖ తలసరి ఆదాయం తగ్గించే శక్తులను సూచిస్తుంది. $45^0$ రేఖ ప్రేరిత పెట్టుబడి పెరుగుదల, తగ్గుదల రేటును సూచిస్తుంది. ఈ $45^0$ రేఖపై సూచిస్తున్న బిందువులు ప్రేరిత పెట్టుబడి పెరుగుదల, తగ్గుదల మధ్య సమతౌల్యంను సూచిస్తున్నాయి. ప్రారంభదశలో పెట్టుబడి om అన్నట్లైన ఆదాయాన్ని పెంచే శక్తులు ఆదాయాన్ని (fa) na స్థాయికి పెంచుతాయి. అదే విధంగా ఆదాయాన్ని తగ్గించే శక్తులు ఆదాయాన్ని తగ్గిస్తాయి. తలసరి ఆదాయం తగ్గుతుందని దీనిని abcde గా కాలనుగుణంగా చూపించడం జరిగింది. M బిందువు వద్ద ప్రారంభిస్తే ఆదాయం వెనకకు e వద్దకు చేరింది. oe అనేది తక్కువ స్థాయి స్థిర సమతౌల్య తలసరి ఆదాయం. ఒక వేళ ఉత్తేజకములు దృఢంగా వెనుకబడిన దేశాలలో పేదరిక విషవలయంను చేధించుటకు, వెనుకబడినతనమందు అసంఖ్యాన్ని కనీస పరిష్కార కృషి భారీ స్థాయిలో ఉన్న ఆర్థిక వ్యవస్థలో అభివృద్ధి అనేది సాధ్యమవుతుంది. ఈ పటం ద్వారా ఉత్తేజకములు, అఘాతముల మధ్య పరస్పర సంబంధం వాటి మధ్య పోరాటంను తెలుసుకోవచ్చును.

**పటం . 6**





పటంలో x అక్షంపైన తలసరి ఆదాయము మరియు ప్రేరిత పెట్టుబడి పెరుగుదలను మరియు y అక్షంపైన తలసరి ఆదాయం మరియు ప్రేరిత పెట్టుబడి తగ్గుదలను సూచిస్తున్నాము. xt xt అనే రేఖ తలసరి ఆదాయాన్ని పెంచే శక్తులను సూచిస్తుంది. zt zt రేఖ తలసరి ఆదాయంను తగ్గించే శక్తులను సూచిస్తుంది. $45^0$ రేఖ ప్రేరిత పెట్టుబడి పెరుగుదల మరియు తగ్గుదలను సూచిస్తుంది. ఈ $45^0$ రేఖ పై సూచించిన బిందువులు ప్రేరిత పెట్టుబడి పెరుగుదల మరియు తగ్గుదల సమానంగా ఉన్నట్లు తెలిజేస్తుంది. ఉన్నట్లైన అనగా OK కంటే ఎక్కువ ఉన్నటైన వృద్ధి దారీ అంతలోనే విస్తరణ దారితీస్తుంది. కాబట్టి OK అనేది కనీస పరిష్కార కృషి కావున వెనుకబడిన దేశాలు పెట్టుబడి స్థాయిని పెంచుట వలన తలసరి ఆదాయం OK స్థాయి కంటే ఎక్కువ పెరిగే అవకాశం ఉంది.

### 6.3.5. కనీస పరిష్కార పరిమాణం :

లెబన్ స్టీన్ తన సిద్ధాంతంలో కనీస పరిష్కార కృషి అనేది ఒకే ఒక (Phase) మంచిది కాదు. పెట్టుబడి అనేది కాలంలో వాయిదాలల పెట్టుబడిన పెంచిన జాతీయ ఆదాయం పెరుగుతుంది అని వివరించారు.

పటం - 6




oa అనేది ప్రారంభ తలసరి ఆదాయం. om అనేది కనీస పరిష్కార కృషి. ప్రారంభంలో పెట్టుబడి కనుక తలసరి ఆదాయాన్ని ob కి పెంచినట్లైన t కాలం వద్ద రెండవ మోతాదు పెట్టుబడి పెట్టటం వలన తలసరి ఆదాయం cd కి పెరుగుతుంది. దీని ఫలితంగా ఆర్థిక వ్యవస్థలో రెండు మోతాదులలో కనీస పరిష్కార కృషి ద్వారా t కాలంలో పెట్టుబడి పెట్టుట వలన తలసరి ఆదాయం సమతౌల్యంను తిరిగి తక్కువ స్థాయి సమతౌల్యంలోనికి తీసుకువస్తుంది.

లెబన్‌స్టెన్ కనీస పరిష్కార కృషికి కావలసిన మొత్తం పెట్టుబడి పరిమాణంను అంచనా వేశారు. ఉదా : కు ఒక దేశంలో ఒక మిలియను జనాభా ఉన్నట్లైన ఈ వెనుకబడిన దేశంలో గణన చేయటడానికి జననాల రేటును మరియు మరణాల రేటును (Mortality) ఆధారంగా తీసుకున్నారు. వార్షిక జానభా వృద్ధి రేటు 2.03 శాతం. మూలధన - ఉత్పత్తి నిష్పత్తి 3:1 గా ఉంటుంది. మొదటి 5 సంవత్సరాల కాల పరిమితిలో పెట్టుబడి రేటు జాతీయాదాయంలో 13.2 శాతం ఉంది.

వార్షిక వృద్ధి రేటు 4.40 శాతం. జనాభా రేటు గరిష్ఠ స్థాయి 2.42 శాతాలకు పెరిగిన నికర పెట్టుబడి 14.5 శాతం మరియు వార్షిక ఆదాయ వృద్ధి రేటు 4.84 శాతం ఉంటుంది. 50-55 సంవత్సరాలలో జనాభా రేటు 1.49 శాతంకు తగ్గినట్లైన జాతీయ ఆదాయంలో కనీస పరిష్కార పెట్టుబడి రేటు 13.08 శాతం ఉంటుంది. జాతీయ ఆదాయ వృద్ధి రేటు 4.36 శాతం ఉంటుంది.

## 6.3.6. దృక్పథము, ప్రేరేపణ, ప్రోత్సాహకాలు

ఉత్తేజకములలో పెరుగుదల అనేది ప్రేరేపణ ప్రజలలో దృక్పథ ప్రవర్తన మరియు వారికిచ్చే ప్రోత్సాహకాలుపై ఆధారపడి ఉంటుంది అని లెబన్ స్టీన్ సూచించారు. అభివృద్ధికి ముఖ్యమైన కారకాలైన ఉద్యమదారులు నూతన కల్పనకారులు (inventors) నవరూప కల్పన కర్తలు మరియు సంపదను పెంచేవారు, సంపదను ఉపయోగించేవారు, నైపుణ్యాన్ని సంపాదించేవారు, పరిజ్ఞానంను వ్యాప్తి చేసేవారు మొదలైనవి. కాని వ్యాపకాలైతే ఉత్తేజకములను ఆర్థికాభివృద్ధిని పెంచుతాయో వాటిని మాత్రమే పరిగణనలోనికి తీసుకోవాలి. ఆర్థికవృద్ధి అనేది అసంకల్పితముగా దాని అంతట అదే ఏర్పడదు. ఆర్థికాభివృద్ధి సాధించాలి అంటే వివిధ రకాలైన కారకాలు అవసరము. ఆర్థిక మరియు సాంఘీక వాతావరణాలను కల్పించుటకు ప్రజలచే సృష్టించబడిన ప్రేరిత కార్యక్రమాలు మరియు ప్రోత్సహకాలు చాలా అవసరం.

ప్రోత్సాహకాలు (Incentives) :

వెనుకబడిన ఆర్థిక వ్యవస్థలో రెండు రకాలైన ప్రోత్సహకాలు ఉన్నాయి.

(1) శూన్య కార్యకలాపములు లేదా ప్రోత్సాహకాలు (Zero - sum incentives)

(2) ధనాత్మక కార్యకలాపములు లేదా ప్రోత్సాహకాలు (Postive - sumincentives)

(1) శూన్య కార్యకాలాప ప్రోత్సహకాలు : ఈ ప్రోత్సహకాలు ఆర్థికాభివృద్ధిలో శూన్య ఫలితాన్ని ఇచ్చే వ్యాపకాలు. ఇవి వ్యాపారంలోని నష్టభయం (risk) భవిష్యత్ వ్యాపకాలకు (Specilative activities) ఆదాయ బదిలీలు, ఒక వర్గం నుండి వచ్చే లాభాలు అన్నిటిపై ఈ శూన్య కార్యకలాప ప్రోత్సాహకాలు ఆధారపడి ఉన్నాయి. ఈ శూన్య ప్రోత్సహకాలు పంపిణీ ఫలితం మాత్రమే ఉంటుంది. ఆదాయం మరియు లాభం అనేది తక్కువ ఉద్యమకారుల నుండి ఎక్కువ ఉద్యమకారుల వైపునకు మారుతుంది. ఈ శూన్య కార్యకలాప ప్రోత్సహకాలు ఉత్పత్తి దోహదానికి తోడ్పడవు.

(2) ధనాత్మక కార్యకలాప ప్రోత్సహకాలు : ఈ ప్రోత్సకాలు ఆర్థికవృద్ధిని ప్రోత్సహిస్తాయి. జాతీయ ఆదాయం మరియు వృద్ధిలో ధనాత్మకమైన ప్రభావం ఈ ప్రోత్సాహక వ్యాపక వలన ఉంటుంది. ఉత్పాదకత పెట్టుబడి అనే ఈ వ్యాపకాలలో ఒకటి ప్రజల అభిలాషలలో, ప్రేరణలో, దృక్పథంలో మార్పు రావటం వలన ఈ ప్రోత్సహకాలు ఉత్పత్తికి దోహదపడతాయి. ఈ ప్రోత్సహకాలు ఉత్పత్తి (output) ఆదాయ, ఉద్యోగిత, పొదుపు మరియు పెట్టుబడిని పెంచుటకు ప్రయత్నిస్తాయి. ఈ ధనాత్మక కార్యకలాప ప్రోత్సహకాలు అభివృద్ధి సమస్యలను సాధించుటకు చాలినంతగా లేవు. ఎందుకంటే ఈ ప్రోత్సహకాలకి శూన్య ప్రోత్సహకాలుగా దిగజారి పోయే ప్రకృతి అనేది ప్రోత్సాహకాల వృద్ధి లేకపోవుట వలన అని లెబన్ స్టీన్ అభిప్రాయం. ఈ దిగజారే ప్రవృత్తి తలసరి ఆదాయాన్ని తగ్గిస్తుంది.

తలసరి ఆదాయాన్ని తగ్గుటకు దోహదపడే కారణాలు :

(1) శక్తివంతమైన ఆర్థిక విస్తరణ అవకాశాలను తొలగించి, శక్తివంతమైన విస్తరణ స్థితి తొలగించి ఉద్యమిత వ్యాపకాలచో ఆర్థిక స్థితిని కాపాడుట

2) ధనాత్మకమైన కార్యకలాప ప్రోత్సహకాల వలన కలిగిన మార్పును వ్యతిరేకించే దృక్పధంలో ఉన్న శ్రామిక వర్గం.

3) అభివృద్ధి ప్రారంభ దశలో మూలధన ఉత్పత్తి నిష్పత్తి ఎక్కువగా ఉండుట

4) నూతన లేదా క్రొత్త పరిజ్ఞానాన్ని, క్రొత్త భావనలు అంగీకరించుటను నిరోధించు ప్రజలు

5) జనాభా వృద్ధి, మరియు శ్రామిక మిగులు పరిమాణం అనేవి మూలధన సగటు ఉత్పాదకతను తగ్గిస్తుంది.

6) ప్రదర్శను ప్రభావం వలన వినియోగ పరిమాణం ప్రభావంచే పెరిగిన అనుత్పాదక వ్యయం (Un productive expenditor)

ఆర్థిక వ్యవస్థల ఈ విధమైన అడ్డంకులను తొలగించుట కనీస పరిష్కార పెట్టుబడి అవసరం. ఒకే కాల వ్యవధిలో శూన్య ప్రోత్సహకాలను నిరుత్సాహపరచి, ధనాత్మకమైన ప్రోత్సహకాలను ప్రోత్సహించుటకు వృద్ధి కారకాలు కృషి చేయాలి. ఈ ధనాత్మక కార్యకలాపాలను ప్రోత్సహించుట ద్వారా వృద్ధి ప్రక్రియ వ్యవస్థలు మొదలవుతుంది.

వృద్ధి కార్య కలాపాలను పెంచు కారణాలు :

1) వ్యతిరేకించు మరియు నిరోధించే శక్తులు అదృశ్యమగుట

2) మెరుగైన సాంఘీక గమనశీలతకు అనుగుణమైన వాతావరణం కలిగి ఉండుట

3) పొదుపు మరియు పెట్టుబడి స్థాయిలో పెంపుదల

4) మూలధన ఉత్పత్తిలో నిష్పత్తిలో తగ్గుదల అనేది మూలధన యూనిట్‌లో వృద్ధి కారకాల దోహదం ఎక్కువగా ఉండుట వలన.

5) ప్రాథమిక, మాధ్యమిక ? రంగాల వ్యాప్తి

6) నైపుణ్యం, భావాలు, పరిజ్ఞానం, దృక్పదం మరియు సంస్థల మెరుగైన స్థాయి కలిగి ఉండుట

## 6.3.7. వృద్ధి కారకాల పాత్ర

కనీస పరిష్కార కృషి సిద్ధాంతం ధనాత్మక కార్యకలాపాల విస్తరణపై ఆధారపడి ఉన్నవి. ఈ కార్యకలాపాలను కొందరు వృద్ధి కారకులు కొనసాగిస్తారు. లెబన్‌స్టీన్ ప్రకారం వృద్ధి కారకులు ఎవరికైతే వ్యక్తులకు ఈ వృద్ధి కలాపాలను కొనసాగించే సామర్థ్యం లేదా శక్తి ఉందో వారిని వృద్ధి కారకాలు అని వివరించారు. వృద్ధి కారకులు ఎవరనగా ఉద్యమిత కారులు, నవరూప కల్పన కారులు, క్రొత్త నైపుణ్యతను వివరించేవారు, ఉపయోగకరమైన భావలను వ్యాప్తి చేయువారు. వృద్ధి కారకాల వ్యాప్తి లేదా తగ్గుదల అనేది వ్యాపకముల యొక్క ముందుగా ఆశించిన అంచనాలపై మరియు వాస్తవిక ఫలితాలపై ఆధారపడి ఉంటుంది.

షుంపీటర్ అభిప్రాయం ప్రకారం లెబన్‌స్టీన్ కూడా ఉద్యమిత కారులే ప్రాముఖ్యమైన వృద్ధి కారకులు అని అభివర్ణించారు. ఉద్యమిత కారులే అరుదైన లక్షణాలతో క్రొత్త పెట్టుబడి అవకాశాలను కల్పించి ఉత్పత్తికి అవసరమైన వనరుల గమనశీలతతో క్రొత్త సాహస కార్యాలను ప్రోత్సహిస్తాయి. ఆర్థిక వృద్ధికి అవసరమైన ధనాత్మక కార్యకలాపాలను శక్తినిచ్చి పోత్సహిస్తారు. వృద్ధిని పెంచే దృక్పధాల పెరుగుదల వలన పనిచేయు తీరు యొక్క సామర్థ్యం వలన వృద్ధి కారకాల సంఖ్య పెరుగుతుంది. ఒక వేళ ఆశించిన అంశాలు మరియు వాస్తవిక ఫలితాలు ప్రోత్సాహకాలను మరి ఎక్కువగా వ్యాపించిన వృద్ధి కారకులు పెరుగుతారు. ఇలా వ్యాప్తి జరగపోతే వృద్ధి తగ్గుతుంది. ఆశించిన అంచనా వృద్ధి రేటు వృద్ధి కారకాల వ్యాప్తికి అవసరమైన శక్తికి సమానంగా ఉండదు. ఇది అంచనాల కంటే ఎక్కువగాను లేదా తక్కువగాను ఉండవచ్చు. వృద్ధి కారకాల వ్యాప్తి మరియు తగ్గుదల అనేవి ఆశించిన అంచనాలపై మరియు వాస్తవిక ఫలితాలపై ఆధారపడి ఉంటుంది.

## 6.3.8. జనాభా మరియు ఆర్థిక వృద్ధి

ఈ సిద్ధాంతం జనాభా వృద్ధి మరియు ఆర్థికవృద్ధి మధ్యగల సంబంధం పై ఆధారపడి ఉన్నవి. జనాభా పరిమాణం ఎక్కువగా ఉన్నట్లైన కనీస కృషి ఎక్కువగా అవసరం అవుతుంది. ఆర్థిక వెనుకబడినతనం అనేది ఎక్కువ జనసాంద్రత వలన వస్తుంది అని లెబన్‌స్టీన్ తర్కించారు. అభివృద్ధి ప్రక్రియ అనేది సహజ వనరుల లభ్యతపై, వనరుల పీడనంపై, మూలధన నిల్వల పెంపుపై, ఉత్పత్తి పద్ధతులపై మరియు ఉత్పత్తుల అమ్మకాలపై ఆధారపడి ఉంటుంది. జనాభా మరియు ఆర్థిక వృద్ధి మధ్య సంబంధం పై లెబన్‌స్టీన్ వివరణ డ్యూమాంట్స్ సోషల్ క్యాపిలారిటీస్ ధీసిస్ (Dumonts social capillarities therios) పై ఆధారంగా వివరించెను. డ్యూమాంట్స్ సిద్ధాంతం ప్రకారం ఆదాయం పెరిగే కొలది అదనంగా శిశువులను పొందాలి అనే కోరిక క్షీణిస్తుంది. ఆర్థిక వృద్ధి కారణంగా జననాల రేటు తగ్గి తలసరి ఆదాయం పెరుగుతుంది. ప్రజా ఆరోగ్యమును ప్రవేశపెట్టుట ద్వారా మరణాల రేటు కూడా తగ్గుతుంది. ఈ మరణాల రేటు తగ్గుదల జననాల రేటు తగ్గుదలకంటే ఎక్కువగా ఉంది. ఈ రెండిటి మధ్య అంతరమును సృష్టిస్తుంది. ఈ అంతరాన్ని జనన అంతరం (Fertility gap) అని అంటారు. ఈ అంతరం కాలానుగుణంగా క్రమేపీ పెరుగుతుంది

(Cost Benefit avalysis) ఆధారంగా లెబన్ స్టీన్ జనన అంతరమును వివరించారు. రెండు రకములైన వ్యయాలను వివరించారు. ప్రత్యక్ష వ్యయం, పరోక్ష వ్యయం. ప్రత్యక్ష వ్యయం అనగా అవకాశ వ్యయం ఎక్కువ, పరోక్ష వ్యయం అనగా కుటుంబంపై ఆర్థిక వ్యయ భారం ఎక్కువ.

ప్రభావాలు :


1. ఆదాయ ప్రభావం (Income effect)

2. మనుగడ ప్రభావం (Survival effect)

3. వృత్తి పరమైన పంపిణీ ప్రభావం (Occupational distribution effect)

ఆర్థికాభివృద్ధిపై మూడు అంశముల ప్రభావమును పటం ద్వారా వివరించెను. పటం x అక్షంపైన తలసరి ఆదాయంను Y అక్షంపైన ప్రయోజనం లేదా అదనపు శిశువుల వలన అదనంగా అయ్యే ఖర్చును తీసుకోవడం జరిగింది.

పటం - 6





వినియోగ ప్రయోజన రేఖ (a) స్థిరంగా ఉంది. ఇది ఎందుకనగా తలసరి ఆదాయమునకు మరియు తల్లిదండ్రుల ఆహ్లాదమునకు మధ్య గల సంబంధమును స్పష్టంగా వివరించెను కనుక ఈ రేఖ స్థిరంగా ఉన్నది. b మరియు c రేఖలు తలసరి ఆదాయంలో తగ్గుదలను సూచిస్తున్నాయి. ఎక్కువ ఆదాయ స్థాయి వద్ద అదనపు శిశువు వలన కల్గిన తక్కువ ప్రయోజనం కూడా ఉత్పత్తి కారకమే. తలసరి ఆదాయంలో పెరుగుదల వలన భద్రత లోపిస్తుంది. కాబట్టి తలసరి ఆదాయంలో పెరుగుదల వలన శిశువుల ప్రత్యక్ష, పరోక్ష వ్యయ పోషణ కూడా పెరుగుతుంది.

పెరుగుతున్న మనుగడ రేటు ప్రయోజన రేఖను పెంచుతుంది. మనుగడ ప్రభావం మనుగడ రేటును పెంచదు. ఎక్కువ వయస్సు సముదాయాల మనుగడ రేటు పెరుగుదల ప్రాముఖ్యమైనది కాదు. కాబట్టి ఒక స్థాయి వద్ద మనుగడ ప్రభావము వృద్ధి అదనపు శిశువుకు కలిగి ఉండే కోరిక ఉద్దేశ్యం కంటే తక్కువ ఉంది. ఆదాయ పెరుగుదల వలన ప్రత్యేకీకరణ, ఆర్థిక మరియు సామాజిక గమనశీలత పెరుగుతుంది. తద్వారా ప్రత్యేకీకరణ, పెరిగి, నగర కార్యకలాపాలు విస్తరింపబడతాయి. ఈ విధమైన వృత్తి వాతావరణములు ఈ అధిక వ్యయ పూరితమైన శిక్షణ మరియు శిశువులకు ఉద్యోగితకు అవసరమైన విద్య అవసరము. ఇందువల్ల ఉపయోగకరమైన క్రొత్త ఆర్థిక అవకాశాలు సూచిస్తుంది.

తలసరి ఆదాయం తక్కువగా ఉన్నట్లైన ఎక్కువ మంది శిశువులను ఉత్పాదక కారకులు మరియు భద్రత మూలమైనవారుగా ప్రేరేపించవచ్చు. ఈ ప్రేరణ అనేది ఒక స్థాయి వరకే ఉంటుంది. ఆ స్థాయిని మించినట్లైన ఎక్కువ శిశువు కోరిక కలిగి ఉంది తగ్గుతుంది. కాని అదనపు శిశువుకు అయ్యే ప్రత్యక్ష పరోక్ష వ్యయం పెరుగుతుంది.

## 6.3.9. పటం ద్వారా ప్రేరేపణ సిద్ధాంతం వివరణ

లెబన్‌స్టీన్ ప్రేరేపణ సిద్ధాంతంల తలసరి ఆదాయం ఒక నిర్దేశ స్థాయి పెరుగుటలో జనాభా వృద్ధి పాత్రను వివరిస్తుంది. ఈ స్థాయి తర్వాత కుటుంబ పోషణ వ్యయం పెరుగుట వలన ఆదాయం తగ్గుతుంది. పటం 6 లో x అక్షం జనాభా వృద్ధి రేటు మరియు జాతీయ ఆదాయ వృద్ధిరేటును, y అక్షం తలసరి ఆదాయాన్ని సూచిస్తుంది.




జనాభా వృద్ధి రేటు మరియు జాతీయ ఆదాయ వృద్ధి రేటు

P రేఖ జనాభా వృద్ధిని, N రేఖ తలసరి ఆదాయ స్థాయిని సూచిస్తాయి. a అనే బిందువు జీవనాధార సమతౌల్య బిందువు ఈ బిందువు వద్ద జనాభా వృద్ధి, జాతీయ ఆదాయ వృద్ధి శూన్యంగా ఉంటాయి. తలసరి ఆదాయం yb కి పెరిగినప్పుడు జనాభా వృద్ధి రేటు మరియు ఆదాయ వృద్ధి 1 శాతం ఉంటుంది. తలసరి ఆదాయం yc కి పెరిగినప్పుడు జనాభా వృద్ధి 2 శాతం కాగా, ఆదాయ వృద్ధి మాత్రం 1 శాతం ఉంది. ఈ అసమతౌల్య స్థితిలో ఆర్థిక వ్యవస్థ వృద్ధి పొందలేదు. కాబట్టి ఏ స్థాయి వద్దనైతే జనాభా వృద్ధి తగ్గి జాతీయ ఆదాయ వృద్ధి పెరుగుతుంది ఆ స్థాయి వరకు తలసరి ఆదాయాన్ని పెంచాలి. ఈ స్థాయి వద్ద జనాభా వృద్ధి రేటు మరియు తలసరి ఆదాయ వృద్ధిరేటు 3% ఉంచి ఈ సమతౌల్య బిందవు e. ye తలసరి ఆదాయ స్థాయి కంటే తక్కువ స్థాయిలో జనాభా రేటు తగ్గుతూ జాతీయ ఆదాయం పెరుగుతుంది. కాబట్టి ye అనేది కనీస పరిష్కార తలసరి ఆదాయం స్థాయి. ఆ స్థాయి ఆర్థిక వ్యవస్థలో పోషకాభివృద్ధి (Sustarived growth) వస్తుంది. కాబట్టి దీనిని బట్టి లెబన్‌స్టీన్ వివరించిన కనీస పరిష్కార కృషి సిద్ధాంతం ఆర్థిక వ్యవస్థలో అమలుపరుచుట అనే చాలా క్లిష్టమైన అంశం. ఈ సిద్ధాంతం ప్రకారం భారీ పెట్టుబడి కనుక తగ్గినట్లైన ఆర్థిక వ్యవస్థ మళ్ళీ తక్కువ స్థాయి సమాల్య స్తంభనలో చిక్కుకుంటుంది. కాబట్టి పోషకార్థికాభివృద్ధి సాధించుటకు ఒక కనీస పరిష్కార స్థాయి వరకు తప్పక ఆర్థిక వ్యవస్థలు తలసరి ఆధాయాన్ని పెంచాలి.

## 6.3.10 కనీస కృషికి కావలసిన నిర్ణయంకాలు

1. ఉత్పత్తికారకాలలో చాలా అవిభాజ్యతలు (Indivisibilities) ఉన్నాయి. కావున ఒక నిశ్చిత కనీస స్థాయి కంటే ఎక్కువ స్థాయిలో తప్పక పెట్టుబడిని పెట్టాలి.

2. వెనుకబడిన దేశాలు అభివృద్ధి సమస్యలు సాధించుటకు బహిర్గత వనరుల పై ఆధారపడతాయి. బహిర్గత ఆధారితను తగ్గించడానికి ఈ వెనుకబడిన దేశాలు అంతర్గతంగా వనరులను తలసరి ఆదాయం పెంచటం ద్వారా, ధనాత్మక ప్రోత్సాహకాల పెంపు ద్వారా పెంచవచ్చు.

3. వెనుకబడిన దేశాలలో స్వయంగా తయారు అయిన ఆదాయ తగ్గుదల కారకాల సమస్యను తగ్గించుటకు ఒక నిశ్చిత కనీస స్థాయి కంటే ఎక్కువగా పెట్టుబడి అవసరం అవుతుంది. కాబట్టి జీవనాధారానికి కావలసిన కనీస పెట్టుబడి ఎంతైనా అవసరం.

4. ఉత్పత్తి కారకాలను అభిలషణీయంగా ఉపయోగించాలి.

5. పాశ్చాత్య మార్కెట్లు, ఉద్యమిత్వత, నష్టభయం (risk) అవలంబించుట, పారిశ్రామిక ఉద్యోగిత శిక్షణపై ఉత్సుకత మరియు (Clirty Jobs) మరియు శాస్త్ర విజ్ఞానము మరియు సాంకేతిక ప్రగతిని పోత్సహించాలి అని ఉత్సకత కలిగి ఉండుట అనే అంశాలను ప్రోత్సహించటం ఆర్థిక వృద్ధికి ఎంతైనా అవసరం ఉంది.

పాత దృక్పదంలను క్రొత్త దృక్పధాలలో మార్పుటకు పరిష్కార కృషి ఎంతైనా అవసరం. కాబట్టి ఎక్కువ పెట్టుబడి ద్వారా ఆర్థిక వృద్ధి రేటును పెంచవచ్చును.

## 6.3.11 విమర్శనాత్మక పరిశీలన :

1. లెబన్‌స్టీన్ ప్రకారం జనాభా పెరుగుదల అనేది ఆదాయ పెరుగుదల ఒక నిశ్చితస్థాయి ఎక్కువగా ఉన్నప్పుడు పెరుగుతుంది అని వివరించారు. కాని భారతదేశంలో 1951-52లో వెయ్యి మంది 23 మరణాల రేటు ఉండగా ఇది 1997 కు 14 కు తగ్గింది. ఈ తగ్గుదల తలసరి ఆద్రాయం వలన కాకుండా మిగులు కారణాల వలన తగ్గింది. కాబట్టి లెబన్ స్టీన్ అభిప్రాయాం విమర్శ గురి అయినది.

2. రాజ్యము జనాభా వృద్ధిని సరిచూసుకోవటం లేదు. జనాభా తగ్గాలి అంటే తలసరి ఆదాయం పెరిగే వరకు ప్రభుత్వం ఎదురు చూడదు. కాని వాస్తవంగా తలసరి ఆదాయం కనీస స్థాయి కంటే ఎక్కువగా పెరిగినప్పుడు ఆ ఆర్థిక వ్యవస్థలు జనాభా విస్పోట దశ వస్తుంది. కాని ప్రస్తుత కాలంలో జనాభా చాలా వేగగతిన పెరుగుట వలన ప్రభుత్వం పెరిగే జనాభాను నియంత్రించుటకు చర్యలు చేపటుతుంది. లెబన్‌స్టీన్ తన సిద్ధాంతంలో ప్రభుత్వ పాత్రను విస్మరించారు.

3. కనీస పరిష్కార కృషి సిద్ధాంతంలో లెబన్ స్టీన్ కాల వ్యవధిని నిర్లక్ష్యం చేశారు అనే లా మింట్ (Hla Mynt) అనే ఆర్థికవేత్త విమర్శించారు.

4. లెబన్‌స్టీన్ చెప్పినట్లు జనన రేట్లలో తగ్గుదల అనేది తలసరి ఆదాయంలో పెంపుదల వలన కాదు. జనాబా తగ్గుదలకు దృక్పదం, వైద్య ప్రమాణాలు, సాంఘీక సంస్థలు, అవగాహన, మేధా సంపత్తి గ్రహింపులో మార్పులు రావటం వలన జననాల రేటు తగ్గాయి.

5. చాలా వెనుకబడిన దేశాలు ప్రారంభదశలో అంతర్గత శక్తుల ప్రభావంపై ఆధారపడి ఉన్నాయి. కాని ఈ సిద్ధాంతం స్వదేశీ మూలధనం, విదేశీ వ్యాపారం, అంతర్జాతీయ ఆర్థిక ప్రతిస్పందనలైన అంతర్గత శక్తులపై ఆధారపడి ఉన్నాయి. కాని లెబన్‌స్టీన్ ఈ అంతర్గత శక్తుల గురించి వివరించలేదు.

6. ఈ సిద్ధాంతంలో 3 శాతం గరిష్ట జనాభా రేటు వద్ద తలసరి ఆదాయం కనుక ఈ జనాభా రేటును అధిగమిస్తే ఆర్థిక విస్తరణ జరుగుతుంది అని లెబన్‌స్టీన్ వివరించారు. కాని తలసరి ఆదాయం ఈ రేటును అధిగమిస్తే ఆర్థిక విస్తరణ ఖచ్చితంగా జరుగుతుందో లేదో అని లామినట్ (Hla Mynt) విమర్శించారు. విఫలమైన ప్లవనదశను వివరించుట కష్టం అని మినిట్ (Mynt) వివరించారు. జనాభా రేటు 3 శాతం వృద్ధి పొంది పొదుపు 10 శాతం, పెట్టుబడి 12 శాతం వృద్ధి పొందిన ఆర్థిక వృద్ధి తగ్గి నిశ్చల స్థితికి వస్తుంది.

7. మిన్‌ట్ (Mynt) ప్రకారం తలసరి ఆదాయం మరియు మొత్తం ఆదాయంలో వృద్ధి మధ్య సంబంధం చాలా కఠినమైనది. (Complex) తలసరి ఆదాయంతో పొదుపులో పెట్టుబడి సంబంధం అనేది ఆదాయ పంపిణీ విధానం మరియు పొదుపును సమకూర్చే విత్త సంస్థలపై ఆధారపడి యున్నవి. పెట్టుబడి మరియు ఉత్పత్తి ఫలితం మధ్య సంబంధాన్ని స్థిర మూలధన ఉత్పత్తి నిష్పత్తి ద్వారా వివరించలేము.

8. ఉత్తేజకములు, అఘాతముల గూర్చిన వివరణ అసంతృప్తికరంగా ఉంది.

## 6.3.12. ఆచరణలో సమస్యలు :

1. వెనుకబడిన దేశాలలో చురుకైన ఉద్యమిత్వము కొరతగా ఉండుటవలన కనీస పరిష్కార కృషి కార్యక్రమము సరిగా పనిచేయుట లేదు.

2. వెనుకబడిన దేశాలలో పెట్టుబడి అవకాశము తక్కువగా ఉండుటము మార్కెట్ వ్యవస్థ అసంపూర్ణంగా ఉండుట

3. కనీస పరిష్కార కృషి చాలా ఎక్కువ పరిమాణంలో మూలధనం కావాలి. కాని వెనుకబడిన దేశాలలో మూలధన కొరత వలన తలసరి ఆదాయం, పొదుపు, పెట్టుబడి కూడా తక్కువగా ఉండుట వలన మూలధన సంచయనం కూడా తక్కువ ఉంచి, దీని వలన ఉత్పాదకత తక్కువగాను, ఆదాయం తక్కువగా ఉండుట వలన ఆర్థిక వ్యవస్థలో పేదరిక విషవలయం ఏర్పడుతుంది.

4. వెనుకబడిన దేశాలలో సహజవనరుల కొరత, నైపుణ్యం కలిగిన శ్రామికుల కొరత, సాంకేతిక పరిజ్ఞాన కొరత మరియు అవస్థాపనా సదుపాయాలు కొరతగా ఉన్నాయి. ఆర్థిక వ్యవస్థను ఉత్తేజ పరచటానికి కనీస పరిష్కార కృషికి దీర్ఘకాల పరిమితి అవసరం

## 6.3.13. ముగింపు :

ఈ సిద్ధాంతమును విమర్శించినప్పటికీ లెబన్‌స్టీన్ వెనుకబడిన దేశాలలో ప్రధాన సమస్యను గురించి వివరించారు. జనాభా వృద్ధిరేటు మరియు ఈ రేటును ఏ విధంగా తగ్గించాలి అని వివరించారు. వృద్ధి కారణంను విస్తరించి మరియు దీర్ఘకాలంలో అఘాతముల కంటే ఎక్కువగా ఉత్తేజకములను పెంచి ధనాత్మక ప్రోత్సాహకాలలో కనీస పరిష్కార పెట్టుబడి ద్వారా వెనుకబడిన ఆర్థిక వ్యవస్థలో పేదరిక విషవలయాన్ని ఛేదించి అభివృద్ధి సాధించవచ్చు అని వివరించారు.

## 6.3.13. ముఖ్య పదాలు

| | | |
|---|---|---|
| Critical Minimum effort | - | కనీస పరిష్కార కృషి |
| Percapital income | - | తలసరి ఆదాయం |
| Stimulants | - | ఉత్తేజకములు |
| Shocks | - | అఘాతములు |
| Attitude | - | దృక్పధము |
| Motivation | - | ప్రేరేపణ |
| Incentives | - | ప్రోత్సాహకాలు |
| Zero - Sum Incentives | - | శూన్య కార్య ప్రోత్సాహకాలు |
| Positive - sum incentives | - | ధనాత్మక కార్య ప్రోత్సాహకాలు |
| Stationary State | - | నిశ్చల స్థితి |
| Variables | - | చలాంకములు |
| Vicious Circle of poverty | - | పేదరిక విషవలయము |
| Entrepreneur ship | - | ఉద్యమిత్వము |

| | | |
|---|---|---|
| Steady growth | - | స్థిర పారంపర్య వృద్ధి |
| Risk | - | నష్ట భయము |
| Speculative activities | - | అంచనా వ్యాపార కార్యకలాపాలు |
| Demonstration effect | - | ప్రదర్శనా ప్రభావం |
| Exploitation of resource | - | వనరుల పీడనం |
| Indivisibilities | - | అవిభాజ్యతలు |

## 6.3.15. నమూనా ప్రశ్నలు :

1. హార్వే లెబన్‌స్టీన్ కనీస పరిష్కార కృషి సిద్ధాంతమును విమర్శనాత్మకంగా వివరింపుము
2. వెనుకబడిన దేశాలలో వెనుకబడిన ఆర్థిక వ్యవస్థను కనీస పరిష్కార కృషి ద్వారా ఏ విధంగా తొలగించవచ్చు
3. కనీస పరిష్కార కృషి సిద్ధాంతమును వివరించి ఆచరణకు కలిగే సమస్యలను వివరింపుము

## 6.3.16. చదువదగిన గ్రంథాలు


(1) Gerald. M. Meier : Leading issues in Economic Development, Oxford University Press
(2) Benjamin Higgins : Economic Development problems, principles & polices,universal book stall
(3) Suman. K. Mukherjee : Text Book of Economic Development, Orient long man
(4) B.N. Ghosh & Rame Ghosh : Economics growth, Development and plannig, Deep & Deep Publication
(5) R.K. Lekhi : The Economics of Development and planning, Kalyani publishers
(6) M.L. Jhengan : The Economics of Development and Planning, Vrinda Publication (P) ltd.

పాఠం - 6.4

# నెల్‌సన్ తక్కువ స్థాయి సమతౌల్య స్థంభన సిద్ధాంతం

## లక్ష్యం

ఈ పాఠ్య భాగం చదువుట ద్వారా అల్పాభివృద్ధి దేశములకు సంబంధించిన "తక్కువ స్థాయి సమతౌల్యము" లేదా తక్కువ స్థాయి సమతౌల్య స్థంభన (low level equilibrium trap) అనే సిద్ధాంతమును ఆర్. ఆర్. నెల్సన్ (R.R. Nelson) ప్రతిపాదించాడు. నెల్సన్ ప్రకారం అల్పాభివృద్ధి దేశముల జీవనాధార స్థాయి వద్ద పొదుపురేటు, నికర పెట్టుబడి రేటు చాలా తక్కువ స్థాయిలో ఉంటుంది. జాతీయ ఆదాయం పెంచుట వలన జనాభా పెరుగుతుంది. అందువలన మరల తలసరి ఆదాయం జీవనాధార స్థాయికి చేరుకుంటాయి. నెల్సన్ తన నమూనాను వివరించుటకు ఆర్థిక చలాంకముల సంబంధం గురించి జీవనాధార సమతౌల్య స్థంభన గురించి మరియు వాటిని అధిగమించే చర్యల గురించి తెలుసుకోవచ్చును.

## విషయసూచిక :

6.4.1 ఉపోద్ఘాతం
6.4.2 ఆర్థిక చలాంకములు
6.4.3 కారణాలు
6.4.4 పటం వివరణ
6.4.5 జీవనాధార తలసరి ఆదాయ స్థంభనము అధిగమించే చర్యలు
6.4.6 విమర్శలు
6.4.7 ముగింపు
6.4.8 ముఖ్యపదాలు
6.4.9 నమూనా ప్రశ్నలు
6.4.10 చదువదగిన గ్రంథాలు

## 6.4.1 ఉపోద్ఘాతం

నెల్సన్ తన సిద్ధాంతాన్ని అమెరికన్ ఎకనామిక్ రివ్యూలో వివరించారు. తలసరి ఆదాయం ఒక కనీస ప్రత్యేక స్థాయి కంటే ఎక్కువగా పెరుగుతూ ఉంటే అదే విధంగా జనాభా కూడా పెరుగుతుంది. నెల్సన్ మరియు లెబన్ స్టన్ ఉద్దేశ్యాలు జనాభా విషయంలో ఒకే రకంగా ఉన్నాయి. నెల్సన్ తన సిద్ధాంతంలో తలసరి ఆదాయం కనుక జీవనాధార స్థాయి వద్ద నిలకడ ఉన్నట్లైన, ప్రభుత్వం కనుక తలసరి ఆదాయంను జీవనాధార స్థాయి కంటే పెంచుటకు చర్యలు తీసుకున్నట్లైన జనాభా పెరుగుతుంది. మరణాల సంఖ్య అనేవి పౌష్టికాహారం తీసుకొనుట వలన మరియు వైద్య సదుపాయాలు అందుబాటులో ఉండుట వలన మరణాల సంఖ్య తగ్గి జనాభా రేటు పెరుగుతుంది. తలసరి ఆదాయం ఎక్కువ స్థాయికి పెరిగినట్లైన జననాల రేటులో మార్పు వచ్చి జనాభా రేటు తగ్గుతుంది. ఈ వివరణ అంచనా డ్యూమాన్ట్ (Dumant) అనే ఆర్థిక వేత్త తన సిద్ధాంతం అయిన "సోషల్ క్యాసిలారిటీ సిద్ధాంతం"లో తలసరి ఆదాయంనకు మరియు జనాభా వృద్ధికి మధ్యగల సంబంధంను వివరించెను. నెల్సన్ మరియు లెబన్‌స్టన్ డ్యూమాన్ట్ సిద్ధాంతం ప్రాబల్యంను ఉపయోగించి తమ

సిద్ధాంతాలలో పేదరికం మరియు జనాభా మధ్య సంబంధంను వివరించెను. వీరి సిద్ధాంతమునకు ఆలోచన కర్త మాల్థస్ (Malthus) నెల్సన్ మరియు లెబన్‌స్టన్ మాల్థస్ జనాభా సిద్ధాంతమును ఆధారంగా అభివృద్ధి నమునాను వివరించెను. మాల్థస్ జనాభా సిద్ధాంతం ఆధారంగా నెల్సన్ ఈ విధంగా వివరించెను. నెల్సన్ ప్రకారం ప్రారంభంలో తలసరి ఆదాయంపెరిగినట్లైన మరణాల రేటు తగ్గి, జనాభా పెరుగుతుంది. తరువాత తలసరి ఆదాయం జీవనాధార స్థాయి కంటే ఎక్కువగా పెరిగినట్లైన జననాల రేటు తగ్గి జనాభా తగ్గుతుంది. ఈ విధంగా నెల్సన్ మాల్థస్ జనాభా సిద్ధాంతమును నమ్మి దాని ఆధారంగా నమునా వివరించెను.

నెల్సన్ ప్రకారం వెనుకబడిన దేశాలలో (లేదా) అల్పాభివృద్ధి దేశాల సమస్య ఏమిటంటే ఆ దేశాల ఆర్థిక వ్యవస్థలో సమతౌల్య స్థితి నిలకడగా ఉంటుంది. తలసరి ఆదాయం కూడా జీవనాధార స్థాయికి దగ్గరగా లేదా సమానంగా ఉంటుంది. ప్రభుత్వం కమక ఈ దేశాలలో పొదుపుస్థాయి మరియు పెట్టుబడి స్థాయి పెంచినప్పటికీ జనాభా రేటు బాగా ఎక్కువగా ఉండుట వలన ఆర్థిక వ్యవస్థ ప్రయోజనం లేనిదిగా చెల్లనిదిగా ఉంటుంది. మరియు తలసరి ఆదాయంలో తగ్గుదల ఉంటుంది. దీని వలన సమతౌల్యం అనేవి పూర్వ స్థాయి తక్కువ తలసరి ఆదాయం వద్దకు చేరుతుంది. కావున వెనుకబడిన దేశాలు (లేదా) అల్పాభివృద్ధి చెందిన దేశాలు తక్కువ స్థాయి సమతౌల్య స్థంభన కలిగి ఉంటాయి. కావున నెల్సన్ ప్రకారం వెనుకబడిన దేశాల యొక్క సమస్య జనాభా అని నిర్ధారించెను.

## 6.4.2. ఆర్థిక చలాంకములు

నెల్సన్ తన వృద్ధి నమూనాల ఆర్థిక చలాంకముల సంబంధమును ప్రతిపాదించెను. సమతౌల్య స్థంభనకు సహాయపడే కారణాలను వివరించెను.

1) తలసరి ఆదాయస్థాయి మరియు జనాభా వృద్ధి రేటు మధ్య గల పరస్పర సంబంధం

2) తలసరి పెట్టుబడి పెంచుటకు కావలసిన అదనపు తలసరి ఆదాయం స్థాయి తక్కువ ఉంది.

3) సేద్యం చేయబడిన వ్యవసాయ భూములు

4) సామర్థ్యం లేని ఉత్పత్తి పద్ధతులు


5) సాంస్కృతిక మరియు ఆర్థిక జడత్వం

మూడు సమీకరణములను ఉపయోగించి నెల్సన్ తన నమూనాను వివరించెను.

**1)** ఆదాయ నిర్ణయంనకు సంబంధించిన ప్రతిపాదన : ఆదాయస్థాయి అనేది మూలధన స్టాకు, జనాభా పరిమాణం మరియు సాంకేతిక పరిజ్ఞాన స్థాయిపై ఆధారపడి ఉంటుంది. ఉత్పత్తి అయిన వస్తువులు మరియు ఉత్పత్తి ప్రక్రియలు భూమి ఉపయోగాన్ని మూలధనంగా పరిగణించడం ఆర్థిక వ్యవస్థలు అనేవి తక్కువ స్థాయి సమతౌల్య స్థంభన కలిగి ఉన్నాయి. లభ్యంగా ఉన్న ఉత్పాదకము అనేవి గరిష్ట స్థాయి ఉత్పత్తి చేయలేకపోతున్నాయి.

**2)** జనాభా పెరుగుదల : తక్కువ తలసరి ఆదాయం వలన జనాభా పెరుగుదల రేటులో తాత్కాలిక మార్పులు తీసుకొనివస్తాయి. ఈ మార్పులు అనేవి మరణాల రేటు వలన వచ్చే మార్పు వలన కలుగుతుంది. మరణాల రేటులో మార్పు అనేది తలసరి ఆదాయ స్థాయిలో మార్పు రావటం వలన కలుగుతుంది. కాని తలసరి ఆదాయం ఒక ప్రత్యేక స్థాయిని చేరుకున్నప్పుడు మరణాల రేటు ప్రభావం ఉండదు.

**3)** నికర మూలధన సంచయనము : నికర పెట్టుబడి అనేది పొదుపు ద్వారా వచ్చిన మూలధనం. ప్రస్తుత ఆదాయం వివిధ అవకాశ వ్యయం వద్ద మూలధనం సృష్టిస్తుంది. నిరుపయోగంగా ఉన్న భూమిని సాగు చేయడం ద్వారా మూలధనం పెంచవచ్చు. అదనంగా సారవంతమైన భూమి జనాభా రేటుకు ధనాత్మకంగా ఉంటుంది




పటం (a) లో x అక్షంపైన తలసరి ఆదాయం (y/p) ని మరియు y అక్షంపైన జనాభా వృద్ధి రేటును పేర్కొన్నాము. పటం (a) లో S బిందువు తలసరి ఆదాయం స్థాయి కనిష్ఠ ప్రత్యేక స్థాయి. ఈ బిందువు వద్ద తలసరి ఆదాయం స్థాయి జనాభా వృద్ధి రేటు సమానంగా ఉంటుంది. ఈ బిందువు ఎడమవైపు జనాభా అనేది ఒక కనిష్ఠ స్థాయి కంటే తక్కువ గాను, జనాభా పెరుగుదల అనేది నిజ ఆదాయం పెరుగుదలపై ఆధారపడి ఉంటుంది. i.e. A నుండి A' జనాభా పెరుగుదల అనేది A' వరకు కొనసాగుతుంది. ఈ బిందువు తర్వాత

నుండి తగ్గుదల మొదలవుతుంది. ఈ తగ్గుదల అనేది తలసరి ఆదాయం పెరగటం వలన జరుగుతుంది. ఈ స్థితిలో ప్రజలు వారి యొక్క జీవనస్థాయి విషయంలో చైతన్యం కలిగి చిన్న స్థాయి కుటుంబ పద్ధతిని అలవర్చుకొంటున్నారు. కాబట్టి PP రేఖ అనేది వివిధ స్థాయి తలసరి ఆదాయం వద్ద జనాభా వృద్ధిని చూపిస్తుంది.

పటం. 6 (b) లో x అక్షంపై తలసరి ఆదాయం స్థాయిని చూపిస్తుంది. అలాగే Y అక్షంపైన తలసరి పెట్టుబడి పెరుగుదలను చూపిస్తుంది. పటంలో x బిందువు పొదుపు శూన్యంగా ఉన్నప్పుడు ఆదాయ స్థాయిని చూపిస్తుంది, అనగా ఈ బిందువు వద్ద మొత్తం ఆదాయాన్ని వినియోగం కొరకే ఉపయోగిస్తారు. x బిందువుకు ఎడమ వైపున పెట్టుబడి ఋణాత్మకంగా ఉంటుంది, ఎందుకంటే పొదుపు కూడా ఋణాత్మకంగా ఉంటుంది. కాబట్టి తలసరి ఆదాయం అనేది శూన్య పొదుపు స్థాయి కంటే పైకి పెరిగి x బిందువుకు కుడి వైపునకు కదులుతుంది. దీని వలన పెట్టుబడి రేఖ 'I' పెరుగుతుంది. దీనికి గరిష్ఠ భౌతిక హద్దులేదు.

పటం 6 (C) లో x అక్షంపైన తలసరి ఆదాయ స్థాయిని y అక్షంపైన జనాభా వృద్ధి రేటును మరియు మొత్తం ఆదాయంను తీసుకోవటం జరిగింది. S బిందువు వద్ద కనిష్ఠ ప్రత్యేక స్థాయి తలసరి ఆదాయం స్థాయి అనే శూన్య పొదుపు కలిగిన తలసరి ఆదాయం స్థాయి ఒకే రకంగా ఉంటుంది. పటంలో S బిందువు అనేది తక్కువ స్థాయి సమతౌల్య స్తంభనను తెలియపరుస్తుంది. దీని ద్వారా జనాభా వృద్ధి రేఖ PP' మరియు ఆదాయ వృద్ధి రేఖ YY' యొక్క విభజన అనేది శూన్య వృద్ధి రేటు వద్ద జరుగుతుంది. దీని ద్వారా ఆదాయంలో వృద్ధిరేటు మరియు జనాభా వృద్ధి రేటు సమానముగా ఉన్నాయని తెలుస్తుంది.

తక్కువ స్థాయి సమతౌల్య స్తంభనలో తలసరి ఆదాయంలో కొద్ది పెరుగుదల వలన ఇంకా తలసరి ఆదాయం పెరుగుతుంది. పటం 6 (C) లో L బిందువు వద్ద మొత్తం ఆదాయ వృద్ధి రేటు కన్నా జనాభావృద్ధి రేటు ఎక్కువగా ఉంది. దీని ప్రతిఫలంగా తలసరి ఆదాయం ముందుగా ఏర్పడిన తక్కువ స్థాయి సమతౌల్యం OS స్థాయికి తగ్గుతుంది. ఈ బిందువు నిలకడగా ఉన్న సమతౌల్యంను సూచిస్తుంది. ఇది అంతా M బిందువుకు ఎడమవైపున ఉంది. ఎందుకంటే జనాభా వృద్ధి అనేది మొత్తం ఆదాయ వృద్ధి కంటే ఎక్కువగా ఉన్నది. కాబట్టి ఆర్థిక వ్యవస్థ తక్కువస్థాయి సమతౌల్య స్థితిలో చిక్కుకొనిపోవును (Thus, the economy will be caught is the low level equilibrium). ఆచార్య నెల్సన్ ప్రకారం ఈ తక్కువ స్థాయి సమతౌల్య స్తంభన అనేది త్వరితగతిన దృఢంగా పడుతుంది. పెరుగుతున్న తలసరి ఆదాయానికి అనుగుణంగా జనాభా వృద్ధి రేటు మారుతుంది. మరియు పెరుగుతున్న పెట్టుబడికి అనుగుణంగా రేఖా బదులుగా చాలా నెమ్మదిగా మొత్తం ఆదాయ వృద్ధి రేటు ఉంటుంది. ఇది ఎప్పుడు సాధ్యమవుతుందంటే ఎప్పుడైతే SM కంటే ఎక్కువ తలసరి ఆదాయం ఉన్నప్పుడు సాధ్యమవుతుంది.

మొత్తం ఆదాయ వృద్ధి కనుక జనాభా వృద్ధి రేటును అధిగమించినట్లైన ఆర్థిక వ్యవస్థ అనేది ఈ తక్కువ స్థాయి సమతౌల్య స్తంభన సమస్య నుండి బయట పడుతుంది. R బిందువు తర్వాత ప్రభుత్వము ముఖ్యపాత్ర నిర్వహించి జనాభా వృద్ధి రేటుకంటే ఆదాయ స్థాయిని పెంచాలి. ఉదా : BM కనుక 30% (3 శాతం). ఆచార్య నెల్సన్ అభిప్రాయం ప్రకారం ఆర్థిక వ్యవస్థ ఈ తక్కువ స్థాయి సమతౌల్య స్తంభనను ఛేదించి వృద్ధి రేటును 3 శాతం కంటే ఎక్కువ పెంచాలి.

## 6.4.5. జీవనాధార తలసరి ఆదాయ స్తంభనను అధిగమించుటకు చర్యలు

తక్కువ స్థాయి సమతౌల్య స్తంభనను అధిగమించుటకు నెల్సన్ సూచించిన చర్యలు.

1. ఆర్థిక వ్యవస్థల అభివృద్ధిని ప్రోత్సహించుటకు అనుకూలమైన సాంఘీక రాజకీయ పరిస్థితులు కల్పించుట.
2. అంతర్జాతీయ సంస్థలు మరియు విదేశీ సంస్థల నిధులు పొందుట ద్వారా మూలధనం మరియు ఆదాయం అభివృద్ధి చేయుట.
3. మెరుగైన సాంకేతిక పరిజ్ఞానం ఉపయోగించి లాభమైన వనరులను అభిలషణీయంగా ఉపయోగించుట.
4. ఆదాయ పంపిణీలో మార్పునకు మూలధన సంచయనం తగ్గకుండా అవసరమైన పద్ధతులను ఉపయోగించుట.
5. ప్రజలలో పొదుపు మరియు ఉద్యమిత్వాన్ని ప్రోత్సహించటం ద్వారా ఆర్థికంగా సాంఘీకంగా అభివృద్ధి వస్తుంది. తద్వారా జనాభా నియంత్రణ జరుగుతుంది.

6. ప్రభుత్వము పెట్టుబడి విధానంను ప్రోత్సహించాలి.

7. ఉత్పత్తి పద్ధతులను ఆధునీకరణ చేసి వనరులను పూర్తిగాను అభిలషణీయంగా ఉపయోగించి ఉత్పాదకముల నుండి ఉత్పత్తి పెరుగుటకు చర్యలు తీసుకోవాలి.

## 6.4.6. విమర్శలు

1. నెల్సన్ నమూనా ప్రకారం జనాభా పెరుగుదల రేటుకు తలసరి ఆదాయం పెరుగుదల రేటుకు మధ్య సంబంధం ఈ అల్పాభివృద్ధి దేశాలకు వర్తించదు. మరణాల రేటు అనేది తలసరి ఆదాయంకు సంబంధించి ఉంటుంది అని వివరించినప్పటికీ కొన్ని దేశాలలో ప్రభుత్వ జోక్యంతో ఆరోగ్య వైద్య సదుపాయాలు పెరగటం వలన మరణాల రేటు తగ్గుతుంది. లెబన్‌స్టీన్ లోపమే ఈ నమూనాలో కూడా ఉన్నది.

2. ఈ సిద్ధాంతం ప్రకారం తలసరి ఆదాయం పెరుగుదల ప్రభావం జనాభా రేటుపై ఉంటుంది. కాని జనాభా రేటుకు ఆర్థిక కారణాలే కాకుండ సాంఘీక, సాంస్కృతిక మరియు ఆర్థికేతర కారణాలు కూడా దోహదపడతాయి.

3. ప్రభుత్వం జనాభాలో తగ్గుదల కొరకు వేచియుండక అవసరమైన చర్యలు తీసుకోవాలి.

4. నెల్సన్ తన నమూనాలో సమతౌల్య స్తంభనను అధిగమించడానికి విదేశీ ఆర్థిక సహాయంకు ప్రాముఖ్యం ఇచ్చారు. కాని పొదుపుపై విదేశీ మూలధనం యొక్క ప్రభావం, పెట్టుబడి, విదేశీ చెల్లింపుల శేషం అనే అంశాలను పరిగణలోనికి తీసుకోలేదు.

5. కాల వ్యవధి అనే అంశాన్ని నిర్లక్ష్యం చేశాయి. అనుకూలమైన ఆర్థిక, సాంస్కృతిక పరిస్థితులు ప్రజల ప్రవర్తనను మార్చి జనాభాను తగ్గించే విధంగా ఉండాలి. కాని ఈ విధమైన అనుకూల పరిస్థితుల గురించి వివరించలేదు. కాబట్టి ప్రభుత్వ జోక్యంతో కొన్ని చర్యలు చేపట్టాలి.

6. అత్యాధిక జీవశాస్త్ర జనాభా పెరుగుదలరేటును తలసరి ఆదాయం అధిగమించినప్పటికీ ఆ ప్లవన దశ త్వరలో విఫలం కావచ్చు.

7. తలసరి ఆదాయం పెరుగుదల రేటుకు, ఆర్థికాభివృద్ధి రేటుకు మధ్య గల సంబంధం చాలా క్లిష్టమయినది. ఆర్థికాభివృద్ధి అనేది కేవలం తలసరి ఆదాయం పైన కాకుండా జాతీయ ఆదాయ పంపిణీ, విత్త సంస్థల సమర్థత, మూలధన ఉత్పత్తి - నిష్పత్తి మొదలగు వివిధ అంశాలపై ఆధారపడి ఉంటుంది.

## 6.4.7. ముగింపు

తలసరి ఆదాయం కనుక జనాభా వృద్ధి రేటు కంటే ఎక్కువగా పెరిగినట్లైన తక్కువస్థాయి సమతౌల్య స్తంభనకు అధిగమించవచ్చును. ప్రభుత్వ పాత్ర లేకుండా తలసరి ఆదాయం వృద్ధి తక్కువ స్థాయిలో ఉన్నట్లైన ఆర్థిక వ్యవస్థలో నిరంతర వృద్ధి ప్రక్రియ వస్తుంది.

## 6.4.8. ముఖ్య పదాలు

| | | |
|---|---|---|
| Low level equilibrium trap | - | తక్కువ స్థాయి సమతౌల్య స్తంభన |
| Saving | - | పొదుపు |
| Net investment | - | నికర పెట్టుబడి |
| Percapita income | - | తలసరి ఆదాయం |
| Uncultivated arable la.. | | సేద్యం చేయబడిన వ్యవసాయ భూములు |

| | | |
|---|---|---|
| Capital Formation | - | మూలధన సంచయనం |
| Economic inertia | - | ఆర్థిక జడత్వం (అచేతనత్వం) |
| Take off stage | - | ప్లవన దశ |

### 6.4.9. నమూనా ప్రశ్నలు :

1. నెల్సన్ వివరించిన తక్కువ స్థాయి సమతౌల్య స్తంభన సిద్ధాంతము విమర్శనాత్మకంగా పరిశీలింపుము.

2. అల్పాభివృద్ధి దేశాలలో జీవనాధార స్థాయి తలసరి ఆదాయం వద్ద నిలకడగా సమతౌల్యంలో ఉంటాయి. వివరింపుము.

### 6.4.10. చదువదగిన గ్రంథాలు

(1) Gerald. M. Meier : Leading issues in Economic Development, Oxford University Press

(2) Benjamin Higgins : Economic Development problems, principles & Polices,universal book stall

(3) Suman. K. Mukherjee : Text Book of Economic Development, Orient long man

(4) B.N. Ghosh & Rame Ghosh : Economic growth, Development and plannig, Deep & Deep Publication

(5) R.K. Lekhi : The Economics of Development and planning, Kalyani publishers

(6) M.L. Jhengan : The Economics of Development and Planning, Vrinda Publication (P) ltd.

పాఠం - 7

# సంతులిత, అసంతులిత సిద్ధాంతాలు

## లక్ష్యం :

ఈ పాఠ్యాంశాన్ని చదివిన తర్వాత ఈ క్రింది అంశాలను తెలుసుకోగలరు.

1) సంతులిత వృద్ధి సిద్ధాంతం, పరిమితులు

2) అసంతులిత వృద్ధి సిద్ధాంతం, పరిమితులు

3) సంతులిత, అసంతులిత వృద్ధి సిద్ధాంతాల మధ్య సారూప్యం, తేడాలు

## విషయసూచిక :


7.1 పరిచయం

7.2 సంతులిత వృద్ధి సిద్ధాంతం

7.2.1. రోడాన్ అభిప్రాయాలు

7.2.2. నర్క్సే సిద్ధాంత పరిచయం

7.3 బహిర్గత ఆదాలు

7.4 ఉత్పత్తి కారకాల సరఫరాలో ప్రతిబంధకాలు

7.5 మూలధన సంచయనం

7.6 లూయిస్ అభిప్రాయం

7.7 విమర్శ

7.8 అసంతులిత వృద్ధి సిద్ధాంతం - హర్షమాన్ అభిప్రాయాలు పరిచయం

7.9 బహిర్గత ఆదాలు

7.10 SOC లో పెట్టుబడులు

7.11 DPA లో పెట్టుబడులు

7.12 SOC, DPA ల మధ్య సంబంధం

7.13 ముందు, వెనుక అనుబంధాలు

7.14 విమర్శ

7.15 సంతులిత, అసంతులిత సిద్ధాంతాల మధ్య సారూప్యం, తేడాలు

7.16 ముగింపు

7.17 స్వయం సమీక్షా ప్రశ్నలు

7.18 చదువదగిన గ్రంథాలు

## 7.1 పరిచయం

అభివృద్ధి చెందుతున్న దేశాలకు వనరులు ఎప్పుడూ పరిమితంగానే ఉంటాయి. పరిమితమైన వనరులతో శీఘ్ర గతిన అభివృద్ధి సాధించడానికి సరియైన వ్యూహం కావాలి. సత్వర అభివృద్ధి సాధనకు అనుసరించవలసిన వ్యూహం గురించి వివిధ ఆర్థిక నిపుణులు వివిధ రకాలుగా సిద్ధాంతీకరించారు. ఈ సిద్ధాంతాలలో క్రిటికల్ మినిమమ్ థియరీ, బిగ్ పుష్, సంతులిత, అసంతులిత సిద్ధాంతాలు ముఖ్యమైనవి. సంతులిత అసంతులిత సిద్ధాంతాలను గూర్చి వివరించడం, విశ్లేషించడం ఈ పాఠ్యాంశ లక్ష్యం.


అభివృద్ధి చెందుతున్న అనేక దేశాలకు వనరులు, సామర్థ్యాలు, నైపుణ్యాలు పరిమితంగా ఉంటాయి. ఆధునిక, సాంకేతిక పరిజ్ఞానం ఉండదు. అలాంటి పరిస్థితులలో ఉన్న వనరులను ఏయే రంగాల అభివృద్ధి కోసం వినియోగించాలి అన్నది కీలకమైన అంశం. కొందరు అన్ని రంగాలను ఒకేసారి అభివృద్ధి పరచాలి అని అంటే, మరికొందరు కొన్ని రంగాలనే, కొన్ని కీలకమైన పరిశ్రమలనో ఎంచుకొని, వాటిని ముందుగా అభివృద్ధి పరచాలని అభిప్రాయ పడ్డారు. అన్ని రంగాలను లేక పరస్పరాధారిత పరిశ్రమలను ఒకేసారి అభివృద్ధి పరచడం సమతుల్య అభివృద్ధి వ్యూహమని చెప్పవచ్చు. కాని ఎంచుకొన్న కొన్నిరంగాలనో, కొన్ని కీలకమైన పరిశ్రమలనో ముందుగా అభివృద్ధి పరచడం, కావాలని అసంతులితను పెంపొందించడం తద్వారా వెనుకబడిన రంగాలలో ప్రైవేటు పెట్టుబడులకు ప్రేరణను కల్గించడం అసంతులిత అభివృద్ధి వ్యూహమని చెప్పవచ్చు. సంతులితవృద్ధి సిద్ధాంత కర్తలలో రోజేస్టిన్ రోడాన్, రాగ్నార్ నర్క్సే, ఆర్థర్ లేవిస్, ముఖ్యులు. అసంతులిత సిద్ధాంత కర్తలలో హెచ్. డబ్ల్యు సింగర్, హర్షమాన్, ముఖ్యులు.

## 7.2. సంతులిత వృద్ధి సిద్ధాంతం


1943 వ సంవత్సరంలోనే సంతులిత వృద్ధి సిద్ధాంతాన్ని గురించి చర్చించిన వారిలో రోజేస్టిన్ రోడాన్ ఆద్యుడు. పెట్టుబడులు పెట్టడానికి రెండు సూత్రాలను ఆయన వివరించారు. మొదటిది సామాజిక ఉపాంత ఉత్పాదకత (Social Marginal Productivity) రెండవది ప్రైవేటు ఉపాంత ఉత్పాదకత (Private Marginal Productivity). సామాజిక ఉపాంత ఉత్పాదకత అంటే పెట్టుబడులు పెట్టినందున సమాజానికంతటికీ కలిగే ఉపాంత ప్రయోజనం. ప్రైవేటు ఉపాంత ఉత్పాదకత అంటే పెట్టుబడిదారులకు కలిగే ఉపాంత ప్రయోజనం. పెట్టుబడులకు సంబంధించి ఇవి వేరు వేరుగా ఉంటాయి. ఏ పెట్టుబడిదారుడూ కూడా మొదటి దానిని పరిగణనలోకి తీసుకుని పెట్టుబడులు పెట్టడు. కాని సామాజిక ఉపాంత ఉత్పాదకత ఆధారంగా అనేక పరిశ్రమలను ఒకేసారి అభివృద్ధి పరచినట్లయితే అభివృద్ధి రేటు ఎక్కువగా ఉంటుందని రోడాన్ పేర్కొన్నాడు. వివిధ పరిశ్రమలన్నీ పరస్పర ఆధారితమైనవి కనుక వీటన్నిటినీ వాటి వాటి సామాజిక ఉపాంత ఉత్పాదకతల ఆధారంగా ఒకేసారగా అభివృద్ధి పరచినట్లయితే అభివృద్ధి ప్రక్రియ వేగవంతమవుతుందని రోడాన్ విశదీకరించాడు.

నర్క్సే సిద్ధాంతము : నర్సే ప్రకారము అభివృద్ధి చెందుతున్న దేశాలు పేదరికపు విషవలయంలో చిక్కుకున్నాయి. ఈ విషవలయాలు సప్లై వైపు, డిమాండు వైపు కూడా పని చేస్తాయి.

### సప్లై దిశలో విషవలయం




### డిమాండు దిశలో విష వలయం




అభివృద్ధి చెందుతున్న దేశాలలో పెట్టుబడులకు ప్రేరణ (Inducement to invest) పరిమితంగా ఉంటుంది. ఇందుకు కారణం వస్తు సేవలకుండే డిమాండు పరిమితంగా ఉండడం. డిమాండు అనేది ఆదాయం మీద లేక కొనుగోలు శక్తి మీద ఆధారపడి ఉంటుంది. ఆదాయ ఉత్పాదకత మీద ఆధారపడుతుంది. ఉత్పాదకత మూలధనం మీద ఆధారపడుతుంది. మూలధనంతో యంత్రాలు ఆధునిక, సాంకేతిక పరిజ్ఞానం సమకూర్చుకొని ఉత్పాదకతను పెంచుకోవచ్చు. ఈ కారణంగా మూలధనం తక్కువగా ఉంటే ఉత్పాదకత కూడా తక్కువగా ఉంటుంది. మార్కెట్ చిన్నదిగా ఉంటే లేక డిమాండు తగినంతగా లేకపోయినపుడు పెట్టుబడులు పెట్టడానికి తగిన ప్రేరణ ఉండదు. మూలధన తగినంతగా పెరగదు. దానితో ఉత్పాదకత, ఆదాయాలు, డిమాండు పెరగవు. ఇది స్థూలంగా పేదరిక విషవలయాల యొక్క స్వరూపం. ఈ విషవలయాన్ని ఛేదించడం ద్వారానే అభివృద్ధి సాధించడం సాధ్యమవుతుందని నర్క్సే సిద్ధాంతీకరించాడు. అందుకు సంతులిత వృద్ధి వ్యూహమే సరియైనదని ఆయన భావించాడు.

నర్క్సే మహాశయుడు సంతులిత వృద్ధి వ్యూహాన్ని గురించి తన గ్రంథం 'Problems of Capital Formation in under developed countries' లో చాలా విపులంగా చర్చించాడు. అనేక పరిశ్రమలను ఒకే సారిగా అభివృద్ధి చేయడం ద్వారా పేదరిక విషవలయం నుండి అభివృద్ధి చెందుతున్న దేశాలను బయట పడవేయవచ్చునని ఆయన భావించాడు. వివిధ వినియోగ వస్తు పరిశ్రమల మధ్య, మూలధన వస్తు పరిశ్రమలమధ్య, వ్యవసాయ, పారిశ్రామిక రంగాల మధ్య, దేశీయ, దిగుమతి ఎగుమతి రంగాల మధ్య, సంతులితాన్ని సాధించడం లక్ష్యంగా పెట్టుబడులు పెట్టాలి. అలా చేసినపుడు అనేక మందికి భిన్నమయిన వివిధ పరిశ్రమలలో ఉపాధి అవకాశాలు పెరుగుతాయి. వారి ఆదాయాలు పెరిగి ఒక పరిశ్రమ ఉత్పత్తులు మరొక పరిశ్రమకు లేదా ఒక రంగం యొక్క ఉత్పత్తి మరియొక్క రంగంలో వినిమయ వస్తువులు గానో, ముడి పదార్థాలుగానో ఉపయోగపడతాయి. దానితో సమిష్టి డిమాండు పెరుగుతుంది. మార్కెట్ విస్తృతమవుతుంది. ఒక పరిశ్రమ పెరుగుదల మరియొక పరిశ్రమ విస్తరణకు దారి తీసి ఆర్థిక వ్యవస్థ అంతటా పెరుగుదల కన్పిస్తుందని నర్క్సే చెప్పారు.

వెనుకబడిన దేశాలలో జె.బి.సే (J.B. Say) చెప్పిన సప్లై డిమాండ్‌ను సృష్టిస్తుందన్న సూత్రం వర్తించదని నర్క్సే చెప్పారు. ఏదో ఒక పరిశ్రమను అభివృద్ధి చేస్తే, ఆ పారిశ్రామిక ఉత్పత్తులకు కావలసిన డిమాండ్ సృష్టించబడదని ఆయన అన్నారు. ఎందుకంటే ఆ పరిశ్రమలో పని చేస్తున్నవారు తమ ఆదాయాన్నంతా తమ ఉత్పత్తుల మీదే ఖర్చు చేయరు. రోడాన్ పేర్కొన్న చెప్పుల పరిశ్రమ ఉదాహరణను ఆయన ఇచ్చారు. ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో చెప్పుల పరిశ్రమను నెలకొల్పగానే చెప్పులకు డిమాండు పెరగదు. ఇతర పరిశ్రమలు అభివృద్ధి కాకుంటే ఇతర రంగాలలో ఉపాధి సౌకర్యాలు పెరగకపోతే చెప్పుల కొనుగోలుకు డిమాండు పెరగదు. వ్యవస్థలో ఉత్పాదకత పెరిగితేనే కొనుగోలు శక్తి పెరుగుతుంది. కనుక వ్యవస్థలోని అన్ని రంగాలలోనూ ఒకేసారి ఉత్పాదకత పెరిగితేనే ఆదాయాలు పెరిగి ప్రజల కొనుగోలు శక్తి పెరుగుతుంది. అప్పుడే వివిధ వస్తు సేవలకు డిమాండు పెరుగుతుంది. ఏ ఒక్క ఆధునిక పరిశ్రమనూ నెలకొల్పినంత మాత్రాన ఆ పరిశ్రమ నిలదొక్కుకోవడానికి కావలసిన డిమాండు తగినంతగా ఉండదని నర్క్సే చెప్పారు.

కనుక సంతులిత అభివృద్ధే తగిన వ్యూహమని ఆయన అభిప్రాయపడ్డారు. సంతులిత అభివృద్ధి వలన ఒనగూరే ప్రయోజనాన్ని నర్క్సే ఇలా వర్ణిస్తారు. "మార్కెట్ పరిమితంగా ఉండడం వలన ఏ ఒక్క పరిశ్రమనూ అభివృద్ధి పరచడానికి కావలసిన లాభదాయకత ఉండదు. లాభదాయకంగా ఉన్నపుడే పెట్టుబడులు పెరుగుతాయి. ఒకేసారి సంయుక్తంగా అనేక పరిశ్రమలను అభివృద్ధి చేయడం వలన ఈ ఇబ్బంది తొలగిపోతుంది. పరస్పర ఆధారిత పరిశ్రమల అభివృద్ధి వలన మెరుగైన పనిముట్లు, యంత్రాలతో పనిచేయడం సాధ్యమవుతుంది. అంతేకాక ప్రతి పరిశ్రమ, మరియొక పరిశ్రమకు వినిమయదారుగా మారుతుంది. పెద్ద ఎత్తున సప్లై చేసే వినిమయ వస్తు పరిశ్రమలు ఒక దానిపై మరొకటి సాధారణంగా ఆధారపడతాయి. కనుక ఒక దానికి మరొకటి కావలసిన మద్దతు నిస్తుంది. మానవ కోరికలలోని వైవిధ్యమే పరస్పర ఆధారిత ఆర్థిక వృద్ధికి అంతిమంగా మూలం".

## 7.3. బహిర్గత ఆదాలు లేదా బాహ్య ఆదాలు (External Economics) :

సంతులిత వృద్ధి వ్యూహం వలన అనేక బాహ్య ఆదాలు వస్తాయని, అవి అభివృద్ధికి దోహదకారి అవుతాయని నర్క్సే చెప్పారు. ఒక ప్రాంతంలో అనేక సంస్థలు నెలకొల్పినందువల్ల వచ్చే బాహ్య ఆదాలను గురించి ఆల్ఫ్రెడ్ మార్షల్ చెప్పారు. నర్క్సే ప్రకారం బాహ్య ఆదాలు మార్కెట్లు విస్తరింపబడడం వల్ల వస్తాయి. ఉన్న పరిశ్రమలను విస్తరించినందువలననో లేదా క్రొత్త పరిశ్రమలు నెలకొల్పినందునో అదనంగా డిమాండు పెరుగుతుంది. రెండు రకాలుగా బాహ్య ఆదాలను వర్గీకరించారు. సమాంతర ఆదాలు (Horizontal Economies), అసమాంతర ఆదాలు (Vertical Economies).

ఒక వినిమయ వస్తు ఉత్పత్తి పరిశ్రమను నెలకొల్పినందున ఇతర వినిమయవస్తు ఉత్పత్తి పరిశ్రమలకు, ఒక పెట్టుబడి వస్తు ఉత్పత్తి పరిశ్రమను నెలకొల్పినందున ఇతర పెట్టుబడి వస్తు ఉత్పత్తి పరిశ్రమలకు కలిగే ప్రయోజనాలను సమారంతర ఆదాలుగా నిర్వచించవచ్చు. ఒక వినిమయ వస్తు ఉత్పత్తి పరిశ్రమను నెలకొల్పినందున ఒక పెట్టుబడి వస్తు ఉత్పత్తి పరిశ్రమకు డిమాండు పెరగడం లేదా ఒక పెట్టుబడి వస్తు ఉత్పత్తి పరిశ్రమను నెలకొల్పినందున ఒక వినిమయ వస్తు ఉత్పత్తి పరిశ్రమకు డిమాండు పెరగడం వలన కలిగే ప్రయోజనాలను అసమాంతర ఆదాలుగా పేర్కొనవచ్చు. నర్క్సే ఈ రెండు రకాల ఆదాలు సంతులిత వృద్ధి కారణంగా ఒనగూరుతాయని పేర్కొన్నారు.

వీటితో పాటుగా పెరిగే ప్రతిఫలాలు (Increasing returns) ఉన్న పరిశ్రమల వలన కూడా ఉత్పత్తి వ్యయం బాగా తగ్గుతుంది. మొత్తం మీద ఒక క్రొత్త పరిశ్రమను నెలకొల్పినందునో, ఉన్న దానిని విస్తరించి నందునో పెట్టుబడులు పెట్టేందుకు కావలసిన వాతావరణం నెలకొంటుంది. లాభదాయకత పెరగడమే ఇందుకు కారణం. ఒక దానితో మరొకదానికి సంబంధం ఉన్న పరిశ్రమలను నెలకొల్పినందున తొలిదశ, మలిదశ అనుసంధానాలు (Backward and Forward linkages) బలపడి అభివృద్ధికి దోహదం చేస్తాయి.

ఈ విధంగా ఒకేసారి పరస్పరాధారిత పరిశ్రమలను అభివృద్ధి చేసినందువల్ల మార్కెట్ విస్తృతమవుతుంది. అందువలన సమగ్ర అభివృద్ధి సాధన వీలవుతుంది. ఒక పరిశ్రమలో వివిధ ఉత్పత్తి వస్తువుల మధ్య పోటీ ఉండవచ్చు. కానీ పరిశ్రమల మధ్య పోటీ కంటే పరస్పర ఆధారభూతమైన సంబంధమే (Complementarity) ఎక్కువ. కనుక ఒకేసారి అనేక పరిశ్రమలు వృద్ధి చేయడం అవసరం.

## 7.4. ఉత్పత్తి కారకాల సరఫరాలో ప్రతిబంధకాలు :

ఉత్పత్తి కారకాల సరఫరా తగినంతగా లేకపోతే సంతులిత అభివృద్ధి కుంటుపడుతుందని నర్క్సే భావించారు. అభివృద్ధి చెందుతున్న దేశాలలో ఉత్పత్తి కారకాలను పూర్తిగా వినియోగించుకోవడం ఉండదు. అనేక ఉత్పత్తి కారకాలకు డిమాండు లేనందువల్ల అవి వినియోగింపబడవు. ఒక వేళ వినియోగింపబడినా వాటి పూర్తి సామర్థ్యం మేర వినియోగించడం జరగదు. కనుక ఉత్పత్తి కారకాల సరఫరా అనేది అభివృద్ధి తొలిదశలో పెద్ద సమస్య కాదు, అయితే అభివృద్ధి ప్రక్రియ పుంజుకున్న కొద్దీ ఉత్పత్తి కారకాల సరఫరా కీలకమైన సమస్యగా మారవచ్చని నర్క్సే భావించారు.

అనేక అభివృద్ధి చెందుతున్న దేశాలలో నిరుద్యోగం ఎక్కువగా ఉంటుంది. అయితే శ్రామికులకున్న నైపుణ్యం పరిశ్రమలకు పనికొచ్చేదిగా ఉండదు. అలాగే శ్రామికులు ఎక్కువ మంది గ్రామాలలో ఉంటారు. పట్టణ ప్రాంతాలకు వలస రావడం వారికిష్టముండకే పోవచ్చు. వ్యవసాయ రంగంలో ప్రచ్ఛన్న నిరుద్యోగం ఉంటుంది. అయితే మిగులు శ్రామికులను పరిశ్రమలకు తరలించడం అంత తేలికైన పని కాదు. సహజ వనరుల విషయంలోనూ అదే స్థితి ఉంటుంది. అపారమైన సహజ వనరులను కలిగి ఉన్నా వాటిని వెలికి తీయగలగడం వినియోగించగలగడం పెద్ద సమస్య. భూములుంటాయి కాని వాటిని సేద్యయోగ్యం చేయడమూ పెద్ద సమస్యే. ప్రజల వద్ద పెట్టుబడులు పెట్టేందుకు కావలసిన వనరులుంటాయి. అయితే అవి బంగారం రూపంలోనో, భూముల రూపంలోనో ఉంటాయి. విదేశాల నుండి మూలధనాన్ని సమకూర్చుకోవచ్చు. కాని విదేశీ మూలధనంతో చేసే అభివృద్ధి స్వావలంబనకు దారి తీయదు. కనుక పై కారణాల వల్ల ఉత్పత్తి కారకాల కొరత అభివృద్ధికి ప్రతిబంధకం కావచ్చని నర్క్సే భావించాడు.

## 7.5. మూలధన సంచయనము

మూలధన సంచయనానికి నర్క్సే ప్రాముఖ్యతనిచ్చారు. మూలధన సంచయనాన్ని ద్రవ్య రూపంలో కాకుండా వాస్తవ రూపంలో చర్చించారు. మూలధన సప్లై, స్వచ్ఛంద పొదుపు, పరోక్ష పన్నులు విదేశీ మూలధనం ద్వారా లభిస్తుంది. పరోక్ష పన్నుల ద్వారా లభించిన మూలధనం తక్కువగా ఉంటుంది. దీనికి కారణం ప్రజలు వ్యవసాయం మీద ఎక్కువగా ఆధారపడడమే. ప్రదర్శన ప్రభావం (Demonstration Effect) బలీయంగా ఉండడం చేత వెనుకబడిన దేశాలలో స్వచ్ఛంద పొదుపు తక్కువగా ఉంటుందని నర్క్సే భావించారు. పొదుపు ద్వారా మూలధన సప్లై ఎక్కువగా లభ్యం కానప్పుడు ప్రచ్ఛన్న నిరుద్యోగులనే పొదుపుదారులుగా నర్క్సే భావించారు. వ్యవసాయరంగంలోని ప్రచ్ఛన్న నిరుద్యోగులందనీ ఇతర రంగాలకు తరలిస్తే మూలధన సంచయనం పెరిగి సంతులిత వృద్ధికి కావలసిన మూలధన లభ్యత పెరుగుతుందని నర్క్సే వాదన. నిజమూలధనాన్ని కల్పించే సామాజిక, వ్యవస్థాపరమైన పెట్టుబడులు సమకూర్చుకోవడానికి ప్రచ్ఛన్న నిరుద్యోగులను తరలించడం ద్వారా మూలధన కొరతను అధిగమించవచ్చని నర్క్సే భావించారు.

సంతులిత అభివృద్ధి కోసం వ్యవసాయ రంగంలో పెట్టుబడులు తప్పక పెట్టాలని నర్క్సే సూచించారు. ఇతర రంగాల అభివృద్ధి వలన ప్రజల ఆదాయం పెరిగితే ముందుగా వారు ఆహారధాన్యాల మీద ఎక్కువ ఖర్చు చేస్తారు కనుక వ్యవసాయరంగాన్ని అభివృద్ధి పరచక తప్పదని నర్క్సే అభిప్రాయం. వ్యవసాయ, పారిశ్రామిక రంగాల మధ్య సంతులనం (Balance) ఉండాలని, ప్రణాళికా బద్ధంగా వాటిని అభివృద్ధి పరచాలని నర్క్సే పేర్కొన్నారు. అలాగే దేశీయ, (Domestic), విదేశీ (Foreign) రంగాల మధ్య కూడా సంతులనం తప్పనిసరిగా ఉండాలని నర్క్సే భావించారు.

వివిధ వినిమయ వస్తువులకున్న డిమాండు వరుస క్రమంలోనే ఆ వస్తువులు ఉత్పత్తి చేసే పరిశ్రమలలో పెట్టుబడులు పెట్టాలని నర్క్సే పేర్కొన్నారు. లేదా ఏ రంగంలో అయితే తమకు వచ్చిన ఆదాయాలను ఖర్చు చేయడానికి వ్యక్తులు సిద్ధంగా ఉంటారో ఆ రంగాలలో పెట్టుబడులు పెట్టాలని నర్క్సే పేర్కొన్నారు. సంతులిత అభివృద్ధి వ్యూహాన్ని అనుసరించినట్లయితే కొరతలు ఉండవని, అలాగే అవసరాన్ని మించి ఉత్పత్తులు ఉండవని నర్క్సే పేర్కొన్నారు. పరిశ్రమలకు కావలసినంత మేర ముడి పదార్థాల ఉత్పత్తి ఉంటుంది. వినిమయదారుల కోర్కెలకు అనుగుణంగానే వివిధ వస్తు సేవల ఉత్పత్తులు ఉంటాయి. సంతులిత వృద్ధిలో ఉపయోగపడని వనరులు అనేవి ఉండవు. లభ్యమయ్యే ప్రతి వనరునూ పూర్తిగా ఉపయోగించుకోవడం జరుగుతుంది. సంతులిత వృద్ధిని ఒక సాధారణ సమతౌల్య (General Equilibrium) దృక్పథంతో చూడాలి. సమిష్టి డిమాండు సమిష్టి సప్లైకు సమానంగా ఉంటుంది. అలాగే ఉత్పత్తి నిష్పత్తులు అభిలషణీయం (Optimum) గా ఉంటాయి. పంపిణీ నిష్పత్తులు సైతం అభిలషణీయంగా ఉంటాయి.

## 7.6. లూయిస్ అభిప్రాయం

ఆర్థర్ లూయిస్ కూడా సంతులిత వృద్ధి వ్యూహాన్ని సమర్థించారు. అందుకు రెండు కారణాలు ఆయన చెప్పారు. ఆర్థిక వ్యవస్థ పురోగమిస్తున్నపుడు వివిధ రంగాల ఉత్పత్తుల ధరలు స్థిరంగా ఉండాలి. వాణిజ్య నిబంధనలు (Terms of Trade) అనుకూలంగా లేని రంగంలో అభివృద్ధి కుంటు పడుతుంది. అలాగే వివిధ రంగాలలో విస్తరణ ఆ రంగాల ఉత్పత్తులకున్న ఆదాయ వ్యాకోచ డిమాండుననుసరించి ఉండాలి. అట్లా ఉన్నప్పుడే విస్తరణను పరిమితం చేయగల అడ్డంకులను అధిగమించడం వీలవుతుంది. వివిధ రంగాల మధ్యే కాక వివిధ రంగాలలోని ఉపరంగాల మధ్య కూడా సంతులనం సాధించాలని లూయిస్ పేర్కొన్నారు. అందుకు కేంద్రీకృత ప్రణాళికా వ్యవస్థ ఉండాలని ఆయన భావించారు.

## 7.7. విమర్శ

హెచ్.డబ్ల్యు. సింగర్, ఎ.ఒ. హర్షమాన్, కురిహార వంటి ఆర్థిక శాస్త్రవేత్తలు సంతులిత వృద్ధి సిద్ధాంతాన్ని విమర్శించారు. సంతులిత వృద్ధి వ్యూహం అభివృద్ధి చెందుతున్న దేశాల సమస్యలను పరిష్కరించలేదని, సంతులిత వృద్ధిని సాధించడానికి కావలసిన వనరులు కూడా ఆ దేశాలకు లేవని నర్క్సే సిద్ధాంతంపై అనేక సందేహాలున్నాయని వారు అన్నారు.

వ్యవసాయ రంగాన్ని అభివృద్ధి చేయకుండా పారిశ్రామిక రంగ అభివృద్ధి సాధ్యం కాదు. పారిశ్రామిక రంగ అభివృద్ధికి పెద్ద ప్రోత్సాహం (Big Push) ఇవ్వదలచుకుంటే వ్యవసాయ రంగానికి కూడా పెద్ద ప్రోత్సాహం ఇవ్వాలి. కాని రెండు రంగాలను ఒకేసారి అభివృద్ధి పరచడానికి కావలసిన వనరులు చాలా దేశాలకు లేవు.

సింగర్ మహాశయుని ఉద్దేశ్యంలో పేదరికపు విషవలయాన్ని ఛేదించడానికి సంతులిత వృద్ధి వ్యూహం సరిపోదు. సంతులిత వృద్ధి వ్యూహం అభివృద్ధి పుంజుకున్న సమయంలో అనుసరించదగినదే కానీ అభివృద్ధి ప్రక్రియ ప్రారంభానికి దోహదపడదు. సింగర్ అభిప్రాయం ప్రకారం లభ్యమయ్యే వనరులను ఆర్థిక వ్యవస్థ విస్తరణకు దోహదం చేసే రంగాలలో, పరిశ్రమలలో ముందుగా ఉపయోగించడమే సరియైన అభివృద్ధి వ్యూహం అవుతుంది. మౌళిక వసతులను అభివృద్ధి చేయడానికి, విద్య, వైద్య సౌకర్యాలను విస్తరింపచేయడానికి వనరులను ముందుగా వినియోగించడం మేలని సింగర్ అభిప్రాయపడ్డారు.

కిండిల్ బర్గర్ అభిప్రాయం ప్రకారం సంతులిత వృద్ధి వ్యూహాన్ని అనుసరిస్తే పాత పరిశ్రమల ఉత్పత్తులకు డిమాండు క్రొత్త పరిశ్రమల ఏర్పాటుతో తగ్గుతుంది. ఉత్పత్తి కారకాలకు పాత, క్రొత్త పరిశ్రమల నుండి డిమాండు పెరగడంతో వాటి ధరలు పెరిగి ఉత్పత్తి వ్యయం పెరుగుతుంది. పై కారణాల వలననూ, మూలధన కొరత కారణంగానూ, కొన్ని పరిశ్రమలనో, కొన్ని రంగాలనో అభివృద్ధి చేయడం శ్రేయస్కరం అని కిండిల్ బర్గర్ అభిప్రాయపడ్డారు.

సంతులిత వృద్ధి సిద్ధాంతాన్ని ఇంకొక రకంగా చూస్తే కీన్స్ సిద్ధాంతాన్ని పేద దేశాలకు వర్తింపచేయడమే అవుతుంది. ఆర్థిక మాంద్య స్థితి నుండి బయట పడటానికి, డిమాండును పెంచేందుకు, వివిధ రంగాలలో పెట్టుబడులను ఒకేసారిగా పెంచేందుకు చర్యలు చేపట్టాలని కీన్స్ అభిప్రాయం. ఎందుకంటే అభివృద్ధి చెందిన దేశాలలో పరిశ్రమలు, యంత్రాలు, మేనేజర్లు, శ్రామికులు, వినిమయ అలవాట్లు అన్నీ

ఉన్నాయి. ఆర్థిక మాంద్య స్థితిలో తాత్కాలికంగా వాటి పాత్రను అవి పోషించడం లేదు. కాని పేద దేశాల సమస్య వేరు. పేదరిక విషవలయాన్ని ఛేదించడానికి కీన్స్ పరిష్కారం సరిపోదు. సంతులిత వృద్ధి వ్యూహాన్ని అనుసరించడానికి కావలసిన వనరులు కాని, నైపుణ్యంకాని, వ్యవస్థాగత ఏర్పాట్లు కాని, మూలధనం కాని అనేక పేద దేశాలకు లేవు.

## 7.8. అసంతులిత వృద్ధి సిద్ధాంతం

ఆర్థికాభివృద్ధి కోసం కొన్ని మౌళిక రంగాలనో, కొన్ని కీలకమైన పరిశ్రమలనో ఎంచుకోవడం అవసరమని, అట్టి వాటి అభివృద్ధి పైనే వనరులు, పెట్టుబడులు, ప్రయత్నం కేంద్రీకరించడం మంచిదని ఆల్బర్ట్ హర్షమన్ 'The Strategy of Economic Development' గ్రంథంలో పేర్కొన్నారు. సమతుల్య అభివృద్ధికి ఎలాంటి వనరులు, సామర్థ్యాలు అవసరమో అలాంటివే వర్ధమాన దేశాలలో కొరతగా ఉంటాయని, కనుక సంతులిత వృద్ధి లక్ష్యం అందుకోలేనిదని ఆయన అభిప్రాయపడ్డారు.

అభివృద్ధి చెందిన దేశాలలో ఆర్థిక మాంద్య స్థితి నెలకొన్న దశలో తగినంత డిమాండు తప్ప అన్నీ అంటే యంత్రాలు, కర్మాగారాలు, మేనేజర్లు, వినిమయ అలవాట్లు ఉంటాయి. కనుక ఆ పరిస్థితులలో సమిష్టి డిమాండు పెంచుకునే ఏర్పాటు చేసుకొంటే ఆర్థిక మాంద్య స్థితి నుండి బయట పడి అభివృద్ధి సాధ్యపడుతుంది కాని వర్ధమాన దేశాల పరిస్థితి వేరు. అక్కడ కర్మాగారాలు, యంత్రాలు తొలిదశలో ఉండవు. వాటిని నడపడానికి, నిర్వహించడానికి కావలసిన కార్మికులు, యాజమాన్యపు సామర్థ్యాలు కొరతగానే ఉంటాయి. ఉత్పత్తులకు డిమాండు సైతం తగినంతగా ఉండదు. అటువంటి స్థితిలో ఉన్న దేశాలు అన్ని రంగాలను ఒకేసారి అభివృద్ధి చేయగల స్థితిలో ఉండవు. ఒక వేళ వనరులు ఉన్నా వాటిని సక్రమంగా వినియోగించగల సామర్థ్యం ఉండదు. పరిశ్రమలను, వ్యవసాయరంగాన్ని ఒకేసారి అభివృద్ధి చేయగల సత్తా తొలిదశలో ఏదేశానికైనా ఉండదు. కనుక కీలకమైన రంగాలను, పరిశ్రమలను కొన్నింటిని ఎంచుకొని వాటి అభివృద్ధికి పాటుబడాలని హర్షమన్ అభిప్రాయపడ్డారు.

హర్షమాన్ అభిప్రాయంలో వర్ధమాన దేశాల్లో ప్రధాన సమస్య వనరుల కొరతకాదు. ఉన్న వనరుల సక్రమ సద్వినియోగమే ప్రధాన సమస్య. వాటిని వెలికి తీసుకుని వచ్చి వాటిని సక్రమంగా వినియోగించగల సత్తాను పెంపొందించుకొనడమే అని ఆయన భావించారు.

అసంతులిత వృద్ధి సిద్ధాంతం ప్రకారం కొన్ని ముఖ్య రంగాలలోనూ, పరిశ్రమలలోనూ పెట్టుబడి పెట్టినపుడు అవి వృద్ధి చెంది, వాటికి అనుబంధంగా ఉన్న రంగాలలో ఆ తరువాత పెట్టుబడి పెట్టడానికి అవకాశాలు ఏర్పడతాయి. కీలకమైన రంగాల నుండి అభివృద్ధి ప్రక్రియ మొదలై క్రమంగా అది ఇతర రంగాలకు వ్యాపిస్తుంది. ఒక రంగం అభివృద్ధి మరొక రంగ అభివృద్ధికి, ఒక పరిశ్రమ వృద్ధి మరొక పరిశ్రమ వృద్ధికి దారి తీస్తుంది.

## 7.9. బహిర్గత ఆదాలు

హర్షమన్ ప్రకారం క్రొత్త ప్రాజెక్టులను ప్రారంభించినపుడు అవి పాత ప్రాజెక్టుల వలన లభించే బహిర్గత ఆదాలను (External Economies) పూర్తిగా వినియోగించుకోగలుగుతాయి. అంతే కాక తరువాత నెలకొల్పే ప్రాజెక్టులకు అవసరమయ్యే బహిర్గత ఆదాలను సృష్టిస్తాయి. కొన్ని ప్రాజెక్టులు తాము సృష్టించే బహిర్గత ఆదాల కంటే వినియోగించుకునే బహిర్గత ఆదాలే ఎక్కువగా ఉంటాయి. ఇలాంటి ప్రాజెక్టులపై పెట్టే పెట్టుబడులను హర్షమన్ (Convergent series of Investment) గా పేర్కొంటారు. కొన్ని ప్రాజెక్టులు తాము ఉపయోగించుకునే బహిర్గత ఆదాల కంటే సృష్టించేవే ఎక్కువగా ఉంటాయి. ఇలాంటి ప్రాజెక్టులపై పెట్టే, పెట్టుబడిని (Divergent Series of Investment) గా పేర్కొనడం జరిగింది. ఈ రెండు రకాలైన పెట్టుబడులు అభివృద్ధికి దోహదపడేవే. కాని రెండవ రకం పెట్టుబడులు అభివృద్ధికి మరింతగా దోహదం చేస్తాయి.

ఏయే రంగాలను ముందుగా అభివృద్ధి పరచాలి అనే విషయంలో హర్షమన్ రెండు రకాలుగా పెట్టుబడులను వర్గీకరిస్తారు. మొదటి రకం పెట్టుబడులు ప్రత్యక్ష ఉత్పాదక కార్యక్రమాల (Directly productive Activities) ను పెంచేవి. రెండవ రకం పెట్టుబడులు సామాజిక మౌళిక వసతుల (Social over head capital) ను పెంచేవి. వీటినే సాంఘిక వ్యవస్థాపరమైన పెట్టుబడులుగా కూడా పిలవవచ్చు.

## 7.10 సామాజిక వసతుల కల్పనకై (SOC) పెట్టుబడులు :

విద్య, రవాణా, విద్యుత్, సాగునీరు, వైద్య, ఆరోగ్యం వంటి రంగాలను అభివృద్ధి పరచడం ద్వారా పరిశ్రమలను స్థాపించడానికి, వ్యవసాయ రంగాన్ని అభివృద్ధి పరచడానికి కావలసిన పూర్వ రంగాన్ని సిద్ధం చేసినట్లవుతుంది. మౌళిక వసతుల లభ్యత, వాటి నాణ్యత పైనే పారిశ్రామికీకరణ ఆధారపడుతుంది. ఈ రకపు పెట్టుబడుల మూలంగా ప్రత్యక్ష ఉత్పాదక కార్యక్రమాలలో ప్రైవేటు రంగం పెట్టుబడులు పెట్టడానికి తగిన ప్రేరణ ఏర్పడుతుంది. వ్యవసాయ, పారిశ్రామిక తదితర రంగాలకు కావలసిన ఉత్పాదకాలను తక్కువ ధరలకు సరఫరా చేయడానికి వీలవుతుంది. ఒక దేశం మొదటి దశలో పెట్టుబడులను మౌళిక వసతులను ఏర్పరచడానికో లేక ఉన్న వాటిని వృద్ధి చేయడానికో ఖర్చు చేయవచ్చు.


## 7.11 ప్రత్యక్ష ఉత్పాదక కార్యక్రమాలలో పెట్టుబడులు :

ప్రభుత్వం ప్రత్యక్షంగా కాని పరోక్షంగా కాని ప్రత్యక్ష ఉత్పాదక కార్యక్రమాలలో పెట్టుబడులు పెంచినపుడు మౌళిక వసతులకై డిమాండు పెరుగుతుంది. డిమాండు పెరిగిన కొద్దీ వాటి కల్పన కోసం వత్తిడి పెరుగుతుంది. దానితో వాటిని ఏర్పాటు చేయడం తప్పనిసరి అవుతుంది. అలాగే పరిశ్రమలు విస్తరించిన కొద్దీ, పారిశ్రామికీకరణ జరిగే కొద్దీ నిపుణులైన పనివారి కోసం సమర్థులైన నిర్వాహకుల కోసం డిమాండు పెరుగుతుంది. అంటే సామాజిక సేవలు విద్య, వైద్య, వృత్తి విద్యాసేవలను విస్తరించడం తప్పనిసరి అవుతుంది. వాటిని అందించడానికి పెట్టుబడులు పెట్టడం తప్పనిసరి అవుతుంది.

## 7.12. SOC and DPA మధ్య సంబంధం

మౌళిక వసతుల రంగానికి (SOC) ప్రత్యక్ష ఉత్పాదక కార్యక్రమాలకు (DPA) మధ్య ఉన్న సాంకేతిక పూరకత్వ సంబంధాన్ని (Technical Complementarity) అర్థం చేసుకోవాల్సి ఉంది. మౌళిక వసతుల రంగంలో పెట్టుబడుల యొక్క ప్రభావం పరిశ్రమల మీద ప్రత్యక్షంగా ఉండదు. పరిశ్రమలు నెలకొల్పడానికి వ్యవస్థాపకుడు ముందుకు రావడానికి, ఉత్పత్తి వ్యయం తగ్గి పెట్టుబడుల లాభదాయకతను పెంచడానికి SOC పై చేసే పెట్టుబడులు దోహదం చేస్తాయి. మారుమూల ప్రాంతాలలో రవాణా సౌకర్యాల విస్తరణ వలన వ్యవసాయ రంగానికి ఉపయోగం, అలాగే పరిశ్రమలు అక్కడ నెలకొల్పడానికి ప్రోత్సాహకంగా ఉంటుంది. ఇది తొలి దశ అనుసంధానం (Forward Linkages) కు ఉదాహరణ. వ్యవసాయ పారిశ్రామిక రంగాలలో పెట్టుబడులు మౌళిక వసతులకై డిమాండును పెంచుతుంది. ప్రభుత్వ ప్రైవేటు రంగాలపై వత్తిడి పెరిగి అవి ముందుకు వచ్చి మౌళిక వసతుల కల్పనకు దారి తీయవచ్చు. ఇది మలిదశ అనుసంధానానికి (Back Ward linkages) ఉదాహరణ

మొదట SOC నుండి DPA ద్వారానూ, DPA నుండి SOC ద్వారానూ అభివృద్ధి జరుగుతుందని హర్షమాన్ అభిప్రాయం. SOC నుండి DPA కు జరిగే అభివృద్ధి అధిక మూలధన పెట్టుబడుల వలన జరిగితే, DPA నుండి SOC అభివృద్ధి మూలధన పెట్టుబడుల కొరత ద్వారా అభివృద్ధి జరుగుతుందని హర్షమాన్ అభిప్రాయం. ఈ రెండు మార్గాలలో ఏదో ఒక దానిని ఎన్నుకోవాలి. ఈ రెండు రంగాలు సంతులితంగా ఒకేసారి వృద్ధి చెందడం అసాధ్యమని హర్షమన్ చెప్పారు. ఈ క్రింది రేఖా పటంలో ఈ విషయాన్ని విశదీకరించడం జరిగింది.




పై పటంలో $Q_1$ $Q_2$ $Q_3$ సమ ఉత్పత్తి రేఖలు. వివిధ మోతాదులలో DPA, SOC పెట్టుబడుల సమ్మేళనం ఇచ్చే జాతీయోత్పత్తిని ఈ సమ ఉత్పత్తి రేఖలు తెలుపుతున్నాయి. $Q_1$ మీద A దగ్గర ఉన్నాయనుకుందాం. SOC ఎక్కువగా ఉన్నాయనుకుంటే ప్రత్యక్షంగా ఉత్పత్తి పెరగదు. కాని అది DPA వ్యయాన్ని తగ్గించి $A^1$ కు దారి తీస్తుంది. DPA వ్యయం లో మిగులు SOC కు ప్రత్యామ్నాయం కాదు. కాని అలా ఉత్పత్తిని B వరకు పెంచుతుంది.

B అనేది $Q_2$ ఉత్పత్తి యొక్క సామాజిక వ్యయం. పేద దేశాలు A నుండి B కు వెళ్ళేందుకు అయ్యే వ్యయాన్ని భరించే స్థితిలో ఉండవు. ఎందుకంటే A నుండి B కు వెళ్ళడానికి వ్యవస్థాపక సామర్థ్యాలు కూడా కావాలి. అలాంటి సామర్థ్యాల కొరత ఎప్పుడూ ఉంటూనే ఉంటుంది. కాని A నుండి $A^1$కు వెళ్ళేందుకు కావలసిన పెట్టుబడులు పెట్టవచ్చు. ఇది అంతిమ ఉత్పత్తులకు డిమాండు పెంచుతుంది. అంతేకాక ఉత్పత్తి వ్యయాన్ని తగ్గిస్తుంది. పెరిగిన లాభదాయకత వలన $A^1$ నుండి B కు వెళ్ళడం సాధ్యపడుతుంది. ఈ రకమైన అభివృద్ధి SOC ద్వారా జరిగేది. ఇంకొక రకంగానూ అభివృద్ధి సాధ్యమవుతుంది. అది DPA ద్వారా జరిగేది. పటిష్ఠమైన ప్రైవేటు రంగం ఉంటే A నుండి $B^1$ కు అభివృద్ధిని తీసుకొని వెళ్ళవచ్చు. అయితే SOC కొరత వలన లాభదాయకత తగ్గుతుంది. రాజకీయ ఒత్తిడి వలన మౌళిక వసతుల సౌకర్యాలు పెరిగితే $B^1$ నుండి B కు వెళ్ళడం సాధ్యమవుతుంది. హర్షమాన్ దృష్టిలో ఈ రెండు మార్గాలలో ఏదో ఒక దాన్ని ఎంచుకొని అభివృద్ధిని సాధించాలి. తొలిదశ, మలిదశ అనుసంధానం ఫలితాలు ఎక్కువగా ఉన్న రంగాలలో పెట్టుబడి పెట్టడం శ్రేయస్కరమని హర్షమన్ భావించాడు.

## 7.13 ముందు, వెనుక అనుబంధాలు (Forward and backward Linkages)

వివిధ పరిశ్రమలకు, రంగాలకు మధ్య ఉన్న సంబంధం (Linkages) ను కూడా పరిగణనలోకి తీసుకోవాలని హర్షమాన్ అభిప్రాయపడ్డారు. ఒక ప్రాజెక్టును ప్రారంభించినప్పుడు ఆ ప్రాజెక్టును స్థాపించడానికి, నిర్వహించటానికి అనేకం కావలసి వస్తాయి. ఆ ప్రాజెక్టు వలన అనేక ఇతర పరిశ్రమల ఉత్పత్తులకు, అనేక ఇతర ఉత్పాదక కార్యక్రమాలకు డిమాండ్ ఏర్పడుతుంది. అందువలన ఆయా పరిశ్రమలలో, ఉత్పాదక కార్యక్రమాల్లో పెట్టుబడులు పెరుగుతాయి. దీనినే వెనుక అనుబంధం (Backward Linkage) గా అభివర్ణించారు. అట్లాగే ప్రాజెక్టు పూర్తి అయ్యాక కొన్ని రంగాల్లో, పరిశ్రమల్లో పెట్టుబడులు పెట్టటం లాభదాయకం అవుతుంది. దీనిని ముందు అనుబంధం (Foward Linkage) గా అభివర్ణించారు. ఈ రెండు రకాల ఫలితాలను కూడి మొత్తం ఫలితాలను అంచనా వేస్తారు. ఫలితాలు ఎక్కువగా ఉండే ప్రాజెక్టులను ఎంచుకోవాలి అని హర్షమాన్ ప్రతిపాదించారు. ఉదాహరణగా ఆయన ఇనుము - ఉక్కు పరిశ్రమను పేర్కొంటారు. వివిధ దశల్లో ఇనుము - ఉక్కు పరిశ్రమ వలన పెట్టుబడులు, ఉపాధి అవకాశాలు పెరుగుతాయి. కనుక అటువంటి పరిశ్రమలను ముందుగా వృద్ధి చెయ్యటం అవసరమని హర్షమాన్ అభిప్రాయపడ్డారు.

వెనుకబడిన దేశాలు వ్యవసాయం మీద ఎక్కువగా ఆధారపడతాయి. వ్యవసాయ రంగానికి, గృహ పరిశ్రమలకు వెనుక అనుబంధాలు (Back ward linkages) ఎక్కువగా ఉండవు. అలాగే వ్యవసాయరంగ ఉత్పత్తులలో ఎక్కువ భాగం దేశీయంగా వినియోగించబడతాయి. అందువలన ముందు అనుబంధాలు (Forward Linkages) కూడా ఎక్కువ ఉండవు. ముందు, వెనుక అనుబంధాల దృష్ట్యా పారిశ్రామీకరణ వలన వర్ధమాన దేశాలు ఎక్కువ ప్రయోజనం పొందగలవని హర్షమాన్ అభిప్రాయపడ్డారు.

అభివృద్ధి చెందుతున్న దేశాలు ఒకేసారి ఉత్పత్తి ప్రక్రియలోని అన్ని దశలను నెలకొల్పుకొనే స్థితిలో ఉండవు. ఉత్పత్తి యొక్క చివరి దశ నుండి పరిశ్రమలను నెలకొల్పుకోవడం మంచిదనే అభిప్రాయం హర్షమాన్ వెలిబుచ్చారు. అంటే విడి భాగాలను దిగుమతి చేసుకొని వాటిని వినియోగ వస్తువులుగా మార్చే పరిశ్రమలను నెలకొల్పవచ్చునని సూచించారు. హర్షమాన్ వీటిని ఆఖరి పరిశ్రమలుగా పేర్కొన్నారు. ఈ ఆఖరి పరిశ్రమలకు వెనుక అనుబంధాలు (Backward Linkages) ఎక్కువగా ఉంటాయి.

వ్యూహాత్మకంగా అసంతులితను తీసుకొని రావాలని హర్షమాన్ తన గ్రంధంలో పేర్కొన్నారు. కొన్ని రంగాలను శీఘ్రంగా వృద్ధి చెయ్యటం, మరికొన్ని రంగాలలో మిగులు ఉత్పత్తి పాటవాల రూపంలో అసంతులితానికి వ్యూహం పన్నటం అసంతులిత సిద్ధాంతంలో ముఖ్యమైన అంశం. సంతులిత వృద్ధి అనేది పేద దేశాలకు అందని పండు కనుక వ్యూహాత్మకంగా అసంతులితను పెంపొందించటమే లక్ష్యంగా పేద దేశాలు పెట్టుబడులు పెట్టాలని ఆయన సూచించారు. వనరుల లేమి తోనూ, వాటి సద్వినియోగానికి కావలసిన సమర్ధత లేమితోనూ సతమతమయ్యే దేశాలకు అభివృద్ధి తొలి దశలో అసంతులిత వృద్ధే సరైన పరిష్కారమని సిద్ధాంతీకరించారు. దీని తర్వాత దీన్ని అభివృద్ధి చెయ్యాలి, ఎంత మేర అభివృద్ధి చెయ్యాలి, ఎట్లా అభివృద్ధి చెయ్యాలి అన్న అంశాలను ప్రణాళికా బద్ధంగా పరిశీలించి పరిష్కరించకపోతే ఉన్న వనరులను గరిష్ఠ ప్రయోజన దిశగా వినియోగించటం కుదరదని ఆయన పేర్కొన్నారు.

## 7.14 విమర్శ

కొన్ని రంగాలను ఎంచుకొని, వాటిలోనే పెట్టుబడులు పెట్టాలని అసంతులిత సిద్ధాంతం చెప్తుంది. కాని కొన్ని రంగాలనే అభివృద్ధి చేసినందున మిగిలిన రంగాలు అభివృద్ధికి నోచుకోవు. ఉదాహరణకు వస్తు ఉత్పత్తి రంగానికి ప్రాధాన్యతనిస్తే, మౌలిక వసతుల రంగం కుంటుపడుతుంది. పారిశ్రామిక రంగానికి ప్రాధాన్యతను యిస్తే, వ్యవసాయరంగ అభివృద్ధి కుంటుపడుతుంది. ప్రజల ఆదాయం పెరిగితే అన్ని రకాల వస్తు సేవలకు డిమాండ్ పెరుగుతుంది. కాని అన్ని రంగాలు అభివృద్ధి చెందనందున అనేక వస్తుసేవలకు తీవ్రమైన కొఱత ఏర్పడే ప్రమాదం ఉంది. ద్రవ్యోల్బణ ప్రమాదం ఈ రకమైన అర్థిక వ్యూహంలో తప్పనిసరిగా ఉంటుంది.

పెట్టుబడులను ఏ రంగంలో ఎక్కువ పెట్టాలి అన్న విషయమై ఎక్కువ చర్చ జరిగింది. కాని అందుకు గల అవరోధాలను, ఆటంకాలను అధిగమించటం ఎట్లాగో చెప్పలేదు. వనరులను ఒక రంగం నుండి మరొక రంగానికి మార్చటమూ తేలికైన పనికాదు. అట్లాగే సంతులిత సిద్ధాంత పరిమితులు గురించి చర్చించినప్పుడు పేర్కొన్న వనరుల, నిర్వహణా సామర్ధ్యాల కొరత ఇక్కడ కూడా వర్తిస్తుంది.

ఈ సిద్ధాంతంలో అసమతూకం ఉండాలని చెప్పారు. కాని అభిలషణీయమైన (optimum) అసమతూకం లేక అసంతులితను గురించి చెప్పలేదు. ప్రోత్సాహం, ఒత్తిడుల వలన పెట్టుబడులకు ప్రేరణ లభిస్తుందని పేర్కొనటం జరిగింది. కాని వెనుకబడిన దేశాలు ఒత్తిడులను, అసంతులితను తట్టుకొనలేకపోతే అనేక క్లిష్ట పరిస్థితులను అవి ఎదుర్కొనవలసి ఉంటుంది. ఈ సిద్ధాంతం ప్రకారం అంతర్గత వనరుల మధ్య గమన శీలత ఉన్నచోట ప్రోత్సాహం ద్వారా అభివృద్ధి ఏర్పడుతుంది. కాని వెనుకబడిన దేశాలలో వనరుల గమన శీలత తక్కువగా ఉండటమో, అసలు లేకపోవటమో జరుగుతుంది. అప్పుడు వనరులు ఒక రంగం నుండి మరొక రంగానికి మారటం అంత సులభం కాదు. హర్షమాన్ సిద్ధాంతంలో తీసుకొని రాదల్చుకొన్న అసంతులితానికి పరిమితులు కావు. పరిగణనలోకి తీసుకొనవలసిన అంశమల్లా అసంతులితం వ్యూహాత్మకంగా సరైన రంగాలలోనే ఉండాలి. అంటే ఏ రంగాలకైతే అనుసంధాన సూచికలు (Linkage Index) ఎక్కువగా ఉంటాయో, ఆ రంగాలలో అసంతులితం ఎక్కువగా ఉండాలి. కాని తీసుకొని రాదల్చుకొన్న అసంతులితానికి కూడా కొన్ని పరిమితులు ఉండటం వాంఛనీయం అవుతుంది.

## 7.15 సంతులిత, అసంతులిత సిద్ధాంతాల మధ్య సారూప్యత, తేడాలు

సంతులిత, అసంతులిత సిద్ధాంతాలు పరస్పరం వ్యతిరేకమయినవిగా కన్పిస్తాయి. కాని ఈ రెండు సిద్ధాంతాల మధ్య కొన్ని అంశాలకు సంబంధించి సారూప్యత కూడా ఉంది. వాటిని గురించి తెలుసుకుందాం.

ఒక నిర్ణీత కాల వ్యవధిలో గరిష్ఠ ఆర్థికాభివృద్ధి రేటును సాధించటమే ఈ రెండు వ్యూహాల లక్ష్యం. అయితే అసంతులిత వ్యూహ కర్తలు పెరుగుదల రేటుకు అసంతులితానికి మధ్య సంబంధం ఉన్నదని, కనుక అసంతులితాన్ని తీసుకొని రావటమే లక్ష్యంగా పెట్టుబడులు పెడితే గరిష్ట అభివృద్ధి సాధ్యమని అంటారు.

అన్ని రంగాలలో ఉత్పత్తి పాటవాన్ని పూర్తిగా వినియోగించుకోగల్గినప్పుడే వృద్ధిరేటు గరిష్టంగా ఉంటుందని సంతులిత వాదుల అభిప్రాయం. అయితే మౌళిక వసతుల రంగంలో మిగులు ఉత్పత్తి పాటవాన్ని నెలకొల్పవలసి ఉంటుందని వారు గుర్తించారు. ఎందుకంటే ఈ రంగంలో ఉత్పత్తి పాటవాన్ని సమకూర్చుకోవటానికి చాలా సమయం పడుతుంది. అందువలన ఒక దశలో అవసరమైనదాని కంటే ఎక్కువ ఉత్పత్తి పాటవాన్ని సమకూర్చుకోవటం అవసరం అని వారు అనుకున్నారు.

అసంతులిత వ్యూహ కర్తలు పెట్టుబడులను, పెట్టుబడులు పెట్టడానికి గల ప్రేరణకు మధ్య సంబంధాన్ని గుర్తించి, కొన్ని రంగాలలో ఉత్పత్తి పాటవాల కొఱత ఉండేటట్లుగా చేయాలని వాదించారు. వెనుకబడిన రంగాలలో పెట్టుబడులు పెట్టటానికి గల అవకాశాలు, ధరల పెరుగుదల వలన ప్రైవేటు పెట్టుబడులు వెనుకబడిన రంగాలలో పెరుగుతాయి. ఆ రంగాలలో నూతన ఆవిష్కరణలు జరిగి, ఉత్పాదకత పెరిగి, జాతీయ ఆదాయంలో ఆ రంగాల వాటా పెరుగుతుందని వారు భావించారు. అందువలన పొదుపు పెరిగి, వృద్ధి రేటు విస్తృతం అవుతుందని, డిమాండ్, సాంకేతిక పరిమితులను కొంతవరకు అధిగమించగల్గిన స్థితి ఏర్పడుతుందని వారు అభిప్రాయపడ్డారు. ఇందువలన సంతులిత వ్యూహం అనుసరించినందువలన వచ్చే వృద్ధి రేటు కంటే ఎక్కువ వృద్ధి రేటునే సాధించటానికి వీలు అవుతుందని వారు అనుకున్నారు.

బహిర్గత ఆదాలు (External Economies) కు రెండు సిద్ధాంతాలలోను ప్రాధాన్యం ఉంది. బహిర్గత ఆదాల దృష్ట్యా సంతులిత, అసంతులిత సిద్ధాంతాలకు కేంద్రీకృత ప్రణాళికా బద్ధమైన సమన్వయం, అజమాయిషీ అవసరం అవుతాయి. పైకి ఒక సంతులిత వ్యూహానికే అటువంటి అవసరం ఉందనిపించవచ్చు. ఎందుకంటే పెట్టుబడుల నిర్ణయాల మధ్య సమన్వయం తీసుకొని రావటం సంతులిత వ్యూహం కనుక కాని ఆచరణలో రెండు సిద్ధాంతాలకు కేంద్రీకృత సమన్వయం అవసరం. ప్రైవేటు సమిష్టి లాభదాయకతల మధ్య ఎప్పుడూ తేడాలు ఉంటాయి. లాభదాయకత తక్కువగా ఉన్నప్పుడు పెట్టుబడులు పెట్టవలసిన రంగాలలో పెట్టుబడులు పెట్టటానికి ప్రైవేటు రంగం ముందుకు రాకపోవచ్చు. అటువంటి సందర్భంలో తగిన ప్రోత్సాహకాలను ప్రభుత్వం కల్గించవలసి ఉంటుంది. అలాగే కేవలం ప్రైవేటు పెట్టుబడిదారుల చొరవ, పెట్టుబడుల మీదే ఆధారపడితే ఒక్కోసారి తగినంత పెట్టుబడి కొన్ని రంగాలలోకి వెళ్ళకపోవచ్చు. అందువలన ప్రణాళికా బద్ధమైన సమన్వయం, ప్రోత్సాహం అవసరం అవుతాయి.

## 7.16. ముగింపు :

సంతులిత, అసంతులిత వృద్ధి వ్యూహాల్లో ఏ ఒక్కటీ దానికదే సత్వర అభివృద్ధి సాధనకు సాయపడకపోవచ్చు. దేని పరిమితులు దానికి ఉన్నాయి. కనుక ఒక ఆర్థిక వ్యవస్థలో నెలకొన్న కాలమాన పరిస్థితులను బట్టి, అభివృద్ధి దశను బట్టి, ఆ దేశానికి తగిన వ్యూహాన్ని రచించుకోవాల్సి ఉంటుంది. రెండు సిద్ధాంతాల ప్రకారం పెట్టుబడులు భారీగా పెట్టవలసి ఉంటుంది. కనుక ప్రభుత్వ జోక్యమూ, ప్రణాళికా బద్ధంగా వ్యవహరించటమూ అవసరం అవుతాయి. అలాగే ప్రభుత్వ, ప్రైవేటు రంగాలకు మధ్య పెట్టుబడులకు సంబంధించిన నిర్ణయాలలో సమన్వయమూ అవసరమే.

## 7.17. స్వయం సమీక్షా ప్రశ్నలు

1. సంతులిత వృద్ధి సిద్ధాంతాన్ని వివరించండి
2. అసంతులిత వృద్ధి సిద్ధాంతాన్ని విమర్శనాత్మకంగా విపులీకరించండి.
3. సంతులిత, అసంతులిత వృద్ధి సిద్ధాంతాలను వివరించి, వాటి మధ్య సారూప్యతలను, తేడాలను తెలియజేయండి
4. అభివృద్ధి చెందిన దేశాలకు అనువైన అభివృద్ధి వ్యూహాల గురించి చర్చించండి.

## 7.18. చదువదగిన గ్రంథాలు


(1) R. Nurksei : Problems of Capital Formation in under developed countries

(2) A.O. Hirsuhman : The Strategy of Economic Development, 1958

(3) Gerald M. Meir : Leading Issues in Economic Development, Chapter VI. A.I and A.

(4) W. Arthur Lewis : Economic Development with unlimited Supplies of labour

(5) Benjamin Higgins : Economic Development

పాఠం - 8.1

# బిగ్ - పుష్ సిద్ధాంతము (లేదా) రోసెన్ స్టీన్ రోడాన్ 'భారీ ప్రయత్న' సిద్ధాంతము

## 8.1.0 లక్ష్యం

ఈ పాఠ్యాంశమును చదువుట ద్వారా ఆచార్య పాల్. యస్. రొసెన్ స్టీన్ రొడాన్ (Prof Paul. N. Roseustein Rodan) అల్పాభివృద్ధి చెందిన దేశాలలో నెలకొని యున్న ఆర్థికాభివృద్ధి ఆటంకములను అధిగమించి వృద్ధి మార్గములో పయనించుటకు భారీ పెట్టుబడులతో కూడిన సమగ్ర విధానం అనగా ఆర్థిక వ్యవస్థ "భారీ పెట్టుబడి" అను సాధనముతో ముందుకు పోవాలి అని వివరించిన అంశాలను గురించి తెలుసుకుంటాము. ఈ పాఠ్య భాగం చదువుట వలన అవిభాజ్యతలు ఏర్పడతాయి. ఈ అవిభాజ్యతలను తొలగించుటకు ఎక్కువ మొత్తంలో పెట్టుబడి అనగా భారీ వ్యయం అవసరం అవుతుంది. ఈ భాగం చదువుట వలన ఉత్పత్తి ఫలంలో ఏర్పడే అవిభాజ్యతలు, డిమాండ్ అవిభాజ్యతలు, పొదుపులో ఏర్పడే అవిభాజ్యతల గురించి తెలుసుకుంటారు.

విషయసూచిక :


8.1.1 ఉపోద్ఘాతం

8.1.2 అవిభాజ్యతలు

8.1.2.1 ఉత్పత్తి ఫలములో అవిభాజ్యతలు

8.2.2 డిమాండ్ అవిభాజ్యతలు

8.2.3 పొదుపు అవిభాజ్యతలు

8.2.4 మానసిక అవిభాజ్యతలు

8.3 విమర్శనాత్మక పరిశీలన

8.4 ముగింపు

8.5 ముఖ్యపదాలు

8.6 నమూనా ప్రశ్నలు

8.7 చదువదగిన గ్రంథాలు


## 8.1.1 ఉపోద్ఘాతం

భారీయత్న సిద్ధాంతమును ఆచార్య పాల్ యస్. రోసన్ స్టీన్ రొడాన్ ప్రతిపాదించారు. వెనుకబడిన దేశాలలో అభివృద్ధి అరోధాలను తొలగించి శ్లాఘ్యమైన ప్రగతిని భారీ పెట్టుబడి యత్నము ద్వారా సాధించవచ్చు. ఆర్థిక వ్యవస్థలో వృద్ధి మరియు ప్రగతి సాధించాలి. అంటే చిన్న పెట్టుబడి మొత్తాలు సరిపోవు. ఒక నిశ్చియ స్థితి కంటే తక్కువ పెట్టుబడి పెట్టినట్లైన అది ఉపయోగంలేకపోగా పేదరిక విషవలయాన్ని ఛేదించలేదు. ఈ అభివృద్ధి ప్రక్రియ స్థిరంగా మరియు అడ్డంకులు లేకుండా లేదు. ఇది విచ్ఛిన్నత (Discontinuity) త్వరగా ముందుకుపోవు (jump), అధిక పెట్టుబడి (lump) అను అంశాలలో అభివృద్ధిని కూడి ఉన్నాయి. వెనుకబడిన దేశాలలో ఆర్థిక వ్యవస్థ దీర్ఘ కాలం వరకు స్థిరంగా ఉండుట వలన చిన్న మొత్తాలలో పెట్టుబడి అభివృద్ధికి దోహదపడలేదు.

(Rodan) రొడాన్ తన సిద్ధాంతమును వివరించుటకు MIT Study ని తీసుకున్నారు (MIT - Mathew institute of Technology). రొడాన్ ప్రకారం ఆర్థిక వ్యవస్థలో ఆర్థిక పథకాలు విజయవంతం కావాలంటే భారీ స్థాయి పెట్టుబడి అవసరం. ఈ సిద్ధాంతను ఒక వైమానిక ఉదాహరణ ద్వారా వివరించారు. విమానం పైకెగిరి ఆకాశంలో తనస్థాయిని చేరుకునే వరకు కనీస వేగంతో భూమిపై పరుగెత్తాలి. (ground speed) అనే విదంగా ఆర్థిక వ్యవస్థ వృద్ధి మార్గమును చేరుటకు ఒక భారీ పెట్టుబడి ప్రారంభంలో అవసరమవుతుంది. ఈ భారీ పెట్టుబడి విమానమునకు భూమి పైన కావలసిన వేగములాంటిదే.

వెనుకబడిన దేశాలలో ఆధునిక పరిశ్రమలలో పెట్టుబడి పెట్టుటకు పరిధి తక్కువగా ఉంది. ఎందుకనగా ఈ పరిశ్రమలలో పెట్టుబడి అనేది భారీగా ఉంది. ఆధునిక ఉత్పత్తి పద్ధతులు మరియు పంపిణీ పద్ధతులను అనుసరించినట్లైన లాభాలు ఎక్కువగా ఉంటాయి. ప్రవేటు వ్యక్తులు మరియు ప్రత్యేకంగా వ్యక్తులుగాని పెట్టుబడి పెట్టిన అది లాభదాయకం కాదు. వీరు అంతా కలసి పెట్టుబడి పెట్టినట్లైన లాభాలు పెరుగుతాయి. బెంజిమన్ హిగ్గిన్స్ ప్రకారం ఆగి ఉన్న కారు కదలాలి అంటే ఎక్కువ శక్తి (లేదా) 'భారీ ప్రయత్నం' మెల్లమెల్లగా పెంచిన కారు కదులుతుంది అని వివరించారు.

ఈ భారీయత్న సిద్ధాంతం బహిర్గత ఆదాలు అనే సాంప్రదాయ భావనకు ఆధునిక వివరణ. ఈ బహిర్గత ఆదాలను మొదట మార్షల్ (Marshall) వివరించారు. తర్వాత ఈ భావనను ఉత్పత్తి వివరణలోనే కాక అభివృద్ధి వివరణలో కూడా ఆధారంగా తీసుకున్నారు. బహిర్గత ఆదాలను ఉదాహరణ ద్వారా ఈ విధంగా వివరించారు. రెండు పరిశ్రమలు A మరియు B ఉన్నది. ఆర్థిక వ్యవస్థలో ఉన్నట్లైన సాంకేతిక అవిభాజ్యతల సమస్య ఎదుర్కొనుటకు A పరిశ్రమ విస్తరణ ప్రక్రియ చేపడుతుంది. ఈ A పరిశ్రమ కొన్ని అంతర్గత ఆదాలను కలిగి ఉంది. A పరిశ్రమ ఉత్పత్తిని B పరిశ్రమలో ఉత్పత్తిలో ఉపయోగించే కారకంగా వాడిన A పరిశ్రమ యొక్క అంతర్గత ఆదాల లాభాలు B పరిశ్రమకు విత్తమైన బహిర్గత ఆదాలుగా లాభాలు సంభవిస్తాయి. B పరిశ్రమలో ఈ విధమైన లాభాలు A పరిశ్రమలో ఉన్న ఉత్పత్తి కారకాల ధర తక్కువగా ఉండుట వలన సంభవిస్తుంది. ఈ లాభాల వలన B పరిశ్రమలో పెట్టుబడి పెరిగి విస్తరణ జరుగుతుంది. ఈ విస్తరణ వలన B పరిశ్రమ A పరిశ్రమ ఉత్పత్తిని ఎక్కువ డిమాండ్ చేయుట వలన B లాభాలు పెరుగుతాయి మరియు A పరిశ్రమ కూడా B పరిశ్రమ డిమాండ్‌కు అనుగుణంగా పెట్టుబడిని పెంచుట ద్వారా A పరిశ్రమ కూడా విస్తరింపబడుతుంది. కాబట్టి ఆర్థిక వ్యవస్థలో అభివృద్ధికి బహిర్గత ఆదాలు మరియు అవిభాజ్యము ముఖ్యమైన నిర్ణాయకాలు.

బహిర్గత ఆదాలలో తేడాలు అనేది నిశ్చల సిద్ధాంతమునకు మరియు వృద్ధి సిద్ధాంతమునకు మధ్య తేడాను వివరించుటలో ప్రాముఖ్యమైనది. నిశ్చల సిద్ధాంతంలో పోల్చిన వృద్ధి సిద్ధాంతంలో బహిర్గత ఆదాలు తక్కువ ప్రాముఖ్యం కలిగి ఉన్నాయి. బహిర్గత ఆదాలు ముఖ్యమైనవి ఎందుకనగా ఈ ఆదాలు మార్కెట్‌ను విస్తరించి అభివృద్ధి ప్రక్రియకు దోహదపడతాయి. వృద్ధి సిద్ధాంతంలో స్వభావ సిద్ధంగా అసంపూర్ణమైన పెట్టుబడి మార్కెట్ వలన, అసంపూర్ణ పరిజ్ఞానం వలన, నష్టభయము విత్తములో లభించు లాభాలు, సమతౌల్య స్థితిని భంగ పరిచే సాంకేతిక బహిర్గత ఆదాల వలన బహిర్గత ఆదాలు సంవృద్ధిగా ఉన్నాయి. బహిర్గత ఆదాల వలన అవిభాజ్యతలు (లేదా) నిర్దిష్టమైన అప్రయోజనం వలన అభివృద్ధి అవరోధాలు ఏర్పడతాయి. రోడాన్ ప్రకారం ఈ అవిభాజ్యతలను భారీ పెట్టుబడి అనగా భారీ యత్నం ద్వారా నివారించవచ్చు. మూడు రకాలైన అవిభాజ్యతలను రోడాన్ వివరించారు.

## 8.1.2. అవిభాజ్యతలు

1. ఉత్పత్తి ఫలంలో అవిభాజ్యతలు
2. డిమాండ్ అవిభాజ్యతలు
3. పొదుపు సప్లయిలో అవిభాజ్యతలు

**8.1.2.1. ఉత్పత్తి ఫలంలో అవిభాజ్యతలు :** ఉత్పత్తి ప్రక్రియలో, ఉత్పత్తిలో ఉత్పాదకము (input) లో అవిభాజ్యతలను వివరించారు. ఈ అవిభాజ్యతలు పెరుగుతున్న ప్రతిఫలాలను ఇస్తాయి. ఈ పెరుగుతున్న ప్రతిఫలాల వలన ఉత్పత్తి, ఆదాయం మరియు ఉద్యోగిత పెరుగుతుంది. మూలధన ఉత్పత్తి నిష్పత్తి తగ్గుతుంది. మూలధన ఉత్పత్తి నిష్పత్తిని 4:1 నుండి 3:1 కి తగ్గించడానికి పెరుగుతున్న

ప్రతిఫల సూత్రం ముఖ్యమైన పాత్ర నిర్వహిస్తుంది అని రొడాన్ వివరించారు. సాంఘీక వ్యవస్థాపన మూలధనము (Social overhead capital (SOC), అనేది ప్రాముఖ్యమైన ఉదాహరణ. సాంఘీక వ్యవస్థాపన మూలధనంలో విద్యుచ్ఛక్తి ఉత్పత్తి రవాణా, సమాచారం మరియు ప్రభుత్వ ప్రయోజన సేవలు (Public Utility Service) భారీ పరిమాణంలో పెట్టుబడిని కలిగి ఉంటాయి. మొట్టమొదటగా ప్రారంభించాలి అంటే ప్రారంభ భారీ పెట్టుబడి అవసరం. ఈ ప్రక్రియ అభివృద్ధి చెందుతున్నప్పుడు మరియొక్క సామర్థ్యవంతమైన పెట్టుబడి పెట్టుట వలన, మెరుగైన పద్ధతిలో వనరులను ఉపయోగించుట వలన వ్యయం తగ్గి లాభాలు పెరుగుతాయి. వెనుకబడిన దేశాలలో వివిధ రకాలైన ప్రభుత్వ utility వలన ఈ పెట్టుబడి మొత్తంలో 30 - 40 శాతం ఉంటుంది. సాంఘీక వ్యవస్థామూలధనం సేవల వలన అపరోక్ష స్థితిలో ఉపయోగకరమైనది. కాని దీనికి ఫలకాలము ఎక్కువగా ఉంటుంది. (Long gestation period) సాంఘీక వ్యవస్థామూల ధనం కొరకు ఎక్కువ పరిమాణంలో పెట్టుబడి అవసరం కాబట్టి వెనుకబడిన దేశాలు వారి ఆదాయం నుండి పెట్టుబడి స్థాయి పెంచాలి. అవి తర్వాత గతిన ప్రతిఫలం ఇచ్చే ఉపయోగకరమైన పెట్టుబడి పెట్టే వ్యవస్థకు ప్రాముఖ్యత ఇవ్వాలి.

సాంఘీక వ్యవస్థా మూలధనము వలన పెరిగే అవిభాజ్యతలకు సహాయపడే కారణాలు :

1) కాల వ్యవధిలో అవిభాజ్యతలు (ప్రత్యక్ష ఉపయోగకరమైన పరిశ్రమలు స్థాపించినప్పటికి సాంఘీక వ్యవస్థా మూలధనం విభక్తమైనది.

2) మన్నికలో అవిభాజ్యతలు (సాంఘీక వ్యవస్థా మూలధనం ఫలకాలం ఎక్కువగా ఉండుట వలన తక్కువ మూలధనం లాభదాయకమైనది కాదు)

3) ఫలకాలం ఎక్కువగా ఉండుటచే ఏర్పడే అవిభాజ్యతలు (ఇతర రంగంలో పెట్టిన పెట్టుబడి పోల్చిన సాంఘీక వ్యవస్థా మూలధనం పెట్టుబడి ఫలం వెనుకబడి ఉన్నది)


4) వివిధ ప్రజోపయోగ పరిశ్రమల మిశ్రమం కల్గి ఉంటుంది. (industry mix of public utilities)

సాంఘీక వ్యవస్థా మూలధనం తప్పక తర్వాతిగతిన అభివృద్ధి చేయాలి. వేరుగా ఉన్న సౌకర్యాలు లాభదాయకమైనవి కావు

వెనుకబడిన దేశాలలో సరిపడినంత వ్యవస్థా మూలధనం లేకపోవుట వలన ఏర్పడిన అడ్డంకులును (అవరోధములను) తొలగించుటకు అవిభాజ్యతలు భారీ పెట్టుబడి అత్యావశ్యకతను తెలియజేస్తాయి. వెనుకబడిన దేశాలలో ప్రముఖమైన సమస్య పోషకార్థికాభివృద్ధి. ఈ అభివృద్ధి సాంఘీక వ్యవస్థా మూలధనం విస్తరణ, సృష్టి అవసరం. వీటి ద్వారా పెట్టుబడి స్థాయిని పెంచవచ్చు. ఈ విధమైన అవస్థాపన సదుపాయ కార్యక్రమాల విస్తరణ అభివృద్ధి ప్రారంభ దశలో ఎక్కువ సామర్థ్యంను సృష్టిస్తాయి. ఈ విధమైన రంగంలో పెట్టిన పెట్టుబడి మిగిలిన ఉత్పత్తి రంగాలలో పెట్టిన పెట్టుబడితో పోల్చిన వాటి ఫలకాలం ఎక్కువగా ఉంటుంది. ఈ విధమైన పెట్టుబడిని 'భారీ మూలధనం' (lumpiness capital) అంటారు. ఇది బహిర్గత ఆదాలను ఆర్థికాభివృద్ధికి అవసరమైన మార్గాన్ని కల్పిస్తుంది.

**8.2.2. డిమాండ్ అవిభాజ్యతలు :** రొసెన్ స్టీన్ రొడాన్, ఆచార్య రాగ్నార్ నర్క్స్ మార్కెట్ స్థాయిని పెంచుటకు డిమాండ్ అవిభాజ్యతల ప్రాముఖ్యాన్ని వివరించ్చారు. ఇది మాన కోరికల వలన పెరిగే పూరక డిమాండ్‌ను వివరిస్తుంది. అభివృద్ధి పథంలోకి పయనించే దేశాలలో ఒక రంగంపై ఆధారపడే రంగంతో ఒకేసారి అభివృద్ధి చెందే పరిశ్రమలు స్థాపించాలి. వెనుకబడిన దేశాలతో మార్కెట్ స్థాయి చిన్నదిగాను, తలసరి ఆదాయం తక్కువగా ఉండుట వలన కొనుగోలు శక్తి తక్కువగా ఉంటుంది. అందువలన అభివృద్ధికి అవరోధాలు ఏర్పడతాయి. మార్కెటు పరిమితంగా ఉండుట వలన ఒక్క పరిశ్రమ మాత్రమే ఉత్పత్తి ప్రక్రియలో ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించనట్లైన అది సఫలీకృతం కాలేదు. పెట్టుబడిని ఒకే సమయంలో వివిధ పరిశ్రమలలో పెట్టినట్లైనా నష్ట భయంను తగ్గించటమే కాకుండ ఉద్యోగిత మరియు ఆదాయం పెరుగుతుంది. స్థిర పారంపర్య వృద్ధికి డిమాండ్ అవిభాజ్యతలు మార్గమును సుగమనం చేస్తుంది. రొడాన్ ప్రకారం ఒక పరిశ్రమలో పెట్టే పెట్టుబడి వలన నష్ట భయం ఉంటుంది. కాని అదే పెట్టుబడిని చాలా పరిశ్రమలలో స్థాపించినట్లైన జాతీయ ఆదాయం పెరుగుతుంది. రొడాన్ తన సిద్ధాంతాన్ని షూ పరిశ్రమను ఉదాహరణ తీసుకొని వివరించారు. డిమాండ్ అవిభాజ్యతలకు పరస్పర ఆధారభూతి పరిశ్రమలు అవసరము. (interdependents indusrys) అంతర్జాతీయ వ్యాపారం లేనప్పుడు ఒక పరిశ్రమ 100

ప్రచ్ఛన్న నిరుద్యోగులను కలిగి ఉంది. అదనంగా వచ్చిన ఆదాయంలో ఈ శ్రామికులు షూస్ కొనుగోలు చేసిన పరిశ్రమలో 90% ఉత్పత్తి కొనుగోలు అవుతుంది. ఈ పరిశ్రమకు మార్కెట్ సౌకర్యం కలిగి విస్తరిస్తుంది. కాని ఇది వాస్తవికంగా సాధ్యం కాదు అని రొడాన్ వివరించారు. ఎందుకంటే 100 క్రొత్త శ్రామికులు అదనపు ఆదాయాన్ని షూస్ కొనుగోలుకు ఉపయోగించరు. అందువలన పరిశ్రమ డిమాండ్ కొరతను ఎదుర్కొంటుంది. ఒక పరిశ్రమలో పెట్టుబడి పెట్టకుండా 100 వివిధ పరిశ్రమలలో పెట్టే 10,000 మంది శ్రామికులను ఉపయోగించిన మొత్తం కొనుగోలు శక్తి మరియు మార్కెట్ కూడా విస్తరిస్తుంది. వివిధ పరిశ్రమలలో శ్రామికులు వివిధ రకాలైన వస్తువులు ఉత్పత్తి చేసినట్లైన ఒకరి వస్తువులు ఇంకొకరు కొనుగోలు చేయుట వలన అన్ని వస్తువులకు మార్కెట్ లభించి మార్కెట్ వ్యవస్థ విస్తరిస్తుంది. క్రొత్తగా ఉద్యోగిత పొందిన శ్రామికులు వారి వేతనాలు నుండి ఖర్చు చేస్తారు కాబట్టి ఈ పరిశ్రమలు వేతన వస్తువులను మాత్రమే ఉత్పత్తి చేస్తాయి. ఈ పూరక పరిశ్రమ వ్యవస్థలో మార్కెట్ నష్ట భయం తగ్గి పెట్టుబడి పెంచే ఉత్తేజకములును పెరుగుతాయి. వెనుకబడిన దేశాలలో భారీ ప్రయత్నం ద్వారా ఆర్థిక అభివృద్ధి ప్రక్రియ ప్రారంభమవుతుంది. ఈ పరిశ్రమలో ఎక్కువ పరిమాణంలో పెట్టుబడి వలన వివిధ రకాలైన వినియోగ వస్తువులను ఉత్పత్తి చేస్తుంది. అదనపుగా ఉద్యోగిత పొందిన శ్రామికులు వారి ఆదాయాన్ని ఈ వస్తువులు కొనుగోలు చేస్తాయి. ప్రభుత్వ జోక్యంతో నిర్ణయం తీసుకున్న అభివృద్ధి సాధ్యమవుతుంది.




x అక్షంపైన ఉత్పత్తిని y అక్షంపైన ధర / వ్యయంను సూచించటం జరిగింది. MR అనేది MC సమానమైనప్పుడు సమతౌల్యం ఏర్పడుతుంది. పెట్టుబడిని ఒక పరిశ్రమలో పెట్టినట్లైన మొత్తం ఉత్పత్తి OM ధర OB లేదా PM వ్యయం CM CM OA.

మొత్తం ఆదాయం = OB PM

మొత్తం వ్యయం = OA CM

నికర నష్టము = AB CP (OA CM - OB PM)

నికర నష్టము అనేది డిమాండ్‌లో కొరత వలన ఏర్పడుతుంది.

పెట్టుబడిని ఒక పరిశ్రమలో కాక అనేక పరస్పర ఆధారభూత పరిశ్రమలలో ఏక కాలంలో పెట్టిన డిమాండ్ పెరుగుతుంది. ఈ పెరిగిన డిమాండ్‌ను $AR_2$ రేఖ ద్వారా చూపించటం జరిగింది. పరిశ్రమలన్నింటిలో మొత్తం ఉత్పత్తి $OM_1$

మొత్తం ఆదాయం OF $P_1$ $M_1$

మొత్తం వ్యయం = $OGC_1$ M,

నికర లాభం = $GFP_1$ $C_1$ (or - $p_1$ $m_1$ - $OGC_1$ $m_1$)

ఆర్థిక వ్యవస్థలో కనీస డిమాండ్ కూడా లేనప్పుడు ఉద్యోగిత ఉత్పత్తి తగ్గుతుంది. ఈ పరిస్థితిని తప్పించుటకు కనీస పెట్టుబడి అవసరము అని రొడాన్ వివరించారు.

**8.2.3. పొదుపు సప్లయిలో అవిభాజ్యతలు :** పొదుపు యొక్క ఎక్కువ ఆదాయ వ్యాకోచత్వము కలిగిన అవిభాజ్యతలు. పూరక పరిశ్రమలకు ఎక్కువ మొత్తంలో పెట్టుబడి అవసరం కాబట్టి పొదుపు పరిమాణం ఎక్కువగా ఉండుట అవసరం. వెనుకబడిన దేశాలలో ఆదాయం తక్కువ కాబట్టి పొదుపు కూడా తక్కువ స్థాయిలో ఉంది. పొదుపును సృష్టించుట ద్వారా ఆదాయ, వ్యయాల మధ్య తేడాను తగ్గించవచ్చు. ఎప్పుడైతే ఉపాంత పొదుపు రేటు (Marginal rate of saves) సగటు పొదుపు రేటు (Average rate of service) కంటే ఎక్కువగా ఉంటుందో అప్పుడు పొదుపు పెరిగి పెట్టుబడి పెరుగుతుంది. జాతీయ ఆదాయం మరియు దేశీయ పొదుపు మధ్య విచ్ఛిన్నత సంబంధం కలిగి ఉన్నాయి. ఒక నిశ్చయ స్థాయి కంటే తక్కువ స్థాయిలో జాతీయ ఆదాయం ఉన్నటైన స్వదేశీ పొదుపు ఉండదు. కనీస స్థాయి కంటే ఎక్కువ స్థాయిలో జాతీయ ఆదాయం ఉన్న స్వదేశీ పొదుపు ఎక్కువగా ఉండాలి. ఆర్థిక వ్యవస్థ వృద్ధి పథంలో పయనించాలి అంటే ఆదాయం మరియు పొదుపు కూడా పెరగాలి. వెనుకబడిన దేశాలలో పెరిగిన ఆదాయమునకు అనుగుణంగా పెట్టుబడి కూడా భారీ మొత్తంలో ఉండాలి. ఈ భారీ పెట్టుబడి పెరిగిన ఆదాయంలో, పెరిగిన ఉపాంత పొదుపు రేటుతో వెనుకబడిన దేశాలలో పేదరిక విషవలయాన్ని ఛేదించవచ్చు అని రొడాన్ వివరించారు.

**8.2.4. మానసిక అవిభాజ్యతలు (Psychological Indivisibilitics) :** రొడాన్ మానసిక అవిభాజ్యతలను గురించి కూడా వివరించారు. వీటి ప్రభావం వృద్ధిపైన ఉండదు. అంతేకాక అభివృద్ధిని ఉత్తేజపరచే ఆధునిక వాతావరణంను కూడా కల్పించలేదు. రొడాన్ ప్రకారం భారీ పెట్టుబడుల వలన ఉత్పన్నమయ్యే "ఆర్థికాభివృద్ధి వాతావరణము" అల్పాభివృద్ధి దేశములలో నెలకొనియున్న ఆర్థికాభివృద్ధిని ఆటంకపరిచే మానసిక అంశములను కూడా మారుస్తుంది. పెట్టుబడి ఆసక్తిని కల్పిస్తుంది.

వెనుకబడిన దేశాలు ఈ సిద్ధాంతమును అమలుపరచాలి. అంటే మూడు రంగంలలో సమతౌల్యం కలిగి ఉండాలి.

1. సాంఘీక వ్యవస్థా మూలధనం, ప్రత్యక్ష ఉత్పాదకత కార్యకలాపాల మధ్య సమతౌల్యం

2. వినియోగంలో వస్తు పరిశ్రమను, ఉత్పత్తిదారుని వస్తు పరిశ్రమ మధ్య సమతౌల్యం

3. వినియోగ వస్తు రంగంలో ప్రాచ్య (Oriental) (Verticle) మధ్య సమతౌల్యం

ఈ భారీ యత్న పెట్టుబడి విదేశీ పెట్టుబడి లేకుండా అమలుచేయాలి. విదేశీ పెట్టుబడిలో పరిశ్రమలు పెట్టిన అనేక సమస్య ఎదుర్కొవలసి ఉంటుంది కాబట్టి రొడాన్ ప్రకారం అభివృద్ధి భారీ మొత్తంలో విదేశీ పెట్టుబడి వలన సాధించవచ్చు అని వివరించారు. కానీ ఈ సిద్ధాంతం లోపభూయిష్టమైనది, విమర్శలకు గురి అయినది.

## 8.1.3. విమర్శనాత్మక పరిశీలన :

రొడాన్ సిద్ధాంతం సాంప్రదాయ సిద్ధాంతం కంటే మెరుగైనప్పటికీ విమర్శలకు లోనయినది. ఆర్థిక వేత్తలు (Hla Myient) లు మింట్ (H.S. Ellies) హెచ్.యస్ ఎల్లిస్ (Jacob viner) జాకబ్ విన్నర్ ఈ సిద్ధాంతము సమస్యలకు పరిష్కరించక మరిన్ని సమస్యలను సృష్టిస్తుంది అని విమర్శించారు.

1. (E. Gudin) ఇ. గూడిన్ ప్రకారం ఈ సిద్ధాంతం వనరుల లభ్యత పరిమాణం పరిమితంగా ఉంటుంది. మూలధనం, నైపుణ్యాం గల శ్రామికులు, ఆధునిక ఉద్యమితము సామర్థ్యం, శక్తి కొరతగా ఉండుట వలన వెనుకబడిన దేశాలు భారీ యత్న సిద్ధాంతము అమలుపరచలేము. గూడిన్ ప్రకారం వెనుకబడిన దేశాలు మూలధన కొరత వలనే కాక మిగిలిన కారకాల కొరత వలన వెనుకబడి ఉన్నాయి. ఈ దేశాలలో పొదుపు స్థాయి కూడా తక్కువగా ఉండుట వలన వనరుల గమనంనకు విత్త అవసరము తక్కువగా ఉండుట వలన భారీ యత్నం అసాధ్యం.

2. వెనుకబడిన దేశాలు భారీ యత్న సిద్ధాంతంను అమలు చేయనప్పటికీ వివిధ వినియోగ వస్తు పరిశ్రమలు, మూలధన వస్తువులు, సాంఘీక అవస్థా మూలధనం పరిశ్రమలలో పెట్టుబడి కలిగి ఉంటుంది. వీటి ఫలకారం చాలా ఎక్కువగా ఉంటుంది. ఈ ప్రక్రియలో డిమాండ్ పెరుగుదల వేగవంతంగాను, సప్లయి పెరుగుదల నెమ్మదిగాను ఉంటుంది. ఈ సప్లయి డిమాండ్ మధ్య తేడాల వలన ధరలు పెరుగుతాయి. అందువలన ద్రవ్యోల్బణము ఏర్పడుతుంది. ఫలకాలపరిమితి తక్కువగా ఉన్నట్లైన ద్రవ్యోల్బణంను తొలగించవచ్చు. కాని వెనుకబడిన దేశాలలో సాంఘీక అవస్థాపనలకు సరియైన విత్తము లేకపోవుట వలన ఫలకాలం ఎక్కువగా ఉండుట వలన ద్రవ్యోల్బణం ఏర్పడుతుంది.

3. లా మింట్ (Hla Myient) ప్రకారం భారీయత్న సిద్ధాంతంలో వివిధ అభివృద్ధి ప్రణాళికలను సమానస్థాయిలో పనిచేయించుట (Coodinal) చాలా కష్టం. అభివృద్ధి చెందిన దేశాలలో సమర్థవంతమైన పరిపాలన ఉన్నప్పటికీ సమాన స్థాయి సమస్యలు ఒక్కొక్కసారి తలెత్తుతాయి. అభివృద్ధి చెందుతున్న లేదా వెనుకబడిన దేశాల అభివృద్ధి ప్రణాళికల అమలులో చాలా సమస్యలను ఎదుర్కొంటున్నాయి.

4. భారీ యత్న సిద్ధాంతము వ్యవసాయ రంగరను నిర్లక్ష్యం చేసినది. భారీయత్న సిద్ధాంతం పారిశ్రామికీకరణకు ప్రాధాన్యత ఇచ్చినది. ఈ సిద్ధాంతం ప్రకారం మూలధన వస్తు పరిశ్రమలు, వినియోగ వస్తు పరిశ్రమలు, సాంఘీక అవస్థాప మూలధనం పరిశ్రమలలో ఎక్కువ మొత్తంలో పెట్టుబడి పెట్టాలి అని రొడాన్ వివరించారు. ఈ వివరణలో వ్యవసాయరంగంను విస్మరించారు. వెనుకబడిన దేశాలలో వ్యవసాయరంగం అతి ప్రాధాన్యతమైనది. ఈ దేశాలలో వ్యవసాయరంగాన్ని విస్మరించినట్లైన మొత్తం ఆర్థిక వ్యవస్థలో అభివృద్ధిని విస్మరించినట్లే. వ్యవసాయరంగం ఉత్పత్తి తగ్గినట్లైన పారిశ్రామిక రంగం నిర్మాణం కూడా అభివృద్ధి జరగదు. ఎందుకంటే దీర్ఘకాలంలో వ్యవసాయరంగం ఉత్పాదకతలు పారిశ్రామిక రంగంలో ఉత్పత్తిలో ఉపయోగపడుటవలన పారిశ్రామిక రంగంలో ఉన్న శ్రామికులు ఆహార అవసరములు కొరకు వ్యవసాయ రంగంపై ఆధారపడి ఉంటాయి. కావున వ్యవసాయ రంగమును నిర్లక్ష్యం చేయుట వలన మార్కెట్ విస్తరణ తగ్గి పారిశ్రామిక రంగం కూడా అభివృద్ధిలో వెనుకబడి పోతుంది.

5. బహిర్గత ఆదాలు పరిమిత పరిధి కలిగి ఉంటాయి. రొడాన్ ప్రకారం ఏకకాలంలో పరిశ్రమలో పెట్టుబడి పెట్టినట్లైన దీర్ఘకాలంలో అంతర్గత ఆదాలు నైపుణ్యం గల శ్రామికుల ఉండుట వలన అంతర్గత ఆదాలు వ్యవస్థలో సృష్టించబడతాయి. కాని ఆచార్య విన్నర్ మరియు ఎల్లిస్ ప్రకారం అంతర్గత ఆదాలు ఉత్పత్తిని పెంచకపోగా వ్యయంను తగ్గిస్తాయి. అభివృద్ధి చెందుతున్న దేశాలలో ఉత్పత్తి విస్తరణ అనేవి వ్యయం కంటే ప్రాముఖ్యమైనది. ఈ వ్యవస్థలో స్వదేశీ పెట్టుబడి కొరతగా ఉంటుంది. కాబట్టి బహిర్గత నష్టాలు (extenad diseconomius) సంభవించడానికి అవకాశం ఉంది.

6. మిశ్రమ ఆర్థిక వ్యవస్థలో సమస్యలు సంభవిస్తాయి అనే విషయాన్ని భారీ యత్న సిద్ధాంతమును విస్మరించారు. వెనుకబడిన దేశాలలో మిశ్రమ ఆర్థిక వ్యవస్థ ప్రవేటు మరియు ప్రభుత్వ రంగం రెండు రంగంలు కలిగి ఉన్నాయి. ఇవి పూరకాలు అయితే అభివృద్ధి నిరోధకాలు ఎదురవుతాయి. సమస్య ఈ దేశాలలో ప్రభలమైనప్పుడు ఒక దానికొకటి పోటీగా ఉంటాయి. పోటీ అనేది ప్రభుత్వం కనుక సొంత పరిశ్రమలను ప్రభుత్వ రంగంలో ప్రవేశపెట్టినట్లైన పోటీ ఏర్పడుతుంది. దీని వలన రెండు రంగాల మధ్య ప్రచ్ఛన్న యుద్ధం మొదలవుతుంది అని H. Myint (మింట్) విమర్శించారు.

7. సాంకేతిక పరిజ్ఞానం ప్రాముఖ్యతను విస్మయించారు. సెల్సో ఫర్టాడో (Celso Furtado) ప్రకారం ఈ సిద్ధాంతం మూలధన సంచయమునకు ఎక్కువ ప్రాముఖ్యత ఇచ్చి సాంకేతిక పరిజ్ఞానము విస్మయించారు. ప్రస్తుతము అభివృద్ధి మూలధన సంచయనం వలన తక్కువగాను, సాంకేతిక పరిజ్ఞానము వలన ఎక్కువగా సంభవిస్తుంది అని విమర్శించారు.

8. ఎగుమతి మరియు దిగుమతులలో పెట్టుబడి ద్వారా ఆదాలను విస్మరించుట భారీ యత్న సిద్ధాంతం ప్రకారం భారీ పెట్టుబడి వలన బహిర్గత ఆదాలు ఏర్పడతాయి. జాకబ్ విన్నర్ (Jacob viner) ప్రకారం వెనుకబడిన దేశాలు స్వదేశీ పెట్టుబడితో పోల్చిన విదేశీ వ్యాపారం ద్వారా గరిష్ఠ ఆదాలు వస్తాయి అని గ్రహించాలి. వాస్తవికంగా క్రొత్తగా అభివృద్ధి చెందుతున్న దేశాలు ఎగుమతులు కొరకు పెట్టుబడి పెడతాయి. ఉపాంత దిగుమతి ప్రత్యామ్నాయీకరణ మొత్తం పెట్టుబడిని ఎక్కువ భాగం కలిగి ఉంటాయి.

9. రొడాన్ అవిభాజ్యతలకు ఎక్కువ ప్రాధాన్యత ఇచ్చారు అని విమర్శించారు. భారీయత్న సిద్ధాంతంలో సప్లయి మరియు డిమాండ్ అవిభాజ్యతల సమస్యకు ఎక్కువ ప్రాధాన్యత ఇచ్చారు అని (celso Furtado) (సెల్సోఫర్తాడో) విమర్శించారు.

10. అంతర్జాతీయ వ్యాపారము పాత్రను విస్మరించారు. రొడాన్ ప్రకారం అంతర్జాతీయ వ్యాపారం వలన బహిర్గత ఆదాలు ఏర్పడి అభివృద్ధికి దోహదపడుతుంది. viner (విన్నర్) Ellies (విల్లిస్) ప్రకారం కార్యకలాపాలను విస్మయించే అవకాశం వలన న్యాయబద్ధతను కోల్పోవుట వలన భారీయత్న సిద్ధాంతం అంతర్జాతీయ వ్యాపారం పాత్రను వివరించలేదు.

11. సంస్థాగత మరియు పరిపాలనా సమస్యలు. భారీయత్న సిద్ధాంతము ప్రభుత్వ జోక్యం లేదా రాజ్యం మార్గదర్శకంలో, నియంత్రణ లేకుండా అమలు చేయలేము. వెనుకబడిన దేశాలలో పరిపాలన అసమర్థత, అనుబంధా రాహిత్యం మరియు సమస్యలకు సరిగా పరిష్కరించలేక పోవుట వలన మరియు ఈ దేశాలలో గణాంక పరిజ్ఞాన కొరత, సాంకేతిక పరిజ్ఞాన కొరత, శిక్షణ సరిగా లేకపోవుట, వివిధ శాఖల మధ్య పరస్పర అవగాహన లేకపోవుట వలన భారీయత్న సఫలీకృతం కాలేదు.

12. తక్కువ పెట్టుబడిలో ఉత్పత్తి ఎక్కువ స్థాయిలో పెరుగుదల J.H. Adler (ఎడ్‌లర్) ప్రకారం ఆసియా మరియు లాటిన్ అమెరికా దేశాలలో ప్రారంభదశలో అభివృద్ధి అనేది తక్కువ మూలధన ఉత్పత్తి నిష్పత్తిలో ఎక్కువ ఉత్పాదిత వలన సంభవించింది. కాబట్టి రొడాన్ సిద్ధాంతం సంగ్రహమైనది కాదు అని విమర్శించారు.

13. H. Myint (మింట్) ప్రకారం వెనుకబడిన దేశాల ప్రభుత్వాలు పథకాలు, ప్రణాళికలను అమలుచేయుటలో సమస్యలను ఎదుర్కొంటున్నారు. ఇది ఆర్థికాభివృద్ధికి ముఖ్యమైన అవరోధము.

14. Ellies (ఎల్లిస్) ప్రకారం భారీయత్న సిద్ధాంతం పెట్టుబడి మాత్రమే ప్రాముఖ్యం ఇచ్చి మిగిలిన అభివృద్ధి కారకాలను విస్మయించారు. అభివృద్ధికి పెట్టుబడి మాత్రమే కాకుండా సామర్థ్య నిజాయితీ పరిపాలన, ద్రవ్యోల్బణ నియంత్రణ, వ్యవసాయ రంగం అభివృద్ధి, సాంకేతిక అభివృద్ధి, మానవ సంపద, నిర్మాణాత్మక మార్పులపై కూడా ఆధారపడి ఉంటుంది. భారీయత్న సిద్ధాంతం విదేశంలో, స్వదేశంలో కూడా అనుకూలమైన వాతావరణం కలిగి ఉండాలి.

15. ఆచార్య Hagen (హెగెన్) భారీయత్న సిద్ధాంతము చారిత్రాత్మికమైన ఆధారంలో రుజువు కాలేదు అని విమర్శించారు. Furtado (ఫోర్టాడో) కూడా ఈ సిద్ధాంతము చారిత్రాత్మకంగా రుజువు కాలేదు అని విమర్శిస్తు (Boliva) (బొలివియా) దేశంలో సాంఘీక అవస్థాపన సదుపాయములు కొరకు భారీ పెట్టుబడి పెట్టినప్పటికీ తలసరి ఆదాయం స్థాయి తక్కువ గాను మరియు ఆర్థిక స్థితి నిశ్చలంగా ఉంది అని విమర్శించారు.

## 8.4. ముగింపు

విమర్శలకు లోనయినప్పటికీ భారీయత్న సిద్ధాంతం యొక్క ఉపయోగమును విస్మరించలేము. ఈ సిద్ధాంతం వెనుకబడిన దేశాలలో స్వయం పొరమ్య సాధించుటకు అవసరమైన కృషిని గురించి వివరిస్తుంది. ప్రతి వెనుకబడిన దేశం తక్కువ కాల పరిమితిలో భారీ యత్న సిద్ధాంతం ద్వారా స్వయం పొరమ్య వృద్ధిని సాధించుటకు, తీవ్ర సమస్యలను పరిష్కరించి అభివృద్ధిని ఆకాంక్షిస్తున్నాయి. మిర్డాల్ ప్రకారం ప్రణాళికలను సక్రమంగా అమలు చేయాలి అంటే భారీయత్న పెట్టుబడి అవసరమే కాని ఈ సిద్ధాంతం ఆర్థిక కారణాలకే పరిమితం కాకుండా సాంఘీక వ్యవస్థకు కూడా విస్తరించాలి అని అభిప్రాయపడినారు. కాబట్టి భారీ పెట్టుబడి యత్న సిద్ధాంతం వెనుకబడిన దేశాలలో సాంఘీక ఆర్థిక వ్యవస్థలో మార్పును తీసుకువస్తుంది.

## 8.5. ముఖ్య పదాలు

| | | |
|---|---|---|
| Big push | - | భారీయత్న |
| Indivisibilities | - | అవిభాజ్యతలు |
| Discontinuous | - | విచ్ఛిన్నత |
| Social overhead capital | - | సాంఘీక వ్యవస్థాపన మూలధనం |
| Capital output ratio | - | మూలధన ఉత్పత్తి నిష్పత్తి |
| Public utility service | - | ప్రజా ఉపయోగ సేవలు |
| Long gestation period | - | దీర్ఘ ఫలకాలం |
| Input | - | ఉత్పాదకతలు |
| Output | - | ఉత్పాదితము |
| Obstiacles | - | అవరోధాలు |
| Steady growth | - | స్థిరపారం పర్య వృద్ధి |
| Interdependent industries | - | పరస్పర ఆధారభూత పరిశ్రమలు |
| Disguised unemployment | - | ప్రచ్ఛన్న నిరుద్యోగిత |
| External dis economics | - | బహిర్గత నష్టాలు |
| Self sustained growth | - | స్వయం పారమ్య వృద్ధి |

## 8.6. నమూనా ప్రశ్నలు :

1. భారీయత్న సిద్ధాంతమును విమర్శనాత్మకంగా వివరింపుము
2. రొసెన్ స్టీన్ రొడాన్ ఆర్థిక వృద్ధి సిద్ధాంతమును విమర్శనాత్మకంగా పరిశీలింపుము
3. రొసెన్ స్టీన్ రొడాన్ వివరించిన 'భారీ ప్రయత్న' సిద్ధాంతమును వివరించుము

## 8.7. చదువదగిన గ్రంథాలు


(1) Gerald. M. Meier : Leading issues in Economic Development, Oxford University Press

(2) Benjamin Higgins : Economic Development problems, principles & polices,universal book stall

(3) Suman. K. Mukherjee : Text Book of Economic Development, Orient long man

(4) B.N. Ghosh & Rame Ghosh : Economic growth, Development and plannig, Deep & Deep Publication

(5) R.K. Lekhi : The Economics of Development and planning, Kalyani publishers

(6) M.L. Jhengan : The Economics of Development and Planning, Vrinda Publication (P) ltd.

పాఠం - 8.2

# విస్తరణ మరియు బ్యాక్ వాష్ ఫలితముల సిద్ధాంతం

## లక్ష్యం

ఈ పాఠ్యాంశంను చదువుట వలన విదేశీ వ్యాపారం మరియు విదేశీ మూలధనం వలన అభివృద్ధి చెందుతున్న దేశాలకు లాభములు మరియు చెడు ఫలితములు కూడా కల్గుచున్నవి. విస్తరణ ఫలితం ద్వారా విదేశీ వ్యాపారంలో మార్కెట్టు విస్తృతి జరుగుతుంది. దీని వలన అంతర్గత, బహిర్గత ఆదాలు వస్తాయి. దీని వలన ఉత్పత్తి వ్యయాలు తగ్గి పెట్టుబడి మరియు పొదుపు ప్రవృత్తులు పెరుగుతాయి. అదే విధంగా చెడు ఫలితములు ఈ దేశాల ఎగుమతులు డిమాండ్ వ్యాకోచం వలన ధరలలో తరచూ సంభవించు మార్పుల వలన విదేశీ మారక ద్రవ్యం అనిశ్చితముగా ఉండుట వలన విదేశీ వ్యాపారంలో ఈ ఫలితాలు వస్తాయి. ఈ భాగం చదువుట ద్వారా ప్రాంతీయ మరియు అంతర్జాతీయ అసమానతలు బ్యాక్ వాష్ ఫలితం వలన వలస, మూలధన సంచయనం, వ్యాపారంపై ప్రభావం మరియు రాష్ట్రం జోక్యంతో ఈ అసమానతలను తొలగించుటను చదవగలరు.

## విషయసూచిక :


8.2.1 ఉపోద్ఘాతం

8.2.2 గున్నార్ మిర్దాల్ సిద్ధాంతం

8.2.3 ప్రాంతీయ అసమానతలు

8.2.4 వలస, వ్యాపారం మరియు మూలధన సంచయనాల బ్యాక్ వాష్ ఫలితం

8.2.5 విస్తరణ ఫలితం

8.2.6 బ్యాక్ వాష్ Vs విస్తరణ ఫలితాలు

8.2.7 రాజ్యం పాత్ర

8.2.8 అంతర్జాతీయ అసమానతలు

8.2.9 మూలధన సంచయనం

8.2.10 విమర్శనాత్మక పరిశీలన

8.2.11 ముగింపు

8.2.12 ముఖ్యపదాలు

8.2.13 నమూనా ప్రశ్నలు

8.2.14 చదువదగిన గ్రంథాలు


## 8.2.1 ఉపోద్ఘాతం

సాంప్రదాయ ఆర్థిక వేత్తల అభిప్రాయం ప్రకారం అంతర్జాతీయ వ్యాపార విస్తరణ వలన ఆర్థిక అభివృద్ధి సాధించవచ్చు. కాని ఈతరం కొందరు ఆర్థిక వేత్తలు సాంప్రదాయక ఆర్థికవేత్తల అభిప్రాయాన్ని ఖండించారు. వీరి ప్రకారం వెనుకబడిన దేశాలలో అంతర్జాతీయ వ్యాపారం వృద్ధిని ప్రోత్సహించదు. ఇది రెండు కారణాలపై ఆధారపడి ఉన్నది.

1. వెనుకబడిన ఆర్థిక వ్యవస్థలో విస్తరణ ఫలితాల కంటే చెడు ఫలితాలు బ్యాక్ వాష్ ఫలితాలు ప్రాముఖ్యంలో మిన్న అయినవిగా ఉండుట వలన ప్రాంతీయ మరియు అంతర్జాతీయ అసమానతలు పెరుగుతున్నాయి.

2. దీర్ఘకాల విదేశీ చెల్లింపుల శేషం ప్రక్రియ వెనుకబడిన దేశాలలో వ్యతిరేకంగా ఉన్నది.

ఆచార్య గునార్ మిర్డాల్ ప్రకారం ఆర్థికాభివృద్ధి అనేది అభివృద్ధి చెందిన దేశాలలో వలయాకర కార్యకారణ ప్రక్రియ (వలయాకార ఫలిత ప్రక్రియ) (Circular causation process) వలన కలుగుతుంది. బలహీనమైన మరియు వెనుకబడిన దేశాలు పేద దేశాలుగా మిగిలిపోతున్నాయి. వెనుకబడిన దేశాలలో విస్తరణ ఫలితాలు నిరుత్సాహపరిచేవిగాను, బ్యాక్ వాష్ ఫలితాలు ఎక్కువ ప్రభావితం చేసేవిగాను ఉన్నాయి. అందువలన ఈ ఫలితాలు అంతర్జాతీయ అసమానతలు పెరుగుదలకు ఎక్కువ ప్రాధాన్యతకు కారణమే కాక వెనుకబడిన దేశాలలో ప్రాంతీయ అసమానతల పెరుగుదలకు కూడా కారణమయినాయి. మిర్డాల్ ప్రకారం వారసత్వంగా సంభవించిన సాంప్రదాయ ఆర్థిక సిద్ధాంతం ప్రకారం ఈ ఆర్థిక అసమానతల సమస్యలకు ఈ పరిష్కారం సాధించుట వీలుకాదు. మిర్డాల్ ప్రకారం అంతర్జాతీయ వ్యాపార సిద్ధాంతం కాని ఆర్థిక సిద్ధాంతం కాని ఆర్థిక అల్పాభివృద్ధి మరియు అభివృద్ధి గురించి వివరించలేదు. సాంప్రదాయ సిద్ధాంతం నిశ్చల సమతౌల్యం అనే ప్రమాణం పై ఆధారపడి వివరించారు గనుక వెనుకబడిన దేశాలలో ఆర్థికాభివృద్ధి గురించి తమ సిద్ధాంతములలో వివరించలేదు. కాని ఈ ప్రమేయం ద్వారా సాంఘీక మార్పును వివరించలేము. మిర్డాల్ ప్రకారం సాంఘీక వ్యవస్థ మార్పు లేదా అభివృద్ధి రావటం వలన అభివృద్ధి రేటు వేగవంతముగా పెరుగుతుంది.

సాంప్రదాయ ఆర్థికవేత్తలు నిశ్చల సమతౌల్యంతోపాటు ఆర్థిక కారణాలు అనే అవాస్తవమైన ప్రమేయం ఆధారంగా సిద్ధాంతంను వివరించారు. అభివృద్ధి చెందుతున్న ఆర్థిక విధానంలో ఆర్థికేతర కారణాల ప్రభావం గురించి సాంప్రదాయ ఆర్థిక వేత్తలు వివరించలేదు. ఈ రెండు అవాస్తవమైన ప్రమేయాలు వలన అల్పా ఆర్థికాభివృద్ధి మరియు అభివృద్ధి సమస్యలను వివరణలో సాంప్రదాయ సిద్ధాంతం విఫలమైనది.

## 8.2.2. గున్నార్ మిర్డాల్ సిద్ధాంతం

గున్నార్ మిర్డాల్ ప్రాంతీయ మరియు అంతర్జాతీయ అసమానతలను జాతీయ మరియు అంతర్జాతీయ స్థాయిలో తగ్గించుటకు క్రొత్త అల్పా ఆర్థికాభివృద్ధి మరియు అభివృద్ధి సిద్ధాంతమును ప్రతిపాదించారు. అభివృద్ధి చెందిన దేశాలతో పోల్చిన వెనుకబడిన దేశాలకు అంతర్జాతీయ సిద్ధాంతం భిన్నంగా ఉండాలి అని అభివర్ణించారు. మిర్డాల్ తన సిద్ధాంతాన్ని బ్యాక్ వాష్ మరియు విస్తరణ ఫలితాలు ఆధారంగా వివరించారు. మిర్డాల్ బ్యాక్ వాష్ ఫలితాలను ఈ విధంగా నిర్వచించారు. వీటిని ఒక ప్రాంతంలో ఆర్థిక విస్తరణకు సంబంధించిన వ్యతిరేఖ మార్పులను బ్యాక్ వాష్ ఫలితాలు అని వివరించారు. వలయకార ప్రక్రియ ఫలితంగా సంభవించిన ఆర్థిక మరియు ఆర్థికేతర కారణాలైన వలస, మూలధన సంచయనం మరియు వ్యాపారం అనేవి చెడు ఫలితాల లేదా బ్యాక్ వాష్ ఫలితాలు. విస్తరణ ఫలితాలు అనగా ఆర్థిక విస్తరణ నుండి మిగిలిన ఇతర ప్రాంతాలకు విస్తరించే అనగా కేంద్రం నుండి విస్తరించే ఫలితాలను విస్తరణ ఫలితాలు అని వివరించారు. వెనుకబడిన దేశాలలో బ్యాక్ వాష్ ఫలితాలు దృఢంగాను, విస్తరణ ఫలితాలు బలహీనంగా ఉండుట వలన ప్రాంతీయ అసమానతలు పెరుగుతున్నాయి. సంక్షిప్తంగా వివరించాలి అంటే మిర్డాల్ ప్రకారం ఆర్థిక విస్తరణకు బ్యాక్ వాష్ ఫలితాలు ప్రతికూల ప్రభావంను, విస్తరణ ఫలితాలు అనుకూల ప్రభావంను కలిగి ఉన్నాయి.

## 8.2.3. ప్రాంతీయ అసమానతలు

మిర్డాల్ తన సిద్ధాంతమును ఒక దేశంలోని ప్రాంతీయ అసమానత ప్రక్రియ ద్వారా వివరించెను. మిర్డాల్ ప్రకారం అభివృద్ధి చెందుతున్న ప్రాంతాలువారి వృద్ధి రేటును పెంచుటకు ఉపయోగకరమైన కారకాలను ఒక దిశగా ఉంచుట కాకుండా దేశంలో ఇతర ప్రాంతాలలో నిశ్చల స్థితి పెంచుతుంది. ఆర్థిక వ్యవస్థలో పెట్టుబడిదారులు తమ లాభాలను గరిష్టస్థాయి వరకు పొందటానికి ప్రయత్నిస్తారు. ఈ లాభ దృక్పథము వలన ఎవరైతే లాభాలను ఆశిస్తున్నారో వారి ప్రాంతాలు అభివృద్ధి చెంది మిగతా ప్రాంతాలు వెనుకబడిన ప్రాంతాలుగా మిగిలిపోతున్నాయి. ఈ అభివృద్ధి ప్రక్రియ ఎటువంటి సమతౌల్య కారకాలను పెంచలేకపోతుంది. అందువలన ఈ పరిణామం వలన

తీవ్రమైన ప్రాంతీయ అసమానతలు సంభవిస్తాయి. మిర్డాల్ ప్రకారం పెట్టుబడి రంగంలో లాభార్జన మరియు స్వేచ్ఛా వ్యాపారం వలన ప్రాంతీయ అసమానతలు సంభవిస్తాయి అని వివరించారు. దేశంలో ఒక ప్రాంతంలో నిశ్చల స్థితి ఉండి మిగిలిన ప్రాంతాలు అభివృద్ధి వలన ఆర్థిక వ్యవస్థలో ప్రాంతీయ అసమానతలు నెలకొంటాయి.

## 8.2.4. వలస మూలధన సంచయనం మరియు వ్యాపారంల బ్యాక్ వాష్ ఫలితం

మిర్డాల్ వెనుకబడిన దేశాలలో వలస, మూలధన సంచయనం మరియు వ్యాపారంల బ్యాక్ వాష్ ఫలితాలను గురించి వివరించారు.

1) అభివృద్ధి చెందుతున్న ప్రాంతాలకు ప్రజలు ఎక్కువగా ఆకర్షితులై వెనుకబడిన ప్రాంతం నుండి వలసపోవుట వలన ఆర్థిక అసమానతలు పెరుగుతున్నాయి.

2) స్వేచ్ఛా వ్యాపారం ఫలితంగా ఏర్పడిన మూలధన సంచయనం వలన ప్రాంతీయ అసమానతలు పెరుగుతున్నాయి. మూలధనం వెనుకబడిన లేదా పేద ప్రాంతాలనుండి అభివృద్ధి చెందిన ప్రాంతాలకు తరలించుట వలన మూలధన ప్రతిఫలం ఎక్కువగాను భద్రత కలిగి ఉంటుంది. ఈ అభివృద్ధి చెందుతున్న ప్రాంతములో పెట్టుబడికి శ్రేష్ఠమైన అవకాశాలు ఉండుట వలన డిమాండ్ ఎక్కువగా ఉంటుంది. కావున వెనుకబడిన ప్రాంతాలలో పోల్చిన అభివృద్ధి చెందుతున్న దేశాలు ఎక్కువ పొదుపు రేటును కలిగి ఉంటాయి. వెనుకబడిన ప్రాంతంలో విస్తరణకు కావలసిన శ్రేష్ఠమైన అవకాశాల పరిధి (Scope) పెంచుట వలన మూలధన కొరత ఏర్పడుతుంది. మిర్డాల్ పరిశోధన ప్రకారం కొన్ని దేశాలలో బ్యాకింక్ వ్యవస్థను క్రమబద్ధీకరణ చేయకపోయినా ఈ వ్యవస్థ ద్వారా పొదుపు మరియు మూలధనం వెనుకబడిన ప్రాంతంల నుండి అభివృద్ధి చెందిన ప్రాంతాలకు తరలిపోవును. ఈ ప్రాంతాలలో మూలధన ప్రతిఫలం ఎక్కువగాను భద్రత కలిగి ఉంటాయి.

3) వ్యాపారం అనేది అభివృద్ధి చెందిన దేశాలకు అనుకూలమైనది కాని వెనుకబడిన దేశాలకు కాదు అనే అసమతౌల్య కారకం. అభివృద్ధి చెందుతున్న దేశాలకు శ్రేష్ఠమైన తులనాత్మక ఆధిపత్యము మార్కెటు వ్యవస్థను కలిగి ఉన్నాయి. వ్యాపార విస్తరణ (వ్యాప్తి) వలన వెనుకబడిన దేశాలలో ప్రాంతీయ అసమానతలను సృష్టిస్తుంది. అభివృద్ధి చెందుతున్న దేశాలలో మార్కెట్ వ్యాప్తి వలన ఈ పరిశ్రమకు తులనాత్మక అవకాశాలు ఎక్కువ, ప్రతిఫలాలు పెరుగుతూ ఉన్నాయి. వెనుకబడిన దేశాలు వ్యవసాయ రంగం పై ఆధారపడి ఉంది. ఈ వ్యవసాయ రంగంలో తక్కువ ఉత్పాదకతను కలిగి ఉండుట వలన ఆర్థిక ప్రాంతీయ అసమానతలు పెరుగుతున్నాయి. కాబట్టి వ్యాపారం వలన అప్పటికే అభివృద్ధి చెందిన దేశాలు అభివృద్ధి దశలోనే పయనిస్తున్నాయి. ఉదాహరణకు 1860లో ఇటలీ ఏకీకరణ కాలంలో దక్షిణ ఇటలీలో ఆర్థిక వ్యవస్థ వెనకకు తగ్గింది.

## 8.2.5. విస్తరణ ఫలితాలు :

పారిశ్రామిక ప్రదేశాల పెరుగుదల (లేదా) వృద్ధి వలన మిగతా ప్రాంతాలలో కూడా మంచి ప్రభావం ఉంది. మొత్తం ప్రాంతంకు అభివృద్ధికి అనుకూలమైన డిమాండ్, సాంకేతిక పరిజ్ఞానం, మార్కెట్లు కలిగి ఉంటాయి. ఈ విధమైన అనుకూలమైన ప్రభావాలను విస్తరణ ప్రభావములు అంటారు. ఈ ప్రభావం అభివృద్ధి చెందిన మరియు వెనుకబడే దేశాలు దగ్గరగా ఉన్న ప్రాంతాలను మార్పుకు కారణమవుతుంది. మొత్తం ప్రాంతంలో ఒక కేంద్రీకృతమైన ప్రాంతంలో అభివృద్ధి సాధించుట వలన వ్యవసాయ రంగం ఉత్పత్తులు కూడా పెరుగుతాయి. ఈ పెరిగిన డిమాండ్ మిగిలిన ప్రాంతాలకు కూడా లాభాన్ని చేకూర్చుతుంది. ఈ విస్తరణ ప్రభావములు బ్యాక్ వాష్ ప్రభావములను (మధ్యస్థం) తటస్థ పరుస్తాయి. ఆచార్య మిర్డాల్ ప్రకారం "వెనుకబడిన దేశాలలో విస్తరణ ప్రభావములు బలహీనంగా ఉండి చెడు (Back wash) ప్రభావములను సమతౌల్యం చేయలేక పోవుట వలన ప్రాంతీయ అసమానతలు పెరుగుతున్నాయి" అని వివరించారు. కారణం ఏదనగా ధృఢమైన విస్తరణ ప్రభావముల వలన ఆర్థికాభివృద్ధి ఎక్కువగా ఉంది. వెనుకబడిన దేశాలలో పేదరికము వలన విస్తరణ ప్రభావములు బలహీనంగాను, బ్యాక్ వాష్ ప్రభావములు బలంగాను ఉండుట వలన ఆర్థిక అభివృద్ధిలో వెనుకబడి ఉన్నాయి.

## 8.2.6. బ్యాక్ వాష్ ఫలితాలు - విస్తరణ ఫలితాలు

ఆర్థిక వ్యవస్థలో విస్తరణ ఫలితాలు, బ్యాక్ వాష్ ఫలితాల మధ్య సమతౌల్యం సాధ్యం కాదు. మిర్డాల్ రెండు కారణాలను వివరించారు.

1. సంపన్న దేశాలతో పోల్చిన పేద దేశాలలో ప్రాంతీయ అసమానతలు చాలా ఎక్కువగా ఉన్నాయి.

2. ప్రాంతీయ అసమానతలు సంపన్న దేశాలలో తగ్గుతూ పేద దేశాలలో పెరుగుతూ ఉన్నాయి.

మిర్డాల్ ప్రకారం అల్పాభివృద్ధి దేశాలలో విస్తరణ ప్రభావములు బలహీనంగాను, బ్యాక్ వాష్ ప్రభావములు బలంగా ఉండుట వలన ఈ ఆర్థిక వ్యవస్థలు వెనుకబడి ఉంటాయి. బలమైన విస్తరణ ప్రభావం వలన ఆర్థికాభివృద్ధి ఎక్కువగా ఉంది. ఈ అభివృద్ధి అనేది రవాణా, సమాచారము, విద్యస్థాయి ఎక్కువ, చురుకైన భావనలు మరియు విలువల వలన ఈ విస్తరణ ప్రభావం బలంగా ఉంటుంది.

దేశంలో కనుక అభివృద్ధి అనేది ఒక స్థాయి వరకు పెరిగితే ఆర్థికాభివృద్ధి అనేది తనతంట దాని ద్వారా జరిగే ప్రక్రియ

## 8.2.7. రాజ్యం పాత్ర :

పేద దేశాలలోని జాతీయ విధానంల ద్వారా అసమానతలు అనేవి పెరుగుతున్నవి. స్వేచ్ఛా వ్యాపారం, స్వేచ్ఛా ధర అనేవి ప్రాంతీయ అసమానతలను పెరుగుటకు మరియు విస్తరణ ప్రభావముల బలహీనంగా ఉంటాయి. కాబట్టి ప్రభుత్వం జోక్యంతో విస్తరణ ప్రభావముల ధృఢంగా ఉండుటకు చర్యలను తీసుకోవాలి. అభివృద్ధిని వలయాకార కార్యకారణ ప్రక్రియ (Circular Causation) కాబట్టి వెనుకబడిన దేశాలలో ప్రభుత్వాలు బ్యాక్ వాష్ ప్రభావమును తగ్గించి, విస్తరణ ఫలితాలు పెంచే సమతౌల్య చర్య తీసుకొని విరామం లేని ఆర్థికాభివృద్ధిని సాధించాలి. అని మిర్డాల్ వివరించారు.

## 8.2.8. అంతర్జాతీయ అసమానతలు :

సమతౌల్య శక్తులు ఆర్థిక అభివృద్ధిలో అసమానతలను తొలగించలేకపోవడం సంపన్న మరియు అభివృద్ధి చెందిన దేశాలు ఇంకా సుసంపన్నమయినవి. వెనుకబడిన దేశాలు లేదా పేద దేశాలు ఇంకా వెనుకబడి ఉన్నాయి. కాబట్టి అంతర్జాతీయ వ్యాపారం మరియు మూలధన సంచయనం ద్వారా ఈ వెనుకబడిన దేశాలలో ప్రగతి సాధించవచ్చు అని మిర్డాల్ వివరించారు. అభివృద్ధి చెందిన మరియు అభివృద్ధి చెందుతున్న దేశాల మధ్య వ్యాపారం సమతౌల్యంగా ఉండాలి అని వివరించాడు. వ్యాపారం అనేది ప్రాథమిక సంపన్న దేశాలకు అనుకూలంగాను, పేదదేశాలకు ప్రతికూలంగాను ఉంటుంది. ఈ విధమైన వ్యాపారం పేద మరియు సంపన్న దేశాల మధ్య ఉత్పాదకతలో తేడాను పెంచుతుంది. దీని వలన వెనుకబడిన దేశాలు ప్రాధాన రంగ ఉత్పత్తులు ఉత్పత్తి చేసి ఎగుమతి చేస్తాయి. ధరలో మార్పులు ఎక్కువగా ఉండుట వలన ఈ ప్రాథమిక రంగ ఉత్పత్తుల డిమాండ్ అవ్యాకోచత్వం కలిగి ఉంటుంది. విదేశీ మార్కెట్‌లో దిగుమతి చేసుకొనే అవ్యాకోచత్వం కలిగి ఉంటుంది. విదేశీ మార్కెట్‌లో దిగుమతి చేసుకొనే దేశాలు ఎగుమతి చేస్తే ఉత్పత్తులకు అవ్యాకోచత్వ డిమాండ్ ఉండుట వలన వీటికి తక్కువ ధర ఉంటుంది. రికార్డ్ విమర్శించిన తులనాత్మక వ్యయం సిద్ధాంతం చాలా అపాయకరమైనది. ఈ దేశాలు స్వేచ్ఛా వ్యాపారం వ్యవస్థ వలన ప్రాథమిక వస్తువుల ఉత్పత్తిలో ప్రత్యేకీకరణ కలిగి ఎగుమతి చేస్తారు. కాబట్టి ఈ దేశాలు గ్రామీణ రంగంలో ఉత్పాదకతను మెరుగు పరుచుట, వస్తువుల తయారును అభివృద్ధి చేయుటలో నిజ అనుకూలత కలిగి ఉన్నాయి. ఈ పెరిగిన ఎగుమతి ద్వారా వచ్చిన ఆదాయాలు (earnings) వలన ద్రవ్యోల్బణ ఒత్తిడి మరియు పెట్టుబడిని నిష్ప్రయోజనం అవుతుంది. దీని వలన విదేశీ చెల్లింపుల శేషంలో సమస్యలు తలెత్తుతాయి. ఈ అంతర్జాతీయ వ్యాపారం వలన వెనుకబడిన దేశాలలో అసమానతలు పెరుగుటయేకాక పారిశ్రామీకీకరణ దెబ్బతింటుంది.

## 8.2.9. మూలధన సంచయనం

మూలధన సంచయనం ద్వారా అంతర్జాతీయ అసమానతలను తొలగించలేము. అభివృద్ధి చెందిన దేశాలలో స్వేచ్ఛ మూలధన గమనశీలత పరిశ్రమ రంగాన్ని పటిష్టపరచి వెనుకబడిన లేదా పేద దేశాన్ని మరింత పేద దేశంగా చేస్తుంది. సాధారణ మూలధన సంచయనం

అనేది అభివృద్ధి చెందిన దేశాల నుండి వెనుకబడిన దేశాలకు కాకుండా వ్యతిరేఖ దిశలో ఉంటుంది. మూలధనం వెనుకబడిన దేశాలలో కొరతగా ఉంది కాబట్టి ఈ దేశాలలోకి సంచయనం జరుగుతుంది అని ఆశించరాదు. మారక నియంత్రణ లేనప్పుడు మూలధనం వెనుకబడిన దేశాల నుండి పురోగాభివృద్ధి దేశాలకు సంచయనం జరుగుతుంది. వలస రాజ్యం యొక్క రాజకీయ స్థిరత్వం కోసం విదేశీయులు రోడ్లు, నౌకాశ్రయం, రైల్వే సమాచారం మొదలైన వాటిలో కొద్దిగా పెట్టుబడి పెట్టారు. అంతర్జాతీయ అసమానత సమస్యల వలన వెనుకబడిన మరియు అభివృద్ధి చెందిన దేశాల మధ్య అంతర్జాతీయ వలస అనేది ఆశింపదగినదికాదు. ఆర్థిక ప్రగతి ప్రక్రియకు వెనుకబడిన దేశాలలోని చెడు (బ్యాక్ వాష్) ఫలితాలు ముఖ్యమైన అవరోధాలు. కాబట్టి ఆర్థిక వ్యవస్థలో స్వయంగా వృద్ధి సాధించే ప్రక్రియ లేదు.

అపాయంలేని వ్యాపారం మరియు మూలధన సంచయనం వలన అభివృద్ధి చెందిన దేశాల ప్రగతిని సాధిస్తున్నాయి. ఇవి వెనుకబడిన దేశాలకు దృఢమైన చెడు ఫలితాలను (Back wash effect) ని యిస్తాయి. చట్టం, పరిపాలన, భాషలలో తేడాల వలన విస్తరణ ఫలితాలు బలహీనంగా ఉండుట వలన అభివృద్ధి తక్కువ స్థాయిలో ఉంటుంది.

## 8.2.10. విమర్శనాత్మక పరిశీలన :

విదేశీ విస్తరణ ఫలితాల వలన చెడు ఫలితాల ప్రభావం ఎక్కువగా ఉంటుంది.

1. బ్యాక్ వాష్ ఫలితాలు కొంత వరకు అతిశయోక్తులని భావించబడుతున్నవి.

2. ప్రదర్శనా ప్రభావము వలన వెనుకబడిన దేశాలలో ఉత్పాదకమును, ఉత్పత్తి కృషిని, పెట్టుబడిని,ఉద్యోగితను, ఆదాయాలను పెంచుతంది. కాబట్టి ఈ అనుకరణ వలన ఆర్థికాభివృద్ధి పెరుగుతంది.

3. విదేశీ వ్యాపార వర్తక నిబంధనలు వెనుకబడిన దేశాల వ్యతిరేకత కల్గి ఉంటాయి అనే వాదనకు రుజువు లేదు.

4. వెనుకబడిన దేశాలు ప్రాథమిక వస్తువులను మాత్రమే ఎగుమతి చేయునవిగా లేవు. ఈ దేశాల పారిశ్రామిక తయారీ వస్తువుల దిగుమతులు కేవలం 10 శాతం మాత్రమే ఉన్నాయి.

5. వెనుకబడిన దేశాలకు వర్తక నిబంధనలు ప్రతికూలంగా నుండుటకు కారణం ద్రవ్యోల్బణం ఎక్కువ వ్యయాలే కాని ప్రాథమిక వస్తువుల ఎగుమతులు కాదు. కాబట్టి విదేశీ వ్యాపారం వెనుకబడిన దేశాల ఆర్థికాభివృద్ధికి ఆటంకం అని భావించుట సమంజసం కాదు.

## 8.2.11. ముగింపు

పూర్వ సిద్ధాంతములతో పోల్చినట్లైన మిర్డాల్ బ్యాక్ వాష్ ఫలితాలు మరియు విస్తరణ ఫలితాలను వివరించుటలో సఫలీకృతమైనారు. పేద ప్రాంతాలు, దేశాలు వ్యయవసాయ రంగానికి ప్రాధాన్యత ఇచ్చే సంప్రదాయువాదులుగా ఉండుట వలన ఉత్పాదకత తక్కువగా ఉండి పారిశ్రామిక ప్రగతిని వేగత్వరణం చేయుటలో విఫలమయినాయి. ఈ సిద్ధాంతం ద్వారా పేదరికము వలన కలిగిన వెనుకబడిన తనమును జాతీయ మరియు అంతర్జాతీయ శక్తుల ద్వారా సామర్థ్యంలో అభివృద్ధి చెందే ప్రక్రియను వెనుకబడిన దేశాలకు కలిగిస్తున్నాయి. అపాయకరమైన వ్యాపారం ఈ వెనుకబడిన దేశాల యొక్క ఎగుమతి శక్తిని అణగద్రొక్కుతున్నాయి. ఇందువలన వెనుకబడిన దేశాలలో ఎగుమతులు, దిగుమతులు మధ్య చాలా తేడా ఉండుట వలన ఆర్థికాభివృద్ధి చాలా వ్యయ పూరితమైనది. మిర్డాల్ సిద్ధాంతంనకు లామింట్ (Hle Mynt) సాంఘీక మరియు ఆర్థిక దృక్పధమును అదనంగా చేర్చినారు. కాబట్టి క్రొత్త అంతర్జాతీయ వ్యాపార సిద్ధాంతమును వెనుకబడిన దేశాల అనుభవము మరియు సమస్యలపై ఆధారపడి ఉన్నది అని మిర్డాల్ అభివర్ణించారు.

## 8.2.12. ముఖ్య పదాలు

| | | |
|---|---|---|
| Spred effect | - | విస్తరణ ప్రభావం |
| Backwash effect | - | చెడు ఫలితాలు |
| Regional inequalities | - | ప్రాంతీయ అసమానతలు |
| Capital Movement | - | మూలధన సంచయనం |
| Circular Causation | | |
| Retrogression | - | వెనకకు తిరుగు |
| Impoverish | - | మరి ఎక్కువ బీద దేశంగా |
| Crush | - | అణగ ద్రొక్కుట |

## 8.2.13. నమూనా ప్రశ్నలు :

1. మిర్డాల్ సిద్ధాంతంను విమర్శనాత్మకంగా వివరించుము
2. మిర్డాల్ వివరించిన విస్తరణ, చెడు ఫలితాలలోని ముఖ్య అంశాలను విశదీకరించుము
3. ప్రాంతీయ, అంతర్జాతీయ అసమానతలను మిర్డాల్ సిద్ధాంతం ద్వారా వివరింపుము
4. విదేశీ వ్యాపారం వలన సంభవించు విస్తరణ ఫలితములను, చెడు ఫలితములను వివరింపుము.

## 8.2.14. చదువదగిన గ్రంథాలు

(1) Gerald. M. Meier : Leading issues in Economic Development, Oxford University Press
(2) Benjamin Higgins : Economic Development problems, principles & polices,universal book sta
(3) Suman. K. Mukherjee : Text Book of Economic Development, Orient long man
(4) B.N. Ghosh & Rame Ghosh : Economics growth, Development and plannig, Deep & Deep Publicatio
(5) R.K. Lekhi : The Economics of Development and planning, Kalyani publishers
(6) M.L. Jhengan : The Economics of Development and Planning, Vrinda Publication (P) ltd.

# ఉత్పత్తి పద్ధతుల ఎంపిక

## 9.0 లక్ష్యం :

ఈ పాఠ్య భాగమునందు ఈ క్రింది అంశాలు వివరించబడినవి.

- అభివృద్ధి చెందుతున్న దేశాల ఆర్థికవిధానము ఉత్పత్తి పద్ధతుల ఎంపిక
- మూలధన సాంద్రత ఉత్పత్తి పద్ధతి అనుకూలతలు
- శ్రమ సాంద్రత ఉత్పత్తి పద్ధతి అనుకూలతలు
- అభివృద్ధి చెందుతున్న దేశములు - ఉత్పత్తి పద్ధతుల ఎంపిక
- అభివృద్ధి చెందుతున్న దేశాలకు సరైన ఉత్పత్తి పద్ధతులు
- మధ్యస్థ ఉత్పత్తి పద్ధతి.

విషయసూచిక :

9.1 ఉపోద్ఘాతము
9.2 ఆర్థిక విధానము - ఉత్పత్తి పద్ధతుల ఎంపిక
9.3 మూలధన సాంద్ర పద్ధతులు - అనుకూలతలు
9.4 శ్రమసాంద్ర ఉత్పత్తి - అనుకూలతలు
9.5 అభివృద్ధి చెందుతున్న దేశములు - ఉత్పత్తి పద్ధతుల ఎంపిక
9.6 సేన్ కాల పరంపర విశ్లేషణ
9.7 అభివృద్ధి చెందుతున్న దేశాలు - సరైన ఉత్పత్తి పద్ధతులు
9.8 మధ్యస్త ఉత్పత్తి పద్ధతి
9.9 సారాంశము
9.10 ముఖ్యపదములు
9.11 నమూనా ప్రశ్నలు
9.12 చదువదగిన గ్రంథాలు

## 9.1 ఉపోద్ఘాతము :

అభివృద్ధి చెందుతున్న దేశములను వెంటాడుతున్న ముఖ్యమైనటువంటిది, వివాదములతో కూడుకొన్నటువంటి అంశం ఉత్పత్తి పద్ధతుల ఎంపిక. ఈ దేశముల ఆర్థికాభివృద్ధి రేటును శీఘ్రతరము చేయుటకు ఆయా దేశములలో లభ్యమవుతున్న వనరులను సమర్థనీయంగా ఉపయోగించుటకు ఉపకరమైన ఉత్పత్తి పద్ధతులను ఎంపిక చేయు ఆవశ్యకత ఎంతైనా కలదు. ఈ దేశములు వాటి ప్రణాళికా రచనలోగాని, ప్రాజెక్టులలోగాని ఏ ఏ పద్ధతులను ఎంపిక చేసుకొనవలయునో అనునది చాలా ప్రాముఖ్యంతో కూడుకొనినటువంటి అంశము. ఉత్పత్తి పద్ధతుల ఎంపిక విషయంలో పరిగణనలోనికి తీసుకొనవలసిన ముఖ్య అంశములు రెండు 1. లభ్యమగు వనరుల రాశి. 2. ఉత్పత్తి కారకాల నిష్పత్తి. మరియు 3. లక్ష్యసాధనకు ఏర్పరచుకొన్న కాలపరిమితి.

మనకు లభ్యమగు నాలుగు ఉత్పత్తి కారకములలో శ్రమ, మూలధనము చాలా ముఖ్యమైనవిగా పరిగణించవలెను. సాంప్రదాయ పద్ధతిలోగాని, ఆధునిక పద్ధతిలోగాని ఉత్పత్తి చేయవలెనన్న ఈ రెండు ఉత్పత్తి కారకాల సమ్మేళనము అతిముఖ్యము. ఉత్పత్తి పద్ధతుల విషయంలో ఎన్నో ప్రత్యామ్నాయాలు ఉన్నాయి. వాటిలో అతిముఖ్యమైన పద్ధతులు రెండు 1. శ్రమ సాంద్రత ఉత్పత్తి పద్ధతి 2. మూలధన సాంద్రత ఉత్పత్తి పద్ధతి. ఉత్పత్తి పద్ధతులను ఎంపిక చేయునపుడు ఏ పద్ధతి సమర్థవంతమైనదో దానిని ఎంపిక చేయవలెను. ఇక్కడ సమర్థవంతమనగా, తక్కువ ఉత్పత్తి వ్యయంతో గరిష్టస్థాయిలో ఉత్పత్తి చేయగలిగే ఉత్పత్తి పద్ధతిని ఎంపిక చేయవలయును లేదా లభ్యమగు వనరుల (ఉత్పత్తి కారకాలతో) గరిష్ఠ ఉత్పత్తి చేయగల ఉత్పత్తి పద్ధతిని సమర్థవంతమైన పద్ధతిగా పరిగణింప వచ్చును.


## 9.2 ఆర్థిక విధానము - ఉత్పత్తి పద్ధతుల ఎంపిక :

ఏ దేశములలోనయినా ఉత్పత్తి పద్ధతుల ఎంపిక విషయంలో ఒక నిర్ణయమునకు వచ్చు ముందర ఆయా దేశముల ఆర్థిక విధానములో నిర్దేశించుకొనిన లక్ష్యములు ముందుగా పరిశీలించవలెను. అభివృద్ధి చెందుతున్న దేశములలో ఆర్థిక విధానము సాధరణంగా మూడు లక్ష్యములు కనపడును. 1. వర్తమాన కాలంలో వినియోగం పెంచుట 2. భవిష్యత్ కాలంలో వినియోగం పెంచుట మరియు 3. వర్తమాన భవిష్యత్ కాలంలో ఉపాధి పెంచుట. ఇక్కడ తెలుసుకొనవలసిన విషయము ఉత్పత్తి పద్ధతుల ఎంపిక విషయములో పైన చెప్పబడిన మూడు లక్ష్యముల మధ్య స్పర్థ ఏర్పడును. ఉదాహరణకు, అభివృద్ధి చెందుతున్న దేశముల యొక్క ఆర్థిక విధాన లక్ష్యము వర్తమానకాలంలో వినియోగం పెంచవలెనన్న శ్రమసాంద్రత ఉత్పత్తి పద్ధతిని ఎంపిక చేసుకొనవలెను. అట్లు కాకుండా ఆర్థికవిధాన లక్ష్యము భవిష్యత్ కాలంలో వినియోగం పెంచవలెనన్న మూలధన సాంద్రత ఉత్పత్తి పద్ధతులను ఎంపిక చేయవలెను.

అభివృద్ధి చెందుతున్న దేశములోని వాస్తవిక పరిస్థితులు, ఏర్పరచుకున్న లక్ష్యాలు, అవసరములు, ఉత్పత్తి కారకాల నాణ్యత, వాటి లభ్యత, ధర మొదలగు కారణముల వలన, ఉత్పత్తి పద్ధతుల ఎంపిక అంత సులభం కాదు. ఈ దేశముల యొక్క ముఖ్య లక్షణం మూలధన కొరత మరియు శ్రమ మిగులు. ఈ లక్షణమువలన శ్రమ సాంద్ర ఉత్పత్తి పద్ధతిని ఎంపిక చేయు ఆవశ్యకత కనపడును. కాని ఈ ఉత్పత్తి పద్ధతి ఎంపిక చేసిన యెడల ఆర్థికవ్యవస్థకు మంచికన్నా చేటు ఎక్కువ జరుగును. వివరంగా చెప్పవలసివస్తే, అభివృద్ధి చెందుతున్న దేశములలో జనాభా పెరుగుదల ఎక్కువగా ఉండును, కావున శ్రమసాంద్రత పద్ధతివలన ఉత్పత్తి జరిగిన, తలసరి ఉత్పత్తి తక్కువగా ఉండును. ఉత్పత్తి మిగులు లేదా పొదుపు స్వల్పముగా ఉండును. దాని ఫలితంగా పునఃపెట్టుబడి స్వల్పంగా ఉండును. స్వల్పపెట్టుబడివలన భవిష్యత్‌కాలంలో ఆర్థికవృద్ధి రేటు తగ్గిపోయి. ఆర్థికవ్యవస్థ సంక్షోభములో చిక్కుకొని పోవుటకు అవకాశములు గలవు. ఈ నేపధ్యములో ప్రముఖ ఆర్థికశాస్త్రవేత్తలైన ఆచార్య హయోక్, సుంచార్, జె.జె. పోలక్, చీనారే, గాలెన్‌స్టీన్ మొదలగువారి వాదనలు పరిశీలించవలసిన ఆవశ్యకత కలదు.

ఆచార్య హయోక్ ప్రారంభిక వనరుల దృష్ట్యా ఉత్పత్తి పద్ధతుల ఎంపికను చర్చించాడు. ఈ క్రింది పటంలో వీరి వాదనలోని వివిధ అంశములు చూపెను

పటం 1




శ్రమ

మూలధన సాంద్రత ఉత్పత్తి పద్ధతులు శ్రమ సాంద్రత ఉత్పత్తి పద్ధతులు

పై పటంలో $R_1$ $R_2$ $R_3$ $R_4$ వివిధ ఉత్పత్తి స్థాయిలను తెలిపే సమఉత్పత్తి రేఖలు. ఇవి వేరు వేరు మూలధన సాంద్రత. పద్ధతుల వలన వచ్చే ఉత్పత్తిని తెలిపే సమ ఉత్పత్తి రేఖలు. అదేవిధంగా $T_1$ $T_2$ $T_3$ $T_4$ వివిధ శ్రమ సాంద్రత వల్ల వచ్చె ఉత్పత్తి స్థాయిలను తెలిపే సమ ఉత్పత్తి రేఖలు. $R_1 = T_1$, $R_2 = T_2$, $R_3 = T_3$, మరియు $R_4 = T_4$, అని భావించిన యెడల OK పరిమాణం మూలధసాంద్రత పద్ధతి అనుసరిస్తె $R_1$ ఉత్పత్తి. OL ఉపాధి కల్పించబడతాయి. అలాకాకుండా శ్రమసాంద్రత ఉత్పత్తి పద్ధతి ఉపయోగిస్తె $OL_1$ పరిమాణము శ్రమకు ఉపాధి, $T_4$ ఉత్పత్తి లభిస్తాయి. ఈ పరిస్థితిలో శ్రమ సాంద్ర పద్ధతియే శ్రేయస్కరమని చెప్పవచ్చును. ఉపాధి కల్పించడములోను ($OL_1 > OL$) ఉత్పత్తి నిర్ణయించడములోను ($T_1 > R_1$) శ్రమసాంద్రత పద్ధతి ఆధిక్యమును వహించును. కానీ ఒకవేళ $R_1$ ఉత్పత్తి $T_5$, ఉత్పత్తి స్థాయికిగాని లేదా $T_6$ కు గాని సమానమయితే ($T_5, T_6 > T_4$) ఏ ఉత్పత్తి పద్ధతి మేలైందో చెప్పడము కష్టమే ! మూలధన సాంద్రత పద్ధతి వలన $T_5$ కు గాని $T_6$ కు గాని పెరిగినప్పటికి ఉపాధిస్థాయి OL మాత్రమే ఉంటుంది. అయితే శ్రమసాంద్రత ఉత్పత్తివలన ఉత్పత్తిస్థాయి తక్కువగా ఉన్నా ఉపాధి ఎక్కువగా లభించడము వలన ఏ ఉత్పత్తి వాడాలి అనేది సమస్యే ! అంటే ఈ స్థితిలో ఎంపిక అనేది అధిక ఉత్పత్తి, అధిక ఉపాధి స్థాయిల మధ్య జరగాలి. ఒక ఉత్పత్తి పద్ధతిలో అధిక ఉత్పత్తి జరిగితే. మరొక పద్ధతిలో అధిక ఉపాధి కలుగును. అయితే ఏ ఉత్పత్తి పద్ధతి అనుసరించాలి అనే ఎంపిక ఆయా ఆర్థికవ్యవస్థ అభివృద్ధి స్థాయి, వనరుల అందుబాటు పై ఆధారపడియుండును.

ఉత్పత్తి పద్ధతుల విషయ నిర్ణయంలో వాటి అనుకూలతలు ప్రతికూలతలను కూడా పరిశీలించవలసియున్నది. ఈ విషయము విపులంగా వివరించడము జరిగినది.

## 9.3 మూలధన సాంద్ర పద్ధతులు - అనుకూలతలు :

మూలధన సాంద్ర ఉత్పత్తి పద్ధతి ఎంపిక వలన ఈ క్రింది పెర్కొనబడిన లాభములు ఆర్థిక వ్యవస్థకు సమకూరునని వివిధ ఆర్థిక శాస్త్రవేత్తలు పేర్కొన్నారు.

(అ) గ్యాలెన్‌సన్, లైబెన్ స్టీన్ రూపొందించిన పునఃపెట్టుబడి సూత్రం ప్రకారం అభివృద్ధి చెందుతున్న దేశాలు కేవలం మూలధన సాంద్రత ఉత్పత్తి పద్ధతులనే ఉపయోగించాలని వివరిస్తుంది. ఈ పద్ధతి ఎంపిక వలన తలసరి ఉత్పత్తి, వేతన రేటు, అధికంగా ఉండి, అధిక మిగులు ఏర్పడుతుంది. ఈ మిగులును తిరిగి పెట్టుబడి పెట్టడంతో ఆర్థిక వ్యవస్థ వృద్ధిరేటు అధికమవుతుంది. దీనితో వ్యవస్థలో మూలధన కొరత తీరి, తక్కువకాలంలోనే ఆర్థిక వ్యవస్థ తన అభివృద్ధి లక్ష్యాన్ని సాధించగలుగుతుంది.

(ఆ) మూలధన సాంద్రత ఉత్పత్తి పద్ధతి ఎంపిక వలన, నిర్దేశించిన కాలములో ఆర్థిక వృద్ధిరేటు గరిష్టీకరణ జరుగును. ఈ ఉత్పత్తి పద్ధతిలో, ఉత్పత్తి విధానంలో సేవకల్పనలు తరచుగా జరుగుటకు ఎంతో ఆస్కారము గలదు. ఈ ప్రకియ వలన సాంకేతిక పరిజ్ఞాన ప్రగతి ఎక్కువగుటకు అవకాశముగలదు. ఈ మార్పులు ఆర్థికవ్యవస్థ వృద్ధిరేటు గరిష్టీకరణ జరుగుటకు ఎంతో దోమదము చేయును. ఈ సందర్భములో అభివృద్ధి చెందిన దేశముల ఆర్థిక చరిత్రను విశ్లేషణ పూర్వకముగా అధ్యయనము చేసిన ఆర్థిక శాస్త్రవేత్తల అభిప్రాయం ప్రకారం. ఏ ఏ పరిశ్రమలు మూలధన సాంద్రత ఉత్పత్తి పద్ధతి ఎంపిక చేశారో, వాటి వాటి యందు సాంకేతిక ప్రగతి మరియు వృద్ధి సాధించారు. ఇక్కడ గుర్తుపెట్టుకొనవలసిన మరియొక ముఖ్యవిషయం ఈ పరిశ్రమలు, ఆర్థిక వ్యవస్థలలో ముఖ్యరంగములుగా ఎదిగినవి. ఈ రంగములు ఆర్థిక వ్యవస్థలో పారిశ్రామికీకరణకు, ఆధునికతకు ఎంతో ఉపయోగపడ్డాయి.

(ఇ) సాంకేతిక ప్రగతి మరియు సాంకేతిక పరిజ్ఞానాభివృద్ధి మూలధన సాంద్ర పద్ధతిలో ఎక్కువగా జరుగుటకు అవకాశము ఉండుటవలన, అభివృద్ధి చెందుతున్న దేశాలు శ్రీఘ్రగతిని అభివృద్ధి కోరుకున్న యెడల, కొన్ని ముఖ్యరంగములను ఎంపికచేసి, వాటియందు, సాంకేతిక ప్రగతికి ఉపకరించు మూలధన సాంద్రతగల ఉత్పత్తి పద్ధతిని ఎంపిక చేయవలెను.

(ఈ) అభివృద్ధి చెందుతున్న దేశములలో, శ్రమయొక్క ధర మూలధన ధరతో పోల్చిచూచిన తక్కువగా ఉండవచ్చును. ఇక్కడ మనము గమనించవలసిన విషయం ఈ దేశములలో శ్రమయొక్క సామర్థ్యము (ఉత్పాదక శక్తి) కూడా బాగా తక్కువగా ఉండును. ఈ దేశములలో శ్రామికులు పౌష్టికాహారలోపం వలన ఎక్కువ గంటలు సమర్థవంతముగా పనిచేయలేక పోవచ్చును. ఇంతేకాకుండా పారిశ్రామిక వాతావరణమునకు క్రమశిక్షణకు వారు అలవాటు పడలేక ఉద్యోగమునకు గైరుహాజరు అవవచ్చును. దీనివలన పనిదినములు నష్టపోవచ్చును.

ఉ. మూలధన సాంద్రత ఉత్పత్తి పద్ధతి ఎంపిక వలన ఉత్పత్తి వలన ఆదాయం యొక్క పంపిణీ పరిశీలించిన, ఉద్యమకారుడు లేక పెట్టుబడిదారునికి పంపిణీయగు ఆదాయం శ్రామికవర్గంతో పోల్చిచూస్తే చాలా ఎక్కువగా ఉండును. శ్రామికునితో పో( ) చూస్తే ఉద్యమకారుని పొదుపు ప్రవృత్తి ఎక్కుగా ఉండును. కావున ఆర్థిక వ్యవస్థలో పొదుపు ఎక్కువ జరిగి తరువాత కాలం( ) పెట్టుబడి పెరుగును. ఈ ప్రక్రియ వలన దీర్ఘ కాలంలో ఆర్థికవృద్ధి సాధించుటయేగాక, ఉపాధి అవకాశములు కూడా పెరుగున..

ఊ. అభివృద్ధి చెందుతున్న దేశములలో జనాభావృద్ధిరేటు చాలా ఎక్కువ. కావున మూలధన - శ్రమ నిష్పత్తి (అనుపాతము) ఎక్కువ చేయుట చాలా అవసరం. దీనివలన శ్రమయొక్క సగటు ఉత్పత్తి పెరిగి మూలధన సంచయ రేటు పెరిగి ఆర్థిక వృద్ధిరేటు పెరుగుటకు దోహదము చేయును. కావున ఆర్థికవృద్ధిరేటు పెంచుటకు, మూలధన సాంద్రత ఉత్పత్తి పద్ధతి ఎంపిక చేయుట అనివార్యము.

ఎ. మూలధన సాంద్రత ఉత్పత్తి పద్ధతి సాపేక్షముగా చూచిన యెడల చాలా లాభదాయకము. ఎందువలన అనగా ఉత్పత్తి పెరుగుదల వ్యయ పెరుగుదలకన్నా చాలా ఎక్కువగా ఉండును. దీనికి ముఖ్యకారణం ఈ ఉత్పత్తి విధానములో ఎక్కువగా ఉత్పత్తి జరుగుట వలన ఆర్థికపరమైన అదాలు లభించును మరియు నాణ్యమైన వస్తు ఉత్పత్తి జరుగుటకు, ఈ పద్ధతిలో చాలా

అవకాశము కలదు. ప్రముఖ ఆర్థిక శాస్త్రవేత్త ఇరిష్‌మెన్ అభిప్రాయం ప్రకారము ఏ ప్రభుత్వమైనా పెద్దపెద్ద ప్రాజెక్టులు, పరిశ్రమలు చేపట్టినప్పుడు, మూలధన సాంద్రత ఉత్పత్తి పద్ధతులను ఎంపిక చేయవలెను. ఈ పద్ధతిలవలన శ్రమ నైపుణ్యము పెంచుటయేగాక సామర్థ్యము పెంచును. అదేవిధంగా ప్రాజెక్టుల నిర్వహణకు కావలసిన శిక్షణ కూడ సాధ్యమగును. కావున ఈ పద్ధతి ఉత్పత్తి, ఉత్పత్తి సామర్థ్యము పెంచుటయేగాక, నిర్వహణ అనుభవమును కూడా పెంపొందించును.

## 9.4 శ్రమసాంద్రత ఉత్పత్తి - అనుకూలతలు

శ్రమ సాంద్ర ఉత్పత్తి పద్ధతిని మూలధన సాంద్రత ఉత్పత్తి పద్ధతితో పోల్చి చూచిన ఎడల ఈ క్రింద పేర్కొనబడిన అనుకూలతలు గలవు.

అ. శ్రమసాంద్రత ఉత్పత్తి పద్ధతిలో, ఉత్పత్తి మరియు ఉపాధి అవకాశములు చాలా ఎక్కువ. ఈ కారణము వలన ఆర్థికాభివృద్ధి లక్ష్యం ఉపాధి మరియు ఉత్పత్తి గరిష్ఠీకరణ అయినచో శ్రమసాంద్రత ఉత్పత్తి పద్ధతి ఎంపిక చేయవలయును. సాధారణముగా శ్రమ మిగులుగల ఆర్థికంగా వెనుకబడిన దేశముల యొక్క ముఖ్య సమస్య నిరుద్యోగిత. ఈ సమస్యకు పరిష్కారము శ్రమ సాంద్రత ఉత్పత్తి పద్ధతి ఎంపిక. ఈ ఉత్పత్తి పద్ధతిని ఆర్థిక వ్యవస్థలో అన్ని పెద్ద రంగములలో ఉత్పత్తియందు విస్తృతముగా అవలంబించవలెను.

ఆ. శ్రమసాంద్రత ఉత్పత్తి పద్ధతిలో ఫలదీకరణ కాలము చాలా తక్కువ. దీనివలన అభివృద్ధి చెందుతున్న దేశాలు ఎదుర్కొను వస్తుకొరత సమస్య త్వరితగతిని పరిష్కరించవచ్చును.


ఇ. శ్రమసాంద్రత ఉత్పత్తి పద్ధతిలో విదేశమారక ద్రవ్య అవసరము తక్కువగా ఉండును. ఈ దేశములలో విదేశమారక ద్రవ్య లభ్యత బాగా తక్కువగా ఉండుట వలన, శ్రమసాంద్రత ఉత్పత్తి పద్ధతి ఎంపిక చాలా అభిలాషణీయం.

ఈ. అభివృద్ధి చెందుతున్న దేశములలో వ్యవసాయరంగము చాలా ప్రాముఖ్యము సంతరించుకొన్న రంగము. ఈ రంగము శ్రమసాంద్రత ఉత్పత్తి పద్ధతిని విస్తృతముగా అమలు చేయుటకు అనువైన రంగము. ఈ దేశములలో ఎక్కువశాతం శ్రామికులు వ్యవసాయ రంగముపై ప్రత్యక్షముగాను పరోక్షముగాను ఆధారపడియున్నారు. ఈ పరిస్థితిలో మూలధన సాంద్రత ఉత్పత్తి పద్ధతి ఎంపిక చేసిన యెడల (సాంకేతిక పద్ధతుల వ్యవసాయం) శ్రామికులు, పశువులు ఉపాధి అవకాశము కోల్పోయెదరు. కావున ఈ రంగములో ఎక్కువ శ్రమసాంద్రత పద్ధతులనే ఎంపిక చేసుకొనవలెను. కాని ఈ సందర్భములో ఒక ముఖ్యవిషయం పరిగణలోనికి తీసికొనవలెను. ఈ దేశములలో పెరుగుతున్న జనాభారేటుకు సమానంగా వ్యవసాయ ఉత్పత్తి పెంచవలసిన అవసరం ఎంతైనా గలదు. ఈ నేపథ్యములో వ్యవసాయ ఉత్పత్తి పెంచడానికి అవసరమైన మేర మూలధన సాంద్రత ఉత్పత్తి పద్ధతి ఎంపిక చేయవలయును.

## 9.5 అభివృద్ధి చెందుతున్న దేశములు - ఉత్పత్తి పద్ధతుల ఎంపిక :

అభివృద్ధి చెందుతున్న దేశములతో, అభివృద్ధి చెందిన దేశముల ఉత్పత్తి కారకాల లభ్యత పోల్చి చూచిన ఎడల, మూలధనకొరత, శ్రమలభ్యత ఎక్కువగా ఉండును. ఈ కారణములవలన ఉత్పత్తి కారకాల సమ్మేళనము విషయములో కడు తెలివిగా ఉండవలెను. ఆధునిక పారిశ్రామిక రంగములలోకూడ ఈ దేశములలో శ్రమ సాంద్రత పద్ధతులను ఎంపిక చేయవలయును. దీనికి మరియొక కారణము సాపేక్షధరలు పోల్చి చూస్తే శ్రమయొక్క ధర బాగా తక్కువగా ఉండును. పటం - 2 లో ఈ

విషయమును వివరించుట జరిగినది. ఈ వివరణకు ముఖ్యప్రమేయం రెండు దేశములలో ఒకే ఉత్పత్తి ఫలం ఆధారంగా ఉత్పత్తి జరుగుతున్నది. ఒకే ఉత్పత్తిఫలం ఆధారంగా ఉత్పత్తి జరుగుచున్నది. అనుప్రమేయము ఏర్పరచుకొని ఈ పటం - 2 వివరించుట జరిగినది.




పటం .2

రెండు దేశముల పరిస్థితులను పోల్చిచూచిన అభివృద్ధి చెందుతున్న దేశములలో శ్రమయొక్క ధర మూలధర ధరతో పోల్చి చూస్తే తక్కువగా ఉండును. ఈ స్థితిని cb సమవ్యయరేఖ తెలియచేయును. అదేవిధంగా ad సమవ్యయరేఖ అభివృద్ధిచెందిన దేశములలోని పరిస్థితిని తెలియచేయును. అభివృద్ధి చెందిన దేశములయొక్క మూలధన - శ్రమ అనుపాతంను DC రేఖ తెలియచేయును. LDC రేఖ అభివృద్ధి చెందుతున్న దేశములలోని మూలధన - శ్రమ అనుపాతం తెలియజేయును. సమవ్యయరేఖ, ఉత్పత్తి ఫలరేఖ ఎక్కడ స్పర్శ జరుగుతున్నదో ఆ బిందువు గుండా, DC మరియు LDC రేఖలు దూసుకొని పోవుచున్నవి.

పటం - 2 లో ఒక ముఖ్యవిషయం తెలియజేయుచున్నది. వాస్తవికంగా రెండు దేశములలో ఒకేస్థాయి ఉత్పత్తికి ఉపయోగించిన మూలధన సాంద్రత ఉత్పత్తి పద్ధతిలో పెద్దగా తేడా లేదు. కాని స్థూల ఉత్పత్తి దృష్టిలో ఉంచుకొని చూచిన యెడల రెండు దేశముల మధ్య మూలధన - శ్రమ అనుపాతంలో తేడాగలదు. ఈ తేడా కూడా ఈ స్థూల ఉత్పత్తి కూర్పుపై ఎక్కువ ఆధారపడియుండును. దీనికి ముఖ్యకారణము అభివృద్ధి చెందుతున్న దేశముల ఆర్థిక వ్యవస్థలో పెద్ద పెద్ద రంగములుగాను పేర్కొనబడిన, జీవనాధార వ్యవసాయం, చేతివృత్తిపై ఆధారపడు చిన్నచిన్న వ్యాపార, వాణిజ్య రంగములలో మూలధనము చాలా తక్కువగా వినియోగింతురు. ఈ దేశములలో ఆధునిక పారిశ్రామిక రంగములలో ఉత్పత్తి విధానము మూలధన సాంద్రత గలిగియుండును. కొన్ని కొన్ని రంగములలో అయితే, ఈ మూలధన సాంద్రత అనుకున్నదానికన్నా ఎక్కువగా కనపడును. వాస్తవికంగా చెప్పాలంటే ఉత్పత్తి కారకాల లభ్యతకు సంబంధము లేకుండా ఉత్పత్తి పద్ధతుల ఎంపిక ఈ రంగములో కనపడును. ఈ విధమైన ఉత్పత్తి పద్ధతుల ఎంపిక తక్కువ ఉపాధి అవకాశములు కల్పించును.

అభివృద్ధి చెందుతున్న దేశములలో వాస్తవిక పరిస్థితులు (ఎక్కువ జనభా మరియు నిరుద్యోగిత) దృష్ట్యా ఆధునిక పారిశ్రామిక రంగములలో మూలధన సాంద్రత ఉత్పత్తి పద్ధతుల ఎంపిక సరైనది కాదని చెప్పవచ్చును. అయినను ఏ కారణంవలన

ఆధునిక రంగములలో మూలధన సాంద్రత పద్ధతులను ఎంపిక చేయవలసివచ్చెనో ! వాస్తవికంగా అభివృద్ధి చెందుతున్న దేశములు శ్రమ సాంద్ర ఉత్పత్తి పద్ధతులను ఎంపికచేసిన ఆర్థిక వ్యవస్థకు మంచి ఫలితములు లభించునా ! అనునవి చర్చనీయాంశములుగా మిగులుచున్నవి. ఈ సందర్భముగా కొందరు ఆర్థిక శాస్త్రవేత్తల అభిప్రాయం ఇక్కడ ఉదహరించుట జరిగినది. వీరి స్థిర అభిప్రాయం, అభివృద్ధి చెందుతున్న దేశాలు మరియు సాంకేతికంగా అభివృద్ధి చెందిన దేశాలమధ్య, ఉత్పత్తి పద్ధతుల ఎంపిక విషయంలో చాలా కారణముల వలన చిన్న చి  ఁడాలుగలవు. ఈ కారణములు క్రింద వివరింపబడినవి.

అ. అభివృద్ధి చెందుతున్న దేశముల, చాలా వస్తువుల ఉత్పత్తి విషయములలో ఉత్పత్తి పద్ధతుల లభ్యత ఎక్కువగా ఉండకపోవుట. కావున లభ్యమగు తక్కువ పద్ధతులలో ఎంపిక చేయవలయును. మరియు, శ్రమసాంద్రత పద్ధతుల అదారముగా ఉత్పత్తి చేయబడిన వస్తువులు పోటీ మార్కెట్టులో ఎక్కువగా గిరాకీ లేకపోవుట వలన అమ్మబడలేకపోవుట.

ఆ. లాభదాయక ఉత్పత్తి పద్ధతులు తక్కువగా ఉండుట మరియు, ఉత్పత్తి కారకాల అనుపాతం కొన్ని కారణములవలన స్థిరముగా ఉండుట వలన, ఉత్పత్తి ఫలరేఖ (L) అకారములో (లియోన్‌టిఫ్ ఉత్పత్తి ఫలరేఖ) ఉండుట వలన ఒక స్థాయి ఉత్పత్తి కారకాల అనుపాతం తప్పనిసరిగా ఎంచుకొనవలయును.

ఇ. ఉత్పత్తి పద్ధతులు ప్రపంచములో ఎక్కువ ఉండినప్పటికి అయా పద్ధతుల లభ్యత అభివృద్ధి చెందుతున్న దేశములకు లేకపోవుట వలన కూడా ఒక కారణము

ఈ. అభివృద్ధి చెందుతున్న దేశముల ఆధునిక పారిశ్రామిక రంగములలో మూలధన సాంద్రత పద్ధతులు ఎంపిక చేసుకొనుటకు కారణము ఈ దేశములలో ఉత్పత్తి కారాకాల మార్కెటు ధర, వాటి సప్లైని ప్రతిబింబించవు. దీనికి కారణము అసంపూర్ణ మార్కెట్ లక్షణములు ఎక్కువగా ఉండుటవలన మరియు అభివృద్ధి చెందుతున్న దేశాలలో ఉత్పత్తి కారాకాల వినియోగము అవసరముకన్నా, ప్రభుత్వము ఇచ్చే సబ్సిడీల మీద కూడా ఆధారపడును.

ఈ నేపథ్యములో ఎ.కె.సేన్ ప్రతిపాదించిన ఉత్పత్తి పద్ధతుల ఎంపిక విశ్లేషణమును ప్రత్యేకముగా వివరించుట చాలా అవసరము. ఇతడు తన గ్రంధమైన 'ఉత్పత్తి పద్ధతుల ఎంపిక' లో శ్రమ సాంద్రత, మూలధన సాంద్రత ఉత్పత్తి పద్ధతుల మధ్యగల వివాదాన్ని వివరించెను. కొన్ని ప్రమేయాల అధారముగా ఈ విషయమును వివరించెను.

అ. ఆర్థికరంగములో రెండు రంగాలుంటాయి. మొదటిది ఆధునికరంగం (ఎ) రెండోది సాంప్రదాయ రంగము (బి) దీనినే వెనుకబడిన రంగముగా పేర్కొనవచ్చును.

ఆ. (ఎ) రంగములో రెండు శాఖలుంటాయి. మొదటి శాఖలో మూలధన వస్తువులు, రెండవ శాఖలో వినియోగ వస్తువులు తయారవుతాయి.

ఇ. వేతనరేటును ధాన్యం రూపంలో ఉత్పత్తికన్నా ముందుగానే చెల్లిస్తారు.

ఈ. రెండు ఉత్పత్తి పద్ధతులుంటాయి. ఒకటి H అంటే మూలధనసాంద్రత గలది. రెండవది L అంటే శ్రమ సాంద్రత గలది. ఈ రెండు ఉత్పత్తి పద్ధతుల్లోను వేతన రేటు ఒకే విధంగా ఉంటుంది. అంతేకాక, కనీసస్థాయిలో ఉండి, స్థిరంగా ఉంటుంది.

ఉ. మూలధన సాంద్రత 'a' - దీనిని ఇలా నిర్వచించడము జరిగినది వినియోగ వస్తువుల శాఖలో ఒకే శ్రామికునికి పూర్తి ఉపాధి కల్పించడానికి కావలసిన మూలధన సామాగ్రిని మూలధన వస్తువులు తయారు చేయడానికి పట్టే శ్రమ సంవత్సరాలు. ఉదాహరణకు ఒక యూనిట్ మూలధన పరికరాన్ని (ఒక శ్రామికునికి పని కల్పించడానికి) 5 మంది శ్రామికులు మూలధన రంగములో కావల్సివస్తే 'a' = 5/1 అన్నమాట.

ఈ నమూనాలో వాడిన వివిధ సంకేతాలు దిగువున చెప్పబడినవి.

C = ధాన్యం ఉత్పత్తి

L = ఉపాధి కల్పించబడిన శ్రామికుల సంఖ్య

w = వేతనరేటు

W = వేతనాల బిల్లు

Pc = వినియోగ వస్తు శాఖలో తలసరి ఉత్పత్తి

Li = మూలధన వస్తుశాఖలో శ్రామికుల సంఖ్య

Le = వినియోగ వస్తుశాఖలో శ్రామికుల సంఖ్య

N.S = వరుసగా A రంగంలోని, సంప్రదాయ రంగములోని మిగులును సూచిస్తాయి.

$Li\theta = S/W$

ప్రారంభకాలంలో, సంప్రదాయరంగంలోని మిగులు, వేతనరేటు, మూలధన శాఖలో నియమించే శ్రామికుల స్థాయి (సంఖ్య)ని ప్రభావితము చేయును. ఏ ఉత్పత్తి పద్ధతి వాడినా ప్రారంభిక ఉద్యోగిత Lio ఒకే పరిమాణంలో ఉంటుంది. వేతనరేటు (w) రెండు ఉత్పత్తి పద్ధతుల్లోను ఒకే విధంగా ఉంటుంది. కావున ఒకటవ కాలంలో వినియోగ వస్తుశాఖలో శ్రామికుల సంఖ్య (Lci) మూలధన వస్తుశాఖలో ప్రారంభిక ఉపాధి, మూలధన సాంద్రత 'a' పై ఆధారపడి ఉండును. L ఉత్పత్తి పద్ధతి వల్ల వినియోగ వస్తురంగంలో మొదటి కాలంలో ఉపాధి -

$$Lci = \frac{S}{w} \cdot \frac{1}{a}$$

$$\begin{aligned} C_1 &= Lc_1, \quad Pc_1 \\ &= \frac{S}{w} \cdot \frac{1}{a} \cdot Pc_1 \\ &= \frac{S}{w} \cdot \frac{Pc_1}{a} \end{aligned}$$

అధిక మూలధన సాంద్రత ఉత్పత్తి పద్ధతిని ఉపయోగిస్తే వచ్చే మొత్తము ఉత్పత్తి H ఈ దిగువున సూచించినట్లు ఉండును.

$$Lc_1^1 = \frac{S}{w} \cdot \frac{1}{a^1}$$

$$C_1^1 = L_c^1, P_{c_1}^1$$

$$= \frac{S}{w}, \frac{1}{a^1}, P_c^1,$$

$$= \frac{S}{w}, PC_1^1 / a^1$$

రెండింట్లో $\frac{S}{w}$ సాధారణ కారకం కాబట్టి $P_c/a$ తీసుకొని రెండు పద్ధతులు పోల్చవచ్చును

$Pc_1/a > Pc_1^1/a^1$ అయితే L ఉత్పత్తి వాడాలి

$Pc_1/a = Pc_1/a^1$ ఇలాంటప్పుడు రెండిట్లో ఏది వాడినా ఒకటే

$Pc_1/a < Pc_1^1/a^1$ ఇలా ఉంటే H ఉత్పత్తి పద్ధతి మేలైనది.

పై విశ్లేషణ మనం ఇదివరకు చదివిన మూలధన ఉత్పత్తి నిష్పత్తిని పోలివున్నదని ప్రత్యేకంగా వివరించవలసిన అవసరం లేదు.

పునఃపెట్టుబడి రేటు సూత్రాన్ని సేన్ ఇలా వివరించాడు.

ఆధునిక రంగంలో మిగులు = C - w

L ఉత్పత్తి వల్ల లభించే మిగులు మొదటి కాలంతో

$$N_1 = C_1 w$$

$$= LC_1 Pc_1 \ X \ WLc_1$$

$$= \frac{S}{w} \cdot \frac{Pc_1}{a} - W \frac{S}{w} \cdot \frac{1}{a}$$

$$= \frac{S}{w} \Big/ \frac{1}{a} (Pc_1 - W)$$

H ఉత్పత్తి పద్ధతివల్ల వచ్చే మిగులు ఇలా ఉంటుంది.

$$N_1^1 - C_1^1 - w$$

$$= LC_1^1 PC_1^1 - w_1 LC_1^1$$

$$= \frac{S}{w} \cdot \frac{1}{a} PC_1^1 - \frac{wS}{w} \cdot \frac{1}{a}$$

$$= \frac{S}{wa}\left(PC_1^1 - W\right)$$


$$= \frac{S}{w} \quad \frac{\left(PC_1^1 - W\right)}{a^1}$$

$\frac{S}{w}$ రెండింట్లోను సామాన్య కారకం. కావున ఈ రెండు ఉత్పత్తి పద్ధతులలో ఏది మేలైంది అనేది $Pc - W/_a$ ద్వారా తెలుసుకోవచ్చు.

$Pc^1 - W/a > Pc_1^1 - \frac{W}{a^1}$ ఇలాంటప్పుడు L పద్ధతే సరైనది

$\frac{Pc_1 - W}{a} < \frac{Pc_1^1 - W}{a^1}$ అయినప్పుడు H ఉత్పత్తి పద్ధతినే ఉపయోగించాలి.

పైన వివరించిన రెండు సూత్రములను ఈ క్రింది పటం - 3 ద్వారా వ్యక్తీకరించబడినది.




పటం . 3

ఈ పటంలో నిలువు అక్షంపై (oy) ఉత్పత్తిని, (oz) నిలువు కేంద్రవైపు పై మూలధనాన్ని, అడ్డం అక్షంపై (ox) పై శ్రమను చూపెట్టబడినది. Ow వేతన రేఖ ఈ రేఖ వేతన బిల్లుకు ఉపాధికి గల సంబంధము తెలియచేయును. వేతనరేఖ సరళ రేఖ రూపంలో ఉంటుంది. OQ ఉత్పత్తి రేఖ. ఈ రేఖ ఆకారం శ్రమకు క్షీణప్రతిఫలం సూచించును. Ow కు OQ మధ్యగల తేడా లాభములను సూచించును. లాభమంతా పొదుపు చేయుదురను ప్రమేయం మీద OW కు OQ మధ్యగల దూరం పొదుపును తెలియజేయును. దీనినే పెట్టుబడికి కావలసిన మిగులుగా పెర్కొనవచ్చును.

ఈ పటంలో T వద్ద ఉత్పత్తి గరిష్టం. OK ప్రారంభిక మూలధనము, KL అధిక మూలధన సాంద్రతగల ఉత్పత్తి పద్ధతి అయితే $KL^1$ తక్కువ మూలధన సాంద్రత గలది. తక్కువ మూలధన సాంద్రతగల ఉత్పత్తి పద్ధతివలన ఉత్పత్తి గరిష్టమే కాకుండా ఉపాధికూడా అధికం ($OL_1$) మరియు మిగులుకూడా ($TT_1$) గరిష్టము. దీనినే పోలాక్ - బుకనన్ ప్రతిపాదించిన కనీస మూలధన - ఉత్పత్తి సూత్రం (Least Capital - output ratio Criterion) గా అర్థం చేసుకొనవచ్చును.

ఎక్కువ మూలధన సాంద్రతగల ఉత్పత్తి పద్ధతుల వలన తక్కువ ఉపాధి, తక్కువ ఉత్పత్తి లభించినా మిగులు మాత్రం అధికంగానే ఉంటుంది. ($SS_1$) మిగులు ఎక్కువగా లభించే పద్ధతులు అధిక పెట్టుబడి రేటుకు దారితీసి వృద్ధిరేటును అధికం చేయును. ఈ రెండు రకాల ఉత్పత్తి పద్ధతులు కూడా పునఃపెట్టుబడి రేటును అధికం చేస్తాయి. గ్యాలెన్‌సన్, లైబెన్‌స్టెయిన్ వాదన ప్రకారం ఈ రెండు ఉత్పత్తి పద్ధతులు కూడా పునఃపెట్టుబడి రేటును గరిష్టము చేసే ఉత్పత్తిలేనని, కానీ సేన్ అభిప్రాయం పై రెండు సూత్రముల మధ్య ఘర్షణ ఉందని. ప్రస్తుత అవసరాల దృష్ట్యా ఉత్పత్తి. ఉపాధికి ప్రాధాన్యత ఇస్తే శ్రమ సాంద్రత పద్ధతి ఉపయోగించి ) వృద్ధిరేటు కుంటుపడుతుంది. వృద్ధిరేటు ప్రాధాన్యతయిస్తే (మూలధన సాంద్రత పద్ధతులకు ప్రాధాన్యత ఇస్తే) సామాజిక న్యాయం దెబ్బతింటుంది. ఈ ఘర్షణను తొలగించడానికి ఎ.కె.సేన్ కాల పరంపర విశ్లేషణను రూపొందించాడు.

## 9.6 సేన్ కాల పరంపర విశ్లేషణ :

ఈ సూత్రం ప్రకారం ఒక ఆర్థిక వ్యవస్థ ఒక ప్రణాళికా కాలానికి వినియోగ వస్తువుల అత్యధిక ప్రవాహ ఉత్పత్తినిచ్చే ఉత్పత్తి పద్ధతులను ఎంపిక చేయాలి. ఈ విశ్లేషణలో రెండు ఉత్పత్తి పద్ధతులు ఉన్నాయి. ఒకటి అధిక మూలధన సాంద్రత పద్ధతి. రెండు అల్పమూలధన సాంద్రత ఉత్పత్తి పద్ధతి. ఈ రెండిటి మధ్య ఎంపిక ఎలా జరగాలన్నది ఈ విశ్లేషణ వివరిస్తుంది. ప్రారంభకాలంలో అధిక మూలధన సాంద్రత పద్ధతుల ద్వారా జరిగిన ఉత్పత్తి వృద్ధిరేటు కన్న తక్కువ మూలధన సాంద్రత పద్ధతిలో వృద్ధిరేటు తక్కువగా ఉంటుంది. ఆర్థిక వ్యవస్థ అభివృద్ధి ప్రక్రియలో మొదట అల్పమూలధన సాంద్రత ఉత్పత్తి పద్ధతి ఎక్కువగా ఉండును. కాలగమనంలో, అధికమూలధన సాంద్రత ఉత్పత్తులు, అల్పమూలధన సాంద్రత పద్ధతులకన్నా ఎక్కువగా ఉంటాయి. కావున ప్రారంభంలో కోల్పోయిన ఉత్పత్తి పూరించుకుంటుంది. కోల్పోయిన వినియోగాన్ని పూరించబడే కాలం, ప్రణాళికాకాలం రెండు ఒక దానికి ఒకటి సమానం అయితే ఇక్కడ ఏ పద్ధతినైనా వాడవచ్చు. ప్రణాళికాకాలాన్ని కొల్పోయినకాలాన్ని దృష్టిలో ఉంచుకొని ఉత్పత్తి పద్ధతి ఎంపిక జరుగుతుందని సేన్ వివరిస్తాడు. ఈ సూత్రం ప్రకారం అల్పమూలధన సాంద్రత పద్ధతి. అధిక మూలధన సాంద్రత కంటే ఎక్కువ మొత్తం ఉత్పత్తిని ఇచ్చినప్పుడు ప్రణాళికాంతంవరకు శ్రమసాంద్రత పద్ధతులు వాడితే ప్రమాదం వస్తుంది. దీనివల్ల భారీ పరిశ్రమల అభివృద్ధి పడిపోవడమేకాక, ఈ పద్ధతులవల్ల వేతనరేటు పెరిగి, తలసరి మిగులు తగ్గుతుంది. ఒకవేళ వినియోగాన్ని పూరించే కాలం ప్రణాళికా కాలంకంటే తక్కువగా ఉన్నప్పుడు అధిక మూలధన సాంద్రత పద్ధతులు ఉపయోగిస్తే ప్రస్తుత వినియోగం, ఉపాధి దెబ్బతింటాయి. ఈ విశ్లేషణలో వినియోగాలను పూరించబడే కాలానికి ప్రాధాన్యత ఇచ్చాడేకాని దానిని నిర్ణయించే కారకాలను వివరించలేదు. అభివృద్ధి గమ్యాన్ని చూపాడేకాని, అగమ్యాన్ని ఏవిధంగా చేరాలనే మార్గాలను తెలుపలేదు.

వకీల్, బ్రహ్మానందా అభివృద్ధి చెందుతున్న దేశాలలో ఉత్పత్తి పద్ధతుల ఎంపిక చేసేటప్పుడు ఈ క్రింది అంశాలను దృష్టిలో ఉంచుకోవాలని వివరించారు. (అ) స్వల్పకాలంలో నేర్చుకోగలిగే విజ్ఞానం (ఆ) ప్రారంభిక తక్కువ పెట్టుబడిగలవి (ఇ) పెట్టుబడి ఫలనకాలాన్ని తగ్గించేవి (ఈ) ప్రత్యేక నైపుణ్యంగల శ్రామికులపై తక్కువ పెట్టుబడి కలిగినవి (ఉ) కొరతగానున్న వనరులను పొదుపు చేసేవి. మరియు (ఊ) ఉత్పత్తి స్థాయులను, ఖనిజాలు, విద్యుత్‌చ్ఛక్తి సరఫరాను పెంచె ఉత్పత్తి పద్ధతులను ఎంపిక చేసుకోవాలని పేర్కొన్నారు. పై అంశాలతోపాటు, స్థానిక పరిస్థితులు, అవసరాలు దృష్టిలో ఉంచుకొని, అనుకూల సాంకేతిక విజ్ఞానాన్ని అనుసరించెందుకు మార్గదర్శక సూత్రాలు అభివృద్ధి చెందుతున్న దేశాలు ఏర్పరచుకోవాలని వాదించారు.

ఉత్పత్తి పద్ధతుల ఎంపిక సమస్య గురించి ఆచార్య గౌతమ్ మాధుర్ ప్రకారం కొన్ని అంశాలను దృష్టిలో ఉంచుకొని ఎంపిక చేయవలయునని వివరించాడు (అ) ప్రారంభిక వనరులు (ఆ) ప్రణాళికా లక్ష్యాలు (ఇ) నిజవేతనరేటు (ఈ) సాంకేతిక పరిజ్ఞానము (ఉ) వివిధ వర్గాల ప్రవృత్తులు. అభివృద్ధి మార్గములో ప్రస్తుత, భవిష్యత్ వినియోగంకోసం, మిగులుగాఉన్న శ్రామికులకు ఉపాధి కల్పించడమేకాక, మూలధన సంచయాన్ని శీఘ్రం చేయడానికి అనుకూలమైన అభివృద్ధి వ్యూహాన్ని రూపొందించుకోవాలి. ఇతను ప్రతిపాదించిన భారీ పరిశ్రమల వ్యూహంలో కూడా రెండు రకాల ఉత్పత్తి పద్ధతులను వాడతారు. ఈ వ్యూహంలో వినియోగ వస్తువుల ఉత్పత్తికి శ్రమసాంద్రత ఉత్పత్తి పద్ధతులు ఉపయోగిస్తారు. వేతన వస్తువుల వ్యూహములో ప్రధానంగా శ్రమ సాంద్రత పద్ధతులు, భారీ అభివృద్ధి వ్యూహంలో మూలధన సాంద్రత, శ్రమ సాంద్రత పద్ధతులు, వినియోగ వస్తువులను తయారుచేసే యంత్ర పరికరాల వ్యూహంలో మూలధన సాంద్రత పద్ధతులు వాడతారు. ఏ రకమైన వ్యూహాన్ని ఎంపిక చేసుకోవాలనేది దేశ అభివృద్ధి స్థాయి, ప్రారంభిక జనాభా మొదలైన అంశాలనుబట్టి ఉంటుంది.

## 9.7 అభివృద్ధి చెందుతున్న దేశాలు - సరియైన ఉత్పత్తి పద్ధతులు :

అభివృద్ధి చెందుతున్న దేశాలు ఎంపిక చేసుకొనవలసిన ఉత్పత్తి పద్ధతులు అనే అంశము కొంతకాలంగా ఆర్థికశాస్త్రవేత్తలను, ప్రణాళిక రచన చేసేవారిని వెంటాడుతున్న ముఖ్య సమస్య. దీనికి ముఖ్య కారణము, పశ్చిమ దేశాలనుంచి దిగుమతి చేసుకున్న మూలధన సాంద్రత ఉత్పత్తి పద్ధతులు అభివృద్ధి చెందుతున్న దేశాల ఆర్థికవ్యవస్థ పై అవసరమైనటువంటివిగాని, అనుకున్నటువంటివిగాని ప్రభావము చూపలేదు. ఈ ఆర్థిక విధాన ఫలితాలు, కొన్ని ప్రాంతములు ముఖ్యముగా ఓడరేవులు గల పట్టణములయందు ఆర్థికకార్యకలాపాలు కేంద్రీకృతమవుటయేగాక ఈ ప్రాంతములందే ఉపాధి అవకాశములు ఏర్పడినవి. గ్రామీణ ప్రాంతములు, చిన్న చిన్న నగరములు, పట్టణములు అభివృద్ధికి నోచుకొనలేని పరిస్థితి ఏర్పడినది. ఈ పశ్చిమ మూలధన సాంద్రత ఉత్పత్తి పద్ధతిని దిగుమతి చేసుకోను విధానమువలన ఒక ఉపాధి అవకాశము కలుగజేయుటకు సగటు వ్యయము కూడా చాలా ఎక్కువగా ఉండేది.

అభివృద్ధి చెందుతున్న దేశాలు ఎన్నో ముఖ్యసమస్యలు వెంటాడుతుండును, అందు ముఖ్యమైనవి పెట్టుబడికి అవసరమైన వనరుల కొరత, భారీ పరిశ్రమలకు కావలసిన మౌలిక సదుపాయములు (Infrastrcture) పెంపొందించడానికి అవసరమైన పెట్టుబడికొరత, పశ్చిమ దేశాలనుంచి సాంకేతిక పరిజ్ఞానం, మూలసాంద్రత ఉత్పత్తి పద్ధతులను దిగుమతి చేసుకొనుటకు అవసరమైన విదేశమారక ద్రవ్య కొరత ఈ కారణములవలన ఉత్పత్తి పద్ధతులను దిగుమతి చేసే ఆర్థిక విధానము. అభివృద్ధి చెందుతున్న దేశాల పరిస్థితులకు అనువైనది కాదని చెప్పవచ్చును. కొంతమంది ఆర్థిక శాస్త్రవేత్తల అభిప్రాయం ప్రకారము. ఈ దేశాలలో లభ్యమగు ఉత్పత్తి కారకాలు, వనరులను దృష్టిలో ఉంచుకొని చూచినయెడల, ధనిక దేశాలు అవలంబించే ఉత్పత్తి విధానాలు సరియైనవికావు. ఆస్టిన్ రాబిన్‌సన్ అభిప్రాయం ప్రకారము "అభివృద్ధి చెందుతున్న దేశాలు వారి వారి వనరుల లభ్యతనుబట్టి, అవసరాలు ప్రాముఖ్యతలను బట్టి సరియైన ఉత్పత్తి పద్ధతిని తయారు చేసుకొనవలెను. ఈ సందర్భములో అభివృద్ధి చెందిన

దేశాలు వదలివేసిన ఉత్పత్తి పద్ధతులను కూడా పరిగణలోనికి తీసుకొనవచ్చును. ఈ సందర్భములో కిండిల్ బర్గర్ చెప్పిన ఉదాహరణ ఇక్కడ చెప్పుట జరిగినది. కిండిల్ బర్గర్ జపాను దేశము జౌళి పరిశ్రమల అభివృద్ధికి బ్రిటీష్ వారు వదిలివేసిన యంత్రములు. ఉత్పత్తి పద్ధతులను వాడుకొని ప్రగతి సాధించారు. కానీ కిండిల్ బర్గర్ గారి అభిప్రాయము చాలామంది శాస్త్రవేత్తలు వ్యతిరేకించారు.

(అ) ఈ ఆర్థిక శాస్త్రవేత్తల అభిప్రాయము ప్రకారము వదిలివేసిన ఉత్పత్తి పద్ధతులు ఉత్పత్తి సామర్థ్యము తక్కువగా ఉండి, సగటు వ్యయము ఎక్కువగా ఉండును. కావున వనరులను కొత్తకొత్త ఉత్పత్తి పద్ధతులను కనుగొనడానికి ఉపయోగించుట మంచి పద్ధతి.

(ఆ) ఈ వదలివేసిన యంత్రాలు, ఉత్పత్తి పద్ధతులకు కావలసిన ముడిసరుకులు, యంత్రసామాగ్రి, నైపుణ్యము ఎక్కువ కాలము లభ్యముకాకపోవచ్చును.

(ఇ) అభివృద్ధి చెందుతున్న దేశాల, వాతావరణ పరిస్థితులు, సాంస్కృతిక పరిస్థితులు, వ్యవస్థాపరమైన పరిస్థితులు, అభివృద్ధి చెందిన దేశాల పరిస్థితులకంటే భిన్నముగా ఉండుటవలన, కిండిల్ బర్గర్ సూచన అచరణీయముకాదు.

## 9.8 మధ్యస్థ ఉత్పత్తి పద్ధతి :

అభివృద్ధి చెందుతున్న దేశాలు, వాటికి ఉన్న అన్ని సమస్యలు, అవసరాలు దృష్టిలో ఉంచుకొని, వారికి అనువైన, ఆచరణీయమైన ఉత్పత్తి పద్ధతుల సృష్టించుకొనవలెను. వారి సమస్యలు అవసరములు వారికి తెలినంతగా పై దేశములవారికి, ముఖ్యముగా అభివృద్ధి చెందిన దేశాలకు తెలియవు. కావున ఓ క్రొత్త ఉత్పత్తి పద్ధతి - మూలధనము పొదుపుచేస్తు శ్రమను ఎక్కువగా వినియోగించెడి ఉత్పత్తి పద్ధతి కనుగొనవలసినది. ఈ ఉత్పత్తి పద్ధతి, పాశ్చాత్యదేశముల వలె మూలధన సాంద్రత కాకుడదు మరియు పూర్తిగా శ్రమపైన అధారపడకూడదు. వీరు కనుగొనవలసిన ఉత్పత్తి పద్ధతి ఈ రెండింటికి 'మధ్యస్థము'గా ఉండవలయును. ఈ 'మధ్యస్తము' అనే భావము మొదటిగా చెప్పినవాడు సూమేకర్.

సూమేకర్ అభిప్రాయం, అభివృద్ధి చెందుతున్న దేశాలు ముఖ్యమైన సమస్య జనాభా పెరుగుదల. నిరుద్యోగం అధికశ్రమ కావున ఈ సమస్యలను పరిష్కరించి ఉత్పత్తి పద్ధతులను కనుగొనుట ఆచరించవలెనని భోదించినాడు. ఆర్థిక విధానముగాని, ఉత్పత్తి పద్ధతులనుగాని కేవలము అదాయము, ఉత్పత్తి పెంచుటయందె లక్ష్యము చేసుకొని ఉపాధి అవకాశములకు ప్రాముఖ్యము ఇవ్వకపోవుట చాలా తప్పు పద్ధతిగా చెప్పెను. ఇంకా చెప్పాలంటే ఈ పద్ధతి నిశ్చల పరిస్థితికి ఆర్థిక వ్యవస్థ నెట్టి వేయును. కాని ఆర్థిక వ్యవస్థ ఎప్పుడు చలనముగా ఉండి, ప్రజల అవసరములు, మనోభావములకు అనుగుణంగా ఉండవలెను. ప్రజలను, ఉత్పత్తి ప్రక్రియలో ప్రతీ అంచెయందు ఎక్కువగా భాగస్వామ్యము చేయు ఉత్పత్తి పద్ధతి విధానము ఎంపిక చేయవలెను. ఈ పద్ధతివలన ప్రారంభదశలో ఉత్పత్తి తక్కువగా ఉన్నను రాను రాను ఆర్థిక వ్యవస్థ చలన లక్షణాలను కలిగి తరువాతి కాలంలో ఎక్కువ ఉత్పత్తి సాధించుటకు అవకాశములు ఎక్కువగా ఉండును.

షూమేకర్ అభివృద్ధి చెందుతున్న దేశాల సమస్యలకు పరిష్కారము ఈ క్రింది విధముగా సూచించెను.

(అ) ప్రజలు నివసించు ప్రదేశములకు సమీపంగా వారికి ఉపాధి అవకాశము కలుగచేయవలెను. దీనివలన వలసను నియంత్రించవచ్చును

(అ) ఈ ప్రదేశములలో ప్రజలు నివసించుటకు కావలసిన సదుపాయము చౌకగా దొరకవలెను

(ఇ) ఉత్పత్తి పద్ధతులు ఖచ్చితముగా సరళముగా ఉండవలెను. ఎక్కువ సాంకేతిక పరిజ్ఞానము, నైపుణ్యము కావలెనను గిరాకీ తక్కువగా ఉండవలెను.

(ఈ) ఉత్పత్తి ఆ ప్రాంతములో లభ్యమగు ముడిసరుకులను ఉపయోగించి చేయవలెను, మరియు ఉత్పత్తికూడ ఆ ప్రాంత ప్రజల వినియోగము కోసము ముఖ్యము ఉద్దేశించబడవలెను.

పై చెప్పబడిన నాలుగు సూచనలు పరిగణలోనికి తీసుకుంటే ఆర్థికాభివృద్ధి ప్రణాళిక 'ప్రాంతీయ' విధానముగా జరుగవలెనని అంతర్లీనముగా తెలియజేయుచున్నది. ఈ విధానము వలన చిన్న చిన్న పట్టణములు అభివృద్ధి చెంది, ఉపాధి అవకాశములు మిక్కిలి ఎక్కువగా కలుగును. దీనివలన పట్టణ ప్రాంతాలకు వలసను బాగా తగ్గించవచ్చును. ఈ పద్ధతిలో ఫలితములు సాధించుటకు మధ్యస్థ ఉత్పత్తి 'ఉత్పత్తి' ఎంతో ఉపకరించును.

అభివృద్ధి చెందుతున్న దేశములలోగల మూలధనకొరత కారణముగా, మూలధన సాంద్రత ఉత్పత్తి పద్ధతి కాకుండా, పాత ఉత్పత్తి పద్ధతి కాకుండా మధ్యస్తముగా ఉండవలెను. అసలు ప్రశ్న 'మధ్యస్త ఉత్పత్తి పద్ధతి అనగా ఏమి? ఈ ప్రశ్నకు షూమేకర్ ఉదాహరణ పూర్వకము నిర్వచించెను. ఈయన అభిప్రాయ ప్రకారము. నిర్వచనమును యంత్ర సామాగ్రి వ్యయరూపములో చెప్పెను. ఒక వస్తువు ఉత్పత్తికి దేశీయ ఉత్పత్తి పద్ధతి ప్రకారము వ్యయముగాను, అదే వస్తువు ఆధునిక పరిజ్ఞాన ఉత్పత్తి పద్ధతి ప్రకారము £ 1000 అయినప్పుడు, మధ్యస్త ఉత్పత్తి వ్యయం ఈ రెండింటికి మధ్యస్తముగా అనగా £ 100 ఉండును. ఈ మధ్యస్థ ఉత్పత్తి పద్ధతి, దేశీయ ఉత్పత్తి పద్ధతి కంటే ఎక్కువ ఉత్పత్తి, మరియు ఆధునిక విదేశీ ఉత్పత్తి కంటే తక్కువ వ్యయము కలిగి ఉండును. ఈ ఉత్పత్తి పద్ధతి, చవుక, చిన్నది, మూలధన పెట్టుబడి సమానము ఎక్కువ విస్తృతముగా పంపిణి చేయును. మరియు ప్రాంతీయ అవసరములకు, ఉత్పత్తి కారకాలరాశి లభ్యత అనుగుణంగా ఉండును. పేద ప్రజలకు అభివృద్ధి ప్రక్రియ భాగస్వామ్యం కలుగజేసి ఉపాధి అవకాశములను పెంచును.

## 9.9 సారాంశము :

అభివృద్ధి చెందుతున్న దేశాలు, వాటికి లభ్యమవుతున్న వనరులను సమర్థనీయంగా వినియోగించుకొనుచు, వారు ఏర్పరచుకొన్న లక్ష్యాలు సాధించుటకు ఉపయోగకరమైన ఉత్పత్తి పద్ధతులను ఏ విధంగా ఎంపిక చేసుకొనవలెనో ఈ పాఠంలో వివరించుట జరిగినది. ఉత్పత్తి పద్ధతులలో ఎన్నో ప్రత్యామ్నాయాలు గలవు. ఇవి ఎక్కువగా ఉత్పత్తి కారకాల సమ్మేళనమునకు సంబంధించినవి. ఉత్పత్తి పద్ధతులలో ముఖ్యమైనవి రెండు 1. శ్రమసాంద్రత ఉత్పత్తి పద్ధతి 2. మూలధన సాంద్రత ఉత్పత్తి పద్ధతి. ఉత్పత్తి పద్ధతుల ఎంపిక విషయము ఆర్థిక విధానములో ఒక ముఖ్యమైన అంశము. ఏ దేశములోనయినా ఉత్పత్తి పద్ధతుల ఎంపిక విషయములో ఒక నిర్ణయమునకు చేయుటకు ముందుర అయా దేశముల ఆర్థికవిధానంలో నిర్దేశించుకొనిన లక్ష్యాలను దృష్టిలో ఉంచుకొనవలెను.

అభివృద్ధి చెందుతున్న దేశములలోని వాస్తవిక పరిస్థితులు ఏర్పరచుకొన్న లక్ష్యాలు, అవసరములు, ఉత్పత్తి కారకాల నాణ్యత, వాటి లభ్యత ధర మొదలగు కారణములవలన, ఉత్పత్తి పద్ధతుల ఎంపిక అంత సులభముకాదు. శ్రమసాంద్రత ఉత్పత్తి పద్ధతికి, మూలధన సాంద్రత ఉత్పత్తి పద్ధతికి అనుకూల వాదనలు, ప్రతికూల వాదనలు గలవు. అభివృద్ధి చెందుతున్న దేశములు వాటికిగల వాస్తవిక పరిస్థితుల దృష్ట్య మూలధన సాంద్రత ఉత్పత్తి పద్ధతుల ఎంపిక చేయుట సరైన పద్ధతి కాదని ఎక్కువ

ఆర్థికశాస్త్రవేత్తల అభిప్రాయం. కాని ఆధునిక పారిశ్రామిక రంగము మూలధన సాంద్రత ఉత్పత్తి పద్ధతులను తప్పని పరిస్థితులలో ఎంపిక చేసుకొనవలెను. అదేవిధంగా జీవనాధార వ్యవసాయరంగము చేతివృత్తిపై ఆధారపడు, చిన్న చిన్న వ్యాపార వాణిజ్య రంగములలో శ్రమ సాంద్రత ఉత్పత్తి పద్ధతులను ఎంపిక చేసుకొనవలెను.

ప్రముఖ ఆర్థిక శాస్త్రవేత్తల అభిప్రాయప్రకారము అభివృద్ధి చెందతున్న దేశాలు ఉత్పత్తి పద్ధతులను ఎంపిక చేయునప్పుడు. ముఖ్యముగా పరిగణలోనికి తీసికొనవలసిన అంశాలు (1) స్వల్పకాలంలో నేర్చుకొనిన సాంకేతిక విజ్ఞానము (2) ప్రారంభిక తక్కువ పెట్టుబడిగలవి (3) పెట్టుబడి ఫలకాలన్ని తగ్గించేవి. (4) ప్రత్యేక నైపుణ్యముగల శ్రామికుల తక్కువ పెట్టుబడి గలిగినవి (5) కొరతగావున్న వనరులను పొదుపు చేసేవి. మరియు (6) ఉత్పత్తి స్థాయిలను ఖనిజాలు, విద్యుత్చ్ఛక్తి సరఫరాను పెంచె ఉత్పత్తి పద్ధతులను ఎంపిక చేసుకొనవలెనని సూచించారు. ఈ అంశములతోపాటు స్థానిక పరిస్థితులు, అవసరాలు దృష్టిలో పెట్టుకొని, అనుకూల సాంకేతిక విజ్ఞానాన్ని అనుసరించెందుకు మార్గదర్శక సూత్రాలు అభివృద్ధి చెందుతున్న దేశాలు ఏర్పరచుకోవాలని సూచించారు. షూమేకర్ అను ఆర్థికశాస్త్రవేత్త అభివృద్ధి చెందుతున్న దేశముల ముఖ్యమైన సమస్యలైన జనాభా పెరుగుదల, నిరుద్యోము, అధికశ్రమ కావున ఈ సమస్యలు పరిష్కరించె ఉత్పత్తి పద్ధతులను ఎంచుకొనవలెనని సూచించారు. షూమేకర్ అభిప్రాయం ప్రకారము అభివృద్ధి చెందుతున్న దేశాలు వాటికి ఉన్న అన్ని సమస్యలు అవసరములు వారికి తెలిసినంతగా పై దేశములవారికి ముఖ్యముగా అభివృద్ధి చెందుతున్న దేశములకు తెలియవు. కావున ఓ క్రొత్త ఉత్పత్తి పద్ధతి కనుగొనవలసిన అవశ్యకత కలదని పేర్కొనెను. ఈ ఉత్పత్తి పద్ధతి ప్రాశ్చత్యదేశములవలె మూలధన సాంద్రత కాకూడదు, పూర్తిగా శ్రమపైన ఆధారపడకూడదు. వీరు మధ్యస్థ ఉత్పత్తి పద్ధతిని ఎంచుకొనవలెనని సూచించెను.

## 9.10 ముఖ్యపదాలు :

1. ఉత్పత్తి పద్ధతి : వస్తుఉత్పత్తి చేయు విషయమున ఉత్పత్తి కారకాల సమ్మేళనము
2. మూలధన సాంద్రత : మూలధనము ఎక్కువగా ఉపయోగించి చేయు ఉత్పత్తి విధానము
3. శ్రమసాంద్రత : శ్రమ ఎక్కువగా ఉపయోగించి చేయు ఉత్పత్తి విధానము

## 9.11 నమూనా ప్రశ్నలు :

1. మూలధన సాంద్రత ఉత్పత్తి పద్ధతి అనగానేమి ? ఈ ఉత్పత్తి పద్ధతి యొక్క అనుకూలతలు ప్రతికూలతలు వివరింపుము?
2. శ్రమసాంద్రత ఉత్పత్తి పద్ధతి అనగానేమి? ఈ ఉత్పత్తి పద్ధతియొక్క అనుకూలతలు ప్రతికూలతలు వివరింపుము?
3. ఎ.కె.సెన్ ప్రతిపాదించిన ఉత్పత్తి పద్ధతుల ఎంపిక విశ్లేషణమును తెలుపుము ?
4. షూమేకర్ మధ్యస్థ ఉత్పత్తి పద్ధతి లక్షణములు తెలుపుము ?

## 9.12 చదువదగిన గ్రంథాలు :


1. A.P. Thirlwall : Growth & Development with special
2. M.P. Todari : Economic Development
3. Dholakia : Theory of Economic Growth
4. G. M. Meir & J.E. Rauch : Leading Issues in Economic Development


డా॥ యమ్. భవాని శంకరరావు

పాఠం - 10

# పెట్టుబడి సూత్రాలు

## 10.0 లక్ష్యం :

ఈ పాఠ్యభాగమునందు ఈ క్రింది అంశాలు వివరించబడినవి.

- అభివృద్ధి చెందుతున్న దేశాల పెట్టుబడి విషయమున పరిగణలోనికి తీసుకొనవలసిన అంశము
- మూలధన ఉత్పాదకతా సూత్రం
- సాంఘీక ఉపాంత ఉత్పాదకతా సూత్రం
- పునఃపెట్టుబడి సూత్రం
- కాలశ్రేణి సూత్రం
- ఆర్థికశాస్త్ర రీత్యా ఏ ఏ పెట్టుబడి సూత్రములు అభివృద్ధి చెందతున్న దేశములకు సరైనవి.

**విషయసూచిక :**


10.1 ఉపోద్ఘాతము

10.2 మూలధన ఉత్పదకతా సూత్రం

10.3 సాంఘీక ఉపాంత ఉత్పాదకతా సూత్రం

10.3.1 మినహాయింపులు

10.4 పునఃపెట్టుబడి సూత్రం

10.4.1 విమర్శ

10.5 కాలశ్రేణి సూత్రం

10.5.1 విమర్శ

10.6 సారాంశము

10.7 ముఖ్యపదములు

10.8 నమూనా ప్రశ్నలు

10.9 చదువదగిన గ్రంథాలు


## 10.1 ఉపోద్ఘాతము :

ఆర్థికాభివృద్ధికి ప్రధానముగా కావలసినది 'పెట్టుబడి'. ఈ పెట్టుబడి ఏ ఏ రంగములలో పెట్టవలెను, పెట్టుబడి సందర్భములో నిర్ణయం చేయునప్పుడు ఆచరించవలసిన సూత్రం కొంచెము వివాదాస్పదముతో కూడుకొనిన విషయం. దీనికి

ముఖ్యకారణము అన్ని దేశములకు, అన్ని సందర్భములలో సరిపోయేటటువంటి పెట్టుబడి సూత్రములు లేకపోవుట. ఆర్థికాభివృద్ధి చెందిన దేశములు పెట్టుబడి విషయంలో నిర్ణయం చాలావరకు మార్కెట్ శక్తుల ఆధారంపై తీసికొనెదరు. దీనికి గల ముఖ్య ప్రమేయం, మార్కెట్ శక్తులను అధారంగా తీసికొని చేసే పెట్టుబడి నిర్ణయాలు సమర్ధవంతమైనవి మరియు సామాజిక సంక్షేమము కూడా గరిష్టీకరణ జరుగుట ఎంతో ఉపయుక్తమైనటువంటివి. కానీ అభివృద్ధి చెందతున్న దేశాల పరిస్థితులు, చాలా భిన్నముగా ఉండుట వలన పెట్టుబడి విషయంలో నిర్ణయం మార్కెట్ శక్తులకు వదలివేయలేము. ఈ దేశాలు ప్రణాళికాబద్ధమైన పెట్టుబడి విధానాన్ని అవలంబించవలసిన ఆవశ్యకత ఎంతైనాగలదు.

అర్ధశాస్త్రములో ముఖ్యంగా సాంప్రదాయ సూక్ష్మ అర్థశాస్త్ర సిద్ధాంత ప్రకారము వనరుల కేటాయింపులను, పెట్టుబడి నిర్ణయములను "ఉపాంత సూత్రం" ప్రకారం తీసికొనవలెనని సూచించెను. ఈ సిద్ధాంత ప్రకారం నిర్ణయం చేయవలెనంటే మార్కెట్‌లో పరిపూర్ణ పోటీ లక్షణములు ఉండవలెను. కాని అభివృద్ధి చెందుతున్న దేశాలలో సంపూర్ణ పోటీ లక్షణములు ఉండుట చాలా తక్కువ కావున "ఉపాంత సూత్రం" పెట్టుబడి విషయంలో పెద్దగా ఉపయోగపడదు.

అభివృద్ధి చెందుతున్న దేశాలలో ఆర్థిక, సామాజిక పరిస్థితులకు 'సాధించవలసిన లక్ష్యములకు అనువైన పెట్టుబడి సిద్ధాంతము లేదా సూత్రం రచన చేయు విషయంలో ఆర్థిక శాస్త్రవేత్తలలో పెద్ద చర్చనీయాంశమైనది. ఈ విషయంలో భిన్నభిన్న అభిప్రాయాలు వ్యక్తమైనవి. అయితే ఒక విషయంలో ఏకాభిప్రాయం వారి వారి వాదనలో కనబడును. దీనిని ఇక్కడ ప్రస్తావించుట జరిగినది. వారి అభిప్రాయ ప్రకారము అభివృద్ధి చెందతున్న దేశముల వాస్తవిక పరిస్థితులు, వనరుల లభ్యత, సాధించవలసిన లక్ష్యములు, కాలపరిమితి మొదలగు అంశములు, ఈ దేశముల మధ్య భిన్నముగా ఉండుట వలన అన్ని దేశములకు అమోదయోగ్యమైన సూత్రం రచన చేయుట కష్టము. అయా దేశములు వారి వారి పరిస్థితులకు అనువైన, హేతుబద్ధమైన, వారు సాధించవలసిన లక్ష్యములను దృష్టిలో ఉంచుకొని తెలివైనటువంటి, నిర్థేశిక నిర్ణయ సూత్రమును రూపొందించుకొనవలెను. ఈ పరిస్థితుల దృష్ట్యా కొందరు ఆర్థిక శాస్త్రవేత్తలు కొన్ని సూత్రములను రూపొందించిరి. ఈ అంశములను విపులంగా తెలిసికొందాము.

## 10.2 మూలధన - ఉత్పాదకత సూత్రం :

ఈ సూత్రాన్ని ప్రతిపాదించినవారు జె.జె. పోలాక్ మరియు ఎస్. బుచెనన్ అను ఆర్థిక శాస్త్రవేత్తలు. ఈ పెట్టుబడి సూత్రాన్ని కనిష్ట మూలధన - ఉత్పత్తి పెట్టుబడి సూత్రమని లేదా ఒక యూనిట్ మూలధనానికి ఎంత గరిష్ఠస్థాయిలో ఉత్పత్తి లభిస్తుందనే సూత్రమని కూడా వాడుకలో కలదు. ఈ సూత్రం ప్రకారం, అభివృద్ధి చెందుతున్న దేశములు, ఏ ప్రత్యేక కారణములేని సందర్భమున ఏ పెట్టుబడిలో ఒక్కయూనిట్‌కు గరిష్ఠస్థాయిలో ఉత్పత్తి సాధించ వచ్చునో దానిని ఎన్నుకొనుట చాలా తెలివైన విధానం. ఈ సూత్రం ప్రకారం తక్కువ మూలధన పెట్టుబడితో తక్కువ కాలంలో గరిష్ట ఉత్పత్తి సాధించడము తద్వారా వచ్చిన ఫలితాలతో, మళ్ళి ఇతర ప్రాజెక్టులపై పెట్టుబడి పెట్టడానికి ప్రోత్సహించే, ప్రాజెక్టులపై పెట్టుబడి పెట్టాలని, సూచిస్తుంది.

మూలధన ఉత్పాదకత సూత్రాన్ని ప్రతిపాదించిన వారి వాదనలోని అతిముఖ్యమైన అంశము అభివృద్ధి చెందుతున్న దేశాలు, మూలధన వినియోగంలో సాధ్యమైనంత ఎక్కువ ఆదాలు పొందవలెను. ఉత్పత్తి కారములలో మిక్కిలి ముఖ్యమైన ఉత్పత్తి కారకమగు మూలధనం యొక్క కేటాయింపులలో, ఏ ఏ ప్రాజెక్టులలో మూలధన - ఉత్పత్తి నిష్పత్తి లేదా అనుపాతం $\left(I/\Delta o\right)$ వాటికి ప్రాధాన్యత ఇవ్వవలెనని ఈ సూత్రము సూచించును. ఇంకోవిధంగా చెప్పాలంటే, ఎక్కువ మూలధన ఉత్పాదకత కలిగిన వాటిపై పెట్టుబడి పెట్టాలని ఈ సూత్రం సూచిస్తుంది. ఇంతేకాకుండా ఈ పెట్టుబడుల వలన ఏ మేరకు

ఉపాధి అవకాశములు కలుగుతాయనేది కూడా పరిగణనలోనికి తీసుకొనవలెను. ఈ పెట్టుబడి సూత్రం పరిమితులను ఈ క్రింద సూచించితిమి.

అ) ఈ పెట్టుబడి సూత్రం కాలమునకు ప్రాముఖ్యత ఇచ్చినట్లు లేదని కొందరి వాదన. వీరి అభిప్రాయము ప్రకారము శీఘ్రముగా ఫలితాలు ఇచ్చు కొన్ని ప్రాజెక్టులలో స్వల్పకాలంలో, మూలధన - ఉత్పత్తి నిష్పత్తి, తక్కువగా ఉండవచ్చును, కానీ దీర్ఘకాలంలో ఈ నిష్పత్తి బాగా ఎక్కువగా ఉండవచ్చును.

ఆ) కొందరి ఆర్థికశాస్త్రవేత్తల అభిప్రాయం ప్రకారం, ఈ సూత్రం ముఖ్యమైన తప్పు పెట్టుబడి విషయంలో శ్రమయొక్క వ్యయం పరిగణనలోనికి తీసికొనకపోవుట లేదా శ్రమ యొక్క వ్యయం సున్నాగా తీసికొనుట. దీనివలన ఒక్క యూనిట్ మూలధనం ఉత్పత్తి ఎక్కువగా చూపబడుచున్నది. కాని వాస్తవానికి శ్రమ వ్యయమును కూడా పరిగణనలోనికి తీసుకొని ప్రతిఫలం లెక్కవేయవలెను.

ఇ) ఏ.ఈ.ఖాన్ అను ఆర్థిక శాస్త్రవేత్త కూడా మూలధన - ఉత్పాదకతా సూత్రం ఒక ముఖ్యమైన విషయమును పరిగణలోనికి తీసికొనలేదని విమర్శించెను. ఖాన్ అభిప్రాయం ప్రకారము, ఒక ప్రాజెక్టు విషయంలో జరిగిన మూలధన పెట్టుబడి వలన చేకూరే సామాజిక ప్రతిఫలాలు మరియు ఉపయోగములు పరిగణనలోనికి తీసుకొని ఈ పెట్టుబడి సూత్రం ప్రతిపాదన జరుగలేదు. కొన్ని కొన్ని ప్రాజెక్టులను చేపట్టినప్పుడు ఎన్నో అనుబంధ ఉపయోగములు లేక ప్రయోజనములను ఇతర ఆర్థిక కార్యకలాపాలకు సమకూర్చును. అదేవిధంగా సమాజమునకు కూడా ఎంతో ఉపయోగమైన ఫలాలను ఇచ్చును. ఈ పరిస్థితులలో పెట్టుబడి విషయంలో కేవలం వ్యక్తిగత ప్రయోజనములను మాత్రమే పరిగణనలోనికి తీసికొని గణించిన ఎక్కువ వ్యయం కనపడవచ్చును. సామాజిక పరమైన అంశాలను పరిగణనలోనికి తీసికొనకపోవుట సరైన పద్ధతి కాదని ఖాన్‌గారి వాదన. ఈ సందర్భములో UNO నిపుణుల వాదన ఏమంటే ఒక ప్రాజెక్టు పెట్టుబడి విషయంలో కేవలం - మూలధన ఉత్పత్తి నిష్పత్తి ఎక్కువగా ఉందని ప్రాముఖ్యత ఇవ్వకూడదు. సామాజిక ప్రయోజనమును కూడా గుర్తించవలెను.

ఈ) వ్యవసాయ రంగములో తక్కువ మూలధన - ఉత్పత్తి నిష్పత్తి పైకి కనబడును. దీనివలన మూలధన ఉత్పాదకత చాలా ఎక్కువగా ఉండునట్లు తోచును. ఈ సందర్భముగా తెలిసికొనవలసిన విషయం వ్యవసాయరంగంలో నిర్వహణకు జరుగు వ్యయమును కూడా పరిగణనలోనికి తీసుకొని లెక్కకట్టినట్లైతే మూలధన ఉత్పత్తి నిష్పత్తి పెరుగును.

ఉ) మూలధన ఉత్పాదకతా సూత్రం, తక్కువ లేదా స్వల్ప పెట్టుబడితో ఎక్కువ ఉద్యోగావకాశములు కల్పించాలనే భావన ఇమిడి ఉన్నది. కాని వాస్తవానికి ఈ ప్రాజెక్టులలో శ్రామికులకు తక్కువ ఉపాధి అవకాశాలుంటాయి మరియు ఈ సూత్రం వలన అదనంగా ఉత్పత్తి ఏమాత్రం పెరగకుండానే శ్రామిక ఉత్పాదకత తక్కువగా ఉంచబడును.

పైన పేర్కొనబడిన పరిమితులు ఉండినప్పటికి మూలధన ఉత్పాదకత సూత్రం పూర్తిగా సరియైనది కాదని తోసివేయలేము. H.B. చీనారే అను ఆర్థిక శాస్త్రవేత్త అభిప్రాయం ప్రకారం, ఈ సూత్రం కొన్ని కొన్ని పెద్ద పెద్ద ప్రాజెక్టులలో అంతర్గత ప్రాజెక్టుల ఎంపిక విషయంలో, చాలా ఉపయోగకరం, ఈ రంగములలో, ప్రత్యామ్నాయ ఉత్పత్తి పద్ధతుల ఎంపిక విషయములోను ఉత్పత్తి కారకాల సమ్మేళనములోను, ఈ సూత్రం చాలా ఉపయోగపడును.

## 10.3 సాంఘీక ఉపాంత ఉత్పాదకతా సూత్రం (Social Marginal Productivity Criterion)

సాంఘీక ఉపాంత ఉత్పాదకతా సూత్రమును ప్రతిపాదించినవారు A.E. ఖాన్. ఖాన్ మూలధన ఉత్పాదకతా సూత్రం సరైనది కాదని తిరస్కరించుచు ఈ సూత్రంను ప్రతిపాదించెను. తరువాతకాలంలో చీనేరి అను ఆర్థిక శాస్త్రవేత్త ఈ సూత్రాన్ని మెరుగుపరచెను.

ఖాన్ అభిప్రాయం ప్రకారం, పరిమితమైన వనరుల నుంచి గరిష్ఠ ఉత్పాదకత సాధించుటయే అసలు లక్ష్యం. గరిష్ఠ ఉత్పాదకత కొలుచుటకు, ఉపాంత ఉత్పాదకత లేదా సాంఘీక ఉపాంత ఉత్పాదకత సరైన సూచిక. అభివృద్ధి చెందుతున్న దేశాలయొక్క ప్రధాన సమస్య వనరుల కొరత. ఈ కొరత వనరులను కేటాయించే విషయంలో ఏ ఏ ప్రాజెక్టులలో సాంఘీక ఉపాంత ఉత్పాదకత ఎక్కువగా ఉండి, జాతీయాదాయము గరిష్ఠమగునో వాటినే చేపట్టవలెను. ఇంకోవిధంగా చెప్పాలంటే ఈ సూత్రం యొక్క ముఖ్య ఉద్దేశ్యము, ప్రైవేటు పెట్టుబడిదారునికి కలిగే ప్రతిఫలాలు కాకుండా ప్రతి యూనిట్ పెట్టుబడి ద్వారా సాంఘీక ఉపాంత ఉత్పాదకత గరిష్ఠం చేయుట, తద్వారా జాతీయాదాయంను కూడా గరిష్ఠము చేయుట.

సాంఘీక ఉపాంత ఉత్పాదకతను కొలచుటకు చీనారే ఒక సూత్రం రూపొందించెను. ఏ ఏ ప్రాజెక్టులపై పెట్టుబడి పెడతారో, కొన్ని అంశములపై, వాటి ప్రభావమును పరిగణనలోనికి తీసుకొని, ప్రాజెక్టుల శ్రేణులుగా విభజించెను. సాధారణంగా వివిధ ప్రాజెక్టుల పెట్టుబడులు, సమాజ ప్రభావ విలువను, జాతీయాదాయంపై వాటి ప్రభావాన్ని చెల్లింపుల శేషంపై (balance of payments) స్వదేశీ, విదేశీ రంగాల వస్తువుల వ్యయంపై గల ప్రభావమును దృష్టిలో పెట్టుకొని ప్రాజెక్టులను వివిధ శ్రేణులుగా విభజించవచ్చును. ప్రాజెక్టుల ఎంపిక, వాటి శ్రేణిని బట్టి, ఆయా ప్రాజెక్టుల వ్యయం నిధుల అందుబాటును బట్టి జరుగుతుంది. చెల్లింపుల శేషాన్ని సమతుల్య స్థితిలో ఉంచేందుకు చీనారే ఈ క్రింది సమీకరణాన్ని రూపొందించాడు.

$$SMP = \frac{X + E - L - M - O}{K}$$

X = ఉత్పత్తి మార్కెట్ విలువలో పెరుగుదల

E = నికర బహిర్గత ఆదాలవల్ల ఉత్పత్తికి జమ అయిన మార్కెట్ విలువ

L = శ్రమ విలువ

M = వస్తువుల వ్యయం

O = వ్యవస్థాపక వ్యయం (తరుగుదల పోను)

K = పెట్టుబడి పెట్టిన మూలధన నిధులు

smp = సాంఘీక ఉపాంత ఉత్పాదకత

సమాజము యొక్క మొత్తం ఉత్పత్తుల విలువకు, సమాజ వ్యయంనకు గల మధ్య తేడాను, సాంఘీక ఉపాంత ఉత్పాదకతగా పరిగణించెదరు.

$$SMP = \frac{V - C}{K}$$

V = స్వదేశీరంగ ఉత్పత్తుల సామాజిక విలువ. ఈ విలువ (X + E) సమానంగా ఉంటుంది.

C = ఉత్పత్తి కారకాలపై మొత్తము వ్యయము. అంటే C = L + M + O. మొత్తం ఉత్పత్తుల సమాజ విలువ, ప్రయివేట్ వ్యక్తుల ఉత్పత్తుల విలువకన్నా ఎక్కువగా ఉండునో లేదా తక్కువగా ఉండునో అనునది బహిర్గతాలపై ఆధారపడును. అభివృద్ధి చెందుతున్న దేశాలలో స్వదేశీ ద్రవ్యం కన్నా విదేశాలనుంచి సంపాదించిన మారక ద్రవ్యానికి విలువ ఎక్కువగా ఉంటుంది. ఇంతేకాకుండా సంపాదించిన విదేశీ మారకద్రవ్యం యొక్క, స్వదేశీ ద్రవ్యంపై ఆధారంగా, అధికారికంగా గుణించిన విలువకన్నా, వాస్తవిక విలువల మధ్య ఎంతో తేడా ఉంటుంది. ఈ తేడాలు చీనారే r ద్వారా తెలియచేశాడు. ఈ r యొక్క విలువ శూన్యం (0) అయితే చెల్లింపుల విషయంలో సమతుల్యం సూచించును. r యొక్క విలువ + అయితే చెల్లింపు శేషంలో మిగులు, - అయితే లోటు తెలియచేయును. ఇప్పుడు పై సమీకరణమును ఈ క్రింది విధంగా మెరుగుపరచుట జరిగినది.

$$SMP = \frac{V - C}{K} + \frac{r(aB_1 + B_2)}{K}$$

ఇతర అంశములలో మార్పులేదనే ప్రమేయంతో సమీకరణను దిగువన వివరించబడినది.

$aB_1$ = విదేశీ వ్యాపార చెల్లింపులపై ప్రారంభదశలో పై దేశముల నుంచి తెచ్చిన అప్పులపై ఖర్చు యొక్క ప్రభావము.

$B_2$ = ప్రాజెక్టు నిర్వహణ, విదేశీ వ్యాపార చెల్లింపులపై ప్రభావం

-B = దిగుమతులు

+B = ఎగుమతులు

పై సమీకరణను మరింత సరళము చేసి క్రింద Br వివరించడమైనది.

$$B_r = (aB_1 + B_2)$$

మొత్తము విదేశీ వ్యాపార చెల్లింపులపై ప్రభావమును ఈ క్రింద సమీకరణలో వివరించడమైనది.

$$SMP = \frac{V - C}{K} + \frac{Br}{K}$$

శ్రమయొక్క సాంఘీక ప్రత్యామ్నాయ వ్యయం సున్నాకన్నా ఎక్కువగా ఉన్న సందర్భములో సాంఘీక ఉపాంత ఉత్పాదకతా సూత్రం వాస్తవిక పరిస్థితుల ఉపయోగంపై వచ్చే ఫలితాలు, అల్పమూలధన - ఉత్పాదకతా సూత్రం యొక్క ఫలితాల కన్నా చాలా తేడా ఉండును. కానీ శ్రమయొక్క సాంఘీక ప్రత్యామ్నాయ వ్యయం సున్నా గాని అయిన సందర్భంలో ఉపాంత ఉత్పాదకతా

సూత్ర ఫలితాలు, అల్పమూలధన ఉత్పాదకతా సూత్రం యొక్క ఫలితాలు సమానము. ఈ సందర్భములో ఆర్థిక శాస్త్రవేత్త ఖాన్ అభిప్రాయంను అల్పమూలధన ఉత్పాదకతా సూత్రంకే ప్రాధాన్యత ఇవ్వవలెనని ఖాన్ అభిప్రాయంను A. లీవిస్ అను ఆర్థిక శాస్త్రవేత్త కూడా బలపరిచెను. లిరిల్‌వాల్ అను ఆర్థికశాస్త్రవేత్త అభిప్రాయం ప్రకారము. ఆర్థికాభివృద్ధి తక్కువగా ఉన్న దేశాలలో చాలా ప్రాజెక్టులలో చాలావరకు సాంఘీక ఫలితాలు. ప్రవేటు వ్యక్తుల ఫలితాల కన్నా చాలా ఎక్కువగా ఉండును. ఈ రకమైన ప్రాజెక్టులలో పెట్టుబడులు చేపట్టేటప్పుడు, సాంఘీక ఉపాంత, ఉత్పాదకతా సూత్రంను పరిగణనలోనికి తీసికొనవలసినది.

### 10.3.1 మినహాయింపులు :

సాంఘీక ఉపాంత ఉత్పాదకతా సూత్రం వాస్తవిక పరిస్థితులకు ఉపయోగించుట చాలా కష్టమని కొందరు శాస్త్రవేత్తల అభిప్రాయం

అ. సాంఘీక ఉపాంత ఉత్పాదకతా సూత్రం అస్పష్టము, అగమ్య గోచరముగా ఉన్నది. కావున ఈ సూత్రం ఆధారంగా వివిధ ప్రాజెక్టులపై అయ్యే వ్యయాలు, పొందే ఫలితాలు, ప్రస్తుత కాలమునకు గాని, భవిష్యత్ కాలంలో అంచనా వేయడం చాలా కష్టతరం.

ఆ. ఈ సూత్రం యొక్క ముఖ్య ప్రమేయం, వివిధ ప్రాజెక్టులపై ఉపాంత ఉత్పాదకత సమానముగా ఉండును. అనే ప్రమేయం వాస్తవికంగా చూస్తే తప్పు. కొన్ని సందర్భములలో కొన్ని కొన్ని ప్రాజెక్టుల విషయంలో ఉపాంత ఉత్పాదకత కొంచెము సమానము కావచ్చును గాని పూర్తిగా సమానముగా ఉండదు. దీనికి ముఖ్య కారణం సాంకేతికపరమైన తేడాలు.

ఇ. అభివృద్ధి చెందుతున్న దేశాలలో నిరుద్యోగిత పరిస్థితుల వలన మానవ వనరులు నిరుపయోగంగా ఉండును. శ్రమ, మూలధనం యొక్క మార్కెట్ ధరలు లేక విలువలు సరైన అంచనా ఉండదు. కావున వాటి విలువ ఆధారంగా ఈ సాంఘీక ఉత్పాదకతను అంచనా వేయుట సాధ్యపడదు. ఈ దేశాలలో గల అసంపూర్ణ మార్కెట్ పరిస్థితుల కారణంగా సామాజిక పెట్టుబడుల విలువ క్రమంగా తగ్గిపోతాయి. కావున చీనారే అను ఆర్థిక శాస్త్రవేత్త అభిప్రాయం ప్రకారము ఈ అసంపూర్ణ మార్కెట్ పరిస్థితులు ఎంతైనా సవరించవలసియున్నది.

ఈ. ఈ సాంఘీక ఉపాంత ఉత్పాదకతా సూత్రం ప్రస్తుతం పెట్టుబడి యొక్క పరోక్ష ప్రభావం, జనాభా పెరుగుదల, పొదుపు, వినియోగం మొదలగు అంశాలను, పరిగణనలోనికి తీసికొనలేదు. మరియు ప్రస్తుత పెట్టుబడి జాతీయాదాయమును పెంచవచ్చును. కానీ అదాయ పంపిణీ విషయంలో నిర్లక్ష్యము వలన ఆదాయ అసమానతలు సమాజంలో పెరగవచ్చును.

## 10.4 పునఃపెట్టుబడి సూత్రం :

పునఃపెట్టుబడి సూత్రాన్ని, వాల్టర్ గాలెన్‌సన్ మరియు హెర్వి లెబాన్‌స్టీన్ అను ఆర్థిక శాస్త్రవేత్తలు ప్రతిపాదించి వృద్ధి పరిచారు. సాంఘీక ఉత్పాదకతా సూత్రం నిశ్చలమైనదని లేక అచలమైనదని విమర్శిస్తూ ఈ పెట్టుబడి సూత్రాన్ని ప్రతిపాదించారు. ఈ సూత్రాన్ని "ఉపాంత తలసరి పెట్టుబడి సూత్రం" అనికూడా వ్యవహరించెదరు. "ఉపాంత తలసరి పెట్టుబడి" అనగా

శ్రామికుని సగటు ఉత్పాదకత నుంచి సగటు శ్రామికుని వినియోగం తీసివేయగా వచ్చినది. గాలెన్‌సన్ అభిప్రాయం ప్రకారము వర్తమానకాలంలో తలసరి ఉత్పత్తిని పెంచడం కన్నా భవిష్యత్‌లో తలసరి ఉత్పత్తిని అధికంగా పెంచడమనేది ఈ సూత్రం యొక్క సారాంశము తెలియచేసెను.

గాలెన్‌సన్ వాదన ప్రకారం, పెట్టుబడి విషయంలో నిర్ణయం చేయడానికి ముందుగా ఆర్థికాభివృద్ధి యొక్క లక్ష్యమును నిర్ద్వందముగా నిర్ణయించుకొనవలెను. వారి వాదన ప్రకారం, ఆర్థికాభివృద్ధికి సరైన లక్ష్యము సగటు ఉత్పత్తినిగాని లేక సగటు ఆదాయమును గాని భవిష్యత్‌లో గరిష్ఠీకరణ చేయుట. ఈ లక్ష్యసాధనకు ప్రత్యామ్నాయ పెట్టుబడి సూత్రాలలో, ఏ ఏ సూత్రం అయితే, ఒక యూనిట్ పెట్టుబడికి శ్రామికుని ఉత్పాదకత గరిష్టము చేయునో అదియే సరైన సూత్రం. గాలీన్‌సన్ అభిప్రాయం ప్రకారము వారు ప్రతిపాదించిన పునఃపెట్టుబడి సూత్రం పైన పేర్కొనబడిన లక్ష్యసాధనకు ఎక్కువగా ఉపయోగపడును. ఏర్పరచుకొన్న లక్ష్యమును సాధించాలంటే ఈ దిగువన పేర్కొన్న నిబంధనలను తృప్తిపరచవలెను.

1. సగటు శ్రామికునకు లభ్యమయ్యే మూలధనమును గరిష్ఠీకరణ చేయవలెను.


2. శ్రామికుని నైపుణ్యాము, లేక ఉత్పాదకతను పెంచవలెను, అనగా శ్రామికుని నైపుణ్యాము, జ్ఞానం, శక్తి, పరిస్థితులకు అలవాటుపడుట పెంపొందించవలెను.

సూక్ష్మంగా చెప్పవలసివస్తే మూలధన - శ్రమ నిష్పత్తిని పెంచవలెను. ఈ సూత్రం సూత్రప్రాయంగా సూచించును.

ఏ దేశములోనైనా శ్రామికునికి భవిష్యత్‌లో, సగటున లభ్యమగు మూలధనము రెండు ముఖ్య అంశములపై ఆధారపడి యుండును. 1. భవిష్యత్‌లో పునఃపెట్టుబడికి కావలసిన మిగులు లేదా పొదుపు 2. శ్రమశక్తి పెరుగుదల. పొదుపు రేటు పెంచితే, తిరిగి పెట్టుబడి పెట్టేందుకు మూలధనము ఉత్పన్నమవుతుంది. దీనివలన భవిష్యత్‌లో సగటు ఉత్పత్తి పెంచుట సాధ్యం అవుతుంది. అయితే ఇక్కడ చర్చించవలసిన ముఖ్య విషయం ఏ విధానం ద్వారా పొదుపును పెంచవలెను. ఈ అంశంపై, ఈ సూత్రం యొక్క వివరణ పరిశీలించవలెను. ఈ సూత్రంను ప్రతిపాదించిన వారి అంచనా ప్రకారం, జాతీయాదాయమును వేతనములు మరియు లాభాలు అను రెండుగా విభజించవచ్చును. శ్రామికుల వాటా అయిన వేతనము అంతా వినియోగంపై ఖర్చు చేస్తారు. పెట్టుబడిదారుల వాటా అయిన లాభాలను పొదుపు చేసి పునఃపెట్టుబడికి వినియోగిస్తారు. కావున లాభాలు ఎంతగా పెరుగుతాయో, ఆ మేరకు పొదుపు రేటు పెరుగుతుంది. దీని ఫలితంగా వైయుక్తికి మూలధన పెట్టుబడి, అదేవిధంగా వైయుక్తిక ఉత్పత్తి, వృద్ధిరేటు పెరుగుతుంది. దీని ఫలితంగా భవిష్యత్‌లో తలసరి ఉత్పత్తి పెరుగును. ఇక్కడ గ్రహించవలసిన ముఖ్యమైన విషయం భవిష్యత్‌లో ఉత్పత్తి మరియు వృద్ధిరేటు కేవలం పునఃపెట్టుబడి కాకుండా కొన్ని అనుబంధ కారణాల పైన కూడా ఆధారపడియుండును. గాలెన్సన్ మరియు లెబెన్‌స్టన్ అభిప్రాయం ప్రకారం ఈ కారాణాలు 1. సగటు శ్రామికుని స్థూల ఉత్పాదకత 2. శ్రామికులు వినియోగించెడి 'వేతన' వస్తువులు 3. మూలధనమును పునరుద్ధరించుట మరియు బాగు చేయుట 4. మూలధనేతర వవకల్పన ద్వారా ఉత్పత్తిని పెంచుట అనగా శ్రామికుల క్రమశిక్షణ, ఆరోగ్యం మరియు శక్తిలో మార్పువచ్చి వారి నైపుణ్యాము పెరుగుట 5. పెట్టుబడికి సరైన మార్గదర్శకత్వము.

గాలెన్‌సన్ మరియు లెబిన్‌స్టీన్ పునఃపెట్టుబడి సూత్రంను ఈ క్రింది పటంలో వివరించడమైనది.

పటం




ఈ పటంలో నార్త్ - ఈస్ట్ నాల్గవ భాగము కొత్త పెట్టుబడికి, ఉద్యోగితలో జరిగే మార్పుల సంబంధాన్ని N ద్వారా వివరించవచ్చు. నార్త్ - వెస్ట్ నాల్గవ భాగము. ఉద్యోగితకు, ఉత్పత్తికి మధ్య సంబంధాన్ని తెలియచేస్తుంది. NK మూలధన సాంద్రత పద్ధతులు ఉంటే, శ్రమ సాంద్రత పద్ధతులు (NL) మధ్య ఉండే సంబంధాన్ని వివరిస్తుంది. OK = మూలధన సాంద్రత పద్ధతులకు, OL శ్రమ సాంద్రత పద్ధతుల మధ్య సంబంధాన్ని వివరిస్తుంది. OI అనేది నూతనంగా పెట్టిన పెట్టుబడి.

మూలధన సాంద్రత పద్ధతులను ఉపయోగించి, IB ఉద్యోగితను సృష్టించగా, శ్రామిక సాంద్రత పద్ధతుల ద్వారా IB ఉద్యోగితను సృష్టించడము జరుగుతుంది. కాని శ్రామిక సాంద్రత పద్ధతుల వలన OD ఉత్పత్తి జరుగుతుంది. మూలధన సాంద్రత పద్ధతుల వలన, అధికంగా OE ఉత్పత్తి పెరుగుతుంది. తక్కువ ఉద్యోగిత ఎక్కువ ఉత్పత్తి మూలధన సాంద్రత పద్ధతుల వలన జరుగుతుంది. శ్రమసాంద్రత పద్ధతుల వలన అధిక ఉద్యోగిత తక్కువ ఉత్పత్తి జరుగుతుందని ఈ పటం తెలుపుతుంది. మూలధన సాంద్రత ఉత్పత్తి పద్ధతుల ముఖ్యలక్ష్యం, వర్తమానకాలంలో సగటు ఉత్పత్తి పెంచడం కన్నా, భవిష్యత్ కాలంలో ఉత్పత్తి గరిష్టీకరణ చేయుట. పునఃపెట్టుబడి సూత్రం యొక్క ముఖ్యలక్షణం కూడా ఇదియే. ఈ సూత్రం ఆధారంగా పెట్టుబడి నిర్ణయము చేయుట వలన స్వల్పకాలంలో తక్కువ శ్రామికులకు ఉద్యోగిత లభించినప్పటికి, దీర్ఘకాలంలో మాత్రం ఎక్కువ ఉద్యోగిత ఏర్పడుతుంది. ఫలితంగా దీర్ఘకాలంలో వృద్ధిరేటు త్వరితంగా పెరుగుతుంది.

### 10.4.1 విమర్శ :

ఈ పెట్టుబడి సూత్రం అనుసరించడంలో కొన్ని అభ్యంతరములను కొందరు ఆర్థిక శాస్త్రవేత్తలు వ్యక్తపరచిరి. వాటిని క్రింది వివరించుట జరిగినది.

ఆ. ఈ సూత్రంకు ముఖ్యప్రమేయం దీర్ఘకాలంలో వినియోగం నిశ్చలముగా ఉండునని, ఇది అవాస్తవము. ఆర్థిక వ్యవస్థలో ఉద్యోగిత పెరిగిన సందర్భములో, సహజంగానే వినియోగం పెరుగును. ఇక్కడ గమనించవలసిన విషయం ఉత్పత్తిలో పెరుగుదల కారణమైన ఉద్యోగిత, ఉత్పత్తి పెరుగుదల వినియోగం పెరుగుదలకన్నా ఎక్కువగా ఉండవలెను. లేనియెడల పెట్టుబడికి కావలసిన మిగులు తగ్గిపోవును, A.K. Sen అను శాస్త్రవేత్త అభిప్రాయం ప్రకారం, పై కారణమువలన దీర్ఘకాలంలో ఆర్థికవృద్ధి తగ్గిపోవును.

ఆ. ఈ పెట్టుబడి సూత్రం యొక్క మరియొక ముఖ్యప్రమేయం, మొత్తం ఉత్పత్తి రెండు భాగములు 1. శ్రామికుని వేతనములు 2. పెట్టుబడిదారుని లాభములు. శ్రామికుని వేతనం మొత్తము వినియోగం జరుగునని, ఉద్యమకారుని లాభములు మొత్తము పునఃపెట్టుబడికి ఉపయోగించెదరని ఈ ప్రమేయం. శ్రామికుల వేతనముకు వినియోగమునకు, పెట్టుబడిదారుని లాభములకు పునఃపెట్టుబడి మధ్య గండిపడే అవకాశమును పరిగణనలోనికి తీసికొనవలెను. శ్రామికులు కూడా పొదుపు ప్రవృత్తి పెంచుకొను అస్కారమును, ఈ సూత్రం ప్రతిపాదించినవారు లేదు అనుట అసమంజసము.

ఇ. ఈ పెట్టుబడి సూత్రం మూలధన ఉపాంత ఉత్పాదకతా సిద్ధాంతమునకు వ్యతిరేకంగా ఉన్నదని కొందరి శాస్త్రవేత్తల అభిప్రాయం.

ఈ. అభివృద్ధి చెందుతున్న దేశాలలో మూలధన సాంద్రత పరిశ్రమల స్థాపన ఎక్కువగా జరగటం మూలంగా ఈ సూత్రాన్ని ఆచరించడంలో అనేక సమస్యలు ఉత్పన్నమవుతున్నాయి. నైపుణ్యములేని శ్రామికులు, ఉద్యామిత్య సామర్థ్యములేని పెట్టుబడిదారుల వలన పెద్ద పెద్ద సంస్థలను, పరిశ్రమలను సమర్థవంతంగా నిర్వహించుట కష్టమవుతుంది. చిన్న పరిశ్రమలకు మూలధన కొరత ఉండుట కారణంగా వినియోగవస్తు ఉత్పత్తి పరిశ్రమలు అభివృద్ధి చెందలేవు. దీని పర్యవసానంగా ఆర్థికవ్యవస్థలో ద్రవ్యోల్బణం పరిస్థితి ఏర్పడుతుంది.

ఉ. ఈ సూత్రం భవిష్యత్ వినియోగం కన్నా ప్రస్తుత వినియోగం ముఖ్యమైనదిగా భావించింది. దీని ప్రకారం వినియోగ వస్తూత్పత్తిని నిర్లక్ష్యముచేసి, మూలధన వస్తువు ఉత్పత్తులను చేపడితే, దేశ ఆర్థిక వ్యవస్థలో వస్తుకొరత ఏర్పడి, ద్రవ్యోల్బణ పరిస్థితి ఏర్పడి, అశాంతికి దారితీస్తుంది.

**ముగింపు :**

పైన చెప్పబడిన విమర్శలు ఉన్నప్పటికి, ఈ సూత్రం అభివృద్ధి చెందుతున్న దేశాల ఆదాయవృద్ధిరేటును శీఘ్రంగా పెంచుటకు ఎంతో ఉపయోగకరమైన పెట్టుబడి సూత్రం.

## 10.5 కాలశ్రేణి సూత్రం :

కాలశ్రేణి సూత్రం ప్రతిపాదించినవారు ఎ.కె.సేన్. ఈ సూత్రం నిర్ధిష్టకాలంలో ఉత్పత్తి గరిష్టంచేయడాన్ని ఈ సూత్రం సూచిస్తుంది. ఆర్థిక వ్యవస్థలో ఉన్న మూలధన - ఉత్పత్తి నిష్పత్తి, పొదుపురేటుతో రెండు ఉత్పత్తి పద్ధతులను వాటి మార్గాల కాలశ్రేణిని వివరించుట జరిగినది. వారు పరిగణనలోనికి తీసుకొన్న ఉత్పత్తి పద్ధతులు, శ్రమ సాంద్రత మరియు మూలధన సాంద్రత. ఈ రెండు పద్ధతులలో ఏ పద్ధతి ద్వారా నిర్ధిష్టకాలములో అధిక దిగుబడి నివ్వగలవనేది తెలుసుకోవచ్చును. దీనిని సోదాహరణ పూర్వకముగా ఈ క్రింది విధముగా వివరించెను.

రెండు ప్రాజెక్టులు కలవు. మొదటిది H అని ఇది మూలధన సాంద్రత గల ప్రాజెక్టు, రెండవది L అని ఇది శ్రమ సాంద్రత గల ప్రాజెక్టు. 10 సంవత్సరాల కాలంలో వీటి ఉత్పత్తి విలువ. 100 మిలియన్లు


Table

| సమయం | ప్రాజెక్టు I మూలధన సాంద్రత H (దిగుబడి మిలియన్లలో) | ప్రాజెక్టు II శ్రమ సాంద్రత L (దిగుబడి మిలియన్లలో) |
|---|---|---|
| 1 | 4.0 | 6.0 |
| 2 | 5.0 | 7.0 |
| 3 | 6.0 | 8.0 (b) |
| 4 | 7.5 | 9.0 |
| 5 | 9.0 | 10.0 |
| 6 | 10.5 | 11.0 |
| 7 | 12.0 | 11.5 |
| 8 | 13.5 (a) | 12.0 |
| 9 | 15.0 | 12.5 |
| 10 | 17.5 | 13.0 |
| | 100.0 | 100.0 |

a) L = 58.0 - 49.0 = 9.0 పై ఎక్కువ

b) H = 51.0 - 42.0 = 9.0 పై ఎక్కువ

రెండు ప్రాజెక్టులలో ఉత్పత్తిని పోల్చి చూచినట్లయితే, మొదటి ఆరు సంవత్సరములలో L ప్రాజెక్టు ఉత్పత్తి ఎక్కువ. H = 42 , L = 51 కాని చివరి నాలుగు సంవత్సరములలో, ఉత్పత్తి H ప్రాజెక్టులో బాగా పెరిగినది. H ప్రాజెక్టుల ఉత్పత్తి 42 మిలియన్ల నుంచి 58 మిలియన్లు పెరిగినది. అదీ L ప్రాజెక్టు విషయమునకు వస్తే 51 మిలియన్ల నుంచి 49 మిలియన్లకు పడిపోయినది. సేన్ అభిప్రాయం ప్రకారము చివరి నాలుగు సంవత్సరాలకాలం, H ప్రాజెక్టు 'రికవరి సమయం'. ఈ కాలంలో మూలధన ప్రాజెక్టు లోటును భర్తీ చేసికొనెను. ఈ క్రింది పటంలో దీనిని విపులంగా వివరించడము జరిగినది.




పటం

పై పటంలో సమాంతర రేఖపై కాలాన్ని, నిలువురేఖపై ఉత్పత్తిని కొలుస్తాము. H,L రేఖలు. రెండు ఉత్పత్తి పద్ధతుల ద్వారా ఉత్పత్తిని తెలియజేయును. H మూలధన సాంద్రత ఉత్పత్తి పద్ధతి, L శ్రమ సాంద్రత ఉత్పత్తి పద్ధతి. మూలధన సాంద్రత పద్ధతి మొదటిలో తక్కువ ఉత్పత్తి ఇచ్చినా దీర్ఘకాలంలో శ్రమసాంద్రత కన్నా ఉత్పత్తిని ఎక్కువగా ఇచ్చును. D కాలం వరకు శ్రమ సాంద్రత ద్వారా ఇచ్చే ఉత్పత్తి, మూలధన సాంద్రత ఉత్పత్తి కన్నా ఎక్కువ. R అను కాలము వచ్చేసరికి మూలధన ఉత్పత్తి పద్ధతి. శ్రమ సాంద్రత ఉత్పత్తి కన్నా ఎక్కువ. ఈ ఎక్కువ ఉత్పత్తిని $CBC^1$ - OR కాలమును 'రికవరీ పిరియడ్' గా పరిగణించవలెను. మరల $ABA_1 = CBC_1$ కి సమానము. రెండు ఉత్పత్తి పద్ధతులలో దేనిని ఎంపిక చేసుకోవాలని సమస్యకు పరిష్కారము 'రికవరీ పిరియడ్' మీద ఎక్కువగా ఆధారపడి యుండును. ఏ ఏ ఉత్పత్తి పద్ధతిలో రికవరీ పీరియెడ్ తక్కువో దానిని ఎంపిక చేసుకొనవలెను.

A.K. సేన్ అభిప్రాయం ప్రకారం, అధిక జనాభా గల అభివృద్ధి చెందుతున్న దేశాలు, స్వల్పకాలంలో భవిష్యత్ అవసరాలకన్నా ప్రస్తుత అవసరాలు ముఖ్యం కాబట్టి ఎక్కువ శ్రమ సాంద్రత పద్ధతులను ఎంపిక చేసుకోవాలని, అదే దీర్ఘకాలంలో ప్రస్తుత వినియోగం, ఉద్యోగిత కన్నా భవిష్యత్ వృద్ధిరేటు ముఖ్యమని భావిస్తే, పునఃపెట్టుబడికి కావలసిన మిగులును సృష్టించే మూలధన సాంద్రత పద్ధతులు ఎంపిక చేసుకోవడం మంచిది.

కాలశ్రేణి పెట్టుబడి సూత్రము, ఉత్పత్తి పద్ధతుల ఎంపిక విషయంలో కాలానికి ఎక్కువ ప్రాముఖ్యతను ఆపాదించెను. కాలంనకు ఉత్పత్తి పద్ధతులకు గల సంబంధమును విపులంగా వివరించెను. అభివృద్ధి చెందతున్న దేశాలయొక్క వాస్తవిక పరిస్థితులను బేరీజు వేసుకొంటే కాలశ్రేణి పెట్టుబడి సూత్రం అచరణ యోగ్యంగా ఉన్నందున, ఇతర పెట్టుబడి సూత్రాలతో పోల్చి చూస్తే ఈ సూత్రము వాస్తవమైనదిగా భావించవచ్చును.

**10.5.1 విమర్శ :**

(అ) ఈ సూత్రాన్ని ప్రతిపాదించిన A.K. సేన్, ఈ సూత్రం యొక్క పరిమితులను బాగుగా తెలుసుకొని అభిప్రాయం వ్యక్తముచేసెను. ఈ సూత్రంలో కొంతవరకు నిర్దిష్టత లోపించెను. ముఖ్యముగా భవిష్యత్లో అన్నికాలాలలో కాల

శ్రేణులను రాబట్టడం సాధ్యమైన పనికాదు. అభివృద్ధి చెందతున్న దేశాల పరిస్థితులనుబట్టి చూస్తే. నిర్దిష్టతతో కూడిన సూత్రం ప్రతిపాదించుట కొంచెం కష్టతరం.

(ఆ) కాలశ్రేణి సూత్రము ప్రకారం చూస్తే, ప్రణాళికా కాలాన్ని ఖచ్చితంగా, నిర్దిష్టంగా నిర్ణయించలేకపోతే అనేక సమస్యలు ఉత్పన్నమవుతాయి. కాలపరిమితి పూర్తయ్యేవరకు, ఉత్పత్తి ప్రమాణాన్ని పెంచేందుకు శ్రమసాంద్రత పద్ధతి ఎంపిక చేసుకోవచ్చు. దీని ఫలితంగా మూలధన కల్పన జరగక, ఆ కాలపరిమితి తరువాత పెట్టుబడి పడిపోతుంది. యంత్రాలలో ఏర్పడే తరుగుదలను భర్తీ చేయడం వీలుపడదు.

(ఇ) ఈ పెట్టుబడి సూత్రం సాంకేతిక మార్పులు, వేతనరేటు, వినియోగ ప్రవృత్తి మొదలైన వాటిపై ఆధారపడి రూపొందించినప్పటికి, ఈ కారకాలు ఎప్పుడు మారుతుంటాయి. కావున భవిష్యత్తు పెట్టుబడి, ఉత్పత్తులను అంచనా వేయడం అసాధ్యమైన పనేకాక పొరపాటు కూడా దొర్లే అవకాశమున్నది.

## 10.6 సారాంశము :

ఆర్థికాభివృద్ధికి ప్రధానముగా కావలసినది "పెట్టుబడి". ఈ పెట్టుబడి ఏ ఏ రంగములలో పెట్టవలెను. పెట్టుబడి సందర్భములలో నిర్ణయము చేయునప్పుడు ఆచరించవలసిన సూత్రము కొంచెము వివాదాస్పదముతో కూడుకొన్న విషయము. దీనికి కారణము అన్ని దేశములకు, అన్ని సందర్భములలో సరిపోవువంటి పెట్టుబడి సూత్రములు లేకపోవుట. అభివృద్ధి చెందుతున్న దేశములు ఆర్థిక సామాజిక పరిస్థితులకు, సాధించవలసిన లక్ష్యములకు అనువైన పెట్టుబడి సిద్ధాంతము లేదా సూత్రము రచన చేయు విషయములో ఆర్థిక శాస్త్రవేత్తలలో పెద్ద చర్చనీయాంశమైనది. ఈ విషయములో భిన్న భిన్న అభిప్రాయములు వ్యక్తమైనవి. కానీ వీరి మధ్యగల ఏకాభిప్రాయం, జాతీయాదాయమును గరిష్టీకరణ చేయు ఉత్పత్తి విధానమును ఎంపిక చేయవలెను. ఆయా దేశములు వారి వారి పరిస్థితులకు అనువైన, హేతుబద్ధమైన, వారు సాధించవలసిన లక్ష్యములు దృష్టిలో ఉంచుకొని నిర్దేశిక ఉత్పత్తి సూత్రమును ఎంపిక చేసుకొనవలెను.

ఆర్థిక శాస్త్రవేత్తలు రూపొందించిన కొన్ని సూత్రములు -

1. మూలధన ఉత్పాదకత సూత్రము 2. సాంఘిక ఉపాంత ఉత్పాదకతా సూత్రము 3. పునఃపెట్టుబడి సూత్రము, మరియు 4. కాలశ్రేణి సూత్రము. ఈ నాలుగు సూత్రముల లక్ష్యములు ఉత్పత్తిని గరిష్టీకరణ చేయుటయే. కొన్ని సూత్రములు. ఏకకాలములో ఉత్పత్తి గరిష్టీకరణ లక్ష్యముగను మరికొన్ని కాలశ్రేణిలో ఉత్పత్తి గరిష్టీకరణ లక్ష్యముగను సిద్ధాంతీకరణ జరిగినది. ఈ సూత్రములకు కొన్ని నిర్దిష్టమైన పరిమితులు ఉన్నప్పటికి, వివిద ప్రాజెక్టుల రూపకల్పనలో, వనరుల కేటాయింపులో ఈ సూత్రములను ఉపయోగించుట జరిగినది.

## 10.7 ముఖ్యపదములు :

| | | | |
|---|---|---|---|
| 1. | ఉపాంత సూత్రము | : | ఉపాంత రాబడి మరియు ఉపాంత వ్యయమును పరిగణ లోనికి తీసుకొనుట |
| 2. | కాలపరిమితి | : | లక్ష్యం సాధించుటకు ముందుగా నిర్ణయించుకున్న కాలము |
| 3. | కనిష్ట మూలధన - ఉత్పత్తి | : | ఒక యూనిట్ మూలధనానికి ఎంత గరిష్టస్థాయిలో ఉత్పత్తి చేయగలుగుట |
| 4. | సామాజిక ప్రతిఫలములు | : | పెట్టుబడి వలన సమాజమునకు లేక సాధారణ ప్రజలకు ఒనగూరే ఫలములు |

## 10.8 నమూనా ప్రశ్నలు :

1. మూలధన ఉత్పాదకతా సూత్రంను విమర్శనా పూర్వకముగా వివరింపుము ?
2. చీనారి ప్రతిపాదించిన సాంఘీక ఉపాంత ఉత్పాదకతా సూత్రం వ్రాయుము ?
3. పునఃపెట్టుబడి సూత్రం వివరించుము ?
4. A.K. Sen ప్రతిపాదించిన కాలశ్రేణి పెట్టుబడి సూత్రం విమర్శనా పూర్వకముగా వివరింపుము ?

## 10.9 చదువదగిన గ్రంథాలు :


1. A.P. Thirlwall : Growth & Development, VII Edition
2. Meier, Gerald M.(Ed.) : Leading Issues in Economic Development
3. Agrawala A.N and Singh S.P. : Accelerating Investment in Developing Economies


డా॥ యమ్. భవాని శంకరరావు

పాఠం - 11

# ప్రణాళిక ఆవశ్యకత - ప్రణాళికల రకాలు.

## పెట్టుబడిదారి, సామ్యవాద మరియు మిశ్రమ ఆర్థిక వ్యవస్థల ప్రణాళికా స్వభావం.

### 11.0 లక్ష్యము:

ఈ పాఠ్యభాగము నందు ఈ క్రింది అంశాలను మనం తెలుసుకోగలము.

* ప్రణాళికావశ్యకతకు దారి తీసిన పరిస్థితులు
* ఆర్థిక ప్రణాళిక అర్ధము మరియు నిర్వచనము
* ప్రణాళిక రచన యొక్క లక్షణములు, లక్ష్యములు మరియు ప్రణాళిక ఆవశ్యకత
* వివిధ ఆర్థికవేత్తల అభిప్రాయంలో ప్రణాళిక ఆవశ్యకత
* వివిధ మార్కెట్ ఆర్థిక వ్యవస్థలలో గల లోపాలు మరియు ప్రణాళిక రూపకల్పనకు దారితీసిన పరిస్థితులు
* ప్రణాళిక రకాలు
* పెట్టుబడిదారి ఆర్థికవ్యవస్థ, సామ్యవాద మరియు మిశ్రమ ఆర్థిక ప్రణాళికల స్వభావము మొ॥వి సవివరంగా తెలుసుకుంటాము.

### విషయసూచిక:


11.1. ఉపోద్ఘాతము

11.2 ఆర్థిక ప్రణాళిక అర్ధము - నిర్వచనము

11.3 ప్రణాళిక లక్షణములు

11.4 ప్రణాళిక రచన - లక్ష్యములు

11.5 ప్రణాళిక ఆవశ్యకత మరియు ప్రణాళికావశ్యకతకు దారితీసిన పరిస్థితులు

11.6. ఆర్థిక ప్రణాళిక రకములు

11.6.1 భౌతికపర ప్రణాళిక

11.6.2 విత్తపరమయిన ప్రణాళిక

11.6.3 నిర్దేశకత్వ ప్రణాళిక

11.6.4 సూచనలాధార ప్రణాళిక

11.6.5 పెట్టుబడిదారి ప్రణాళిక మరియు దాని స్వభావము

11.6.6 సామ్యవాద ప్రణాళిక మరియు దాని స్వభావం

11.6.7 కేంద్రీకృత ప్రణాళిక

11.6.8 వికేంద్రీయ ప్రణాళిక

11.7 మిశ్రమ ఆర్థిక వ్యవస్థలో ప్రణాళిక స్వభావం

11.8 సారాంశము

11.9 ముఖ్యపదాలు

11.10 నమూనా ప్రశ్నలు

11.11 చదువదగిన గ్రంథాలు

## 11.1 ఉపోద్ఘాతము :

ప్రణాళికా బద్ధముగా ఆర్థికాభివృద్ధి అను భావన ప్రథమంగా 1928 సం॥ములో అప్పటి సోవియట్ యూనియన్ పంచవర్ష ప్రణాళిక తయారు చేసినప్పటి నుండి ప్రాముఖ్యతను సంతరించుకుంది. ఈ ప్రణాళికలో గల ముఖ్య ఉద్దేశ్యము వ్యవసాయ రంగముపై ఆధారపడిన ఆర్థిక వ్యవస్థను ఒక పారిశ్రామిక దేశముగా పరిణామము చేయుట. కాని అంతకు మునుపే అనగా 19వ శతాబ్దము చివరి భాగమున కొందరు ఆర్థిక మరియు సాంఘిక శాస్త్రవేత్తలు అప్పటి పెట్టుబడిదారీ ఆర్థిక వ్యవస్థ యొక్క పని తీరును విశ్లేషించి, ఆయా వ్యవస్థలలో ఉన్న ఆదాయ అసమానతలు తగ్గించుట కొరకు ప్రభుత్వము ఆర్థిక వ్యవస్థ యొక్క ఆర్థిక కార్యాకలాపాలలో ప్రత్యక్షముగా జోక్యంచేసుకోవలసిన ఆవశ్యకతను గుర్తించారు. 1930 సం॥ములో ఏర్పడిన గొప్ప ఆర్థిక మాంద్యము (Great depression) పెట్టుబడిదారీ ఆర్థిక వ్యవస్థపై చాలా ఎక్కువగా ప్రతికూల ప్రభావం చూపడంతో వీరి వాదనలకు బలాన్ని చేకూర్చింది. దానివల్ల పశ్చిమ దేశాల ఆర్థిక వ్యవస్థలు చాలా వరకు పతనమయినాయి. ఈ పరిస్థితులు నుంచి ఆర్థిక వ్యవస్థలను తప్పించి పునరుత్తేజము చేయుటకు 'ప్రణాళిక బద్ద ఆర్థికాభివృద్ధి' సరైన వ్యూహముగా ఆర్థికవేత్తలు అభిప్రాయపడినారు. 1936 సం॥ములో కేంబ్రిడ్జి యూనివర్సిటికి చెందిన J.M. కీన్సు కూడా ప్రణాళికబద్ధ ఆర్థికాభివృద్ధి గురించి నొక్కి వక్కాణించడంతో దానికి మరింత బలము చేకూరింది. కీన్సు రచించిన 'General Theory of Employment, Interest and Monetery' లోఆర్థికాభివృద్ధికి ప్రభుత్వ జోక్యమున ఎక్కువగా వక్కాణించెను. కీన్సు అభిప్రాయము ప్రకారము ఆర్థిక వ్యవస్థ యొక్క జాతీయాదాయము పెంచుటకు ఉపాధి అవకాశములు పెంపొందించుటకు, ఆదాయ మరియు ఇతర అసమానతలను తగ్గించుటకు ప్రణాళిక పెట్టుబడులు చాలా అవసరము, మరియు వ్యాపార చక్రాలు వలన కలుగు ఒడుదుడుకులను తట్టుకొనుటకు ప్రభుత్వ నిర్దేశికత్వంతో చేయు ప్రణాళికాబద్ధమయిన పెట్టుబడి అత్యవసరమని సిద్ధాంతీకరించబడినది. ఈ సందర్భముగా ఆర్థిక ప్రణాళిక గురించి తెలుసుకొనుట ఎంతైనా అవసరము.

## 11.2 ఆర్థిక ప్రణాళిక అర్థము - నిర్వచనము :

ప్రపంచంలో గల అన్ని దేశాలు కూడా ఆయాదేశాల ఆర్థిక పరిస్థితులకు అనుగుణముగా ఆర్థికాభివృద్ధికి అవసరమయిన ఆర్థిక ప్రణాళికను రూపొందించుకొని అమలుపరచుచున్నవి. ఉదాహరణకు పెట్టుబడిదారీ ఆర్థికవ్యవస్థలో గల దేశాలు సంపూర్ణ ఉపాధిని కాపాడుకొనుటకు నిరంతర ఆర్థికవృద్ధికి ఆర్థిక ప్రణాళికలను అవలంబిస్తున్నారు. సామ్యవాద కమ్యూనిస్టు దేశాలైతే

ప్రణాళిక రచన వారి రాజకీయ సిద్ధాంతముగా పేర్కొనుచున్నారు. ఆర్థికముగా వెనుకబడిన దేశాలకు శీఘ్ర ఆర్థికాభివృద్ధికి ఆర్థిక ప్రణాళిక రచనయే శరణ్యముగా పేర్కొనబడినది. ఆర్థిక ప్రణాళిక రచనకు సంబంధించి అందరికి ఆమోద యోగ్యమయిన రీతిలో నిర్వచించుట కష్టము. ఎందుకనగా ఆర్థిక ప్రణాళిక అనునది వివిధ అంశములతో కూడుకున్నదని చాలా మంది ఆర్థికవేత్తల అభిప్రాయము. ముఖ్యముగా చెప్పుకోవలసి వస్తే ఆర్థికప్రణాళిక అనగా "ఏర్పరచుకున్న లక్ష్యములను సాధించుటకు ఎంచుకున్న సాధనము"గా చెప్పుకొనవచ్చును.

బార్బరాఉటెన్ అను ఆర్థికవేత్త ఆర్థిక ప్రణాళికను "ప్రభుత్వము లేదా అధికారముగ ఒక ప్రజాసంస్థ ఆర్థిక ప్రాధాన్యతలను తెలివిగా అనుకొని ఎంపిక చేయుటయే" అని నిర్వచించాడు.

జాన్‌ఎచ్ ఎడలర్ నిర్వచనము ప్రకారం ప్రణాళిక అనునది బహుముఖ అంశములతో కూడినది. ఆర్థిక పరిస్థితిని అంచనా వేసి అనగా ఏ ఏ వనరులు ప్రస్తుత కాలములో, భవిష్యత్ కాలములో ఎంతెంత లభ్యమగునో అనునది అంచనా వేయవలెను. లభ్యమగు వనరులను ఒక పద్ధతిగా సమర్ధవంతముగా వినియోగించుకొనుటకు గల అవకాశములను, సాధ్యాసాధ్యములను తయారు చేసుకొనుట.

హెచ్.డి. డికిన్‌సన్ అను ఆర్థికవేత్త ఆర్థికప్రణాళికకు విస్తృతమయిన నిర్వచనమును తెలిపెను. "ఆర్థిక ప్రణాళిక రచన అనగా ఏ ఏ వస్తువులు మరియు సేవలు ఎంత ఎంత ఏ ఏ విధంగా ఎక్కడెక్కడ ఉత్పత్తి చేయవలెనో, ఉత్పత్తి చేయబడిన వస్తువులు మరియు సేవలు ఎవరికి కేటాయించవలెనో అను విషయము తెలివిగా చేయు నిర్ణయము". ఈ నిర్ణయము బాధ్యతగల ఒక ప్రభుత్వ సంస్థ ఆర్థిక వ్యవస్థ యొక్క పరిస్థితిని సమీక్షించి చేయాలి.

భారతదేశ ప్రణాళిక సంఘం ఈ క్రింది విధంగా ప్రణాళిక రచనను నిర్వచించెను.

ఒక ప్రజాస్వామ్య దేశములో ప్రణాళిక రచన అనగా " దేశములో వినియోగం, ఉత్పత్తి, పెట్టుబడి వ్యాపార వాణిజ్యము, ఆదాయ పంపిణి విషయంలో ఆ దేశము యొక్క ప్రజలు, సంస్థలు లేక సమూహాముల యొక్క ప్రయోజనములను, ఆ దేశపు ప్రజా ప్రతినిధులు ఏర్పరచిన సాంఘిక లక్ష్యములను సాంకేతికంగా సమన్వయం చేయుట".

పైన ఉదహరించిన నిర్వచనములను సమీక్షించి ప్రణాళిక రచనను ఈ విధంగా అర్ధము చేసుకోవచ్చు. ఆర్థిక ప్రణాళిక అనగా "ఉత్పత్తి కారకాలను, ఆర్థిక వ్యవస్థలోని వివిధ రంగములకు కేటాయించి, ఏ ఏ వస్తువులను మరియు సేవలను ఒక నిర్ణీత కాలమున ఎంతెంత ఉత్పత్తి చేయవలెనో, ఉత్పత్తి అయిన వస్తు సేవలు సమాజములోని వివిధ వ్యక్తులకు కేటాయించి వారి ప్రయోజనములను గరిష్టము చేయుట" గా చెప్పవచ్చును.

## 11.3 ప్రణాళిక లక్షణములు

ప్రణాళిక యొక్క లక్షణములు ప్రధానంగా ఇలా ఉంటాయి.

1. ప్రణాళిక రచన యొక్క బాధ్యత, ఒక ప్రభుత్వమునది.

2. నిర్ణీత కాలములో సాధించవలసిన లక్ష్యము ఖచ్చితముగా ఏర్పరచుకోవలెను.

3. మొత్తము ఆర్థిక వ్యవస్థకు సంబంధించిన ప్రణాళిక రచన, ఆర్థిక కార్యకలాపాల సమన్వయం ఒకే ఒక సంస్థ చేయవలెను. ఉదా: భారతదేశములో ప్రణాళికా సంఘమునకు ఈ బాధ్యత అప్పగించడమయినది.

4. ప్రణాళిక రచన మొత్తము ఆర్థిక వ్యవస్థకుగాని ఆర్థిక వ్యవస్థలోని వివిధ రంగములకు గాని చేయవచ్చును.వివిధ రంగములకు నిర్దేశింపబడిన లక్ష్యములు సాధించుటకు అవసరమయిన పెట్టుబడులను, వనరులను కేటాయించుట ప్రణాళికారచన యొక్క మరో ముఖ్య లక్షణము.

5. ప్రణాళిక కాలపరిమితి అతి తక్కువగాను లేక మరీ ఎక్కువగాను ఉండరాదు. కాలపరిమితిని 5 సం॥ముల నుండి 10 సం॥లుగా ఎంపిక చేసుకోవచ్చును. తక్కువ కాలపరిమితిని నిర్ణయించినచో రూపొందించిన వివిధ ప్రాజెక్టులు పూర్తి చేయలేకపోవచ్చును. అదే విధముగా కాల పరిమితి ఎక్కువైనచో వ్యవస్థలో చాలా మార్పులు సంతరించుకొనును. కావున సరైన కాలపిరమితిని ఎంపిక చేసుకోవాలి.

## 11.4 ప్రణాళిక రచన యొక్క లక్ష్యములు :

ప్రణాళిక రచనలో అతి ముఖ్య విషయము - సాధించవలసని లక్ష్యమును చేరుకోవడం. ప్రణాళికా రచన విషయంలో ఆ దేశ ప్రభుత్వము మొత్తము ఆర్థిక కార్యకలాపాలకు (వస్తు సేవలు ఉత్పత్తి మరియు పంపిణి) బాధ్యత వహించును. ఏ ప్రభుత్వమైనను ఆర్థిక ప్రణాళికకు ముఖ్య లక్ష్యములను, వారి ఆర్థిక పరిస్థితిని సమీక్షించి ఏర్పరచుకోవాలి. ఈ లక్ష్యములు కొన్ని సాధారణంగాను మరికొన్ని ప్రత్యేకంగా ఉండవచ్చును. అంతేకాక ఈ ప్రత్యేక లక్ష్యములు ఆర్థిక వ్యవస్థల మధ్య మారవచ్చును. కాని సాధారణ లక్ష్యములు మాత్రం క్రింది పేర్కొన్న విధముగా ఉండునని చెప్పవచ్చును.

1. ఆర్థిక వృద్ధి రేటును పెంచుట
2. దేశంలో గల మొత్తం శ్రమకు ఉపాధి కల్పించుట
3. వ్యాపార ఒడుదుడుకులను నియంత్రించుట
4. ద్రవ్యోల్బణాన్ని అరికట్టుట
5. ఆర్థిక మరియు ఆదాయ అసమానతలను తగ్గించుట
6. ప్రజా ప్రయోజనమును గరిష్టీకరణ చేయు విద్య, వైద్య, రవాణా పథకములను రూపొందించుట మొ॥వి.

## 11.5 ప్రణాళిక ఆవశ్యకత మరియు ఆవశ్యకతకు దారితీసిన పరిస్థితులు:

ఆర్థిక వృద్ధికి లేదా ఆర్థికాభివృద్ధికి ప్రణాళిక అవసరమా? కాదా? అను విషయాలలో బేధాభిప్రాయాలు ఉన్నాయి. ముందు వివరించినట్లుగా ప్రణాళిక అనగా, "ప్రభుత్వము ఆర్థిక కార్యకలాపముల విషయంలో ప్రత్యేకముగా కలుగ జేసుకొనుట". అయినప్పటికీ ప్రణాళిక ఆవశ్యకత, ప్రభుత్వ జోక్యము అను విషయములు కొంత వివాదముతో కూడుకున్నది.

సాంప్రదాయవాద ఆర్థికవేత్తలు ఆర్థిక కార్యకలాపాల్లో జోక్యము అనవసరమని అభిప్రాయపడినారు. ఆర్థిక కార్యకలాపములలో ప్రభుత్వ జోక్యము అనర్థములకు దారి తీయునని వీరి అభిప్రాయము. స్వేచ్ఛా మార్కెటు ఆర్థిక వ్యవస్థకు వీరు ఎక్కువ మద్దత్తు పలికిరి. మార్కెటు శక్తులయిన - డిమాండు మరియు సప్లయికి వీరు ఆర్థిక వ్యవస్థను వదలి వేయవలెనని

ఈ రెండు శక్తులతో కూడిన అదృశ్య హస్తము / కనబడని చేయి (Invisible Hand) ఆర్థిక వ్యవస్థను నడిపించునని వీరి అభిప్రాయము. ఈ స్వేచ్ఛ మార్కెటు ఆర్థిక వ్యవస్థ ప్రజాప్రయోజనమును గరిష్టం చేయునని వీరు అభిప్రాయపడిరి. స్వేచ్ఛ ఆర్థిక వ్యవస్థలో వస్తువులు మరియు సేవల ఉత్పత్తిని, వాటి గిరాకియే నిర్ధారణ మరియు నియంత్రణ చేయును. ఉత్పత్తిదారులు ఏయే వస్తువులను అమ్మగలరో దానినే ఉత్పత్తి చేయుదురు. ఆ వస్తువులకు మార్కెటులోని డిమాండు బట్టి వస్తు ఉత్పత్తి ఎంత చేయవలెనో నిర్ధారణ చేయును. వస్తు సేవల యొక్క ధరను మార్కెటు శక్తులు (డిమాండు, సప్లయిలు) నిర్ధారణ చేయును. ఈ విధముగా ఆర్థిక వ్యవస్థలో సమర్థవంతముగా ఉత్పత్తి కారకాలు మరియు వనరులు కేటాయింపు జరిపి ఆర్థికాభివృద్ధి జరుగునని వీరు సిద్ధాంత రూపంలో వివరించగా వీరి భావనలను ప్రపంచదేశాలన్నీ (రష్యా మినహా) అనుసరించాయి.

స్వేచ్ఛా మార్కెటు ఆర్థిక వ్యవస్థ యొక్క లోపములు కాలగమనములో బహిర్గతమయినాయి. స్వేచ్ఛా మార్కెటు ఆర్థిక వ్యవస్థను ప్రభుత్వములు నియంత్రించక పోయిన యెడల సాంఘిక సంక్షేమము పెంపొందించదని ఎన్నో పెట్టుబడిదారి వ్యవస్థలలో తేటతెల్లమయింది. స్వేచ్ఛా మార్కెటు ఆర్థిక వ్యవస్థలో ఆర్థిక ఆదాయ అసమానతలు పెరిగి ఉన్నత ఆదాయ వర్గాల చేతులలో ఆర్థిక వ్యవస్థ కేంద్రీకృతమై వారి అవసరములు తీర్చు వస్తుసేవలు ఉత్పత్తి ప్రాధాన్యత పెరిగిపోవును. వనరుల కేటాయింపులు కూడా ఈఈఈ వస్తు ఉత్పత్తికే పరిమితి యగును. అదే విధముగా కొరత వస్తువులు మరియు వనరులు పంపిణి విషయంలో కూడా పక్షపాత ధోరణి కనబడును. స్వేచ్ఛా మార్కెటు వ్యవస్థ యొక్క లోపములు ఈ క్రింది విధముగా ఉంటాయని చెప్పవచ్చును.

**స్వేచ్ఛామార్కెటు ఆర్థిక వ్యవస్థలోని లోపాలు**

1. ఆదాయ పంపిణి అసమానముగా జరుగును. ఎక్కువగా ఆర్థికంగా ఉన్నత ఆదాయ వర్గాలకు అవసరమయిన వస్తువులు మరియు సేవలు ఉత్పత్తికి ప్రాధాన్యత నిచ్చెదరు.
2. పేదవారికి అల్పాదాయ వర్గాలవారికి అవసరాలయిన విద్య, వైద్యం, పౌష్టికాహారము, నివాసయోగ్యమయిన ఇళ్ళు మొ॥వి కూడా వీరికి అందుబాటులో ఉండవు.
3. మానవత విలువలు మరుగున పడిపోతాయి. ఉత్పత్తి ప్రక్రియ ప్రజాసంక్షేమాన్ని విస్మరించి కేవలము వాణిజ్య, వ్యాపార పరముగా జరుగును. శ్రామికుల హక్కులకు భద్రత ఉండదు. వారు దోపిడికి గురగుదురు.
4. స్వేచ్ఛా మార్కెటు ఆర్థిక వ్యవస్థ, వ్యాపార చక్రాలు వల్ల ఒడుదుడుకులను కూడా ఉత్పత్తి చేయును. తద్వారా ఆర్థికాభివృద్ధి నిలకడగా ఉండదు.
5. మారుచున్న సామాజిక మరియు ఇతర మార్పులకు ఈ వ్యవస్థ వెంటనే సర్దుబాటు చేయబడదు.
6. ఈ వ్యవస్థలో ఉత్పత్తి సంస్థల మధ్య అనవసరమయిన అనారోగ్యకరమైన పోటీ ఏర్పడి అమ్మకములను పెంచుకొనుటకు అనవసరంగా ఎక్కువగా ఖర్చు చేస్తారు. ప్రకటన వ్యయాలు మొ॥వి ఉదాహరణగా చెప్పవచ్చును.
7. వ్యవస్థలో ఆరోగ్యకరమయిన పోటీ కొరవడుట వల్ల అసంపూర్ణ పోటీ ఏర్పడి సమాజ శ్రేయస్సు మరుగున పడిపోవును.

పైన ఉదహరించిన లోపాలు స్వేచ్ఛా మార్కెటులో గల మార్కెటు శక్తుల అసమర్ధతను బహిర్గతము చేసినవి. ముఖ్యముగా సమాజ శ్రేయస్సు మరియు సంక్షేమము విషయంలో మార్కెటు శక్తులపై ఆధారపడుట చాలా నిరుపయోగకరమని తేటతెల్లమయినది. అంతేకాక ఆర్థికాభివృద్ధి కూడా చాలా ఒడుదుడుకులకు లోనగునని 1930లో ఏర్పడిన ఆర్థిక మాంద్యం వల్ల తేలిపోయింది. ప్రణాళికా బద్ధ ఆర్థికాభివృద్ధి దీనికి సరైన ప్రత్యామ్నాయమని ఆర్థికవేత్తల అభిప్రాయము.

ఆర్థిక వ్యవస్థ ఒడుదుడుకులకు లోనుకాకుండా నిరంతర వృద్ధి సాధించుటకు సంఘములో అన్ని వర్గాల సంక్షేమమును పరిరక్షించుటకు సామాజికాభివృద్ధికి ప్రణాళికాబద్ధ ఆర్థికాభివృద్ధి అభిలాషణీయము. దీనిని బట్టి ప్రణాళిక అవసరము, ఆవశ్యకత బహిర్గతమైనది.

## 11.6. ఆర్థిక ప్రణాళిక రకములు

ఆర్థికాభివృద్ధి ప్రణాళికలు బహు రకములు రాజకీయ, సామాజిక మరియు ఆర్థిక భావ జాలము బట్టి ఏదో ఒక ఆర్థికాభివృద్ధి ప్రణాళికను ప్రభుత్వములు ఎంపిక చేసుకొనును. వాడుకలోనున్న ఆర్థిక ప్రణాళికలలో గల ముఖ్యమయినవి.

1. భౌతిక పర ప్రణాళిక
2. విత్తపరమైన ప్రణాళిక
3. పెట్టుబడిదారి ప్రణాళిక
4. సామ్యవాద ప్రణాళిక
5. కేంద్రీకృత ప్రణాళిక
6. వికేంద్రీయ ప్రణాళిక
7. నిర్దేశకత్వ ప్రణాళిక
8. సూచనాలాధార ప్రణాళిక మొ॥వి. వీటి గూర్చి క్లుప్తంగా తెలుసుకుందాం.

### 11.6.1. భౌతికపర ప్రణాళిక :

ఈ రకమయిన ప్రణాళిక రచనను భౌతిక వనరుల ఆధారముగా చేసుకొని తయారుచేయబడును. జాతీయాదాయం లేక స్థూల జాతీయ ఉత్పత్తికి వస్తు ఉత్పత్తికి కావలసిన ఉత్పత్తి కారకాలగు భూమి, శ్రమ, మూలధనము, ముడిసరుకులు, విడి భాగములు, పనిముట్లు లభ్యత ఆధారముగా ఈ ప్రణాళికా రచన చేయబడును. పైన ఉదహరించిన ఉత్పత్తి కారకాల లభ్యత దృష్టిలో పెట్టుకొని ఏర్పరచుకున్న లక్ష్యములను సాధించుటకు ఈ భౌతిక వనరులను నిర్ధారించుకున్న రంగములకు కేటాయింపులు చేయబడును. భౌతిక ప్రణాళిక మొత్తము ఆర్థిక వ్యవస్థను దృష్టిలో ఉంచుకొని తయారు చేయబడును. అలాకాని పక్షంలో కొన్ని రంగములకు వనరుల సప్లయి అవసరము మేరకు లభించక నిర్దేశించుకున్న లక్ష్యసాధన సాధ్యపడకపోవచ్చు. ఉదాహరణకు వ్యవసాయ రంగము యొక్క లక్ష్యమును ఏర్పరచుకొనునపుడు క్రింది అంశాలను పరిగణనలోనికి తీసుకోవలసి ఉంటుంది.

1. వ్యవసాయమునకు అనుకూలమగు భూమి లభ్యత
2. నీటి పారుదల సౌకర్యములు
3. భౌతికంగా అవసరమగు ఎరువులు మొదలగు ఉత్పత్తి కారకాలు
4. వ్యవసాయ రంగమునందు ఉపయోగించు పనిముట్లు మొదలగు వాటి లభ్యతను పరిగణించాలి.

పైన చెప్పబడిన ఏ ఒక్క వనరులు భౌతికంగా లక్ష్యసాధనకు కావలసినంతగా లభ్యము కాకపోయిన యెడల వ్యవసాయరంగములో ఏర్పరచుకున్న లక్ష్యసాధవ బహుకష్టమగును. పైన చెప్పబడిన వనరుల ఉత్పత్తి మరికొన్ని భౌతిక వనరుల లభ్యతపై ఆధారపడును. దేశాల ఆర్థిక వ్యవస్థల తీరును బట్టి వివిధ రకముల ఉత్పత్తి - ఉత్పత్తి కారకాల సంబంధములను పూర్తిగా అవగాహన చేసుకొని భౌతిక ప్రణాళికా రచన చేయుదురు. భౌతికపరమైన ప్రణాళిక రచన చేయునపుడు కేవలము వర్తమాన కాలంలోనే వనరుల లభ్యత కాకుండా భవిష్యత్ కాలంలో అవసరములు లభ్యతను కూడా పరిగణనలోనికి తీసుకోవలెను.

## 11.6.2 విత్త ఆధార ప్రణాళిక రచన :

ఈ రకమయిన ప్రణాళిక రచన పూర్తి విత్తము లభ్యత, కేటాయింపులపై ఆధారపడి ఉండును. వనరులను కొనుటకు, అమ్ముటకు శ్రామికులకు వేతనములు చెల్లించుటకు ముఖ్యముగా కావలసినది విత్తము. కావున ఆర్థిక వ్యవస్థకు ప్రణాళిక రచన చేయునపుడు ఆర్థిక సంఘము విత్తపరమయిన ప్రణాళికను కూడా తయారు చేయు అవసరము కలదు. విత్తప్రణాళికలో ప్రణాళిక అమలుకు ఎంత పెట్టుబడి అవసరము, ఆ పెట్టుబడిని ఏ విధముగా సమకూర్చవలమును, ఒక ప్రణాళిక కాలములో చేయు ఖర్చు వలన, వస్తుసేవల డిమాండు మరియు సప్లయి ప్రభావమును అంచనా వేయుట మొ॥ ముఖ్యాంశాలు.

ప్రణాళిక రచన భౌతిక వనరుల ఆధారముగా ఉండాలా లేక విత్తముపై ఆధారపడవలెనా అనునది కొంత వివాదాంశము. భౌతిక ప్రణాళికను సమర్థించువారు భౌతికంగా వనరుల లభ్యమగునంత వరకు విత్త విషయమునకు ప్రాముఖ్యత ఇవ్వనవసరము లేదని, భౌతిక ప్రణాళిక అములు చేయుటకు కావలసిన విత్తము సమకూర్చుటకు లోటు బడ్జెటు వంటి సాధనములను ఉపయోగించవచ్చునని కావునా భౌతిక ప్రణాళిక అనుసరించవలెననిరి.

ఆర్థికంగా వెనుకబడిన దేశాల్లో భౌతిక వనరుల లభ్యత ఎక్కువగా ఉంటుంది. ఈ వనరులు ఉపయోగించి వస్తు ఉత్పత్తికి మూలధన సంచయమునకు ఉపయోగించ వచ్చును. భౌతిక వనరుల లభ్యత అవసరము లేకుండా కేవలము విత్తలభ్యత ప్రణాళికలో నిర్దేశించుకొన్న లక్ష్యసాధన సాధ్యంకాదు. కావునా విత్త ఆధారిత ప్రణాళికకు ముందుగా భౌతిక ప్రణాళికను తయారు చేసుకోవాలి.

విత్త ఆధారిత ప్రణాళిక రచనను కొందరు ఆర్థికవేత్తలు సమర్థించారు. వీరి వాదన ప్రకారం ప్రస్తుత ఆర్థిక వ్యవస్థలో ద్రవ్యమునకు చాలా ప్రాముఖ్యత గలదు. ద్రవ్యమును పరిగణనలోనికి తీసికోకుండా రచన చేసిన ప్రణాళిక లక్ష్యములను సాధించలేదు. ఎందువలననగా ప్రభుత్వము మరియు ప్రయివేటు వ్యక్తుల పెట్టుబడి ఉత్పత్తి కారకములకు ఆదాయముగా చేరును. ఈ పెట్టుబడి వ్యవస్థలో చేయు మొత్తము పొదుపుపై ఆధారపడి యుండును.పెట్టుబడి పొదుపును మించిన యెడల ద్రవ్యోల్బణమునకు దారితీయును. ద్రవ్యోల్బణము అనుకున్న అంచనాలు తారుమారగును. కావున బహు జాగ్రత్తగా విత్త ప్రణాళిక రచన చేసుకోవలసిన అవసరము ఎంతైనా అవసరమని ఆర్థికవేత్తల అభిప్రాయము.

పైన వివరించిన రెండు వాదనలు సరైనవే. ఒక వాదన భౌతిక వనరుల ఆధారంపై ప్రణాళిక రచనను ప్రోత్సహించును. రెండవ వాదన పూర్తిగా విత్త వనరుల ఆధారంపై ప్రణాళిక రచనను ప్రోత్సహించెను. ఈ వాదనలను విడివిడిగా చూచిన యెడల ఇవి ప్రణాళికకు సంబంధించి ఒక మార్గాన్ని చెప్పబడుచున్నట్లు తోచును. భౌతికవనరుల ఆధారప్రణాళిక వనరుల లభ్యత మొదట అంచనా వేసి లక్ష్యములను వివిధ రంగములకు ఏర్పాటు చేయును. లక్ష్యసాధనకు భౌతిక వనరుల లభ్యత ఖచ్చితముగా ఉండునట్లు ప్రణాళిక చేయుట వలన అనుకున్న లక్ష్య సాధనకు అడ్డంకులు లేకుండా జాగ్రత్త పడును. అదే విధంగా విత్త ఆధారిత ప్రణాళిక రచన మొత్తము వివిధ రంగములకు పెట్టబడికి కావలసిన విత్త వనరులను అంచనాలను తయారు చేసి

ఆయా రంగములకు అవసరమయిన భౌతిక వనరులను సమీకరించుటకు తోడ్పడును. ఈ విధంగా మొత్తము భౌతికపరమయిన ప్రణాళికకు కావలసిన వనరుల సమీకరణకు విత్త ప్రణాళిక దోహదము చేయును. ఈ అంశమును పరిగణలోనికి తీసుకొని ఆర్థికశాస్త్రవేత్తలు భౌతిక వనరుల ఆధారిత ప్రణాళిక మరియు విత్త వనరుల ఆధారిత ప్రణాళికను విడివిడిగా చూడరాదని రెండింటిని సమన్వయం చేసుకోవాలని ఒక్కాణించారు. కేవలము భౌతిక వనరులను పరిగణలోనికి తీసుకొని విత్త వనరులను పరిగణలోనికి తీసుకొనని యెడల కొన్ని సందర్భాలలో ద్రవ్యోల్బణమునకు దారి తీయును. అదే విధముగా కేవలము ప్రణాళికను విత్త ఆధారంగా చేసుకొని భౌతిక వనరుల లభ్యతను పరిగణలోనికి తీసుకొనిన యెడల వ్యవస్థలో ఎన్నో అడ్డంకులు ఏర్పడి లక్ష్యసాధన బహు కష్టమగుతుంది.

హర్ల్ K. హిక్స్ అభిప్రాయం ప్రకారం ప్రణాళిక మొదట వాస్తవిక భౌతిక వనరుల లభ్యతతో అనగా భౌతిక వనరుల లభ్యత ఖచ్చితంగా మదింపు చేసుకొని దానికి కావలసిన విత్త ప్రణాళికను కూడా తయారు చేసుకొనవలెను. దీనిని బట్టి మనకు తెలియునదేమనగా భౌతిక వనరులు ఆధారిత ప్రణాళిక మరియు విత్త ఆధారిత ప్రణాళిక రెండును విడివిడిగా చూడరాదని ప్రణాళిక రచనలో రెండింటికి సమస్థానము కలదని చెప్పవచ్చు. ఆర్థిక వ్యవస్థ ఎటువంటి ఒడుదుడుకులు లేకుండా సజావుగా ముందుకు అనగా పురోగాభివృద్ధికి రెండు ప్రణాళికలు ఏకకాలములో రచన చేసి ఆర్థికాభివృద్ధి సాధించవలెను.

## 11.6.3 నిర్దేశికత్వ ప్రణాళిక :

నిర్దేశికత్వ ప్రణాళికను హుకుం (order) / ఆదేశిత ప్రణాళికా అని కూడా వ్యవహరించెదరు. ప్రభుత్వ ఆదేశం ద్వారా ఈ ప్రణాళిక అమలు జరుగును. ఉత్పత్తి ఏ మేరకు జరగాలో ప్రభుత్వము ఆదేశం ద్వారా కొనసాగుతుంది. ఉత్పత్తిదారులకు లక్ష్యములను, కోటాలను ప్రభుత్వము ముందుగా నిర్ణయించును. ఉత్పత్తిదారుడు ప్రభుత్వం ఆదేశాల మేరకు ఉత్పత్తి చేయునట్లు మరియు వినియోగదారుడు కొనుగోలు విషయంలో కూడా ప్రభుత్వ ఆదేశాలు కొనసాగుతాయి.

పరిశ్రమలకు, ఉత్పత్తిదారులకు ఏఏ వస్తువులను ఏ మేరకు ఉత్పత్తి చేయాలి, ముడిసరుకులు ఎక్కడ నుండి కొనుగోలు చేయాలి, ఉత్పత్తులు అమ్మకం మొ॥ విషయాల్లో కూడా ప్రభుత్వ ప్రమేయం కొనసాగుతుంది. వస్తు ఉత్పత్తి, వినియోగం పెట్టుబడి విషయాల్లో స్వతంత్రత ఉండదు. చైనా అవిభాజ్య రష్యాలలో ప్రణాళిక ప్రభుత్వ ఆదేశాల మేరకే రచన చేయబడతాయి.

## 11.6.4 సూచనాత్మక ప్రణాళిక :

ఈ ప్రణాళికలలో ప్రభుత్వము, ఉత్పత్తి వినియోగం విషయాల్లో సూచనలను చేయును. కాని వాటి అమలు విషయంలో ప్రభుత్వం వత్తిడి చేయదు. ప్రభుత్వము కొన్ని వస్తుసేవలు ఉత్పత్తి చేయమని సూచించి ధరలు, సబ్సిడీలను కొనసాగించి వినియోగాన్ని ప్రోత్సహిస్తుంది. అయితే ఏ మాత్రము ఆదేశాలు లేదా వత్తిడి ఇక్కడ ఉండదు. ప్రభుత్వం సూచనలకే పరిమితం కావడం వల్ల ఉత్పత్తి మరియు వినియోగదారులకు స్వేచ్ఛ ఉంటుంది. సాధించవలసిన లక్ష్యములు మేరకు సూచనలు పరిమితమవుతాయి.

ఈ సందర్భంగా మరో విషయాన్ని గమనించవలసి ఉంది. ప్రణాళిక అనునది కేవలము ప్రభుత్వ సూచనలతో ఉండాలా లేక ఆదేశములతో ఉండాలా అనునది వివాదాస్పదమయిన అంశము. అయితే W.A. లేవిస్ తన అభిప్రాయంలో - పూర్తి ఆదేశములతో కూడిన ప్రణాళికగాని అదేవిధంగా పూర్తిగా ప్రభుత్వము సూచనల ప్రణాళిక దేశ ఆర్థికాభివృద్ధికి ఆరోగ్యకరమైనది

కాదని వివరించాడు. ఆర్థిక వ్యవస్థలో కొన్ని కీలక రంగముల విషయంలో ప్రభుత్వం ఆదేశానుసారం ప్రణాళిక రచన జరగాలని, కొన్ని విషయాల్లో ప్రభుత్వము సూచనలతో వాటి అభిమతములను చేసి ప్రణాళిక రచనకు తోడ్పడవలెను.

### 11.6.5. పెట్టుబడిదారి ప్రణాళిక మరియు దాని స్వభావం

ఈ ప్రణాళిక తెలుసుకొనుటకు ముందు ఈ వ్యవస్థ లక్షణములు తెలుసుకోవడం మంచిది. పెట్టుబడి దారి వ్యవస్థ లక్షణాలు -

1. వ్యక్తిగత ఆస్థి హక్కు ఉండును. లాభమును సంపాదించటమే ముఖ్య అభిలాషగా పెట్టుబడిదారి వ్యవస్థ పనిచేయును.
2. పోటీ శక్తులైన గిరాకి మరియు సప్లయి ఈ వ్యవస్థను ముందుకు నడిపించును.
3. ఆర్థిక స్వాతంత్రము ఎక్కువగా ఉండును. ఉత్పత్తి యందు, వినియోగము నందు వృత్తి ఎంపిక విషయమందు పూర్తి స్వేచ్ఛ ఉంటుంది.
4. వ్యక్తి యొక్క స్ఫూర్తికి ప్రోత్సాహము ఎక్కువగా ఉండును.
5. కేంద్రీకృత ప్రణాళిక అను భావము అసలు కనబడదు.

పెట్టుబడిదారి వ్యవస్థలో ఉత్పత్తి కారాకాలపై వ్యక్తుల మరియు సంస్థల హక్కులు కలిగి ఉండును. మార్కెటు శక్తులైన డిమాండు సప్లయిలు వనరుల కేటాయింపులు తదనుగుణంగా ఉత్పత్తిని ప్రభావితం చేయును. ఈ మార్కెటు శక్తులు, ఉత్పత్తి కారకాలు మరియు ఉత్పత్తి యొక్క ధరను నిర్ణయించును. ఈ వ్యవస్థలో ప్రభుత్వ జోక్యము చాలా తక్కువగా ఉండును. మార్కెటులో ఆరోగ్యకరమైన పోటీ వాతావరణము ఉండునట్లు చూచుట, శ్రమదోపిడికి గురి కాకుండా వ్యవస్థను నియంత్రించుట, ద్రవ్యోల్బణము లేకుండా ద్రవ్య సప్లయి కొనసాగించుట ప్రభుత్వ పాత్రగా ఉంటుంది. ప్రణాళిక అనునది ఈ వ్యవస్థలో కేవలము సూచనల వరకే పరిమితమగును. పెట్టుబడిదారి ప్రణాళికను రెండు విధములుగా వివరించవచ్చును. అవి.

a) సరిదిద్దుబాటు చేయు ప్రణాళిక

b) అభివృద్ధి ప్రణాళిక.

వీటిని గూర్చి క్లుప్తంగా తెలుసుకుందాము.

(a) సరిదిద్దు ప్రణాళిక :-

ఈ రకమగు ప్రణాళికలో ప్రభుత్వము ఆర్థిక వ్యవస్థలోని అన్ని విషయములు జాగ్రత్తగా గమనించుచూ, ద్రవ్యోల్బణము మరియు ఆర్థిక మాంద్యములు ఏర్పడకుండా ద్రవ్య సప్లయిని నియంత్రించును. ఆర్థిక వ్యవస్థ వ్యాపార చక్రాలకు లోనుకాకుండా నియంత్రించును. ఆర్థిక వ్యవస్థలో మాంద్య పరిస్థితులు ఏర్పడినపుడు వాటి నివారణకు ఈ ప్రణాళికను రూపొందించబడును. ఆర్థికవ్యవస్థలో వినియోగమును, ప్రయివేటు పెట్టుబడి పెంచు చర్యలను ప్రణాళికాబద్ధముగా అమలుచేసి ఆర్థిక వ్యవస్థకు పునరుజ్జీవమును కలిగించును.

అదే విధంగా ద్రవ్యోల్బణ పరిస్థితులు వలన ఆర్థికాభివృద్ధికి ఆటంక పరిస్థితి ఏర్పడినపుడు దానిని సరిదిద్దుటకు ప్రభుత్వం ఈ ప్రణాళికను రూపకల్పన చేయును. వినియోగ వస్తువుల గిరాకి తగ్గించడానికి, ప్రత్యక్ష మరియు పరోక్ష పన్నులు విధించుట అనుత్పాదక పెట్టుబడులను తగ్గించుట, ప్రయివేటు పెట్టుబడులను నియంత్రించుట, ప్రభుత్వ ఖర్చు అవసరమేరకు తగ్గించుట ఈ రకమగు ప్రణాళిక ముఖ్య అంశాలు. క్లుప్తంగా చెప్పాలంటే పై రెండు పరిస్థితుల నుండి ఆర్థిక వ్యవస్థ దెబ్బ తినకుండా చేయు ప్రణాళిక ప్రక్రియే సరిదిద్దు ప్రణాళిక.

(b) అభివృద్ధి ప్రణాళిక:-

పెట్టుబడిదారి వ్యవస్థలో అభివృద్ధి ప్రణాళిక రెండు రకములు.

**i) ఆర్థిక వ్యవస్థలో వివిధ రంగములకు సంబంధించిన ప్రణాళిక:** ఈ ప్రణాళికలో ఆర్థిక వ్యవస్థలోని కొన్ని ముఖ్యమయిన రంగములను ఎంపిక చేసి వాటి అభివృద్ధికి వాటి పురోగవృద్ధిని కొనసాగించుట ముఖ్య లక్ష్యము. వ్యవసాయము, పరిశ్రమలు, విదేశీ వ్యాపారం, జనాభా మొ॥వి అవసరాన్ని బట్టి క్రమపద్ధతిలో వాటిని అమలులోకి తీసుకొని అభివృద్ధి పరచడం జరుగుతుంది. ఉదాహరణకు భారతదేశ జనాభాకు అవసరమయిన ఆహార అవసరాలు తీర్చుటకు వ్యవసాయ రంగాన్ని అభివృద్ధిపరచి సస్య విప్లవాన్ని తీసుకురావడం జరుగుతుంది.

**ii) మొత్తము ఆర్థికవ్యవస్థకు సంబంధించినది:** ఈ ప్రణాళిక కొంచెము విస్తృతమయినది. ఆర్థికవ్యవస్థలో మొత్తము అన్ని రంగములను పరిగణలోనికి తీసుకొని రూపొందించిన ప్రణాళిక. ఈ విధమయిన ప్రణాళిక ఆర్థిక వ్యవస్థను పట్టి పీడిస్తున్న ముఖ్య సమస్యలైన నిరుద్యోగం, తక్కువ ఉత్పత్తి సామర్థ్యము మరియు ప్రాంతీయ మరియు ఆదాయ అసమానతలు మొ॥వి పరిష్కరించుటకు తయారు చేసిన ప్రణాళికలుగా చెప్పవచ్చు. ఈ సమస్యలు పరిష్కారము తయారు చేసిన ప్రణాళికను అమలు చేయుటకు ప్రభుత్వము ప్రయివేటు పెట్టుబడిదారులకు ఎన్నో ప్రోత్సాహకాలను ప్రకటించును. ఈ ప్రోత్సాహకాలను వినియోగించుకొని పెట్టుబడి పెరుగుతాయి. ఇలా వివిధ ఆర్థిక కార్యకలాపాలలో పెట్టుబడులు ఆకర్షించి ఆర్థిక వ్యవస్థలో ఉపాధి అవకాశములను విస్తృత పరచి మొత్తము జాతీయ ఉత్పత్తిని పెంచును.

పెట్టుబడిదారి వ్యవస్థలో లోపాలు అనేకం. శ్రామిక దోపిడికి దారి తీస్తుంది. కొన్ని సందర్భాలలో అధికోత్పత్తికి దారి తీస్తుంది. మొత్తం ఆర్థిక వ్యవస్థ ఛిన్నాభిన్నమగును. 1930సం॥ములో ఏర్పడిన ఆర్థికమాంద్య సమయంలో అధికోత్పత్తి దీనికి ఉదాహరణగా చెప్పవచ్చును. అనేక దేశాల్లో సామ్యవాద ప్రణాళికకు పునాది వేయుటకు పెట్టుబడిదారి పతనము కారణం అవుతుంది.

## 11.6.6 సామ్యవాద వ్యవస్థ ప్రణాళిక మరియు స్వభావం :

సామ్యవాద వ్యవస్థలో రాష్ట్రం లేక ప్రభుత్వం మొత్తం ఉత్పత్తి కారకాలకు హక్కుదారుగా ఉంటుంది. ప్రభుత్వం మొత్తం ఆర్థిక వ్యవస్థ అభివృద్ధికి సంబంధించిన ప్రణాళిక తయారు చేయును. ఏ ఏ వస్తువులు ఎక్కడ, ఎప్పుడు, ఎలా ఎంత ఉత్పత్తి చేయాలో ప్రభుత్వమే నిర్ణయించును. అదే విధముగా ఉత్పత్తి అయిన వస్తువులు ఎవరికి ఎంత కేటాయించాలో కూడా ప్రభుత్వమే నిర్ణయిస్తుంది. ప్రణాళికా సంఘం ఆర్థిక వ్యవస్థపై సమగ్రమయిన సర్వే జరిపి, విశ్లేషించి ప్రణాళిక యొక్క లక్ష్యములను నిర్దేశించును. నిర్దేశించిన లక్ష్యములను సాధించుటకు అనుగుణముగా వనరుల కేటాయింపులు చేయును. సామాజిక సంక్షేమమే ముఖ్య లక్షణముగా ప్రణాళిక రూపొందించబడును. సమాజంలో అన్ని వర్గాలను ఆర్థికాభివృద్ధి ప్రక్రియలో భాగస్వామ్యము చేయును. దీనివల్ల వారికి ఆర్థికాభివృద్ధి ఫలితములు అనుభవించుటకు వీలు కలుగును.

సామ్యవాద ప్రణాళికలో పెట్టుబడిదారి వ్యవస్థ యొక్క వ్యాపార చక్రాల ఫలితంగా ఆర్థిక వ్యవస్థలో వచ్చు ఒడుదుడుకులను తొలగించును. ఉత్పత్తి విధానం కేవలం లాభార్జనే ధ్యేయంగా కాకుండా ప్రజావసరాలను దృష్టిలో ఉంచుకొని జరుగును. ప్రణాళిక ఒక సంస్థ వద్ద కేంద్రీకృతమగుటవల్ల ఆర్థిక వనరులు వినియోగం అభిలాషణీయంగా ఉండుటయే కాక భద్రత, సంక్షేమం కూడా పరిగణలోకి తీసుకొనును. ఆదాయ మరియు ప్రాంతీయ అసమానతలు తొలగుటకు వీలుంటుంది. సామ్యవాద ప్రణాళికలు గల మరి కొన్ని ప్రధాన లక్షణాలు గురించి తెలుసుకుందాం.

1. సామ్యవాద ప్రణాళిక అనునది పెట్టుబడిదారి విధానానికి ప్రత్యామ్నాయ ప్రణాళిక, పెట్టుబడిదారి ప్రణాళికలో ఆర్థిక నిర్ణయాలను చాలా వరకు అనేక మంది పెట్టుబడిదారులచే లాభాల ప్రేరణతో తీసుకోబడతాయి. సామ్యవాద ప్రణాళికలో సమాజ శ్రేయస్సు ప్రేరణగా నిర్ణయాలు తీసుకోబడతాయి. శ్రేయస్సు పెంచుటకు అవసరమయిన ప్రణాళిక బద్ధమయిన, సామూహిక ప్రయత్నాలు చేయుటకు సామ్యవాద ప్రణాళిక అనుకూలముగా ఉండును. ప్రభుత్వమే ఆర్థిక కార్యకలాపాలలో పాలుపంచుకోవడం వల్ల మొత్తం సమాజం ఆర్థికాభివృద్ధి మరియు ఆర్థికవృద్ధి ప్రక్రియలో భాగస్వామ్యమవుతుందని చెప్పవచ్చును.

2. సామ్యవాద ప్రణాళిక కేంద్రీకృత ప్రణాళిక భావనను కలిగి ఉండుట ఒక ప్రత్యేకాంశము. యాజమాన్య నిర్వాహణ ప్రధానంగా సామూహిక నిర్ణయాలు వలే కేంద్రమే సాంఘిక ఆర్థిక లక్ష్యాలను నిర్ణయిస్తుంది.

3. ఉత్పత్తి ప్రక్రియలో సామూహిక నిర్వహణ ఉండుటయే కాక దీనిలో రెండు అంశాలు ఇమిడి ఉంటాయి. లాభాల ప్రేరణ లేదా స్వలాభం (Self Interest) అను అంశాలు ఉండకపోవడం మొదటి అంశం కాగా రెండవది వనరులు మరియు ఉత్పత్తి నిర్వహణ సమర్ధవంతమయిన అనుకూలమయిన ప్రభుత్వంచే చట్టబద్ధంగా ఏర్పాటు చేయబడిన సంస్థచే అనగా ప్రభుత్వశాఖ లేదా కార్పోరేషన్లు ద్వారా కొనసాగుతుంది. పెట్టుబడిదారి ప్రణాళికలో తక్కువ స్థాయిలో ప్రభుత్వరంగ మున్నట్లే, సామ్యవాద ప్రణాళికలో అదే తక్కువస్థాయిలో పెట్టుబడిదారి రంగం ఉంటుంది.

4. వినియోగానికి సంబంధించి మరియు ఏరకమయిన ఉత్పత్తిని కొనసాగించాలన్న నిర్ణయాలను ప్రణాళిక అధికారగణంచే నిర్ణయించబడి కేంద్ర అధికారంలో ఉంటుంది. అలాగని ఉత్పత్తి, వినియోగదారులకు సంబంధించి స్వేచ్ఛ లేదని కాదు.

5. సామ్యవాద ప్రణాళిక యొక్క ధ్యేయం ఆదాయ మరియు సంపదలు సమాజంలో గల ప్రజలందరికి సమానంగా పంపిణీ చేయుట. ప్రయివేటు ఆస్థి నిషేదించడం దీనికి ఉదాహరణగా చెప్పవచ్చును.

6. సామ్యవాద ప్రణాళికలో ధరల యంత్రాంగం ప్రత్యేకమయిన పాత్రను కలిగి ఉంటుంది. ధరల నిర్ణయం మార్కెటు శక్తులచే నిర్ణయింపబడక ప్రభుత్వంచే వనరుల నియంత్రణ, సబ్సిడీలు ద్వారా నిర్ణయించబడుతుంది. ఉత్పత్తి మరియు వనరుల పంపిణి ముందుగా నిర్ణయింపబడిన ప్రభుత్వ పథకాలు ఆధారంగా ధరలు నిర్ణయించబడుతుంది.

సామ్యవాద ప్రణాళికలో ప్రయోజనాలు ఎక్కువగా ఉండును. వీటిలో ప్రధానమయినవి.

1) సామ్యవాద ప్రణాళిక వల్ల పెట్టుబడి ఆర్థిక వ్యవస్థలో గల అధిక ఉత్పత్తి, అల్ప ఉత్పాదకత, ఆర్థిక వృథాలు, నిరుద్యోగం మొదలయిన సమస్యలను అధిగమించవచ్చును.

2. వస్తు ఉత్పత్తులను అధిక లాభాల వైపు కాకుండా అధిక ప్రయోజనాల వైపు మరలించబడతాయి. ఉదాహరణకు - లిక్కరు ఉత్పత్తి లాభదాయకమే కాని పాలు ఉత్పత్తి సమాజానికి చాలా ఉపయోగం. అందువల్ల వనరులను లిక్కరు **ఉత్పత్తికి కాకుండా పాల ఉత్పత్తికి మరిలించుట జరుగును.**

3. కేంద్రప్రణాళిక వల్ల ఆర్థిక వనరులను సమర్థవంతంగా అభిలాషణీయంగా సమాజ శ్రేయస్సుగా, సామాజిక, భద్రతకు వినియోగించబడుతుంది.

4. సామ్యవాద ప్రణాళిక వల్ల వెనుకబడిన ప్రాంతాలు అభివృద్ధి చేయుటకు వీలుంటుంది. ప్రాంతీయ సమానతను సాధించడమే కాకుండా అన్ని వర్గాల ప్రజలకు ప్రయోజనం చేకూరుటకు అవకాశం ఏర్పడుతుంది.

5. వ్యాపార చక్రాల ఒడుదుడుకులను సామ్యవాద ప్రణాళిక దరిచేయనీయడం 1929-30లో ప్రపంచవ్యాప్తంగా ఏర్పడిన ఆర్థిక మాంద్య ప్రభావం సోవియట్ రష్యాలో లేకపోవడం సామ్యవాద ప్రణాళిక యొక్క గొప్పతనాన్ని చాటుతుంది.

6. వినియోగదారులు స్వేచ్ఛను కలిగి ఉండుట వల్ల సరసమయిన ధరలకు వస్తువులను పొందుతారు. ఆదాయ సమానత్వం పేదరిక నిర్మూలన వల్ల దేశం అన్ని రంగాలలో ముందంజలో ఉండి ఆర్థికాభివృద్ధి వేగవంతమగుతుంది.

7. ఆదాయ సంపదలు సమాజంలో సమానంగా పంచుటయే కాక విద్య, వైద్య, వృత్తి ఎన్నిక, వ్యక్తిత్వాభివృద్ధి యందు కూడా సమానత్వాన్ని కల్పిస్తుంది. దానివల్ల అన్ని రకాల దోపిడీలను నివారించవచ్చు.

పైన పేర్కొన్న విధంగా దేశం అన్ని రంగాల్లో అభివృద్ధి చెంది సంపూర్ణ ఉద్యోగితను సాధించవచ్చు.

సామ్యవాద ప్రణాళికలో కొన్ని లోపాలు ఉన్నాయి. ఆర్థిక వ్యవస్థను పూర్తిగా అధికార యంత్రాంగము నియంత్రించుట వల్ల లంచగొండితనం పెరుగుటకు అవకాశం కలదు. అధికార దుర్వినియోగం జరిగి తద్వారా ఆర్థిక వ్యవస్థ సమర్థవంతంగా పనిచేయకపోవచ్చు. శ్రమదోపిడి వ్యక్తి నుండి ప్రభుత్వానికి మారవచ్చు. అనగా ప్రభుత్వం శ్రమను దోచుకొనుటకు అవకాశము కలదు. వ్యక్తులు లేక శ్రామికులు ప్రభుత్వమునకు పనిముట్లుగా మారుటకు చాలా అవకాశములు గలవు.

### 11.6.7 మిశ్రమ వ్యవస్థలో ప్రణాళిక మరియు దాని స్వభావం :

ప్రజాస్వామ్య దేశంలో ప్రణాళికాయుతంగా ప్రగతిని సాధించుటకు ప్రభుత్వరంగం ఎంతో మహోన్నతమైన పాత్రను నిర్వహిస్తుంది. ప్రణాళికా బద్ధంగా పారిశ్రామికాభివృద్ధికి అవస్థాపన సౌకర్యాలు కల్పించబడతాయి. ఇది ప్రభుత్వమే కల్పిస్తుంది. సామ్యవాద ప్రణాళికలో వలే ప్రభుత్వ పాత్ర కొనసాగుతుంది. వీటిని ప్రయివేటు రంగం కల్పించదు. ఎందుకంటే వీటివల్ల కలిగే ప్రయోజనాలు తక్కువగాను దీర్ఘకాలిక ఫలితాలు ఇచ్చేవిగాను ఉంటాయి. అదేవిధంగా వ్యవసాయాభివృద్ధికి కావలసిన నీటిపారుదల సౌకర్యాల ప్రాజెక్టు నిర్మాణం ప్రభుత్వమే సమకూర్చుతుంది. మిగిలినవి ప్రయివేటు రంగం చేపట్టి ఉత్పత్తిని కొనసాగిస్తాయి. ఇలా రెండు రంగాలు అనగా ప్రభుత్వ మరియు ప్రయివేటు రంగాలు కలిసి పనిచేయుటను "మిశ్రమ ఆర్థిక వ్యవస్థగా" పేర్కొంటారు.

మిశ్రమ వ్యవస్థ ప్రణాళికలో నిర్ణయాలు రెండు రంగాలచే తీసుకోబడతాయి. ప్రజాశ్రేయస్సు దృష్టిలో ఉంచుకొని ప్రభుత్వము, ఉత్పత్తి ప్రక్రియలో సమాజానికి నష్టం కలగని రీతిలో ప్రభుత్వ అనుమతిచే ప్రయివేటు రంగం పనిచేస్తాయి. కొన్ని

రంగాల్లో రెండునూ కలసి ఉత్పత్తిని కొనసాగిస్తాయి. ఈ విధంగా సంయుక్తంగా ప్రణాళికబద్ధమయిన ఆర్థిక కార్యకలాపాలు జరుపుట జరుగును.

ఈ రెండు రంగాలకు కావలసిన భారీ యంత్రాలను, యంత్రపరికరాలను సమకూర్చుట ద్వారా మౌళిక పరిశ్రమల స్థాపనకు సాధ్యమవుతుంది.వాటి స్థాపనకు కావలసిన పెట్టుబడిని, ఇతర అవసరాలను ప్రభుత్వమే సమకూర్చుతుంది. మిగిలిన ఉత్పత్తులను, చిన్నతరహా, మధ్య తరహా పరిశ్రమలను ప్రయివేటు రంగం నిర్వహిస్తుంది. కొన్ని ముఖ్య సంస్థలలో రెండూ కలసి సంయుక్తంగా నిర్వహించడం జరుగుతుంది. అవసరమయిన సంస్థలను మరియు వాటిలో ప్రయివేటు రంగ పాత్రను ప్రభుత్వం లక్ష్యసాధనకు అనుకూలంగా నియంత్రిస్తుంది.

ప్రజాస్వామ్యంలో వ్యక్తి స్వేచ్ఛా స్వతంత్రాలు చాలా అమూల్యమయినవి. అందువల్ల సమాజశ్రేయస్సు దృష్టిలో ఉంచుకొని మిశ్రమ వ్యవస్థను కొనసాగిస్తూ నిర్ణయాలు తీసుకుంటారేగాని వ్యక్తిగత లాభాలు ఇక్కడ అంతగా కనిపించవు. ప్రయివేటురంగం లాభాపేక్షతో పనిచేయవచ్చును గాని అది సమాజానికి హానకరమయిన స్థాయికి చేరదు. అటువంటి సందర్భాలు ఏర్పడితే ప్రభుత్వం నియంత్రిస్తుంది. ప్రజాశ్రేయస్సు ధ్యేయంతో ఆర్థిక కలాపాలను ప్రభుత్వము అవసరమయినంత మేర నియంత్రిస్తూ, సమన్వయంతో ప్రయివేటు రంగంతో కలసి పనిచేస్తుంది. అలా చేయడం వల్ల పెట్టుబడులు పెరిగి ఉద్యోగవకాశాలు పెరుగుతాయి. ప్రయివేటు రంగం ప్రవేశించని, ప్రవేశించలేని రంగాల్లో ప్రభుత్వం కొనసాగించి ఆర్థికాభివృద్ధిని వేగవంతం చేయు నిర్ణయాలు ఈ ప్రణాళికలో తీసుకోబడతాయి. మరోవిధంగా చెప్పాలంటే - ఈ వ్యవస్థలో ఆర్థిక వనరుల పంపిణి, వనరుల సమీకరణ అనునవి రెండు రంగాల మధ్య కొనసాగును. ఉదాహరణకు డైయిరి రంగం కొంతమంది ప్రయివేటు వ్యక్తులచే కొనసాగిస్తుంటే దానికి ప్రభుత్వం సహకరిస్తుంది. తద్వారా రెండు రంగాల సమన్వయ కృషి ఫలితంగా మార్కెటు దోపిడిలను నివారించు వీలుంటుంది. అంతేకాకుండా ఈ మిశ్రమ ప్రణాళికలో పెట్టుబడిదారులకు, వినియోగదారులకు నిర్ణయాల్లో స్వేచ్ఛను కలిగి ఉంటారు. ఉత్పత్తి నిర్ణయాలతో పాటు వృత్తిని ఎన్నుకొనుట, ఆస్థిని సంపాదించుకొనుటలో హక్కులు కలిగి ఉంటారు. కాని ఈ హక్కులన్నీ పూర్తిగా ప్రజాశ్రేయస్సును దృష్టిలో ఉంచుకొని నియంత్రించబడుతుంది. అనగా ఒక వైపు వ్యక్తికి స్వేచ్ఛను కల్పిస్తూ మొత్తం సమాజ శ్రేయస్సుకు ఆటంకం లేకుండా ప్రణాళిక చేయబడును. అందుకు అవసరమయిన ఆర్థిక కలాపాల్లో అనగా ముఖ్యమయిన వస్తు ఉత్పత్తి, పంపిణీలలో అక్రమ మార్కెట్లు (Black Markets) లేకుండా కొన్ని నియంత్రణలను విధిస్తుంది. సంపద కొందరి వ్యక్తుల చేతుల్లో కేంద్రీకృతం కాకుండా ఏకస్వామ్యాలను ప్రభుత్వము నిరోధిస్తుంది.

మిశ్రమ ఆర్థిక ప్రణాళికలో గల ప్రధాన లక్ష్యమేమనగా పెట్టుబడిదారి విధానంలో గల చెడు ఫలితాలను నివారించుట మరియు ప్రజా సంక్షేమాన్ని గరిష్టం చేయుట. వీటిని నెరవేర్చుటలో భాగంగా, శ్రామికుల దోపిడీని నివారించుటకు శ్రామికుల రక్షణకు శ్రామిక చట్టాలు తేవడం, కనీసవేతనాలు నిర్ణయించడం, పనిగంటలు నిర్ధారించడం మరియు సాంఘిక భద్రతను కల్పించడం (జీవిత భీమా, నిరుద్యోగ భృతి, ప్రావిడెంట్ ఫండ్, మెటర్నిటి ప్రయోజనాలు, ఉచిత విద్య, వైద్య సదుపాయాలు) ద్వారా వారి శ్రేయస్సును పెంచుటయే కాక ఉత్పాదకత పెరుగుదలకు మార్గాలను విస్తృతం చేస్తుంది. తద్వారా అభివృద్ధి రేటును పెంచుతుంది. అవకాశం ఉన్నంత మేరకు అందుబాటులో అవకాశాలను అనగా ద్రవ్య, కోశ మరియు భౌతిక పరమయిన మార్గాలు వినియోగించుకొని విదేశీ సహాయం, మారక నియంత్రణలు, రక్షణాత్మక టారిఫ్‌లతో ఆర్థికాభివృద్ధిని వేగవంతం చేస్తుంది.

పైన తెలిపిన విధంగా మిశ్రమ వ్యవస్థ ప్రణాళికలో ప్రయోజనాలు అనేకం. అయినప్పటికీ దోషాలు కూడా ఉన్నాయి. ఈ రెండు రంగాల మధ్య సమన్వయం కొరవడును. ఎందుకనగా ప్రయివేటు రంగాన్ని ప్రభుత్వం Step Child గా భావించి

అనేక నియంత్రణలతో వాటి పరిధిని పరిమితం చేస్తుంది. ప్రభుత్వ సంస్థలకు కల్పించే సౌకర్యాలు, ప్రత్యేకతలు వీటికి ఇవ్వరు. ప్రభుత్వరంగ సంస్థలులో కూడా అనేక సమస్యలు తలెత్తుతాయి. ప్రభుత్వరంగం భారీ స్థాయిలో విస్తరించడం వల్ల ప్రజావ్యయం పెరుగును. అయితే అభివృద్ధి చెందుతున్న దేశాల్లో సరిపడినంత ఆర్థిక వనరులు ప్రభుత్వానికి లేకపోవడం వల్ల ప్రయివేటు రంగం ప్రాధాన్యత పెరిగి ఏకస్వామ్యాలు పెరగవచ్చు. ఒకవేళ వనరుల సమీకరణకు కోశమార్గాలను అనుసరిస్తే లోటు ద్రవ్యం పెరిగి ద్రవ్యోల్బణానికి దారి తీయును. ఉద్యోగస్వామ్యంపై నియంత్రణలు అసమర్థతకు దారి తీస్తాయి. మిగులు సిబ్బందితో ఇబ్బందులు, ఉద్యోగుల యందు అలసత్వం (Red Tapism), లంచగొండితనం, బంధుప్రీతి మొ॥ పెరిగి తత్ఫలితంగా ఉత్పత్తి తగ్గి నష్టాలు వస్తాయి. ఆర్థికాభివృద్ధి కుంటుపడుతుంది. వస్తు కొరతవల్ల ద్రవ్యోల్బణం ఏర్పడుతుంది.

పైన వివరించినట్లు ప్రతి ప్రణాళిక యందు మంచి చెడులు అనివార్యం. అందువల్ల దేశ పరిస్థితులకనుగుణంగా అనుకూలమయిన ప్రణాళికను అవలంబించాలి. ప్రజాస్వామ్య దేశాల్లో మిశ్రమ ప్రణాళిక అనుకూలమయినది. అయితే పైన తెలిపిన సమస్యల నివారణకు చర్యలు తీసుకోగలిగితే మంచి ఫలితాలు వస్తాయి. పైన పేర్కొన్న వివిధ రకాల ప్రణాళికలతో పాటు కేంద్రీకృత మరియు వికేంద్రీకృత ప్రణాళికలు కూడా వాడుకలో ఉన్నాయి.

## 11.6.7. కేంద్రీకృత ప్రణాళిక :

కేంద్రీకృత ప్రణాళిక అనగా ప్రణాళిక తయారు చేయు అధికారం ఒక ప్రభుత్వ విభాగమునకు ఉంటుంది. ఉదాహరణకు ఇండియాలో ప్రణాళికా సంఘం (ఈ విభాగము) మొత్తం దేశానికి సంబంధించి ఆర్థిక వ్యవస్థకు ప్రణాళిక తయారు చేస్తుంది. సమీక్షించుట, సవరణలు, మార్పులు చేయుట మొదలయిన బాధ్యతలు ఈ విభాగమే కలిగి ఉంటుంది. ప్రనాళిక తయారు చేయుటకు ముందు ప్రణాళిక సంఘము సమగ్ర సర్వే జరిపి, సాధించవలసిన లక్ష్యములు, వనరుల సమీకరణ మొ॥ అంశాలు క్షుణ్ణంగా అధ్యయనం చేసి ప్రణాళికను తయారు చేయును. ఈ సందర్భంగా ఆర్థిక వ్యవస్థలో గల అన్ని రంగములు, అన్ని వర్గాల ప్రజలను పరిగణలోనికి తీసుకోబడును. ఈ విధంగా రూపొందించిన ప్రణాళికలో కొంత ఏకత్వము, నిలకడ ఉండును.

అయినప్పటికీ ఈ విధమయిన ప్రణాళికలో కూడా కొన్ని లోపాలున్నాయి. దేశమంతటికి, అన్ని రంగములకు, అన్ని ప్రాంతాలకు, వర్గాలకు అవసరమయిన ప్రణాళిక తయారు చేయుటలో వివిధ ప్రాంతీయ అవసరాలను విస్మరించు అవకాశముండుటయేకాక కొన్ని విషయాల్లో పూర్తి అవగాహన ఉండకపోవచ్చు. కావున ఈ విధముగా తయారు చేయు ప్రణాళిక ప్రజల అవసరములను ప్రతిబింబించదు.

### వికేంద్రీకృత ప్రణాళిక:

వికేంద్రీకృత ప్రణాళిక, కేంద్రీకృత ప్రణాళికకు భిన్నమయినది. ప్రాంతీయ అవసరాలను పరిగణలోనికి తీసుకొని ప్రణాళిక రూపకల్పన చేయబడుతుంది. ప్రాంతీయ ప్రభుత్వాలు గల దేశాల్లో ఇటువంటివి తరచుగా రూపకల్పన చేయబడుతుంది. భారతదేశంలో కేంద్రీకృత ప్రణాళిక భావనలు కనిపించినప్పటికీ ప్రాంతీయ ప్రభుత్వాల ప్రభావం ప్రణాళిక రూపకల్పనలో ఉంటుంది.

## 11.6.8 సారాంశము :

ఆధునిక ప్రపంచంలో సుమారుగా అన్ని దేశాలు ప్రజా శ్రేయస్సును దృష్టిలో ఉంచుకొని ఆర్థికపరమయిన అంశాల రూపకల్పన చేస్తున్నారు. అందులో భాగంగా ప్రణాళిక రూపకల్పన ప్రధానాంశంగా భావించబడినది. గత ఆర్థిక చరిత్రను

పరిశీలిస్తే ప్రణాళికాబద్ధం కాని రాజ్యాలు ఆర్థిక ఒడుదుడుకులకు గురి కావడాన్ని గమనించవచ్చు. స్వేచ్ఛాయుత వ్యాపార ధోరణిని సమర్థించిన దేశాలు కాలగమనంలో వ్యాపార చక్రాల ఫలితాలకు లోనయినవి. 1929-30 సం॥ములో ఏర్పడిన ఆర్థిక మాంద్య ప్రభావాలు దానికి తార్కాణమయినాయి. దానికి భిన్నముగా - నియమిత ఆర్థిక విధానాలు అవలంబించిన రష్యాలో మాంద్య ప్రభావం కానరాలేదు. అప్పటి సోవియట్ రష్యా ప్రణాళికాబద్ధమైన ఆర్థిక విధానాలను అవలంబించడం అనుకూల ఫలితంగా ప్రపంచ దేశాలు భావించాయి. ఈ నేపథ్యంలో ప్రణాళికావశ్యకతను గురించి ప్రణాళిక రూపకల్పన జరిగాయి.

ప్రణాళిక రూపకల్పన దేశపరిస్థితులను బట్టి ఒక్కొరకమయిన ప్రణాళికను రూపొందిస్తారు. అయితే పెట్టుబడిదారి వ్యవస్థలోను, సామ్యవాద వ్యవస్థలలోను ప్రణాళికల నిర్మాణ తీరు భిన్నంగా ఉంటుంది. పెట్టుబడిదారి ప్రణాళిక వ్యక్తి శ్రేయస్సును పెంపొందించేది కాగా సామ్యవాద ప్రణాళిక పెట్టుబడిదారి ప్రణాళికలో గల లోపాలను అధిగమిస్తూ సమాజ శ్రేయస్సును పెంపొందించే కేంద్రీకృత భావాలు గల ప్రణాళికగా పేరొందింది. తరువాత కాలంలో మధ్యేమార్గంగా మిశ్రమ ఆర్థిక వ్యవస్థలు ఏర్పడంతో పెట్టుబడిదారి సామ్యవాద ప్రణాళికల మిశ్రమంతో మిశ్రమ ప్రణాళికలు రూపొందించి ప్రభుత్వ మరియు ప్రయివేటు రంగాల భాగస్వామ్యంతో వేగవంతమయిన ఆర్థికాభివృద్ధికి ఆధునిక ఆర్థికవ్యవస్థలు నాంది పలికాయి.

ప్రణాళిక ఏరకమయినప్పటికీ దేని ప్రత్యేకత దానికి ఉంటుంది. అలాగే లోపాలు ఉంటాయి. వాటిని దేశపరిస్థితులను దృష్టిలో ఉంచుకొని అనుకూలమయిన ప్రణాళికను అవలంబించాలి. ప్రజాస్వామ్య దేశాల్లో మిశ్రమ ప్రణాళిక అనుకూలంగా ఉంటుంది, అయితే వాటిలో ఏర్పడే సమస్యల నివారణకు చర్యలు తీసుకోగలిగితే ప్రణాళికలు వల్ల మంచి ఫలితాలు పొందగలము.

### 11.9 ముఖ్యపదాలు :

| | | | |
|---|---|---|---|
| 1. | ప్రణాళిక | - | నిర్దిష్ట కాలానికి నిర్దేశించిన లక్ష్యాలు చేరుటకు ఏర్పాటు చేసుకున్న నిర్ణయం. |
| 2. | పెట్టుబడిదారి ప్రణాళిక | - | పెట్టువడిదారి ఆర్థిక వ్యవస్థలో కార్యకలాపాల నిర్వహణ కొరకు ఏర్పాటు చేసుకోబడిన నిర్ణయం |
| 3. | ద్రవ్యోల్బణము | - | నిరంతరం ధరలు పెరుగుటను ద్రవ్యోల్బణంగా వ్యవహరిస్తారు. |
| 4. | ఆర్థికమాంద్యం | - | అధికోత్పత్తి, నిరుద్యోగం, వినియోగం కొరత ఉత్పత్తి ప్రక్రియ నిలచిపోవుట మొ॥ అంశాలు కలిగిన పరిస్థితి. |
| 5. | భౌతిక ప్రణాళిక | - | భౌతికవనరుల ఆధారంగా తయారు చేయబడిన ప్రణాళిక |
| 6. | నిర్దేశకత్వ ప్రణాళిక | - | ప్రభుత్వ ఆదేశాల మేరకు రచించబడిన ప్రణాళిక |
| 7. | సూచనాత్మక ప్రణాళిక | - | ప్రణాళిక రూపకల్పనలో సంబంధిత సంస్థకు ప్రభుత్వం సలహాలు మాత్రమే అందించి ఏర్పాటు చేయు ప్రణాళిక |
| 8. | అభివృద్ధి ప్రణాళిక | - | కొన్ని రంగాలను ఎంపిక చేసుకొని వాటి అభివృద్ధిని కొనసాగించు ప్రణాళిక |

9. సామ్యవాద ప్రణాళిక - ప్రభుత్వ నిర్ణయాలు మేరకు ఏర్పాటు కాబడిన ప్రణాళిక

10. మిశ్రమ ప్రణాళిక - ప్రభుత్వ రంగము మరియు ప్రయివేటు రంగాలు ఆర్థిక కార్యకలాపాల్లో భాగస్వామ్యం కలిగి ఉండేలా రూపొందించిన ప్రణాళిక

## 11.10 నమూనా సమీక్ష ప్రశ్నలు :

1. ప్రణాళిక రకాలను వివరించి ప్రణాళిక ఆవశ్యకతను మరియు ఆవవ్యకతకు దారి తీసిన పరిస్థితులను వ్రాయుము.
2. ప్రణాళికల లక్షణాలు మరియు వాటి లక్ష్యాలను క్లుప్తంగా వివరించుము.
3. పెట్టుబడిదారి ప్రణాళిక కన్నా సామ్యవాద ప్రణాళిక ఉత్తమమైనది - చర్చించుము.
4. మిశ్రమ ఆర్థిక ప్రణాళిక అనగానేమి, వివరిస్తూ దాని స్వభావాన్ని వ్రాయుము.

## 11.11. చదువదగిన గ్రంథాలు :


1. M.D. Dickinson : The Economics of Socialism
2. Oscar Lange : "Economic Development, Plannignnd International Co-operation" G.M. Meir (ed), Leading issues in Economic Development.
3. W.A. Lewis : The Principles of Planning.
4. E.F.M. Durbin : Problems of Economic Planning
5. V.G. Mankar : Economic Policy and Planning.


డా॥ బి. శంకరరావు

పాఠము - 12

# ప్రణాళిక మరియు ప్రభుత్వ రంగ సంస్థల పాత్ర

# (PLANNING AND ROLE OF PUBLIC SECTOR)

## 12.0 లక్ష్యం :

I. ఈ పాఠ్యభాగం చదివిన తరువాత మీరు ఈ క్రింది విషయాలు తెలుసుకోగలరు.

- ఆర్థిక ప్రణాళిక
- భారత ప్రణాళికా వ్యవస్థ - ప్రభుత్వ రంగ సంస్థల పాత్ర
- పబ్లిక్ రంగ సంస్థలు - సోవియట్ యూనియన్ మరియు భారత్
- భారత్‌లో పబ్లిక్ రంగ సంస్థల భవిష్యత్

II. విషయసూచిక :


**12.1** ఉపోద్ఘాతము

**12.2.** ఆర్థిక ప్రణాళిక

**12.2.1** ప్రణాళిక అంటే ఏమిటి?

**12.2.2** అల్పాభివృద్ధి దేశాలలో ప్రణాళికావశ్యకత

**12.2.3** ప్రణాళిక స్వరూప స్వభావాలు

**12.2.4** మార్కెట్టు ఆర్థిక వ్యవస్థ

**12.2.5** అధికారిక ప్రణాళిక

**12.2.6** మార్కెట్టు వ్యవస్థ ద్వారా ప్రణాళిక

**12.2.7** సోవియట్ రష్యాలో ప్రణాళికాపద్ధతి

**12.2.8** భారత దేశ ప్రణాళికా వ్యవస్థ.

**12.3** భారత ప్రణాళికావ్యవస్థ - ప్రభుత్వరంగ సంస్థల పాత్ర

**12.3.1** భారతదేశంలో సామ్యవాద ధోరణులు .

**12.3.2** 1991 పారిశ్రామిక విధాన తీర్మానం

**12.3.3** భారతదేశ పబ్లిక్ రంగ సంస్థల లక్ష్యాలు

**12.3.4** భారతదేశంలో పబ్లిక్ రంగ స్థాపన

**12.3.5** భారతదేశంలో పబ్లిక్ రంగ సంస్థ పాత్ర

12.3.5.1 స్థూల దేశీయోత్పత్తిలో పబ్లిక్ రంగ సంస్థల వాటా
12.3.5.2 మూలధన సంచయంలో పబ్లిక్ రంగ సంస్థలవాటా
12.3.5.3 ఉపాధి కల్పనలో పబ్లిక్ రంగ సంస్థల పాత్ర
12.3.5.4. పబ్లిక్ రంగ సంస్థలలో వస్తూత్పత్తి
12.3.5.5 పబ్లిక్ రంగ సంస్థలలో పెట్టుబడి
12.3.5.6 పబ్లిక్ రంగ సంస్థలలో అమ్మకాలు
12.3.5.7 పబ్లిక్ రంగ పాత్ర ఇతర విషయాలు
12.3.5.8 పబ్లిక్ రంగ సంస్థల పనితీరు.
12.4 పబ్లిక్ సంస్థలు - సోవియట్ యూనియన్ మరియు భారతదేశం - ఒక పోలిక.
12.5 భారత్‌లో పబ్లిక్ రంగ సంస్థల భవిష్యత్.
12.6 సారాంశము
12.7 ముఖ్య పదాలు
12.8 నమూన ప్రశ్నలు
12.9 చదువదగిన గ్రంథాలు

## 12.1 ఉపోద్ఘాతం

ప్రణాళికా పథకం రచన ద్వారా అభివృద్ధిని సాధించడం ఒక ఎత్తు అయితే ఆ సాధనలో పబ్లిక్‌రంగ సంస్థల పాత్ర మరొక ఎత్తు. సోవియట్ యూనియన్ ఆనాడు సాధించిన ప్రణాళికా ఘన విజయాన్ని ఉత్ప్రేరణగా ప్రపంచ దేశాలలో అంటే అభివృద్ధి చెందిన ముఖ్యంగా చెందుతున్న దేశాలలో ప్రణాళికా బద్ధ ఆర్థిక ప్రగతికి శ్రీకారం చుట్టడం జరిగింది. ఈ ఆలోచనలో భాగంగానే భారత్‌లో 1951 లో పంచవర్ష , ప్రణాళికల ద్వారా వేగవంతమైన ఆర్థికాభివృద్ధి మరియు ధరల స్థిరీకరణ మరియు సామాజిక న్యాయాన్ని పెంపొందించే ప్రయత్నం జరిగింది. దీనికొరకై భారత ప్రభుత్వం ప్రజాస్వామిక కేంద్రీకృత ప్రణాళికా వ్యవస్థను మిశ్రమ ఆర్థిక వ్యవస్థలో భాగంగా రూపొందించింది. ఆ విధంగా పబ్లిక్ రంగ సంస్థలకి పెద్దపీట వేసి ప్రైవేటురంగాన్ని ముందుకు నడిపించి దేశీయవసరాలు తీర్చే సాధనంగా తయారుచేయ నిర్ణయం జరిగింది. అంటే మార్కెట్టు వ్యవస్థను అభివృద్ధి లక్ష్యాలకనుగుణంగా నియంత్రించడం జరుగుతుంది. దీనినే ప్రోత్సాహిక ప్రణాళిక **(Planning by Inducement)** అని అనవచ్చు. ఈ విధానాన్ని 1948, 1956, 1977 మరియు 1980 విధాన తీర్మానాలలో చెప్పడం జరిగింది. ఈ ఆశయసిద్ధిలో పబ్లిక్ రంగంమీద అధిక భారం మోపబడింది. దీంతో ఎన్నో రంగాలలో పబ్లిక్ రంగ సంస్థలు నెలకొల్పడం జరిగింది. ప్రజాధనం ఎంతో అధికంగా ఆ దిశగా వెచ్చించడం జరిగింది. 1991 పారిశ్రామిక విధానంలో ఈ ఆలోచనకు పూర్తి విరుద్ధమైన ధోరణి బయల్దేరింది. దీనికారణంగా ముఖ్యంగా సరళీకృత ఆర్థిక విధానాల కారణంగా పబ్లిక్ రంగ సంస్థల ప్రాధాన్యత సన్నగిల్లింది. మార్కెట్టు వ్యవస్థవైపు మరల ప్రపంచ దృష్టి మళ్ళింది. దీంతో ప్రైవేటీకరణకు నాంది పలికింది. ప్రణాళికావ్యవస్థ పరిస్థితి ప్రశ్నార్థకంగా మారింది. ప్రపంచంలో అన్ని దేశాలలో ఇదే పరిస్థితి చూడగలము. ఈ విషయాలన్నింటిని ఈ పాఠ్యాంశంలో తెలుసుకుందాము. ముందుగా ప్రణాళికా రచన గురించి తెలుసుకుని ముఖ్యంగా సోవియట్ ప్రణాళికా పద్ధతిగురించి తెలుసుకుని భారత్‌లో ప్రణాళికావ్యవస్థ ఎట్లుందో గ్రహించి భారత్‌లో పబ్లిక్ రంగ సంస్థల పాత్ర ఎట్లా వుందో చర్చిద్దాము. చివరగా పబ్లిక్ రంగ సంస్థల భవిష్యత్ ఏమిటి అన్న విషయాన్ని తెలుసు కొనే ప్రయత్నం చేద్దాం.

## 12.2 ఆర్థిక ప్రణాళిక (Economic Planning) :

ఆర్థిక సౌభాగ్యత **(Economic Prosperity)** అనేది అధికంగా ఆశించే ఒకానొక సామాజిక బాధ్యత **(Social Responsibility)**. ఈ సౌభాగ్య స్థితిని సాధించడానికై ప్రతీదేశం ఒక అభివృద్ధి విధానాన్ని రూపొందిస్తుంగి. అభివృద్ధి చెందిన పశ్చిమ దేశాల్లో, ఆర్థికవృద్ధి విధానం అంతా వ్యక్తుల ఉద్యమిత్వ నిర్ణయాల మీద జరిగింది. ప్రభుత్వాలకు పరిమితమైన పాత్ర యివ్వబడింది. ఈ ఆర్థిక నిర్ణయాలలో అయితే కాలానుగతంగా ప్రపంచదేశాల ప్రభుత్వాలు శ్రేయోరాజ్య స్థాపనకై శ్రమించడం ప్రారంభించాయి. ముఖ్యంగా అల్పాభివృద్ధి దేశాలలో రష్యా దేశ **(USSR)** పారిశ్రామికీకరణ పరంగా, అభివృద్ధిని సాధించడానికి, ఒక ఆశాకిరణం కనపడింది. దీంతో ఈ దేశాలు విపరీతమైన ఆకర్షణకు గురై ముఖ్యంగా చైనా, ఇండియా, ఈజిప్టు, మొదలైన దేశాలు వారియొక్క ఆర్థికాభివృద్ధి విధానాన్ని రూపొందించడం జరిగింది. రెండవ ప్రపంచ యుద్ధానికి ముందర సోవియట్ యూనియన్ తన సొంత వనరులతో పారిశ్రామికీకరణను సాధించింది. విదేశీ మూలధన అవసరం ఆనాడు **USSR** కి కలుగలేదు. అంతే కాకుండా, ఆనాడు అంటే "మహా ఆర్థికమాంద్య" **(Great Depression)** పరిస్థితులలో రష్యా సంపూర్ణ ఉద్యోగితను సాధించింది. అదేకాలంలో పశ్చిమ అభివృద్ధి చెందిన దేశాలు నిరుద్యోగితో అతలాకుతలం అయ్యేయి. సోవియట్ యూనియన్‌లో విద్య మరియు ఆరోగ్యం వేగవంతమైన పురోగతికూడా సాధించబడింది. యింకనూ, రష్యాలో పశ్చిమ దేశాల్తో పోలిస్తే ఆదాయ, సంపద వ్యత్యాసాలు బాగా తక్కువగా వున్నాయి. ఈ కారణాలవల్ల ముఖ్యంగా ఆనాటి అల్పాభివృద్ధి దేశాలు సోవియట్ యూనియన్ మరియు దాని ప్రణాళికాబద్ధ ఆర్థిక ప్రగతి **(GOSPLAN)** ని అనుకరించడం ప్రారంభమైంది. ఈ అనుకరణ భారత్‌లో 1951 లో పంచవర్షప్రణాళికా పథకరచన రూపంలో ప్రణాళికా శకం ఆరంభమైంది. అయితే ఈ దేశాలు అనగా అల్పాభివృద్ధి దేశాలు సోవియట్ రష్యా అనుభవించిన కష్టకాలం గురించి అంటే 1932-33 నాటి తీవ్ర క్షామ పరిస్థితుల గురించి, నిర్బంధ సామూహికీకరణ **(Forced Collectivisation)** మరియు గులగ్ **(GULAG)** గురించి పట్టించు కోలేదు **[EPW, May 29, 2004 p. 2287]** 1947-91 కాలంలో సోవియట్ రష్యా యొక్క ప్రభావం అల్పాభివృద్ధి దేశాలలోనే కాకుండా, అమెరికా లాంటి అభివృద్ధి చెందిన దేశాలలో కూడా కనబడింది.

సోవియట్ యూనియన్ ప్రణాళికాబద్ధ ఆర్థిక ప్రగతిలో అతి కొద్ది సం॥లలోనే అమెరికా సరసన ధీటుగా నిలబడి ఒక బలమైన దేశంగా అవతరించింది. ఈ ప్రణాళికను నిరంకుశ కేంద్రీకృత ప్రణాళిక **(Authoritarian Centralised Planning)** గా చెప్పవచ్చు. సోవియట్ రష్యా ప్రభుత్వం తన యొక్క ఆర్థిక వ్యవస్థలో అత్యంత కీలకమైన క్రియాశీల పాత్రను పోషించి ఆర్థిక వ్యవస్థ యొక్క దిశను నిర్ణయించింది. భారతదేశం 1951 లో ప్రజాస్వామ్య కేంద్రీకృత ప్రణాళిక **(Democratic Centralised Planning)** ను మిశ్రమ ఆర్థిక వ్యవస్థను ఆధారంగా చేసుకుని పంచవర్ష ప్రణాళికలను అమలుచేసింది. వీటితో ఆర్థికాభివృద్ధిని వేగవంతం చేయ ప్రయత్నం జరిగింది. అయితే రష్యా సాధించిన విజయాన్ని మనదేశం సాధించలేకపోయింది. దీనికి అనేక కారణాలున్నప్పటికి ముఖ్యంగా మన ప్రణాళికా లక్ష్యాలు ద్రవ్య యూనిట్లలో నిర్ణయించబడితే సోవియట్ యూనియన్ ప్రణాళికలలో లక్ష్యాలు భౌతిక యూనిట్లలో నిర్ణయించబడ్డాయి. ప్రజాస్వామ్య వ్యవస్థలో నిరంకుశ నిర్ణయాలకు తావులేదు. భారతదేశంతోపాటుగా ఎన్నో అభివృద్ధి చెందుతున్న దేశాలు ప్రణాళికలననుసరించి ఆర్థికాభివృద్ధికి శ్రీకారం చుట్టాయి.

### 12.2.1 ప్రణాళిక అంటే ఏమిటి?

ఆధునిక కాలంలో ఆర్థిక ప్రణాళిక **(Economic Plannig)** అనేది ఆర్థికపరమైన సమస్యలను అధిగమించడానికి ఉపయోగపడే ఒక గొప్ప సాధనం. ఏ ఆర్థిక వ్యవస్థలోనైన ఎదురయ్యే ప్రధాన సమస్య కొరతగా వున్న వనరులను పోటీ

పడుతున్న అవసరాల పరంగా కేటాయించి తద్వారా ఎర్పడిన ప్రయోజనాన్ని అభిలషణీయ స్థాయి దగ్గర నిర్వహించడం. ప్రణాళిక అంటే కొరతగా వున్న వనరులను వాటి ఉపయోగిత ద్వారా వచ్చే ప్రయోజనాన్ని అభిలషణీయ స్థాయిలో ఉండేలాగున ఒక క్రమ పద్ధతిలో ముందుగా నిర్ణయించుకున్న లక్ష్యాల కనుగుణంగా ఉపయోగించడం ద్వారా ఆర్థికాభివృద్ధిని వేగవంతం చేయ వీలయ్యే సాధనం. యిట్లా వనరుల వినియోగం అత్యంత జాగరూకతతో సహేతుకంగా **(rational)** జరుగుతుంది. ఇక్కడ ప్రణాళికను గురించి రాబిన్స్ **(Robbins)** ఏమన్నాడంటే "ప్రణాళికా రచన చేయడమంటే ఒక లక్ష్యాన్ని అనుసరించి క్రియాశీల విధానాన్ని పాటించడం, ఎన్నిక చేసుకోడం, మరియు ఎన్నిక **(choice)** అనేది ఆర్థిక ప్రక్రియ యొక్క సారం" అని అన్నాడు. ఈ ప్రణాళికారచనలో ఆర్థిక వనరులపై నియంత్రణ **(control)** ని ప్రభుత్వం **(State)** చేత అమలు చేయబడుతుంది. యిటువంటి నియంత్రణ వ్యక్తులు, వ్యాపార సంస్థలు కూడా అమలు జేస్తాయి. ఈ నియంత్రణ ద్వారా ప్రభుత్వం **(State)** ముందుగా నిర్ణయించుకున్న లక్ష్యాల ననుసరించి వనరులను దుర్వినియోగం చేయకుండా సహేతుకంగా వాడడం జరుగుతుంది. అయితే ఈ ఆర్థిక ప్రణాళిక సామాజిక నిబద్ధత **(Social order)** లో రూపొందించబడుతుంది. అంటే కేంద్రీకృతంగా ప్రణాళిక వుంటుంది. అంటే ప్రణాళికను రూపొందించడం అనేది దేశంపరంగా కేంద్రప్రభుత్వ పని. ఈ అర్థంలోనే సమకాలీన చర్చ ప్రణాళిక పరంగా జరుగుతోంది.

ఈ ఆర్థిక ప్రణాళిక లక్షణాలు ఏమిటంటే (i) ఆర్థిక వనరుల సహేతుకమైన ఉపయోగత, (ii) ముందుగా నిర్ణయించబడిన మరియు పూర్తిగా అర్థవంతమైన ఉద్దేశ్యాలు (iii) తగిన కాలపరిమితిలోపల ఈ ఉద్దేశ్యాలను సాధించడం మరియు (iv) ప్రభుత్వం వనరుల ఉపయోగితపై నియంత్రణలు అమలు చేయడం. ఆర్థిక ప్రణాళికలో వనరుల ఉపయోగం పరంగా ఎన్నిక మరియు ప్రాధాన్యతా నిర్ణయం ప్రభుత్వం **(State)** ఆలోచనాపూర్వకముగా మార్కెట్టు వ్యవస్థను తన ఉద్దేశ్యాల కనుగుణంగా మార్పు చేయడం ద్వారా చేస్తుంది. అంతే తప్ప మార్కెట్టుని తనకుతానుగా వుండే విధంగా వదిలివేయదు **(Barbara Wootton, Plan or No Plan, pp. 47-49)**. ప్రధాన ఆర్థిక నిర్ణయాలైన "ఏ వస్తువు తయారు చెయ్యాలి ఎలా తయారు చెయ్యాలి, ఎంత పరిమాణంలో తయారు చెయ్యాలి, ఎప్పుడు మరియు ఎక్కడ తయారు చెయ్యాలి, వస్తూత్పత్తిని ఉత్పత్తి కారకాల మధ్యన ఎట్లా పంపిణీ చేయ్యాలి" అనేవాటిని ప్రభుత్వమే ఆర్థిక వ్యవస్థని అంచనా వేయటం ద్వారా నిర్ణయాలు చేస్తుంది. **(Barbara Wootton, Freedom Under Planning, pp. 13-15)** అంతేకాకుండా, ఆర్థిక ప్రణాళికలో సాధించేటటువంటి ఒక ప్రత్యేక లక్ష్యం **(Specific End)** వుంటుంది. వీటినే ఉద్దేశ్యాలు **(objectives)** అని అంటారు. అంటే సాధించేటటువంటి టార్గెట్లు ఉంటాయన్నమాట. మార్కెట్టు వ్యవస్థ అంటే పోటీ ఆర్థిక వ్యవస్థలో వస్తూత్పత్తి అనేది గిరాకిని బట్టి నిర్ణయించబడుతుందేకాని ఉద్దేశ్యపూర్వకముగా ఏ వనరులను ఉపయోగించడం జరగదు. అదే ప్రణాళికా ఆర్థిక వ్యవస్థలో **(Planned Economy)** ఆలోచనా పూర్వకముగా వనరులను ముందుగా నిర్ణయించిన లక్ష్యసాధనకై ఉపయోగించడం జరుగుతుంది. యిటువంటి ఆర్థిక ప్రణాళికను తయారుచేసి అమలు జరిపేది ప్రభుత్వమే. ఈ ప్రణాళిక దేశం మొత్తానికి వర్తిస్తుంది. అందుచేత, ఈ ప్రణాళికను జాతీయ ఆర్థిక ప్రణాళిక అని అంటారు. ఈ జాతీయ ప్రణాళిక ఒక స్థిరమైన కాలపరిమితి లోపల ముగుస్తుంది. ఉదా॥ కి భారత్‌లో ప్రణాళికా కాలం 5 సం॥లు. అందుచేత దీనిని పంచవర్ష ప్రణాళిక అని అన్నారు. ముందుగా నిర్ణయించిన లక్ష్యాలను ఈ 5 సం॥ల లోపల సాధించవలసి వుంటుంది. అయితే అనుకున్న లక్ష్యాన్ని పూర్తిగా ఈ 5 సం॥ల కాలంలో సాధించడం జరగదు. లక్ష్య సాధన దశల వారీగా జరుగుతుంది. ఊదా॥ సంపూర్ణ ఉద్యోగిత ఏదో ఒక 5 సం॥లలో సాధించబడే విషయంకాదు. ఇది 4 లేగ 5 పంచవర్ష ప్రణాళికల తర్వాత సాధించబడవచ్చు. అందుచేత 5 సం॥ల కాలంలో ఒక లక్ష్యాన్ని ఎంతవరకు సాధించగలమో అంచనా వేసి దానినే లక్ష్యంగా పెట్టుకోవడం జరుగుతుంది.

మూతపడిపోతుంది. అయితే కేంద్రీకృత ప్రణాళిక వ్యవస్థలలో ప్రణాళికకు ఏ ఆటంకం జరగకుండా స్వేచ్ఛగా జరగడానికి కారణం బ్లాక్ మార్కెట్లుండటమే.

ఎప్పుడైన ఈ అధికారిక ప్రణాళికలో ఉన్న సమస్యలను అధిగమించే ప్రయత్నం చేయడంవల్ల వనరుల పరంగా ప్రణాళిక ఎంతో ఖర్చుతో కూడుకున్నట్టిదైపోతుంది. అంటే ప్రణాళికా ఖర్చు పెరుగుతుంది. ఎందుకంటే ఒక వస్తువు తయారు చేద్దామంటే ఎన్నో ఇతర వస్తువులు తయారు చేసే పరిస్థితి ఉత్పన్నమయ్యే ప్రమాదం వున్నపుడు ఖర్చు పెరిగిపోతుంది. అంతేకాకుండా విజ్ఞానం లేకుండా ప్రణాళికను తయారు చేయడం కష్టం. దీనికి ఎంతోమంది ఆర్థిక శాస్త్రవేత్తలు కావాలి. సోవియట్ యూనియన్ ప్రణాళికా నిమిత్తం 8 లక్షల ఆర్థిక శాస్త్రవేత్తలను నియమించింది. అయితే ధరల వ్యవస్థ **(Price Mechanism)** అయితే అంటే మార్కెట్టు వ్యవస్థ అయినట్లైతే ఈ 8 లక్షల ఆర్థిక శాస్త్రవేత్తల అవసరం లేకుండానే ప్రణాళిక చేసిన పని అంతటిని సువాయాసంగా చేసుకుపోతుంది. ఈ ఆర్థిక శాస్త్రవేత్తలందరు కూడా దేశంలో ఇతరపనులు చేయడానికి ఉపయోగపడతారు.

ఈ విధమైన పరిస్థితుల కారణంగా అధికారిక ప్రణాళిక ద్వారా ప్రజాస్వామ్య నియంత్రణ **(Democratic Control)** పెరగడం అటుంచి తగ్గిపోతుంది. ప్రణాళికను అధికారులు తయారు చేస్తారు. ఈ తయారిమీద పార్లమెంటుకిగాని, మంత్రులకుగాని అవగాహన వుండదు. అయితే అవినీతి, లంచగొండితనానికి దారితీస్తుంది. ప్రణాళిక ఎంతకేంద్రీకృతం అయితే అంత పట్టుని ప్రభుత్వం ఆర్థిక వ్యవస్థపై కోల్పోతుంది. ప్రభుత్వం ఏదో కొన్నిపనులు చేస్తున్నట్లైతే, వాటి మీద ఒక కన్ను వేయచ్చు. మరి ప్రభుత్వమే అన్నీ చేస్తే ప్రభుత్వం తనమీద తనే ఒక కన్ను వేయలేదు.

గడిచిన పేజీల్లో చెప్పినట్లుగా లెఫ్ట్ ప్రణాళికలను ఎక్కువగా యిష్టపడింది. అయితే, అధికారిక ప్రణాళికకి **(Planning by Direction)** వ్యతిరేకంగాను మరియు మార్కెట్టు ఆర్థిక వ్యవస్థకి అనుకూలంగాను అతి ప్రధానమైన కమ్యూనిస్టు అయిన లియాన్ ట్రాట్స్కి **(Leon Trotsky)** సలహాచెప్పడం జరిగింది. ఎందుకంటే సోవియట్ రష్యాలో యుద్ధ కమ్యూనిజం **(War Communism)** సమయంలో మితిమీరిన అధికారిక ప్రణాళిక వైఫల్యం చెందడమే.

## 12.2.6 మార్కెట్టు వ్యవస్థ ద్వారా ప్రణాళిక

పైన అంటే గడిచిన పేజిల్లో అధికారిక నియంత్రణ ద్వారా ప్రణాళిక ఎట్లావుంటుందో చెప్పడం జరిగింది. ఈ అధికారిక నియంత్రణ ఎట్లా విఫలం అయ్యిందో కూడా వివరించడం జరిగింది. అధికారిక వైఫల్యం చెందింది అంటే మార్కెట్లును స్వేచ్ఛగా అవసరమైన చోట్ల వదలిపెట్టినట్లైతే అభివృద్ధిని సాధించవీలుంది. అంటే ఒక పారిశ్రామిక సంస్థ యొక్క యాజమాన్య దారుని, పబ్లిక్ రంగంలోనైన లేక ప్రైవేటు రంగంలోనైన మార్కెట్టు పరిస్థితులకనుగుణంగ అతను పరిశ్రమని సరిదిద్దుకునే స్వేచ్ఛ యివ్వాలి. అలా అయితేనే పరిశ్రమ అభివృద్ధి చెందుతుంది. అంటే యాజమాన్యదారునికి వస్తుతయారి విషయంలోనూ మరియు చవుకగా దొరికే పరిశ్రమకు అవసరమైయ్యే వనరుల విషయంలో స్వేచ్ఛ వుండాలి. దీని అర్థం ఈ యజ్యమాన్యదారుడు ప్రభుత్వ నియంత్రణకి అతీతుడు కాదనికాదు. అంటే ప్రభుత్వ నియంత్రణ వుంటేనే అవసరమైనచోట్ల, పరిశ్రమకు మార్కెట్టు పరంగా స్వేచ్ఛ యివ్వబడుతుంది. సరిగ్గా చెప్పాలంటే పరిశ్రమదారుడు మార్కెట్టుకి సేవకుడు. ఎందుకంటే ఇతడు చేసే పనులన్నింటిని మార్కెట్ట్ నియంత్రిస్తుంది కాబట్టి యిటువంటి పరిస్థితిలో కూడా ప్రణాళికకి తగిన పాత్ర వుంటుంది. ప్రభుత్వం ప్రణాళిక ద్వారా మార్కెట్టుని నియంత్రిస్తుంది. మార్కెట్టు పరిశ్రమదారుని నియంత్రిస్తుంది. ప్రభుత్వం ఎంతమేర ప్రణాళిక అవసరం అని అనుకుంటుందో అంతమేర ప్రణాళికను వర్తింపజేస్తుంది. అయితే యిది అధికారిక నియంత్రణ **(Planning by Direction)** ద్వారా కాకుండా మార్కెట్టులో సర్దుబాట్ల ద్వారా ప్రభుత్వం ప్రణాళికను చేపడుతుంది. ఉదా॥ కి ప్రభుత్వం పేదలు ఎక్కువగా వినియోగించే

వస్తువులను పరిశ్రమలు ఎక్కువగా తయారు చెయ్యాలని మరియు ధనికులు వినియోగించే వస్తువులను తక్కువగా తయారు చేయాలని నిర్ణయిస్తే, ప్రభుత్వానికి అత్యంత క్లిష్టతరమైన కేటాయింపులు **(Allocations)** మరియు నియంత్రణల **(Controls)** తో పనిలేదు. సూక్ష్మంగా, ప్రభుత్వం పేదలపై పన్ను బారం తగ్గించి మరియు ధనికులపై పన్నుభారం పెంచడం ద్వారానూ, లేదా పేదలు వినియోగించే వస్తువులపై సబ్సిడీలను పెంచి మరియు ధనికులు వినియోగించే వస్తువులపై అధికంగా పన్ను విధించడం ద్వారా ప్రభుత్వం తాను ఆశించిన లక్ష్యాని సాధించే వీలుంది. అలాగే ప్రభుత్వం గోధుమ ఉత్పత్తిని పెంచదలచుకుంటే గోధుమ గిట్టుబాటు ధరని పెంచడంకాని లేదా దానిపై సబ్సిడీని పెంచడంగాని చేస్తే సరిపోతుంది. ఈ రకంగా ప్రభుత్వం ప్రణాళికా బద్ధంగా అనుకున్న లక్ష్యసాధనకై ఎన్నోమార్గాలను అన్వేషిస్తుంది. సిద్ధాంత పరంగా ప్రణాళిక లెజేపెయిర్‌ని వ్యతిరేకించినా, ప్రణాళికా డిమాండ్ ద్వారా నియంత్రించబడేటటువంటి మార్కెట్టు ఆర్థిక వ్యవస్థని వ్యతిరేకించినట్టు కాదు. అయితే ప్రణాళిక డిమాండ్‌ని పవిత్రమైనదిగా మాత్రమే భావించదు. ప్రణాళిక అటువంటి డిమాండ్‌ని ప్రభుత్వం తన లక్ష్యసాధనకు పనికి వచ్చేటట్లుగా నియంత్రించడం జరుగుతుంది. ఈ రకంగా ప్రభుత్వం అత్యంత కష్టసాధ్యమైన ప్రణాళిక ద్వారా కాకుండా తేలిక పద్ధతులను అవలంభించి లెజెఫెయిర్ ఎంత సులభంగా పనిచేస్తుందో అంతే సులభంగా పనిచేసే ప్రణాళికా విధానాన్ని ప్రభుత్వం అనుసరించడం ద్వారా ఎంతో ఉన్నతమైన ఫలితాలను సాధించే వీలుంది. దీనినే ప్రోత్సాహిక ప్రణాళిక **(Planning by Inducement)** అని అంటారు. ఈ ప్రోత్సాహిక ప్రణాళికను అవలంభించడానికి ముఖ్య కారణం వనరులలో గమనశీలత లోపం. ఈ ప్రణాళికలో మార్కెట్టు డిమాండ్‌కి సరిపడేవిధంగా సప్లైని పెంచడమే. ప్రభుత్వం పాలవినియోగాన్ని పెంచాలని అనుకున్నట్లైతే, ప్రభుత్వం ఎన్నుకొన్న విధానం పాఠశాలల్లో పాలని ఉచితంగా పంపిణీ చేయడం. దీంతో పాలకి డిమాండ్ పెరుగుతుంది. దాంతో పాల ధర పెరుగుతుంది. పాలధర పెరగడంతోపాటే వనరులు గమనశీలత ప్రారంభమవుతుంది. కొద్దిగ ధర పెరిగితే పెద్దగా వనరుల ప్రవాహం పాల ఉత్పత్తి పరిశ్రమవైపుకు జరుగుతుంది. అప్పుడుపాల సప్లై డిమాండ్‌కు తగ్గట్టుగా వుంటుంది. ఈ పరిస్థితి తర్వాత ప్రభుత్వం వైపునుంచి ఏ చర్య అవసరముండదు. కాబట్టి, యిక్కడ సమస్యఅల్లా వనరులలో గమనశీలత లోపించడం. యిక్కడ ప్రణాళిక యొక్క ముఖ్య లక్ష్యం వస్తుసప్లైని పెంచి కొరతని తగ్గించడం. ప్రణాళికయొక్క సమర్ధతని ధర నియంత్రణ మరియు రేషనింగ్‌లలో కాకుండా ఎంత వేగంగా కొరతలను **(shortages)** తగ్గింప సాధ్య పడుతుందోననేటటు వంటి విషయంపై ఆధారపడి వుంటుంది. దీంతో ధర నియంత్రణలు **(price controls)** మరియు రేషనింగులు అవసరమే వుండవు. సమకాలీన ప్రణాళికా విధానంలో, కొరతలపై దృష్టి సారించక పోవడం ప్రభుత్వం యొక్క వైఫల్యంగా చెప్పవచ్చు. ప్రభుత్వాలు తక్కువ సప్లై జరుగుతున్న **(shortage)** వస్తువుల విషయంలో ఆ వస్తువులను న్యాయబద్ధంగా ఎట్లా పంపిణీ చెయ్యాలో చూస్తాయి తప్పించి అటువంటి వస్తువుల విషయంలో కొరతని **(shortage)** ఎట్లా పెంచాలో ప్రభుత్వం ఆలోచించకపోవడం ఒక పెద్ద బలహీనతగా చెప్పవచ్చు.

కాబట్టి యిక్కడ వివరించే విషయం ఏంటంటే, మార్కెట్టు ద్వారా ప్రణాళికా వ్యవస్థని నడిపించడం ఒక సరియైన పద్ధతి. అటువంటి వ్యవస్థలో కొరతలు **(shortages)** తాత్కాలికంగా ఏర్పడతాయి. వాటిని రెండు పద్ధతుల ద్వారా ఎత్తివేయవచ్చు. ఒకటి, వస్తుసప్లైలను న్యాయబద్ధంగా పంపిణీ చేయడం, రెండవది, వస్తుసప్లైని పెంచడం.

ప్రభుత్వం వేర్వేరు ప్రణాళికా పద్ధతులను అవలంభించినప్పటికి, అధికారిక ప్రణాళిక **(Planning by Direction)** ప్రోత్సాహిక ప్రణాళిక **(Planning by Inducement)** తో పోలిస్తే హీనమైనది. ప్రభుత్వం **(State)** తన యొక్క లక్ష్యాల ననుసరించి ప్రోత్సాహిక ప్రణాళిక ద్వారా మార్కెట్టు వ్యవస్థలో సర్దుబాటు **(Manipulation)** చేస్తుంది. ఈ సర్దుబాట్లు ధర నియంత్రణ **(Price Control)** ద్వారాను మరియు రేషనింగ్ **(Rationing)** ద్వారాను చేపడుతుంది. ధరనియంత్రణ ప్రత్యేక కొరతలను **(Particular shortages)** అరికట్టడానికి కుపయోగపడుతుంది. ఈ కొరత ఒక అత్యవసర వస్తు విషయంలో వస్తే,

ఆ వస్తువు యొక్క ధరని నియంత్రించడం ద్వారా దాంతో ఆ వస్తువు అందరికి అందుబాటులో వుంటుంది. అదే సాధారణ కొరతని **(General Shortage)** అయితే ప్రభుత్వం ద్రవ్యసప్లైని నియంత్రిచడం ద్వారా అరికడుతుంది. యిది ధర నియంత్రణ **(Price Control)** కాదు. అయితే యిది ద్రవ్య నియంత్రణ **(Disinflation).** ధర నియంత్రణ ద్వారా డిమాండ్ సప్లైని మించి పోయే ప్రమాదం కూడా లేకపోలేదు. ఉదా॥ కి ప్రభుత్వం ఒక వస్తువుధర తగ్గిస్తే, డిమాండు విపరీతంగా పెరిగి సప్లైని దాటిపోతుంది. అటువంటప్పుడు పన్నులు **(Taxation)** విధించడం ద్వారాకాని లేక రేషనింగ్ ద్వారా ఈ పరిస్థితిని మార్పు చేయవచ్చు. అందుచేత ధరనియంత్రణ అనేది చాలా సున్నితమైనది. ఏ మాత్రం అజాగ్రత్తగా ఈ సాధానాన్ని ఉపయోగించినా చెడుఫలితాలను ఎదుర్కొనే పరిస్థితి వస్తుంది. దాంతో ప్రణాళికా లక్ష్యాలు నిర్వీర్యం అయ్యే ప్రమాదం పొంచివుంది. ధర నియంత్రణని ఈ కారణంవలన ఇతర పద్ధతులలో జోడించి, ఉదా॥ కి, రేషనింగ్‌లో కలిపి వాడిన మంచి ఫలితాలు రాబట్టవచ్చు.

ప్రోత్సాహకాలు లేక ప్రేరేపణలు **(Inducements)** పరంగా ఫలితాలు రావాలంటే దీర్ఘకాలం పడుతుంది. అధికారిక ప్రణాళికద్వారా **(Planing by Direction)** ముడిసరుకులను శ్రామిక నియోగిత **(Labour Recruitment)** మూలధన ఉపయోగిత మొదలైన వాటి విషయంలో కొరతలను **(Shortages)** అల్పావశ్యకత పరిశ్రమలను నియంత్రించడం ద్వారా ప్రణాళికా లక్ష్యాలను సాధించవచ్చు. మిగతా విషయాలలో ప్రోత్సాహిక ప్రణాళికను **(Planning by Inducement)** ఉపయోగించే వీలుంది. ఎందుకంటే ముఖ్యంగా శ్రమ పరంగా అసంపూర్ణ పంపిణీ **(Maldistribution of labour)** ని నివారించడానికి వేగంగా ఫలితాన్నిచ్చే అధికారిక ప్రణాళిక ఉపయోగపడుతుంది అని ఆర్థర్ లెవిస్ అన్నాడు. అధికారిక ప్రణాళిక మరియు ప్రోత్సాహిక ప్రణాళిక ఇక్కడే కలుస్తాయని అన్నాడు. అంటే ప్రణాళిక లక్ష్యాలలో కొన్నింటిని వేగంగాను అంటే అధికారిక ప్రణాళిక ద్వారా మరికొన్నంటిని నెమ్మదిగాను అంటే ప్రోత్సాహిక ప్రణాళిక ద్వారా సాధించే వీలున్నదని యిక్కడ చెప్పడం జరిగింది. ప్రణాళికను చేపట్టడానికి ముఖ్యమైన సాధనం బడ్జెట్. బడ్జెట్ ద్వారా ప్రభుత్వం తన ప్రణాళికా లక్ష్యాలన్నింటిని వివరిస్తుంది. అయితే ఈ బడ్జెట్‌ను అధికారిక నియంత్రణకి జతచేసిన మార్కెట్టులో వున్న అసమతౌల్య పరిస్థితిని నియంత్రించవచ్చని ఆర్థర్ లెవిస్ అనడం జరిగింది **[Arthur Lewis, 1970, pp.7-29].**

ప్రోత్సాహిక ప్రణాళిక **(Planning by Direction)** లేదా "సూచన ప్రణాళిక" **(Indicative Planning)** ని ప్రజాస్వామిక ప్రణాళిక **(Democratic Planning)** అని అనవచ్చు. ఎందుకంటే ప్రోత్సాహిక ప్రణాళిక ప్రజాస్వామ్య ప్రణాళిక ప్రజాస్వామ్య దేశాలలో ఎక్కువగా ఉంటుంది. ఎందుకంటే ప్రణాళికా లక్ష్యాలు నిర్ణయించేటప్పుడు "స్వేచ్ఛ" **(Freedom)** ని ప్రాతిపదికగా తీసుకోవడం జరుగుతుంది. యిటువంటి ప్రణాళికలు ఇంగ్లాండు మరియు ఫ్రాన్స్ దేశాలలో మనం గమనించగలం. కేంద్రీకృత ప్రణాళికా యంత్రాంగం లక్ష్యాలను నిర్ణయిస్తే ప్రైవేటు రంగ సంస్థలో మరియు ప్రభుత్వ రంగ సంస్థలకి ఆ ప్రణాళికా లక్ష్యాలకు లోబడి వారియొక్క ఆర్థిక లక్ష్యాలను నిర్ణయించుకోవడం జరుగుతుంది. ఉదా॥ కి కేంద్ర ప్రభుత్వం ధర నిర్ణయిస్తే,ఆ ధర లోపల ఉత్పత్తి ఎంత చేయాలి అనే నిర్ణయాన్ని పరిశ్రమదారులు తీసుకుంటారు. అయితే ఈ ప్రణాళికా వ్యవస్థని కుహనా – పోటీ ఆర్థిక వ్యవస్థగా అభివర్ణించడం జరిగింది.

అధికారిక ప్రణాళిక **(Planning by Direction)** ఒకనాటి సోవియట్ యూనియన్‌లో వాడబడిన ప్రణాళిక ఒకటే. దీనినే కేంద్రీకృత ప్రణాళిక **(Centralised Planning)**, అంటే కేంద్రీకృత ప్రణాళిక సంఘం **(Central Planning Commission)** ద్వారా ఈ అధికారిక ప్రణాళిక నడపబడింది రష్యాలో. దీంట్లో ప్రణాళిక అమలయ్యే పై స్థాయినుండి క్రింది స్థాయివరకు లక్ష్యాలను ప్రణాళిక సంఘమే భౌతిక యూనిట్లలో నిర్ణయించి అవి సాధించేలాగున నిరంకుశాధికారాన్ని చెలాయిస్తుంది. ఈ ప్రణాళికలో అన్ని నిర్ణయాలు పై నుండి క్రిందిస్థాయి సంస్థలపై రుద్దడం జరుగుతుంది. ఎందుకంటే మొత్తం ఆర్థిక వ్యవస్థ

అంతా కూడా ప్రభుత్వం చేతిలో వుంటుంది కాబట్టి. అయితే ఆర్థిక వ్యవస్థలోని అన్ని స్థాయిలలో సంస్థల యొక్క సాధ్యాసాధ్యాలను దృష్టిలో పెట్టుకునే కేంద్రీకృతంగా ప్రణాళిక తయారుచేయబడుతుంది. యిటువంటి వ్యవస్థలో పరిపాలనా పరమైన నియంత్రణలు **(Administrative Controls)** ఎక్కువగా అతి ముఖ్యమైన నిర్ణయాలు చేస్తాయి. ఆర్థిక వనరుల లభ్యత అనేది ద్వితీయ శ్రేణి నిర్ణయాల క్రిందకి వస్తాయి. సోవియట్ యూనియన్‌లో దేశీయ రక్షణ నిమిత్తమై వేగవంతమైన పారిశ్రామికీకరణ అవసరమైంది. అందుకోసమై వనరులను మొత్తంగా ప్రభుత్వమే గుప్పిట్లో పెట్టుకుని కేంద్రీకృత ప్రణాళికను అమలుచేయవలసి వచ్చింది. ఈ వ్యవస్థకి బలంగా **USSR** లో శ్రామికులలో ధార్మికతను **(Morals)** మరియు దేశభక్తిని **(Patriotism)** ఆనాడు పురికొల్పడం జరిగింది. అందుచేత సోవియట్ యూనియన్ ఆనాడు అధికంగా రాజకీయ చైతన్యంతో కూడిన ఆర్థిక వ్యవస్థ.

ప్రోత్సాహిక ప్రణాళిక లేదా వికేంద్రీకృత **(Decentralised)** ప్రణాళిక మిశ్రమ ఆర్థిక వ్యవస్థ గల్గిన భారతదేశ ప్రణాళికగా చెప్పవచ్చు. భారతదేశం మార్కెట్లు వ్యవస్థను గౌరవిస్తూనే అంటే "స్వేచ్ఛ"ని అందిస్తూనే ప్రణాళికా లక్ష్యాలను సాధించే ప్రయత్నం చేస్తోంది. ప్రణాళికా లక్ష్యాల నిర్ణయం భారత ప్రణాళికా సంఘం చేతిలో వుంటుంది. ఈ వ్యవస్థలో వనరుల ప్రాముఖ్యత ఎక్కువగా ఉంటుంది. పరిపాలనా సంబంధ నియంత్రణ ద్వితీయ శ్రేణి నిర్ణయాల క్రిందికి వస్తాయి. ఆస్కార్ లాంగే **(Oscar Lange)** మాటల్లో చెప్పాలంటే " వికేంద్రీకృత ప్రణాళికలో ఆర్థిక వ్యవస్థ ఒక ఆధునిక విమానం లాంటిది. ఆధునిక విమాన పైలట్ తను అనుసరించవలసిన మార్గం దిశగా విమానం యొక్క ఆటోమేటిక్ వ్యవస్థ ద్వారా స్టీరింగ్ వీల్‌ని స్థిరపరచి తను ఏదో పుస్తకం చదువుకునే అవకాశం వుంది. అలా అదేపనిగా బస్సు డ్రైవింగ్ చక్రాన్ని త్రిప్పినట్లుగా అదేపనిగా త్రిప్పవలసిన పని లేదు. అయిననూ పైలట్ తన లక్ష్యాన్ని సాధించగలదు. అదే మాదిరిగా ప్రభుత్వం అనుకున్న లక్ష్యాన్ని సాధించే వీలుంది" అని అన్నాడు. ఆయనే సోవియట్ వ్యవస్థ గురించి యిట్లా అన్నాడు "కేంద్రీకృత ప్రణాళికలో ఆర్థిక వ్యవస్థ ఒక పాత మోడల్ విమానం లాంటిది. ఆ పాత విమానంలో పైలట్ స్టీరింగ్ వీల్ ముందర అదే పనిగా కూర్చుని విమానాన్ని నడిపి గమ్యాన్ని చేరుకుంటాడు. అదే విధంగా కేంద్రీకృత ప్రణాళికా వ్యవస్థ అత్యంత స్వల్ప స్థాయిలలోని నిర్ణయాలను కూడా చేసి ప్రణాళికా లక్ష్యాలను సాధించే ప్రయత్నం చేస్తుంది". వికేంద్రీకరణ ప్రణాళిక వ్యవస్థలో అనుకున్న ఫలితాలు సాధించలేకపోతే ప్రణాళికా పద్ధతులు మార్చి వేరే విధానాల ద్వారా లక్ష్య సాధన చెయ్యాల్సి వుంటుంది. లాంగే మాటల్లో చెప్పాలంటే "ఆధునిక విమానమైననూ గట్టి గాలులు వీస్తే విమానం యొక్క ఆటోమేటిక్ వ్యవస్థ ఆగిపోతుంది. అపుడు పైలట్ స్టీరింగ్ వీల్‌ని చేతపట్టుకుని సరియైన మార్గంవైపు త్రిప్పాలి" అని అన్నాడు.

## 12.2.7 సోవియట్ రష్యాలో ప్రణాళికా పద్ధతి :

సోవియట్ యూనియన్ **USSR** మొదటగా ప్రణాళికా బద్ధ ఆర్థిక ప్రగతికి శ్రీకారం చుట్టింది. ప్రణాళిక యొక్క పుట్టుదల మొదటి పంచవర్ష ప్రణాళిక అయిన 1929-32 తో ఆరంభమైంది. అయితే బోల్షివిక్ విప్లవం **(Bolshevik Revolution)** 1917 లో జరిగినపుడు అతి కొద్దిమంది మాత్రమే ప్రణాళికా పద్ధతి గురించి ఆలోచన చేయడం జరిగింది. 1917 అక్టోబరు విప్లవంతో రష్యాలో పూర్తిస్థాయి సామ్యవాదం **(Socialism)** లేదా కమ్యూనిజం ఏర్పడి కొరతలేని రాజ్యస్థాపన జరిగింది. అంటే ఉత్పత్తి అంతాకూడా ఉపయోగించుకోవడానికే కాని వినిమయానికి కాదని, ఉత్పత్తి అంతా కూడా సామాజికంగా లబ్దిని పొందుతున్న చదువుకున్నవారి కోసం మరియు పరిశ్రమల్లో పాల్గొంటున్న శ్రామికుల కోసం ఉద్దేశించబడింది. ఆనాడు బోల్షివిక్కులు అధికారాన్ని చేజిక్కించుకున్న తరుణంలో దేశంలో "యుద్ధ కమ్యూనిజం" **(War Communism)** వుంది. అంటే సివిల్ సంక్షోభం మరియు సామ్యవాద పరిస్థితులు కలగాపులగంగా ఆ రోజున ఉన్నాయి. వనరులను కేంద్రం కేటాయించడం,

ఆనాటి బ్రిటీష్ ఇండియా ప్రభుత్వం ఎంత "లెజెఫేయిర్" కు కట్టుబడివున్న తనుకూడా ప్రణాళికా విధానం దిశగా కొన్ని అడుగులు ముందుకు వేసింది. 1941 లో పారిశ్రామిక మరియు సాంకేతిక పరిశోధనా బోర్డ్‌నొకదానిని స్థాపించింది. 2 వ ప్రపంచ యుద్ధం తర్వాత పారిశ్రామికాభివృద్ధి గురించి ఈ బోర్డ్ ప్రయత్నంచేస్తుంది. 1944 లో సర్ ఆర్డిషర్ దలాల్ **(Ardeshir Dalal)** ఆధ్వర్యంలో "ప్రణాళిక మరియు అభివృద్ధి డిపార్ట్‌మెంట్ " ప్రారంభించబడింది. ఈ దలాల్ బొంబే ప్రణాళికలో కూడా సభ్యునిగా ఉన్నాడు. ఈ డిపార్ట్‌మెంట్ కేంద్ర ప్రభుత్వానికి పంచవర్ష ప్రణాళికను తయారుచేసింది. అంతేకాకుండా, ఈ డిపార్ట్‌మెంట్ 15 సం॥ల దీర్ఘ కాల ప్రణాళికను **(Perspective Plan)** పంచవర్ష ప్రణాళికలలో అనుసంధానం జరిగేటట్లుగా ఒక ప్రణాళికను ప్రపోజ్ చేసింది. ఈ ప్రణాళిక ముఖ్యోద్దేశం ఆదాయ పంపిణీలో అసమానతలను తొలగించడం, పేదలకి కనీస అవసరాలు కలుగజేయడం, కుటీర పరిశ్రమలను అభివృద్ధి పరచడం, మొదలైనవి. పరిశ్రమలను ప్రాంతాలవారీగా విస్తరింపచేసి ప్రాంతీయ అసమానతలను కూడా తొలగించడం ఈ ప్రణాళిక లక్ష్యంగా ఉంది. ఎక్కడైతే ప్రైవేటు పెట్టుబడి ఆకర్షింపబడుతుందో అక్కడి ప్రభుత్వం "క్రొత్త మరియు అవసరమైన " రంగాలలో ప్రభుత్వ జోక్యం అవసరం అని కూడా అంది. ప్రైవేటు రంగ నియంత్రణ, భారీ పరిశ్రమల స్థాపన, అవస్థాపనా సౌకర్యాల కల్పన, సహకార రంగానికి ప్రోత్సాహం మొదలైనవాటిని ఈ ప్రణాళిక గుర్తించింది. ఏప్రియల్ 23, 1945 న ప్రణాళిక మరియు అభివృద్ధి డిపార్ట్‌మెంట్ " భారతదేశ పారిశ్రామిక విధానాన్ని" వనరులను గరిష్టంగా ఉపయోగించి జాతీయ సంపదని అభివృద్ధి చేయడానికై ప్రవేశపెట్టింది. ఈ విధానం క్రింద 20 భారీ పరిశ్రమలు ప్రభుత్వాధీనంలోకి వచ్చాయి.

అటుతర్వాత, అక్టోబర్ 1947లో ప్రణాళికా సలహా బోర్డ్ **(Advisory Planning Board)** కె.సి. నియోగి అధ్యక్షతన ప్రారంభించబడింది. ఈయన బొంబే ప్లాన్‌లోనూ మరియు ఇతర ప్రణాళికా సంస్థలలోనూ పనిచెయ్యడం జరిగింది. గడిచిన ప్రణాళికలను పునఃపరిశీలంచి జాతీయ ప్రణాళికను తయారుచేసే దిశగా కృషి సల్పవలసినదిగా **INC (Indian National Congress)** మరియు ముస్లింలీగ్ కోరాయి. దేశంలో వున్నట్టి అస్తవ్యస్త పరిస్థితుల కారణంగా ఈ బోర్డ్ సరిగా తన పనిని నిర్వర్తించలేకపోయింది. అయితే డిసెంబర్, 1946 న, ఈ బోర్డ్ జాతీయ ప్రణాళికా సంఘాన్ని **(National Planning Commission)** మరియు కేంద్ర గణాంక కార్యాలయాన్ని **(Central Statistical Office)** ప్రారంభించాలని సూచన చేసింది. ఈ బోర్డ్ రెండు విషయాలను గురించి ముఖ్యంగా మాట్లాడింది. ఒకటి విదేశీ మూలధన పాత్ర గురించిన విధానం. రెండవది, పారిశ్రామిక మరియు విత్త సంస్థల జాతీయీకరణ గురించిన విధానం.

ఈ ప్రణాళికా పరంగా చేసిన ప్రయత్నాలన్నీ దేశంలో ప్రణాళికాబద్ధ ఆర్థిక ప్రగతి పట్ల కోరికను పెంచాయి. ఈ అభిమతం అంతాకూడా కేంద్రీకృత ప్రణాళిక పరంగానే ఉంది. ప్రభుత్వమే క్రియాశీలక పాత్ర నిర్వహించడం ద్వారా ఆర్థిక, సామాజిక అభివృద్ధిని సాధించి ప్రజల జీవన ప్రమాణాస్థాయిని వేగంగా పెంచే వీలుంటుందన్న భావన ఎక్కువగా ఆనాడు వుంది. ఈ కారణం చేతనే స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత జాతీయ ఎజెండాలో అతిముఖ్యమైన స్థానాన్ని పొందింది ఈ ఆర్థిక ప్రణాళికే తప్ప యింకొకటికాదు.

అయితే దేశ విభజన **(Partition)** కారణంగా రాజకీయ అనిశ్చిత స్థితి ఏర్పడినప్పటికి, భారత ప్రభుత్వం కాలయాపన చేయకుండా వెనువెంటనే అంటే ఏప్రియల్ 1948 లో అంటే స్వాతంత్ర్యం వచ్చిన ఒక సంవత్సరమైన గడవకముందే మొదటి పారిశ్రామిక విధాన తీర్మానాన్ని ప్రకటించి ప్రభుత్వ రంగ సంస్థల స్థాపనకి అధిక ప్రాధాన్యతనిచ్చింది. అంతేకాకుండా భారతదేశం 3 వ ప్రపంచ దేశాలకి "ప్రణాళికా సంఘాన్ని" **(Planning Commission)** మార్చి, 1950 న స్థాపించి ప్రణాళికా బద్ధ ఆర్థిక ప్రగతికి మార్గదర్శకం చేసింది. 1951 లో ప్రణాళికా సంఘం ఆధ్వర్యంలో మొదటి వ్యవసాయాభివృద్ధికి పెద్దపీటవేసి

ఆశించిన దానికంటే అధికంగా ఫలితాలు సాధించడం జరిగింది. అంటే మొదటి ప్రణాళిక విజయవంతమైంది. ఈ ప్రణాళికతో భారతదేశంలో ఒక నూతన శకం ఆరంభమైందని అనవచ్చు. యిప్పటికి అంటే 2002 నాటికి 9 ప్రణాళికలు పూర్తి అయ్యాయి. 10 వ ప్రణాళిక (2002-2007) ప్రారంభమైంది. ఈ రోజున స్థూల దేశీయోత్పత్తిలో వృద్ధిరేటు 8.1 శాతం సాధించడం జరిగింది. ఈ రేటు 80 వ దశాబ్దం వరకు 2.8 శాతం మాత్రమే వుండేది. దీనికే "...దూ రేటు" అంటే అతి తక్కువ రేటు అని అర్థం.

ప్రణాళికా సంఘం దీర్ఘకాల ప్రణాళికా లక్ష్యాలను ఈ క్రింది విధంగా చెప్పింది. **(i)** సాధ్యమైనంతవరకు ఉత్పత్తిని గరిష్ఠంచేసి జాతీయాదాయం, తలసరి ఆదాయాలలో అధిక వృద్ధిని సాధించడం, **(ii)** సంపూర్ణ ఉద్యోగితను సాధించడం, **(iii)** ఆదాయ, సంపదలలో అసమానతలను తగ్గించడం, మరియు **(iv)** దోపిడి లేని వ్యవస్థలో సమానతలోను మరియు న్యాయబద్ధతతో కూడుకున్నట్టి ఒక సామ్యవాద సమాజాన్ని స్థాపించడం. యివి భారత ప్రణాళికల లక్ష్యాలైయున్నాయి. నవ భారత నిర్మాత మరియు మన మొదటి ప్రధానమంత్రి అయిన జవహర్‌లాల్ నెహ్రూ సోవియట్ యూనియన్ ప్రణాళికల ద్వారా సాధించిన ఘనవిజయాన్ని దృష్టిలో పెట్టుకుని భారత ప్రణాళికల ద్వారా "ప్రజాస్వామిక సోషలిజాన్ని" **(Democratic Socialism)** స్థాపన జేయాలని ఆకాంక్షించాడు. ప్రజాస్వామిక సామ్యవాదం అంటే ప్రజలందరికి వారి కోర్కెలు తీర్చుకోవటంలో సమాన అవకాశాలు అందజేయటమే. దీని వలన ఒక వర్గం యింకొక వర్గాన్ని దోపిడి చేసే అవకాశమే వుండదు.

అయితే 90 వ దశాబ్దం మొదటి సంవత్సరంలో సరళీకృత ఆర్థిక విధానాలు ప్రపంచ దేశాలతోపాటుగా "భారతదేశం కూడా ప్రవేశపెట్టి" మార్కెట్ ఆర్థిక వ్యవస్థపై మరల మక్కువ చూపడం జరిగి ప్రభుత్వం యొక్క పాత్రని ఆర్థిక ప్రక్రియలో కుదించడం జరిగింది. ప్రభుత్వ సంస్థలని ప్రైవేట్‌పరం చేయనారంభించడం జరిగి దీనికై ప్రత్యేకంగా పెట్టుబడుల ఉపసంహరణ మంత్రిత్వశాఖని కేంద్ర ప్రభుత్వం ఏర్పాటుచేసింది. సోవియట్ యూనియన్ 1993 లో 13 ముక్కలుగా విడిపోయి మార్కెట్లు వ్యవస్థలుగా మారిపోయాయి. దాంతో ప్రణాళికావశ్యకత ప్రశ్నార్థకంగా మారిపోయింది. పబ్లిక్‌రంగ సంస్థల ప్రాధాన్యత తగ్గిపోయింది. ప్రైవేటు సంస్థలకి తిరిగి స్వేచ్ఛను ప్రతిపాదించడం జరిగింది. ప్రపంచ వాణిజ్య సంస్థ ఏర్పాటుతో ఈ స్వేచ్ఛ మరింత పెరిగింది. అయిననూ, అవస్థాపన సౌకర్యాల కల్పనలో భారత్‌లో పబ్లిక్ రంగ సంస్థల పాత్ర యింకనూ అధికంగానే వుందని చెప్పవచ్చు.

భారతదేశం ప్రణాళికల ద్వారా చెప్పుకోదగ్గ విజయాన్ని సాధించలేదు. దీనికి అనేక కారణాలు. ముఖ్యంగా ప్రజాస్వామిక వ్యవస్థలో దేశీయావసరాలు దృష్టిలోవుంచుకుని తీసుకునే నిర్ణయాలను ఖచ్చితంగా అమలు చేయలేని పరిస్థితి. అంతే కాకుండా ప్రణాళికా లక్ష్యాలను ద్రవ్యయూనిట్లో నిర్ణయించడం భారత్‌లో పరిపాటి. ఈ ప్రణాళికా లక్ష్యాలు దేశంమొత్తం మీద నిర్ణయిస్తారే తప్ప వ్యక్తిత్వ పారిశ్రామిక యూనిట్లకి లక్ష్య నిర్ణయం చేయడం మనకు అలవాటు లేదు. దీనికి తోడు పరిపాలనా యంత్రాంగ అసమర్థత మరియు బలహీనత ప్రణాళికా లక్ష్య సాధనకి ప్రతిబంధకంగా మారేయి. అంతేకాకుండా ప్రజల తటస్థవైఖరి ప్రణాళికలు పూర్తి విజయాన్ని సాధించడంలో అడ్డుగా వుంది. అయినప్పటికీ దేశంలో ఎన్నో విజయాలను ప్రణాళికలాధారంగా సాధించామనడంలో సందేహం లేదు.

## 12.3 భారత ప్రణాళిక వ్యవస్థలో మరియు ప్రభుత్వ (పబ్లిక్) రంగ సంస్థల పాత్ర :

ఆర్థిక ప్రణాళిక మరియు సామ్యవాదం అనే జంట లక్ష్యాలను ఏకకాలంలో సాధించడానికి ఉపకరించే సాధనమే ప్రభుత్వ లేక పబ్లిక్ రంగ సంస్థలుగా పేర్కొనవచ్చు. ఆధునిక కాలంలో సమకాలీన ప్రపంచ ప్రభుత్వాలు కనిపెట్టిన ఒక అద్భుత

సాధనం. అభివృద్ధిని వేగిర పరచడానికి ప్రభుత్వాలకు పబ్లిక్‌రంగ సంస్థలో అదునుగా దొరికాయి. ముఖ్యంగా సామ్యవాద ధోరణిలో వున్న దేశాధినేతలకు, ప్రపంచ దేశాలకు ఈ విషయంగా సోవియట్ యూనియన్ మార్గశోధనం చేసిందని గడిచిన పేజీల్లో తెలుసుకున్నాము. ఉత్పత్తి మరియు పంపిణి సాధనాలన్ని ప్రభుత్వం చేతిలోనే వుంటాయి. వ్యక్తి స్వేచ్ఛ పరిమితంగా వుండి యాజమాన్య హక్కులు హరించబడతాయి. అంటే ఆస్థి హక్కు ప్రభుత్వ పరంగా వుండడమే సామ్యవాదమూల సిద్ధాంతం.

ఈ సామ్యవాద సిద్ధాంతం మానవ సంస్కృతి ఎప్పుడు మొదలైందో అప్పటినుంచి ఏదో రూపంలో వుంటూనే ఉంది. మానవుడు సంఘజీవి అందుచేత సంఘం పరంగా కొన్ని కట్టుబాట్లుతో మానవుని జీవనానికి ఆటంకం రాకుండా చూడడం జరిగింది. అంతే కాకుండా ఆస్తిని సంపాదించి వ్యక్తి ఆ ఆస్తిని తన ఉపయోగానికే తప్ప ఇతరులకు అవకాశం లేని పరిస్థితి కూడా వుండేది. దీంతోనే ఆస్తి హక్కు వచ్చి వ్యక్తుల యొక్క స్వేచ్ఛా స్వాతంత్ర్యాలు అధిక ప్రాధాన్యతనొందాయి. ఈ రెండింటి మధ్య అంటే సంఘ జీవనానికి మరియు ఆస్తి హక్కుకి మధ్యన వివాదం కాలానుగుణంగా తల ఎత్తింది. దీంతో ప్రభుత్వ పాత్రకి మరియు ప్రైవేటు వ్యక్తుల పాత్రకి మధ్యన రకరకాల ఆలోచనలు పుట్టాయి. యిక్కడ రాబర్ట్ ఓవెన్ **(Robert Owen)**, సెయింట్ సైమన్ **(St. Saimon)** మరియు సిస్‌మాండీ **(Sismondi)** ప్రైవేటు ఆస్తి హక్కుని వ్యతిరేకించాయి. వీరి ప్రకారం సామాజిక న్యాయాన్ని స్థాపించాలంటే ప్రైవేటు ఆస్థి హక్కుని రూపుమాపి సమాజయాజమాన్య హక్కుని ప్రోత్సహించాలి అని అన్నారు. అయితే కార్ల్‌మార్క్స్ ప్రైవేటు ఆస్తి హక్కుని తీవ్రంగా వ్యతిరేకించాడు. మార్క్స్ ప్రకారం ఈ ఆస్తివల్ల యాజమాన్య వర్గానికి మరియు శ్రామిక వర్గానికి మధ్య వర్గ పోరాటం తలెత్తే అవాకాశం వుంది అని అన్నాడు. ఈ వర్గపోరాట అంతిమ స్థితినే 'పెట్టుబడిదారి వ్యవస్థ క్షీణదశ' అని లేక 'సామాజిక విప్లవ దశ' అని అంటారు. దీనివల్లనే లెనిన్ దేశవనరులు జాతీయీకరణ లేదా సామాజీకీకరణ చేయడం జరిగింది. ఇది 1917లో అనగా "అక్టోబర్ విప్లవం" ద్వారా ప్రైవేటు ఆస్తి హక్కు పూర్తిగా ఎత్తివేయబడి కార్మికులే ప్రభుత్వంగా ఏర్పడి దేశాన్ని అభివృద్ధి పథంలో నడిపించడం జరిగింది. ఈ సామ్యవాద ధోరణి సోవియట్ యూనియన్‌లోనే కాకుండా ఇంగ్లాండులో కూడా సిడ్నివెబ్స్ ఆధ్వర్యంలో వేళ్ళు నాటుకుంది. సిడ్నివెబ్స్ ప్రకారం సమాజం ముందుకి నడవాలంటే ప్రభుత్వమే పరిశ్రమల పరంగా యాజమాన్య హక్కులు కలిగి వుండాలని అనడం జరిగింది. క్లైమెంట్ అట్లి మాటల్లో చెప్పాలంటే "20 వ శతాబ్దంలో ప్రధానంగా చర్చకు వచ్చిన విషయం సామ్యవాదం. ఇది వ్యక్తి ద్వారా కనుగొనబడినట్టిది కాదు. ఇది అంటే సామ్యవాదం ఆర్థిక సామాజిక పరిస్థితుల కారణంగా ఏర్పడినటువంటిదే. పెట్టుబడిదారి వ్యవస్థ యొక్క చెడు లక్షణాల తీవ్రత వేర్వేరు దేశాలలో వేర్వేరుగా వుంటుంది. అయితే దీని మూలకారణం ప్రైవేటు ఆస్తి హక్కు దీనికి దివ్యౌషధం ప్రభుత్వ యాజమాన్యమే" అని అన్నాడు. ఇం/గ్లాండులో సామ్యవాదాన్ని ఫాభియనిజం **(FABIANISM)** గా గుర్తించడం జరిగింది. ఫాభియన్ సామ్యవాదం యొక్క లక్ష్యం సమాజంలోని ప్రజలందరికి వారిచే సృష్టించబడిన విలువ వారికే పూర్తిగా చెందాల్సివుండడం. ఎందుకంటే వస్తువిలువ సృష్టికర్త సమాజమే కాని శ్రామికులు కారు అని ఫాభియన్స్ యొక్క అభిప్రాయం. సంప్రదాయ ఆర్థిక శాస్త్రవేత్తలు మరియు కార్ల్‌మార్క్స్ ప్రకారం వస్తువిలువ ఆ వస్తువు తయారు చెయ్యడానికి అవసరమైన శ్రమ విలువను బట్టి నిర్ణయించబడుతుంది **(Labour Theory of Value)**.

తర్వాత గిల్డు సోషలిజం అని, సిండికలిజం అని రకరకాల పేర్లతో సామ్యవాద సిద్ధాంతాలు ఇంగ్లండు మరియు ఫ్రాన్స్‌లలో బయల్దేరాయి. సిడికలిజం అంటే శ్రామికులే వారి పని పరిస్థితులను నియంత్రించాలని నమ్మే సిద్ధాంతం. ఇది ఫ్రాన్స్‌లో శ్రామిక ఉద్యమ **(Trade Union Movement)** రూపంలో ఉండేది. గిల్డు సోషలిజంలో శ్రామికులు, వినియోగదారులు ఉత్పాదక ఆస్తులపై యాజమాన్య మరియు నియంత్రణ కలిగుండాలని అనుకోడం జరిగింది.

సామ్యవాద సిద్ధాంతాలను అమెరికాలో కూడా ప్రవేశపెట్టబడ్డాయి. అయితే వ్యక్తి స్వేచ్ఛకే అధిక ప్రాధాన్యత ఈయబడింది. అమెరికాలో సామ్యవాద సిద్ధాంతాలు పబ్లిక్ యుటిలిటీస్ విషయంలోనూ మరియు విద్యుచ్ఛక్తి రంగంలోనూ ప్రవేశపెట్టబడ్డాయి. అమెరికా ఆర్థిక వ్యవస్థని కూడా మిశ్రమ ఆర్థిక వ్యవస్థ అని అనడంలో తప్పులేదు.

## 12.3.1 భారతదేశంలో సామ్యవాద ధోరణులు :

భారతదేశంలో స్వాతంత్రోద్యమంలో పాల్గొన్న ఆనాటి దేశనాయకులు సామ్యవాద సిద్ధాంతాలపట్ల బాగా ఆకర్షితులయ్యారు. ఆర్థిక ప్రక్రియలో ప్రభుత్వానికి కీలక పాత్ర ఉండాలనే ఉద్దేశ్యంతో 1931 లో కరాచీ సమావేశంలో భారతజాతీయ కాంగ్రెస్ ప్రభుత్వానికి కీలక పరిశ్రమల విషయంలో నియంత్రణ లేదా యాజమాన్య హక్కు పరంగా ఒక తీర్మానాన్ని ప్రవేశపెట్టింది. అంతేకాకుండా 1938 లో నేతాజి సుభాష్ చంద్రబోస్ అధ్యక్షతన కాంగ్రెస్ ప్రణాళికా సంఘాన్ని నియమించి దానికి జవహర్‌లాల్ నెహ్రూని అధ్యక్షునిగా నియమించడం జరిగింది. ఈ ప్రణాళికగా సంఘం పరిశ్రమలని రక్షణ రంగ పరిశ్రమలని మరియు పబ్లిక్ రంగ యుటిలిటి పరిశ్రమలని విభజించి ఈ పరిశ్రమలు ప్రభుత్వం యొక్క అధీనంలో వుండి నడపబడాలని సూచన చేసింది. అటుతర్వాత స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత భారతదేశ ప్రభుత్వం ఆర్థికాభివృద్ధిని వేగవంతం చేయాలనే లక్ష్యంతో బాటుగా సామాజిక న్యాయాన్ని పెంపొందింపజేయాలని లక్ష్యంగా పెట్టుకుంది. దీని కొరకై ప్రభుత్వానికి పరిశ్రమల స్థాపన విషయంలో కీలక పాత్రనిచ్చి పబ్లిక్ రంగ సంస్థలను స్థాపించి సామాజిక న్యాయానికి పాటుపడ నిశ్చయించింది. భారత రాజ్యాంగంలో సామ్యవాద సిద్ధాంతాలను ప్రజాస్వామ్య వ్యవస్థకనుగుణంగా పొందుపరచటమే కాకుండా అనేక పారిశ్రామిక విధాన తీర్మానాలను ప్రవేశ పెట్టి పబ్లిక్ రంగ సంస్థలకి పెద్దపీట వేసింది భారత ప్రభుత్వం. యిక్కడ భారత రాజ్యాంగం అధికరణం 38 లో ప్రభుత్వ విధానం క్రింద ఆధీకృత సూత్రాలలో ఏం చెప్పిందంటే " ఆర్థిక జీవనం ప్రతిబింబించే అన్ని సంస్థలలోనూ సామాజిక ఆర్థిక, రాజకీయ, న్యాయాన్ని అందించే సామాజిక స్థితిని ప్రభుత్వ **(State)** సాధ్యమైనంత సమర్థవంతంగా అందించి మరియు రక్షించి ప్రజలయొక్క శ్రేయస్సుని పెంపొందించే దిశగా కృషి సల్పవలసి వుంది" అని వివరించింది.

1948 పారిశ్రామిక విధాన తీర్మానంలో ప్రభుత్వం పారిశ్రామికీకరణలో అంటే పరిశ్రమల అభివృద్ధిలో పురోగామిగా ఒక క్రియాశాల పాత్రని పోషించాలని సూచించడం జరిగింది. ఉత్పత్తిలో నిరంతర పెరుగుదల సాధించడమే కాకుండా ఆ ఉత్పత్తి యొక్క సమపంపిణి దిశగా కృషి చెయ్యాలని సూచించింది. ప్రైవేటు రంగ పరిశ్రమలని దేశీయావసరాల పరంగా ప్రోత్సహించి నియంత్రించాలని నిర్ణయించింది. ఈ విధానంలో భాగంగా నవంబర్ 1954 లో ఆనాటి భారత ప్రధాని నెహ్రూ ఏమన్నారంటే "సమాజం మొత్తానికి లాభించే లాగున ఉత్పత్తి సాధనాలను సమాజం యొక్క అధీనంలో వుంచడమే కాకుండా, అంటే "పరిశ్రమల సమాజీకీకరణ" **(Socialisation of Industries)** వాటాని నియంత్రించవలసిన ఆవశ్యకత గురించి వివరించడం జరిగింది. దీనినే భారతదేశంలో "సమసమాజ స్థాపన" **(Socialistic Pattern of Society)** లక్ష్యంగా ఆనాటినుండి పిలువబడుతోంది. ఇది డిసెంబర్ 1954లో పార్లమెంట్‌లో తీర్మానం చేయడం కూడా జరిగింది. దీంతో సామ్యవాదానికి భారతదేశంలో పునాది ఏర్పడిందని చెప్పవచ్చు. ఈ తీర్మానం కేంద్ర ప్రభుత్వం యొక్క 1956 పారిశ్రామిక విధాన తీర్మానంలో ప్రతిఫలించింది. సమసమాజ స్థాపనకు, ఆర్థికాభివృద్ధిని వేగవంతం చేయడానికి, అందునా ప్రణాళికాబద్ధంగా సాధించడానికి కేంద్ర ప్రభుత్వం ఈ 1956 తీర్మానంలో ప్రభుత్వ ఆధీనంలో మూలక **(Basic)** మరియు కీలక **(Core or Strategic)** పరిశ్రమలు, మరియు పబ్లిక్ యుటిలిటీ పరిశ్రమలు పబ్లిక్‌రంగంలో వుండాలని నిర్ణయించడం జరిగింది. మ్గతా రంగాలలో పెట్టుబడి పరంగా ఒక ప్రభుత్వమే తాహతు కలిగివుంది అనే పరిస్థితిలో వుంటే అటువంటి పరిశ్రమలు కూడా పబ్లిక్ రంగ

సంస్థలుగానే వుంటాయి. అని 1956 తీర్మానం పేర్కొంది. ఒక్క మాటలో చెప్పాలంటే భారతదేశ పారిశ్రామికీకరణ దిశను నిర్ణయించే బాధ్యత మరియు సత్తా ఒక్క కేంద్రప్రభుత్వానికే వుందని చెప్పవచ్చు. ఈ ఆలోచనలో భాగంగానే కేంద్ర ప్రభుత్వం రెండవ పంచవర్ష ప్రణాళిక ప్రభుత్వరంగ సంస్థలలో పరిశ్రమల స్థాపనకి అధిక ప్రాధాన్యతనిచ్చినది. ఇదే ధోరణి ఈ ప్రణాళిక తర్వాత కూడా కొనసాగింది. దీంట్లో ముఖ్యమైనది కేంద్ర ప్రభుత్వం భారీగా పెట్టుబడులు చేపట్టి పబ్లిక్ రంగ సంస్థ స్థాపన వెనుక గల లక్ష్యం సామాజిక లాభాన్ని ఆర్జించడమే. అంటే ప్రజలందరి శ్రేయస్సు ముఖ్యంగా సామాన్యుడి శ్రేయస్సుని గరిష్టం చేయడమే. కాబట్టి పరిశ్రమల స్థాపనలో గల ముఖ్య సూచనలు ఏమనగా, "జాతీయాదాయ ఉద్యోగావకాశాలు పెంచి ఆదాయ సంపదల పరంగా వున్న వ్యత్యాసాలను తొలగించి సమసమాజస్థాపన చేయడమే". 1956 తర్వాత 1977 లో జనతా ప్రభుత్వంచే యింకొక పారిశ్రామిక రంగ సంస్థలకు కేంద్ర ప్రభుత్వంచే చేపట్టబడింది. ఈ తీర్మానంలో కూడా ప్రభుత్వ రంగ సంస్థలకు అధిక ప్రాధాన్యతనిస్తూనే ప్రభుత్వ రంగ సంస్థల స్థాపన ద్వారా భారీ పారిశ్రామిక సంస్థలు **(Large Industrial Houses)** ప్రైవేటురంగంలో అభివృద్ధి చెందకుండా అరికట్టవలసిన అవసరం గురించి తీర్మానించడం అయింది. ఆ తర్వాత 1980 లో యింకొక తీర్మానం ప్రవేశపెట్టి పబ్లిక్ రంగ సంస్థల పట్లవున్న విశ్వాసాన్ని మరింతగా చూడటం జరిగింది. అంతే కాకుండా ఈ తీర్మానం 1956 లో ప్రవేశపెట్టిన తీర్మానాన్ని మరొక్కసారి గుర్తుచేసే ప్రయత్నం చేసింది.

పండిట్ జవహర్‌లాల్ నెహ్రూని భారత పబ్లిక్ రంగ సంస్థలకి తండ్రియని అనవచ్చు. ఎందుకంటే నెహ్రూ సోవియట్ రష్యా సాధించిన విజయాలకి ముగ్ధుడై పబ్లిక్‌రంగ సంస్థల అభివృద్ధికి కంకణం కట్టుకున్నాడు. నెహ్రూ సోషలిజాన్ని "సాంకేతిక సామ్యవాదం" **(Scientific Socialism)** అని పిలవవచ్చు. నెహ్రూ యొక్క ఆలోచనా విధానం అంతా 1948 మరియు 1956 పారిశ్రామిక విధానాలలో ప్రతిబింబించింది. అయితే రాజీవ్‌గాంధీ ప్రధాన మంత్రిగా వున్న కాలంనాటికి ఈ పంథాలో మార్పువచ్చి 1984-89 కాలంలో సరళీకృత ఆర్థిక విధానాలకి భారతదేశం స్వాగతించింది. అయినప్పటికి పబ్లిక్‌రంగ సంస్థలని 21 వ శతాబ్దంలో మార్గ నిర్దేశకులుగా నిర్ణయించడం జరిగింది. ప్రైవేట్ రంగ సంస్థలకి స్వేచ్ఛా స్వాతంత్ర్యాలు పెంచడం ఆరంభమయింది. 7 వ ప్రణాళిక (1985-90) ఏమందంటే "యిప్పుడున్న పబ్లిక్ రంగ సంస్థలని స్థిరీకరించి, అభివృద్ధి పరచి, మరియు ఆధునీకరించి ఎంతో అవసరమైన రంగాలలో తప్ప పబ్లిక్ రంగ సంస్థల విస్తరణ జరగకూడదు" అని వ్యాఖ్యానించింది.

### 12.3.2 1991 పారిశ్రామిక విధాన తీర్మానం మరియు పబ్లిక్ రంగ సంస్థలు:

క్రొత్త పారిశ్రామిక విధాన తీర్మానాన్ని జూలై 1991 కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది. పబ్లిక్ రంగ సంస్థల పాత్ర పరంగా స్వాతంత్ర్యం వచ్చిన నాటినుండి ఎటువంటి ఆలోచనా ధోరణి ఏదైతే వుందో ఈ క్రొత్త తీర్మానం ప్రకటించడంతో ఆ విధానానికి అంటే పబ్లిక్ రంగ సంస్థలకున్న అధిక ప్రాధాన్యతకి స్వస్తి పలకడం జరిగింది. నెహ్రూ ఆలోచనలకి చరమగీతం పాడడం జరిగింది. ఈ తీర్మానం పబ్లిక్ రంగ సంస్థల పని తీరుని ముఖ్యంగా భారతదేశ ఆర్థికాభివృద్ధి పరంగా విశ్లేషించి ఆ సంస్థలు ఎదుర్కొంటున్న సమస్యలు అనగా అధిక ఉద్యోగిత, సాంకేతిక ఆధునీకరించకపోవడం, పరిశోధన మరియు అభివృద్ధి **(R & D** విభాగం) పట్ల నిర్లక్ష్య వైఖరి, మానవ వనరుల అభివృద్ధిపట్ల సరియైన పథక రచన లేకపోవడం మరియు పెట్టుబడిపై అత్యల్ప రాబడిరేటు వుండడం మొదలైన వాటిని ప్రస్తావించడం జరిగింది. ఈ సమస్యల వల్ల పబ్లిక్ రంగ సంస్థలు భారతదేశానికి భారంగా పరిణమించాయి. అందుచేత ఈ తీర్మానం ఏమని పేర్కొందంటే భవిష్యత్‌లో పబ్లిక్ రంగాలలో స్థాపించాలని నిర్ణయించింది. ఈ తీర్మానం ప్రైవేటీకరణ దిశగా ఆర్థిక వ్యవస్థని నడిపించాలని నిర్ణయించింది. ఈ మార్పు ప్రపంచంలో జరుగనున్న సరళీకృత విధానాల కారణంగా భారతదేశ ఆర్థిక వ్యవస్థలో మార్పులు తప్పనిసరిగా చేయవలసిన పరిస్థితి

ఏర్పడింది. ఇదంతా కూడా ఆనాటి ప్రధాని శ్రీ పి.వి. నరసింహారావు మరియు అప్పటి కేంద్ర విత్త మంత్రి అయిన శ్రీ మన్‌మోహన్‌సింగ్‌ల ఆధ్వర్యంలో సరళీకృత ఆర్థిక విధానాలు జూలై 91 న ప్రవేశపెట్టబడ్డాయి. ఈ విధానం తర్వాతి ప్రణాళికలలో కూడా కొనసాగించబడింది. 9 వ ప్రణాళికా కాలంలో (1997 -2002) ఆర్థిక సవరణలను యింకా ముందుకి తీసుకుపోవాలనే వుద్దేశ్యంతో అప్పటి ప్రధాని శ్రీ అటల్ బిహారి వాజ్‌పేయి ఆధ్వర్యంలో "పెట్టుబడులు ఉపసంహరణల మంత్రిత్వ శాఖ" ని ఏర్పాటుచేసి భారత ఆర్థిక వ్యవస్థలో పబ్లిక్ రంగ సంస్థల పాత్రని పునఃపరిశీలన చేయడం జరిగింది.

### 12.3.3 భారతదేశ పబ్లిక్ రంగ సంస్థల లక్ష్యాలు (Objectives of Public Enterprises) :

భారతదేశంలో పబ్లిక్‌రంగ సంస్థల స్థాపన ముఖ్యంగా స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత "సమసమాజ స్థాపన" ని ధ్యేయంగా చేసుకుని ఆర్థికాభివృద్ధిని ప్రణాళికా బద్ధంగాను మరియు వేగవంతంగాను సాధించాలనే లక్ష్యంతో పబ్లిక్ రంగ సంస్థల స్థాపన జరిగింది. దీనికి జవహర్‌లాల్ నెహ్రూ యొక్క సామ్యవాద ధోరణి ఎక్కువగా తోడ్పడింది. అదే రష్యాలోనైతే (USSR) సైద్ధాంతిక ఆలోచనా ధోరణి (IDEOLOGY) బట్టి ఏర్పడ్డాయి. కార్మిక విప్లవం ద్వారా దేశీయ వనరులు సామాజికీకరణ **(Socialisation)** చేయబడ్డాయి.

పబ్లిక్ రంగ స్థాపన విషయంలో ప్రపంచ దేశాలలో మూడు విధానాలు అభివృద్ధి చెందాయి. మొదటి పద్ధతిలో, ప్రభుత్వం యొక్క పాత్ర పూర్తిగా అవస్థాపనా సౌకర్యాల కల్పనకే పరిమితం అయ్యింది. ఈ విధనాలలో ప్రభుత్వం ఉద్యమధారునిగా మారకుండా ప్రైవేటు రంగ సంస్థల సహాయ సహకారాలతో దేశాన్ని అభివృద్ధి చేయడం అన్నది ఒక పద్ధతి. ఈ పద్ధతిని అవలంభించిన దేశాలలో మార్కెట్టు వ్యవస్థ స్వేచ్ఛా స్వాతంత్ర్యాలతో కూడుకుని వుంది. దీనికి ఉదాహరణ పారిశ్రామికీకరణ ముందు దశలలో జపాను దేశాన్ని చెప్పవచ్చు. అలాగే మెక్సికో మరియు తైవాన్‌లు కూడా ఈ కోవకి చెందినవే.

రెండవ రకానికి చెందిన అభివృద్ధి విధానాన్ని సోవియట్ రష్యా నమూనా చెప్పవచ్చు. రష్యాలో అప్పట్లో పూర్తిగా వనరుల సమాజీకీకరణ జరిగింది. ఇదే విధంగా ఒకనాటి తూర్పు యూరప్ దేశాలలో కూడా జరిగింది. ప్రైవేటు రంగ సంస్థలని సంఘవ్యతిరేక శక్తులుగా పరిగణించడం అయినది. టాంజానియా, ఇరాక్‌లు కూడా యిదే సిద్ధాంతాన్ని అవలంభించినప్పటికి దేశంలో పూర్తిగా జాతీయాకరణ చేపట్టబడలేదు.

ఇక మూడవ విధానంలో మిశ్రమ ఆర్థిక వ్యవస్థని చెప్పవచ్చు. దీనిలో ప్రభుత్వ, ప్రైవేటు రంగాలు ఏక కాలంలో మనుగడ సాగిస్తాయి. దీనికి ఉదాహరణగా భారతదేశం అని వేరే చెప్పనక్కరలేదు. యింకనూ, ప్రపంచంలో మిశ్రమ ఆర్థిక వ్యవస్థ లేని దేశం లేదంటే అతిశయోక్తి కాదు. పబ్లిక్ రంగం మరియు ప్రైవేటురంగ సంస్థల పాత్రని భారతదేశంలో ప్రణాళిక పద్ధతి ద్వారా నిర్ణయించడం జరిగింది.

ప్రపంచంలో పబ్లిక్ రంగ సంస్థల ఆవిర్భావానికి కారణం ఆర్థిక, రాజకీయ సామాజిక మరియు చారిత్రక కారణాలే. ఈ కారణాలని ఈ క్రింది విధంగా చెప్పవచ్చు.

**(i)** సామాజిక - రాజకీయ అభివృద్ధి నమూనా. అంటే రష్యాలో సైద్ధాంతికంగా సోషలిజాన్ని అనుసరించడం. **(ii)** అభివృద్ధిని వేగంగా సాధించడంతోపాటు ప్రైవేటు రంగానికి సహాయ సహకారాలు అందించి ప్రోత్సహించడం. భారత దేశం దీనికి ఉదారహణగా చెప్పవచ్చు. పబ్లిక్ రంగ సంస్థలకి పెద్ద పీట వేసి ప్రైవేటు రంగానికి తగిన ప్రోత్సాహకాలు అందజేయడంద్వారా దేశంలో ఆర్థికాభివృద్ధి వేగవంతమవుతుందని ఆలోచన **(iii)** అవస్థాపనా సౌకర్యాల కల్పన. ప్రైవేటు రంగ సంస్థలు ఈ రంగాలలో పరిశ్రమ ఏర్పాటు చేస్తే ఆ పరిశ్రమలు ప్రైవేటు రంగ సంస్థల ఏక స్వామ్య సంస్థలుగా మారి ప్రజలకు

హాని కలిగించే అవకాశం లేకపోలేదు. పబ్లిక్‌రంగ సంస్థల పాత్ర యిక్కడ ఎంతైనా ఉంది. **(iv)** పబ్లిక్ రంగ సంస్థల ద్వారా రెవెన్యూని ప్రభుత్వం సమకూర్చుకునే అవకాశం. ముఖ్యంగా అవ్యాకోచ వినియోగ వస్తువులైన పొగాకు, ఆల్కాహాల్ మరియు ఉప్పు. థాయ్‌ల్యాండ్ సిగరెట్ మరియు ఆల్కాహాలిక్ బెవరేజెస్ ప్రభుత్వ ఏకస్వామ్య సంస్థలుగా నడిపి రెవెన్యూ వనరులను పెంచుకుంటోంది. **(v)** కమాండింగ్ హైట్స్ మీద నియంత్రణ లేదా పట్టు సాధించుట. అంటే మూలక మరియు కీలక రంగ పరిశ్రమలను పబ్లిక్ రంగ సంస్థలుగా ఏర్పాటు చేయడం వల్ల ఆర్థిక వ్యవస్థ మొత్తం మీద పట్టు సాధించే అవకాశం వుంది. **(vi)** ఉపాధి మరియు ప్రాంతీయ అభివృద్ధిలను సాధించడం. భారతదేశంలో ఉపాధి అవకాశాలు మెరుగు పరచడానికే పబ్లిక్ రంగ సంస్థల ఏర్పాటు జరిగిందని చెప్పవచ్చు. దీంట్లో భాగంగా భారత్‌లో ఖాయిలాపడ్డ ప్రైవేట్ పరిశ్రమలను **(Sick Industries)** జాతీయం చేయడం జరిగి కార్మిక సంక్షేమాన్ని కాపాడడం జరుగుతోంది. యిక్కడ టెక్స్‌టైల్ మిల్స్ యొక్క జాతీయాకరణ ఉదాహరణగా చెప్పవచ్చు. బ్రిటన్‌లో బొగ్గు పరిశ్రమ జాతీయీకరణ ద్వారా కార్మికులను రక్షించడం జరిగింది. అంతేకాకుండా అన్ని ప్రాంతాలను అభివృద్ధి చేయడం వల్ల అంటే పబ్లిక్ రంగ సంస్థలను అన్ని ప్రాంతాలలో స్థాపించి దేశంలో ప్రజల యొక్క ఆదాయ, సంపద వ్యత్యాసాలను తగ్గించే ప్రయత్నం చేయడం జరుగుతోంది. **(vii)** ప్రత్యేక అవసరాలు తీర్చుకునేందుకు పబ్లిక్ రంగ సంస్థలను ఏర్పాటు చేయవలసి వచ్చింది. ఉదా॥కు అంతర్జాతీయ ద్రవ్య సంస్థలు వారి సహాయాన్ని పబ్లిక్ రంగ సంస్థల ద్వారా సభ్య దేశాలకు అందజేయడం కద్దు. ఎందుకంటే ప్రభుత్వ సంస్థలకి నిధులను అందిస్తేనే ఒక దేశంలో ప్రభుత్వం హామీ ఇచ్చే అవకాశం వుంది. ఈ విధంగా ఆఫ్రికాలోను మరియు లాటిన్ అమెరికాలోను జరిగింది. యింకొక ప్రత్యేక అవసరం ఏమిటంటే రాజకీయ కారణాల ద్వారా పబ్లిక్ రంగ సంస్థలను ఏర్పాటు చేయవచ్చు. ఉదా॥ ఫ్రాన్స్‌లో రేనాల్టు కారు కంపెనీని ప్రభుత్వ అజమాయిషీ క్రిందకి తీసుకురావడం జరిగింది. ఎందుకంటే ఆ కారు కంపెనీ ఆనాటి నాజీ సైన్యంలో చేతులు కలపడం కారణంగా, పబ్లిక్ రంగ సంస్థగా మార్చివేయడం జరిగింది.

1956 పారిశ్రామిక విధాన తీర్మానంలో సమసమాజ స్థాపన కృషిలో భాగంగా పబ్లిక్ రంగ సంస్థలకు మూలక మరియు కీలక రంగ పరిశ్రమలలో స్థాపించి ఆర్థిక వ్యవస్థపై పట్టు సాధింప నిర్ణయం జరిగింది. 4 వ ప్రణాళికా కాలంలో ఈ విధానాన్ని కమాండింగ్ హైట్స్ మీద పట్టు సాధించాలనే ఆలోచన కార్యాచరణ రూపం దాల్చింది. తద్వారా ప్రభుత్వ లక్ష్యాలైన వేగవంతమైన ఆర్థికాభివృద్ధి **(Accelerated Economic Growth)** మరియు సాంఘికాభివృద్ధి **(Social Development)** సాధించేవీలుంది. పబ్లిక్ రంగ సంస్థలు పారిశ్రామిక, వ్యవసాయ రంగాలకు విత్త మరియు సాంకేతిక సహాయాలు అందించడం ద్వారా దేశాభివృద్ధికి తోడ్పడతాయి. పారిశ్రామికాభివృద్ధికి ప్రభుత్వం అనేక పబ్లిక్ రంగ సంస్థలను ఏర్పాటు చేసింది. ఉదా॥ భారత పారిశ్రామికాభివృద్ధి బ్యాంక్ **(IDBI)**, భారత పారిశ్రామిక విత్త సంస్థ **(IFCI)**, భారత ఋణ మరియు పెట్టుబడి సంస్థ **(.C.I.C.I)**, భారత భీమా సంస్థ **(LIC)**, యూనిట్ ట్రస్ట్ ఆఫ్ ఇండియా **(UTI)** మొదలైనవి. యిక వ్యవసాయరంగాభివృద్ధికి ...తీయ వ్యవసాయ మరియు గ్రామీణాభివృద్ధి బ్యాంక్ **(NABARD)** మరియు గ్రామీణ బ్యాంకులు **(RDBs)** పబ్లిక్ రంగ సంస్థలుగా పనిచేస్తున్నాయి. అంతేకాకుండా పబ్లిక్‌రంగ సంస్థలో ఎంతో సాంకేతిక పరిజ్ఞానాన్ని సాధించి ఆర్థికాభివృద్ధి సాధించే లాగున సాంకేతిక పరిజ్ఞానాన్ని దేశానికి అందిస్తున్నాయి. ఉదా॥ ఇంజనీర్స్ ఇండియా **(E.I.)**, జాతీయ పారిశ్రామిక అభివృద్ధి సంస్థ **(N.I.D.C.)**, మొదలుకొని దేశంలో 18 సంస్థలు సాంకేతిక సహాయాన్ని అందచేస్తున్నాయి. వ్యవసాయరంగానికి సహాయపడేందుకు జాతీయ విత్తనాల సంస్థ **(National Seeds Corporation)**, జాతీయ సేద్య సంస్థ **(National Farmers Corporation of India)**, జాతీయ సహకారాభివృద్ధి సంస్థ **(National Cooperative Development Corporation)**, మొదలైనవి వున్నాయి.

సాంఘికాభివృద్ధిపరంగా సంపద మరియు ఉత్పత్తి సాధనాలు ఎవరో కొద్దిమంది దగ్గర కేంద్రీకృతం కాకుండా పబ్లిక్ రంగ సంస్థలు చూస్తాయి. ఎలాగంటే అనేక **ఉత్పత్తిరంగాలలో** పబ్లిక్ రంగ సంస్థల ఏర్పాటు ద్వారా సామాజిక న్యాయాన్ని అందిస్తాయి. ఆదాయ అసమానతలని కూడా తగ్గించే ప్రయత్నం చేస్తాయి. వెనుకబడిన వర్గాల వారికి సరళీకృత ఋణ విదానం ద్వారా పబ్లిక్ రంగ సంస్థలు సహాయాన్ని అందించి వారి అభివృద్ధికి తోడ్పడుతుంది. యిక్కడ ప్రభుత్వ బ్యాంకులు

ప్రధానమైన పాత్రని పోషిస్తున్నాయి. వెనుకబడిన ప్రాంతాలల్లో పబ్లిక్ రంగ సంస్థలను ఏర్పాటు చేయడం ద్వారా ప్రాంతీయ అసమానతలని కూడా నివారిస్తుంది, కేంద్ర ప్రభుత్వం.

యింకా ఖాయిలాపడ్డ పరిశ్రమలను జాతీయం చేయడం ద్వారా పబ్లిక్ రంగ సంస్థలు కార్మికులు ఉపాధి కోల్పోకుండా చూస్తాయి. కార్మికుల అవసరాలను న్యాయబద్ధంగా ఆలోచించి వారికి మేలు చేస్తాయి పబ్లిక్ రంగ సంస్థలు. ఈ విధంగా పబ్లిక్ రంగ సంస్థలు ఒక నమూనా అభివృద్ధి చెందుతాయి. పబ్లిక్ రంగ సంస్థలని నమూనా ఉద్యమదారులు **(Model Employers)** గా చెప్పవచ్చు.

ఈ లక్ష్యాలన్ని కూడా పబ్లిక్ రంగ సంస్థల ఏర్పాటు విషయంలో అమలుచేసిన పార్లమెంట్ చట్టంలో పొందు పరచబడివుంటాయి.

ఆర్థికాభివృద్ధి సాధించాలంటే ప్రభుత్వ జోక్యం శక్తివంతంగా వుండాలి. ఉదా॥ దక్షిణ కొరియా ఒక విజయవంతమైన ఆర్థిక వ్యవస్థగా చెప్పవచ్చు. ఈ విజయాన్ని విజృంభించిన ప్రభుత్వ జోక్యం ద్వారా సాధించింది. అంతేతప్ప మార్కెట్టు వ్యవస్థ ద్వారా కాదు. అయితే ఈ జోక్యం సమకాలీన పరిస్థితుల కనుగుణంగా మారితేనే అనుకున్న లక్ష్యాన్ని సాధించే వీలుంది.

### 12.3.4 భారతదేశంలో పబ్లిక్‌రంగ స్థాపన :

భారతదేశ ఆర్థిక వ్యవస్థని ఒక పెద్ద పబ్లిక్ రంగ వ్యవస్థగా గుర్తించవచ్చు. ఎందుకంటే పబ్లిక్ రంగ సంస్థలు ప్రవేశించని ఆర్థిక ప్రక్రియ లేదు. భారతదేశంలో మూలక కీలకరంగాలతోపాటు వినియోగ వస్తు పరిశ్రమలలో కూడా పబ్లిక్ రంగ సంస్థల స్థాపన జరిగింది. ఉదా॥ **HMT** వాచీల తయారి, బ్రెడ్ తయారి, **(Modern Bread)**. అంతేకాకుండా దేశ విదేశాలలో కన్సల్‌టెన్సీ సేవలని కూడా అందిస్తోంది. విదేశంలో పనులను కాంట్రాక్టు పద్ధతిన చేపడుతోంది భారత పబ్లిక్ రంగం. ఉదా॥ నైజీరియాలో రైలు మార్గాలని నిర్మించింది. కాబట్టి సూర్యని కిరణాలు పడని చోటు ఎట్లాగైతే భూమిమీద వుండదో, పబ్లిక్ రంగ సంస్థలు స్థాపన జరగని రంగం లేదంటే అతిశయోక్తి కాదు.

అసలు పబ్లిక్ రంగ సంస్థ ఏమిటి? పబ్లిక్ రంగ సంస్థ అనగా వ్యాపార లక్షణం కలిగివుండి యాజమాన్యం మరియు నిర్వహణ మాత్రం లేదా రాష్ట్రం లేదా స్థానిక ప్రభుత్వం అధీనంలోవుండి ధరకి వస్తువుని కాని సేవలను కాని అందిస్తున్న సంస్థగా చెప్పవచ్చు. ఈ సంస్థలో ముఖ్యంగా రెండు లక్షణాలుంటాయి. ఒకటి, పబ్లిక్ యాజమాన్యం, రెండవది, వ్యాపార సంస్థగా వుండడం పబ్లిక్ యాజమాన్యం అవడం వల్ల ఆ సంస్థనుండి వచ్చే లాభాలు కాని నష్టాలు కాని ప్రభుత్వానికి అంటే ప్రజలకి చెందుతాయి. ఆ సంస్థలో నిర్ణయాలన్ని సమాజానికి ఉపకరించేటట్లుగా వుంటాయి. ప్రజలకి జవాబుదారిగా వుంటాయి. అంతేకాకుండా ఈ సంస్థలు ఆర్థిక వ్యవస్థని నియంత్రిస్తు వుంటాయి. ఈ సంస్థలు వ్యాపార సంస్థలుగా ఉండడం అంటే ప్రభుత్వం సంస్థనుండి లాభాన్ని ఆశిస్తుంది. అంటే రెవెన్యూని ఆశిస్తుంది. ధరకి ఈ సంస్థలు వస్తు సేవలను విక్రయిస్తూ వుంటాయి. అయితో కొన్ని సంస్థలు ప్రత్యేక కారణాలు వల్ల లాభంగాని నష్టంగాని **(No Profit, No Loss)** ఆశించని సంస్థలుగా కూడా వుంటాయి. ఎక్కువగా వ్యాపార దృక్పధంతో వుండి ఉత్పత్తి ఖర్చుని భర్తీ చేసుకునే ప్రయత్నం చేస్తుంది పబ్లిక్‌రంగ సంస్థ. ఆ రకంగా ఆర్థికపరమైన మనుగడ **(Economic Viability)** ని సాధించే ప్రయత్నం చేస్తుంది.

యిటువంటి పబ్లిక్ రంగ సంస్థలు భారతదేశంలో ఎన్ని రకాలుగా స్థాపించబడ్డాయో ఈ క్రింది చిత్రపటంలో చూడగలరు. కేంద్ర ప్రభుత్వ సంస్థలను డిపార్ట్‌మెంటేతర అనగా ప్రభుత్వ కంపెనీలు మరియు పార్లమెంట్ చట్టంద్వారా ఏర్పడిన సంస్థలు **(Statutory Corporations)** మరియు డిపార్ట్‌మెంటల్ సంస్థలు అంటే రైల్వేలు, తంతితపాలా మొదలైనవి.

## చార్ట్ - 1
## రంగాల వారీగా పబ్లిక్ రంగ సంస్థలు
## (భారత దేశంలో)

- కేంద్రప్రభుత్వ సంస్థలు
  - డిపార్ట్‌మెంటేతర సంస్థలు (ప్రభుత్వ కంపెనీలు మరియు చట్ట సంస్థలు ) (Statutory Corporations)
    - ఉత్పత్తి సంస్థలు
      - మూలధన వస్తువులు (BHEL, BHPV)
      - మూలక ముడి వస్తువులు (SAIL,ONGC,GAIL,IOC)
      - వినియోగ వస్తువులు (HMT Watches, Modern Bread)
      - ఎలక్ట్రానిక్స్ (ECIL)
    - వర్తకం (STC, MMTC)
    - సేవలు
      - రవాణా (విమాన, నౌకాయానం)
      - నిర్మాణం (NPCC)
      - సాంకేతిక మరియు కన్సల్‌టెన్సీ (Engg. India, NIDC)
      - టూరిస్టు (ITDC)
    - టెర్మ్ ఫైనాన్స్ (IDBI,REC)
    - అభివృద్ధి (NSIDC)
    - వ్యవసాయం (FCI, CWC)
    - విద్యుచ్ఛక్తి (NTPC, POWER GRID)
    - రక్షణరంగం (Bharat Dyanamics & HAL
    - భీమా & బ్యాంకింగ్ (LIC, GIC, Banks)
    - ఇతరములు (NRDC)
  - డిపార్ట్‌మెంటల్ సంస్థలు
    - భారతీయ రైల్వేలు
    - ఆయుధ కర్మాగారాలు
    - ముద్రణ మరియు ప్రచురణ సంస్థలు
    - తంతి మరియు తపాల సంస్థలు
    - నల్లమందు మరియు ఆల్కలాయిడ్ కర్మాగారాలు

అదేవిధంగా రాష్ట్ర ప్రభుత్వ సంస్థలు కంపెనీలని, చట్టంద్వారా ఏర్పడిన సంస్థలని ఏర్పాటు చేయబడ్డాయి. యివి డిపార్ట్‌మెంటేతర సంస్థలు. దీంట్లో వ్యాపార సంస్థలు, బ్యాంక్‌లు, విత్త సంస్థలు, రోడ్డు రవాణా, విద్యుత్ బోర్డులు, ఉత్పత్తి సంస్థలు, మొదలైనవి వున్నాయి. డిపార్ట్‌మెంట్ సంస్థలుగా నీటిపారుదల సంస్థలు, ఆక్వా సంస్థలు, ముద్రణ మరియు ప్రచురణ సంస్థలు, డైరీ సంస్థలు, మొదలైనవి.

భారదేశంలో పబ్లిక్‌రంగ సంస్థలు మూడు వేర్వేరు విధాలుగా నిర్వహించడం జరుగుతోంది. అవి **(i)** ప్రభుత్వ కంపెనీలు, **(ii)** స్టాట్యూటరీ కార్పోరేషన్లు, మరియు **(iii)** డిపార్ట్‌మెంట్ సంస్థలు. సాధారణంగా ఏ వ్యాపార సంస్థ అయినా కంపెనీ చట్టం, 1956 క్రింద రిజిస్టర్ అవ్వవలసి వుంటుంది, ప్రభుత్వ కంపెనీలు ఆ చట్టం పరిధిలోకి వస్తాయి. ఉదా॥ **SAIL, HAL, HMT, VSP, BHEL, BHPV** మొదలైనవి. పార్లమెంట్ ద్వారా చట్టం చేయబడి ఏర్పాటు చేసినవి "చట్ట సంస్థలు" **(Statutory Corporations)**. ఉదా॥ **SBI, RBI, LIC, IDBI, IFCI, ICICI, UTI** మొదలైనవి. తర్వాత ప్రభుత్వం యొక్క అధీనంలో వుండి పనిచేసే సంస్థలు డిపార్ట్‌మెంటల్ సంస్థలు. ఉదా॥ భారతీయ రైల్వేలు, తంతితపాలా, ఆయుధ కర్మాగారాలు, మొదలైనవి. అయితే కంపెనీలలో షేర్లలో 51 శాతం వాటాని ప్రభుత్వమే కలిగివుంటుంది. కార్పోరేషన్‌కి పూర్తిగా ప్రభుత్వమే యజమాని. అలాగే డిపార్ట్‌మెంటల్ సంస్థలు.

యివేకాకుండా ఉమ్మడి కంపెనీలు, సహకార రంగ కంపెనీలు, ప్రత్యేకమైన స్వతంత్ర సంస్థలు **(Autonomy Bodies)** మొదలై రూపాల్లో కూడా పబ్లిక్‌రంగ సంస్థల స్థాపన వుంటుంది. ఉమ్మడిరంగ సంస్థలలో ప్రభుత్వ పాత్ర తక్కువగాను ప్రైవేటు రంగ పాత్ర ఎక్కువగాను ఉంటుంది. స్వతంత్ర సంస్థలంటే **DVC**, పోర్ట్ ట్రస్తులు, ఖాదీ మరియు గ్రామీణ పరిశ్రమల సంఘం, మొదలైనవి వుంటాయి.

మార్చి, 2002 నాటికి దేశంలో పబ్లిక్ రంగ సంస్థలో 242 వున్నాయి. ఈ సంఖ్య బ్యాంకులు, విత్త సంస్థలు, డిపార్టుమెంట్ సంస్థలు కాకుండా వున్న కేంద్ర ప్రభుత్వ సంస్థలు. వీటిమీద మొత్తం పెట్టుబడి రూ. 324632 కోట్లు. పట్టిక 1 లో కేంద్ర ప్రభుత్వ సంస్థలు ఎట్లా అభివృద్ధి చెందాయో ఇవ్వబడింది. 1951 లో అంటే ప్రణాళికారంభంలో కేవలం 5 పబ్లిక్ రంగ సంస్థలే వున్నాయి. వీటిలో పెట్టుబడి 29 కోట్ల రూపాయలు మాత్రమే.

**పట్టిక 1. పబ్లిక్ రంగ సంస్థల అభివృద్ధి**

(రూ॥ కోట్లలో)

| సంవత్సరములు | యూనిట్లు | మొత్తం పెట్టుబడి |
|---|---|---|
| 1951 | 5 | 29 |
| 1961 | 47 | 950 |
| 1980 | 179 | 18150 |
| 1990 | 244 | 99,330 |
| 2001 | 242 | 274198 |
| 2002 | 240 | 324632 |

మూలం: **Public Enterprise Survey, 2001-02.**

పబ్లిక్ రంగ సంస్థలు పెట్టిన పెట్టుబడిలో అధికభాగం అంతా వస్తువుల ఉత్పత్తి మరియు మార్కెటింగ్ సంస్థలపై చేయడం జరిగింది. ఉదా॥ ఉత్పత్తి, మార్కెటింగ్ సంస్థలపై 2002 నాటికి చేసిన పెట్టుబడి మొత్తం రూ. 1,97,408/-. ఈ సొమ్ము

శాతంలో చూసినట్లయితే 60.8 శాతం గా వుంది. ఆ తర్వాత, సేవల రంగ సంస్థలపై చేసిన పెట్టుబడి రూ. 1,16,875 కోట్లు. శాతంలో చూసినట్లయితే 36.0, మొత్తం పెట్టుబడిలో ఉత్పత్తి రంగ సంస్థలలో విద్యుచ్ఛక్తి, స్టీల్, బొగ్గు, పెట్రోలియం, ఎరువులు, కెమికల్స్ & మందులు, ఖనిజాలు, వినియోగ వస్తువులు, రవాణా, వ్యవసాయాధారిత పరిశ్రమలు మొదలైనవి వున్నాయి.

అతిపెద్ద 10 పబ్లిక్ రంగ సంస్థలు మొత్తం కలిపి కేంద్ర ప్రభుత్వం చేసిన పెట్టుబడి రూ. 1,48,193 కోట్లు. ఈ సంస్థలకు అవరోహణ క్రమంలో **BSNL, NTPC, Housing & Urban Development Corporation, SAIL, Power Grid Corporation of India Ltd., Indian Railway Finance Corporation, REC, National Hydro-Electric Power Corporation, Power Finance Corporation and Indian Oil Corporation.** ఈ లిస్టులో **BSNL** అత్యంత పెద్దది. దీంట్లో పెట్టుబడి రూ. 23,129 కోట్లు. దీని తర్వాత స్థానం **NTPC** ది. పెట్టుబడి రూ. 19394 కోట్లుగా వుంది. ఆఖరి స్థానం ఆక్రమించిన **IOC Ltd.** యొక్క పెట్టుబడి రూ. 11,481 కోట్లు.

టర్నోవర్‌ని దృష్టిలో పెట్టుకుంటే అత్యంత పెద్ద 10 పబ్లిక్ రంగ సంస్థలు వరుసగా **Indian Oil Corporation** (రూ. 1,14,864 కోట్లు), **Hindustan Petroleum Ltd.**, (రూ. **44,434** కోట్లు), **Bharat Petroleum Corporation Ltd,** (రూ **39,830** కోట్లు), **Food Corporation of India** (రూ. **31,556** కోట్లు), **BSNL** (రూ. **24,300** కోట్లు), **ONGC** రూ. **23,233** కోట్లు), **NTPC** (రూ. **17,811** కోటు), **SAIL** (రూ.**15,684** కోట్లు), **GAIL** (రూ. **10,573** కోట్లు, మరియు **IBP Co. Ltd.** (రూ. **8,453 crores**). ఈ 10 సంస్థల మొత్తం టర్నోవరు రూ. 3,30,837 కోట్లు. 2001-2002 నాటికి మొత్తం పబ్లిక్ రంగ సంస్థల టర్నోవర్ రూ. 4,78,728 కోట్లుగా వుంది.

దేశంలో కేంద్ర, రాష్ట్ర మరియు స్థానిక ప్రభుత్వాల పబ్లిక్ రంగ సంస్థలన్ని కలపిన మొత్తం పెట్టుబడి రూ. 5,16,630 కోట్లు, 2001-2002 నాటికి రూ సమాచారం అంతా "పబ్లిక్ ఎంటర్‌ప్రైజ్ సర్వే", 2001-2002 రిపోర్టు ప్రకారం యిక్కడ యివ్వబడింది.

### 12.3.5 భారతదేశంలో పబ్లిక్ రంగ సంస్థల పాత్ర :

స్వాతంత్ర్యం సిద్ధించిన తర్వాత పబ్లిక్ రంగ సంస్థలు బాగా విస్తరించబడ్డాయి. దీనికి కారణం 1956 పారిశ్రామిక విధాన తీర్మానం. మరియు 4 వ ప్రణాళికలో అమలు పరచబడిన "సమసమాజస్థాపన" ముఖ్య కారణాలు. పబ్లిక్ రంగ స్స్థల పాత్ర ఆర్థిక వ్యవస్థలో ఎట్లా వున్నదనే విషయం పబ్లిక్ సంస్థలను మొత్తంగా అధ్యయనం చేస్తే చక్కగా బోధ పడుతుంది. ఈ పాత్రని అధ్యయనం చేసేటపుడు దేశంలో వున్న అన్ని రకాల పబ్లిక్ రంగ సంస్థలని కలుపుకుని అధ్యయనం చేయవలసివుంటుంది. ఈ పాత్రని అధ్యయనం చేయడంలో ప్రముఖ పాత్ర వహించేవి ఉద్యోగిత, పెట్టుబడి, ఉత్పత్తి విలువ, జాతీయాదాయ తయారి, పొదుపు, మూలధన సంచయం మరియు మూలధన స్టాకు.

#### 12.3.5.1 స్థూల దేశీయోత్పత్తిలో పబ్లిక్ రంగ సంస్థల వాటా : (Share in GDP)

పబ్లిక్ రంగ సంస్థలో భారతదేశంలో ఒక ధనాత్మకమైన పాత్రని పోషిస్తున్నాయని అనడంలో సందేహం లేదు. స్థూల దేశీయోత్పత్తిలో కాలానుగుణంగా అధిక ఆదాయాన్ని ఈ పబ్లిక్ రంగ సంస్థలు కేంద్ర ప్రభుత్వానికి చేకూర్చి పెడుతున్నాయి. యిక్కడ డిపార్టుమెంటేతర పబ్లిక్ రంగ సంస్థల పనితీరు విశ్లేషించినట్లయితే స్థూల దేశీయోత్పత్తిలో ఈ సంస్థల వాటా 1960-61లో 8 శాతం వుండగా 1990-91 నాటికి 24 శాతానికి పెరిగింది, 1980-81 ధరలలో **(S.N. Raghavan, 1994, p.13).** ఈ విషయాన్ని ఈ క్రింది పట్టికలో చూడగలరు.

పట్టిక 2 : స్థూల దేశీయోత్పత్తిలో పబ్లిక్ రంగ సంస్థల వాటా

1950-51 to 1990-91 ( 1980-81 ధరలలో)

(రూ. కోట్లలో)

| | స్థూల దేశీయోత్పత్తి | | |
|---|---|---|---|
| సంగలు (1) | మొత్తం ఆర్థిక వ్యవస్థ (2) | పబ్లిక్ రంగ సంస్థలు (3) | (3) ÷ (2) x199 శాతం (4) |
| 1950-51 | 42871 | NA | --- |
| 1960-61 | 62904 | 5051 | 8.0 |
| 1970-71 | 90426 | 12469 | 13.8 |
| 1980-81 | 122427 | 24171 | 19.7 |
| 1990-91 | 209791 | 50188 | 23.9 |

మూలం : **S.N.Raghavan, Public Sector in India, p.14**

అయితే అందరు అనుకునేదేమంటే స్థూల దేశీయోత్పత్తిలో పబ్లిక్ రంగ సంస్థల వాటా పెరిగిందంటే అదంతా ఎక్కువగా "పరిపాలనా డిపార్ట్‌మెంట్" లనుండి వచ్చిన ప్రగతి అని అనుకోవడం జరుగుతోంది. దీనగురించి గణాంక వివరాలలోకి వెళితే, పరిపాలనా యంత్రాంగ పబ్లిక్ రంగ సంస్థలు **(Administrative Depts.)** 1981-91 కాలంలో స్థూల దేశీయోత్పత్తిలో శాతంగా సంగకి 7.3 శాతం పెరిగేతే డిపార్ట్‌మెంటేతర **(Non Departmental)** పబ్లిక్ రంగ సంస్థలో ఇదేకాలంలో 8.7 శాతం చొప్పున **(Yearly Growth Rate)** పెరగడం జరిగింది. అంటే డిపార్టుమెంటేతర సంస్థలు స్థూల దేశీయోత్పత్తి అధికంగా పెరగడానికి తోడ్పడుతున్నాయి. జాతీయాదాయ సమీకరణను ఎక్కువగా ఈ సంస్థలు చేస్తున్నాయి. అదే డిపార్ట్‌మెంటల్ సంస్థలు **(Railways and P&Ts)** 1981-91 కాలంలో సాంవత్సరిక స్థూల దేశీయోత్పత్తిలో శాతం కేవలం 4.4 శాతం మాత్రమే వున్నది. **(S.N. Raghavan, p.15)**

పబ్లిక్ రంగ సంస్థల పనితీరుని "నికర దేశీయోత్పత్తి (NDP)" పరంగా అంచనావేసినట్లయిన, ప్రస్తుత ధరలలో ఈ వాటా 1950-51 లో 7.5 శాతం వుండగా 1999-2000 నాటికి 24.1 శాతంగా పెరిగింది. అనగా జాతీయాదాయంలో 4 వ వంతు పబ్లిక్ రంగ సంస్థలనుండే వస్తుంది.

## 12.3.5.2 మూలధన సంచయంలో పబ్లిక్‌రంగ సంస్థల వాటా:

ఒక దేశం యొక్క ఆర్థికాభివృద్ధిని నిర్ణయించే అంశాలలో మూలధన స్టాకు అతిముఖ్యమైనది. అభివృద్ధి చెందుతున్న దేశాలు "పేదరిక విషయాల" లో చిక్కుకుని బయట పడలేక పోవడానికి కారణం మూలధన స్టాకు యొక్క కొరత. యిక్కడ మూలధనం తక్కువగా వుండడానికి కారణం తక్కువ పొదుపు జరగడం, తక్కువ పొదుపు వుండడానికి కారణం తక్కువ ఆదాయస్థాయి, మరి తక్కువ ఆదాయం ఉండడానికి కారణం తక్కువ మూలధనం ఉండడం. చక్రం పూర్తి అయింది. అందుచేత మూలధన సంచయమే ఆర్థికాభివృద్ధికి పునాది. మూలధనం అంటే భౌతికపరమైన ఉత్పాదక వస్తువులో **(Produced Means of Production)** మూలధనం పెరిగితే దేశం యొక్క ఉత్పాదక సామర్థ్యం పెరుగుతుంది. మూలధన సంచయం అనగా ఒక సంగ కాలంలో నికర పెట్టుబడి **(Net Investment)** ద్వారా మూలధన స్టాకుకి వచ్చి చేరిన మొత్తం.

కేంద్ర గణాంక సంస్థ అంచనాల ప్రకారం, 1980-81 ధరలలో, భారత దేశంలో నికర స్థిర మూలధనం 1951 లో రూ. 96,061 కోట్లుంటే 1991 నాటికి రూ. 4,60,629 కోట్లకి పెరిగింది. నికర స్థిర మూలధనం యొక్క వృద్ధిరేటు 1960 దశకంలో 4.1 శాతం వుండగా, 25 సం॥కి, 1981-91 కాలంలో ఈ రేటు 4.5 శాతంగా నమోదు చేసుకుంది. భారతదేశంలో పబ్లిక్ రంగ సంస్థలు మూలధన సంచయానికి ఎంతగానో తోడ్పడ్డాయనడంలో సందేహం లేదు. ఉదా॥ 1981-91 కాలంలో మొత్తం నికర పెట్టుబడిలో పబ్లిక్ రంగ సంస్థల నికర స్థిర మూలధనం యొక్క పెరుగుదల 5.9 శాతాన్ని **(per year)** సాధించేయి. అంటే దేశం మొత్తం నికర స్థిర మూలధన పెరుగుదల ( 4.5%) కన్నా పబ్లిక్‌రంగ సంస్థలు సాధించిన నికర స్థిర మూలధన పెరుగుదల రేటు అధికంగా వుంది. పబ్లిక్ రంగ సంస్థల స్థిర మూలధనం 1981 లో రూ. 128607 కోట్లనుండి 1991కి రూ. 227985 కోట్లకి పెరిగింది. పట్టిక 3 లో చూడగలరు.

పబ్లిక్ రంగ సంస్థలు 1981-91 కాలంలో నికర స్థిర మూలధనంలో సాధించిన ప్రగతి (5.9%) లో అధికంగా పాటుపడింది డిపార్టుమెంటేతర **(Non Departmental)** పబ్లిక్ రంగ సంస్థలే. ఈ డిపార్టుమెంటేతర సంస్థలు నికర స్థిర మూలధన పెరుగుదలరేటును 1981-91 కాలంలో, 1980-81 ధరలలో, 8.7 శాతం **(per annual)** ని సాధించాయి. పట్టిక 3 చూడగలరు. అదే డిపార్ట్‌మెంటల్ సంస్థలు, మరియు పరిపాలనా యంత్రాంగ సంస్థలు **(Administrative Departments)** ఇదేకాలంలో వరసగా 3.5 శాతం మరియు 5 శాతం వృద్ధిరేటుని మాత్రమే సాధించాయి. డిపార్ట్‌మెంటేతర సంస్థలలో నిరపేక్షంగా **(Absolute)** గా చూస్తే, నికర స్థిర మూలధనం, 1981 లో రూ. 42,528 కోట్లుండగా 1991 కి రూ. 97,725 కోట్లకి పెరిగింది. ఈ మొత్తాలు, మొత్తం పబ్లిక్ రంగ సంస్థలలో వున్న నికర మూలధనంలో వాటా శాతంగా చూస్తే 1981 లో 14.4 శాతంగాను 1991 లో 21.2 శాతంగాను, 1991 లో నికర స్థిర మూలధనం యొక్క వాటా శాతం (డిపార్ట్‌మెంటేతర సంస్థల), మొత్తం పబ్లిక్‌రంగ సంస్థల నికర స్థిర మూలధనంలో, మిగతారంగాలైన డిపార్ట్‌మెంట్ సంస్థలు మరియు పరిపాలనా యంత్రాంగ సంస్థలతో పోలిస్తే ఎక్కువ.

**పట్టిక 3 : భారతదేశ ఆర్థిక వ్యవస్థలో పబ్లిక్‌రంగ సంస్థలలో నికర స్థిర మూలధనంలో వృద్ధి, 1981-91**

(రూ. కోట్లలో)

| పబ్లిక్‌రంగ సంస్థలు | నికర మూలధనం | | సాంవత్సరిక వృద్ధిరేటు |
|---|---|---|---|
| | 1981 | 1991 | % |
| | (1980-81 ధరలలో) | | |
| మొత్తం పబ్లిక్‌రంగ సంస్థలు | 128607 | 227985 | 5.9 |
| | (43.5) | (49.5) | |
| (i) పరిపాలనా యంత్రాంగ సంస్థలు | 38974 | 63512 | 5.0 |
| | (13.2) | 13.8) | |
| (ii) డిపార్ట్‌మెంట్ సంస్థలు | 47105 | 66748 | 3.5 |
| | (15.9) | (14.5) | |
| (iii) డిపార్ట్‌మెంటేతర సంస్థలు | 42528 | 97725 | 8.7 |
| | (14.4) | (21.2) | |

మూలం: **S.N.Raghavan, Public Sector in India, p.17.**

1991లో డిపార్టుమెంట్ సంస్థల వాటా శాతం 14.5 గాను మరియు పరిపాలనా యంత్రాంగ సంస్థల వాటా శాతం 13.8 గాను వుంది.

డిపార్ట్‌మెంటేతర సంస్థలలో సాంవత్సరిక వృద్ధిరేటు, నికర స్థిర మూలధనంలో 8.7% వుండగా (1981-91), ప్రైవేటు రంగంలో ఇదే కాలంలో వృద్ధిరేటు 11.3% గా వుంది. ప్రైవేటు రంగంలో స్థిర మూలధనం వేగంగా పెరిగిందన్నమాట. ఇది ముఖ్యంగా జాయింట్ స్టాక్ కంపెనీల విషయంలో. అయితే ఈ ఉమ్మడి నిల్వ కంపెనీల స్థిర మూలధనం యొక్క వాటా శాతం 1991 లో మొత్తం దేశంలో వున్న నికరస్థిర మూలధనంలో, 13.1%. ఇది డిపార్టుమెంటేతర నికర స్థిర మూలధన వాటా శాతం (21.2) తో పోలిస్తే తక్కువ. అందుచేత, డిపార్ట్‌మెంటేతర పబ్లిక్‌రంగ సంస్థలు దేశంలో నికర స్థిర మూలధనంలో అధిక భాగం కలిగివుండి ప్రైవేటు రంగానికి ఉత్ప్రేరకం **(Catalyst)** గా ఉపకరిస్తోంది.

ప్రణాళికాకాలంలో స్థూల దేశీయ మూలధన సంచయం **(Gross Domestic Capital Formation)** దేశం మొత్తం మీద మొదటి పంచవర్ష ప్రణాళికలో 10.7 **(GDP లో శాతం)** శాతం వుండగా, 8 వ ప్రణాళికాంతానికి (1992-97) 24.6% శాతంగా పెరిగింది. ఇదే 2000-01 నాటికి 24 శాతానికి తగ్గింది. ప్రణాళికా కాలంలో **GDCF** లో మార్పు పబ్లిక్‌రంగం మరియు ప్రవేటురంగం పరంగా పట్టిక 4 లో ఈయబడింది. పబ్లిక్ రంగ సంస్థలలో స్థూల దేశీయోత్పత్తిలో భాగంగా **GDCF** మొదటి ప్రణాళికలో 3.5 శాతం వున్నది. 8 వ ప్రణాళికాంతానికి 9.2 శాతానికి పెరిగింది. అదే ప్రైవేటు రంగ సంస్థల వాటా మొదటి ప్రణాళికలో 7.2 శాతం వుండగా, 8వ ప్రణాళికాంతానికి 15.4 శాతానికి పెరిగింది. అంటే **GDCF** ప్రైవేటురంగంలో బాగా పెరుగుతోందని తెలుస్తోంది.

అలాగే పబ్లిక్ రంగ సంస్థలనుండి స్థూల దేశీయోత్పత్తిలో శాతంగా ఎట్లా పెరిగిందంటే, మొదటి ప్రణాళికలో 1.7% వున్నది. 5 వ ప్రణాళికా కాలానికి 4.6 శాతంగా పొదుపు పెరిగి 8 వ ప్రణాళికాంతానికి 1.4%గా తగ్గిపోయింది. ఇదే కాలంలో ప్రైవేటు రంగ సంస్థలనుండి పొదుపు మొదటి ప్రణాళికలో 8.7 శాతం వున్నది (స్థూల దేశీయోత్పత్తిలో శాతంగా), 8 వ ప్రణాళికాకాలం నాటికి 21.9 శాతానికి పెరిగింది. పొదుపు విషయంలో కూడా పబ్లిక్‌రంగ సంస్థలు

**పట్టిక : 4**

**పట్టిక 4 : స్థూల దేశీయ మూలధన సంచయంలో పబ్లిక్ మరియు ప్రైవేటు రంగ సంస్థల వాటాలో 1951-56 to 1992-97 (స్థూల దేశీయోత్పత్తిలో శాతం)**

| ప్రణాళిక | పబ్లిక్ రంగం | ప్రైవేటు రంగం | మొత్తం |
|---|---|---|---|
| 1 వ ప్రణాళిక (1951-56) | 3.5 | 7.2 | 10.7 |
| 2 వ ప్రణాళిక (1956-61) | 6.6 | 8.8 | 15.4 |
| 3 వ ప్రణాళిక (1961-66) | 8.4 | 8.3 | 16.7 |
| 4 వ ప్రణాళిక (1969-74) | 7.2 | 10.9 | 18.1 |
| 5 వ ప్రణాళిక (1974-79) | 9.5 | 11.7 | 21.2 |
| 6 వ ప్రణాళిక (1980-85) | 11.1 | 10.5 | 21.6 |
| 7 వ ప్రణాళిక (1985-90) | 10.7 | 12.1 | 22.8 |
| 8 వ ప్రణాళిక (1992-97) | 9.2 | 15.4 | 24.6 |

మూలం: ప్లాన్ డాక్యుమెంట్స్

నోట్ : పై వాటా శాతాలన్నీ ప్రస్తుత ధరలలో

ప్రైవేటు రంగ సంస్థలతో పోలిస్తే వెనుకబడి వున్నాయి. ప్రభుత్వరంగ సంస్థలో పొదుపు అత్యల్పంగా వుండడానికి కారణ్ ప్రభుత్వం మరియు పబ్లిక్ రంగ సంస్థల పనితీరు సరిగ్గా లేక ప్రభుత్వ రెవెన్యూతో పోలిస్తే ప్రభుత్వ వ్యయం ఎక్కువగా పెరగడం. దీనికి తోడు లోటు బడ్జెట్ విదానాన్ని ఎక్కువగా అలవాటు పడడం పొదుపు తక్కువగా వుండడానికి కారణాలుగా చెప్పవచ్చు.

పబ్లిక్ రంగ సంస్థలలో ఒక యూనిట్ వస్తూత్పత్తికి ఉపయోగించబడే మూలధనం అనగా "వస్తూత్పత్తి - మూలధన నిష్పత్తి" **(Output-Capital ratio, Y/K)** ప్రైవేటురంగంతో పోలిస్తే చాలా ఎక్కువ. దీనికి కారణం పబ్లిక్ రంగ సంస్థల పెట్టుబడి యొక్క స్వభావం ప్రైవేటు రంగంతో పోలిస్తే వేరుగా ఉంటుంది. ఉదా॥ పబ్లిక్ రంగ సంస్థల పెట్టుబడి ఎక్కువగా అవస్థాపన సౌకర్యాల కల్పన, కీలక మరియు భారీ పరిశ్రమల స్థాపన రైల్వేల అభివృద్ధి, విద్యుచ్ఛక్తి, నీటిపారుదల ప్రాజెక్టు మొదలైన వాటివల్ల ఉత్పత్తి - మూలధన నిష్పత్తి ఎక్కువగా వుండే అవకాశం వుంది. ఉత్పత్తి - మూలధన నిష్పత్తి ఎక్కువగా వుండే రంగాలన్ని ప్రైవేటు రంగంలో వుండడం యింకొక కారణం. ఉదా॥ వినియోగ వస్తువులు. అయితే పబ్లిక్ రంగ సంస్థలు వినియోగ వస్తూత్పత్తిని కూడా చేపట్టాయి. ఉదా॥ **HMT** వాచీలు. ఈ రంగాల్లో పబ్లిక్ రంగ సంస్థల పాత్ర చాలా తక్కువ.

### 12.3.5.3 ఉపాధికల్పనలో పబ్లిక్‌రంగ సంస్థల పాత్ర :

పబ్లిక్‌రంగ సంస్థలను ఏర్పాటు చేయడంలో గల ముఖ్య లక్ష్యం పెరుగుతున్న జనాభాకి తగిన ఉపాధి అవకాశాలు మెరుగుపరచడం. ఉద్యోగ కల్పన భారత ప్రభుత్వానికి ఒక సామాజిక బాధ్యతగా చెప్పవచ్చు. ప్రైవేటురంగంతో పోలిస్తే పబ్లిక్‌రంగంలో ఉద్యోగ అవకాశాలు అధికంగా ప్రజల కందించడం జరిగింది. పట్టిక 5 చూపిన విధంగా ప్రైవేటు రంగం మరియు పబ్లిక్‌రంగాలలో 1971 నుండి 2001 వరకు ఉద్యోగిత ఎట్లా మార్పు చెందిందో తెలుస్తుంది. 1971లో మొత్తం 111లక్షల మంది కార్మికులు ఉపాధిని పొందేరు. అదే 1991 సం॥కి వచ్చేసరికి 191 లక్షలుగా వుంది. 2001లో కూడా మొత్తం ఉద్యోగితలో మార్పులేదు. సాపేక్షికంగా చూస్తే, 1971లో మొత్తం ఉద్యోగితలో పబ్లిక్‌రంగ సంస్థలు కల్పించిన ఉద్యోగితా శాతం 62 వుండగా 1991 నాటికి 71 శాతం మరియు 2001 నాటికి 69 శాతంగాను నమోదు చేస్తుంది.

**పట్టిక 5 : పబ్లిక్ మరియు ప్రైవేటు రంగాలలో ఉపాధికల్పన**

**(1971-2001) (లక్షలలో)**

| సం॥ (1) | పబ్లిక్ రంగం (2) | ప్రైవేటు రంగం (3) | మొత్తం (4) | 2 ÷ 4x100 (5) |
|---|---|---|---|---|
| 1971 | 111 | 67 | 178 | 62 |
| 1976 | 133 | 69 | 202 | 66 |
| 1981 | 155 | 74 | 229 | 68 |
| 1987 | 180 | 74 | 254 | 71 |
| 1991 | 191 | 77 | 268 | 71 |
| 1998 | 194 | 87 | 281 | 69 |
| 2001 | 191 | 87 | 278 | 69 |

మూలం : ఎకనామిక్ సర్వే, 2000-01, 2001-02. (31 మార్చి నాటికి)

ప్రైవేట్ రంగంలో ఉద్యోగిత 1971లో లక్షలుండగా, 1981కి 74 లక్షలుగాను, 1991కి 77 లక్షలుగాను మరియు 2001కి 87 లక్షలుగాను పెరిగింది. ఈ ఉద్యోగిత ప్రభుత్వ రంగంతో పోలిస్తే సగానికి సగం తక్కువ. దీనికి కారణం

ప్రభుత్వరంగం యొక్క పరిధి ఎక్కువగా విస్తరించి వుండడం ఒక కారణం అయితే ఉపాధి అవకాశాలను అవసరానికిమించి కల్పించడం యింకొకటి.

పట్టిక 6 లో పబ్లిక్‌రంగంలో రంగాలవారీగా ఉద్యోగిత ఇవ్వబడింది. ప్రభుత్వ రంగంలో అత్యధికంగా ఉద్యోగిత ఇవ్వబడిన రంగం ప్రభుత్వ పరిపాలన, కమ్యూనిటి మరియు సాంఘిక, వ్యక్తిత్వ సేవలు. పట్టికలో చూపించినట్లుగా 1977లో ఈ ప్రభుత్వ పరిపాలనా **(Government Administration)** రంగంలో 97.5 లక్షలు ఉపాధిపొందగా 2001లో షుమారుగా అంతే అనగా 98.3 లక్షలమంది ఉపాధిని పొందారు. ఈ ఉద్యోగితను సాపేక్షంగా చూసినట్లయితే అంటే మొత్తం పబ్లిక్‌రంగ ఉద్యోగితలో ప్రభుత్వపరిపాలనా రంగాలు ఉద్యోగిత ఎంతశాతంలో ఉంది అని ఆలోచిస్తే 1997లో 50 శాతం, 2001లో 51.4 శాతంగా వుందని పట్టికలో చూపబడింది. ఈ రంగం తర్వాత రవాణా రంగం తర్వాతి స్థానాన్ని ఆక్రమిస్తుంది. మొత్తం ఉద్యోగితలో, రవాణా రంగంలో 1971లో 15.7 శాతం (30.9 లక్షలు) 2001లో 20.1 శాతం (30.4 లక్షలు) ఉపాధి కల్పించడం జరిగింది.

మొత్తం సంఘటిత రంగాలలో, పబ్లిక్ మరియు ప్రైవేటు రంగాల మొత్తంలో, పబ్లిక్‌రంగ వాటా ఎక్కువ అని తెలుసుకున్నాము. అయితే ఈ ఆధిక్యత 95 నుండి 95 శాతం వరకు రవాణా, కమ్యూనికేషన్స్, విద్యుచ్ఛక్తి, గ్యాస్, నీరు మరియు నిర్మాణ రంగాలలో ఉద్యోగిత కల్పించబడింది. ఈ రంగాలలో ఉపాధి కల్పనలో ప్రైవేటు రంగానికి పెద్దగా పాత్ర కూడా లేదని చెప్పవచ్చు. ఈ ఆధిక్యత అనాదిగా బ్రిటీష్ పరిపాలనా కాలం నుండి వస్తున్నదే. అయితే మొత్తం ఉత్పాదకరంగంలో పబ్లిక్ రంగ వాటా కేవలం 27 శాతం మాత్రమే. మొత్తం మీద సంఘటిత రంగంలో 70 శాతం వరకు పబ్లిక్‌రంగంలో ఉపాధి కల్పించబడింది.

సంఘటిత రంగంలో ఉపాధికల్పన పరంగా పెరుగుదల రేట్లని చూపినట్లయితే మొత్తం భారత ఆర్థిక వ్యవస్థలో సంఘటితరంగంలో 1976 నుండి 1991 కాలంలో పబ్లిక్‌రంగాలలో ఉద్యోగితా పెరుగుదల రేటు అత్యధికంగా 2.4 శాతంగా

**పట్టిక 6 : రంగాలవారీగా పబ్లిరంగంలో ఉపాధికల్పన**

(లక్షలలో)

| వివరం | 1997 | | 2001 | |
|---|---|---|---|---|
| | ఉపాధి | % | ఉపాధి | శాతం |
| 1. ఉత్పాదక రంగం | 16.6 | 8.5 | 14.3 | 7.5 |
| 2. రవాణా, స్టోరేజి, మరియు కమ్యూనికేషన్స్ | 30.9 | 15.7 | 30.4 | 20.1 |
| 3. ఫైనాన్సింగ్, భీమా, రియల్ ఎస్టేట్ | 12.9 | 6.6 | 12.8 | 6.7 |
| 4. ప్రభుత్వ పరిపాలన, కమ్యూనిటి సాంఘిక మరియు వ్యక్తిత్వ సేవలు | 97.5 | 50.0 | 98.3 | 51.4 |
| 5. ఇతర రంగాలు | 37.7 | 19.2 | 35.6 | 18.6 |
| మొత్తం | 195.6 | 100.00 | 191.4 | 100.00 |

**మూలం** : దత్ & సుందరం, ఇండియన్ ఎకానమి, 2004.

పట్టిక 7 : సంఘటిత రంగంలో ఉద్యోగిత కల్పనలో పెరుగుదల రేట్లు (1991 నుండి 1998)

| సంవత్సరం | పబ్లిక్ రంగం % | ప్రైవేటు రంగం % | మొత్తం % |
|---|---|---|---|
| 1991 | 1.52 | 1.24 | 1.44 |
| 1992 | 0.80 | 2.21 | 1.21 |
| 1993 | 0.60 | 0.06 | 0.44 |
| 1994 | 0.62 | 1.01 | 0.73 |
| 1995 | 0.11 | 1.63 | 0.55 |
| 1996 | -0.19 | 5.62 | 1.51 |
| 1997 | 0.67 | 2.04 | 1.09 |
| 1998 | -0.09 | 1.72 | 0.46 |

మూలం : ఎకనామిక్ సర్వే, 2000-01.

నమోదు చేసుకుంది. ఇదేకాలంలో ప్రైవేటు రంగంలోనైతే 0.8 శాతం మాత్రమే (**S.N. రాఘవన్, p.18, 1994**) ). 1976-1971 కాలంలో ఉత్పాదకరంగం, సేవలరంగాలలో అధికంగా వృద్ధిరేటు నమోదైంది. అంటే ఉత్పాదకరంగంలో 3.5 శాతం, విద్యుచ్ఛక్తి మరియు గ్యాస్‌లలో 3.6 శాతం, వర్తక సేవలలో 6.8 శాతం, బ్యాంకింగ్ మరియు విత్త సేవలలో 6.1 శాతం వృద్ధి ఉద్యోగ కల్పనలో ప్రభుత్వ రంగ సంస్థలు 1976-91 కాలంలో సాధించాయి. ప్రైవేటు రంగంలో ఉద్యోగితా కల్పన 1976-91 కాలంలో అంతంత మాత్రంగానే వుంది.

అయితే ఈ నామ మాత్రపు పరిస్థితి ఆర్థిక సవరణలు మొదలైన తర్వాత పూర్తిగా తిరగబడింది, ప్రైవేటు రంగంలో ఉద్యోగిత కల్పన విషయంలో, అంటే ఆర్థిక సవరణల తర్వాత **(Post Reform Period)** లో ఉద్యోగిత ఎక్కువగా ప్రైవేటు రంగంలో ఎక్కువగా కల్పించబడిందని పై పట్టిక 7 లో చూపబడింది. అయితే 1993 తప్పించి పట్టికలో షుమారుగా అన్ని సం॥లలోనూ ప్రైవేటు రంగం అధిక ఉద్యోగితా వృద్ధి శాతాన్ని సాధించింది. పబ్లిక్ రంగ సంస్థలలో ఉద్యోగితా వృద్ధి శాతం 1991-98 కాలంలో తగుగతూ 1996 మరియు 1998 సం॥లో వృద్ధిరేటు ఋణాత్మకంగా మారిపోయింది. 1998 లో ప్రైవేటు రంగం మరియు పబ్లిక్ రంగాలలో 1997తో పోలిస్తే తగ్గిపోయింది.

సంఘటిత రంగం మరియు అసంఘటిత రంగం రెండు కలసి చూసినట్లయితే ఉద్యోగితలో సగటు సాంవత్సరిక వృద్ధిరేటు 1972-78 కాలంలో నిరంతరంగా క్షీణించి 2.75 రేటుని సాధించింది. ఈ వృద్ధిరేటు 1983-88 కాలంలో యిలా క్షీణించి 1.77 రేటుని చేరుకుంది. అయితే 1987-94 కాలంలో ఈ రేటు వృద్ధిని సాధించి 2.37%కి చేరుకుంది. మొత్తం మీద ఉపాధి అవకాశాలు ముగ్గ్యమయ్యాయి.

## 12.3.5.4 పబ్లిక్‌రంగ సంస్థలలో వస్తూత్పత్తి :-

పబ్లిక్‌రంగ సంస్థలు విస్తృత పరచడం మూలంగా మొత్తం సేవల ఉత్పత్తిలో పబ్లిక్‌రంగ సంస్థల వాటా కూడా కాలానుగుణంగా పెరుగుతూవస్తోంది. అంటే భారత దేశ మొత్తం ఉత్పత్తిలో పబ్లిక్‌రంగ సంస్థల వాటా గణనీయంగా పెరిగింది. పబ్లిక్ రంగ సంస్థల ఉత్పత్తి ముఖ్యంగా కీలకరంగాలైన ఫ్యూయల్ **(FUEL)** అనగా బొగ్గు, లిగ్నైట్ మరియు పెట్రోలియం, మూలక మెటల్స్

అయిన స్టీల్, నాన్ ఫెర్రస్ **(Non Ferrous)** మెటల్స్, మరియు కమ్యూనికేషన్ సామాగ్రి మొదలైన రంగాలలో జరుగుతోంది. ఈ విషయాన్ని ఈ క్రింది పట్టిక 8 ద్వారా గ్రహించగలరు.

**పట్టిక 8 : మొత్తం పారిశ్రామిక ఉత్పత్తిలో పబ్లిక్ రంగ సంస్థల పాత్ర**
**(1968-69 నుండి 1992-93 వరకు)**

| | వివరం | పబ్లిక్ రంగ సంస్థల ఉత్పత్తి | |
|---|---|---|---|
| | | 1968-69 | 1992-93 |
| | 1. ఫ్యూయల్ | | |
| | (i) బొగ్గు | 12.61 మి.ట | 233.80 మి.ట |
| | | (17.66) | (98.13) |
| | (ii) పెట్రోలియం | 3.08 మి.ట. | 26.95 మి.ట. |
| | | (50.83) | (100.00) |
| 2. | మూలక మెటల్స్ | | |
| | (i) స్టీల్ ఇన్‌గాట్స్ | 3.72 మి.ట | 11.18 మి.ట |
| | | (57.14) | (62.60) |
| | (ii) అమ్మదగిన స్టీల్ | 2.62 మి.ట. | 9.16 మి.ట. |
| | | (55.74) | (56.03) |
| 3. | నాన్ ఫెర్రస్ మెటల్స్ | | |
| | (i) అల్యూమినియం | --- | 225.58 వేల ట. |
| | | | (52.74) |
| | (ii) కాపర్ | --- | 50.90 వేల ట. |
| | | | (100.00) |
| | (iii) లెడ్ (సీసం) | 1.9 | 23.10 |
| | | (100.09) | (100.00) |
| | (iv) జింక్ | 13.7 | 65.00 |
| | | (80.59) | (86.41) |

మూలం ఎస్.ఎన్. రాఘవన్, 1994 పి. 21

**నోట్ :-** బ్రాకెట్లలో ఉన్న అంకెలు మొత్తం ఉత్పత్తిలో పబ్లిక్ రంగ సంస్థల ఉత్పత్తి యొక్క వాటా శాతం.

పట్టికలో ఇచ్చినట్లుగా పబ్లిక్ రంగ సంస్థలు బొగ్గు మరియు పెట్రోలియం యొక్క ఉత్పత్తి మొత్తం దేశం యొక్క ఉత్పత్తిలో 100 శాతం వుంది. ఈ ఉత్తర్వులను ప్రైవేటు రంగం తయారు చెయ్యడంలేదని గ్రహించగలరు. అలాగే మూలక మెటల్స్

మరియు నాన్ ఫెర్రస్ మెటల్స్ యొక్క ఉత్పత్తిలో కూడా అధిక భాగం పబ్లిక్ రంగ సంస్థలే తయారు చేస్తున్నాయి. ఈ రంగాలలో ప్రైవేటు రంగ సంస్థల పాత్ర అల్పంగా వుండడానికి కారణం ఈ రంగాలకి సరిపడే విత్తవనరులు లోపించడం, మరియు ఈ రంగాల పట్ల అయిష్టత కారణంగా ప్రైవేటు రంగ సంస్థలు ఈ రంగాలలో 1980వ దశకం వరకు పరిశ్రమలను స్థాపించడం తక్కువగా జరిగింది. అయితే పబ్లిక్ రంగ సంస్థలు ఈ రంగానికి కావలసిన భారీ పెట్టుబడిని సమకూర్చుడం, పరిశ్రమ స్థాపనకి మరియు ఉత్పత్తి బయటకు రావటానికి మధ్యన అత్యధిక కాలం తేడా వున్నప్పటికి వెనక్కి తగ్గకపోవడం, మరియు అత్యల్ప రాబడిరేటు వున్నప్పటికి పరిశ్రమలు నెలకొల్పడం వలన దేశ శ్రేయస్సు పెరగడమే కాకుండా విదేశీ మారక ద్రవ్యవనరుల ఆదా జరగడం మరియు దిగుమతులపై అధికంగా ఆధారపడకుండా వుండే పరిస్థితికి పబ్లిక్‌రంగ సంస్థలు కారణభూతమయ్యాయి.

### 12.3.5.5 పబ్లిక్ రంగ సంస్థలలో పెట్టుబడి :

పట్టిక 1లో చూపినట్లుగా 1951లో కేవలం 5 సంస్థలతో 29 కోట్ల పెట్టుబడితో ప్రారంభమైన పబ్లిక్‌రంగ సంస్థల ఉద్యమం 2002 నాటికి 240 సంస్థలుగా పెరిగి రూ. 3,24,632 కోట్ల పెట్టుబడి పెట్టడం జరిగింది. అంటే పబ్లిక్‌రంగ సంస్థల ఎన్నో రంగాలకి విస్తరించబడడమే కాకుండా పెట్టుబడి ఎంతో భారీగా వెచ్చించడం జరిగింది. అయితే 1993 నాటికి పబ్లిక్ రంగ సంస్థలు 245 గా వున్నాయి. కాలానుగుణంగా మూసివేయడమో నష్టాల మూలంగా లేక పెట్టుబడుల ఉపసంహరణ జరిగి కంపెనీల సంఖ్య తగ్గిపోయింది. సరళీకృత ఆర్థిక విధానాల అమలులో ప్రైవేటీకరణకి నాంది పలకడమైనది.

అయితే ఈ పెట్టుబడి తీరుతెన్నులు చూసినట్లయితే, వస్తూత్పత్తి చేసే పబ్లిక్‌రంగ సంస్థలలో పెట్టుబడి మొత్తం పెట్టుబడిలో 1973-74 లో 82.9 శాతంగా వున్నది. 1992-93 నాటికి 73.3 శాతానికి తగ్గింది. సేవలు అందించే పబ్లిక్‌రంగ సంస్థలలో పెట్టుబడి శాతం ఇదేకాలంలో 17.1 శాతం నుండి 26.7 శాతానికి పెరిగింది.

వస్తూత్పత్తి చేసే పబ్లిక్‌రంగ సంస్థలలో 1973-74 లో 77 శాతం పెట్టుబడి అంతా 4 రంగాలలో వుంది. అవి స్టీల్ (39.2%), గనులు మరియు మెటల్స్ (13.1%), ఎరువులు (12%), మరియు భారీ ఇంజనీరింగ్ (13.1%). ఈ రంగాలలో పెట్టుబడి 1992-93 నాటికి 32.8 శాతానికి తగ్గిపోయింది. ఈ రంగాల తర్వాత, ఇంధన రంగాలైన బొగ్గు, లిగ్నైట్, విద్యుచ్ఛక్తి, పెట్రోలియంలలో పెట్టుబడి 1992-93లో 54 శాతంగా వుంది. 1972-73 ఈ రంగాలపై పెట్టుబడి చాలా తక్కువనే చెప్పవచ్చు. ఇదేకాలంలో స్టీల్ ఉత్పత్తి 1992-93 లో 18 శాతానికి పడిపోయింది. 1973-74 లో ఈ శాతం 39.2%. **(S.N.Raghavan, 1994, p.22-25)**. ఇంధన రంగాలపై పెట్టుబడి పెంచే దిశగా 1980వ దశకంలో విధాన నిర్ణయంలో మార్పు వచ్చింది. స్టీల్ మరియు ఇంజనీరింగ్ రంగాలపై పెట్టుబడి గణనీయంగా పడిపోవడానికి కారణం ప్రభుత్వ విధానంలో మార్పురావడమే. వినియోగ వస్తువుల పెట్టుబడికూడా 1980వ దశకంలో పెరిగింది.

### 12.3.5.6 పబ్లిక్ రంగ సంస్థలలో అమ్మకాల విలువ :

పబ్లిక్ రంగ సంస్థలలో అమ్మకాలు గణనీయంగా పెరిగాయి. ఈ విషయాన్ని ఈ క్రింది పట్టిక 9 లో చూడగలరు. కేంద్ర ప్రభుత్వ పబ్లిక్ రంగ సంస్థలలో అమ్మకాలు 1987-88

పట్టిక. 9 : పబ్లిక్ రంగ సంస్థలలో అమ్మకాల విలువ
(1987-88 నుండి 2001-02 వరకు)

(రూ. కోట్లలో)

| సంవత్సరం (1) | అమ్మకాలు (2) | మూలధనం (స్థాపించిన) (3) | 2 ÷ 3x100 % (4) |
|---|---|---|---|
| 1987-88 | 81,270 | 55,620 | 146 |
| 1990-91 | 118,680 | 102,080 | 116 |
| 1997-98 | 285,250 | 223,050 | 128 |
| 2001-02 | 478,728 | 390,261 | 123 |
| సాంవత్సరిక వృద్ధి రేటు (87.88 నుండి 2001-02) | 13.5% | 14.9% | |

**మూలం :** పబ్లిక్ ఎంటర్‌ప్రైజెస్ సర్వే', 2001-02

నుండి 2001-02 వరకు 13.5 శాతం చొప్పున అభివృద్ధి చెందాయి. స్థాపించిన మూల ధనంలో ఈ అమ్మకాల శాతం చూపినట్లయితే 1987-88లో ఈ శాతం 146 వుండగా 1997-98 నాటికి 128 శాతానికి పడిపోయింది. 2001-02 నాటికి ఈ రేటు 123 శాతానికి పడిపోయింది. సాపేక్షికంగా అమ్మకాల విలువ తగ్గింది. సరళీకృత ఆర్థిక విధానాల వల్ల పబ్లిక్ రంగ సంస్థల అమ్మకాలు తగ్గి ప్రైవేటు రంగ వ్యాపారం పెరిగింది. విదేశీ వస్తువులు కూడా భారతదేశంలో విరివిగా అమ్ముడు అవడం కూడా ఒక కారణమని చెప్పుకోవచ్చు.

## 12.3.5.7 పబ్లిక్ రంగ పాత్ర - ఇతర విషయములు :

వేగంగా భారతదేశం పారిశ్రామికీకరణ సాధించి ఆర్థికాభివృద్ధిని సాధించే ప్రయత్నంలో భాగంగా పబ్లిక్‌రంగ సంస్థల విస్తరణ ప్రధానంగా అవస్థాపనా సౌకర్యాల కల్పన దిశగా సాగింది. గడచిన పేజీల్లో చూపినట్లుగా, అవస్థాపనా రంగాలైన రవాణా, కమ్యూనికేషన్స్, విద్యుచ్ఛక్తి, కీలక మరియు భారీ పరిశ్రమలు మొదలైన రంగాలలో పబ్లిక్‌రంగ పరిశ్రమలు స్థాపించడం జరిగింది. అవస్థాపనా సౌకర్యాల కల్పన కారణంగా ప్రైవేటు రంగానికి పబ్లిక్ రంగ సంస్థలు ఒక ఉత్ప్రేరకంగా తోడ్పడి ఆర్థికాభివృద్ధి వేగాన్ని పుంజుకుంటుంది. ఈ రంగాలలో పెట్టుబడిని పెట్టడంలో ప్రైవేటు రంగ సంస్థలు గడిచిన పేజీల్లో తెలిపిన కారణాల మూలంగా వెనకడుగు వేస్తాయి. ప్రణాళికాబద్ధమైన ప్రగతిని సాధించడంలో ప్రభుత్వ పాత్ర ఎటువంటిదో ఈ అవస్థాపనా సౌకర్యాల కల్పనలో భాగంగా స్థాపించబడిన పబ్లిక్‌రంగ లక్ష్యాలను చూస్తే తెలుస్తుంది.

పబ్లిక్‌రంగ సంస్థల స్థాపన కారణంగా బహిర్గత ఆదాలు జనించి ప్రైవేటు రంగ సంస్థల అభివృద్ధికి నాంది పలకడం స్వాతంత్ర్యం వచ్చిన మొదటి మూడు దశాబ్దాల కాలంలో జరిగింది. తద్వారా పారిశ్రామికీకరణ వేగాన్ని పుంజుకుంది. అంతే కాకుండా భారతదేశం ప్రపంచంలో పారిశ్రామికీకరణ సాధించిన దేశాలలో 10 వ స్థానాన్ని ఆక్రమించింది. అత్యంత కీలక రంగాలలో పరిశ్రమలు స్థాపించబడి పబ్లిక్ రంగంలో దేశాభివృద్ధికి గట్టి పునాది ఏర్పడింది. అంతేకాకుండా అనేక పబ్లిక్ రంగ

సంస్థలు ఉదా॥కి STC మరియు MMTC వంటి సంస్థలు ఎగుమతులను ప్రోత్సహించే ప్రక్రియ నిమగ్నమై ముఖ్యంగా తూర్పు యూరప్ దేశాలకి ఎగుమతులు పెంచి విదేశీ మారక ద్రవ్య నిల్వలను పెంచడం జరిగింది. మొత్తం ఎగుమతులలో మెటల్ ఓర్స్ **(Metal Ores)** రెండవ స్థానాన్ని ఆక్రమించాయి పబ్లిక్ రంగ సంస్థలు. అలాగే హిందూస్థాన్ స్టీల్, భారత్ ఎలక్ట్రానిక్స్, హిందుస్థాన్ మెషిన్ టూల్స్ మొదలైన సంస్థలు ఎగుమతులను పెంచే ప్రక్రియలో కీలక పాత్ర వహిస్తున్నాయి. ఈ ప్రయత్నాల వల్ల విదేశీ మారక ద్రవ్యనిల్వలు పబ్లిక్ రంగ సంస్థల ద్వారా వచ్చినవి. 1965-66 లో రూ. 35 కోట్లుండగా, 1984-85 లో రూ. 5830 కోట్లకి పెరిగి, చివరకు 2001-02 లో రూ. 20,886 కోట్లకు పెరగడం జరిగింది. అందుచేత పబ్లిక్ రంగ సంస్థలు ఎగుమతులను ప్రోత్సహించడంలో ప్రధాన పాత్రని పోషిస్తున్నాయి.

అంతేకాకుండా పబ్లిక్‌రంగ సంస్థలు దిగుమతుల ప్రత్యామ్నాయీకరణ **(Input Substitution)** కూడా ఇతోధికంగా కృషి సల్పుతున్నాయి. ఉదా॥ **IDPL (Indian Drugs and Pharmaceutical Ltd.)** ఎంతో విలువైన మానవ జీవితాన్ని కాపాడే మందులను దేశీయంగా ఉత్పత్తి చేసి తక్కువ ధరలకు విక్రయించడం వల్ల ఎంతో విదేశీ మారక ద్రవ్యం ఆదా అవుతుంది. అలాగే **ONGC, IOCL (Indian Oil Corporation Ltd.)** మొదలైన ప్రభుత్వ రంగ సంస్థలు పెట్రోలియం ఉత్పత్తులు దేశీయంగా అభివృద్ధి పరచడం ద్వారా అధికంగా దిగుమతులపై ఆధారపడే పరిస్థితి ఏర్పడింది. ముఖ్యంగా బొంబే హై **(Bombay High)** అభివృద్ధి పరచిన తర్వాత పెట్రోలియం దిగుమతులు గణనీయంగా తగ్గాయి. ఈ ప్రయత్నాల వల్ల భారతదేశ ఆర్థిక వ్యవస్థ ఎన్నో రంగాలలో స్వావలంబన సాధించే దిశగా ప్రయాణం చేస్తోందని చెప్పవచ్చు.

పబ్లిక్ రంగ సంస్థలో అంతర్గత విత్తవనరులను **(Internal Monetary Resources)** సమీకరించే శక్తియుక్తులను సాధించడం వల్ల తమ యొక్క అభివృద్ధిని పెంపొందించుకోవటంతో పాటు దేశంలోని ప్రాథమిక రంగాల అభివృద్ధికి కూడా తోడ్పడే శక్తిని పబ్లిక్‌రంగ సంస్థలు కలిగివున్నాయి. పబ్లిక్ రంగ సంస్థలలో తరుగుదల **(Depreciation)** మరియు పంపిణీ చెయ్యనట్టి లాభాలు **(Retained Profits)** ముఖ్యమైన అంతర్గత విత్త వనరులు. ప్రణాళికలు గడుస్తున్న కొద్ది అంతర్గత నిధులను ఎక్కువ చేసుకుంటున్నాయి, పబ్లిక్‌రంగ సంస్థలు. 6 వ ప్రణాళికా కాలంలో రూ. 14,710 కోట్ల మేర అంతర్గత వనరులను సమీకరించాయి. అంటే సం॥కి సగటున రూ. 2,940 కోట్లు సమీకరించాయి. 7 వ ప్రణాళికలో ఇవి రూ. 29,750 కోట్లుగా వున్నాయి. 8 వ ప్రణాళికలో యింకా పెరిగి రూ. 101212 కోట్లకి చేరుకున్నాయి. 2001-02 సం॥ లో అంతర్గత వనరులు రు. 52,545 కోట్లమేర తయారయ్యాయి.

పబ్లిక్ రంగ సంస్థలు కేంద్ర ప్రభుత్వ ఖజానాకి విశేషంగా నిధులను జమ చేస్తున్నాయని చెప్పవచ్చు. ఇది కార్పొరేట్ పన్నుల రూపంలోనూ, ఎక్సైజ్ మరియు కస్టమ్స్ డ్యూటీల రూపంలోనూ నిధులను చెల్లించడం ద్వారా భారతదేశ ఆర్థిక, ప్రణాళికలకి విత్త వనరులను అందిస్తున్నాయి. ఈ క్రింది పట్టిక 10 చూడగలరు.

పట్టిక 10 : పబ్లిక్ రంగ సంస్థల విత్తవనరుల చెల్లింపు

**(Contribution of PSUs to the Nation)**

రూ. కోట్లలో

| ప్రణాళిక / సం॥ | చెల్లింపు మొత్తం | సగటు |
|---|---|---|
| 6వ ప్రణాళిక (1980-85) | 27,570 | 5510 |
| 7వ ప్రణాళిక (85-90) | 69,410 | 13,880 |
| 8వ ప్రణాళిక (92-97) | 133,780 | 26,760 |
| 1997-98 | 38,670 | 38,670 |
| 1997-97 నుండి 2001-02 వరకు | 269,110 | 53,822 |

మూలం : పబ్లిక్ ఎంటర్‌ప్రైజెస్ సర్వే, 2001-02

కేంద్ర ప్రభుత్వానికి ప్రణాళికలను నడిపించడానికి పబ్లిక్ రంగ సంస్థలు విత్త వనరులను చెల్లించడం ద్వారా ఎంతగానో తోడ్పడుతున్నాయని పై పట్టిక ద్వారా తెలుస్తోంది.

### 12.3.5.8 పబ్లిక్ రంగ సంస్థల పనితీరు:

అనేక ఆర్థిక రంగాలలో పెరుగుతున్న ప్రభుత్వ జోక్యం వల్ల పబ్లిక్ రంగ సంస్థల పరంగా బహుళ ప్రయోజన లక్ష్యాలు ఏర్పడడమే కాకుండా పరిపాలన యొక్క విధివిధానంలో అనేక నియమనిబంధనలో అభివృద్ధి చెందాయి. అంతేకాకుండా పబ్లిక్‌రంగ సంస్థలలో అధికభాగం వ్యాపార దృక్పధం వున్నటువంటివే. కాలానుగుణంగా వీటికి స్వేచ్ఛ స్వాతంత్ర్యాలు యివ్వడం జరిగింది. వ్యాపార నిర్ణయాలలో ప్రభుత్వ జోక్యం సడలించడం కూడా జరిగింది. ఎందుకంటే, వ్యాపార నిర్ణయాలు స్వేచ్ఛాయుత వాతావరణంలోనైతేనే సరిగ్గా తీసుకునే అవకాశం వుండి లాభాలు పెంచుకునే అవకాశం వుంటుందని ప్రైవేటు రంగాన్ని దృష్టిలో వుంచుకుని చెప్పడం జరుగుతోంది. అంటే ప్రైవేటు రంగానికి స్వేచ్ఛ వుండడం చేత లాబాలను ఆర్జించే అవకాశం వున్నంత అవకాశం ప్రభుత్వ జోక్యం వల్ల పబ్లిక్‌రంగ సంస్థలకి లేదు. అంతేకాకుండా పబ్లిక్‌రంగ సంస్థలు ప్రజాశ్రేయస్సు గరిష్ఠం చేయడానికై స్థాపించబడ్డాయి. అంతమాత్రం చేత లాభార్జన చేయరాదనే సిద్ధాంతం ఎక్కడాలేదు. లాభాన్ని పబ్లిక్ రంగ సంస్థలు సంపాదించలేకపోతే అది ప్రజాధన దుర్వినియోగం క్రింద వస్తుంది కదా. అయితే మితిమీరిన ప్రభుత్వ జోక్యం వల్ల ముఖ్యంగా దైనందిన కార్యకలాపాల్లో, అనేక పబ్లిక్‌రంగ సంస్థలు నష్టాల ఊబిలో కూరుకుపోయి బయటపడలేక ప్రజల ఆశయసిద్ధిని విఫలం చేస్తున్నాయి. కొన్ని ప్రత్యేక పబ్లిక్ రంగ ఎక్కువ లాభంకాని నష్టంకాని సాధించే అపేక్షలేకుండా పని జేస్తుంటాయి. అంతేకాకుండా, కొన్ని పబ్లిక్‌రంగ సంస్థలలో ధర నిర్ణయం ఉత్పత్తి ఖర్చుని బట్టి కాకుండా దేశాభివృద్ధి దృష్ట్యా ప్రభుత్వం నిర్ణయిస్తూ వుంటుంది. ఇటువంటి రంగాలలో లాభాలు పొందడానికి అవకాశం లేదు. ఈ రంగాలు ముఖ్యంగా భారీ కీలక రంగాలైన ఐరన్ & స్టీల్ పరిశ్రమలో ధర ఉత్పత్తి ఖర్చుకన్నా తక్కువ వుండే లాగున నిర్ణయిస్తారు. దీంతో విత్త ఆదాలు ప్రైవేటు రంగానికి విస్తరించబడి లాభాన్ని అధికం చేసుకునే అవకాశాన్ని పొందుతున్నాయి. ఈ కోవకి చెందిన ఇతర పబ్లిక్ రంగ సంస్థలు పబ్లిక్ రంగ సంస్థలు ఎక్కువగా భారీ, కీలక రంగాలలో స్థాపించబడ్డాయి. ఈ రంగాలలో "ఉత్పత్తి సఫల"కి పట్టేకాలం **(gestation)** చాలా ఎక్కువ. ఈ కాలంలో ఉత్పత్తే జరగనప్పుడు లాభాలు ఎక్కడనుండి వస్తాయి.

పబ్లిక్‌రంగ సంస్థల లాభాన్ని అంచనా వేసేటప్పుడు ఆ సంస్థలు వ్యాపార దృక్పధంతో వుండడమే కాకుండా ఆ సంస్థలలో ఉత్పత్తి తయారవుతున్నవై యుండాలి. అంతేకాకుండా కేంద్ర ప్రభుత్వం పబ్లిక్ రంగ సంస్థలకు తరుగుదల **(Depreciation)** నిల్వలను మరియు ఇతర చెల్లింపులను సర్దుబాటు చేసుకునే వెసులుబాటు ఇవ్వకపోవడం వల్ల అధిక రాబడి రేటుని ఈ సంస్థలు చూపించ లేకపోవుచున్నాయి. ఇంకా చెప్పాలంటే పబ్లిక్‌రంగ సంస్థలలో లాభాలు లేకపోవడానికి లేదా తక్కువ వుండడానికి కారణం ఆ సంస్థలలో పనిచేసే కార్మికులకు మంచి వసతి సౌకర్యాలు కల్పించడం మూలంగా కూడా ఖర్చు పెరిగిపోయి లాభాలు చూపించలేకపోతున్నాయి. దీనికి కారణం కేంద్ర ప్రభుత్వం పబ్లిక్‌రంగ సంస్థలపై అనేక సామాజిక లక్ష్యాల బాధ్యతలను మోసే విధిని వుంచడం జరిగింది. ముఖ్యంగా అవసరానికి మించి ఉద్యోగితావకాశాలను కల్పించడం, నమోనా ఉద్యమదారునిగా **(Model Employer)** ఉండాలనడం, తగిన వనరులు అందుబాటులో లేనప్పటికి పారిశ్రామికీకరణలో ప్రాంతీయ అసమానతలను రూపుమాపాలన్న లక్ష్యంతో వెనుకబడిన ప్రాంతాలలో పరిశ్రమలు నెలకొల్పడం, బడుగు వర్గాల అభ్యున్నతికి తోడ్పడం, మొదలైన వాటి కారణాన లాభాలు సంపాదించలేని స్థితిలో వున్నాయి. దీని అర్థం లాభాల ప్రసక్తి ప్రభుత్వ రంగ సంస్థలలో తీసుకురాకూడదని కాదు. అయితే లాభాన్ని సాధించే ప్రయత్నాన్ని వేరుగా విశ్లేషించవలసిన అవసరం వున్నదని యిక్కడ చెప్పడం జరుగుతోంది. పబ్లిక్‌రంగ సంస్థల రాబడిరేటుని అధిక సాంఘిక రాబడిరేటు రూపంలో అంచనావేయవలసి వుంటుంది. ఎందుకంటే వాస్తవంగా ఆర్థిక పరమైన లాభాలు రాకున్నా లేదా నష్టాలు వచ్చినా సామాజిక ఉపాంత ఉత్పత్తి గరిష్టం అయితే ప్రజల శ్రేయస్సు గరిష్టం అయినట్లే. ప్రైవేటు రంగం పరంగా మొత్తం మీద మిగులు **(Surplus)** తయారవడం, ప్రకటించిన లాభాలుండడం, పంపిణీ చేయకుండా వుంచిన లాభాలు **(Retained Profits)** మరియు తరుగుదల **(Depreciation)** మొదలైన పరిగణనలోకి తీసుకోవడం ఎంతవరకు సమంజసమో ఆలోచించవలసిన విషయం. అందుచేత పబ్లిక్‌రంగ సంస్థలలో రాబడిరేటుని వేరే ప్రమాణాలలో అంటే సాంఘిక ప్రమాణాలతో అంచనా వేయవలసివుంటుంది. పబ్లిక్ రంగ సంస్థలలో లాభాలను గరిష్టం చేసుకోవడమనేది ఒక ధనాత్మకమైన **(positive)** సుగుణం కాదని చెప్పవచ్చు. అయితే లాభార్జన అనేది ఒక "మంచి కొరడా" **(good whip)** అని చెప్పవచ్చు. పబ్లిక్ రంగ సంస్థలను ఝుళిపించడానికి ఉపయోగపడే సాధనంగా చెప్పవచ్చు.

పబ్లిక్‌రంగ సంస్థలో వ్యాపార దృక్పధం **(Commercial Objective)** వున్నప్పుడు లాభార్జన తప్పనిసరి. ఎందుకంటే సంస్థయొక్క స్వావలంబన పరంగాను మరియు మూలధన పెంపుదల పరంగాను లాభార్జన అవసరం. లాభార్జన అనే లక్ష్యం లేకపోతే ఆ సంస్థలు ద్రవ్యోల్బణానికి కాని ఆర్థిక మాంద్యానికి కాని దారితీస్తాయి. లాభార్జన చేయలేని సంస్థల వల్ల జాతీయ బడ్జెట్‌లో లోటు బడ్జెట్ విధానం తప్పనిసరిగా అవలంభించ వలసి వచ్చి ద్రవ్యోల్బణానికి దారితీస్తుంది. అయితే వ్యాపార దృక్పదంతోవున్న పబ్లిక్ రంగ సంస్థ యొక్క లాభార్జన ఒక్కొక్కప్పుడు సంస్థయొక్క పనితీరుని అంచనా వేయడంలో విఫలం అవుతుంది. అలాంటి పరిస్థితులు తలెత్తేదెపుడంటే, **(i)** పోటీతత్వం తగినంతగాలేని పరిశ్రమలు, **(ii)** అధికారిక ధరల **(Administered prices)** వ్యవస్థ వున్నప్పుడు, **(iii)** ధరలు నిజకొరతలను మరియు అవకాశ వ్యయాలను ప్రతిఫలించలేని పరిస్థితులున్నప్పుడు **(iv)** నిర్వహణా యంత్రాంగం తమ నిర్వహణా సామర్థ్యంమీద కాకుండా యాధృచ్ఛికమైన **(FORTUITOUS)** కారకాలపై ఆధారపడి వుండే పరిస్థితివున్నప్పుడు మరియు **(v)** సంస్థయొక్క నికర లాభానికి మరియు ఆర్థిక పరంగా లాభము ఖర్చుల మధ్య తేడా ఎక్కువసార్లు వున్నప్పుడు. యిటువంటి పరిస్థితులలో ఆర్థికపరమైన లాభార్జన **(Economic Profitability)** మరియు లాభము-ఖర్చు విశ్లేషణ **(Cost-Benefit Analysis)** చేసి అంటే "ఎకౌంటింగ్ ధరలు" **(Accounting prices)** నుపయోగించి పబ్లిక్‌రంగ సంస్థల పనితీరుని అంచనావేయవచ్చు. ఎకౌంటింగ్ ధరలు అనగా ఉత్పత్తి మరియు ముడిసరుకులు **(Inputs)** పరంగా అవకాశ వ్యయాలను ప్రతిబింబించే ధరలని ఎకౌంటింగ్ ధరలు అని అంటారు. వీటి ద్వారా ఆర్థికపరమైన లాభాన్ని **(Economic Profitability)** లెక్కవేయవచ్చు. కాబట్టి, పబ్లిక్ రంగ సంస్థల పనితీరుని వ్యాపార

దృక్పథంతోకూడిన లాభాపేక్ష (**Commercial Profitability**) మరియు ఆర్థికపరమైన లాభాపేక్ష అని రెండు రకాలుగా వున్న సూచికల ద్వారా విశ్లేషించడం జరుగుతుంది.

కమర్షియల్ లాభాపేక్ష ద్వారా పబ్లిక్‌రంగ సంస్థల లాభార్జనని "నికర లాభం", పన్నులు చెల్లించిన తద్వార (**Net Profit after tax**) అనే సూచిక ద్వారా వాటి పనితీరుని విశ్లేషించడం జరుగుతుంది. ఈ సూచికని ఎల్లా తయారు చేస్తారంటే స్థాపిత మూలధనంలో (**Capital Employed**) పన్నులు చెల్లించి తర్వాత నికర లాభాన్ని (**Net profit after tax**) శాతంగా తీసుకున్నట్లయితే దానినే "నికర రాబడి రేటు" (పన్నులు చెల్లించిన తర్వాత) అని అంటారు. పట్టిక 11 లో ఈ నికరరాబడి రేటు చూపబడింది. పట్టికలో చూపబడినట్లుగా, 6 వ ప్రణాళికా కాలం (1980-85) మొదటి సం॥లో అంటే 80-81 లో ఋణాత్మకంగా వున్న నికర రాబడి రేటు 7 వ ప్రణాళిక (1985-90) ప్రారంభం నాటికి అంటే 1985-86 కి ధనాత్మకంగా మారి 2.8 శాతానికి చేరుకుంది. నిరపేక్షంగా చూస్తే రూ. 1172 కోట్లకి పన్నులు పోను నికరలాభం పబ్లిక్‌రంగ సంస్థలు సాధించాయి. అటుతర్వాత 1990-91 లో నికర రాబడిరేటు 2.3 శాతంగా వుంది. 9 వ ప్రణాళిక తర్వాత 1990-91 లో నికరరాబడి రేటు 2.3 శాతంగు వుంది. 9 వ ప్రణాళిక మొదటి సం॥లో అంటే 1997-98 లో నికర రాబడి రేటు మొదటి సారిగా 5.4 శాతానికి చేరుకుంది. అంటే లాభం రూ. 13,582 కోట్లకి పెరిగింది.

**పట్టిక 11 : పబ్లిక్ రంగ సంస్థలలో నికర రాబడిరేటు (1980-81 నుండి 2001-02 వరకు)**

(రూ. కోట్లలో)

| సంవత్సరం | సంస్థలు | స్థాపిత మూలధనం | పన్నులు పోనూ నికరలాభం | 4 ÷ 3x100 (%) |
|---|---|---|---|---|
| (1) | (2) | (3) | (4) | (5) |
| 1980-81 | 168 | 18207 | -203 | -1.1 |
| 1980-86 | 211 | 42965 | 1172 | +2.8 |
| 1990-91 | 236 | 101702 | 2368 | +2.3 |
| 1992-93 | 239 | 140110 | 3271 | +2.3 |
| 1997-98 | 236 | 249855 | 13582 | 5.4 |
| 1998-99 | 235 | 265093 | 13203 | 5.0 |
| 1999-00 | 232 | 302947 | 14331 | 4.7 |
| 2000-01 | 243 | 331372 | 15653 | 4.7 |
| 2002-02 | 230 | 390032 | 26045 | 6.7 |

మూలం: పబ్లిక్ ఎంటర్‌ప్రైజెస్ సర్వే 2001-02

అటుతర్వాత ఇదే పంథా తర్వాతి 9 ప్రణాళికా సం॥లో నికర లాభం రేటు 6.7 శాతంగా పెరిగింది. నికరలాభం రూ. 26,045 కోట్లకి పెరుగుదలని సాధించింది. 1980-81 నుండి 2001-02 సం॥కి 20 సం॥లలో నికర రాబడి రేటు (**Net Profit After Tax**) గణనీయంగా పెరిగింది. అంటే ఈ పెరుగుదల అంతా 9 వ ప్రణాళికా కాలంలో సాధించినదే. 7 వ ప్రణాళికాంతం వరకు నికరరాబడిరేటు కేవలం 2 నుండి 3 శాతం మాత్రమే వుంది. దీనికికారణం ప్రభుత్వం అధిక వడ్డీరేటుకి అప్పులు తెచ్చి

కేంద్ర పబ్లిక్ రంగ సంస్థలలో స్థాపిత మూలధనంగా పెట్టుబడి పెట్టింది. అందుచేత రాబడి రేటు తక్కువగా వుంది. తర్వాత, 9 వ ప్రణాళికా కాలంలో (1997-2002) లో పబ్లిక్‌రంగ సంస్థల రాబడిరేటుని పెంచడంలో అధికంగా తోడ్పడింది. పెట్రోలియం రంగ పరిశ్రమలో. అందుకనే, 2001-02లో వచ్చిన నికర రాబడి లాభం రూ. 26045 కోట్లలో రూ. 12,714 కోట్లు అనగా మొత్తం రాబడిలో 49 శాతం అంతా కూడా పెట్రోలియం పరిశ్రమల నుండి వచ్చిందే.

అంతేకాకుండా, 2001-02 లో 119 కేంద్ర ప్రభుత్వ సంస్థలు లాభాన్ని ఆర్జిస్తే అనగా రూ. 36,432 కోట్ల నికర లాభాన్ని పొందితే, 109 సంస్థలు నష్టాన్ని పొందాయి. అంటే రూ. 10387 కోట్ల మేర నష్టపోయాయి. ఈ నష్టాలకు కారణం పరంగా కేంద్ర ప్రభుత్వం అధ్యయనం చేయడం జరిగింది. దాని ఆధారంగా తగిన నిర్ణయాలు చేయడం కూడా జరిగింది. నికర లాభం ఆర్జించిన దాంట్లో అధిక భాగం అతికొద్ది కేంద్ర పబ్లిక్ రంగ సంస్థలు ఆర్జించడం జరిగింది. ఈ కొద్ది రంగాలు ఏంటంటే పెట్రోలియం పరిశ్రమలు, ఫైనాన్షియల్ సేవలు, విద్యుచ్ఛక్తి మరియు తంతితపాలా రంగాలు. అంతేకాకుండా, పబ్లిక్ రంగ సంస్థలలో లాభాల నిష్పత్తి ఎక్కువగా వుండడానికి కారణం అధికారిక ధరల **(administered prices or shadow prices)** ని పెంచడం ద్వారా అధిక లాభాలు గణించినట్లు కనబడే అవకాశం లేకపోలేదు. అధికారిక ధరల **(Administered Prices)** విధానం ద్వారా పబ్లిక్‌రంగ సంస్థల అసమర్థతని కప్పిపుచ్చుకునే అవకాశం వుందని గ్రహించండి.

## 12.4 పబ్లిక్‌రంగ సంస్థలు : సోవియట్ యూనియన్ మరియు భారతదేశం : ఒక పోలిక:

భారతదేశంలో పబ్లిక్‌రంగ సంస్థల స్థాపన వెనుక సోవియట్ నమూనా మన ప్రణాళికా కర్తల మనస్సులో బలంగా నాటుకుపోయింది. ముఖ్యంగా మొదటి ప్రణాళిక సంఘ అధ్యక్షుడు అయిన పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ సోవియట్ విజయం పట్ల ఎంతగానో ఆకర్షితులై మిశ్రమ ఆర్థిక వ్యవస్థను రూపొందించి పబ్లిక్‌రంగ సంస్థలకి ప్రాధాన్యతనివ్వడం జరిగింది. అయితే భారతదేశం ప్రజాస్వామిక సామ్యవాదాన్ని **(Democratic Socialism)** ఆచరిస్తే సోవియట్ యూనియన్ నిరంకుశ సామ్యవాదాన్ని **(Authoritarian or Totalitarian Socialism)** ఆచరించి ప్రణాళికా వ్యవస్థ ద్వారా ఆర్థికాభివృద్ధిని వేగవంతం చేసుకుంది. సోవియట్ రష్యాలో బోల్షవిక్ పార్టీ 1917 అక్టోబర్ విప్లవం ద్వారా సోషలిస్టు సొసైటీని మొదటగాను, కమ్యూనిస్టు సొసైటీని భవిష్యత్‌లోనూ స్థాపించే లక్ష్యం కలిగివుంది. దోపిడి వ్యవస్థని అంతమొందించే ఉత్పత్తి సాధనాలను సామ్యవాద యాజమాన్య వ్యవస్థ క్రిందికి తీసుకురావడం జరిగింది. **(Art. IV of the Constitution Union of Soviet Socialist Republics) Quoted in Jagadish Prakash, et. al., Administration of Public Enterprises in India, p. 36)** సోవియట్ రష్యాలో పబ్లిక్ రంగ సంస్థలు 1919 లో ఏర్పడ్డం జరిగింది. ఆనాడు ప్రైవేటు రంగంలోని పరిశ్రమలను జాతీయం చేయడం ద్వారా పబ్లిక్‌రంగ సంస్థలు వాడుకలోకి వచ్చాయి. సోవియట్ ప్రభుత్వం యొక్క లక్ష్యం పరిశ్రమలలోనూ మరియు వ్యవసాయంలోనూ ప్రత్యేకీకరణ సాధించడం మరియు శక్తివంతమైన పబ్లిక్ రంగాన్ని ప్రోత్సహించడంగా వుంది. అక్కడ పబ్లిక్‌రంగాన్ని ప్రభుత్వ రంగం **(State Sector)** అని పిలిచేవారు. భారతదేశంలో పబ్లిక్ రంగ సంస్థల స్థాపన జరిగినపుడు నెహ్రూ ఉద్దేశ్యం ప్రభుత్వీకరణ **(STATISM)** కాదు. భారీ మరియు మధ్య తరహా పరిశ్రమలన్నీ ప్రభుత్వ సంస్థల పరిధిలో వుండేవి. వ్యవసాయ రంగంలో స్టాలిన్ సమిష్టీకరణ **(Collectivisation of Agriculture)** ని 1920 లో ప్రవేశపెట్టాడు. 1957 లో ప్రాంతీయ ఆర్థిక మండలులను స్థాపించి ప్రభుత్వరంగ సంస్థలను నిర్వహించే బాధ్యతను అప్పజెప్పడం జరిగింది. 1959 నాటకి 2.5 లక్షల ప్రభుత్వ రంగ సంస్థలు ఉన్నాయి సోవియట్ యూనియన్‌లో. అదే భారతదేశంలో 2002 నాటికి 240 పబ్లిక్ రంగ సంస్థలు మాత్రమే పనిచేస్తున్నాయి. 1959 నాటికి రష్యాలో యింకొక లక్ష నిర్మాణంలో వుండడం జరిగింది. ఈ ప్రభుత్వ రంగ సంస్థలు స్వతంత్ర్య పబ్లిక్ కార్పొరేషన్‌లుగా నిర్వహించడం జరిగింది. ప్రభుత్వ డిపార్ట్‌మెంట్‌లుగాని, మంత్రిత్వ శాఖలుగాని వీటిని

నిర్వహించవు. ఈ పబ్లిక్ కార్పొరేషను పార్లమెంట్ చట్టాల ద్వారా ఏర్పడతాయి. భారతదేశంలో పబ్లిక్ కారొపొరేషన్‌లు పార్లమెంట్ చట్టాల ద్వారానే ఏర్పడ్డాయి. అయితే భారత్‌లో ప్రభుత్వ డిపార్ట్‌మెంట్ సంస్థలుగాను, కంపెనీలుగాను ఏర్పాటుచేయడం జరిగింది. రష్యాలో ఒక ప్రభుత్వరంగ సంస్థ యొక్క నిర్వహణ అంతా ఒక డైరెక్టర్ చేతిలో వుంటుంది. ఆ డైరెక్టర్‌కి సహాయం చేయడానికి ఒక ముఖ్య ఇంజనీర్ **(Chief Engineer)** వుంటాడు. అంతేకాకుండా ఎకౌంటెంట్ కూడా వుండి సహాయపడతాడు. దీంతో పాటుగా, 1958 లో పబ్లిక్ కార్పొరేషన్ పనితీరుని విశ్లేషించడానికి ఒక స్టాండింగ్ కౌన్సిల్ కూడా ఏర్పాటుచేయడం జరిగింది. పబ్లిక్ కార్పోరేషన్లని ఆడిట్ చేసే బాధ్యత విత్త మంత్రిత్వ శాఖది. ప్రభుత్వ రంగ సంస్థలని నిర్వహించే ప్రాంతీయ ఆర్థిక మండలులు రష్యాలో 105 వుండేవి. పబ్లిక్ కార్పొరేషన్లు వాటికి కావలసిన విత్తవనరులను ప్రభుత్వ బడ్జెట్ నుండి పొందుతారు.


రష్యాలో ఆహార ఉత్పత్తిని వేతన వస్తువులుగా **(Wage Goods)** పారిశ్రామిక వాడలలో ఉపయోగించి ఉత్పత్తి వేగవంతమై ముఖ్యంగా రక్షణరంగ ఉత్పిత్తి వేగంగా అభివృద్ధి సాధించి పశ్చిమ యూరప్ దేశాల నుండి ఎదురైన వ్యతిరేకతని తద్వారా ఏర్పడిన ఏకాకితనాన్ని రూపుమాప నిశ్చయించి ప్రభుత్వ రంగ సంస్థలని ఏర్పాటు చేసింది రష్యా. దీంతో మొదటి ప్రణాళిక (1929-32) రక్షణ పరిశ్రమలు, ఆటోమొబైల్ పరిశ్రమలు ఇతర మెటలర్జీకి సంబంధించిన లోహ పరిశ్రమలను పబ్లిక్‌రంగ సంస్థలుగా ఏర్పాటు చేయడం జరిగింది. ఈ ప్రణాళిక క్రింద 1500 పబ్లిక్‌రంగ సంస్థలు ప్రారంభమయ్యాయి. ఈ ప్రణాళికలో పారిశ్రామికీకరణ పూర్తి అయింది. మొత్తం ఈ కాలంలో 4500 కర్మాగారాలు స్థాపించబడ్డాయి. **USA** తర్వాతి స్థానాన్ని పారిశ్రామికీకరణ దిశగా రష్యా సాధించింది. తర్వాత, 3 వ ప్రణాళికలో 3000 పబ్లిక్ రంగ సంస్థలు స్థాపించబడ్డాయి. స్థూల పారిశ్రామిక ఉత్పత్తి ఈ ప్రణాళికలలో 6.5 రెట్లు పెరిగింది. భారీ పరిశ్రమలు 10 రెట్లు పెరిగాయి. మొత్తం పరిశ్రమలలో 75-80% పరిశ్రమలన్ని భారీ పరిశ్రమలే. శ్రామికులలో 3/4 వ వంతు భారీ పరిశ్రమలలో పనిచేస్తున్నవారే. 1970 దశకం నాటికి 50000 పబ్లిక్ రంగ సంస్థలు పనిజేస్తున్నాయి.

మొత్తం స్థూల జాతీయ వ్యవసాయ ఉత్పిత్తిలో 40-45 శాతం అంతా ప్రభుత్వ రంగ సంస్థల ద్వారా తయారు కాబడుతోంది. మొత్తం 20,000 ప్రభుత్వ రంగ సమిష్టి భూములలో **(State Forms)** వ్యవసాయోత్పత్తి జరుగుతోంది. 1970 లో ప్రత్తి ఉత్పత్తిలో 80 శాతం, పంచదార ఉత్పత్తిలో 90 శాతం, బంగాళాదుంపల ఉత్పత్తిలో 22% పాల ఉత్పత్తిలో 35 శాతం, పూలు ఉత్పత్తిలో 40 శాతం ప్రభుత్వ సమిష్టి భూములలో **(State Forms)** నే జరుగుతోంది. అయితే ప్రభుత్వ సమిష్టి భూములలో ఒక శ్రామికుని ఉత్పాదకత అమెరికాలోని వ్యవసాయ శ్రామికుని ఉత్పాదకతలో 1/10వ వంతుగాను, సోవియట్ పరిశ్రమలో శ్రామికుని ఉత్పాదకత అమెరికాలోని పరిశ్రమల రంగ ఉత్పాదకతలో 1/2వ వంతుగాను వుంది. **(Alec Nov. Estimates)**. ప్రస్తుతం సోవియట్ యూనియన్ యొక్క 25 కోట్ల ప్రజలకు 207 మిలియన్ టన్నుల ఆహార ఉత్పత్తి జరుగుతోంది. 1990 సం॥ నాటికి ఒక మనిషికి ఒక టన్ను ఆహార ధాన్యాలని తయారు చెయ్యాలని లక్ష్యం పెట్టుకోవడం జరిగింది.

దేశంలో రంగాలవారీగా మరియు ప్రాంతాల వారిగా ప్రణాళికలను తయారు చేయడం జరిగింది. వీటిని తయారుచేసే ముందర సోవియట్ ప్రణాళికలను దృష్టిలో వుంచుకోవడం జరుగుతుంది. ఈ ప్రణాళికలను రూపొందించేటప్పుడు కేంద్రీయ అధికారిక ప్రక్రియతోపాటు యాజమాన్య స్వతంత్రము మరియు వ్యక్తిత్వ చొరవ **(Individual Initiative)** కి ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతుంది. యిక్కడ "కాస్టు-ఎకౌంటింగ్" కి ప్రాధాన్యత ఇవ్వబడతుంది. అంటే వస్తుపరమైన భౌతిక ఎకౌంటింగ్ అన్నమాట. భారతదేశంలో విత్తసంబంధ ఎకౌంటింగ్ **(Financial Accounting)** ని అనుసరించడం జరుగుతోంది. ప్రభుత్వరంగ

సంస్థలపై (State Enterprises) ప్రాంతీయ మంత్రిత్వ శాఖలకు నియంత్రించే అధికారం కలదు. ఒక ప్రభుత్వ రంగ సంస్థ యొక్క ప్రణాళిక కేంద్ర ప్రణాళికా సంఘం అందించిన "నియంత్రణ సమాచారం" (Control Figures) పై ఆధారపడి తయారుచేయబడుతుంది. ఈ నియంత్రణ సమాచారం స్థూల ఉత్పత్తి, వేతన నిధి, లాభాలు, మొదలైన వాటి పరంగా ఇవ్వబడుతుంది. 1970 సం॥కి ఉత్పత్తిలో ఉన్న పారిశ్రామిక సంస్థలు 50,000. కర్మాగారాలలో 34 మిలియన్ల కార్మికులు పనిచేస్తున్నారు. ఒక కర్మాగారానికి 700 కార్మికులు చొప్పున ఉపాధిని పొందుతున్నారు. దీంట్లో 75% మంది భారీ పరిశ్రమలలో ఉపాధిని పొందియున్నారు. సోవియట్ పారిశ్రామికరంగం ప్రపంచంలో అత్యంత అధికంగా కేంద్రీకృతం (Increasing Concentration) అయిన పరిశ్రమగా చెప్పవచ్చు. సోవియట్ గణాంక సంస్థ (USSR Central Statistical Organisation) లెక్కల ప్రకారం శ్రామిక ఉత్పాదకత యొక్క సగటు సాంవత్సరిక ఉత్పాదకత రేటు, 1960-1975 కాలంలో, పరిశ్రమలలో 5.4 శాతం, వ్యవసాయరంగంలో 3.4 శాతం, మరియు నిర్మాణరంగంలో 5.2 శాతంగాను వుంది. శ్రామిక ఉత్పాదకతకి మరియు వేతన పెరుగుదల నిష్పత్తి 0.72 శాతంగావుంది. అంటే 1 శాతం కార్మిక ఉత్పాదకత పెరిగితే వేతనం 7.2 శాతం పెరుగుతుందన్నమాట. ప్రభుత్వ భూములలో (State Forms) ఉత్పాదకత కన్నా వేతన పెరుగుదల రేటు ఎక్కువ. సోవియట్ ఆర్థిక వ్యవస్థలో ప్రోత్సాహకాల (Incentives) పాత్ర చాలా ఎక్కువ. పారిశ్రామిక సంస్థల నిర్వహణ అంతా కూడా "ప్రజాస్వామిక కేంద్రీకరణ వాదం" (Democratic Centralism) మీద ఆధారబడి కేంద్రీకృత ప్రణాళిక (Centralised Planning) మరియు రంగాలవారిగా (sectoral) మరియు ప్రాంతాలవారిగా (territorial) ప్రణాళికను సమిష్ఠీకరణ చేయడం జరుగుతుంది. ఈ విషయాన్ని ఈ క్రింది చార్టులో (2) చూడగలరు.

చార్ట్ 2 : సోవియట్ ప్రణాళికా వ్యవస్థ




భారతదేశంలో సోవియట్ యూనియన్ మాదిరిగా ప్రభుత్వరంగ సంస్థలకి ఏ విధమైన ప్రణాళిక నిర్ణయించబడదు. అయితే భారత పబ్లిక్ రంగ సంస్థలో ప్రణాళికా లక్ష్యాలననుసరించి పనిచేయవలసివుంటుంది. పబ్లిక్‌రంగ సంస్థలు ఎక్కువగా ఖర్చు మీద దృష్టి సారిస్తాయికాని "అంతిమ ఫలితం" (End Result) మీద దృష్టి పెట్టవు. దీనికి కారణం ప్రభుత్వ బ్యూరోక్రాటిక్ పరిపాలనా విధానాలను ప్రభుత్వ సంస్థలో అనుసరించటమే. ఏ నిర్ణయం చేసినా "ఆడిట్ అభ్యంతరాలను" (Audit Objections) దృష్టిలో పెట్టుకుని తీసుకోవడం జరుగుతుంది. అంటే ఏ విధమైన నిర్వహణా వెసులుబాటు కేంద్ర ప్రభుత్వం అనుమానించకపోవడమే. భారత్‌లో పబ్లిక్‌రంగ సంస్థలు మూడు రకాలుగా నిర్వహించబడుతున్నాయి. అవి : డిపార్ట్‌మెంటల్ సంస్థలు (రైల్వేలు, తంతి, తపాల, మొదలైనవి). పబ్లిక్ కార్పొరేషన్లు (SBI, LIC, GIC మొదలైనవి) ప్రభుత్వ కంపెనీలు (HMT, HAL, BHEL, BHPV, SAIL, GAIC, IOL, IOC, etc.). వీటిలో డిపార్ట్‌మెంటల్ సంస్థలు పూర్తిగా ప్రభుత్వ ఆధీనంలో వుంటాయి.

పబ్లిక్ కార్పొరేషన్లకి పార్లమెంట్ చట్టం ఆధారం వుండి స్వతంత్రంగా వ్యవహరిస్తాయి. ప్రభుత్వ కంపెనీలు 1956 కంపెనీ చట్టం క్రింద రిజిస్టర్ కాబడి ఒక ప్రైవేటువ్యాపార సంస్థ ఎట్లాగయితే వ్యవహరిస్తోందో అట్లా దాని యొక్క కంపెనీ వ్యవహారాలను నిర్వహిస్తుంది. కేంద్ర ప్రభుత్వం పబ్లిక్‌రంగ సంస్థలను కొన్నింటిని వ్యాపార సంస్థలుగాను కొన్నింటిని వ్యాపారేతర సంస్థలుగాను మరికొన్నింటిని లాభనష్టాల ప్రసక్తిలేని సంస్థలుగాను తీర్చిదిద్దింది. ప్రభుత్వ రంగ సంస్థల దైనందిన వ్యవహారాలలో జోక్యాన్ని పరిమితం చేసి వాటికి తగిన 'స్వాతంత్ర్యాన్నిచ్చింది'. అయితే ఈ సంస్థలు సామాజిక న్యాయానికి లోబడి పనిజేసేవిగా మాత్రం ప్రభుత్వం నియంత్రిస్తూ వుంటుంది. భారత్‌లో పబ్లిక్‌రంగ సంస్థలు కేంద్రీకృత ప్రణాళిక లక్ష్యాలకనుగుణంగా వ్యవహరించిననూ సోవియట్ ప్రభుత్వ రంగ సంస్థలో మాదిరిగా కేంద్రీకృత ప్రణాళికా వ్యవస్థలో భాగంగా మాత్రంలేవు. సోవియట్ ప్రభుత్వ రంగ సంస్థలని స్టేట్ ఎంటర్‌ప్రైజెస్ అని, భారత్‌లో పబ్లిక్ ఎంటర్‌ప్రైజెస్ అని పిలుస్తారు. అంటే సోవియట్ రష్యాలో స్టేటిజమ్, భారత్‌లో మిశ్రమ ఆర్థిక వ్యవస్థ రూపుదిద్దుకున్నాయి. సోవియట్ రష్యాలో ప్రభుత్వ రంగ సంస్థల పాత్ర మొత్తం ఆర్థిక వ్యవస్థలో 70 శాతం నుండి 80 శాతం, భారత్‌లో 1/4 వంతు కన్నా తక్కువ భారత్ పబ్లిక్‌రంగ సంస్థలో స్థూల దేశీయోత్పత్తి, ఉపాధికల్పన, ఉత్పత్తి, మూలధన సంచయం, పొదుపు పెట్టుబడులు మొదలైన వాటి సమాచారం గడిచిన పేజీల్లో ఇదివరకే యివ్వడం జరిగింది.

## 12.5. భారత్‌లో పబ్లిక్‌రంగ సంస్థల భవిష్యత్ :

1991 లో ప్రారంభమైన సరళీకృత ఆర్థిక విధానాలలో భాగంగా పబ్లిక్ రంగ సంస్థల పరంగా ప్రభుత్వం యొక్క ఆలోచనలో పూర్తి మార్పు వచ్చింది. ఆనాటినుండి భారత్ ఆర్థిక వ్యవస్థని మరింతగా తెరచివుంటే విధానానికి కట్టుబడి విదేశీ పెట్టుబడిదారులను మరియు విదేశీ వస్తుసేవలను సరళీకృతంగా దేశంలోకి ఆహ్వానించే వ్యవస్థకి నాంది పలకడం జరిగింది. ఇది భారత్‌లోనే కాకుండా అనేక అభివృద్ధి చెందుతున్న దేశాలలో ఈ మార్పు వచ్చింది. అంటే ప్రపంచం అంతా "మార్కెట్టు వ్యవస్థ" వైపుకి పరుగులు తీస్తోంది. ప్రభుత్వ జోక్యానికి చరమగీతం పాడ్డం జరిగింది. అంటే కీన్స్ **(JM Kenes)** సిద్ధాంతంపోయి మరల ఆడమ్ స్మిత్ మార్కెట్ సిద్ధాంతాలు వాడుకలోకి వచ్చాయి. దీనికి 1991 భారత పారిశ్రామిక విధాన తీర్మానం అద్దం పట్టింది. **UK** లో మార్గరెట్ థాచర్ **(Margaret Thatcher)** యొక్క ప్రైవేటీకికరణ విధానం ప్రపంచంలో పబ్లిక్‌రంగ సంస్థల మనుగడని ప్రశ్నించింది. ఈనాడు సోవియట్ రష్యా యొక్క సోషలిజానికి తావులేకుండా పోయింది. 1993 లో సోవియట్ యూనియన్ 13 వేరు వేరు దేశాలుగా విడిపోయింది. అక్కడ ఆనాటినుండి మార్కెట్టు వ్యవస్థ ప్రారంభమైంది. సోషలిజం మరియు కమ్యూనిజం అనే పదాలకు ఈ రోజు అర్థం లేకుండా పోయింది. గాల్ బ్రెయిల్ **(Galbraith)** ప్రకారం "ఆర్థిక పరంగా సోషలిజం, వ్యవస్థ ప్రారంభ దశలలో చక్కగా పనిచేసింది. అయితే ఈనాటి క్రొత్త తరం వినియోగ సమాజం పరంగా ఈ సోషలిజం ఇమడలేక పోయింది" అని వ్యాఖ్యానించాడు **(Galbraith, Ideology in Retreat both in East and West, Majustream, 13, January, 1990).**

భారత్‌లో పబ్లిక్‌రంగ సంస్థల పనితీరు కూడా మారుతున్న ఆలోచనలకి అద్దం పడుతున్నాయి. పబ్లిక్‌రంగ సంస్థలలో అధికశాతం నష్టాల ఊబినుండి బయటపడలేని స్థితిలో వున్నాయి. ప్రజాధనం ఎంతో దుర్వినియోగం అవుతోంది. ముఖ్యంగా రాష్ట్ర విద్యుత్ బోర్డులు, రాష్ట్ర రోడ్లు, రవాణా సంస్థలో, నీటిపారుదల ప్రాజెక్టులు మొదలైనవి ఎంతో నష్టాలలో వున్నాయి. ఉదా॥ కి రాష్ట్ర విద్యుత్ బోర్డులలో నష్టాలు 1991-92 లో రూ. 4117 కోట్లుంటే 2001-02 లో రూ. 24063 కోట్లకి పెరిగిపోయాయి. అలాగే 1997-98 లో రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థలలో నష్టాలు రూ. 1282 కోట్ల మేర ఉన్నాయి. అయితే కేంద్ర ప్రభుత్వ సంస్థలు మాత్రం 1980-81లో రూ. 203 కోట్ల మేర నష్టాలలో వుంటే 2001-02లో రూ. 26,045 కోట్లమేర

లాభాల్ని ఆర్జించాయి. ఈ లాభాల్లో 50 శాతం లాభాలన్ని పెట్రోలియం సంస్థలనుండి వచ్చినవే. యింకా, ఈ లాభాల్లో అధికశాతం అధికారిక ధరల విధానం **(Administered Pricing Policy)** వల్ల వచ్చినవేకాని సంస్థల యొక్క సమర్ధతవల్ల కాదనేది ఒక వాదం.

ఈ కారణాల వల్ల "ప్రైవేటీకరణ వాదం" బలం పుంజుకుంది. అంటే పబ్లిక్‌రంగ సంస్థలను ప్రైవేటు రంగానికి అప్పజెప్పడానికి నిర్ణయాలు తీసుకోవడం జరిగింది. దీనిలో భాగంగా కేంద్ర ప్రభుత్వం "పెట్టుబడి ఉపసంహరణ విధానానికి" **(Disinvestment Policy)** కి శ్రీకారం చుట్టింది. 1991 పారిశ్రామిక విధాన తీర్మాన ప్రకటన తర్వాత కేంద్రంలో ఏర్పడిన కొయెలేషన్ ప్రభుత్వాలన్ని ఈ విధానానికి కట్టుబడి వుండడం గమనార్హం. శ్రీ వాజ్‌పేయి, భారత మాజీ ప్రధానమంత్రి, నేతృత్వంలోని ఎన్.డి.ఏ. ప్రభుత్వం అరుణ్‌శౌరి మంత్రిగా "పెట్టుబడుల మంత్రిత్వ శాఖని" ఏర్పాటుచేయడం జరిగింది. అయితే ఈ ప్రైవేటీకరణ కమ్యూనిస్టుల నుండి మరియు కార్మిక సంఘాలనుండి వ్యతిరేకత ఎదురౌతుంది. ఏ పబ్లిక్ రంగ సంస్థలని ప్రైవేటు పరం చేయాలన్నది సమస్య. అంతా నష్టాల ఊబిలో ఉన్న సంస్థలని ప్రైవేటు పరం చెయ్యాల, లాభాలలో వున్న సంస్థలని కూడా ప్రభుత్వ ప్రైవేటీకరణ విధానంలో భాగంగా ప్రైవేటుపరం చెయ్యాలా అన్నది సమస్య. మార్కెటు పోటీని ఎదుర్కొంటున్న పబ్లిక్ రంగ సంస్థలను ఏంచెయ్యాలి. మార్కెట్లు పోటీని తట్టుకొని ప్రైవేటు రంగ సంస్థల మాదిరిగా సమర్ధవంతముగా పనిచేస్తున్న సంస్థలను ఏంచెయ్యాలి. అసలు ప్రైవేటీకరణ అంటే వ్యాపార సంస్థల మధ్య పోటీని పెంచి ప్రజలకు నాణ్యమైన వస్తువులను తక్కువ ధరకు అందించడం. పోటీ వ్యవస్థలో ధర నిర్ణయం కేవలం మార్కెట్లలో వున్న డిమాండ్ సప్లైలపై ఆధారపడివుంటుంది. ఏకస్వామ్య ధోరణులు పోతాయి. పబ్లిక్ రంగ సంస్థలలో వాటి అసమర్ధ పనితీరుని, ధరలు పెంచడం ద్వారా ప్రజలమీద రుద్దుతారు. అంతేకాకుండా నాణ్యతాలోపం కూడా వుంటుంది. పోటీ వుంటేనే సమర్ధవంతమైన సంస్థలు వ్యాపారంలో వుంటాయి. అయితే కేంద్ర ప్రభుత్వానికి సామాజిక న్యాయం **(Socialistic Pattern of Society, 1956)** అనే బాధ్యత వున్న కారణంగా నాణ్యతకి సంస్థ సమర్ధతకి తిలోదకాలు యివ్వవలసిన పరిస్థితి ఏర్పడింది. అయితే ఈ రోజున కేంద్ర ప్రభుత్వం యొక్క బాధ్యతల స్వరూప స్వభావాలలో ఎంతో మార్పువచ్చింది. దీనికి తోడు ప్రపంచ దేశాలనుండి ఎదురవుతున్న పోటీని సమర్ధవంతంగా తట్టుకుని నిలబడే అవసరం ఈ రోజున భారత వ్యాపార సంస్థలకి ఎదురుగా వున్న ప్రధాన సమస్య. ఎందుకంటే మరింతగా తెరిచివుంటే ఆర్థిక విధానానికి కట్టుబడి వున్నది భారత ప్రభుత్వం. 2005 ఏప్రియల్ నుండి ప్రపంచ వ్యాపార సంస్థ **(W.T.O.)** నిబంధనల మేర విదేశీ వస్తుసేవలను స్వేచ్ఛగా ఆహ్వానించవలసిన భారత ప్రభుత్వం మీద వుంది. దీనివల్ల మన వ్యాపార సంస్థలు పోటీ తత్వాన్ని అలవరుచుకొని మార్కెట్టులో నిలదొక్కుకునే అవసరం ఎదురైంది. ప్రపంచ వ్యాపార సంస్థ తన నిబంధనల అమలుకి 10 సం॥ల కాలాన్ని యిచ్చింది. ఆ కాల పరిమితి ఏప్రియల్ 2005 లో ముగుస్తుంది. అందుచేత పోటీని తట్టుకుని నిలబడగలిగే పబ్లిక్ రంగ సంస్థలని కొనసాగించి పోటీని తట్టుకోలేని వాటిని ప్రైవేటుపరం చేయచ్చు. ఆ సంస్థలను లాభాల బాటలో నడిపించే సమర్ధత ప్రైవేటు వ్యాపార సంస్థలకు ఉన్ననూ, పబ్లిక్ రంగ సంస్థలను కొనగలిగే సామర్థ్యం ఏవో కొన్ని సంస్థలకు మాత్రమే వుంది. అందుచేత, ఈ సంస్థలలో వున్న పెట్టుబడి అంతా ప్రజల సొమ్ము కాబట్టి ఈ పబ్లిక్ రంగ సంస్థలను ఏ కొద్ది ధనిక వర్గాల చేతుల్లో పెట్టకుండా ఆ సంస్థలలో ప్రజలకి యాజమాన్య భాగస్వామ్యం **(Participation in the Equity Share Capital)** యివ్వాలి. అంటే పబ్లిక్‌రంగ సంస్థలను "పబ్లిక్ లిమిటెడ్ సంస్థలు" మార్చాలి. ఈ విధానాన్ని **UK** ప్రభుత్వం అనుసరిస్తోంది. ఆ దేశంలో ప్రభుత్వ రంగ సంస్థలైన ఎయిర్‌లైన్స్, స్టీల్ పరిశ్రమ, టెలికామ్ పరిశ్రమ, ఆటోమొబైల్ పరిశ్రమ, గ్యాస్ మరియు పెట్రోలియం పరిశ్రమలను ప్రజలకు అప్పజెప్పడం జరిగింది. అలాగే ఫ్రాన్స్‌లో కూడా పబ్లిక్ రంగ సంస్థలను ప్రజల పరం చేయడం జరిగింది. అలాగే మలేషియా, చైనా, దక్షిణ ఆఫ్రికా, స్పెయిన్, మరియు జర్మనీ దేశాలు ఇదే విధానాన్ని అనుసరించడం ద్వారా పెట్టుబడి ఉపసంహరణ విధానాన్ని అమలు చేశాయి. అలాకాక పబ్లిక్‌రంగ

సంస్థని మొత్తంగా ప్రైవేటు వ్యక్తులకు అమ్మకం పెట్టడం ద్వారా ధనికులు మరింత ధనికులుగా మారే అవకాశం వుంది. అంతేకాకుండా ఏకస్వామ్య ధోరణులు ప్రబలే అవకాశం కూడా లేకపోలేదు. ప్రజల భాగస్వామ్యం ఆహ్వానించేముందర పబ్లిక్‌రంగ సంస్థలు ఒకదానిలో మరొకటి విలీనం (Amalgamation) చేసే ప్రయత్నం కూడా హర్షదాయకం. అంటే కీలకరంగాలలో శక్తివంతమైన సంస్థ నష్టాలబాటలో వున్న సంస్థని తనలో విలీనం చేసుకోవడం అని అర్థం. ఉదా॥కి ONGC మాంగ్‌ళూర్ రిఫైనరీస్‌ని తనలో విలీనం చేసుకుంది. GAIL హాల్దియా పెట్రోకెమికల్స్‌ని తనలో కలుపుకుంది.

1991-92 నుండి 2002-03 వరకు పెట్టుబడి ఉపసంహరణ లక్ష్యంగా రూ.78,300 కోట్లు పెట్టుకోగా వాస్తవంగా రూ. 29,482 కోట్లమేర మాత్రమే పెట్టుబడుల ఉపసంహరణ జరిగింది. అంటే లక్ష్యంలో వాస్తవంగా పెట్టుబడి ఉపసంహరణ జరిగింది 37.6 శాతం మాత్రమే.

ప్రస్తుత పరిస్థితులలో పబ్లిక్‌రంగ సంస్థల పనితీరుని మెరుగుపరచవలసిన అవసరం వుంది. ప్రైవేటు రంగంతో పోటీ పడే స్వేచ్ఛను మరియు వ్యాపారానికి అవసరమైన అధికారాలను పబ్లిక్‌రంగ సంస్థలకివ్వాలి. యాజమాన్య నిర్వహణలో వృత్తిపరమైన నైపుణ్యాన్ని ప్రోత్సహించాలి (Professional Management). ప్రభుత్వ జోక్యం బాగా తగ్గించి నిర్వహణాధికారులలో పనిపట్ల శ్రద్ధ పెరిగేటట్లు అనేక ప్రోత్సాహకాలను (Incentives) అనగా ద్రవ్యపరమైన మరియు ద్రవ్యేతరమైన వాటిని ప్రవేశపెట్టాలి. ప్రభుత్వ పరిపానాధికారులను పబ్లిక్‌రంగ సంస్థల నిర్వహణాధికారులుగా ఉంచరాదు. అయితే ప్రభుత్వమే అతి పెద్ద మరియు ఏకైక వాటాదారు కావున వృత్తిలో తగిన నైపుణ్యం కల్గిన ప్రభుత్వోద్యోగిని పబ్లిక్‌రంగ సంస్థలో నియమించాలి. ఒక్కసారి నియమిస్తే మరి వెనక్కి వచ్చే అవకాశం లేకుండా చేయాలి. అంతర్గత కాస్టు ఎకౌంటింగ్‌ని (Cost Accounting) అమలు చేయాలి. ఈ పద్ధతుల ద్వారా పబ్లిక్‌రంగ సంస్థల పనితీరుని మెరుగు చేయడం ద్వారా భారత ప్రభుత్వం, సామాజిక బాధ్యతలను మెరుగైన రీతిలో నెరవేర్చవచ్చు.

## 12.6. సారాంశం

అభివృద్ధి చెందిన మరియు చెందుతున్న దేశాలలో ప్రణాళికా బద్ధ ఆర్థిక ప్రగతి పట్ల ఆలోచనను రేకెత్తించినది ఒకనాటి సోవియట్ యూనియన్ అనుసరించిన గోస్ ప్లాన్ మరియు దానియొక్క విజయం. భారత్ లాంటి అల్పాభివృద్ధి దేశాలలో వేగంగా ఆర్థికాభివృద్ధిని సాధించి సామాజిక న్యాయాన్ని పెంపొందించే ఏకైక సాధనంగా ప్రణాళికలు చేపట్టడం జరిగిందనడంలో సందేహం లేదు. భారత్‌లో ఆనాటి ప్రధాని పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ ద్వారా 1951 లో ప్రణాళికాశకం ఆరంభమైంది. అయితే భారత్‌లో ప్రజాస్వామ్యబద్ధ కేంద్రీకృత ప్రణాళిక (Democratic Centralised Planning) అయితే రష్యాలో నిరంకుశ కేంద్రీకృత ప్రణాళికా (Authoritarian Centralised Planning) అనుసరించడం జరిగింది. భారత్‌లో ప్రణాళికల ద్వారా ఎన్నో విజయాలు సాధించిననూ సోవియట్ రష్యా సాధించిన ఘనవిజయాన్ని భారత్ సాధించలేదనే చెప్పవచ్చు.

ప్రణాళిక అంటే ఒక ఆర్థిక ప్రణాళిక. అంటే కొరతగా వున్న వనరులను ఆర్థికాభివృద్ధిని వేగవంతం చేసే దిశగా ముందుగా నిర్ణయించిన లక్ష్యసాధనకనుగుణంగా పోటీపడుతున్న ప్రయోజనాలపరంగా అభిలషణీయంగా కేటాయించి ప్రజాశ్రేయస్సుని గరిష్ఠం చేయడమే ఆర్థిక ప్రణాళిక అంటే - రాబిన్స్ ప్రకారం ప్రణాళిక అంటే లక్ష్యాన్ని అనుసరించి ఒక క్రియాశీల విధానాన్ని అనుసరించడం. ఈ ప్రణాళికలో వనరులను సహేతుకంగా (Rational) గా ఉపయోగించడం జరుగుతుంది. ఈ ప్రణాళికాపధకం కేంద్రీకృతంగా జరుగుతుంది. భారత్ మరియు రష్యాలలో కేంద్రీకృత ప్రణాళికా సంఘాలు ఈ ప్రక్రియను చేపడతాయి. లక్ష్యాన్ని 5 లేక 7 సంవత్సరాలలో సాధించే ప్రయత్నం వుంటుంది. ప్రభుత్వ జోక్యం మరియు మార్కెట్టు వ్యవస్థ

నియంత్రణ వుంటాయి. రష్యాలో వనరులన్ని జాతీయం చేయబడి కేంద్రప్రభుత్వ అధీనంలో వుంటాయి. భారత్‌లో కొంత మేర మాత్రమే వనరులు జాతీయం కాబడివుంటాయి. మిశ్రమ ఆర్థిక వ్యవస్థ వుంటుంది. అంటే ప్రభుత్వ జోక్యం మరియు మార్కెట్టు వ్యవస్థ కలిసి జీవనం సాగిస్తాయి. మారిస్‌డాబ్ ప్రకారం ప్రణాళిక అంటే అంచనా వేసి జరగాలి అని ఆశించిన మరియు వాస్తవంగా జరిగినదానికి మధ్యన తేడాని అధిగమించడమే.

1929-33 కాలంలో ఏర్పడిన "మహా ఆర్థికమాంద్యం" పరిస్థితుల కారణంగా ప్రపంచవ్యాప్తంగా నిరుద్యోగిత పెరిగి (ఒక కమ్యూనిస్టు దేశాలలో తప్పించి) కేన్స్ ప్రతిపాదించిన ప్రభుత్వ జోక్యానికి గట్టిపునాది ఏర్పడింది. మార్కెట్టు రహిత లేదా నియంత్రించబడిన ఆర్థిక మార్కెట్టు వ్యవస్థ ప్రపంచదేశాల్లో రూపొందించబడింది. దీనినే మిశ్రమ ఆర్థిక వ్యవస్థ అని అంటారు. భారత్‌కూడా ఇదే విధానాన్ని అనుసరించి ఆర్థికాభివృద్ధిని వేగవంతం చేయ నిశ్చయించి. అభివృద్ధి చెందిన దేశాలు ముఖ్యంగా 2 వ ప్రపంచ యుద్ధం తర్వాత "పేదరిక విషవలయంలో" చిక్కుకుని బయట పడలేక మరింత పేద దేశాలుగా మారుతున్న తరుణంలో ప్రణాళిక పథకరచన ఒక ఆశాజ్యోతిగా కనబడింది. ఆర్థికాభివృద్ధి, స్థిరీకరణ, సామాజిక న్యాయం మొదలైన లక్ష్యసాధనకై ప్రణాళికలు ప్రయోగించడం జరిగింది. ప్రణాళికాబద్ధ ఆర్థిక వ్యవస్థలో ప్రభుత్వ చర్యలు ప్రజోపకారిగా వుంటాయి. ప్రైవేటు వ్యక్తుల నిర్ణయాలు వారికే లబ్ధిని చేకూరుస్తాయి. అందుచేత ప్రభుత్వ నిర్ణయాల ద్వారా సామాజిక ఉపాంత ఉత్పత్తిని గరిష్ఠం చేయవీలవుతుంది. యింకా అల్పాభివృద్ధి దేశాలలో అవస్థాపనాసౌకర్యాల కల్పన ఒక్క ప్రభుత్వమే పెట్టుబడి పెట్టి నిర్వహించగలదు. ప్రైవేటు వ్యక్తులు ముందుకు రారు. అందునా, వనరుల కొరతని అధిగమించడానికి ప్రణాళికే శరణ్యం. అయితే ప్రణాళికా యంత్రాంగాన్ని ఏర్పాటు చేయడం అల్పాభివృద్ధి దేశాలలో చాలా కష్టం. ఎందుకంటే సాంకేతిక నిపుణుల కొరత ఎక్కువ. అంతేకాకుండా అవినీతి, లంచగొండితనం కూడా ఎక్కువే.

ప్రణాళికావాదంలో లెజెఫెయిర్ మరియు సోషలిజం మధ్య వివాదం వుంది. ఈ వివాదం ముఖ్యంగా ఉత్పత్తి మరియు పంపిణీ పరంగా ఆర్థిక వ్యవస్థలో నియంత్రణ ఎంతమేర అదృశ్యంగా వుండాలి మరియు ఎంతమేర సదృశ్యంగా వుండాలి అన్నవాటిపై కేంద్రీకృతం అయ్యుంటుంది. అదృశ్యంగా వుండడం అంటే మార్కెట్టు వ్యవస్థ అని సదృశ్యంగా అంటే ప్రభుత్వ జోక్యంగా గుర్తు పెట్టుకోవాలి. లెఫ్టిస్టులు సామ్యవాదాన్ని రెటిస్టులు లెజెఫెయిర్‌ని బలపరచారు. మార్కెట్టు వ్యవస్థను నియంత్రించడానికి ప్రభుత్వ జోక్యం అవసరం. అంటే శ్రామిక న్యాయాన్ని పెంపొందించడానికి మార్కెట్టు వ్యవస్థ ప్రభుత్వం అజమాయిషీలో వుంచవలసిన అవసరం వుందనే వాదం వున్నది. ఈ రోజున అంటే 2 వ ప్రపంచ యుద్ధకాలం తర్వాత లెజెఫెయిర్‌ని నమ్మేవాళ్ళ సంఖ్య బాగా తగ్గిపోయింది. ప్రణాళికా వ్యవస్థ పట్ల అందరు ఆకర్షితులైనవాళ్ళే. ఉదా॥ అమెరికా న్యూ డీల్ విధానం ద్వారా ప్రభుత్వ జోక్యానికి శ్రీకారం చుట్టింది. ప్రభుత్వ జోక్యం ద్వారా ఆర్థిక వ్యవస్థని నియంత్రించడంలో, రెండు మార్గాలున్నాయి. ఒకటి, ప్రజలకు నచ్చ చెప్పడం ద్వారా ఫలితాన్ని సాధించడం. మొదటిదాన్ని "ప్రోత్సాహిక ప్రణాళిక" అని రెండవ దానిని "అధికారిక ప్రణాళిక" అని అంటారు. ఈ రెండవది నిరంకుశ ప్రణాళిక అని అంటారు. ప్రజల స్వేచ్ఛకు భంగం కల్గుతుంది. యిది సోవియట్ రష్యా ప్రణాళికగా చెప్పవచ్చు. ప్రోత్సాహిక ప్రణాళికలో మార్కెట్లని ప్రభుత్వం తగిన స్వేచ్ఛా స్వాతంత్ర్యాలు ఇచ్చి నియంత్రిస్తుంది. దీనిని ప్రజాస్వామిక ప్రణాళిక అని అనవచ్చు. భారత్‌లో అమలు అయ్యేది ఇదే ప్రణాళిక.

సోవియట్ రష్యాలో ప్రణాళికలకు 1929-32 కాలంలో ప్రారంభమైన మొదటి పంచవర్ష ప్రణాళికలో శ్రీకారం చుట్టడం జరిగింది. 1917 లో బోల్ష్విక్ విప్లవం తర్వాత శ్రామిక వర్గ ప్రభుత్వం ఏర్పడి దోపిడీరహిత ఆర్థిక వ్యవస్థ ఏర్పడి దేశం ఉత్పత్తి సాధనాలు అన్ని ప్రభుత్వం సామాజికీకరణ చేయడం జరిగింది. విప్లవంనాటి రోజుల్లో రష్యాలో "యుద్ధ కమ్యూనిజం" బలంగా వుంది. 1919 లో లెనిన్ ద్వారా "సాధారణ ప్రణాళిక" ప్రవేశపెట్టబడింది. ఇది జాతీయవిద్యుదీకరణ ప్రణాళిక అని అనవచ్చు.

1921 లో గోస్ప్లాన్ అనగా రాష్ట్రీయ ప్రణాళికా సంఘం స్థాపించడం జరిగింది. 1925-26 లో గోస్ప్లాన్ జాతీయ ప్రణాళికను "నియంత్రణ సమాచారం" ఆధారంగా తయారుచేసింది. 1955లో ఈ గోస్ప్లాన్‌ని రెండుగా విభజించడం జరిగింది. ఒకటి దీర్ఘకాల ప్రణాళిక సంఘం. రెండవది ప్రస్తుత ప్రణాళికా సంఘం. 1956 నాటికి ప్రణాళికలు పూర్తి అయ్యాయి. 1959లో మొదటిసారిగా 7 సం॥ల ప్రణాళిక ప్రారంభమైంది. సోవియట్ ప్రణాళికలలో వున్న ప్రత్యేకత ప్రణాళికా లక్ష్యాలను భౌతిక యూనిట్లలో నిర్ణయిస్తారు. పై స్థాయి నుండి క్రింది స్థాయి వరకు ప్రణాళికా లక్ష్యాలు నిర్ణయించబడతాయి. వీటిని సాధించే ప్రయత్నంలో కార్మికులకు అనేక ద్రవ్య మరియు ద్రవ్యేతర ప్రోత్సాహకాలుంటాయి. సోవియట్ ప్రణాళికల అంతిమ లక్ష్యం రక్షణ రంగంలో ప్రపంచంలో ఆధిక్యత సాధించి పశ్చిమ దీవులనుండి ఎదురయ్యే ఆర్థిక, రాజకీయ, సిద్ధాంతపరమైన ప్రమాదాన్ని త్రిప్పికొట్టడమే.

భారత్‌లో ప్రణాళికా వ్యవస్థ 1951లో ప్రారంభమై మిశ్రమ ఆర్థిక వ్యవస్థను రూపొందించి పబ్లిక్ రంగానికి పెద్దపీట వేసి ప్రైవేటురంగాన్ని శక్తివంచన లేకుండా ప్రోత్సహించడం జరిగింది. 1951 నుండి 2002 నాటికి 9 పంచవర్ష ప్రణాళికలు పూర్తి అయ్యాయి. మనది ప్రజాస్వామిక ప్రణాళికా విధానం కాబట్టి కేంద్ర ప్రణాళికా సంఘం ఆధ్వర్యంలో లక్ష్యాలు నిర్ణయించడం మరియు వనరుల సమీకరణ జరుగుతుంది. అయితే రష్యాలాగున క్రింది స్థాయివరకు లక్ష్యాల నిర్ణయం జరగుదు. ప్రణాళికల ద్వారా ఆర్థికాభివృద్ధిని వేగవంతం చేయడం, ధరల స్థిరీకరణ సాధించడం మరియు సమసమాజస్థాపనకి కృషి చేయడం జరుగుతుంది. ఈ విధానంలో పబ్లిక్‌రంగ సంస్థలో అనేక రంగాలలో స్థాపించబడి దేశాభివృద్ధిలో భాగం పంచుకోడం జరిగింది. భారత్‌లో ప్రణాళికలకు నాందీ ప్రస్తావన 1935 లో భారత ప్రభుత్వ చట్టం ద్వారా జరిగింది. 1938 లో జాతీయ ప్రణాళికా సంఘం ప్రారంభించబడి ప్రణాళికా వ్యవస్థకు ప్రోత్సాహం ఇవ్వడం జరిగింది. ఆ తర్వాత 1944 లో "బొంబేప్లాన్" తయారు చేయడం జరిగింది. యం.యన్. రాయ్ ఆధ్వర్యంలో "ప్రజాప్రణాళిక" ని తయారు చేసి వ్యవసాయ భూమిని జాతీయం చేయాలని సూచించడం జరిగింది. బ్రిటన్ ప్రభుత్వం కూడా ఒక ప్రణాళికా డిపార్టుమెంట్‌ని కూడా ఏర్పాటుచేసి ప్రణాళికలకు ప్రోత్సాహాన్నిచ్చింది. 1950 లో "ప్రణాళికా సంఘం" ఏర్పాటు చేయడం ద్వారా ప్రణాళికాబద్ధ ఆర్థిక ప్రగతికి శ్రీకారం చుట్టడం జరిగింది.

యిక పబ్లిక్ రంగ సంస్థల పాత్ర భారత్‌లో ఎట్లా వుందనే విషయానికి వస్తే, ఆర్థిక ప్రణాళిక మరియు సోషలిజం అనే జంట లక్ష్యాలు సాధించే ప్రక్రియలో భాగంగా భారత్‌లో పబ్లిక్ రంగ సంస్థలో స్థాపించబడ్డాయి. ప్రపంచంలో అన్ని దేశాలలోను ఈ లక్ష్యాలను చూడగలము. పబ్లిక్ రంగ సంస్థలేని దేశం ప్రపంచంలో లేదంటే అతిశయోక్తి కాదు. భారత్‌లో సోషలిజం పరంగా ఆలోచనలో 1931 లో ఆనాటి జాతీయ కాంగ్రెస్‌యొక్క కరాచీ సమావేశంలో ప్రారంభమయ్యాయి. ప్రభుత్వానికి కీలకరంగ పరిశ్రమలపై పట్టువుండాలని నిర్ణయించడం జరిగింది. ఆ నాటినుండి భారత్ భారీ మరియు కీలకరంగ పరిశ్రమలను పబ్లిక్‌రంగ సంస్థల రూపంలో నెలకొల్పడం పరిపాటి అయ్యింది. ఇదే ఆలోచనలను 1948, 1956, 1977, 1980 పారిశ్రామిక విధాన తీర్మానాలలో తేటతెల్లం చేయడం జరిగింది. దీంతో 1951 లో కేవలం 5 పబ్లిక్ సంస్థలతో ప్రారంభమైన ఈ ప్రక్రియ 2002 నాటికి 240 సంస్థలుగా పెరిగాయి. అయితే 1991 తీర్మానంలో సరళీకృత ఆర్థిక విధానాల్లో భాగంగా పబ్లిక్ రంగ సంస్థలపట్ల మోజుతగ్గింది.

భారత్‌లో పబ్లిక్ రంగసంస్థలు అవస్థాపనా సౌకర్యాలు మొదలుకుని భారీ పరిశ్రమలు మరియు వినియోగ వస్తువుల పరిశ్రమలలో స్థానాన్ని ఆక్రమించాయి. వాచీలు, బ్రెడ్‌లు కూడా పబ్లిక్‌రంగ సంస్థలు తయారు చేస్తున్నాయి. ఈ సంస్థలు ఎక్కువగా కేంద్రం మరియు రాష్ట్ర ప్రభుత్వాల ద్వారా నిర్వహించబడుతున్నాయి. ఈ సంస్థలలో కొన్ని పూర్తి వ్యాపార సంస్థలుగాను

అంటే లాభాపేక్ష కలిగినవి గాను, కొన్ని లాభనష్టాల ప్రస్తావన లేనివి గాను వున్నాయి. కొన్ని సామాజిక సేవ నిమిత్తం కొన్ని సంస్థలను ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సంస్థలు మూడు రకాలు. ఒకటి, డిపార్టుమెంటు సంస్థలు, రెండు పబ్లిక్ కార్పోరేషన్లు, మూడు ప్రభుత్వ కంపెనీలు, యివేకాక ఉమ్మడి రంగ కంపెనీలు, సహకార రంగ కంపెనీలు, స్వతంత్ర సంస్థలో కూడా వున్నాయి. 1951 లో 29 కోట్లతో పెట్టుబడి ప్రారంభమై 2002 నాటికి రు. 3,24,632 కోట్లకి పెట్టుబడి పెరిగింది. వీటిలో కేంద్ర ప్రభుత్వ అతి పెద్ద 10 సంస్థలలో పెట్టుబడి రు 1,48,193 కోట్లు. వాటిలో బి.యస్.యన్.ఎల్. అన్నిటికన్నా పెద్దసంస్థ. టర్నోవర్ని దృష్టిలో పెట్టుకుంటే అతి పెద్ద సంస్థలలో భారత చమురు సంస్థ (IOC) వుంటుంది.

కొన్ని సూచికల ద్వారా పబ్లిక్‌రంగ సంస్థల పాత్రని అంచనా వెయ్యచ్చు. మొదటిగా, స్థూలదేశీయోత్పత్తిలో పబ్లిక్ రంగ సంస్థల వాటా చూసినట్లైతే 1960-61 లో 8 శాతం వుండగా 1990-91 లో 24 శాతానికి పెరిగింది. ఈ వాటాలో అధిక శాతం వాటా అంతాకూడా డిపార్టుమెంటేతర సంస్థలనుండి వచ్చినదే. ఇదే రష్యాలోనైతే ఒకనాడు 80శాతం వరకు వుంది. రెండవది, మూలధన సంచయం ముఖ్యంగా నికర స్థిర మూలధనంలో వాటా 1981-91 కాలంలో 5.9 శాతంగా వుంది. దీంట్లో మరలా డిపార్ట్‌మెంటేతర సంస్థల వృద్ధిరేటు 8.7 శాతంగా వుంది. భారతదేశం మొత్తం నికర స్థిర మూలధన వృద్ధిరేటు 4.5 శాతంగా వుంది. మూలధనంలో యింకొక సూచిక స్థూల దేశీయ మూలధన సంచయంలో పబ్లిక్‌రంగ సంస్థల వాటా మొదటి ప్రణాళికలో 3.5 శాతం (స్థూల దేశీయోత్పత్తిలో) వుండగా 8 వ ప్రణాళికాంతానికి 9.2 శాతంగా పెరిగింది. దేశం మొత్తంలో ఇదే కాలంలో 10.7 శాతం నుండి 24.6 శాతంగా పెరిగింది. ప్రైవేటురంగంలో మూలధన సంచయంలో పెరుగుదల ఎక్కువగా వుంది పబ్లిక్ రంగ సంస్థలతో పోలిస్తే. అలాగే పబ్లిక్ రంగ సంస్థలో పొదుపును పెంచడంలో కూడా వెనుకబడివున్నాయి. అయితే పబ్లిక్ రంగంలో సంస్థలు పొదుపును పెంచడంలో కూడా వెనుకబడివున్నాయి. అయితే పబ్లిక్ రంగంలో వస్తూత్పత్తి - మూలధన నిష్పత్తి ప్రైవేటురంగంతో పోలిస్తే చాలా ఎక్కువ. ఎందుకంటే పబ్లిక్‌రంగ సంస్థల పెట్టుబడి ఎక్కువగా భారీ, కీలక రంగాలలో పెట్టడం జరిగింది. మూడవది, పబ్లిక్ రంగ సంస్థల ఏర్పాటులో ముఖ్య లక్ష్యం ఉపాధి అవకాశాలను పెంచడమే. పబ్లిక్ రంగం ప్రైవేటు రంగంతో పోలిస్తే అధిక మొత్తంలో ఉద్యోగ అవకాశాలను అందించింది. 2001 నాటికి పబ్లిక్ రంగ సంస్థలలో 191 లక్షల మంది ఉపాధిని పొంది యున్నారు. అనగా మొత్తం ఉద్యోగితలో 69 శాతం అన్నమాట. పబ్లిక్ రంగ సంస్థలలో రంగాలవారీగా ఉద్యోగితను చూసినట్లైతే పరిపాలనారంగం, మరియు సేవల రంగంలో 2001 లో 51.4 శాతం ఉద్యోగిత పొందడం జరిగింది. దీని తర్వాత పబ్లిక్‌రంగ సంస్థల మొత్తం ఉద్యోగితలో రెండవ స్థానాన్ని ఆక్రమించిన రంగం రవాణా, కమూనికేషన్స్ రంగాలు. ఉద్యోగితా పెరుగుదల రేట్లు చూసినట్లైతే 1976-91 కాలంలో ఉత్పాదకరంగం, సేవలరంగాలలో అధిక వృద్ధి నమోదు అయ్యింది. ఆర్థిక సవరణలు మొదలైన తర్వాత పబ్లిక్ రంగ సంస్థలలో ఉద్యోగితా కల్పన విషయంగా వెనుకబడింది. ప్రైవేటు రంగం ముందుంది. నాల్గవది, భారతదేశ ఉత్పత్తిలో అధిక శాతం పబ్లిక్‌రంగ సంస్థలలో జరుగుతోందనడం నిర్వివాదాంశం. కీలకరంగాలైన ఫ్యూయిల్ రంగంలో 100 శాతం ఉత్పత్తి అంతా పబ్లిక్ రంగ సంస్థలదే. స్టీల్, నాన్ ఫెర్రాస్ మెటల్స్‌లో అధిక శాతం పబ్లిక్‌రంగ సంస్థలలోనే తయారవుతోంది. ఐదవది పబ్లిక్ రంగ సంస్థలలో పెట్టుబడి గణనీయంగా పెరిగింది. 1973-74 లో పబ్లిక్ రంగ సంస్థల పెట్టుబడి మొత్తం దేశపెట్టుబడిలో 82.9 శాతం వుండగా 1992-93 నాటికి 73.3 శాతానికి తగ్గింది. ఆరవది, పబ్లిక్ రంగ సంస్థల అమ్మకాలు స్థాపించిన మూలధనంలో శాతంగా చూస్తే 1987-88 లో 146 శాతం వుండగా 2001-02 లో 123 శాతంగా వున్నాయి. సాంవత్సరిక అమ్మకాల వృద్ధిరేటు 13.5 శాతంగాను, స్థాపిత మూలధన వృద్ధిరేటు 14.9 శాతంగాను ఉంది. పదవది, ఇతర విషయాలుచూస్తే పబ్లిక్‌రంగ సంస్థల విస్తృతి కారణంగా ముఖ్యంగా భారీ కీలకరంగ పరిశ్రమల స్థాపన కారణంగా ప్రైవేటు రంగానికి ఉత్ప్రేరకంగా పనిచేశాయి. ప్రైవేటురంగం పబ్లిక్‌రంగం సంస్థలనుండి వెలువడే బహిర్గత ఆదాలు ఉపయోగించుకుని అభివృద్ధి చెందడం జరిగింది. అంతేకాకుండా

ఎగుమతులవృద్ధి, దిగుమతుల ప్రత్యామ్నాయికరణ, అంతర్గత విత్తవనరుల సమీకరణ, దేశ ఖజానాకు రెవెన్యూని పెంచడం, మొదలైన విషయాలలో పబ్లిక్‌రంగ సంస్థలు విశేష కృషి సల్పుతున్నాయి.

ప్రభుత్వంచే నడుపబడుతున్న పబ్లిక్‌రంగ సంస్థల పనితీరు చూసినట్లైతే, వీటి పనితీరుపై ప్రభుత్వ సామాజిక లక్ష్యాల భారంతో పబ్లిక్‌రంగ సంస్థలు సమర్థవంతంగా పని చేయలేకపోతున్నాయి. అయితే పబ్లిక్‌రంగ సంస్థలలో అత్యధిక శాతం వ్యాపార దృక్పథం కలిగిఉన్నవే. ప్రభుత్వానికి ఈ సంస్థలు జవాబుదారితనం కలిగివుండటంవల్ల ప్రభుత్వ నియమనిబంధనలకు లోబడి డబ్బుని ఖర్చు చేయడానికి చూస్తున్నారు కాని అంతిమ ఫలితాన్ని గురించి పట్టించుకోడం లేదు. దైనందిన కార్యక్రమాల్లో మితిమీరిన ప్రభుత్వ జోక్యం ఈ సంస్థలు సరిగ్గా పనిచేయడానికి ప్రతిబంధకాలు. ఈ కారణాలవల్ల నష్టాల బాటలో అధికంగా పబ్లిక్‌రంగ సంస్థలు నడుస్తున్నాయి. అయినప్పటికి చమురు, పెట్రోలియం, మొదలైన రంగాలలో మాత్రమే సంస్థలు లాభాల్లో నడుస్తున్నాయి. అయితే పన్నులు పోనూ నికర లాభం 1985 - 86లో 211 సంస్థలలో 1172 కోట్లుండగా, 2001-02 లో, 230 సంస్థలు రు. 26,045 కోట్ల లాభాన్ని ఆర్జించాయి. 9 వ ప్రణాళికలో ఎక్కువగా పబ్లిక్‌రంగ సంస్థలు లాభాలబాటలో నడిచాయి. రు. 26,045 కోట్ల లాభంలో 49 శాతం లాభం పెట్రోలియం పరిశ్రమలనుండి వచ్చినదే.

సోవియట్ యూనియన్ లో పబ్లిక్‌రంగ సంస్థలు భారత్‌లో పబ్లిక్‌రంగ సంస్థలతో పోలికచూస్తే, 1919లో రష్యాలో మొదటగా పబ్లిక్‌రంగ సంస్థలు ఏర్పడ్డాయి. అవి ప్రైవేటురంగ సంస్థలని జాతీయం చేయడం ద్వారా ఏర్పడ్డాయి. అక్కడ పబ్లిక్‌రంగసంస్థలు ప్రభుత్వవాదానికి **(Statism)** ప్రతీకలు. 1957లో పబ్లిక్‌రంగ సంస్థల నిర్వహణ బాధ్యతను ప్రాంతీయ ఆర్థిక మండలులకు అప్పజెప్పడం జరిగింది. 1959 నాటికి రష్యాలో 2.5 లక్షల ప్రభుత్వరంగ సంస్థలున్నాయి. ఇంకో లక్ష సంస్థలు ఆనాటికి నిర్మాణంలో ఉన్నాయి. వీటిని స్వతంత్ర పబ్లిక్ కార్పోరేషన్లగా నిర్వహించడం జరిగింది. ప్రభుత్వ డిపార్టుమెంటులుగాని మంత్రిత్వ శాఖలుగాని వీటిని నిర్వహించవు. ఈ కార్పోరేషన్లు పార్లమెంటు చట్టాల ద్వారా ఏర్పడ్డాయి. ఈ సంస్థలు రక్షణ రంగంలోనూ, ఆటోమొబైల్ రంగంలోను మొదటి ప్రణాళికా కాలంలో ఏర్పాటుచేసి పారిశ్రామికీకరణను పూర్తిచేసింది రష్యా. ఈ ప్రణాళికా కాలంలో 1500 సంస్థలు స్థాపించబడ్డాయి. మొత్తం ఉత్పత్తిలో అధికశాతం ప్రభుత్వరంగ సంస్థల ద్వారానే తయారవుతున్నాయి. వ్యవసాయ రంగంలో 20000 సమిష్టి ప్రభుత్వ భూములున్నాయి. వ్యవసాయోత్పత్తిలో 40-45 శాతం అంతా ఈ ప్రభుత్వ భూముల ద్వారానే జరుగుతోంది. ప్రణాళికా వ్యవస్థలో పబ్లిక్ రంగ సంస్థల ప్రణాళికను దేశప్రణాళికను దృష్టిలో పెట్టుకుని భౌతిక యూనిట్లలో తయారుచేస్తారు. ఈ ప్రణాళిక కేంద్రప్రణాళికా సంఘం అందించిన నియంత్రణ సమాచారంబట్టి వుంటుంది. 1970 లో ఉత్పత్తి చేస్తున్న సంస్థలు 50,000. వీటిలో 34 మిలియన్ల కార్మికులు ఉపాధి పొందుతున్నారు. రష్యాలో ప్రభుత్వరంగ సంస్థలని స్టేట్ ఎంటర్‌ప్రైజెస్ అని పిలవడానికి ఇష్టపడతారు.

చివరగా భారత్‌లో పబ్లిక్ ఎంటర్‌ప్రైజెస్ యొక్క భవిష్యత్ గురించిన ఆలోచన నిరాశాజనకంగా ఉందనే చెప్పాలి. 1991 లో ఆర్థిక సవరణలు వచ్చిన నేపధ్యంలో ఆర్థికవ్యవస్థని మరింతగా తెరచివుంచే నినాదానికి కట్టుబడి వుండడం జరిగింది. ఈ విషయాన్ని 1991 పారిశ్రామిక విధానతీర్మానంలో తేటతెల్లంగా వివరించడం జరిగింది. ప్రభుత్వ జోక్యంపట్ల రెండో ఆలోచన ప్రజల్లో చోటుచేసుకుంది. అంతా ప్రైవేటీకరణ దిశగా ఆలోచనలు సాగుతున్నాయి. అంటే ప్రపంచం అంతా మార్కెట్టు వ్యవధి వైపు పరుగులు వేస్తోంది. భారత్‌లో కూడా ఆ బీజాలు నాటుకున్నాయి. అంతర్జాతీయ విత్తసంస్థలు కూడా ఈ దిశగా భారత్‌మీద ఒత్తిడి తెస్తున్నాయి. దీనికితోడు పబ్లిక్‌రంగ సంస్థల పనితీరు సరిగాలేని కారణంగా ప్రభుత్వం ఆలోచనలో పడింది. దీని వెనుక అర్థం ప్రైవేటు రంగం మంచిగా పనిచేసే సంస్థ అనికాదు. అయితే భారత్‌లో ప్రైవేటీకరణ 1991 నుండి మొదలైంది. అయితే పెట్టుబడి ఉపసంహరణ దిశగా దేశం ప్రయాణంచేస్తోంది. 2002 నాటికి 29,482 కోట్ల మేర పెట్టుబడులు ఉపసంహరించడం

జరిగింది. దీంతో భారత్‌లో కూడా సోషలిజానికి తెరపడింది. అయితే పబ్లిక్‌రంగ సంస్థలకు తగిన అధికారులు, స్వేచ్ఛ యిచ్చిన ట్లైతే అవి లాభాల బాటలో నడుస్తాయనడంలో సందేహంలేదు. అయితే ఈ లోపున అంటే సంస్థలను పునరుజ్జీవింపచేసే ముందర బలహీనమైన వాటిలో విలీనం చేయడం, అదీ కుదరకపోతే పబ్లిక్ ఇష్యూని ఆహ్వానించడం చేయాలి. అంతే తప్ప ఏదో కొద్దిమంది ధనికవర్గానికి సంస్థలను అమ్మివేయడమనేది మంచిపని కాదు. ఎందుకంటే, ధనికులు మరింత ధనికులు అయ్యే ప్రమాదం ఉంది. అలాకాక ఒక సంస్థ నష్టాలలో నడుస్తున్నపుడు ఆ సంస్థలోని కార్మిక వర్గాలన్ని యాజమాన్య బాధ్యతలు అప్పజెప్పిన సంస్థ సరియైన మార్గంలో నడిచే అవకాశం ఉంది. అందుచేత పబ్లిక్‌రంగ సంస్థలను కాపాడవలసిన అవసరంవుంది.

## 12.7. పాఠంలోని ముఖ్యపదాలు

1. సోవియట్ ప్రణాళిక **(GOSPLAN)**
2. నిర్బంద సామూహీకరణ **(Forced Collectivisation)**
3. నిరంకుశ కేంద్రీకృత ప్రణాళిక **(Authoritarian or Totalitarian Centralised Planning)**
4. ప్రజాస్వామ్య కేంద్రీకృత ప్రణాళిక **(Democratic Centralised Planning)**
5. ఆర్థిక ప్రణాళిక **(Economic Planning)**
6. జోక్యసహిత **(Interventionist)**
7. సామాజిక ఉపాంత ఉత్పత్తి **(Social Marginal Product)**
8. బహిర్గత ఆదాలు **(External Economies)**
9. సామాజిక లాభం **(Social Benefit)**
10. ఆర్థికవృద్ధితో స్థిరీకరణ **(Growth with Stability)**
11. ప్రభుత్వ జోక్య రహిత (లెజెఫెయిర్ **LAISSER - FAIRE)**
12. శ్రామిక నిరంకుశాధికారం **(Dictatorship of Proletariat)**
13. ధర వ్యవస్థ **(Price Mechanism)**
14. అధికారిక ప్రణాళిక **(Planning by Direction)**
15. ప్రోత్సాహిక ప్రణాళిక **(Planning by Inducement)**
16. ధర నియంత్రణ **(Price Controls)**
17. శ్రామిక అసంపూర్ణ పంపిణీ **(Maldistribution of Labour)**
18. సూచన ప్రణాళిక **(Indicative Planning)**
19. కేంద్రీకృత ప్రణాళికా సంఘం **(Central Planning Commission)**
20. బోల్షివిక్ విప్లవం **(BOLSHEVIK REVOLUTION)**
21. సామాజీకరణ **(Socialisation)**
22. నియంత్రణ సమాచారం **(Control Figures)**
23. సమసమాజ స్థాపన **(Socialistic Pattern of Society)**
24. జాతీయ ప్రణాళికా సంఘం **(National Planning Committee)**
25. బొంబే ప్రణాళిక **(Bombay Plan)**

26. ప్రజా ప్రణాళిక **(People's Plan)**
27. దీర్ఘ కాల ప్రణాళిక **(Perspective Plan)**
28. ప్రణాళికా సలహా బోర్డ్ **(Advisory Planning Board)**
29. కేంద్ర గణాంక కార్యాలయం **(Central Statistical Office)**
30. భారీ పారిశ్రామిక సంస్థలు **(Large Industrial Houses)**
31. సాంకేతిక సామ్యవాదం **(Scientific Socialism)**
32. వేగవంతమైన ఆర్థికాభివృద్ధి **(Accelerated Economic Development).**
33. సాంఘికాభివృద్ధి **(Social Development)**
34. ఖాయిలా పడ్డ పరిశ్రమలు **(Sick Industries)**
35. నమోన ఉద్యమదారుడు **(Model Employer)**
36. భారీ కీలక రంగ పరిశ్రమాభివృద్ధి **(Commanding Heights)**
37. స్థూల దేశీయ మూలధన సంచయం **(Gross Domestic Capital Formation)**
38. అంతర్గత విత్త వనరులు **(Internal Monetary Resources)**
39. దిగుమతి ప్రత్యామ్నాయీకరణ **(Import Substitution)**
40. అధికారిక ధరలు **(Administered Prices)**
41. వ్యవసాయరంగ సమిష్ఠీకరణ **(Collectivisation of Agriculture)**
42. వేతన వస్తువులు **(Wage Goods)**
43. ప్రభుత్వ సమిష్టి భూములు **(State Forms)**
44. పెట్టుబడి ఉపసంహరణ విధానం **(Disinvestment Policy)**
45. ప్రపంచ వాణిజ్య వ్యవస్థ **(World Trade Organisation)**

## 12.8 నమూనా ప్రశ్నలు

1. ఆర్థిక ప్రణాళిక అంటే ఏమిటో వివరించి సోవియట్ యూనియన్ యొక్క ప్రణాళికకి మరియు భారత ప్రణాళికకి తేడాలు సరిపోల్చండి.
2. ఈ క్రింది రెండింటి గురించి వ్రాయండి
   ఎ) అధికారిక ప్రణాళిక
   బి) ప్రోత్సాహిక ప్రణాళిక
3. "ఆర్థిక ప్రణాళికను మరియు సామ్యవాదాన్ని సాధించే సాధనం పబ్లిక్ రంగ సంస్థ" వివరించండి.
4. భారతదేశ పారిశ్రమిక విధాన తీర్మానాలు ఆధారంగా పబ్లిక్ రంగ సంస్థల ప్రాధాన్యత గురించి వ్రాయండి.
5. పబ్లిక్ రంగ సంస్థల పాత్ర ఆర్థిక వ్యవస్థలో ఎట్లా వుందో వివరించండి.
6. సోవియట్ పబ్లిక్ రంగ సంస్థలకి, భారత పబ్లిక్ రంగ సంస్థలకి గల పోలిక వ్రాయండి.
7. 1991 పారిశ్రామిక విధాన తీర్మానం ద్వారా భారత పబ్లిక్ రంగ సంస్థల భవిష్యత్ ఏమిటో తెలియజేయండి.
8. మిశ్రమ ఆర్థిక వ్యవస్థ అంటే ఏమిటి? భారత్‌లో పబ్లిక్ రంగ సంస్థల పాత్ర ఎట్లా వుందో వివరించండి.
9. ఈ క్రింది వాటి గురించి వ్రాయండి.

a) భారత్‌లో పబ్లిక్ రంగ సంస్థల పుట్టుపూర్వోత్తరాలు వ్రాయండి.
b) పబ్లిక్ రంగ సంస్థలచే ఉపాధికల్పన.
c) మూలధన సంచయం పబ్లిక్ రంగ సంస్థలలో ఎట్లావుంది.
d) పబ్లిక్ రంగ సంస్థల పనితీరు వివరించండి.
e) వేర్వేరు రంగాలలో పబ్లిక్ రంగ సంస్థల పాత్ర ఎట్లావుందో చెప్పండి.

10. సరళీకృత ఆర్థిక విధానాలవల్ల (ఎ) ప్రణాళిక (బి) సామ్యవాదం (సి) పబ్లిక్ రంగ సంస్థలలో ఎటువంటి మార్పులు వచ్చాయో వ్రాయండి.

11. పెట్టుబడుల ఉపసంహరణ ప్రక్రియ భారతదేశ సామాజిక పరిస్థితులలో ఎంతవరకు సమంజసం?

12. "పబ్లిక్ రంగ సంస్థలు కమాండింగ్ హైట్స్‌ని చేరుకోవడంలో కృతకృత్యులయ్యాయి. అయితే పనితీరులో మాత్రం వెనుకబడివున్నాయి" కారణాలు విశ్లేషించండి.

13. ప్రణాళికను విజయవంతం చెయ్యాలంటే నిరంకుశ లేక అధికారిక కేంద్రప్రణాళికా వ్యవస్థ వుండాలా లేక ప్రజాస్వామ్య బద్ధ కేంద్రప్రణాళికా వ్యవస్థ ఉండాలా వివరించండి.

## 12.9. చదువదగిన గ్రంధాలు


1. **S.N. Raghavan** : **Public Sector in India - Changing Perspectives Asian Institute of Transport Development 1994, New Delhi.**
2. **B.P. Mathur** : **Public Enterprise Management, Mac Millan, 1993.**
3. **Jagdish Prakash, Nageswara Rao, Mata Badal Sukla** : **Administration of Public Enterprises in India, Himalaya Publishing House, 1994.**
4. **R.K. Mishra & Ravi Shankar** : **Public Enterprises in the World, Himalaya Publishing Co., 1986**
5. **Laxmi Narain** : **Principles & Practice of Public Enterprise Management, S. Chand & Co., 1997.**
6. **R. Dutt & KPM Sundaram**: **Indian Economy, S. Chand & Co., 2004**
7. **Uma Kapila (Ed)** : **Indian Economy Since Independence 2000-01, Academic Foundation, 2000.**
8. **W. Arthur Lewis** : **Development Planning, Unwin University Books, 1966.**
9. **W. Arthur Lewis** : **The Principles of Economic Planning George Alllen & Unwin, 1969.**
10. **Alec Nove** : **The Soviet Economic System, George Allen & Unwin, 1977.**

11. J.S. Uppal : Indian Economic Planning, Mac Millan Ltd., 1984.

12. George N Halen : Economic Systems, Oxford & IBH Publishing Co., 1977.

13. V.S. Mahajan : Planning & Socialistic Transformation of Indian Economy, Deep & Deep Publications, 1982, New Delhi.

14. Alak Ghosh & Sujit Kumar Ghosh : Planning Techniques & Indian Plans Wheeler, 1983.

15. Techniques of Planning, : S.S. Wagle, Vora & Co., 1961.

16. B.C.Tandon : Economic Planning, Chaitanya Publishing Co., 1975.

17. P.K. Dhar, : Indian Economy, its Growing Dimentions Kalyani Publishers, 2002.

18. Economic Survey : 2000-01, 2001-02, 2002-03.

19. EPW, May 29, 2004.

20. R.C. Dutt, : State Enterprises in a Developing Economy, 1990 Abhinav, New Delhi.

21. IPR, 1991, July 24, 1991

22. V.V. Ramandham : The UK Experience and Developing Countries, Rout Ledge, 1989.

23. Public Enterprise Survey : 2001-2002, 2002-2003 & Previous Issues.

24. Five Year Plan Documents

25. A.H. Hansen : Public Enterprise and Economic Development Routledge Kegan Paul Ltd., 1960.

26. K.N. Subrahmanyam : Economic Development & Planning in India Deep & Deep Publications, New Delhi 1988.


డా॥ దుర్గా ప్రసాద్

# ప్రణాళిక – ధర నిర్ణయ విధానం
## (PLANNING - PRICE MECHANISM)

**13.0 లక్ష్యం.**

ఈ పాఠ్యభాగం చదివిన తరువాత మీరు ఈ క్రింది అంశాలు తెలుసుకోగలుగుతారు.

(i) ధర నిర్ణయ విధాన స్వభావం
(ii) ధర నియంత్రణ సిద్ధాంతం
(iii) సోవియట్ యూనియన్ ధరన వ్యవస్థ
(iv) భారతదేశంలో ధరల విధాన వ్యవస్థ

విషయసూచిక


13.1 ఉపోద్ఘాతం
13.2 ధర నిర్ణయ విధాన స్వభావం
13.3 అల్పాభివృద్ధి దేశాలలో ధరల వ్యవస్థ
  13.3.1 ధరల నియంత్రణ సిద్ధాంతం
  13.3.2 అల్పాభివృద్ధి దేశాలలో ధరల నిర్ణయం
  13.3.3 ధర నియంత్రణ అమలు జరిపే విధానం.
  13.3.4 అల్పాభివృద్ధి దేశాలలో ధరనియంత్రణ అమలు.
13.4 సోవియట్ యూనియన్‌లో ధరల వ్యవస్థ
  13.4.1 స్టాలిన్ ధరల సిద్ధాంతం తర్వాతి పరిణామాలు
  13.4.2 ఉత్పత్తి ఖర్చుకన్నా అధికంగా ధర నిర్ణయం
  13.4.3 వ్యవసాయ ధరలు
13.4.5 భారతదేశంలో ధరల విధాన వ్యవస్థ
  13.5.1 కార్యనిర్వాహక ధరలు
  13.5.2 ద్వంద్వ ధరల విధానం
  13.5.3 మద్దతు ధరలు
  13.5.4 పారిశ్రామిక ఉత్పత్తుల ధరలు
  13.5.5 వ్యవసాయ ధరల విధానం
  13.5.6 పబ్లిక్‌రంగ సంస్థలలో ధరల విధానం
  13.5.7 ధరల తీరుతెన్నులు.
13.6 సారాంశం
13.7 ముఖ్య పదాలు
13.8 నమూనా ప్రశ్నలు
13.9 చదువదగిన గ్రంథాలు

## 3.1 ఉపోద్ఘాతం :

ఆర్థిక వ్యవస్థలో ఉత్పత్తి ప్రక్రియలన్ని ద్రవ్య సహిత ఆర్థిక విధానం మీద ఆధారపడివున్నాయి. ధర నిర్ణయం జరగాలి. ధర నిర్ణయం మీద ఆధారపడి ఆర్థికాభివృద్ధి యొక్క దిశ దశ నిర్ణయించబడతాయి. ఈ ధర నిర్ణయం రెండు రకాలుగా నిర్ణయించబడుతుంది. **ఒకటి,** స్వేచ్ఛాయుత ప్రైవేటు మార్కెట్టు ఆర్థిక వ్యవస్థలో మార్కెట్టు డిమాండ్ సప్లైల ఆధారంగా ధర నిర్ణయించబడే విధానం. **రెండు,** కేంద్రీకృత ప్రణాళికా సామ్యవాద వ్యవస్థలో ప్రణాళికా సంఘం ద్వారా ధర నిర్ణయించబడడం. ఏ వ్యవస్థలోనైనా నిర్ణయింపబడిన ధరలు వినియోగదార్ల యొక్క ప్రయోజనాల్ని గరిష్ఠం చేయడమే కాకుండా వనరుల యొక్క కొరతని ప్రతిబింబించవలసి వుంటుంది. మార్కెట్టు వ్యవస్థలో సంపూర్ణ పోటీ పరిస్థితులుండడంచేత వనరులు అభిలాషణీయంగా పోటీపడే ఉపయోగాల పరంగా కేటాయించబడి ఆర్థికాభివృద్ధి జరుగుతుంది. అదే ప్రణాళికా వ్యవస్థలో ప్రజల అవసరాలను దేశం మొత్తం మీద ఖచ్చితంగా ప్రణాళికా సంఘం అంచనావేసి ప్రజాభీష్టం ప్రతిబింబించేటట్లుగా కేటాయింపులు చేస్తుంది. ఈ ప్రయత్నంలో ధరలను అంనావేస్తుంది. ఒకనాటి సోవియట్ యూనియన్ ఈ విషయంగా ఎంతో విజయాన్ని సాధించింది. భారతదేశం సోవియట్ యూనియన్‌ని ప్రామాణికంగా చేసుకుని, ధర నిర్ణయ నియంత్రణ వ్యవస్థని ప్రణాళికాసంఘం ద్వారా అమలుజేస్తోంది. అయితే సోవియట్ యూనియన్ పరిస్థితులు వేరు, భారతదేశ పరిస్థితులు వేరు. భారత దేశం ప్రైవేటు మార్కెట్టు వ్యవస్థను కూడా ప్రోత్సహించేపనిని పెట్టుకుంది. 1991 తర్వాత సరళీకృత ఆర్థిక విధానాలు ప్రవేశపెట్టడం మూలంగా ప్రణాళికా బద్ధంగా ధర నిర్ణయ విధానంలో మార్పుని గమనించగలం. అంటే మార్కెట్టు శక్తులకు ప్రాధాన్యత పెరుగుతోంది. ప్రభుత్వం ఆర్థిక వ్యవస్థపైన పట్టుని కోల్పోతుంది. అయితే సంపూర్ణ పోటీ పరిస్థితులు యింకనూ ఏర్పడలేదు. అసంపూర్ణ పోటీ పరిస్థితులున్నంత వరకు ప్రభుత్వం ధర నియంత్రణ సమర్థవంతంగా జేయగల అవకాశం వుంది. ఈ విషయాలన్నింటిని ఈ పాఠ్యాంశంలో నేర్చుకోవడానికి ప్రయత్నం చేద్దాం. ఈ ప్రయత్నంలో ముందుగా ధర నిర్ణయ విధాన స్వభావాన్ని తెలుసుకుందాం. తర్వాత ధరల నియంత్రణ గురించి అర్థం చేసుకోవడానికి ప్రయత్నం చేద్దాం. అటు తర్వాత సోవియట్ ధరల వ్యవస్థ గురించి భారతదేశ ధరల వ్యవస్థ గురించి వివరంగా చర్చిద్దాము.

## 13.2 ధర నిర్ణయ విధాన స్వభావం :

ధర నిర్ణయ విధానం అనేది ఒక ఆర్థిక వ్యవస్థ స్వేచ్ఛాయుత మార్కెట్టు వ్యవస్థని అనుసరిస్తోందా లేక ప్రణాళికా బద్ధ ఆర్థిక వ్యవస్థని అనుసరిస్తోందా అనే విషయం మీద ఆధారపడి వుంటుంది. ఒక స్వేచ్ఛాయుత మార్కెట్టు వ్యవస్థలో అన్ని ఆర్థిక ప్రక్రియలు మార్కెట్టు ద్వారా అనగా డిమాండ్ మరియు సప్లై శక్తులపై ఆధారపడి నిర్ణయించబడిన ధర చేత కొనసాగింపబడుతూ వుంటాయి. అనగా ఏ వస్తుసేవలని తయారు చెయ్యాలి, ఎంత పరిమాణంలో తయారు చెయ్యాలి, మరియు ఉత్పత్తి కారకాలను ఏవిధంగా ఉపయోగించాలి మొదలైన అన్ని విషయాలు "ధరల వ్యవస్థ"పై ఆధారపడి ఒక ఉత్పత్తిదారుడు తను తయారు చేయబోయే వస్తుసేవల పరంగా సాపేక్ష వ్యయాన్ని మరియు ప్రయోజనాన్ని అంచనా వేస్తాడు. అదే ప్రణాళికా బద్ధ వ్యవస్థలో "ధరల వ్యవస్థ"ని ప్రభావితం చేసేది ఒక్క దేశ కేంద్రీకృత ప్రణాళికా సంఘం మాత్రమే. అంటే ధర, మార్కెట్టు ద్వారా కాకుండా కేంద్ర అధీకృత ప్రణాళికా సంఘం ద్వారా నిర్ణయించబడతాయి. అంటే మార్కెట్టు వ్యవస్థ వుండబోదు. అసలు ఒక వస్తువు ధర ఆ వస్తువుకు సంబంధించిన సాపేక్ష కొరత మరియు ప్రయోజనం మీద ఆధారపడి నిర్ణయించబడుతుంది. యిట్లా నిర్ణయించబడిన ధరలో ప్రజల కోర్కెలు మరియు అవసరాలు ప్రతిబింబిస్తాయి. అందుచేత మార్కెట్టు వ్యవస్థలో **(free enterprise economy)** ధర డిమాండ్ మరియు సప్లై పై నిర్ణయించబడుతుంది. దీంట్లో సంపూర్ణ పోటీ వ్యవస్థ వుంటుంది. అదే ప్రణాళికా వ్యవస్థలో ప్రణాళికా సంఘమే ప్రజల అవసరాలు, కోర్కెలు, వనరుల లభ్యత, వనరుల

ఉపయోగం, ప్రజల యోగక్షేమం , మొదలైన అంశాలు దృష్టిలో పెట్టుకుని ధర నిర్ణయం చేస్తుంది. యిట్లా నిర్ణయింపబడిన ధర సరియైనదా కాదా అన్న విషయం పెద్ద వాదనకి దారితీస్తుంది. దీంట్లో ఆర్థిక, సామాజిక, రాజకీయ, ప్రాంతీయ సమస్యలు దాగివున్నాయి. యిట్లాంటి ధర నిర్ణయం సోవియట్ యూనియన్‌లాంటి పూర్తి నియంత్రిత వ్యవస్థలోనే అత్యంత క్లిష్ట సమస్య అయి కూర్చుంది. ఇంక భారతదేశం లాంటి ప్రజాస్వామ్య మిశ్రమ ఆర్థిక వ్యవస్థలో ఎంత కష్టమో ఆలోచించండి. ఆర్థిక శాస్త్ర పితామహుడు అయిన ఆడమ్ స్మిత్ సంపూర్ణపోటీ వ్యవస్థలో ధరల వ్యవస్థని "అదృశ్య హస్తం" **(Invisible Hand)** అని పిలవడం జరిగింది. అంటే ఈ ధరల వ్యవస్థ ద్వారా డిమాండ్ మరియు సప్లై ఎల్లప్పుడు సమతౌల్యంలో వుంటాయని, ఏదైనా తేడా వస్తే అది ఆటోమాటిక్‌గా సరిదిద్దబడి సమతౌల్య స్థితి ఏర్పడుతుందని ఆడమ్ స్మిత్ ఆదిగా గల సాంప్రదాయ ఆర్థిక శాస్త్రవేత్తలు చెప్పడం జరిగింది. ప్రణాళికా బద్ధ ఆర్థిక వ్యవస్థ డిమాండు సప్లైలను సమతౌల్య స్థితికి చేర్చడం ప్రణాళికా సంఘానిదే బాధ్యత. భారత్‌లో మరి స్వేచ్ఛాయుత మార్కెట్టుని తగు నియంత్రణలలో అనుమతించడం జరుగుతోంది. కేంబ్రిడ్జి ఆర్థిక శాస్త్రవేత్త మరియు నవ్య సాంప్రదాయ ఆర్థిక శాస్త్రవేత్తలలో ప్రథముడు అయిన ఆల్‌ఫ్రెడ్ మార్షల్ యొక్క శిష్యుడు అయిన జాన్ మేనార్డ్ కేన్స్ సూచనల మేరకు మార్కెట్టు తనంతటతానుగా వుంటుందన్న వాదన మహా ఆర్థిక మాంద్యం **(Great Depression)** కాలంలో అనగా 1929-33 పిరియడ్‌లో వీగిపోయింది. అప్పుడు కేన్స్ ప్రభుత్వ జోక్యంతో మార్కెట్టు వ్యవస్థని నియంత్రించి నిరుద్యోగితను మరియు తదితర సమస్యలను నివారించవచ్చన్న వాదననూ ఆలంబనగా చేసుకుని భారత దేశంలాంటి ప్రపంచ దేశాలు తగు నియంత్రణలలో ధర నిర్ణయం ద్వారా డిమాండ్ సప్లైలను సమతౌల్యం స్థితిలో వుండే మాదిరిగా ప్రయత్నం చేయడం జరుగుతోంది. అయితే ఈ విషయంలో సోవియట్ యూనియన్ కేన్స్ ఆలోచనకు ముందే ధరల వ్యవస్థని రూపొందించింది.

కార్ల్‌మార్క్స్ శ్రామిక విలువ సిద్ధాంతం **(Labour Theory of Value)** ద్వారా ఒక వస్తువు విలువ నిర్ణయించబడుతుందని అన్నాడు. అంటే వస్తువులో ఇమిడియున్న శ్రమవిలువ ఎంతైతే వుందో దాని ప్రకారం వస్తు విలువ నిర్ణయింపబడుతుందని అనడం జరిగింది. ఆడమ్ స్మిత్ కూడా ఈ సిద్ధాంతాన్ని చెప్పడం జరిగింది. అయితే మార్క్స్ ఒక సామ్యవాద వ్యవస్థలో అంటే సోవియట్ యూనియన్ లాంటి ఆర్థిక వ్యవస్థలో ధర నిర్ణయం ఎట్లా జరగాలో వివరించలేదు. లెనిన్ ద్వారా సోవియట్ యూనియన్ స్థాపించబడినప్పటికి ధర నిర్ణయం గురించి లెనిన్ ఆలోచించలేదు. వాన్ హాయక్ ఏమన్నాడంటే "ఆర్థిక జీవన విధానం అంతా కూడా చారిత్రక పరీక్షలాధారంగా నిర్ణయింపబడిందే తప్ప వేరే విధానాల ద్వారా కాదు' అని చెప్పడం జరిగింది. అంతే ధరల వ్యవస్థ ఖచ్చితంగా రూపొందలేదు. దీనివలన, ప్రణాళికా బద్ధ ఆర్థిక వ్యవస్థలో ధరల వ్యవస్థ పట్ల అనేక విమర్శలు తలయెత్తాయి. ఉదా॥కి డచ్ ఆర్థిక శాస్త్రవేత్త ఎన్.జి. పియర్‌సన్ ఏమని విమర్శించాడంటే "సామ్యవాద ఆర్థిక వ్యవస్థ ధరలు ఎట్లా నిర్ణయించబడతాయో సోవియట్ నాయకత్వం తెలియజేయలేదు. అందుచేత, విలువ నిర్ణయ సమస్య దీర్ఘకాలంగా సమస్యగా తయారైంది" అని అన్నాడు. దీంతో ఎంతోమంది ఆర్థిక శాస్త్రవేత్తలు ఈ విషయంగా ఆలోచన చేయడం జరిగింది. 1920లో మొదటగా లడ్‌విక్ వాన్ మైజెస్ **(Ludwig Von Mises)** దీని గురించి, అంటే ప్రణాళికా వ్యవస్థ లేదా సామ్యవాద వ్యవస్థలో ధర నిర్ణయం గురించి ఆలోచన చేయడం జరిగింది. ఈయన ఆలోచన ప్రకారం "ఆర్థిక పరమైన అంచనా అనేది ఒక ప్రణాళికా వ్యవస్థలో దుస్సాధ్యం అని అనడం జరిగింది. అట్లా లెక్కవేయడం మిథ్య అవుతుంది, అని కూడా అన్నాడు. అటువంటి అంచనాలు అనగా ధర నిర్ణయం లేనట్లయితే ఆర్థిక వ్యవస్థ లేనట్లే అని అంటూ అపుడు సామ్యవాదం హేతుబద్ధ ఆర్థిక వ్యవస్థని రద్దుపరుస్తుందని" అన్నాడు. అలాగే జర్మనీకి చెందిన సాంఘిక శాస్త్రవేత్త అయిన మేక్స్ వెబర్ **(Max Weber)** ప్రకారం, హేతుబద్ధ ఆర్థిక అంచనాలు వినిమయం **(Exchange)** వున్నటువంటి మరియు ద్రవ్య ఆర్థిక వ్యవస్థ యున్నట్టి వ్యవస్థలో చక్కగా జరుగగలవని, ప్రణాళిక లేదా సామ్యవాద ఆర్థిక వ్యవస్థలో అసాధ్యం" అని వివరించాడు. ఈ విధమైన విమర్శ ప్రణాళికా వ్యవస్థలో ధరల వ్యవస్థ పట్ల చేయడానికి అనేక కారణాలున్నాయి. ముఖ్యంగా సంపూర్ణ పోటీవున్న మార్కెట్టు

వ్యవస్థలో ధరల వ్యవస్థ ద్వారా వినియోగదారులు ఉత్పత్తి దారులు వస్తు కొనుగోళ్ళు అమ్మకాల ద్వారా గరిష్ఠ ప్రయోజనం పొందుతారు. ఎందుకంటే ప్రజలకు ఏ వస్తువు కొనుగోలు చేయాలి, ఏ వస్తువు ఉత్పత్తి చేయాలి అన్న విషయాలన్ని స్వేచ్ఛాయుత పోటీ మార్కెట్టు ద్వారా నిర్ణయించబడతాయి. తద్వారా వనరులని మార్కెట్టు వ్యవస్థ ద్వారా అభిలాషణీయంగా పంపిణి అవుతాయి. యిటువంటి ప్రయోజనం పోటీరహిత లేదా ప్రణాళికా బద్ధ వ్యవస్థలో జరగదు. యిలా ఎందుకు జరుగుతుందంటే, వాన్‌హాయక్ మాటల్లో చెప్పాలంటే, "కేంద్రీకృత ప్రణాళికలో స్వతసిద్ధంగా వున్న సమస్యల వలన ధరల నిర్ణయ వ్యవస్థపరంగా తీవ్ర అసంతృప్తి నెలకొంటుంది అని అన్నాడు. వాన్‌హాయక్ ప్రకారం, ఏ ఆర్థిక వ్యవస్థ అయిన విజయం సాధించాలంటే ఈ క్రింది అంశాలను దృష్టిలో వుంచుకోవాలి అని అన్నాడు. అవి :

**(i)** వినియోగదారులకి వాస్తవంగా వ్యవస్థ ద్వారా అందేజేయబడే వస్తువులు, మరియు **(ii)** కేంద్ర అధికారిక యంత్రాంగం యొక్క హేతుబద్ధ మరియు హేతురహిత నిర్ణయాలు. వాన్‌హాయక్ ఈ రెండు పరీక్షలలోనూ ప్రణాళికా బద్ధ ఆర్థిక వ్యవస్థ వెనుకబడి వుంటుంది.

అంతేకాకుండా, ప్రణాళికాబద్ధ ఆర్థిక వ్యవస్థలో ద్రవ్యసంబంధ లాభాపేక్షని రద్దుచేయడంగాని, అణచివేయడంగాని జరగడం వల్ల దేశం మొత్తం మీద వినియోగదారుల కోర్కెలు మరియు డిమాండ్లు అశ్రద్ధ చేయడం జరుగుతుంది. యింకా చెప్పాలంటే, "లాభం పట్ల మక్కువ, లాభార్జన చేయాలన్న దీక్ష, మరియు లాభాన్ని ఆర్జించగలిగే అవకాశం వుందన్న అంచనా అనేవాటి కారణంగాగాని యజమానిలోనూ, ఉత్పత్తిదారునిలోనూ, వ్యాపారస్తునిలోనూ, హోల్‌సేల్ వర్తకునిలోనూ, షాపు యజమానిలోనూ ఒక గొప్ప శక్తి మరియు నిలకడ మనస్తత్వం ఆర్థిక ప్రక్రియను కొనసాగించేటట్లు పురికొల్పుతుంది". లాభాపేక్ష వంటి ప్రోత్సాహకానికి, తెలిసిన, ప్రత్యామ్నాయం మరొకటిలేదు. అదే లేకపోతే ఉత్పత్తి స్తంభిస్తుంది. ఈ సందర్భంలో ప్రణాళికా వ్యవస్థ అసంధర్భోచితంగా వుంటుంది. ఎందుకంటే ధరల వ్యవస్థ ద్వారా ఆటోమాటిక్ ఉత్పత్తి ప్రక్రియ కొనసాగింపబడే విషయంలో శక్తి విహీనం అయినటువంటిది. ఖచ్చితమైన ధరల వ్యవస్థ ప్రణాళికా వ్యవస్థలో వుండబోదు.

స్వేచ్ఛాయుత మార్కెట్టు వ్యవస్థలో మూలధనం మీద చేసిన పెట్టుబడిమీద గరిష్ఠ రాబడి వచ్చే అవకాశం ఒక ఆర్థిక వ్యవస్థకి వస్తుందనడంలో సందేహం లేదు. మూలధనం వేర్వేరు ఉత్పత్తిదారుల పరంగా అభిలాషణీయంగా పంపిణీ అవుతుంది. తద్వారా లాభార్జన చేసే అవకాశం వుంటుంది. ఇటువంటి కేటాయింపు ప్రణాళికా బద్ధ ఆర్థిక వ్యవస్థలో జరగదు. ఈ విషయంగా, **G.N.Halen** ప్రకారం, "ఒక్క మార్కెట్టు వ్యవస్థలో మాత్రమే డిమాండ్ సప్లయిలు సమతౌల్యంలో వుండి ధర నిర్ణయవిధానం జరిగే అవకాశం వుంది. అటువంటి మార్కెట్టులో అనేకమంది అమ్మకందార్లు మరియు అనేక మంది కొనుగోలుదార్ల మధ్యన పోటీవుంటుంది. ఈ పోటీవల్ల అమ్మకందార్లు అధికంగా కొనుగోలు చేసే ప్రయత్నం మరియు కొనుగోలుదార్లు సప్లైని తక్కువ చేసే ప్రయత్నం జరిగి జరిగి చివరకి ఒక ధర, అనగా సాధారణ ధర **(Normal Price)** ఏర్పడి డిమాండ్ సప్లైలు సమతౌల్యంలో వుంటాయి. దీనిని సాధారణ ధర అని ఎందుకు అంటామంటే ఈ ధర దగ్గర అందుబాటులో వున్న వస్తు సప్లై, ఎక్కువకాదు, తక్కువ కాదు. అంతా సరిగ్గా అమ్ముడైపోతుంది. పెట్టుబడిదారి ఆర్థిక వ్యవస్థలో, మూలధన మార్కెట్టులో వడ్డీరేటు నిర్ణయం జరుగుతుంది. ఇక్కడ అంటే మూలధన మార్కెట్టులో మూలధనాన్ని అమ్మడానికి వచ్చినవారు మరియు దాని

కొనుగోలుదార్లు స్వేచ్ఛాయుత పోటీ మార్కెట్టులో కలుసుకుంటారు. వారియొక్క ప్రవర్తన ద్వారా డిమాండు, సప్లైలు నిర్ణయింపబడి వడ్డీరేటు నిర్ణయించబడుతుంది. అక్కడ మూలధన మార్కెట్టు సమతౌల్య స్థితిలో వుంటుంది. అయితే ఒక సామ్యవాద వ్యవస్థలో అటువంటి వడ్డీ నిర్ణయం అసాధ్యంగా చెప్పవచ్చు. సామ్యవాద కేంద్రీయ అధికారిక వ్యవస్థలో మూలధనాన్ని ఉపయోగించే విధివిధానంలో డిమాండు వుండబోదు మరియు సప్లై కూడా వుండదు. అంతా కేంద్ర ప్రణాళికా యంత్రాంగం నిర్ణయిస్తుంది. అని హామ్ అనడం జరిగింది.

స్వేచ్ఛాయుత పోటీ మార్కెట్టులో కొనుగోలుదార్లుకాని, అమ్మకందార్లుగాని ధరని ప్రభావితం చేయజాలరు. మార్కెట్టు ద్వార నిర్ణయించబడిన ధర దగ్గర మాత్రమే వారి లావాదేవీలు జరుపుకోవాల్సి వుంటుంది. **(Hence, buyers and sellers in a perfect Market are "PRICE TAKERS")**. ఒక సామ్యవాద వ్యవస్థ మార్కెట్టు అటువంటి శక్తిని కోల్పోతుంది. ప్రభుత్వ యంత్రాంగ నియంత్రణలకు లోబడి పనిచేస్తూ వుంటుంది. అంటే డిమాండు, సప్లైలను ప్రభుత్వమే నిర్ణయిస్తుంది. అంటే వస్తు విలువను నిర్ణయించేది ప్రభుత్వమే కాని సాపేక్ష కొరతలు, ప్రయోజనాలు కాదు. ఈ వ్యవస్థలో వనరుల కేటాయింపు అభిలాషణీయంగా **(Optimum Allocation of Resources)** ఎట్లా సాధించబడుతుంది. ఉదా॥కి దీర్ఘ కాలంగా బలపడిన నిరుద్యోగితను ఒక సామ్యవాద వ్యవస్థలో నివారించడం అంత తేలిక కాదు. అదే పెట్టుబడిదారి వ్యవస్థలో నిరంతరం నవకల్పన లేదా కొత్త ఉత్పత్తి పద్ధతులు ప్రవేశపెట్టటం, కొత్త మార్కెట్లు కనుగొనడం, కొత్త వనరులు కనుగొనడం, కొత్త ప్రయోజనాన్ని సృష్టించడం మొదలైన ప్రక్రియవల్ల నిరుద్యోగిత పూర్తిగా నివారింపబడే అవకాశం వుంది. శ్రామిక వర్గం, ధరల వ్యవస్థని అమోదించినట్లయితే, వారి జీత భత్యాల నిర్ణయ విషయంలో, అతికొద్ది మంది మాత్రమే నిరుద్యోగులుగా వుంటారన్నది నిర్వివాదాంశం. ఎందుకంటే శ్రామిక ఖర్చుపై ఆధారపడి నిరుద్యోగిత మరియు ఉద్యోగిత నిర్ణయించబడుతుంది.

పోటీ మార్కెట్టు వ్యవస్థలో పోటీ స్వేచ్ఛగాను, సంపూర్ణంగాను, మరియు స్వచ్ఛంగానూ వుండి ఏకస్వామ్య ధోరణులు పోటీకి అడ్డంకిగా వుండబోవు. యిటువంటి లాభాపేక్ష ఆర్థిక వ్యవస్థలో ధర నిర్ణయ విధానంలో పరస్పర ధర సంబంధాల **(Reciprocal price relations)** లో కూడుకుని ఆర్థిక వ్యవస్థని ఒక సమతౌల్య స్థితికి చేరుస్తుంది. ఈ స్థితిలో ఉత్పత్తి కారకాలన్ని కూడా పనిలో నియోగించబడి ఆమోదయోగ్యమైన సాధ్యమైనంత ఆధిక ధరని ఉత్పత్తి కారకాల యొక్క సేవకి ప్రతిఫలంగా చెల్లించబడతాయి. ఈ ఉత్పత్తికారకాలు రాబడిరూపంలో అత్యంత శక్తివంతమైన డిమాండుని పూర్తిస్థాయి వస్తూత్పత్తి ద్వారా ఈ సమతౌల్య స్థితిలో ధర దానంతట అదే మార్పుచెందక ధర నిర్ణాయక విషయంలో మార్పురావడం ద్వారా సమతౌల్యస్థితి మార్పుచెందుతుంది. డిమాండులో మార్పులు సప్లైలో మార్పులనుబట్టి సమతౌల్య స్థితిమారుతుంది. డిమాండులో మార్పులు ధరలు మరియు ఆదాయాల బట్టే కాకుండా వ్యక్తుల యొక్క విలువపరంగా వున్న అభీష్టత **(Individual's preferences towards a commodity's value)** లో మార్పుని బట్టి కూడా వుంటుంది. ఉదా॥కి ఒక వస్తువుపట్ల మరియు దాని విలువ లేదా ప్రయోజనం పట్ల వ్యక్తులు సుముఖత వ్యక్తం చేస్తున్నారా లేక విముఖత వ్యక్తం చేస్తున్నారా అనే దాని మీద ఆధారపడి డిమాండు నిర్ణయించబడుతుందని వేరే చెప్పనక్కరలేదు. అలాగే సప్లై కూడా ధరల మీదనే కాకుండా ఎన్నో ఇతర అంశాలమీద ఆధారపడి వుంటుంది. ఉదా॥కి ఉత్పత్తికారకాల సప్లై పైన, అనగా జనాభా పరిమాణం మరియు కంపోజింగ్ మీద, మరియు వనరులు మరియు మూలధన వస్తువులు పైన ఆధారపడి సప్లై నిర్ణయించబడుతుంది. దీంతోపాటుగా సాంకేతిక పరిజ్ఞాన స్థితిపై

కూడా ఆధారపడివుంటుంది. ఈ కారణాల చేత సమతౌల్య స్థితిలో మార్పు అంటే అసమతౌల్య స్థితి ఏర్పాడ్డానికి ముఖ్య కారణం వ్యక్తుల యొక్క కోర్కెలు. ఈ కోర్కెలను వ్యక్తుల యొక్క కొనుగోలు శక్తి మీద **(Purchasing Power)** ఆధారపడి కొలవడం జరుగుతుంది. యింకా ఉత్పత్తి కారకాల లభ్యతలో మార్పులు మరియు సాంకేతిక పరిజ్ఞానంలో మార్పుపై ఆధారపడి అసమతౌల్యస్థితి లేదా సమతౌల్య స్థితి నిర్ణయించబడుతుంది. ఎప్పుడైతే ఈ మార్పులు ఏర్పడ్డాయో, కొత్త పోటీ ప్రక్రియలకు అవకాశమేర్పడుతుంది. దీంతో కొత్త అభిలాషణీయస్థితిఏర్పడుతుంది. కాబట్టి ధరల నిర్ణయ విధానాన్ని తెలుసుకోవాలనే ముందుగా ఒక సమతౌల్య స్థితి వున్నప్పుడు, ఆర్థిక వ్యవస్థలో పైన ఉదహరించిన మార్పుల వల్ల సమతౌల్య స్థితి దెబ్బతిని అసమతౌల్యస్థితి ఏర్పడినప్పుడు ధరల వ్యవస్థలో సర్దుబాట్లద్వారా తిరిగి సమతౌల్యస్థితి ఎట్లా ఏర్పడుతుందో తెలుసుకోవడం ద్వారా ధరల నిర్ణయ విధానాన్ని తెలుసుకునే పరిస్థితి వుంటుంది.

పై విషయాన్ని తెలుసుకోవడానికి ఒక ఉదాహరణ తీసుకుందాము. ఒక క్రొత్త ఉత్పత్తి పద్ధతి ప్రవేశపెట్టబడిందని అనుకుంటే, దీనివల్ల శ్రామికుల స్థానే మూలధనాన్ని ప్రత్యామ్నాయంగా వాడే అవకాశం లభించింది. దీంతో అదివరకు వున్న సమతౌల్యస్థితి దెబ్బతింటుంది. ఎందుకంటే ఉత్పత్తి కారకాల డిమాండులో మార్పు వచ్చింది కాబట్టి, దీంతో ఉత్పిత్తికారకాల ధరలలో మార్పు వస్తుంది. దీంతో వాటి డిమాండ్ మారుతుంది. వాటి ఆదాయాలలో మార్పువచ్చి వినియోగ వస్తువుల డిమాండు మారుతుంది. దీంతో వస్తువు ధరని ఉత్పత్తి ఖర్చుని తగ్గించడం ద్వారా తగ్గించవలసి ఏవుంటుంది. పోటీ వత్తిడివల్ల కూడా ఈ పరిస్థితి వుంటుంది. ఒక వస్తువు ధర తగ్గిస్తే ఇతర వస్తువుల డిమాండులో మార్పు వస్తుంది. ఈ మార్పువల్ల అంటే డిమాండు మార్పువల్ల ఉత్పత్తికారకాల డిమాండు తిరిగి మారుతుంది. ఈ పరిస్థితి అనంతంగా జరుగుతూనే వుంటుంది. ఈ పరిస్థితి వల్ల మూలధన వస్తువుల నిమిత్తం ఋణ నిధులకు **(Loanable funds)** డిమాండు పెరుగుతుంది. దీంతో వడ్డీరేటు పెరుగుతుంది. శ్రామికులకు డిమాండు తగ్గిన కారణంగా వారి వేతన రేటు తగ్గి క్రొత్త ఉత్పత్తి పద్ధతులు ప్రవేశపెట్టబడని పరిశ్రమలలో మూల స్థానంలో చవకగా దొరికే శ్రామికులను నియమించడం జరుగుతుంది. అపుడు పోటీ వల్ల వస్తువు ధర తగ్గుతుంది. డిమాండు వ్యాకోచత్వం **(Elasticity or Demand)** ని బట్టి వస్తు వినియోగం పెరగడంకాని, తగ్గడంకాని, లేదా స్థిరంగా వుండడంగాని జరుగుతుంది. వ్యాకోచత్వం ఎక్కువగా వుంటే వినియోగం పెరిగి ఉత్పత్తి కారకాలకి డిమాండు పెరుగుతుంది. వ్యాకోచత్వం తక్కువగా వుంటే తగ్గించబడిన ధరతో బాటు వినియోగ వ్యయం తగ్గిపోతుంది. అయితే వినియోగదారుల వద్ద కొనుగోలుశక్తి వున్న కారణంగా, వారు ఇతర వస్తువుల పట్ల కోరిక పెంచుకుంటారు. దీంతో ఆ వస్తువుల డిమాండు పెరిగి ఉత్పత్తి కారకాల డిమాండు కూడా పెరుగుతుంది. ఈ మార్పులవల్ల ఉత్పత్తి మరియు ఉత్పత్తికారకాల కేటాయింపులలో మార్పులు వస్తాయి. ఈ పరిస్థితిలో వినియోగ దారుని సమతౌల్య స్థితి ఎక్కడ ఏర్పడుతుందంటే వినియోగదారుడు చెల్లించే ధర అతడు పొందిన ఉపాంత ప్రయోజనానికి సరిపోయినప్పుడు. అలాగే ఉత్పత్తి కారకుని సమతౌల్య స్థితి ఎక్కడ ఏర్పడుతుందంటే ఏ ధర దగ్గరైతే అతని సేవలను పూర్తిగా సప్లై చేయడానికి ఇష్టపడతాడో లేదా శ్రామికుడు సప్లై చేయదల్చుకున్న సేవలకి పొందిన ధరకన్నా అధికంగా మార్కెట్టులో ఎక్కడా ధర పొందనటువంటి స్థితిని శ్రామిక ఉత్పాదకత సేవల సమతౌల్య స్థితి అని అనవచ్చు. అంటే శ్రామికుని నిజవేతనం అతని సేవలయొక్క ఉపాంతసప్లైకి సరిపోవాలన్నమాట. యింక వ్యాపారస్తుని విషయానికొస్తే, అతనికి రాగల రాబడి అతన్ని వ్యాపారంలో కొనసాగింపబడేటట్లుగా ఎక్కువకాదు, తక్కువ కాదన్నట్లుగా వుండి ఉత్పత్తిని మరీపెంచకుండా మరి తగ్గించకుండా వుండేటటువంటి స్థితిని ఉత్పత్తి దారుని సమతౌల్య స్థితిగా చెప్పవచ్చు. ఈ స్థితిలో అతను సాధారణ లాభాలను మాత్రమే గడించగలదు.

స్వేచ్ఛాయుత మార్కెట్టు వ్యవస్థ యింత సులభకరంగా పనిచేయడానికి కారణం ఈ వ్యవస్థలో సంపూర్ణ ఉద్యోగిత ఉండడమే. ఈ వ్యవస్థలో ఉత్పత్తికారకాలను ఒకరంగం నుండి యింకొక రంగానికి తేలికగా మార్చుకునే వీలుంటుందని అనుకోవచ్చు. అలాగే పొదుపు అంతాకూడా ఆటోమాటిక్‌గా పెట్టుబడిగా మారుతుందని కూడా అనుకోవచ్చు. వాస్తవంగా యిట్లాంటి వ్యవస్థ వుండడం దుర్లభం.

పైన వివరించిన ధరల వ్యవస్థ పనితీరు అంతాకూడా నిర్దిష్టమైన వేర్వేరు ధరల మధ్యన వున్న సంబంధాలపై ఆధారపడివుంటుంది. అయితే ఈ విధానం అంతాకూడా ఒక సులభతరమైన ఆర్థిక నమూన పరంగా తగిన విధంగా చెప్పుకోవడం జరిగింది. మార్కెట్టు ఆర్థిక వ్యవస్థ విధివిధానం అంతాకూడా ధరలవ్యవస్థపై ఆధారపడివుంది. అయితే, స్వేచ్ఛా సామ్యవాదులు **(Liberal Socialists)** పైన ఉదహరించిన నిర్దిష్ట ధరల నిర్ణయ విధానం అంతా కూడా సామ్యవాద ఆర్థిక వ్యవస్థలో కూడా ( అటువంటి ధరల వ్యవస్థ) ఉండగలదన్న ధీమాని వ్యక్తం చేశారు. అయితే వారు సామ్యవాద ఆర్థిక వ్యవస్థలో ధరల వ్యవస్థ పనితీరు ఆటోమాటిక్‌గా అంటే మార్కెట్టు వ్యవస్థ మాదిరిగా ఉండజాలదు అని మాత్రం అన్నారు. మార్కెట్టు వ్యవస్థలో ధర నిర్ణయం మార్కెట్టు ద్వారా జరుగుతుందని తెలుసుకున్నాము. ఒక సామ్యవాద వ్యవస్థలో ఉత్పత్తి సాధనముల ధరలను ప్రభుత్వమే నిర్ణయిస్తూ, తరచుగా ధరలను సర్దుబాట్లను కూడా చేస్తూవుంటుంది. ఎందుకంటే ఉత్పత్తి సాధనములన్నీ ప్రభుత్వ అధీనంలో వుంటాయి కాబట్టి. ఈ సామ్యవాద ఆర్థిక వ్యవస్థలో వ్యక్తిస్వేచ్ఛకి స్థానం లేదు. అంతా ప్రభుత్వమే నడిపిస్తుంది. మార్కెట్టు వ్యవస్థలో వ్యక్తి స్వేచ్ఛయే గీటురాయి. మార్కెట్టు వ్యవస్థలోని స్వేచ్ఛకు కొన్ని పరిమితులు కూడా వున్నాయి. మార్కెట్టులో ప్రవేశపెట్టబడిన వస్తువు పరంగా వ్యక్తులు వస్తు ఎన్నిక చేసుకోవలసి వుంటుంది. మార్కెట్టులో ఏ వస్తువుని అమ్మకానికి పెడితే దానినే కొనుగోలు చేయాలి. తర్వాత, వ్యక్తుల కొనుగోలు శక్తిని బట్టి వారి వినియోగం వుంటుంది. కొనుగోలు శక్తి తక్కువ వుంటే వినియోగం తక్కువ వుంటుంది. వ్యక్తుల వృత్తిపరంగా కూడా మార్కెట్టు వ్యవస్థలో పరిమితులుంటాయి. ఒక వ్యక్తి యొక్క విద్యాస్థాయిని బట్టి అతని వృత్తి నిర్ణయించబడుతుంది. శ్రామికుని సేవల సప్లై పరంగా ఆలోచిస్తే మార్కెట్టు వేతన రేటు దగ్గర అతని శ్రామిక సేవలను సప్లై చేయవలసి వుంటుంది. మార్కెట్టులో డిమాండు లేకపోతే శ్రామికులు తమ సేవలను సప్లైచేయలేరు. ఇదే పరిస్థితి ఉత్పత్తి దారుల విషయంలోకూడా ఉంది. ఆదాయ వ్యత్యాసాలు మార్కెట్టు వ్యవస్థలో ప్రబలంగా ఉండే అవకాశం ఉంది. ఎందుకంటే మార్కెట్టు వ్యవస్థ ప్రభుత్వానికి ఏవిధమైన పాత్ర వుండదు. కాబట్టి ఆదాయ వ్యత్యాసాలు తగ్గించే అవకాశం లేదు. మార్కెట్టు వ్యవస్థలో వ్యక్తులు స్వార్థంతో పనిచేస్తారు కాబట్టి వ్యక్తులు వారి బాగోగులు చూసుకుంటారు. కాని ప్రక్కవాడి శ్రేయస్సును పట్టించుకోరు. ఎవరైనా నిరుద్యోగిగా ఉంటే దాని నుంచి వచ్చే కష్టనష్టాలు ఆ వ్యక్తే అనుభవించాలి. అయితే మార్కెట్టు వ్యవస్థలో నిరుద్యోగిత అనేది ఉండబోదు. అంటే మార్కెట్టు వ్యవస్థలో వ్యక్తులమధ్య సహాయసహకారాలు ఉండవు. పోటీ నెలకొని ఉంటుంది. చివరగా మార్కెట్టు వ్యవస్థలో ప్రభుత్వరంగ సంస్థలకి ప్రాధాన్యత వుండదు. అయితే ప్రభుత్వానికి మార్కెట్టు వ్యవస్థలో సాంఘిక వస్తువులను అందించడంలో ప్రధాన పాత్రవుంది. ఉదా॥కి వరద నియంత్రణ ప్రభుత్వమే కల్పించగలదు. దానికి కావలసిన విత్త వనరులను పన్నుల ద్వారా సమీకరించగలదు.

## 13.1 ప్రణాళికాబద్ధ ఆర్థిక వ్యవస్థలో ధర నిర్ణయవిధానం యొక్క అవశ్యకత :-

ప్రణాళికాబద్ధ ఆర్థిక వ్యవస్థలో ధర నిర్ణయం ప్రభుత్వమే చేబడుతుంది. ఎందుకంటే ఉత్పత్తి సాధనాలన్ని ప్రభుత్వం యొక్క యాజమాన్యం క్రింద వుంటాయి. అందుచేత మార్కెట్టు వ్యవస్థకి, ప్రణాళికా వ్యవస్థకి ధర నిర్ణయ విషయంగా ఎంతో వ్యత్యాసం వుంది. పోటీ మార్కెట్టు వ్యవస్థలో వినిమయ విలువలు **(Exchange Values)** గరిష్ఠం అవుతాయని అనుకోవచ్చు. అదే మార్కెట్టు వ్యవస్థయొక్క విజయంగా ఆర్థిక శాస్త్రవేత్తలు చెప్పడం జరిగింది. వినిమయ విలువలు గరిష్ఠం అవ్వడమంటే

మార్కెట్టులో డిమాండ్ మరియు సప్లై శక్తులద్వారా ధర నిర్ణయింపబడి ఆ ధర దగ్గర వినిమయం జరుగుతుంది. అది వస్తు మార్కెట్టు అయినా లేక శ్రామిక మార్కెట్టు అయినా. ప్రణాళికా వ్యవస్థలో సమాజం యొక్క ముఖ్యంగా ఆధునిక సమాజం యొక్క అన్ని అవసరాలు దృష్టిలో వుంచుకోవడం జరుగుతుంది. దీంట్లో సాంఘిక సమర్థతకి **(Social efficiency)** ప్రాముఖ్యత ఇవ్వబడుతుంది. మార్కెట్టు వ్యవస్థలో ఆర్థికపరమైన సమర్థతకి ఎక్కువగా ప్రాధాన్యత యిస్తారు. అంటే ఉత్పత్తి ఖర్చుని దృష్టిలో వుంచుకుని మార్కెట్టు ధర దగ్గర ఉత్పత్తి అంతా అమ్మకం జరిగి సాధారణ లాభాలను గడిస్తే అదే ఆర్థికపరమైన సమర్థత **(Economic Efficiency)** గా చెప్పవచ్చు. దీన్ని బట్టి చూస్తే రెండు వ్యవస్థలలోనూ "విలువ నిర్ణయ విధానం" వెనుకగల పరిస్థితులు వేరువేరుగా వుంటాయని చెప్పుకోవచ్చు. అయితే కొంతమంది ఆర్థిక శాస్త్రవేత్తల ప్రకారం ముఖ్యంగా బార్బారా వూట్టన్ **(Mrs. Barbara Wootton)**, మరియు వెబ్స్ **(Webbs)** ప్రకారం మార్కెట్టు వ్యవస్థ **(Free Enterprise Economy)** లో ధర నిర్ణయ విధానం ద్వారా వినియోగదారుల యొక్క సంతృప్తి అభిలాషణీయంగా వుండగలదన్న వాదనని కొట్టిపారేశారు. వీరు ఏమన్నారంటే ఒక్క ప్రణాళికా వ్యవస్థలోనే ప్రభుత్వ విధానాలు ప్రజల అవసరాలు, విలువలను ప్రతిబింబిస్తాయని అనడం జరిగింది. ఇక్కడ వెబ్స్ ఏమన్నారంటే స్వేచ్ఛాయుత మార్కెట్టు వ్యవస్థ ధర నిర్ణయ విధానాన్ని ఆధారంగా చేసుకొని ఎట్లా ఒక ప్రణాళికా వ్యవస్థలోని విలువ నిర్నయ విధానాన్ని కొలుస్తారు అని అన్నారు. ఇది పూర్తిగా తప్పు మరియు అన్యాయబద్ధమైంది. ఇంకా వీరిద్దరు **(Webbs)** ఏమన్నారంటే ఒక గజం బద్ద **(Yardstick)** పొడుగుని కొలతగలదే గాని పరిమాణాన్ని **(Volume)** కొలవలేదు గదా! అని అన్నారు. అందుచేత మార్కెట్టు వ్యవస్థకి, ప్రణాళికా బద్ధ వ్యవస్థకి ఎంతో తేడావుంది. వీటిని గురించి యింకొద్దిగా తెలుసుకుందాము.

ఒక వ్యక్తి యొక్క వస్తు డిమాండే ప్రజలందరి డిమాండు అని ఖచ్చితంగా అనుకోవడం ఎంతవరకు సమంజసం. కాబట్టి వ్యక్తుల డిమాండు మానవులందరి అవసరాలను ప్రతిబింబించరు గదా. మానవులందరి అవసరాలను గుర్తెరిగి ప్రవర్తించేది ఒక్క ప్రణాళికా వ్యవస్థలోని ప్రభుత్వమేగాని వేరుగాదు. ఈ ప్రభుత్వం మానవులు యొక్క అవసరాలను పూర్తిగా అధ్యయనం చేసి ఆ అవసరాలను తీర్చేప్రయత్నం చేస్తుంది. అదే మార్కెట్టు వ్యవస్థలో వస్తూత్పత్తిలో ధనిక, పేద వ్యత్యాసాలను చూడదు. అందరికి ఒకే వస్తువు అంటే ఒకే రకమైన వస్తువు లభ్యమవుతుంది. వస్తూత్పత్తి ఏదో వర్గానికి గాని లేక ఉత్పత్తిదారుల లాభాపేక్షని ఇట్టిగాని వుంటుంది. ఇక్కడ వెబ్స్ ఏమన్నారంటే, ధర నిర్ణయ విధానం మార్కెట్టు వ్యవస్థలో అన్ని వర్గాల ప్రజల అవసరాలను, కోర్కెలను తీర్చజాలదు అని అన్నారు. అలాంటపుడు మార్కెట్టు వ్యవస్థలో ప్రజలందరి కోర్కెలు పరంగా సంతృప్తిని ఎట్లా గరిష్ఠం చేయగలదు. అంటే ఎవరికైతే కొనుగోలు శక్తి వుంటుందో వారి అవసరాలే తీరుస్తుంది మార్కెట్టు వ్యవస్థ. దీనినే సార్థక డిమాండ్ అని వెబ్స్ పిలిచారు. సార్థక డిమాండు వున్నవారి అవసరాల పరంగ సంతృప్తి గరిష్ఠం అవుతుంది తప్ప మొత్తం ప్రజలందరి శ్రేయస్సు గరిష్ఠం కాదు.

మార్కెట్టు వ్యవస్థ ప్రజలందరి శ్రేయస్సుని గరిష్ఠం చేయడంలో ఎట్లా విఫలం చెందుతుందో వెబ్స్ **(Sidney & Beatrice Webb)** ఈ క్రింది పంక్తులలో వివరించడం జరిగింది.

"పెట్టుబడిదారీ నాగరికత కల్గిన ప్రతీదేశంలోనూ అధిక సంఖ్యాకులు, అన్ని కాలాల్లోనూ మరియు ఆర్థికమాంధ్య పరిస్థితులలోనూ, వారి తప్పు లేకుండా, కొనుగోలుశక్తి, దీర్ఘకాలంగాని లేక స్వల్పకాలంగాని, లేకుండా వున్నప్పటికి తప్పనిసరైన కోర్కెలతో మరియు అభీష్టాలతోనూ వుంటూ ఇవన్నీ తగినంత సార్థకంగా పనిజేసి బాధలకి మరియు మరణాలకి కారణభూతమవుతున్నాయి తప్ప, ఈ కోర్కెలు ఏరకంగా కూడా "సార్థక డిమాండుగా మారడంలేదు" అని అన్నారు. **(Webbs, Soviet Communism, A New Civilization, p p. 675-76).**

మార్కెట్టువ్యవస్థలో, ఆదాయ అసమానతలు వుండడంవల్ల, సార్ధక డిమాండు ఏవిధంగా కూడా సంతృప్తిని గరిష్ఠం చేయజాలదు. ఎందుకంటే వ్యక్తులందరు ఒకే ధర చెల్లిస్తారు వస్తువులకి, అయితే వేర్వేరు వ్యక్తుల త్యాగాలు, వినిమయం మూలంగా, వేర్వేరుగా వుంటాయి. ఉదా॥ ఒక ధనికుడు చెల్లించే ధర మరియు ఒక బీదవాడు చెల్లించే ధర వస్తువు పరంగా ఒకటే అయినప్పుడు, ధనికుడు అధిక సంతోషాన్ని పొందుతాడు. మరి బీదవాడు ధర చెల్లించడంలో ఎంతో కష్టాన్ని అనుభవిస్తాడు. అందరూ సమానమైతే, ఆదాయం పరంగా, యిటువంటి సమస్య వుండదు. అందుచేత సమాన ధరలు సమాన సంతృప్తిని ఇవ్వజాలవు అని చెప్పవచ్చు. ఏదో కొద్దిమంది ధనికుల చేత వస్తూత్పత్తి నిర్ణయించబడుతుంది. మార్కెట్టు వ్యవస్థలో ధరల వ్యవస్థ ద్వారా అందరికి సమాన న్యాయం అందజేయబడదు. ప్రణాళికా వ్యవస్థలోనే అందరి బాగోగులు చూసే వీలు ప్రభుత్వానికి కల్గుతుంది. దీంతో ప్రజా శ్రేయస్సు గరిష్ఠం అవుతుంది.

మార్కెట్టు వ్యవస్థలో ధరల వ్యవస్థ వ్యక్తుల యొక్క అంటే ఉత్పత్తిదారుల యొక్క ప్రైవేటు లాభం గరిష్ఠం అవ్వడం చేత ఉద్యమదారులు ధనవంతులు అయ్యి అసమానతలు పెరిగే అవకాశం వుంది. అంతే కాకుండా, ఉద్యమదారులు వారి సొంత అవసరార్థం, దేశం యొక్క దీర్ఘకాల ప్రయోజనాల్ని ప్రక్కనపెట్టి ఎంత తొందరగా ధనవంతులవ్వుదామా అన్న ఆలోచనలో వుంటారు. అందుచేత, ప్రణాళికా వ్యవస్థలో ప్రభుత్వమే ప్రజలయొక్క, దేశంయొక్క దీర్ఘకాల ప్రయోజనాల్ని చూడగలదు.

పైన వివరించిన విషయాల ద్వారా మార్కెట్టు వ్యవస్థలోని ధరల వ్యవస్థ ప్రణాళికా వ్యవస్థలోని ధరల వ్యవస్థ ఏవిధంగా పరస్పర వైరుధ్యంగా వున్నాయో తెలుసుకోవచ్చు.

వెబ్స్ అనే సామాజిక శాస్త్రవేత్తలు ప్రణాళికా ఆర్థిక వ్యవస్థ సోవియట్ యూనియన్‌లో ఎట్లా సమర్థవంతంగా పనిజేసిందో వివరించారు. సోవియట్ రష్యా సాధించిన విజయాలను కూలంకషంగా ఇందుమూలంగా వివరించడం జరిగింది. వీరిప్రకారం, సోవియట్ రష్యా యొక్క మొదటి, రెండవ పంచవర్ష ప్రణాళికలు ఏవిధంగా ఏదో కొద్దిమంది ఉద్యమదారుల లాభాపేక్ష మీద ఆధారపడి కాకుండా ఆర్థికేతర లక్ష్యాలపై ముఖ్యంగా సాంఘిక శ్రేయస్సుపై ఆధారపడి ఎట్లా పనిజేశాయో వివరించడం జరిగింది. ఇక్కడ ఈ ప్రణాళికలలో దేశ రక్షణరంగం అధిక ప్రాధాన్యత ఇవ్వడం జరిగింది. ఇక్కడ ధరల వ్యవస్థకి ఏవిధమైన పనిలేదని చెప్పవచ్చు. తర్వాత, వేగంగా పారిశ్రామికీకరణ సాధించడం. దీనివల్ల రష్యా ఆర్థికంగాను మరియు రాజకీయంగాను ఒక ప్రధానమైన దేశంగా ఎదగగలదని అనుకోడం జరిగింది. వ్యవసాయరంగాన్ని ఆధునీకరించి మరియు సామూహికీకరణ గావించి ఆహార ధాన్యాల ఉత్పత్తిని పెంచడం యింకొక లక్ష్యం. అంతేకాకుండా, ప్రాంతీయ అసమానతలను పారిశ్రామికీకరణ ద్వారా తొలగించడం, స్త్రీలకు, పిల్లలకు, వెనుకబడ్డ జిల్లాలకు, మరియు వెనుకబడ్డ ప్రజానీకానికి ఇతోధికంగా సహాయపడి వారిని ముందుకు నడిపించడం వంటి లక్ష్యాలను పెట్టుకోవడం జరిగింది. ఇక్కడ ధరల వ్యవస్థకి ఈ ప్రాధాన్యతలు విషయంగా ఎటువంటి సంబంధం లేదు. కాబట్టి వెబ్స్ అన్నట్లుగా, ఒక వ్యవస్థ సమర్థత వినిమయ విలువలని గరిష్ఠం చేయడంలోనే వుండదు.

సోవియట్ రష్యాలో ద్రవ్యరహిత సమాజాన్ని స్థాపించాలన్న సంకల్పం కలిగింది. ఇది ఎందుకు కలిగిందంటే సామ్యవాదులు పెట్టుబడిదారి ఆర్థిక వ్యవస్థని విమర్శిస్తూ అసలు ఆర్థిక వ్యవస్థ దేనిమీద ఆధారపడి పనిజేస్తుందో ఆలోచించలేక పోయారు. అసలు ధరల వ్యవస్థ లేకుండా ఆర్థిక వ్యవస్థ పనిచేసే అవకాశంవుందో లేదే ఆలోచించాలి. ఆర్థికపరమైన లావాదేవీలు లేకుండా ఏ వ్యవస్థ మనలేదు. అటువంటి ద్రవ్యరహిత వ్యవస్థని "ప్రాకృతిక ఆర్థిక వ్యవస్థ" **(Natural Economy)** గా పిలువవచ్చు. యిటువంటి వ్యవస్థలో ఉత్పత్తి మరియు పంపిణి వ్యవస్థలు వేరుపడతాయి. ముఖ్యంగా పంపిణి అనేది న్యాయసూత్రాల మీద లేక నీతి సూత్రాల మీద ఆధారపడివుంటుంది. యిటువంటి వ్యవస్థని ప్రతిపాదించిన వారిలో ముఖ్యుడు ఆట్టో న్యూరాత్ **(Dro.**

**Otto Neurath)**. అయితే ధర అనేది లేకపోతే ఉత్పత్తి మరియు పంపిణీలు జరగడం అసాధ్యం. అది మార్కెట్టు వ్యవస్థ అయినా లేక ప్రణాళికా వ్యవస్థ అయినా. మార్కిస్ట్ ఆర్థిక శాస్త్రవేత్త, ఆట్టో లైటర్ **(Otto Leichter)** ప్రకారం ద్రవ్యరహిత వ్యవస్థ మూలంగా ఆర్థికపరమైన అధ్వాన్న పరిస్థితులు **(Economic Chaos)** ఏర్పడతాయి, అని పేర్కొన్నాడు. దేశంలో ఏం జరుగుతోందన్న ప్రశ్న తలయెత్తుతుంది. ఉత్పత్తి ఎక్కడ ఉపయోగించబడుతోంది, మొదలైన అనుమానాలు ఎదురవుతాయి, అని ఆట్టో లైటర్ వ్యాఖ్యానించాడు. అంతేకాకుండా మాక్స్ వెబర్ కూడా ఏమన్నాడంటే ద్రవ్యం అనేది ఆర్థికపరమైన అంచనాలకి **(Economic Accounting)** ఒక సమర్ధవంతమైన సాధనంగా అభివర్ణించాడు. అందుచేత, ప్రణాళికా వ్యవస్థలో కూడా ధరల నిర్ణయ వ్యవస్థ **(Price Mechanism)** ఎంతైనా అవసరం అని అనడంలో సందేహం లేదు.

ఎంతోమంది ఆర్థిక వేత్తలు ప్రణాళికా వ్యవస్థలో ఆర్థికపరమైన అంచనాలు సాధ్యమేనన్న విషయాన్ని చెప్పడం జరిగింది. వీరిలో ముఖ్యులు మారిస్‌డాబ్, **A.P.** లెర్నర్, ఆస్కార్ లాంగే, **F.M.** డర్బిన్, **H.D.** డికెన్‌సన్ మొదలైనవారు ఉన్నారు. వీరి ప్రకారం, ఉత్పత్తి ఖర్చు మరియు ధర పరంగా నిర్దిష్టమైన లెక్కలు అవసరం అవుతాయని అన్నారు. లేనట్లైతే దీర్ఘకాలంలో అటువంటి ఆర్థిక వ్యవస్థ పతనావస్థకి చేరుకుంటుందని ఆట్టోలైటర్ అన్నాడు. కాబట్టి సామ్యవాదం యొక్క గతి అంతా కూడా అటువంటి వ్యవస్థలో ఆర్థికపరమైన అంచనాల సాధ్యాసాధ్యల మీద ఆధారపడువుంటుంది. లాంగే ప్రకారం, మార్కెట్టు వ్యవస్థలో ఏ ధర విధానం అయితే వుందో ప్రణాళికా వ్యవస్థలో కూడా వుండవలసిన అవసరం వుందని పేర్కొన్నాడు. డర్బిన్ ఏమన్నాడంటే, ప్రణాళికా వ్యవస్థలో ఖచ్చితమైన ధర నిర్ణయ వ్యవస్థ అమలుజరపడంలో సిద్ధాంతపరమైన లేదా వాస్తవ పరమైన సంస్థలు ఉండవని పేర్కొనడం జరిగింది. వీరందరి ప్రకారం ప్రణాళిక వ్యవస్థలో సమతౌల్యస్థితిని సాధించడంలో పెద్దగా సమస్యలు ఎదురవ్వవని పేర్కొన్నారు.

ఒక ప్రణాళికా వ్యవస్థలో ఆర్థికపరమైన అంచనాలు, లెక్కలు అన్ని కూడా కేంద్ర అధికృత ప్రణాళికా సంఘం చేస్తుంది. ఏ వస్తువు తయారు చెయ్యాలి, ఎంత పరిమాణంలో తయారు చెయ్యాలి అనే విషయాలన్ని కూడా ప్రణాళికా సంఘమే నిర్ణయిస్తుంది. అయితే వినియోగ దారులకి స్వేచ్ఛ **(Consumer Sovereignty)** ఉత్పత్తిదారుల స్వేచ్ఛకి లోబడి **(Producers' Sovereignty)**, ఉత్పత్తిదారుల స్వేచ్ఛ ప్రణాళికా సంఘ స్వేచ్ఛకి లోబడి వుంటుంది. విలువ సిద్ధాంతం అంతాకూడా వనరులకొరత మరియు వినియోగదారుల డిమాండుని బట్టి వుంటుంది. ఈ సిద్ధాంతం ప్రణాళికా వ్యవస్థలో కూడ పెద్దగా మార్పులేకుండా వాడే అవకాశం వుంది. ఆర్థిక పరమైన నిర్ణయాలు తీసుకోవడంలో ప్రణాళికా సంఘానికి పెద్దగా సమస్యలు ఎదురవ్వవు. అంతేకాకుండా, ఉత్పత్తిదారులు వారికి కావలసిన ఉత్పత్తి కారకాలని పోటీ వ్యవస్థలో ఉపాంత ఉత్పాదకత సూత్రంపై ఆధారపడి నియమించుకుంటారు. అదే విధంగా ప్రణాళికా వ్యవస్థలో జరిగే అవకాశముంది. ప్రణాళికా వ్యవస్థలో ఉత్పత్తి ఖర్చుని బట్టి ధరలు నిర్ణయించడం ద్వారా మొత్తం ప్రజలయొక్క సంతృప్తిని గరిష్ఠం చేయబడుతుంది. మార్కెట్టు వ్యవస్థలో ధర నిర్ణయం సంపూర్ణ పోటీ పరిస్థితులను బట్టి నిర్ణయించబడుతుంది. అంటే ఉత్పత్తి ఖర్చు మార్కెట్టును బట్టి నిర్ణయించబడి సాధారణ లాభార్జన చేయవీలుంటుంది. ప్రణాళికా వ్యవస్థలో కూడా ఉత్పత్తిదారులు ఉత్పత్తి కారకాల పరంగా చెల్లింపులను ఉపాంత ఉత్పత్తి ఖర్చుని బట్టి చేస్తారు, మార్కెట్టు వ్యవస్థ మాదిరిగా, ఉత్పత్తి నిర్ణయాలు ప్రణాళికా వ్యవస్థలోనూ మరియు మార్కెట్టు వ్యవస్థలోనూ యించుమించు ఒకేమాదిరిగా వుంటాయని చెప్పవచ్చు.

ఈ ఉత్పత్తి సంబంధాల పరంగా ఏర్పడిన ధరల వ్యవస్థని ఆధారంగా చేసుకుని కేంద్ర ప్రణాళికా సంఘం ఆర్థికపరమైన పద్దులు తయారుచేస్తుంది. ప్రణాళికా సంఘం ఉత్పత్తికారకాల ధరలను ఆర్థిక పరిస్థితులకనుగుణంగా మార్పుచేస్తు డిమాండ్ సప్లై శక్తులను సమతౌల్యస్థితిలో వుంచుతుంది. ప్రతి సంస్థలోను ఉపాంత ఖర్చుని సగటు ఖర్చుకి సరిపడే విధంగా నిర్ణయాలు

ప్రణాళికా సంఘం తీసుకుంటుంది. మార్కెట్టు వ్యవస్థ యిదేవిధంగా వుంటుందని వేరే చెప్పనక్కరలేదు. ఈ పరిస్థితివల్ల రెండు వ్యవస్థలలోనూ ఉత్పత్తికారకాలు వేర్వేరు వస్తూత్పత్తులు పరంగా అభిలాషణీయంగా పంపిణీ అవుతాయి.

ప్రణాళికా వ్యవస్థ మరియు మార్కెట్టు వ్యవస్థల మధ్యనున్న ఏకైక తేడా ఏంటంటే ప్రణాళికా వ్యవస్థలో అసమానతలు అంటే పంపిణిలో అసమానతలు వుండవు. మార్కెట్టు వ్యవస్థలో అవి ప్రస్ఫుటంగా కనబడతాయని డబ్బిన్ అన్నాడు. అంటే ఆదాయ అసమానతలు మార్కెట్టు వ్యవస్థలో వుండగలవన్న విషయాన్ని డర్బిన్‌తోపాటుగా లాంగే, టేలర్, డికెన్‌సన్ మొదలైనవారు అన్నారు.

ప్రణాళికా వ్యవస్థలో ధర నిర్ణయ వ్యవస్థ ఈ క్రింది విధంగా వుంటుంది.

**(i)** సామ్యవాద ప్రణాళికా వ్యవస్థలో ఆర్థిక ప్రక్రియలన్ని పూర్తిగా నియంత్రణకు లోబడి వుంటాయి. వనరులన్ని ప్రభుత్వ యాజమాన్యం క్రింద వుంటాయి. వ్యక్తి స్వేచ్ఛకాని, లాభంకాని వుండవు. అందుచేత ధరల వ్యవస్థ స్వతంత్రంగా వుండజాలదు.

**(ii)** ప్రణాళికా వ్యవస్థలో సప్లై డిమాండు శక్తులు కూడా ప్రభుత్వంచే నియంత్రించబడతాయి. అంటే ఉత్పత్తి ఖర్చులు, ధరలు, మరియు లాభాలు అంతా కూడా ప్రణాళికా సంఘం ద్వారా నిర్ణయించబడతాయి. ధరన నిర్ణయం మార్కెట్టు ద్వారా జరిగే అవకాశం లేదు.

**(iii)** ప్రణాళికా వ్యవస్థలో స్వేచ్ఛాయుత పోటీకి స్థానంలేదు. ఉత్పత్తిదారులకు మరియు వినియోగదారులకు ఆర్థికపరమైన లాభాల పట్ల అవగాహన ఉండదు. సంపూర్ణ పోటీ వ్యవస్థలో అందరికి సంపూర్ణ అవగాహన మార్కెట్టు పట్ల వుంటుంది.

లడ్‌విగ్ వాన్ మైజెస్ ఏమన్నాడంటే పై కారణాలవల్ల ప్రణాళికా వ్యవస్థ వైఫల్య చెందుతుందని వక్కాణించాడు. ప్రైవేటు ఆస్తి హక్కు లేకుండా ఉత్పత్తి సాధనాలకు **(Means of Production)** హేతుబద్ధంగా విలువ నిర్ణయించడం సిద్ధాంతపరంగా ఆలోచించదగ్గ విషయంగాదు, అని హేయక్ మరియు రాబిన్స్ వ్యాఖ్యానించారు. యింకా రాబిన్స్ యిట్లా అన్నాడు, "వాస్తవంగా కాకుండా పేపరు మీద ఈ సమస్యని గణిత అంచనాల **(Mathematical Calculations)** ద్వారా నివారించగలము. మరి వాస్తవంగా ఇది అసంభవం" అని పేర్కొన్నాడు. అందుచేత ధర నిర్ణయ వ్యవస్థ ప్రణాళికా వ్యవస్థలో అభాసుపాలు అవుతుంది.

టేలర్, లెర్నర్, మరియు లాంగేలు ప్రణాళికా వ్యవస్థలో కూడా ధరల వ్యవస్థ పూర్తిగా పనిజేయగలదు అని అన్నారు. లాంగే ప్రకారం, "పెట్టుబడిదారి ఆర్థిక వ్యవస్థ వాస్తవంగా సంపూర్ణ పోటీ పరిస్థితులు గల్గిన వ్యవస్థ కాదు. ఈ పెట్టుబడిదారి ఆర్థిక వ్యవస్థలో ఏకస్వామ్య, ద్విస్వామ్య మరియు బహుళస్వామ్య పోటీ పరిస్థితులు వుంటాయి **(Oligopolist, & Monopolist Competition)**. ఇది ప్రణాళిక వ్యవస్థలో ధరల వ్యవస్థ పనిచేస్తుంది అనడానికి బలమైన వాదన. అందుచేత ప్రణాళికావసరాలను బట్టి ధరల వ్యవస్థని సర్దుబాటు చేసుకునే వీలుంది. లాంగే ఏమన్నాడంటే, మైజెస్ ధరల వ్యవస్థ, ప్రణాళికావ్యవస్థలో పనిచేయదు అని అనడంలో అతను చేసిన పొరపాటు ఏంటంటే సామ్యవాద వ్యవస్థలో ధరల స్వభావాన్ని ఆయన సరిగా అర్థంచేసుకోక పోవడమే కారణం. లాంగే ప్రణాళికా వ్యవస్థలో పోటీ మార్కెట్టు లేని కారణంగా సరియైన ధరల వ్యవస్థ వుండబోదన్న వాదనని వ్యతిరేకించాడు. ఈయన టేలరు వాదనని ఒప్పుకుంటూ, ప్రణాళికా వ్యవస్థలో ఎక్కౌంటింగ్ ధరలు వినియోగదారుల మరియు ఉత్పత్తి నిర్వాహకుల పరంగా గణిత సమీకరణాలను లెక్కవేయడం ద్వారా నిర్ణయించబడతాయి. ప్రణాళికా వ్యవస్థలో వనరుల కేటాయింపు హేతుబద్ధంగా జరగాలంటే ఈ క్రింది మూడు పరిస్థితులు అవసరం.

**(i)** ప్రతి ఉత్పత్తిదారుడు మరియు వినియోగదారుడు వారియొక్క అమ్మకాలని మరియు కొనుగోళ్ళని వారియొక్క వ్యక్తిత్వ ఆదాయాలుకాని లేక సంతృప్తులు కాని పెరగకుండ ఉండేటట్లుగా తగిన సర్దుబాట్లు చేసుకోవలసి వుంటుంది. ప్రణాళికా వ్యవస్థలో వ్యక్తులకు ఆదాయం కాని లేక సంతృప్తికాని పెంచుకునే అవకాశంలేదు. ఇది సమతౌల్యానికి ఒక సబ్జెక్టివ్ కండిషన్ అని చెప్పుకోవచ్చు.

**(ii)** ప్రతి వస్తువు ధర ఎట్లావుండాలంటే ఆ వస్తువు యొక్క మొత్తం సప్లై మరియు మొత్తం డిమాండ్ సమానంగా వుండాలి. అంటే వస్తువుల యొక్క డిమాండు సప్లైలు సమానంగా వుండాలి. దీనినే ఆబ్జెక్టివ్ కండిషన్ అని అనవచ్చు.

**(iii)** వినియోగదారుల ఆదాయాలు లాభంతో కలిపి వారి యొక్క ఉత్పాదక సేవలను అమ్మగా వచ్చిన రాబడికి సరిపోవాలి.

పై మూడు పరిస్థితులు ధరల ద్వారా నిర్ణయింపబడి ప్రతి వ్యక్తి వాస్తవంగా వున్న మార్కెట్టు ధరకి తను సర్దుబాట్లు చేసుకుంటాడు **(By Trial and Error Method)**. దీంతో వస్తువుల మొత్తం డిమాండు వాటి సప్లైకి సరిపోతుంది. చివరగా సమతౌల్య స్థితి ఏర్పడుతుంది. ఈ విధమైన ధర పరంగా సర్దుబాట్లకి ప్రణాళికా సంఘం ఉత్పాదక రంగ నిర్వాహకులకు ఈ క్రింది నియమావళిని ఏర్పాటు చేస్తుంది.

**(i)** ప్రతి నిర్వాహకుడు ఒక ఉత్పత్తికి అయిన సగటు ఉత్పత్తి ఖర్చుని కనిష్ఠం చేసుకునే మాదిరిగా ఉత్పాదక వనరులను ఉపయోగించుకోవలసి వుంటుంది.

**(ii)** ప్రతి నిర్వాహకుడు ఉపాంత ఉత్పత్తి ఖర్చు ధరకి సమానమయ్యేటట్లుగా వస్తూత్పత్తి యొక్క తరహా **(Scale of output)** ని ఎన్నిక చేసుకోవలసి వుంటుంది.

అంటే ప్రణాళికా వ్యవస్థలో పబ్లిక్‌రంగ సంస్థలు ముడిసరుకులను, యంత్రాలను మరియు ఇతర ఉత్పాదక కారకాలను ఉపాంత ఉత్పత్తి ఖర్చుకి సరిపోయే ధరకి అమ్మకాలు జరుపుతాయి. అందుచేత, ప్రణాళికా వ్యవస్థలో కూడా పెట్టుబడిదారి ఆర్థిక వ్యవస్థ మాదిరిగా ధరలు ఉపాంత ఉత్పత్తి ఖర్చుని బట్టి నిర్ణయించబడతాయి. ఉపాంత ఉత్పత్తి ఖర్చు అంటే ధర సగటు ఉత్పత్తి ఖర్చు కన్నా ఎక్కువగా వుంటే, కర్మాగార నిర్వాహకులు లాభాన్ని ఆర్జించగలరు. అలాకాకుండా, ఉపాంత ఉత్పత్తి ఖర్చు సగటు ఉత్పత్తి ఖర్చు కన్నా తక్కువగా వుంటే వీరికి నష్టం వస్తుంది. లాభం వస్తే కర్మాగారం అభివృద్ధి చేయబడుతుంది. నష్టం వస్తే ఉత్పత్తి తగ్గించి వేస్తారు. ఒక దశ దగ్గర ధర సగటు ఖర్చుకి దీంతోబాటుగా ఉపాంత ఖర్చుకి సమానమయ్యే స్థితిని సమతౌల్యస్థితిగా చెప్పవచ్చు. లాంగే ప్రకారం, ఆర్థిక ప్రక్రియపరంగా తీసుకున్న నిర్ణయాలలో నిర్దిష్టత **(Consistency)** ఆ నిర్ణయాలను సమర్థవంతంగా అమలు చేయడంలో సామ్యవాద ప్రణాళికలో ఏం జరుగుతుందో అది స్వేచ్ఛాయుత మార్కెట్టు వ్యవస్థలో జరిగేదానికి సరిగ్గా సరిపోతుంది అని అన్నాడు. రెండు వ్యవస్థలలోనూ ధర నిర్ణయ విధానం పరంగా పెద్దగా తేడాలు లేవని లాంగే అభిప్రాయం.

ప్రణాళికా వ్యవస్థలో ప్రణాళకా సంఘం ఎక్కౌంటింగ్ ధరలు తెలుసుకోవడానికి తద్వారా సమతౌల్యాన్ని సాధించడానికి కర్మాగార నిర్వాహకులను చారిత్రకంగా తెలిసిన ధరలను **(Historically given Prices)** సరియైన ధరల క్రింద పరిగణించమని కోరుతుంది. అవి ఒకవేళ తప్పు అయితే వస్తూత్పత్తి పరంగా మిగుళ్ళు కాని, లోటులుగాని ఏర్పడతాయి. ఆ రకంగా ధరలలో సర్దుబాటు జరిగి చివరగా సమతౌల్యం ఏర్పడుతుంది. దీంతో వనరుల కేటాయింపు హేతుబద్ధంగా జరిగి మార్కెట్టు సమతౌల్యంలో వుంటుంది. ధరల వ్యవస్థ ప్రణాళికా వ్యవస్థలో ఆ విధంగా పనిజేస్తుంది. ఈ విధానం అంటే ట్రెయిల్ ఎన్డ్ ఎర్రర్ పద్ధతి ద్వారా

సమతౌల్య స్థితి సాధన సామ్యవాద వ్యవస్థలో జరిగినట్లుగా స్వేచ్ఛాయుత మార్కెట్టు వ్యవస్థలో జరగదని లాంగే పేర్కొనడం జరిగింది. యింకా యిలా అన్నాడు, ఒక ప్రైవేటు ఉద్యమదారునితో (మార్కెట్టు వ్యవస్థలో) పోలిస్తే కేంద్ర ప్రణాళికా సంఘాని **(Central Planning Board)** కి ఆర్థిక వ్యవస్థపై తగినంత అవగాహన మరియు పట్టు ఎక్కువగా వుంటుంది. దీని వలన, సామ్యవాద ప్రణాళికా వ్యవస్థలో సరియైన సమతౌల్య ధరలని సాధించే అవకాశం అందునా తక్కువ ప్రయత్నాలలో, వున్నంతగా పోటీ మార్కెట్టు వ్యవస్థలో వుండదు, అని కూడా ఆయన వ్యాఖ్యానించాడు. ఈ కారణాలచేత ప్రణాళికా వ్యవస్థలో ధరల వ్యవస్థ పనిజేయదు అని అనడం అసమంజసం.

అంతేకాకుండా, ప్రణాళికా వ్యవస్థ వనరుల వినియోగానికి భవిష్యత్ అవసరాలు దృష్టిలో వుంచుకుని వృధాకాకుండా పొదుపుగా వాడడం వలన దేశ శ్రేయస్సు గరిష్ఠం అవుతుంది. దీనివల్ల ఎక్కడ తప్పులు జరిగాయి, ధర–ఉత్పత్తుల ఒడిదుడుకలు అనే వాటిని అంచనావేయడంలో కృతకృత్యులై వనరుల అభిలాషణీయ పంపిణికి దారితీస్తుంది. దీంతోపాటుగా ఆదాయం పరంగా అసమానతలు లేకుండా వుండే అవకాశం వుంది. అంటే ఆదాయం అభిలాషణీయంగా పంపిణీ అవుతుంది. అదే మార్కెట్టు వ్యవస్థలో ఆదాయ అసమానతలు ఎక్కువగా వుంటాయి. ప్రణాళికా వ్యవస్థలో ధరల వ్యవస్థ ఎక్కౌంటింగ్‌కి ఆధారభూతమైనటువంటిది. ధరల ద్వారా ఉత్పత్త ఖర్చుని మరియు ఉత్పత్తిని సరిపోల్చడం జరుగుతుంది. ఈ ధరలు ప్రోత్సాహకాలుగా పనిజేసి ప్రణాళికా లక్ష్యాలకనుగుణంగా ప్రజలు పనిజేసేటట్లు జేస్తుంది. ప్రణాళికా వ్యవస్థ ఉత్పాదక సామర్థ్యం గరిష్ఠం చేయడానికి ఉపకరించేవి ఏమనగా **(i)** ఖర్చు సంబంధ ఎక్కౌంటింగ్, మరియు **(ii)** ప్రజలకు ఇచ్చే ప్రోత్సాహకాలు.

## 33.3 అల్పాభివృద్ధి దేశాలలో ధరల వ్యవస్థ :

ధరల వ్యవస్థ సాధారణంగా అభివృద్ధి చెందిన దేశాలలో పనిజేసినట్లుగా అల్పాభివృద్ధి దేశాలలో పనిజేయదు. అల్పాభివృద్ధి దేశాలలో ఆర్థికపరమైన పరిస్థితులు అనుకూలించవు. అందుచేత, ధరల వ్యవస్థ అసమర్థవంతంగా పనిజేసి ఈ దేశాలు అనుభవిస్తున్న క్లిష్టతరమైన ఆర్థిక మరియు ఆర్థికేతర సమస్యలను అధిగమించడంలో వైఫల్యం చెందిందని చెప్పవచ్చు. యిటువంటి పరిస్థితులలో అల్పాభివృద్ధి దేశాలలో అభివృద్ధి ప్రణాళికా వ్యవస్థ ఆవశ్యకత ఎంతైనా వుంది. ధరల వ్యవస్థని ప్రభుత్వం ఆర్థిక వ్యవస్థపై ప్రణాళికా పద్ధతిలో భాగంగా పట్టు సాధించి అమలు జరుప వీలుంది. ప్రణాళికా పద్ధతి ద్వారా మార్కెట్టు వ్యవస్థను బలోపేతం చేసి ప్రణాళికా లక్ష్యాలను సాధించే ప్రయత్నం చేయవలసి వుంటుంది. తద్వారా మాత్రమే ఆర్థికాభివృద్ధిని వేగవంతం చేసే వీలుంది.

మార్కెట్టుని బలోపేతం చేయడం ద్వారా ఒక అల్పాభివృద్ధి దేశంలో మార్కెట్టులో ఎన్నో రకాల వస్తు సేవలు లభ్యమవుతాయి. దీంతో వినియోగదారులకి తగిన ప్రోత్సాహం కలిగి కష్టించి పనిజేసి ఆదాయాన్ని పెంచుకుని తన కొనుగోలు శక్తిని పెంచుకుంటాడు. అలాగే ఈ మార్కెట్టు ఉద్యమదారులకి కూడా ప్రోత్సహించి నవకల్పనని ప్రవేశ పెట్టేటట్లుగా చేస్తుంది. దీంతో పెట్టుబడి పెరిగి మూలధన సంచయం అంటే భౌతిక మూలధనం మరియు మానవ మూలధనం పెరుగుతాయి. ఆర్థికాభివృద్ధి వేగవంతమవుతుంది. యిటువంటి ధరల వ్యవస్థని ప్రభుత్వం తేలికగా అమలు జరుపగలదు.

ధరల వ్యవస్థ అల్పాభివృద్ధి దేశాలలో ప్రాథమిక దశలో వుండడం మూలంగా వేగవంతమైన ఆర్థికాభివృద్ధికి అవసరమైన మార్పులను తీసుకురావడం అంత తేలికకాదు. అటువంటి వ్యవస్థలను మార్కెట్టు శక్తులను వదిలివేస్తే దానివల్ల ఆర్థిక వ్యవస్థ ఎక్కువగా ఆటుపోట్లకు లోనై పతనావస్థ దగ్గర స్థిరంగా ఉండిపోతుంది. ఈ కారణంచేత పెట్టుబడి నిర్ణయాలను మార్కెట్టుకి వదిలివేయడం సరియైన నిర్ణయం అవదు. ఈ పరిస్థితికి అనేక కారణాలున్నాయి. ముఖ్యంగా వస్తు సప్లై అవ్యాకోచంగా

వుండడం. అంటే డిమాండు పెరిగినా సప్లైలో మార్పు పెద్దగా ఉండదు. దీనికి కారణం, మార్కెట్టు విస్తృతంగా వుండకపోవడం, రవాణా సౌకర్యాలు అంతగా అభివృద్ధి చెందకపోవడం, మూలధన కొరత, ఉద్యమిత్వ లక్షణాల లోపం, నైపుణ్యతలేని శ్రామికులు, మొదలైన సమస్యలు కారణంగా చెప్పవచ్చు. దీంతోపాటుగా ఆదాయ స్థాయి తక్కువగా వుండడంవల్ల కొనుగోలు శక్తి తక్కువగావుండి వస్తువు ధరలు తగ్గినా వస్తువులు కొనలేని పరిస్థితి. ఉత్పత్తిదారులు వస్తూత్పత్తిని చేపట్టడం వల్ల నష్టమేకాని లాభంవుండదు. ఈ కారణాలవల్ల ధరల నిర్ణయవిధానం **(Price Mechanism)** బలహీనంగా వుంటుంది.

అల్పాభివృద్ధి దేశాలలో మార్కెట్టు వ్యవస్థ **(Market Mechanism)** యొక్క పనితీరుపై ప్రజలకు తగిన అవగాహన వుండదు. ఆర్థిక లావాదేవీలన్నీ ద్రవ్యాన్ని ఉపయోగించకుండానే జరిగిపోతాయి. అంటే వస్తుమార్పిడి విధానం **(Barter System of Exchange)** ఎక్కువగా పాటిస్తారు ప్రజలు. అలాంటప్పుడు వనరులు ఎట్లా వేర్వేరు ఉపయోగాలపరంగా ఎట్లా కేటాయించబడతాయి. ధరల వ్యవస్థ అల్పాభివృద్ధి దేశాలలో అనేక ఒడిదొడుకులను ఎదుర్కోడం ఎందుకు జరుగుతుందంటే, యింకొక కారణం, వస్తు, ఉత్పత్తికారకాలు, ద్రవ్య, మరియు మూలధన మార్కెట్లను సమర్థవంతంగా అభివృద్ధిపరచలేకపోవడం. ఒక వ్యవసాయదారుడు తను మరియు తన కుటుంబం తినడానికి సాధారణంగా పంటని పండిస్తాడు. ఒకవేళ ఏదైనా అతను తినగా మిగిలితే దాన్ని మార్కెట్టు చేస్తే **(Marketing of Marketable Surplus)** దానికి తగిన గిట్టుబాటు ధర రాదు. దీనికి కారణం వ్యవసాయమార్కెట్టు సరిగ్గా అభివృద్ధి చెందకపోవడం మరియు వ్యవసాయదారునికి తెలివితేటలు కూడా సరియైన రీతిలో అభివృద్ధి చెందకపోవడం కారణం. ఎప్పుడైతే తెలివితేటలు వ్యవసాయదారునికి లేవో అపుడు దళారీలు రంగంలో దిగి ఏదైనా వ్యవసాయ మిగులు వుంటే దానిని ఈ దళారీలు కాజేస్తాయి. అలాగే శ్రామిక మార్కెట్లు కూడా సరియైన రీతిలో అభివృద్ధి చెందవు. దీనివల్ల వేతనాలలో తేడా ఏర్పడుతుంది. అంటే ఒకచోట ఎక్కువ యింకొక చోట తక్కువ వుంటాయి. అంటే సంఘటిత రంగంలో శ్రామికుల సంఘాలు బలంగా వుండడంచేత వేతనాలు ఎక్కువగాను, అసంఘటిత రంగంలో తక్కువగాను వుంటాయి. వ్యవసాయరంగంలో వేతనాలు తక్కువగాను, పారిశ్రామికరంగంలో వేతనాలు ఎక్కువగాను వుంటాయి. ఈ రెండు రంగాలలో శ్రామికులకు పోటీ వుండదు. ఎందుకంటే వ్యవసాయ కార్మికులు నైపుణ్యంలేని కార్మికులు, పారిశ్రామిక రంగంలో నైపుణ్యం కల్గిన శ్రామికులుండే అవకాశం వుంది.

ద్రవ్యమార్కెట్టులో వడ్డీరేటు బ్యాంకులు చార్జ్‌చేసే వడ్డీకన్నా తక్కువగా వుంటుంది. వడ్డీరేటు గ్రామీణ ప్రాంతాలలో ఎక్కువగా వుంటుంది. ఎందుకంటే తగినంత ఋణ సదుపాయాలు గ్రామీణప్రాంతాలలో వుండవు. మూలధన మార్కెట్టు కూడా అసంఘటితంగా వుంది. దీంతో వస్తూత్పత్తి చేయడానికి తగిన నిధులు దొరకని పరిస్థితి ఏర్పడుతుంది. ఈ పరిస్థితులవల్ల అల్పాభివృద్ధి దేశాలలో ధరనిర్ణయ వ్యవస్థ పనితీరు సరిగ్గా వుండదు.

అల్పాభివృద్ధి దేశాలు ఎక్కువగా మిశ్రమ ఆర్థిక వ్యవస్థలు. అంటే పూర్తిగా స్వేచ్ఛాయుత మార్కెట్టు వ్యవస్థలు కాదనమాట. ప్రభుత్వ జోక్యం ఈ పరిస్థితులలో అత్యంత అవసరం. దీనివల్ల ధరల వ్యవస్థ రూపురేఖలు మారిపోయి ఆర్థికాభివృద్ధి జరిగే అవకాశం వుంది. వస్తు ధరలను నియంత్రించడం ద్వారా సప్లై, డిమాండులను సర్దుబాటుచేసి సమతౌల్య పరిస్థితి సాధించేలాగున చేయవచ్చు. ద్రవ్యోల్బణ పరిస్థితులు రాకుండా చేయవచ్చు. శ్రామికులకు కనీస వేతనచట్టం అమలు, సబ్సిడీలు, మరియు దిగుమతి పరిమితుల ద్వారా ప్రారంభదశలలో నున్న పరిశ్రమలకు రక్షణ వ్యవస్థను ఏర్పాటు చేయడం, మొదలైన వాటికి ప్రభుత్వ జోక్యం అవసరం. ప్రభుత్వమే మిశ్రమ ఆర్థిక వ్యవస్థలో భాగంగా పబ్లిక్‌రంగ సంస్థలను స్థాపించి వాటి ధర నిర్ణయం చేస్తుంది. అలా అల్పాభివృద్ధి దేశంలో ధరల వ్యవస్థ పై కారణాల వల్ల సరిగ్గా పనిచేయకుండా చేస్తుంది ప్రభుత్వం తన జోక్యంతో.

మార్కెట్టు వ్యవస్థలో ఆదాయ మరియు సంపద వ్యత్యాసాలు పొడ చూపడమే కాకుండా సంపద ఏదో కొద్దిమంది చేతుల్లో కేంద్రీకృతం అవుతుంది. అల్పాభివృద్ధి దేశాలు ఆదాయ సంపద వ్యత్యాసాలను తగ్గించే దిశగా కృషి చేస్తాయి. దీంతో ఈ దేశాలలో ధరల వ్యవస్థ పనిచేయడానికి అడ్డంకులు ఏర్పడతాయి.

అల్పాభివృద్ధి దేశాలలో ధరల వ్యవస్థ **(Price Mechanism)** ద్వారా సమిష్టి డిమాండ్ సప్లైల మధ్యన సమతౌల్యస్థితి ఏర్పడ్డం, పైన వివరించిన కారణాల కారణంగా. ధరల వ్యవస్థ అల్పాభివృద్ధి దేశాలలో నిర్మాణాత్మక అడ్డంకులు **(Structural rigidities)** మరియు విషవలయాలను చేధించడంలో వైఫల్యం చెందుతుంది. వ్యక్తిపరమైన పెట్టుబడి నిర్ణయాలపై ఆధారపడి అందుబాటులో వున్న వనరులను సమర్థవంతంగా సమీకరించడం మరియు ఉపయోగించడం జరిగి ఆర్థికాభివృద్ధి వేగవంతమవదు. గాల్ బ్రిల్ మాటల్లో చెప్పాలంటే "పైన వివరించిన విషయాల పరంగా మార్కెట్టు తగినవిధంగా పనిజేయజాలదు. అటువంటి వ్యవస్థలో స్టీల్ ఉత్పత్తి తక్కువగా వున్ననూ లేక అసలు లేకపోయిననూ ఒక స్టీల్ పరిశ్రమను వేగంగా ప్రారంభించగలిగే సత్తావుండదు. అలాగే సమైక్యమైన పారిశ్రామిక కర్మాగారాన్ని కూడా స్థాపించలేదు. మార్కెట్టుని నమ్మడం అంటే ఈ పరిస్థితిలో ఎవరు ఒప్పుకోని రిస్కు తీసుకున్నట్లుగా భావించాలి. ఎందుకంటే సాధించేది ఏమి వుండదు కాబట్టి" అని వ్యాఖ్యానించడం జరిగింది. అల్పాభివృద్ధి దేశాలలో మార్కెట్టు పూర్తిగా వైఫల్యం పొందే పరిస్థితులను గమనించగలం.

యిటువంటి పరిస్థితులలో మార్కెట్టు వ్యవస్థని పూర్తిగా ప్రభుత్వ నియంత్రణకి లోబడి నియంత్రించవలసి వుంటుంది. అంటే ప్రణాళికా వ్యవస్థ ద్వారా ప్రభుత్వ దేశ ప్రయోజనాల దృష్ట్యా మార్కెట్టును కట్టుదిట్టం చేయవలసివుంటుంది. దీనివలన వృద్ధిని సాధించడంతోపాటు ఆదాయ, సంపద అసమానతలను తగ్గించే అవకాశం లేకపోలేదు. కేంద్రీకృత ప్రణాళికలో మాదిరిగా మార్కెట్టు వ్యవస్థని పూర్తిగా ఎత్తివేయకుండా, అల్పాభివృద్ధి దేశాలలో అభివృద్ధి ప్రణాళికా వ్యవస్థ ద్వారా మార్కెట్టు వ్యవస్థని బలోపేతంచేసి ధరల వ్యవస్థ **(Price Mechanism)** ద్వారా రెండు లక్ష్యాలను సాధించే వీలుంది. అవి **(i)** ఎక్కౌంటింగ్ ధరల అభివృద్ధి, మరియు **(ii)** ప్రజలకి అభివృద్ధిని సాధించే దిశగా తగిన ప్రోత్సాహకాలు అందజేయడం. దీనిని ఒక మిశ్రమ ఆర్థిక వ్యవస్థలో సాధించే వీలుంది. ప్రభుత్వమై పెద్ద మొత్తంలో ఎన్నో కీలక భారీరంగాలలో ప్రణాళికా బద్ధంగా పెట్టుబడి చేయడం ద్వారా అభివృద్ధిని సాధించే అవకాశం వుంది. భారత దేశాన్ని యిక్కడ ఉదాహరణగా చెప్పుకోవచ్చు. ప్రైవేటు రంగాన్ని కూడా ప్రోత్సహించి వారిని దేశీయావసరాలపరంగా పెట్టుబడి చేసే విధంగా ప్రభుత్వం ప్రయత్నం చేస్తుంది. దీనికి అవసరమైన ధరల వ్యవస్థని తయారు చేయవలసి వుంటుంది. ప్రైవేటు రంగానికి తగిన అవస్థాపన సౌకర్యాలు కల్పించి, విత్త సౌకర్యాలను మరియు సబ్సిడిలను మరియు పన్ను ప్రోత్సాహకాలను కల్పించాలి. తద్వారా సామాజిక మరియు ప్రైవేటు లాభాల మధ్య తేడా కొంతవరకు సమసిపోయే అవకాశం వుంది, దేశ ప్రజయోజనాల్ని కాపాడే పరిస్థితి వుంది. ఈ పద్ధతుల ద్వారా ఆర్థిక పరమైన సమానత మరియు శీఘ్రతరమైన అభివృద్ధి ఏక కాలంలో పొందే అవకాశం ఎంతవరకు ఉంటుందని ఆలోచించవలసి ఉంటుంది. అయితే న్యాయబద్ధ ఆదాయ పంపిణీ వ్యవస్థ దిశగా ప్రభుత్వం కృషి చేస్తుంది. అయితే యిక్కడ హెచ్.జి. జాన్సన్ ఏమన్నాడంటే అతిగా ప్రభుత్వం ఆదాయ పంపిణి వ్యవస్థపై దృష్టి సారిస్తే అది అభివృద్ధి నిరోధకంగా పనిజేస్తుంది అని అనడం జరిగింది. అల్పాభివృద్ధి దేశంలో యింకొక సమస్య ఏంటంటే ధరల పరంగా వ్యాకోచత్వ చర్య లక్షణాలు తక్కువగా వున్న కారణంగా ధరల వ్యవస్థపై అంటే మార్కెట్టుపై ఎంతవరకు ఆధారపడవచ్చు అనేది సమస్య. అందుచేత ప్రభుత్వమే ధర నిర్ణయంచేసి తద్వారా ప్రజలకు కావలసిన ఉత్పత్తిని అందించవలసి వుంటుంది. కాబట్టి ధరల వ్యవస్థ **(Price Mechanism)** సమర్థవంతంగా పనిజేసేదెప్పుడంటే ఎప్పుడైతే ఒక దేశం అభివృద్ధి పూర్తిగా సాధిస్తుందో అప్పుడే పనిచేస్తుంది. ఆ లోపల ప్రభుత్వ పాత్ర అవసరం. గున్నార్ మిర్డాల్ మాటల్లో చెప్పాలంటే "హేతుబద్ధ ఆర్థిక ప్రణాళిక యొక్క లక్ష్యం

ఏమిటంటే మార్కెట్టుని విస్తృతపరచడమే కాకుండా ఆ మార్కెట్టును ధర నిర్ణయం జరిగే విధంగా ఉపయోగించుకోవడం" అని పేర్కొన్నాడు.

ఒక అల్పాభివృద్ధి దేశంలో ధరల విధానం ఈ క్రింది లక్ష్యాలపరంగా వుంటుంది. **(i)** ధరల స్థిరీకరణం, **(ii)** నిత్యావసర వస్తువుల ధరల నియంత్రణ, **(iii)** ఉత్పత్తిని ప్రోత్సహించడానికి ప్రోత్సాహక ధరల కల్పన, **(iv)** వస్తువులను ప్రణాళికా బద్ధంగా ఉండేటట్లు చేయడం, మరియు **(v)** ప్రణాళికాపరంగా వనియోగ వస్తువుల ఉత్పత్తి మరియు ఆదాయ పెరుగుదల మధ్యన తగిన సమతౌల్యాన్ని సాధించడం.

**V.K.R.V.** రావ్ ధరల వ్యవస్థ విషయంగా ఏమని పేర్కొన్నాడంటే, "ధరల విధానం ద్వారా కీలక మూలధన వస్తువుల ఉత్పత్తిని గరిష్ఠం చేయాలి నిర్దిష్టంగా. దీని వలన వినియోగ వస్తువులు అదనంగా తయారై పెరిగిన పెట్టుబడి వ్యయం కారణంగా తయారైన అదనపు వినియోగ వ్యయానికి సరిపోతుంది" అని అన్నాడు. కాబట్టి ధరల విధానం ద్వారా పెట్టుబడి ప్రజోపకర ఉపయోగాల వైపు జరిగేటట్లుగా చూడవచ్చు. ఇది ఒక అల్పాభివృద్ధి దేశంలో ఎంతో అవసరం. **V.K.R.V.** రావ్ ధరల విధానం పరంగా కొన్ని సూత్రాలు చెప్పడం జరిగింది.

అవి :

**(i)** ధరల విధానం ద్వారా జాతీయాదాయం మరియు జాతీయ ఉత్పత్తులలో పెరుగుదల రేటు సమానంగా వుండాలి. యిలా కాకపోతే ద్రవ్యోల్బణ పరిస్థితులు ఏర్పడతాయి.

**(ii)** ధరల విధానం ద్వారా పొదుపు, పెట్టుబడుల మధ్య సమతౌల్యాన్ని సాధించాలి. లేని పక్షంలో ద్రవ్యం పరంగా ఒడిదుడుకులను ఎదుర్కోవలసి వస్తుంది.

**(iii)** పంపిని నిర్వహణ సరిపడే విధంగా వుండేటట్లు చూడాలి. అంటే నిత్యావసర వస్తువుల సప్లై డిమాండుని బట్టి వుండే ధరలు స్థిరంగా వుంటాయి. అయితే స్వల్పకాలంలో ధరల నియంత్రణ, పంపిణి నియంత్రణ, మరియు ధర ప్రోత్సాహక విధానాలను సమిష్టిగా ఉపయోగించి నిత్యావసర వస్తువుల పరంగా డిమాండు మరియు సప్లైలు సమతౌల్యంలో వుండేటట్లు చేయాలి. ఇక్కడ రేషనింగ్ ప్రక్రియని కూడా ఉపయోగించి సమతౌల్యాన్ని సాధించాలి. రేషనింగ్ అంటే కోటా పద్ధతి. ఉదా॥ పంచదార కోటా, కిరోసిన్ కోటా మొదలైనవి.

**(iv)** ధరల పెరుగుదలని అరికట్టడానికి "మిగులు స్టాక్" **(Buffer Stock)** ని తయారు చెయ్యాలి. దీని వలన ప్రకృతి వైపరీత్యాలలో ధరలు పెరగకుండా అరికట్టే వీలుంది.

### 13.3.1 ధరల నింత్రణ సిద్ధాంతం :(Theory of Price Control)

వనరుల పూర్తి సమీకరణ జరిగి వాటిని ముందుగా కోరుకున్న పెట్టుబడి ప్రక్రియలవైపు మళ్ళించాలంటే సమగ్రమైన ధర నియంత్రణతోపాటుగా కీలక వస్తువులను ప్రత్యేకంగా కేటాయించవలసి వుంటుంది. ఈ నియంత్రణ డైరెక్టుగా వుంటే ద్రవ్యోల్బణ పరిస్థితులు ఏర్పడవు. ప్రణాళికా వ్యవస్థలో అభివృద్ధిని వేగవంతం చేయాలంటే "వనరుల లోటు" మరియు "నిజ మిగులు డిమాండ్" **(Real Excess Demand)** ల మధ్యనున్న తేడాని బట్టి వుంటుంది. తేడా పెరిగితే ద్రవ్యోల్బణం ఏర్పడుతుంది. కాబట్టి ధరల పెరుగుదల ఆర్థిక వ్యవస్థలో ఏట్లాంటి ప్రభావాన్ని చూపుతుందో చూడవలసి వుంటుంది. ధరల పెరుగుదల రెండు రకాలుగా వుంటుంది. <u>ఒకటి</u>, స్వతంత్రమైన **(Autonomous)** లేదా ఆర్థిక నమూనాకి అవల నుండి ప్రభావాన్ని చూపుతున్న **(Exogenous)** ధరల పెరుగుదల. <u>రెండవది</u>, సర్దుబాట్ల పరంగా **(Adjustments)** లేదా ఆర్థిక

నమూనాకి లోపలనుండి ప్రభావాన్ని చూపుతున్న **(Endogeneous)** ధరల పెరుగుదల. స్వతంత్రంగా వున్న ధరల పెరుగుదల ఆర్థిక వ్యవస్థలో స్టాకుల వల్ల ఏర్పడుతుంది. ఉదా॥ దిగుమతులలో హటాత్పరిణామాలు మొదలైనవాటి వల్ల ధరలు పెరుగుతాయి. ఉత్పత్తి పెరిగినపుడు ఉపాంత ఖర్చు పెరగడం వల్ల కూడా యిటువంటి ధరల పెరుగుదల సంభవిస్తుంది. ఇక రెండవ రకం ధరల పెరుగుదల ధరల వ్యవస్థలోనే సర్దుబాట్ల రూపంలో అంతర్లీనంగా వుంటుంది. ఉదా॥కి ఉత్పత్తికి కావలసిన ముడి సరుకుల ధరలు పెరగడం మూలంగా వాటిని ఉపయోగించి ఉత్పత్తి చేసిన ఉత్పత్తి ఖర్చు పెరిగిన కారణంగా ధరలు పెరగడం. అలాగే వేతనాలు పెరిగితే ధరలు పెరిగితే దానిని స్వభావసిద్ధ ధరలు పెరుగుదల అంటారు. దీనివల్ల వేతనం ద్వారా ప్రేరేపింపబడి ద్రవ్యోల్బణం ఏర్పడుతుంది. అంతేకాకుండా, అనుసంధాన పారిశ్రామిక వ్యవస్థ మూలంగా స్వతంత్రమైన ధరల **(Autonomous Prices)** పెరుగుదల వల్ల ఆర్థిక వ్యవస్థలో సర్దుబాట్ల కారణంగా పెరిగే ధరలలో **(Endogenic Prices)** పెరుగుదల సంభవిస్తుంది. అంటే ఎక్సోజీనస్ ధరలలో పెరుగుదల వుంటే దాని వల్ల ఎన్‌డోజీనస్ ధరలలో మార్పువస్తుంది. ఈ ధరలలో తేడాని తెలుసుకోవడం ద్వారా ధరల నియంత్రణ విధానాన్ని నిర్ణయించే వీలుంది. ఈ ధరల నియంత్రణ మూలంగా ఎక్సోజీనస్ ధరల పెరుగుదలను కనిష్ఠంగా చేయడం ద్వారా మొత్తం ధరల వ్యవస్థ స్పందనని కనిష్ఠం చేసే వీలుంది. దీంతో ధరల స్థిరీకరణ సాపేక్షికంగా జరుగుతుంది.

ధరల నియంత్రణ విధానం ఉత్పత్తి ఖర్చు మరియు దీర్ఘకాల లాభాల పరంగా అంచనాల బట్టి వుంటుంది. భారీ పారిశ్రామిక సంస్థలన్ని ఈ విధంగానే అంచనాలు తయారు చేసుకుంటాయి. యివన్నీ దీర్ఘకాల ప్రయోజనాన్ని చూసుకుని ఉత్పత్తి ఖర్చుకి న్యాయబద్ధ ధర రావాలని ఆలోచన చేస్తారు. దీర్ఘకాల ప్రభావంలో డిమాండును తీసుకుంటారు. అయితే ఈ డిమాండ్ ప్రభావం ఎక్కువగా ఉత్పత్తి పెరుగుదల మీద కాకుండా ధరల పెరుగుదల మీద వుంటుంది. కాబట్టి ఉత్పత్తి-ఖర్చు ఆధారంగా నిర్ణయింపబడిన ధర, ధర నియంత్రణ విధానాలకు ఆలంబనగా వుంటుంది. ఈ కారణంగా ధర నియంత్రణ విధానాన్ని ఉత్పత్తి ఖర్చు ఆధారితంగాను మరియు జడం **(Inflexible)** గాను తయారు చేయబడుతుంది. అందుచేత, స్వల్పకాల హెచ్చుతగ్గులు, డిమాండు మరియు సప్లైలలో, వున్నప్పటికి ధరలలో మార్పుని తీసుకురాలేవు. వేతనాలలో కూడా ఉత్పత్తి-ఖర్చు ఆధారంగా నిర్ణయింపబడి శ్రామిక సప్లై మరియు డిమాండ్‌లో మార్పుల బట్టి వేతనాలలో మార్పు రాదు. వేతనాలు ఉత్పత్తి-ఖర్చు ఆధారంగా నిర్ణయింపబడడంచేత, వేతనాలు ధరలలో మార్పుకి స్పందిస్తాయి.

యిటువంటి ఆర్థిక వ్యవస్థలో, అంటే పైన వివరించిన విషటయాలపరంగా, మూలధన సంచయం పెరిగిన కారణంగా ఉద్యోగిత మరియు ఉపాధి పెరిగి వినియోగ వస్తువులు తగ్గే పరిస్థితి వుంటుంది. దీంతో డిమాండ్ పెరుగుతుంది. వస్తువుల ధరలు జడంగా వున్న కారణంగా వినియోగదారులు, వ్యాపారస్తులు, మరియు ప్రభుత్వం వారి యొక్క ముందుగా అనుకున్న ఖర్చుయొక్క నిజవిలువను నిలబెట్టుకోడానికి ప్రయత్నం చేస్తారు. ఈ పోటీ వల్ల అంటే నిజ విలువని నిలబెట్టుకోవడంలో పోటీవలన, ఆర్థిక వ్యవస్థలో ద్రవ్యోల్బణ పరిస్థితులు ఏర్పడతాయి. అయితే వనరుల కేటాయింపులో మార్పు వుండదు. ఎందుకంటే ముందుగానే ప్రణాళికా బద్ధంగా కేటాయించడం వల్ల. ఉదా॥కి అదనంగా పన్నులు విధించడంవల్ల కంపెనీల ఉత్పత్తి ఖర్చు పెరిగి, ఉత్పత్తి-ఆధారిత ధర పెరిగే అవకాశం వుంది. దీంతో ధరలు పెరిగి వేతనాలు పెరుగుతాయి. ధరలు వేతనాలపైన వేతనాలు ధరలపైన ప్రభావాన్ని చూపుకుని రెండింటిలో సమిష్టిగా మార్పువస్తుంది. అయితే ఈ రెండు ప్రభావాల మధ్యన కాల వ్యత్యాసం **(Time lag)** వుంది. ధరలో మార్పుకి మరియు ఖర్చులో, మార్పుకి కాల వ్యత్యాసం వుంటుంది. అలాగే ధరలో మార్పువల్ల వేతనంలో మార్పులు రావడానికి కాల వ్యత్యాసం వుంటుంది. ఈ వ్యత్యాసం మూలంగా మార్పు నెమ్మదిగా వుంటే, ధరలలో మార్పు తక్కువగా వుంటుంది. యిటువంటి పరిస్థితులలో, వేతనాలలో మార్పు ధరల పరంగా వెనుకబడివుంటే ఉత్పత్తిదారులు లాభాన్ని పొంది, శ్రామికులు నష్టపోతారు. అట్లాకాక, ధరలు

వేతనాలతో పోలిస్తే వెనుకబడివుండే శ్రామికులు తాత్కాలికంగా లబ్ధిని పొంది, ఉత్పత్తిదారులు నష్టపోతారు. ఒక సమతౌల్య స్థితి దగ్గర శ్రామికులు మరియు ఉత్పత్తిదారుల సాపేక్ష వాటాలు సమానమవుతాయి. అంటే ఎక్సోజీనస్ మార్పుల వల్ల ధరల పెరుగుదలవల్ల ద్రవ్యోల్బణ పరిస్థితులు, ఎన్డోజీనస్ మార్పులు ధరలలో రావడం వల్ల, ఏర్పడతాయి. ఈ మొత్తం మార్పు ద్వారా చివరగా సమతౌల్య స్థితి ఏర్పడిన విధానం తెలియజేయడమైనది. యిదంతా ఎందుకు వివరించడం జరిగిందంటే ధరల నియంత్రణ వ్యవస్థలో శ్రామికులకు మరియు ఉద్యమదారులకు ఖర్చు పెరిగినపుడు పూర్తిగా నష్టపరిహారం చెల్లించదానికి చర్చించడం జరిగింది. ధర నియంత్రణ విధానంలో ధర పెరుగుదలకి మరియు ఖర్చు పెరుగుదలకి నష్టపరిహారం చెల్లించి ద్రవ్యోల్బణం పరిస్థితుల ప్రభావాన్ని తగ్గించవచ్చు.

అల్పాభివృద్ధి దేశాలలో మూలధన సంచయాన్ని వేగవంతం చేయాలంటే పైన వివరించిన ధరలు జడం **(Inflexible)** గా వుండాలి. ఆర్థిక స్థిరీకరణలో భాగంగా డిమాండ్ పరిమాణాన్ని రియల్ టెర్మ్స్‌లో తగ్గించి సప్లై పరిమాణానికి సరిపడే విధంగా తగ్గించాలి. దీంతో ఉత్పత్తి, ఉద్యోగిత, పెట్టుబడి తగ్గి ద్రవ్యోల్బణ పరిస్థితులు అరికట్టబడతాయి. నియంత్రించబడిన ధరలు **(Controlled Prices)** అంటే అర్థం ధరలలో మార్పువుండదని **(Rigid Prices)** అని కాదు. ధరల పెరుగుదల అనంతంగా పెరగకుండ ద్రవ్యోల్బణ పరిస్థితులు వచ్చినప్పటికి అదంతా స్వల్పకాలమే వుంటుందని అర్థం. ఈ పరిస్థితి అంతా ఎప్పుడుందంటే ధరలు మరియు వేతనాలు ఉత్పత్తి – ఆధారంగాను నిర్ణయించబడి, జడంగా **(Inflexible)** వుండేటటువంటి పరిస్థితిలో.

## 13.3.2 అల్పాభివృద్ధి దేశాలలో ధరల నియంత్రణ :

అల్పాభివృద్ధి దేశాలలో జాతీయాదాయంలో వేతన వాటా తక్కువగా వుంటుంది. ధరలు పెరగడంతోపాటుగా నిజవేతనాలు తగ్గిపోతాయి. కారణ్ నిరుద్యోగిత ఎక్కువగా వుండం మరియు కార్మిక సంఘాలు బలంగా లేకపోవడం. జీవన స్థితిగతులు కనీస స్థాయి **(Subsistence level)** వేతనాలు ఆ తక్కువస్థాయి దగ్గర జడంగా మారుతాయని ప్రభుత్వానికి తెలుస్తుంది. ఈ కారణంగా, అల్పాభివృద్ధి దేశాలలో వేతనాల ద్వారా ఉత్పత్తి ఖర్చు పెరిగి ద్రవ్యోల్బణానికి దారితీసే పరిస్థితులుండవు. కాబట్టి వేతన నియంత్రణలు పెద్దగా పనిజేయవు ఈ దేశాలలో. అదే అభివృద్ధి చెందిన దేశాలలో వేతన వాటా జాతీయాదాయంలో ఎక్కువ వుంటుంది కాబట్టి వేతన నియంత్రణలు సఫలీకృతం అవుతాయి. ఉదా॥ **USA** లో వేతన వాటా 60–70% వుంటుంది. ఇంగ్లాండులో కూడా ఇదే పరిస్థితి. ఫ్రాన్స్‌లో అయితే 40 శాతం మాత్రమే. కార్మిక సంఘాలు ఈ దేశాల్లో బలంగా వుంటాయి. అందుచేత, వేతన నియంత్రణ ధర నియంత్రణతోపాటుగా చేయవలసిన పరిస్థితి పారిశ్రామిక దేశాలలో కనబడుతుంది. దీంతో ద్రవ్యోల్బణ పరిస్థితులు వుండవు.

అల్పాభివృద్ధి దేశాలలో అధిక నిరుద్యోగిత, బలహీన కార్మిక సంఘాలు మొదలైన వాటివల్ల శ్రామిక వేతనాలు ఇంచుమించుగా ఉత్పత్తి–ఖర్చు ఆధారితంగా వుంటాయి. ఈ పరిస్థితి ధర నియంత్రణలు లేని పరిస్థితిలో కూడా వుంటుంది. కాబట్టి ద్రవ్యోల్బణాన్ని నియంత్రించాలంటే యిటువంటి దేశాలలో ధరలపైనే ఆధారపడవలసి వుంటుంది. ముఖ్యంగా భారతదేశంలో వేతన–ధరల సంబంధం చాలా తక్కువగా వుంటుంది. దీంతో ధరల నియంత్రణ విధానం అమలుచేయవలసి వుంటుంది. ముఖ్యంగా అల్పాభివృద్ధి దేశాలలో కనీస అవసరాల సంబంధంగా అవ్యాకోచంగా వుండడం మూలంగా ధరల నియంత్రణ వ్యవస్థ అవసరం. దీనికి ఉదాహరణగా సోవియట్ యూనియన్‌ని చెప్పుకోవచ్చు. సోవియట్ యూనియన్ యొక్క ఆర్థికాభివృద్ధి ప్రారంభ దశలలో పారిశ్రామిక శ్రామికులకు వేతన పెంపు అమలు చేసి వినియోగాన్ని దేశం మొత్తం మీద నియంత్రించి పారిశ్రామికాభివృద్ధి వేగంగా జరిగేటట్లు చేసింది ఆనాటి సోవియట్ ప్రభుత్వం. యిది ఎలా జరిగిందంటే సోవియట్ ప్రభుత్వం

వ్యవసాయ ధరలను నియంత్రించడం ద్వారాను మరియు కీలక పరిశ్రమలకు కావలసిన ఉత్పాదక వస్తువుల **(Inputs)** కు ప్రత్యేకంగా కేటాయింపులు చేయడం ద్వారాను పారిశ్రామికాభివృద్ధి జరిగింది. అంటే ధరల-వేతనాల మధ్య సంబంధాన్ని నిలువరించడం ద్వారా ఈ పరిస్థితి ఏర్పడింది. అంటే, పారిశ్రామికాభివృద్ధికి అవసరం అయ్యే ధరన్నింటిని "ఉత్పత్తి-ఆధారితంగాను మరియూ జడంగాను" ఉండేటట్లు **(Cost determined & inflexible)** గా చేయడం ద్వారా సాధించగలిగింది.

ధరల నియంత్రణ విధానంలో రేషనింగ్ (కోటాపద్ధతి) కూడా అంతర్భాగం అయ్యుంటుంది. ఆదాయ అసమానతలు ఉన్న పరిస్థితులలో, ఒక వస్తువు ముఖ్యంగా నిత్యావసర వస్తువు కొరతగా ఉన్నప్పుడు మరియు ఆ వస్తువుయొక్క ధర పెరిగినపుడు ఆర్థిక అసమానతలు తగ్గించడం సాధ్యం కాదు కాబట్టి, సాధ్యపడినా ఎత్తివేయడం మంచిదికాదు కాబట్టి, ఆ వస్తువు పరంగా రేషనింగ్‌ని ప్రవేశపెట్ట వలసి వుంటుంది. రేషనింగ్ అనేది ముఖ్యంగా నిత్సావసర వస్తువు పరంగా తీవ్ర కొరత ఎదురైనప్పుడు అవసరం అవుతుంది. అయితే కొరతలు పెరుగుతున్నప్పుడు మరియు సప్లైలు అవ్యాకోచంగా వున్నప్పుడు, వినియోగాన్ని నియంత్రించడం తిరోగామిగాను మరియు సబ్సిడీలు పెంచడం వృధా ప్రయాసగాను వుంటుంది. యిటువంటి పరిస్థితులలో రేషనింగ్ తప్పనిసరి.

ధరల నియంత్రణ వ్యవస్థ వుంది గదాని రేషనింగ్ విధానానికి స్వస్తి పలకకూడదు. ఉదా॥కి ఒక నియంత్రించబడిన ధర, డిమాండ్ సప్లైలాధారంగా నిర్ణయింపబడిన సమతౌల్యపరిస్థితికన్నా తక్కువగా వున్నట్లయితే, వస్తువు యొక్క సప్లై పరంగా కొరత ఏర్పడుతుంది. డిమాండ్ పెరగడం, అసమానతలు పెరగడం మూలంగా ధర నియంత్రణ వ్యవస్థ విఫలం అవుతుంది. అంతేకాకుండా ఒక అల్పాభివృద్ధిదేశంలో అభివృద్ధిలో భాగంగా మూలధన సంచయం జరుగుతున్నప్పుడు ఆదాయం మరియు సార్థక డిమాండు సాపేక్షంగా వేగంగా పెరగడం మూలంగా వినియోగ వస్తువులపై సప్లై సాపేక్షంగా తగ్గుతుంది. అపుడు రేషనింగ్ తప్పనిసరి.

ధరలు పెరగకుండా ప్రభుత్వం ప్రైవేటు వినియోగం తగ్గాలని కోరుకుంటే ముఖ్యంగా కొన్ని వస్తువుల విషయంలో, ప్రభుత్వానికి ఈ క్రింది పద్ధతులు అందుబాటులో వుంటాయి. అవి **(i)** వినియోగదారుల ఆదాయాన్ని కోరుకున్న వినియోగ స్థాయికి తగ్గించడం, **(ii)** పన్నులు అదనంగా విధించడం వల్ల వినియోగం తగ్గించే అవకాశం, మరియు **(iii)** డైరెక్టుగా వస్తువులను రేషనింగ్ చేయడం.

### 13.3.3 ధర నియంత్రణలు అమలు జరిపే విధానం :

ధర నియంత్రణ వ్యవస్థ అసంపూర్ణ పోటీ మార్కెట్లలోనే చక్కగా పనిచేయగలదు. **(HOLZMAN, Soviet Taxation)**. అంటే కొనుగోలుదార్లు మరియు అమ్మకందార్లు తక్కువగా వున్నపుడు, మార్కెటు అసంపూర్ణ పోటీని ఎదుర్కొంటుంది. ఈ యిద్దరి మధ్యన లావాదేవీలను ముందుగా నిర్ణయించిన ధర ద్వారా నియంత్రించవచ్చును. నియంత్రించిన ధర దగ్గర ఉత్పత్తి-ఖర్చు పూర్తిగా చెల్లించబడి లాభాలు వచ్చే పరిస్థితి వున్నంతవరకు ధర నియంత్రణ వ్యవస్థ చక్కగా పనిజేస్తుంది. వస్తు డిమాండ్ అధికంగా **(Excess Demand)** వుండే పరిస్థితి వుండదు. లావాదేవీలు నియంత్రిత పద్ధతిలో జరుగుతాయి. దీనినే యింకో రకంగా స్వచ్ఛంధ రేషనింగ్ విధానం అని అనవచ్చు. లేదా ధర నియంత్రణ ద్వారా వనరుల కేటాయింపు అని అనవచ్చు. ఈ రేషనింగ్ ఒక ప్రత్యేకమైన మార్కెట్టు సమతౌల్యాన్ని స్థిర ధర దగ్గర డిమాండ్ సప్లైల మధ్యన ఏర్పాటు చేస్తుంది. అసంపూర్ణ మార్కెట్లలో ధర నిర్ణయవిధానంలో కొద్దిగా రెగ్యులేటరీ నియంత్రణలు పరిపాలనా పరంగా చేపట్టవలసి వుంటుంది. ముఖ్యంగా భారీ తరహా పరిశ్రమ విషయంలో ఈ విధమైన నియంత్రణ అవసరం. ఈ పరిశ్రమలు తమంతటతామే రేషనింగ్ అమలు జరిపే అవకాశం వుంది. ధర నిర్ణయ విధానం,అందుచేత, అనే దానితోపాటుగా వస్తువులకేటాయింపు లేదా వినియోగవస్తువుల రేషనింగ్‌ని అమలు చెయ్యడానికి పరిపాలనాపరమైన నియంత్రణలుండాలి. అయితే మార్కెట్లులో అంతకంతకు పోటీ పరిస్థితులు

నెలకొనడం వల్ల ధరలో మార్పు వచ్చి మిగులు డిమాండు **(Excess Demand)** కి స్పందించే అవకాశం లేకపోలేదు. దీంతో కొనుగోలుదార్లు-అమ్మకందార్లు కుమ్మక్కై బ్లాక్ మార్కెట్ ధర ఏర్పడే పరిస్థితి ఏర్పడుతుంది. దీనికొరకు, ధర నియంత్రణ వ్యవస్థను సమర్ధవంతంగా ఏర్పాటుచేయడానికి వస్తువుల కేటాయింపుని కొనుగోలుదార్లు-అమ్మకందార్ల సర్దుబాట్లకి వదలివేయకుండా ప్రభుత్వం నిర్ణయించాలి. దీంతో ప్రత్యేక కేటాయింపులను అమలు చేయడం ద్వారా మిగులు డిమాండు ప్రభావాన్ని ఎదుర్కొనే అవకాశం వుంది. తద్వారా బ్లాక్ మార్కెట్టు ధర ఏర్పడకుండా నివారించవచ్చు. కాబట్టి కొనుగోలుదార్లు-అమ్మకందార్లు తక్కువగా వున్న పరిస్థితులలో డైరెక్టుగా వస్తు-కేటాయింపులు సాధ్యపడతాయి. దీంతో ధర నియంత్రణ సమర్ధవంతంగా పనిజేస్తుంది. అయితే ఎంతో కొంత బ్లాక్ మార్కెట్టు వ్యవస్థ వుండక మానదు. దీనివల్ల, ధరలను స్వల్పంగా మార్పు చెందేటట్లు (అంటే పూర్తిగా స్థిరంగా కాకుండా) చేసి మొత్తం మీద ధర నియంత్రణ విధానం అమలులో విజయాన్ని సాధించేటట్లుగా చూడవలసి వుంటుంది.

పూర్తిగా సంపూర్ణ పోటీ మార్కెట్లలో, ప్రభుత్వం వినియోగదారుల డిమాండును రేషనింగు చేయవలసిన పరిస్థితి ఏర్పడుతుంది. అలాగే వస్తు సప్లైని కూడా నియంత్రించవలసి వుంటుంది.

రెండవ ప్రపంచ యుద్ధ కాలంలో సమగ్ర ధర నియంత్రణ విధానాన్ని అమెరికా, ఇంగ్లాండు, కెనడా, ఆస్ట్రేలియా, జర్మనీలలో అమలు జరుపబడింది. భారతదేశం కూడా ధర నియంత్రణ వ్యవస్థని కొద్దిగా అమలు చేసిందని చెప్పవచ్చు. యిదంతా అసంపూర్ణ పోటీ మార్కెట్లలోనే జరిగింది.

ధర నియంత్రణ వ్యవస్థ అమలు జరుపడంలో ఆధునిక ఉత్పత్తి మరియు పంపిణీ వ్యవస్థ కూడా ఉపకరిస్తుంది. పంపిణీ వ్యవస్థలో హోల్‌సేల్ ధరల వ్యవస్థని నియంత్రించడం ద్వారా రిటైల్ ధరల వ్యవస్థని నియంత్రించే వీలుంది. దీంతోపాటుగా వినియోగదార్ల నియంత్రిత ధరల పరంగా సంపూర్ణ సమాచారం వున్నట్లైన రిటైల్ ధరలను అదుపు చేయ వీలుంటుంది. కాబట్టి ధర నియంత్ర వ్యవస్థని ఉత్పత్తిదారుని స్థాయిలోనూ, హోల్‌సేల్ వ్యాపారస్థుని స్థాయిలోనూ, దిగుమతి దారుని స్థాయిలోనూ, మరియు వినియోగధరలను పబ్లిక్ ప్రకటన ద్వారా తెలియజేయడం ద్వారాను కొన్ని సందర్భాలలో అమలు జరుపవచ్చును.

## 13.3.4 అల్పాభివృద్ధి దేశాలలో ధర నియంత్రణ అమలు :

అల్పాభివృద్ధి దేశాలలో మార్కెట్టు అల్పాభివృద్ధి దశలో వుండడం మూలంగా ధర నియంత్రణ వ్యవస్థ సమర్ధవంతంగా పనిచేయగలదు. యిటువంటి మార్కెట్లలో ఉత్పత్తిదారులు, వినియోగదారుల మధ్యన దళారీలు **(Middlemen)** పాత్ర అధికంగా వుండడం మూలంగా పంపిణీ వ్యవస్థలో అనేక లోపాలుంటాయి. ఈ లోపాల కారణంగా ధర ఉత్పత్తి ఖర్చు కన్నా అధికంగా పెరిగే అవకాశం వుంది. భారతదేశంలో ఈ కారణంవల్ల ఉత్పత్తిదారుడు వినియోగదారుడు చెల్లించిన సొమ్ములో 65-70 శాతం మాత్రమే పొందుతున్నాడనేది అంచనా. కాబట్టి కొరత పరిస్థితులలో దళారీలే లాభాన్ని పొందుతారు. కాబట్టి ఒక వెనుకబడిన ఆర్థిక వ్యవస్థలో ధర నియంత్రణ వ్యవస్థని పూర్తిగా అమలుజేయడం కష్టం. మార్కెట్టుకి ఆవల లావాదేవీలు ఎక్కువగా జరగడం వల్ల ఈ పరిస్థితులు ఏర్పడతాయి. దళారీల అంచనా వ్యాపారం వల్ల ధరలు పూర్తిగా అనిశ్చిత స్థితిలో వుంటాయి. భారతదేశంలో యుద్ధ సమయంలో బట్ట-ధర నియంత్రణ వల్ల దళారీ వ్యవస్థను పటిష్ఠంగా అరికట్టే ప్రయత్నం చేసింది. దీంతోపాటుగా రేషనింగ్ అమలు జేసింది. అంతేకాకుండా, అల్పాభివృద్ధి దేశాలలో ధర నియంత్రణ వ్యవస్థని పటిష్ఠంగా ఏర్పాటుచేయడానికై పంపిణీ మార్గాలను కూడా కట్టుదిట్టం చేయవలసివుంది. అభివృద్ధి చెందిన దేశాలతో పోలిస్తే అల్పాభివృద్ధి దేశాలలో ధర నియంత్రణ విధానంలో కేటాయింపుల పరంగా **(Allocational Aspects)** ప్రత్యేక విధానాన్ని అమలు చేయవలసి వుంది. వస్తువుల కేటాయింపులు మరియు దిగుమతుల కేటాయింపులు, ఉత్పత్తిపరంగా, డైరెక్టుగా ప్రభుత్వం

ప్రత్యేక జాగ్రత్తలతో అమలుజరిపితే ధర నియంత్రణ వ్యవస్థ సమర్ధవంతంగా పనిచేసే వీలుంది. అంతేకాకుండా, వినియోగ వస్తువుల విషయంగా, సప్లై నియంత్రణలను ధర నియంత్రణ వ్యవస్థతో జోడించవలసి వుంది. ఎందుకంటే, నియంత్రిత ధర దగ్గర వస్తూ సప్లై అవ్యాకోచంగా వుంటుంది. కాబట్టి దీంతో మిగులు డిమాండు **(Excess Demand)** ఏర్పడుతుందని ఇదివరకే తెలుసుకున్నాము. అల్పాభివృద్ధి దేశంలో ధర నియంత్రణ వ్యవస్థ పరంగా కఠినంగా నియంత్రణలను అమలుజేయవలసి వుంటుంది, అభివృద్ధి చెందిన దేశాలతో పోలిస్తే.

## 13.4. సోవియట్ యూనియన్‌లో ధరల వ్యవస్థ

సోవియట్ యూనియన్‌లో ధరల వ్యవస్థని పూర్తిగా కేంద్ర ప్రణాళికా సంఘం నిర్ణయిస్తుంది. దేశంలో వనరులన్నింటిని ప్రభుత్వం తన అధీనంలోకి తెచ్చుకోవడం ద్వారా మార్కెట్టు వ్యవస్థ సమాధి అయ్యింది. ఆర్థిక వ్యవస్థ పూర్తిగా ప్రభుత్వ యాజమాన్యం క్రిందికి వచ్చింది. యిటువంటి దశలో, ప్రభుత్వం ధరలు పరంగా ఏం నిర్ణయిస్తే అదే ధర. కీలక పారిశ్రామిక వస్తువుల ధరలను ఉత్పత్తి-ఖర్చుతో సంబంధం లేకుండా నిర్ణయించి, 1933-35లో, భారీ సబ్సిడీలను ఎత్తివేసి ఖర్చుకి ధరకి మధ్య తేడాని పూరించే ప్రయత్నం జేసింది. దీన్ని బట్టి ఏం తెలుస్తోందంటే బోల్ష్‌విక్స్ ఆక్రమణ చేయ వీలులేని కోట సోవియట్ యూనియన్‌లో లేదని చెప్పవచ్చు. **(Alec Nove, The Soviet Economic System, 1977, p.172).** ఆనాటి సోవియట్ యూనియన్‌లో "విలువ సిద్ధాంతానికి' విలువ లేకుండా పోయింది. ఈ విలువ సిద్ధాంతం మార్పుచెందిన వేరే రూపంతో సోవియట్ యూనియన్‌లో జన్మ ఎత్తింది. 1951లో స్టాలిన్ ఈ క్రొత్త విలువ సిద్ధాంతానికి మార్పులు చేర్పులు చేశాడు. ఈ విలువ సిద్ధాంతం నిజమైన అమ్మక లావాదేవీలు జరిగినప్పుడు మాత్రమే వర్తిస్తుంది. ఉదా॥కి రిటైల్ వ్యాపారంలో **KOLKHOZ** తన ఉత్పత్తిని అమ్మజూపినపుడు మాత్రమే వర్తిస్తుంది. అయితే ప్రభుత్వ రంగంలో బదిలీలు జరిగినపుడు వర్తించదు. వీటిని బదిలీ ధరలు **(Transfer Prices)** అని అంటారు. స్టాలిన్ ఈ బదిలీ ధరలను గుర్తించడం జరిగింది. సోవియట్ ఆర్థిక వ్యవస్థలో ధరలకు కేటాయింపుల పరంగా ఏ విధమైన పాత్ర లేదు. **(Prices have no Allocative role).** అయితే ప్రణాళికా లక్ష్యాలను పూర్తి చేయడానికి ఉపకరిస్తాయి. ఈ ధరల వ్యవస్థకి ఆర్థిక వ్యవస్థ తీరుతెన్నులను పరిరక్షించడానికుపకరిస్తుంది. అంటే అధికారిక విభాగాలకు ఆర్థిక వ్యవస్థ నిర్వహణ పరంగా నిర్ణయాలు తీసుకునే అవకాశం వుంది. కేంద్రమే ఏం చేయాలి, ఎలా చేయాలి నిర్ణయిస్తుంది. ధరలకు, లాభాలకు వనరుల కేటాయింపులో క్రియాశీలక పాత్ర యివ్వబడలేదు. యివి శ్రామికుల, నిర్వాహకుల ఆదాయాలను ప్రభావితం చేయలేవు. ఉదా॥ బొగ్గు ధర ఉత్పత్తి ఖర్చు కన్నా ఎక్కువ కాని లేక తక్కువకాని గని పరిశ్రమలో వున్నవారిపై దీని ప్రభావం ఉండబోదు. వీరి ఆదాయాలు ప్రభుత్వ పే స్కేలుస పైననూ, బోనసులు ఉత్పత్తి స్థాయిపైననూ ఆధారపడివుంటాయి. బొగ్గు ధరలలో మార్పువల్ల పారిశ్రామిక సంస్థలలో బొగ్గు ఉపయోగం పరంగా మార్పులు ఉండవు. ఎందుకంటే పారిశ్రామిక సంస్థలకు కావలసిన బొగ్గుని పరిపాలనాపరమైన నిర్ణయాల ద్వారా కేటాయింపబడుతుంది. ఈ సంస్థలు వేరే ముడిసరుకులను ఉపయోగించే వీలు కూడా లేదు.

ఆర్థిక వ్యవస్థ పనితీరుని అంచనా వేసేటప్పుడు వాస్తవ ధరల స్థాయికన్నా స్థిర ధరలు ఎక్కువ లబ్ధిని చేకూర్చి పెడతాయన్నది స్టాలిన్ అభిప్రాయం. ధరలు తరచుగా మారుతూ వుంటే ఆర్థిక సంస్థల యొక్క పనితీరుని అంచనావేయడం చాలా కష్టమైన పని. స్థిర ధరల వల్ల ఉత్పత్తి ఖర్చు 2 శాతం తగ్గిందని లేదా స్థూలంగా ఉత్పత్తి విలువ 10 శాతం పెరిగిందని, గడిచిన కాలంతో పోలిస్తే, అంచనా వేయవచ్చు. ఇదంతా స్టాలిన్ ఆలోచన. ప్రణాళికా సంస్థలు ధరలను నిర్ణయించేప్పుడు ఉత్పత్తి పరంగా వేర్వేరు ప్రత్యామ్నాయ మార్గాలను ఆలోచించడం జరుగుతుంది. అలాంటప్పుడు ధరలు స్థిరంగా వుండే అవకాశం లేదు. ఉదా॥ ఒక ఉత్పత్తి పద్ధతి ద్వారా ఉత్పత్తి చౌకగా వస్తే యింకొక పద్ధతితో పోలిస్తే, ధరలు వనరుల కేటాయింపుని అలాంటపుడు ప్రభావితం

చేస్తాయి. పరిశ్రమల నిర్వాహకులు ప్రణాళికా నిర్ణయాలను వారి సొంత ప్రపోజల్స్ ద్వారా ప్రభావితం చేసే అవకాశం వుంది. అప్పుడు ధరలు ఉత్పత్తిని మరియు ఉత్పాదక వనరుల **(Inputs)** ను ప్రభావితం చేస్తాయి.

## 13.4.1 స్టాలిన్ ధరల సిద్ధాంతం తర్వాతి పరిణామాలు :

వనరుల కేటాయింపులో అవకతవకలు జరుగకుండా వుండాలంటే ధరలు హేతుబద్ధంగా వుండాలన్నది స్టాలిన్ అభిప్రాయం. 1956లో ధరల విషయంగా మార్క్సియన్ విలువలు ప్రస్తావనకొచ్చాయి. ధరలు హేతుబద్ధంగా ఉండటం అంటే "విలువ"కి ప్రాధాన్యత ఇచ్చినట్లా అన్న ఆలోచన వస్తుంది. విలువ అంటే వాస్తవంగా ఏంటి?

సోవియట్ రష్యాలో ధరలకు మరియు ఉత్పత్తి ఖర్చుకి మధ్యన సంబంధం లేదని చెప్పవచ్చు. ఉదా॥ బొగ్గు మరియు కలప ధరలు ఉత్పత్తి ఖర్చు కన్నా తక్కువగా వుండేవి. యింకా కొన్ని యంత్ర సామాగ్రి విషయంలో ధరలు పెద్దగా మార్చకుండా ఉత్పత్తి ఖర్చుని తరచుగా మార్చడం వల్ల లాభార్జనలో తేడాలు కనబడేవి. విధాన నిర్ణయాల ఆధారంగా కొన్ని కీలక వస్తువుల ధరలను మార్పుచేయడం ద్వారా ఆ వస్తువులను ప్రోత్సహించడం లేదా నిరుత్సాహపరచడం జరుగుతూ వుండేది. వినియోగ వస్తువుల మీద టర్నోవర్ టాక్స్ విధించడం వల్ల ధరలు ఉత్పత్తి ఖర్చు కన్నా ఎక్కువ స్థాయిలో నిర్ణయించబడేవి.

## 13.4.2 ఉత్పత్తి ఖర్చు కన్నా అధికంగా ధర నిర్ణయం :(Cost-Plus Prices) :

ధరల విధానాన్ని క్రమబద్ధంగాను ఒకేరకంగా వుండేలాగున "ఉత్పత్తి ఖర్చు కన్నా అధిక ధర"ని ప్రోత్సహించే పరిస్థితులు ఏర్పడ్డాయి. ఉత్పత్తి ఖర్చు కన్నా అధిక ధరని అంటే "కాస్ట్‌ప్లస్" ధరకి మార్క్స్ యొక్క "ఉత్పత్తి ధర"కి సంబంధం వుంది. కాస్ట్‌ప్లస్ అంటే "ఉత్పత్తి ఖర్చుతోపాటుగా మూల ధన విలువలో కొంతశాతాన్ని" దృష్టిలో వుంచుకుని విలువని నిర్ణయించడాన్ని కాస్ట్‌ప్లస్ ధర అని అంటారు. ఈ విధానం రష్యాలో 1967 లో వాడుకలోకి వచ్చినా ఈ పద్ధతిని నిర్దిష్టంగా వాడడం జరుగలేదు. యిటువంటి ధర విధానం ప్రయోజనాన్ని కాని లేక కొరతనుగాని ప్రతిబింబించదనే విమర్శ వుంది. ఈ కారణంచేత కాస్ట్‌ప్లస్ ధరలు ఉపయోగించడంలో అవరోధాలు వున్నాయన్నది విషయం. ధరలు లాభాపేక్షని ప్రోత్సహించేటట్లుగా వుండాలని కూడా చెప్పడం జరిగింది. లైబర్‌మేన్ **(Liberman)** మరియు నోవోజిలోవ్ **(NOVOZHILOV)** ప్రకారం "సంఘానికి ఏదైతే అవసరం అవుతుందో దానిని సప్లై చేయడం అనేది ఒక పారిశ్రామిక సంస్థకి ఉపయుక్తంగా వుండాలి" అని ప్రస్తావించారు. వీరు కాస్ట్‌ప్లస్ ధరలను కాకుండా లాభార్జనకై వేర్వేరు ధరలను సూచించారు. నోవోజిలోవ్ ఏమన్నాడంటే ధరలు పారిశ్రామిక సంస్థకి ఏం తయారుచెయ్యాలి, ఏ నాణ్యతలో చేయాలి, ఏది ఉత్పత్తి ఖర్చుల దృష్ట్యా సామాజికంగా అవసరమైన పరిధి అన్న ప్రశ్నలకు అర్థం చెప్పవలసివుంటుందని అన్నాడు.

పెట్రకోవ్ **(Petrakov)** సప్లై డిమాండులను సమతౌల్యంలో వుంచే ధరలు అవసరం అని అన్నాడు. అలాగే నెమ్‌చినావ్ **(Nemchinov)** స్థిర ధరలను ప్రతిపాదించాడు. ముఖ్యంగా ఈ ధరలను కీలక వస్తువులు మరియు ఫ్యూయల్స్ విషయంలో అవసరం అని అన్నాడు. వీరి ప్రకారం సమిష్టి ధరల విషయంలో మాత్రమే కేంద్ర నియంత్రణ అవసరం అని పేర్కొన్నాడు. ఇది ముఖ్యంగా దీర్ఘకాల ప్రణాళికలో అవసరం అని అనడం జరిగింది. దీర్ఘకాలిక ప్రణాళికలో షాడో ధరల **(Shadow Pricing)** ని వాడవలసి వుంటుందని ఆ ధరలో కొరత పరిస్థితులు, వనరుల లభ్యత, మరియు పరిమితులు విషయం సరిపోగలనని పేర్కొన్నారు. ఈ ధరలు ఆబ్జక్టివ్‌గా నిర్ణయించబడిన విలువలని సూచించగలవు. కాంటరోవిచ్ **(Kantorovich)** వ్యాఖ్యానించడం జరిగింది. ఉదా॥కి భూమి కొరత వున్నప్పుడు ఒక ప్రణాళిక పరంగా, భూమికి సరిపడే విలువని ప్రణాళికలో పరిగణించడం జరుగుతుంది. అలాకాకుండా భూమి ఉచితవస్తువు అయితే ప్రణాళికలో దానిని పరిగణనలోకి తీసుకోవడం జరుగదు. అలాగే

మూలధనం కూడా ఉచిత వస్తువు అయితే పెట్టుబడి పథకాలు సమర్థవంతంగా వుండవు. ప్రణాళికా నిర్ణేతల ఆలోచన ఏంటంటే సాపేక్షికంగా కొరతని సృష్టించి ప్రణాళికా బద్ధంగా పెట్టుబడిని చేయ సంకల్పించడం జరుగుతుంది, ఒక ప్రణాళికా కాలం లోపల, ఈ విధానంలో తయారైన ధరలను "సమర్థవంత ధరలు" **(Efficiency Prices)** అని అనవచ్చు. దీన్ని ఈ ధరలను గణిత స్కూలుకు సంబంధించిన ధరల విధానంగా చెప్పవచ్చు. ఈ ధరలు దీర్ఘకాలిక ప్రణాళికకు సంబంధించినవి అని ఇదివరకే చెప్పుకున్నాము.

సోవియట్ యూనియన్‌లో రాష్ట్రీయ ధరల సంఘం **(State Committee on Prices)** ఆధ్వర్యంలో ప్రణాళికా విభాగాల ద్వారా ఎన్నో కోట్ల వస్తువులకి ధరలు నిర్ణయించడం జరుగుతుంది. అయితే ధర నిర్ణయం అనేది కాలం దృష్ట్యా మరియు మానవ వనరుల దృష్ట్యా చాలా ఖర్చుతో కూడుకున్నట్టిది. 1967 లో ధరల సవరణ జరిగింది. ఈ సవరణ ఎన్నో ఏళ్ళ కృషి ఫలితమే కాకుండా ఎంతో మంది నిపుణుల శ్రమ ఫలితం. అలాగని పెట్రకోవ్ **(Petrakov)** అనడం జరిగింది. అందుచేత ధరల సవరణలు అంత తరచుగా వుండవు. కారణం పైన వివరించినదే. అంతేకాకుండా, వస్తువుల పరంగా ఉత్పత్తి ఖర్చు విషయంగా ఈ కోట్ల వస్తువుల నుండి సమాచారం అవసరం. అయితే సమాచారం ఇవ్వడం, పరిశ్రమల నిర్వాహకులు ఖర్చుని ఎక్కువచేసి చెపుతారు. ఎందుకంటే నిర్వాహకుల పనితీరుని అమ్మకాలలో కొలుస్తారు. 1965 నుండి ఉత్పత్తిదారులు లాభాపేక్ష పట్ల కూడా ఈ విధంగా ప్రవర్తిస్తున్నారు. ధరలు నిర్ణయించేటప్పుడు, నిర్వాహకులు ప్రణాళికలో ఖరీదైన ముడిసరుకులను చేర్చడం వలన దీంతో ధర ఎక్కువగా నిర్ణయించబడుతుంది. ఇది ప్రణాళికా లక్ష్యాలను పూర్తిచేయడానికుపకరిస్తుంది. గణిత స్కూలుకు సంబంధించిన ఆర్థిక శాస్త్రవేత్తలు రష్యాలో ధరలు సప్లై-డిమాండు సమతౌల్య స్థితికి సరిపడేటట్లు వుండాలని అనడం కూడా జరిగింది. అంటే పరిపాలనా సంబంధ నియంత్రణలు ఉండరాదనమాట. ఈ విధానాన్ని హంగేరి 1968లో అమలు జరిపింది. అయితే కీలక వస్తువులు మాత్రం ధర నియంత్రణకు లోబడి యిక్కడ వుంటే పెద్దగా ప్రాముఖ్యతలేని వస్తువులు డిమాండు సప్లైలనుబట్టి నిర్ణయింపబడే విధంగా స్వేచ్ఛగా వదలివేయడం జరిగింది, హంగేరిలో. అంటే ఈ స్కూలు రెండురకాల ధరలని చెప్పింది. ఒకటి, మార్కెట్టు ద్వారా నిర్ణయించబడినదైతే, రెండవది, కేంద్ర ప్రణాళికలను ముఖ్యంగా దీర్ఘకాల ప్రణాళికలను తయారుచేయడానికి ఉపకరించే ఆబ్జక్టివ్ ధర నిర్ణయ విధానం.

సోవియట్ అధికారిక యంత్రాంగం మార్కెట్టు ద్వారా నిర్ణయింపబడే ధరలను వ్యతిరేకించింది. ధరల సంఘం **(Prices Committee)** ప్రకారం మార్కెట్టు ధరలు సోవియట్ యూనియన్‌కి వ్యతిరేకమైనవే కాకుండా, కేంద్రీకృత ప్రణాళికా వ్యవస్థకు పెద్ద గొడ్డలి పెట్టు అని పేర్కొనడం జరిగింది. ప్రణాళికా విభాగాల పని ఏంటంటే ధరలను నిర్ణయించి వాటిద్వారా మార్కెట్టును సమతౌల్యంలో వుంచడం. ఈ సంఘం ఏమందంటే పరిశ్రమ నిర్వాహకులు చవుకగా దొరికే ముడిసరుకులనుపయోగించి లాభాలు చూపించే పరిస్థితి కూడా సోవియట్ యూనియన్‌లో వుండదని పేర్కొనడం జరిగింది. కాబట్టి వస్తు మిశ్రమాన్ని **(Product Mix)** మార్పు చేయడం ద్వారా లాభాలు చూపించడం అనేది అన్యాయబద్ధమైనదని చెప్పవచ్చు.

సోవియట్ యూనియన్‌లో "ఉపాంత ఉత్పత్తి ఖర్చు సంబంధిత ధరలు" **(Marginal Cost Pricing)** పైన కూడా కొంత చర్చ జరిగింది. ముఖ్యంగా మార్క్స్ "సగటు సామాజిక అవసర ఉత్పత్తి ఖర్చు" **(Average Socially necessary cost)** అలాగే నోవోజిలోవ్ ప్రకారం "ఉత్పత్తి ఖర్చు పరంగా సామాజికంగా అవసరమైన పరిధి" **(Socially necessary limit to production cost)**. అంటే ఒక పరిశ్రమ ఉత్పత్తి సామాజికంగా అవసరమైనప్పుడు ఉత్పత్తి ఖర్చుకి ధర సరిపోవాలని అన్నాడు. యిదంతా కూడా ఏం చెబుతోందంటే ధరలు ఉపాంత ఉత్పత్తి ఖర్చుని పూరించ వలసి వుంటుందని, దీనినే ఉపాంత ఉత్పత్తి ఖర్చు ధరల విధానం అని అంటారు. అయితే ధరల సంఘం ఈ విధానానికి వ్యతిరేకం. ఈ వ్యతిరేకత ముఖ్యంగా

ఎందుకంటే అసమర్ధ మరియు అత్యధిక ఉత్పత్తి ఖర్చు పారిశ్రామిక సంస్థలను ఉత్పత్తిలో కొనసాగనివ్వకుండా చేయడానికే తప్ప వేరుకాదు. అత్యధిక ఆశతో కూడుకున్నట్టి ప్రణాళికలను పూర్తిచేయానికి ప్రణాళికా నిర్వాహకులు అధిక ఉత్పత్తి ఖర్చు సంస్థలను కొనసాగనివ్వడానికి ఎంతో వత్తిడిని ఎదుర్కొని ధర ఉత్పత్తి ఖర్చుకి సరిపోవాలనే నిర్ణయానికి వచ్చారు. అయితే విత్త సంబంధ ఫలితాల పరంగా ఈ ప్రణాళికా నిర్వాహకులు ఏ విధమైన బాధ్యత వహించడానికి ముందుకు రాని పరిస్థితి వుంది.

అధికారిక ఆర్థిక శాస్త్రవేత్త అయిన మేజెన్‌బెర్గ్ **(Mayzen berg)** ప్రత్యేక ధరల విధానాన్ని తయారు చేయడం జరిగింది. 1967 ధరల సవరణల తర్వాత, నష్టాలను ఆర్జించే సంస్థలు బాగా తగ్గి మొత్తం సంస్థలలో 3 శాతం మాత్రమే ఉండడం జరిగింది. దీంతో హోల్‌సేల్ ధరలు పెరిగాయి. కొన్ని వస్తువుల విషయంలో బాగా ఎక్కువగా పెరగడం జరిగింది. ఉదా॥ బొగ్గు విషయంలో 78%, గ్యాస్ విషయంలో 50%, దుక్క ఇనుము విషయంలో 127% ధరలు పెరిగాయి. కొంతమంది ఆర్థిక వేత్తలు అధిక–ఉత్పత్తి ఖర్చువున్న సంస్థల పరంగా హోల్‌సేల్ ధరలు తీసుకోవాలని చెప్పడం జరిగింది. మేజెన్‌బెర్గ్ ఈ ధరల విధానాన్ని వ్యతిరేకించాడు. ఎందుకంటే ధరలు ఉత్పత్తి ఖర్చుపరంగా ఆబ్జెక్టివిటిని కోల్పోతాయి. అందుచేత, మెజెన్‌బెర్గ్ ఏమన్నాడంటే ధరలు పనితీరుని ప్రతిబింబించేటట్లు వుండాలని అంటూ ఉత్పత్తి ఖర్చు ఆధారంగా ధరలుండాలని వివరించాడు. అంతే తప్ప, ధరలు అసమర్ధవంతమైన మరియు అధిక ఉత్పిత్తి ఖర్చు కల్గిన సంస్థల ప్రకారం నిర్ణయించబడకూడదు, అని అన్నాడు. అటువంటి సంస్థల విషయంలో తగిన పద్ధతుల ద్వారా ఉత్పత్తి–ఖర్చు తగ్గించుకునే ప్రయత్నం చేయాలని అన్నాడు. సంస్థలలో అవసరమైన ఉత్పత్తుల ఉత్పత్తిని చేపట్టటం వల్ల నష్టం వస్తే అటువంటి సంస్థలకి సబ్సిడీలు చెల్లించాలని కూడా అన్నాడు. ఇదే విషయాన్ని యింకొకరు కూడా ఒప్పుకోవడం జరిగింది. ఖర్చు పెరగడం అనేది సంస్థ యొక్క ఉత్పత్తి సమస్యయేకాని ధరల సమస్యకాదు. ధర పెంచడం ద్వారా నష్టాన్ని భర్తీ చెయ్యవచ్చునేమోగాని అసమర్ధ పనితీరుని కప్పిపుచ్చడం కష్టం. తర్వాత, పెట్రకోవ్ లాంటి ఆర్థికవేత్తలు ఉపాంత ఉత్పత్తి ఖర్చు ఆధారంగా ధర నిర్ణయాన్ని సమర్థించడం జరిగింది. పెట్రకోవ్ ధరల వ్యవస్థని సప్లై డిమాండ్ సమతౌల్యానికి ముడిపెడుతూ "ఒక వస్తువుకి వినియోగదారుడు సిద్ధపడి చెల్లించే సొమ్ముకి (ధరకి) ఆ వస్తువు యొక్క ఉత్పత్తి ఖర్చు సరిపోవాలి" అని వ్యాఖ్యానించాడు. అయితే పెట్రకోవ్ ధరని ఒక సమర్ధవంత ఉత్పత్తి సంస్థ యొక్క ఖర్చు ఆధారంగా నిర్ణయించాలని ఎలా అన్నాడని ఇతర ఆర్థిక శాస్త్రవేత్తలు విమర్శించడం జరిగింది. అయితే పెట్రకోవ్ ప్రకారం ధరల వ్యవస్థ అనేది పరిశ్రమ నిర్వాహకులను ప్రక్రియలను మార్గదర్శకం చేస్తుంది అని నమ్మడం జరిగింది. అయితే ఉత్పత్తి మిశ్రమాన్ని **(Product Mix)** కేంద్ర ప్రణాళికా సంఘ నిర్ణయంగాను, మరియు ఆ వస్తూత్పత్తికి అవసరమయ్యే ఉత్పాదక వస్తువుల పరంగా కేటాయింపులు చేసేది కూడా కేంద్ర ప్రణాళికా సంఘమే.

సోవియట్ ధరల విధానంలో ముఖ్యమైన లోపం ఏంటంటే ధరలకి డిమాండ్ అంటే వినియోగదారుని డిమాండు మధ్యన డైరెక్టు సంబంధముండదు. అందుచేత వినియోగదారుడు కాని లేక ఉత్పత్తిదారుడు కాని వారి అవసరాలను తీర్చుకొనడంలో ఆర్థికపరమైన అంశాలతో సంబంధముండదు. ఈ పరిస్థితి ఉత్పత్తిని దెబ్బతీసే అవకాశం వుంది. అందువల్ల ధరలను సర్దుబాటు చేసుకునే అవకాశం వుంది. యిటువంటి రష్యాలో ధరల వ్యవస్థ ఎట్లా వుంటుందంటే హోల్‌సేల్ ధరలను "కాస్ట్‌ప్లస్" (గడిచిన పేజీలు చూడగలరు) ఆధారంగాను, రిటైల్ ధరలు డిమాండ్ పరిస్థితిని బట్టి లెక్కవేయడం జరుగుతుంది. అంటే మార్కెట్టులో పూర్తిగా అమ్మకాలు జరిగేటట్లుగాననమాట. **(Markets Clean)**. రిటైల్ ధరలు సప్లై మరియు డిమాండ్ ధరను సూచిస్తాయి. హోల్‌సేల్ ధరలకి మరియు రిటైల్ ధరలకి మధ్యన అడ్డంకిగా నిలిచేది టర్నోవర్ టాక్స్. ఎక్కడ అంటే ఏ వినియోగ వస్తువుపై పన్ను రాబడి ఎక్కువగా వుంటుందో ప్రణాళికా సంఘం ఆ వినియోగ వస్తువునే తయారు చెయ్యడానికి సిద్ధపడుతంది. యిక్కడ ప్రభుత్వానికి రాబడి అధికంగా ఉంది కాబట్టి. అయితే టర్నోవర్ టాక్స్‌తో వినియోగ వస్తువుల ధర నిర్ణయం వలన దేశీయ ఆర్థిక వ్యవస్థలో వినియోగం వాటా పెరిగి పెట్టుబడి వాటా తగ్గే అవకాశం వుంది. దీన్ని నివారించాలంటే ఈ పన్నును ఎత్తివేయడమే.

సోవియట్ యూనియన్‌లో రిటైల్ ధరలు నిర్దిష్టంగా లేనటువంటి లక్ష్యాలను అనుసరిస్తూ ఈ ధరలు రాజకీయం చేయబడ్డాయి. ఇది ఎక్కువగా సామాజిక విధానాల ఆధారంగా ఏర్పడిన పరిస్థితి. ఉదా॥ ఓడ్కాపై అధికంగా పను విధించి, తల్లులకు కావలసిన విటమిన్స్ సబ్సిడైజ్ చెయ్యబడ్డాయి. మిగతా వస్తువుల విషయంలో ఈ పద్ధతి అర్థవంతంగా లేదు.

ఆదాయాలు పెరుగుతున్నప్పుడు మరియు జీవన ప్రమాణాలు పెరుగుతున్నప్పుడు కొరతలు ఏర్పడతాయి. యిలాంటప్పుడు ధరలు మార్పు చెందకపోతే ఉత్పత్తిని వేగంగా పెంచే అవకాశం వుండదు. అయితే కేంద్ర నాయకత్వం స్థిర రిటైల్ ధరలు ఎక్కువ రాజకీయ ప్రాధాన్యత ఈయడం జరిగింది. ధరలు పెంచితే రష్యాలో రాజకీయ అనిశ్చిత పరిస్థితులు ఏర్పడిన దాఖలాలున్నాయి. కాబట్టి కేంద్ర ప్రభుత్వం ధరలు నిర్ణయించి ఆర్థిక పరంగా పూర్తి బాధ్యత వహిస్తే, ధరల పెంపుదలకు యిటువంటి పరిస్థితులలో రాజకీయ పర్యవసానాలు ఎదురౌతాయి. దీనివలన ఆర్థిక పరంగా చేయదగ్గ న్యాయసమ్మతమైన ధరల సర్దుబాట్లు నాయకత్వం చేయడానికి అనేక పరిమితులున్నాయి. అంతేకాకుండా, ధరల పెంపుదలకన్నా కొరతని అనుభవించడం ఆమోదయోగ్యంగా వుంటుంది. ఎందుకంటే సామాజిక నిబద్ధత అనేది వున్న కారణంగా. అంటే, సామాన్యులకు వస్తువులు అందవలసివుంది. కాబట్టి ధర ద్వారా రేషనింగ్‌ని **(Ration by Price)** ప్రవేశపెట్టడం మంచిది కాదు. సంపాదన యొక్క అంతిమ లక్ష్యం వినియోగం. అక్కడ వినియోగ వస్తువులు లేకపోతే సంపాదన వృధా ప్రయాసే కదా! ధనవంతులు కొరతగా వున్న వస్తువులను తక్కువ ధర దగ్గర కొనే అవకాశం పొందుతారు.

ధరల విధానానికి సాంకేతిక ప్రగతికి సంబంధం వుంది. ఒక పరిశ్రమలో కొత్త యంత్రాన్ని ప్రవేశపెట్టినప్పుడు ఉత్పత్తి ప్రారంభదశలో ధరలు ఎక్కువగా వుండి ఉత్పాదకరంగ పరిశ్రమ లాభాన్ని సంపాదించడానికి ఉపయోగపడుతుంది. ధరలు ఎక్కువగా వుండే పరిస్థితి లేకపోతే, ఈ రంగాలు నష్టాలు భరించవలసి వుంటుంది. ఎప్పుడైతే నష్టం వచ్చిందో అప్పుడు ఈ క్రొత్త యంత్రాన్ని వాడడం జరుగదుగదా. ఈ ధరలని "తాత్కాలిక ధరలని" **(Temporary Prices)** అనవచ్చు. ఈ తాత్కాలిక ధరలు ఎక్కువకాలం కొనసాగితే అంటే కొత్త ఉత్పత్తులు ప్రవేశపెట్టడం కొనసాగినట్లయితే ధర నియంత్రణ యంత్రాంగానికి ఈ తాత్కాలిక ధరలని సవరణ చేయడం చాలా కష్టం. 1966లో ఈ తాత్కాలిక ధరల సంఖ్యని తగ్గించడం జరిగింది. ఉత్పత్తి ఖర్చు మరియు ధర మధ్య సంబంధాన్ని కఠినంగా నియంత్రించడం ద్వారా తగ్గించడం జరిగింది. 1961 నుండి ఒక నిధి మీద ఎక్కువగా ఆధారపడవలసి వచ్చింది. ఈ నిధి పేరు "క్రొత్త ఉత్పత్తి పద్ధతికి నిధి" **(Fund for New Technique)**. యంత్రాల ఉత్పత్తి ఖర్చుపై లెవీ రూపంలో ఈ నిధి తయారుచేయబడుతుంది. ఈ నిధి ద్వారా ఉత్పాదక సంస్థలు ఒక క్రొత్త యంత్రాన్ని లేదా పని సాధనాన్ని తయారుచేసినపుడు ఏర్పడే ప్రారంభ నష్టాన్ని భర్తీచేయడానికి ఉపయోగిస్తారు. ఈ నిధి మంత్రివర్గ శాఖల ద్వారా నిర్వర్తించ బడుతుంది. అయితే ఈ నిధి యొక్క ఉపయోగం పెద్దగా లేదని చెప్పవచ్చు.

సాంకేతిక సమాచారానికి ధర చెల్లించే పద్ధతి వుందా లేదా! రష్యాలో పేటెంట్లు వున్నాయి. అంటే పరిశోధనా విభాగాలు చేసిన పరిశోధనల నిమిత్తం ప్రభుత్వం బడ్జెట్ నుండిగాని లేదా కాంట్రాక్టు పద్ధతి మీద గాని డబ్బుని చెల్లిస్తుంది. అయితే ఏ పరిశోధన వ్యాపార రంగం నుండి రహస్యంగా ఉండజాలదు. (అంటే ) పారిశ్రామిక వ్యవస్థలో క్రొత్త పరిశోధనలు స్వేచ్ఛగా అందుబాటులో వుంటాయి. దీనిని ఎవరు అడ్డుకోజాలరు. పరిశోధనలకి తగిన డబ్బు చెల్లించే అవకాశం వుంది. ప్రభుత్వం క్రొత్త పరిశోధనని నిర్బంధంగా కొనుగోలు చేస్తుంది. అయితే ఒక పద్ధతి అంటే క్రొత్త సాంకేతిక పరిశోధనని అందరికి అందుబాటులో వుంచాలంటే కొంత ఖర్చు అవుతుంది యిటువంటిది కూడా ఉచితంగా జరిగినట్లయితే అందరికి ఈ క్రొత్త ఉత్పత్తి పద్ధతి అందుబాటులో వుంటుంది.

### 13.4.3 వ్యవసాయ ధరలు :

వ్యవసాయ ఉత్పత్తుల ధరల స్థాయిని బట్టి వ్యవసాయ భూముల మరియు రైతుల ఆదాయం నిర్ణయించబడుతుంది. 1930 నుండి 1958 కాలంలో ఈ వ్యవసాయ ధరలు ప్రచ్ఛన్న పన్ను విధానాన్ని **(Disguised Taxation)** సూచించేవి. అంటే వ్యవసాయరంగం అత్యల్ప ధరల దగ్గర నిర్బంధంగా ప్రభుత్వం నిర్ణయించిన పరిమాణంలో ఉత్పత్తిని అమ్మకానికి పెట్టవలసివుంది. ఈ విధానం ముఖ్యంగా ఆహారధాన్యాల ఉత్పత్తి పరంగా చేపట్టడం జరిగింది. యిక్కడ కృశ్చేవ్ **(Khrushchev)** ఏమన్నాడంటే బంగాళాదుంప మద్దతు ధర **(Procurement Price)** ఋణాత్మకంగా వుందని అంటే రవాణా ఛార్జీల కంటే తక్కువగా వుందని పేర్కొన్నాడు. అధిక ధరలు పారిశ్రామిక పంటలకి చెల్లించడం జరుగుతోంది. ఉదా॥ ఆహారధాన్యాలకి కోటా ధర సగటున 24.30 రూబుల్స్ వుంటే అధికంగా చెల్లించిన కోటా ధర 81.94 రూబుల్స్ (పారిశ్రామిక పంట, కాటన్). ప్రభుత్వానికి ఈ ఉత్పత్తుల కారణంగా టర్నోవర్ పద్దు అధికంగా వచ్చింది. పట్టణ ప్రాంత అభివృద్ధికై పల్లె ప్రాంతాలను దోపిడి చేయడం జరుగుతోంది. తక్కువ ధరలు వ్యవసాయ ఉత్పత్తుల పరంగా ఉండడం వల్ల వ్యవసాయ ప్రజలు పేదరికంలో వుండడం జరిగింది. 1953 వరకు మద్ధతు ధరలు చాలా తక్కువగా వుండేవి. స్టాలిన్ మరణం తర్వాత తరుచుగా పెరగనారంభించాయి. దీంతో క్రొత్త ధరలు నిర్ణయించే ప్రక్రియ ప్రారంభమైంది. కోటా ధరకి మరియు అధిక కోటా ధరకి మధ్యన వ్యత్యాసం నశించింది.

1965లో కృశ్చేవ్ పతనం అయిన తర్వాత ధరలు సవరించబడ్డాయి. అధిక కోటా (ప్రభుత్వం నిర్ణయించిన దానికంటే) ఉత్పత్తి సప్లై చేస్తే అధిక ధర చెల్లించే అవకాశం ఈయబడింది. ఉదా॥ రైతులు సప్లై చేయవలసిన ఉత్పత్తి ప్రణాళికతో పోలిస్తే ఎక్కువ సప్లై చేస్తే బోనస్ చెల్లించడం జరిగింది. ఆహార ఉత్పత్తులకే కాకుండా ఎక్కువ ఇతర ఉత్పత్తులకి వర్తించబడింది. 1970 లో రైతులకు చెల్లించే ధరలు యింకా పెంచడం జరిగింది. 1978లో బోనస్‌ని నిలిపివేయడం జరిగింది.

రష్యాలో మార్కెటు-రకం సవరణలు కష్టం కాబట్టి ధరల వ్యవస్థ ప్రణాళికా సంఘం ద్వారా నిర్ణయింపబడే విషయంగా వుంది. అంతేకాకుండా రష్యాలో ధరల వ్యవస్థ కేంద్ర ప్రభుత్వం ద్వారా నిర్ణయింపబడుతుంది కాబట్టి మార్కెట్టు పరంగా పొరబడ్డం జరిగింది. అందుచేత మొత్తం ఆర్థిక వ్యవస్థ అంతటి మీద చూస్తే సోవియట్ యూనియన్ ధరల విధానం తక్కువ సమర్ధవంతమైందని **(less efficient)** చెప్పవచ్చు. అంతేకాకుండా ధరలు భవిష్యత్ పరంగా ఏ విధంగా కూడా మార్గదర్శకంగా ఉండవని చెప్పడం జరిగింది. **(Alec Nove, Soviet Economic System, 1977, p.197).**

## 13.5 భారతదేశంలో ధరల విధాన వ్యవస్థ :

భారతదేశంలో మిశ్రమ ఆర్థిక వ్యవస్థ విధానంలో ప్రణాళికాబద్ధ ఆర్థిక ప్రగతికి కృషి సల్పుతోంది. మార్కెట్టు వ్యవస్థకి తగిన ప్రోత్సాహం యిస్తూ పబ్లిక్‌రంగ సంస్థలని ప్రోత్సహించే విధానానికి 1956 పారిశ్రామిక విధాన తీర్మానంతో శ్రీకారం చుట్టింది. అంటే ప్రైవేటు ఉద్యమదారులకి ఉత్పత్తి పరంగా కొన్ని రంగాలకి పరిమితమైన స్వేచ్ఛనిచ్చింది. ప్రభుత్వమే ఏ రంగంలోనైనా పరిశ్రమ స్థాపించే స్వేచ్ఛ కలిగివుంది. ఈ పరిస్థితి 1991 పారిశ్రామిక విధాన తీర్మానంతో తారుమారైంది. అంటే ప్రభుత్వం పబ్లిక్‌రంగ సంస్థలకి ప్రోత్సాహాన్ని తగ్గించి ప్రైవేటీకరణ, ప్రైవేటు ఉద్యమదారులకి స్వేచ్ఛ పూర్తిగా యివ్వనిశ్చయించింది. ఈ పరిస్థితులలో 1991 వరకు ప్రభుత్వం పబ్లిక్ రంగ సంస్థల ధరలను నిర్ణయిస్తూ వుండేది. అంటే ప్రభుత్వం పబ్లిక్‌రంగ సంస్థల ఉత్పత్తుల ధరలను అనేక మార్గదర్శక సూత్రాల ఆధారంగా నిర్ణయించడం జరిగింది. ప్రైవేటు మార్కెట్లలో ధరలు డిమాండు-సప్లై శక్తుల ఆధారంగాను, ఏకస్వామ్య, ద్విస్వామ్య ధోరణుల ఆధారంగా నిర్ణయించబడడం

జరుగుతోంది. అయితే సంపూర్ణ పోటీ మార్కెట్టు పరిస్థితులు భారతదేశంలో ఎక్కడా కనబడే అవకాశం లేదు. అయితే భారతదేశంలో కాలం గడుస్తున్న కొద్ది పోటీ పరిస్థితులు ఏర్పడుతున్నాయి. దీనివల్ల మార్కెట్టుని బట్టి ధరల నిర్ణయం జరిగే వీలుంటుంది. దీనివల్ల వస్తు నాణ్యతతోబాటు సరసమైన ధరకు వస్తువులు మార్కెట్టులో దొరుకుతాయి. ఈనాడు ప్రపంచీకరణ **(Globalisation)** కారణంగా ప్రపంచ వాణిజ్య సంస్థ **(W.T.O)** ఆదేశానుసారంగ ప్రపంచ దేశాల మధ్య వ్యాపారం పరంగా అడ్డుగోడలను **(Tariff Barriers)** ను ఎత్తివేసిన కారణం ప్రపంచం మొత్తం మీద స్వేచ్ఛా వాణిజ్యం **(Free Trade)** ప్రోత్సహించబడి ప్రపంచ దేశాలలో వస్తు నాణ్యతలు మరియు ధరలు ప్రజలకు మేలు చేసేటట్టుగా వుండగలవు. దీనివల్ల అసమర్ధ సంస్థలు మరుగున పడిపోతాయి. భారతదేశం కుడా ఈ పరిస్థితిని ఎదుర్కొంటుంది. ఉత్పత్తి ఖర్చుని సమర్ధవంతంగా, నాణ్యతలో లోపం రాకుండా, తగ్గించుకుని మార్కెటు ధర దగ్గర ఉత్పత్తి అంతా అమ్ముడు పోవాలి **(Market Clean)**.

భారతదేశం ఒక అభివృద్ధి చెందుతున్న దేశం. అందుచేత ప్రభుత్వానికి ప్రజల బాగోగుల పరంగా ఎంతో బాధ్యత వుంది. ముఖ్యంగా ప్రజలకి నిత్యావసర వస్తువులు సరసమైన ధరలకి అందించాలి. అంటే నిత్యావసర వస్తువులు అధిక మొత్తంలో తయారయ్యేలాగున మరియు విలాసవంత వస్తువులు ఎక్కువగా తయారవ్వకుండా ఉండేలాగున ధరల వ్యవస్థని రూపొందించవలసి వుంటుంది. అభివృద్ధి దశలో దేశం వున్నప్పుడు ధరలు వాటంతట అవే మార్కెట్టు ద్వారా నిర్ణయించబడడం అసాధ్యం. మరి ఉద్యమదారుల లాభాపేక్షనుబట్టి ధరలు నిర్ణయించబడే అవకాశం వున్నందున ప్రభుత్వం రంగంలోకి దిగి ధర నిర్ణయం చేయవలసి వుంటుంది, లేక, ప్రభుత్వం ధరలను నియంత్రించవలసి వుంటుంది. వీటితోపాటుగా కొన్ని వస్తువుల విషయంలో రేషనింగ్‌ని కూడా ప్రవేశపెట్టవలసి వుంటుంది. భారత ప్రభుత్వం ఈ విధానాలన్నింటిని ఆచరించి ద్రవ్యోల్బణ పరిస్థితులు చేయిదాటి పోకుండా చూస్తోంది. యిక్కడ ముఖ్యంగా ద్రవ్య విధానం మరియు కోశ విధానాల ద్వారా ధరల నియంత్రణ చేపడుతోంది. అందుచేత ధర నిర్ణయ విధానం భారత ప్రభుత్వం ఆర్థిక, రాజకీయ, మరియు సామాజిక పరిస్థితులపై ఆధారపడి చేస్తుంది.

భారతదేశంలో ధరల విధానంలో భాగంగా, సరళీకృత ఆర్థిక విధానాలు అవలంబించినప్పటికి, ధర నియంత్రణ విధానాన్ని సడలించడం జరిగింది. అయితే స్వేచ్ఛాయుత మార్కెట్టులో ధర నిర్ణయాన్ని పూర్తిగా ఆమోదించడం జరగలేదు. దీనికి కారణం : **(i)** నిత్యావసర వస్తువుల విషయంగా డిమాండు-సప్లైలలో తేడాలుండడం, **(ii)** పెట్టుబడుని ప్రజోపకర ప్రాజెక్టుల వైపుకి తరలించడం, మరియు **(iii)** ప్రత్యేక శ్రద్ధని వెనుకబడిన ప్రజలపరంగా చూపవలసిన అగత్యం ఉండడం. ఈ కారణాల చేత ధరలని రెగ్యులేట్ చేయడం మరియు అధికారిక యంత్రాంగం ద్వారా నిర్వహించడం కొంతమేర జరుగుతోంది. అయితే, ధర నియంత్రణలు మరియు ధరని రెగ్యులేటు చెయ్యడం అనేది పూర్తిగా ఎత్తివేయడం జరిగింది.

### 13.5.1 కార్యనిర్వాహక ధరలు : (Administered Priceds) :

ఈ ధరలు ప్రభుత్వ పరిపాలనా యంత్రాంగం ద్వారా నిర్ణయించబడతాయి. ఈ ధరలు ముఖ్యంగా ప్రభుత్వ రంగ సంస్థల ఉత్పత్తుల ధరలను నిర్ణయించేవిగా వుంటాయి. ప్రభుత్వరంగ సంస్థల ఉత్పత్తులు ముఖ్యంగా స్టీల్, ఎరువులు, సిమెంటు, బొగ్గు, పెట్రోలియంల విషయంలో కార్యనిర్వాహక ధరలు ఉపయోగించడం జరుగుతుంది. ఈ ధరలను రిటెన్షన్ ధరలని **(Retention Prices)** కూడా అంటారు. ఈ ధరలను ప్రభుత్వం రైల్వేలు, రాష్ట్ర విద్యుచ్ఛక్తి బోర్డులు మొదలైన వాటి విషయంలో కూడా ఉపయోగించడం జరుగుతుంది. ప్రభుత్వ రంగ సంస్థల ఈ ఉత్పత్తులు ముఖ్యంగా ఇతర పరిశ్రమలలో ఉత్పాదక వస్తువులు **(Inputs)** గా వాడడం వల్ల ఆ పరిశ్రమలు ఉత్పత్తి మరియు ధరల పరంగా ఆటుపోట్లకు గురి అయ్యే అవకాశం వుంది. అది నివారించడానికి ప్రభుత్వం "కాస్ట్ ప్లస్" ధరని నిర్ణయించడం జరుగుతుంది. అంటే ఉత్పత్తి ఖర్చు ఆధారిత ధర

అన్నమాట. యిక్కడ సమర్ధవంతమైన సంస్థల ఉత్పత్తి ఖర్చుని తీసుకుని ధర నిర్ణయం జరుగుతుంది. మొత్తం వస్తూత్పత్తిలో ఈ సంస్థల ఉత్పత్తి ఎక్కువగా వుండాలి. ఉత్పాదక వస్తువుల యొక్క సైద్ధాంతిక ఖర్చులను **(Normative Costs)**, బ్యూరో ఆఫ్ కాస్ట్స్ ఎన్డ్ ఇండస్ట్రియల్ ప్రైసెస్ **(B.I.C.P.)** నిర్ణయిస్తుంది. ఈ ఖర్చులో గ్యాస్ ఆధారిత పరిశ్రమలలోనైతే ఉత్పాదక సామర్థ్యాన్ని 90 శాతం వినియోగించుకోవాల్సి వుంటుంది. మిగిలిన పరిశ్రమలలో బొగ్గు, గ్యాసు వాడని పరిశ్రమలలో 85 శాతం, బొగ్గు వాడే పరిశ్రమలలో 60 శాతం ప్రమాణంగా నిర్ణయించడం జరిగింది. ఈ ప్రమాణాలను కాలానుగుణంగా ప్రభుత్వం మారుస్తూ వుంటుంది. అయితే ఉత్పత్తి ఖర్చులో మార్పుకి తగ్గట్టుగా అనులోమానుపాతంగా **(Proportionate)** కార్యనిర్వాహక ధర పెరగదు. ఎందుకంటే ప్రభుత్వం యొక్క నిర్ణయాలు చాలా నెమ్మదిగా అమలులోకి వస్తాయి. దీంతో సంస్థలకి తగినన్ని నిధులు తయారుకావు. ఆ సంస్థల అభివృద్ధి అప్పుడు కుంటుపడుతుంది. ఈ రోజున ఈ ధరల విధానాన్ని ప్రభుత్వం పూర్తిగా విడిచిపెట్టడానికి నిర్ణయించుకుంది. దీంతో స్టీల్, ఎరువులు మొదలైనవాటి ధరలు మార్కెట్టు ధరలని ప్రతిబింబిస్తున్నాయి. అయితే పెట్రోల్, డీజిల్ ధరలు క్రూడ్ ఆయిల్ యొక్క అంతర్జాతీయ ధరల కదలికలను బట్టి నిర్ణయించబడుతున్నాయి. ఒక్క కిరోసిన్ ధర మాత్రమే నియంత్రించబడుతోంది. కిరోసిన్ పరంగా రేషనింగ్‌ని కూడా అమలు జరపడం జరుగుతోంది.

### 13.5.2 ద్వంద్వ ధరల విధానం (Dual Pricing System):

గడిచిన పేజీల్లో అనుకున్నట్లుగా ప్రభుత్వం వెనుకబడిన ప్రజల బాగోగులు చూడవలసివుంది. అందుకై వారికి తక్కువ ధరకి నిత్యావసర వస్తువులు అందుబాటులో వుండే లాగున ప్రభుత్వం ప్రయత్నం చేస్తుంది. నిత్యావసర వస్తువులను తయారుచేసే పరిశ్రమలలో సబ్సిడీలను అందజేసి ఆ వస్తువులు తక్కువ ధరకి అందుబాటులో వుండేలాగున ప్రభుత్వం చూస్తుంది. ఈ పరిశ్రమలలో ఉత్పత్తి ఖర్చు ఎక్కువగా వుంటే దాంట్లో కొంత భాగం ప్రభుత్వం సబ్సిడీల ద్వారా భరించినట్లయితే ఉత్పత్తి ఖర్చు తగ్గి వస్తువు తక్కువ ధరకి అందుతుంది. ఉదా॥ వంటగ్యాస్ సిలెండర్‌కి అయ్యే ఖర్చు రూ. 350/- అయితే మనం చెల్లించేది రూ. 300/- కన్నా తక్కువ. అది కూడా గడిచిన సం॥లో పెంచగా పెంచగా ఆ స్థాయికొచ్చింది. మిగిలిన రూ. 50/-లు ప్రభుత్వం సబ్సిడీ రూపంలో భరిస్తోందన్నమాట. ఇదే రకమైన సబ్సిడీలు ఒకప్పుడు పంచదార, సిమెంటులపై కూడా వుండేది. ఈ రోజున ప్రపంచ వాణిజ్యసంస్థ నియామలకు లోబడి ప్రభుత్వం సబ్సిడీలను ఎత్తివేస్తోంది ఒక్కొక్కటిగా. అంటే పంచదార విషయంలో మార్కెట్టులో ఒక ధర, రేషనింగ్ ద్వారా యింకొక ధర వుంటాయి. ఈ ద్వంద్వ ధరల విధానం ద్వారా పంచదార మిల్లులు ఉత్పత్తిని పెట్టుబడులను కొనసాగించడానికి తగిన ప్రోత్సాహం లభించింది. ఈ ద్వంద్వ విధానం స్టీల్‌తో ప్రారంభమై ఎన్నో నిత్యావసర వస్తువులకి విస్తరించడం జరిగింది. ప్రభుత్వానికి మరియు ప్రజలకు ఈ వస్తువులు తక్కువ ధరకి లభిస్తాయి. ఈ ధర విధానం అమలులోకి ఎందుకు వచ్చిందంటే ప్రభుత్వం నిత్యావసర వస్తువుల ధరలను నియంత్రించడంలో వైఫల్యం చెందిన కారణంగా వచ్చింది. ఈ ధరల విధానం వల్ల పంచధార ధర మార్కెట్టులో గణనీయంగా పెరిగింది. ఈ పద్ధతిని యిప్పుడు పంచదార, ధాన్యం, మరియు గోధుమ పరంగా వాడడం జరుగుతోంది.

### 13.5.3 మద్దతు ధరలు (Procurement Prices or Support Prices):

ఈ విధానం ఆహార ఉత్పత్తుల ధరలను నిర్ణయించడానికి వాడబడుతోంది. వ్యవసాయరంగంలో ఉత్పత్తిని పెట్టుబడిని పెంచడానికి ఉపకరించేదే ఈ మద్దతు ధర విధానం. ఈ పద్ధతిలో వ్యవసాయ ఉత్పత్తుల ధరలను స్థిరీకరించి వేర్వేరు ఆహారధాన్యాల ఉత్పత్తులను ప్రోత్సహించడం జరుగుతుంది. ఈ మద్దతు ధరలు ఇదివరకు మొత్తం అన్ని వ్యవసాయ ఉత్పత్తుల పరంగా వుండేవి. ఈ రోజున ఈ ధరలను బియ్యం, గోధుమ, మరియు పంచదార్లకే పరిమితం చేయడం జరిగింది. మిగతా ఉత్పత్తుల విషయంలో ఈ విధానానికి పూర్తిగా స్వస్తి పలకడం జరిగింది. మద్దతు ధరల విధానాన్ని పర్యవేక్షించడానికి "వ్యవసాయ ఉత్పత్తుల ఖర్చు

మరియు ధరల సంఘం" **(Commission for Agricultural Costs and Prices)** అనే దాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సంఘం ప్రకారం ఈ మద్దతు ధర ప్రకటన ఆవశ్యకత ఏంటంటే గిట్టుబాటు ధరలను అందించడం ద్వారా వ్యవసాయ ఉత్పాదకతని పెంచడం, ప్రభుత్వ పంపిణీ వ్యవస్థని నడపడానికి ధాన్యం మరియు గోధుమలను తగినంత మొత్తంలో సేకరించవలసి వుంటుంది. మరియు కోరుకున్న అంతర-పంటల సమతౌల్యాన్ని కాపాడడం. మద్దతు ధరలను నిర్ణయించడంలో వినియోగదార్ల మరియు వ్యవసాయదార్ల అవసరాలను చూడడం జరుగుతుంది. ఈ మద్దతు ధరల ప్రకటనలను రాజకీయ లబ్ధికి వాడుకోవడం జరుగుతుంది. దీనివల్ల ధరని ఎక్కువగా చేసి నిర్ణయించడం జరుగుతూ వుంటుంది. వినియోగదార్లు అప్పుడు నష్టపోతారు.

### 13.5.4 పారిశ్రామిక ఉత్పత్తుల ధరలు :

పారిశ్రామిక ఉత్పత్తుల పరంగా ఒక ఖచ్చితమైన ధరల విధానం లేదు అని చెప్పవచ్చు. పరిస్థితిని అంచనావేసి తాత్కాలిక పద్ధతిలో ధరలు నిర్ణయించడం కద్దు. అయితే ఎక్కువగా ఉత్పత్తి ఖర్చు ఆధారిత ధరలే అని చెప్పవచ్చు. అంటే కాస్ట్‌ప్లస్ ధరలని చెప్పవచ్చు. కొన్ని వస్తువుల విషయంలో సామర్థ్యం పరంగాను మరియు ఉత్పాదక సామర్థ్యాన్ని ఉపయోగించుకోవడంలోను కొన్ని వస్తువుల ఖర్చులు ప్రమాణంగా తీసుకుని ధర నిర్ణయం చేయడం జరుగుతోంది. కిరోసిన్, విద్యుచ్ఛక్తి, వంటగ్యాస్ విషయంలో అభివృద్ధి విధానాన్ని దృష్టిలో పెట్టుకొని నిర్ణయించటమే కాకుండా ఈ సంబంధిత వస్తువుల డిమాండు మరియు దాని ప్రభావం ఇతర వస్తువుల మీద ఎట్లా వుంది అన్న విషయాల ఆధారంగా ధర నిర్ణయం జరుగుతుంది. ఈ పారిశ్రామిక ఉత్పత్తుల పరంగా ఏ విధమైన సబ్సిడీలు యివ్వడం జరుగదు, ఒక్క ఎరువులకు తప్ప. ఈ ఎరువుల ధర సగటు ఉత్పత్తి ఖర్చు కన్నా తక్కువ వుంటుందని వేరే చెప్పనక్కరలేదు.

### 13.5.5 వ్యవసాయ ధరల విధానం :

వ్యవసాయ ఉత్పత్తులు సీజనల్ స్వభావాన్ని కలిగివుంటాయి. అంతేకాకుండా వాతావరణ పరిస్థితులు, నీటి పారుదల సౌకర్యాలు, ఎరువులు, పురుగుమందులు, విత్తనాలు, మొదలైన వాటి ప్రభావానికి లోనైవుంటాయి. దీంతో ఆహార ఉత్పత్తుల సప్లైలో తీవ్రమైన మార్పులు జరుగుతూ వుంటాయి. ఈ హెచ్చు తగ్గులు ఉత్పత్తిలో రావడం వల్ల ధరల రూపంలో వినియోగదార్ల మీద మరియు ఉత్పత్తిదారుల మీద (పారిశ్రామిక రంగం) అధిక వత్తిడి కల్గుతుంది. దీంతో జీవన వ్యయం **(Cost of living index)** పెరగడంతో మొత్తం దేశం మీద ఆ భారం పడుతుంది. ఈ కారణంగా ప్రభుత్వం వ్యవసాయ ఉత్పత్తుల ధరలను స్థిరీకరించడానికి కృషి సల్పుతుంది. దీనిలో భాగంగా ప్రభుత్వం వ్యవసాయ ఉత్పత్తులను కొనుగోలుచేసి బఫ్ఫర్ స్టాకుని నిర్వహిస్తోంది. ఇది భారత ఆహార సంస్థ **(F.C.I.)** ద్వారా జరుగుతుంది. ఈ స్టాకు కొరత పరిస్థితులున్నప్పుడు ప్రజలకు పంపిణీ చేస్తుంది. మిగులు పరిస్థితులున్నప్పుడు నిల్వచేస్తుంది. ఈ సంస్థ మద్దతు ధర ద్వారా కొనుగోలు చేయడమే కాకుండా కొరత పరిస్థితులలో ధరని నియంత్రిస్తుంది. ఈ పరిస్థితుల కారణంగా రైతులు ఆర్థిక పరంగా నిలదొక్కుకునేటట్లు ప్రభుత్వం చూస్తుంది. వీరితోపాటుగా వినియోగదారులు ముఖ్యంగా అల్పాదాయ వర్గాల ప్రజలకి వ్యవసాయ ఉత్పత్తులు అందుబాటులో వుంటాయి. పారిశ్రామిక సంస్థలు ఒడిదుడుకులకు లోను కాకుండా వుంటాయి. కార్మికుల సంక్షేమం కాపాడబడుతుంది.

వ్యవసాయరంగంలో ధరల విధానాన్ని నిర్ణయించే సంస్థ ఏదంటే "వ్యవసాయ ఉత్పత్తుల ఖర్చు మరియు ధరల సంఘం" **(Commission for Agricultural Costs and Prices)** మద్దతు ధరలను లేదా ధరలలో మార్పు అంతా కూడా ఈ సంఘం పర్యవేక్షిస్తుంది. ఉత్పాదక వస్తువుల ధరలు పెరిగితే ఈ సంఘం వ్యవసాయ ఉత్పత్తుల ధరలను పెంచుతుంది.

వ్యవసాయ ఉత్పత్తుల ధరలను నియంత్రించడంలో దిగుమతులు తగిన పాత్రని పోషిస్తాయి. గడిచిన కాలాల్లో, ఈ వ్యవసాయ ఉత్పత్తుల దిగుమతులు తగ్గాయని చెప్పవచ్చు. 1956లో కేంద్ర ప్రభుత్వం దీర్ఘకాలిక ఆహార విధానాన్ని ప్రకటించింది. దిగుమతులను అమెరికా నుండి చేపట్టి ముఖ్యంగా **PL480** గోధుమని ప్రజాపంపిణి వ్యవస్థ ద్వారా ప్రజలకి అందించే యోచన చేసింది. ఈ గోధుమ దిగుమతులు ఉచితంగా అమెరికా భారతదేశానికి అందజేయడం వల్ల విదేశీ మారక ద్రవ్యం మీద భారం పడదు. అంతేకాకుండా, చవక ధరలకు ఆహారం పేద ప్రజలకు అందుబాటులో ఉంటుంది. ఈ చవక ధరల మూలంగా దేశంలో సాధారణ ధరల స్థాయి నియంత్రించబడే అవకాశం వుంది. ఈ దిగుమతుల విధానం అమెరికాలో వ్యవసాయ ఉత్పత్తుల మిగులు మీదను మరియు ప్రజా పంపిణి వ్యవస్థ కట్టుదిట్టమైన పంపిణి మీద ఆధారపడి వుంది. ఈ దీర్ఘకాల ఆహార విధానం 1966లో విఫలం అయింది. కారణం ఈ **PL480** పేరు చెప్పి అమెరికా భారతదేశ సార్వభౌమాధికారాన్ని దెబ్బతీసే పరిస్థితి ఏర్పడింది. అంతేకాకుండా అమెరికాలో ఉత్పత్తి తగ్గినందువల్ల ఈ పరిస్థితి ఎదురైంది. ఆనాటి నుండి ఈ దిగుమతుల విధానానికి స్వస్తి పలికి దేశీయ ఉత్పత్తులను పెంచకోవడానికి ప్రయత్నం ప్రారంభమైంది. ఈ రోజున భారతదేశానికి ఆహార ఉత్పత్తుల దిగుమతులు ఎంతమాత్రం అవసరం లేదు. భారతదేశమే విదేశాల ఆహార అవసరాలను తీర్చే పరిస్థితిలో వుంది.

భారత ఆహారసంస్థ ద్వారా ప్రభుత్వం బఫర్ స్టాకు విధానాన్ని అమలు చేస్తోంది. ఈ విధానం ఆహార ఉత్పత్తుల పరంగా వాడబడుతోంది. ఈ విధానం ద్వారా వ్యవసాయ ఉత్పత్తుల ధరల విషయంలో దళారీల పాత్ర గణనీయంగా తగ్గించి వేసింది. రైతులకు గిట్టుబాటు ధరలే కాకుండా దేశ ప్రజానీకానికి ఆహార ఉత్పత్తులు సరియైన ధరలకు అందుబాటులోకి తెచ్చింది.

## 13.5.6 పబ్లిక్‌రంగ సంస్థలలో ధరల విధానం :

భారత ప్రభుత్వ రంగ సంస్థలలో అధికశాతం ఏకస్వామ్య సంస్థలే. అంటే పోటీ వ్యవస్థలో అవిలేవు. మార్కెట్టు వ్యవస్థలో ధరలు ఎట్లా నిర్ణయం అవుతాయి మరియు వాటి లక్ష్యం ఏమిటి అనే విషయాలు గడిచిన పేజీల్లో తెలుసుకున్నాము. ఈ ఏకస్వామ్య సంస్థలలో ధరల విధానం పరంగా ఏ విధమైన మార్గదర్శక సూత్రాలను ప్రభుత్వం ఖచ్చితంగా ప్రకటన చేయలేదు. అయితే పబ్లిక్‌రంగ సంస్థలని వ్యాపార సంస్థలని మాత్రం గుర్తించింది. అయినప్పటికి, పబ్లిక్‌రంగ సంస్థలు భారత ప్రభుత్వ సామాజిక లక్ష్యాల కనుగుణంగా మాత్రం పనిచేయవసి వుంటుంది. దీన్ని బట్టి తెలిసిందేమిటంటే ప్రభుత్వం పబ్లిక్ రంగ సంస్థల పరంగా ఖచ్చితమైన లక్ష్యాలను ఏర్పాటు చేయలేదు. వ్యాపార సంస్థలైతే ప్రైవేటు ఉద్యమదారులెట్లా లాభాపేక్షతో తహతహలాడి సరియైన అంచనాలతో ఎట్లాగైతే వారి లాభాలను గరిష్ఠం చేసుకుంటారో పబ్లిక్ రంగ సంస్థలు కూడా అట్లా పనిచేయవలసి వుంటుంది. అయితే పబ్లిక్‌రంగ సంస్థలలో యాజమాన్యం ప్రభుత్వం చేతిలో వుండడం చేత సివిల్ ఉద్యోగస్తులను ఈ సంస్థల యాజమాన్య నిర్వహణకి వినియోగించడం జరుగుతోంది. వీరికి నియమనిబంధనలు తప్ప పరిపాలన పరంగా వృత్తి నైపుణ్యత వుండదు. అందుచేత వీరు, వ్యయం చేయడానికి చూపిన శ్రద్ధ రాబడిని పెంచుకుందామని చూడరు. అదే ప్రైవేటు సంస్థలలోనైతే వృత్తి నైపుణ్యత కల్గిన యాజమాన్య నిర్వాహకులుంటారు. తర్వాత, అవసరం వున్నా లేకపోయినా పబ్లిక్‌రంగ సంస్థలు ఉపాధిని కల్పిస్తాయి. ఇది ఒక సామాజిక బాధ్యత. ఈ కారణంచేతనే పబ్లిక్ రంగ సంస్థలలో వేలకొద్ది లక్షలకొద్ది ఉద్యోగస్తులు పనిచేస్తూ వుంటారు. దీంతో ప్రచ్ఛన్న నిరుద్యోగం **(Disguised Unemployment)** అనే సమస్య వ్యవసాయరంగంలోనే కాక పబ్లిక్‌రంగ సంస్థలలో కూడా తీవ్రరూపం దాల్చింది. యిలా చెప్పుకుంటూ పోతే పబ్లిక్ రంగ సంస్థల సమస్యలు కోకొల్లలు. ఈ కారణాలవల్ల పబ్లిక్‌రంగ సంస్థలలో అధికభాగం నష్టాల ఊబిలో కూరుకుని పోయాయి. అయితే ఇంధన సంస్థలు మాత్రం లాభాన్ని ఆర్జిస్తున్నాయని చెప్పవచ్చు. పబ్లిక్‌రంగ సంస్థల పనితీరు యిట్లా వుంటే ధరల విధానం గురించి ఎట్లా వుంటుందో వేరే చెప్పనక్కరలేదు. పంచవర్ష ప్రణాళికలు ధరల విధానం గురించి ప్రస్తావించినా ఖచ్చితంగా

వివరించడం జరుగలేదు. రెండవ ప్రణాళికలో సరిపడే ధరల విధానాన్ని పబ్లిక్ రంగ సంస్థలు అనుసరించాలని అన్నది. 3వ ప్రణాళిక పబ్లిక్‌రంగ సంస్థలు హేతుబద్ధంగాను మరియు ఆర్థిక పరంగా మంచి ధరల విధానాన్ని అమలు చెయ్యాలన్నట్లుగా ప్రకటించింది. ఆ విధానం ద్వారా పబ్లిక్ రంగ సంస్థలు సమర్థవంతంగా ఉత్పత్తి చేసి మిగులుని పెంచుకుని భవిష్యత్ అభివృద్ధిని చేపట్టాలి అని వివరణ ఇచ్చింది. భారతదేశంలో ధరల విధానం పరంగా అనిశ్చిత స్థితి వున్నప్పటికి "ఉత్పత్తి ఖర్చుని" ఆధారంగా చేసుకుని ధరలు నిర్ణయించబడుతున్నాయి. అయితే ఈ పద్ధతి వల్ల పరిశ్రమల అసమర్థత ప్రజలపై ధరల పెంపుదల ద్వారా రుద్దబడుతుంది. అంతేకాకుండా నాణ్యత (వస్తువు యొక్క) కూడా దెబ్బతింటుంది. సామాజిక అవసరాల దృష్ట్యా ఉత్పత్తి ఖర్చుకన్నా తక్కువ ధరకి వస్తువులను విక్రయించడం అనే విధానం కూడా వుంది. ఉదా॥ స్టీల్ ఉత్పత్తులు. యింకొన్ని సంస్థలలో లాభనష్టాలు లేని ధరల విధానం అమలు చేయబడుతోంది. అంటే ఉత్పత్తి యొక్క సగటు ఖర్చు ఆధారంగా ధరలు నిర్ణయిస్తారనమాట. ఇది పబ్లిక్ యుటిలిటి సంస్థలలో ఉపయోగించడం జరుగుతోంది. ఏ పద్ధతిని ఉపయోగించినా దాని ద్వారా తగినంత ఆదాయం ప్రభుత్వానికి చేరాలి. ఎందుకంటే ఈ సంస్థలలో ప్రజాధనం వినియోగించబడుతుంది. దానిని వృధా చేసే హక్కు ఎవరికీ లేదు. ముఖ్యంగా పన్నులు మరియు ఇతర ప్రభుత్వ సాధనాల ద్వారా తగినంత ఆదాయం భారతదేశంలాంటి అభివృద్ధి చెందుతున్న దేశంలో కష్టం కాబట్టి ప్రభుత్వ రంగ సంస్థల ద్వారా తగినంత రాబడి రావలసివుంది. ఈ విషయాన్ని గట్టిగా పట్టించుకున్న దాఖలాలు కనపడవు. వీటిని రాజకీయ లబ్ధికి ఎక్కువగా ఉపయోగించుకోవడం జరుగుతోంది.

యిక్కడ మనం బ్రిటీష్ అనుభవాన్ని గుర్తుకు తెచ్చుకోవాలి. బ్రిటీష్ ప్రభుత్వం తన యొక్క జాతీయం చేయబడ్డ పరిశ్రమల పరంగా ఖచ్చితమైన ధరల విధానాన్ని అమలు చేస్తోంది. అయితే **U.K.** లో మొత్తం మీద విధానం ఎట్లా వుందంటే, "వినియోగ దారుడు తను వినియోగం చేస్తున్న వస్తు సేవలపరంగా అయినటువంటి నిజమైన ఉత్పత్తి ఖర్చుని భరించ వలసివుంటుందని వ్యాఖ్యానించింది". ఇలా అంటూనే కొన్ని ప్రత్యేక పరిస్థితులలో ఉత్పత్తి ఖర్చు కన్నా తక్కువ ఛార్జ్ చేసే అవకాశం లేకపోలేదు అనే వివరణ ఇచ్చింది. బ్రిటీష్ పబ్లిక్‌రంగ సంస్థలో విత్త సంబంధ లక్ష్యాలను నికర ఆస్తులపై ఖచ్చితమైన శాతంగా సాధించవలసిన బాధ్యత వుంచబడింది. అయినప్పటికి, ద్రవ్యోల్బణ పరిస్థితులను ఎదుర్కోవడానికి ధరలను తక్కువగా నిర్ణయించడం కూడా జరిగింది. అయితే ఎంత తొందరగా ఆర్థిక పరమైన ధరల విధానానికి మరలితే అంత మంచిదని బ్రిటీష్ ప్రభుత్వం పేర్కొనడం జరిగింది. ప్రపంచ దేశాల్లో ఇదే విధంగా పబ్లిక్‌రంగ సంస్థల ధరల విధానాన్ని ఆర్థిక వ్యవస్థలను నియంత్రించడానికి కూడా ఉపయోగించడం జరుగుతోంది. అంటే ద్రవ్యోల్బణ పరిస్థితులను అరికట్టడానికి పబ్లిక్ రంగ సంస్థలు ధరలు నియంత్రించడంలో ప్రభుత్వంతో సహకరిస్తాయనమాట. భారతదేశంలో కూడా పబ్లిక్ రంగ సంస్థల ధరలను తక్కువలో వుంచడం కద్దు. ఉదా॥ విద్యుచ్ఛక్తి వాడకం పరంగా తక్కువ ధరకి (ఒక యూనిట్‌కి) విద్యుచ్ఛక్తిని భారతదేశంలో ముఖ్యంగా దక్షిణాది రాష్ట్రాల రైతులకు సప్లై చేయడం జరిగింది. దీనివలన విద్యుచ్ఛక్తి బోర్డ్‌కి నష్టాలు రావడమే కాకుండా విద్యుచ్ఛక్తిని వృధా చేసే అవకాశం వుంది. ఈనాటి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం విద్యుచ్ఛక్తిని ఏకంగా ఉచితంగా రైతులకిస్తానని ప్రకటించింది. దీంతో విద్యుచ్ఛక్తి బోర్డులో నష్టాల ప్రకంపనలు ప్రారంభమయ్యాయి. కాబట్టి ధరల విధానంలో స్పష్టత అవసరం.

భారత ప్రభుత్వ రంగ సంస్థలలో ధరల విధానం ఈ క్రింది అంశాల పరంగా వేరువేరుగా వుంటుంది.

**(i)** పోటీ మార్కెట్లలో వున్న సంస్థలు,
**(ii)** ఏకస్వామ్య సంస్థలు,
**(iii)** దిగుమతి ధరల విధానం,
**(iv)** సబ్సిడీ ధరలు,
**(v)** కాస్ట్ ప్లస్ ధరలు, మరియు
**(vi)** కార్యనిర్వాహక ధరలు **(Administered Prices)**

పోటీ మార్కెట్లలో వున్న సంస్థలలో ధరలు మార్కెట్టుని బట్టి డిమాండ్ సప్లైల ఆధారంగా నిర్ణయించబడతాయి. అంటే

ఈ రంగంలో పబ్లిక్‌రంగ సంస్థలు మరియు ప్రైవేటు రంగ సంస్థలు పోటీ పడతాయి. ప్రైవేటు రంగ సంస్థలు ఎట్లాగైతే స్వేచ్ఛగా వ్యవహరిస్తూ వుంటాయో పబ్లిక్‌రంగ సంస్థలకి కూడా అంతే స్వేచ్ఛవున్నట్లయితే ప్రైవేటురంగ సంస్థలనుండి ఎదురైయ్యే పోటీని సమర్ధవంతంగా ఎదుర్కోగలదు. ఈ పోటీలో పబ్లిక్ రంగ సంస్థలు వినియోగ వస్తువులు తయారుచేస్తున్నవి వస్తాయి. ఉదా॥ 1. మోడ్రన్ బేకరీస్ (ఉత్పత్తి – మోడ్రన్ బ్రెడ్), 2. హిందూస్తాన్ మెషిన్ టూల్స్ (ఉత్పత్తి – వాచీలు), మొదలైనవి చెప్పుకోవచ్చు. అలాగే పబ్లిక్‌రంగ సంస్థలు హోటల్స్, ఎయిర్‌లైన్స్‌లలో కూడా ప్రైవేటురంగంనుండి పోటీని ఎదుర్కొంటోంది. సరళీకృత ఆర్ధిక విధానాలు ప్రవేశపెట్టిన కారణంగా ప్రైవేటు సంస్థలనుండి పోటీ గణనీయంగా పెరిగింది.

ఏకస్వామ్య వ్యవస్థలో ఉపయోగించిన వనరులాధారంగా ధరలను నిర్ణయిస్తారు. అంటే ఉత్పత్తి ఖర్చుని బట్టి ధర. ఈ ఖర్చు సమర్ధవంతమైన సంస్థలో ధర సరసంగా నిర్ణయించబడితే అసమర్ధవంతమైన సంస్థలో ధర ఎక్కువగా నిర్ణయించబడుతుంది. ఉదా॥ రైల్వేలు, పెట్రోలియం సంస్థలు మొదలైనవి. ఏకస్వామ్యంలో సప్లైచేయబడే వస్తువు ధర అదే వస్తువుని దిగుమతి చేసుకుంటే అయ్యే ధరతో పోల్చేటటువంటి పరిస్థితి వుంటుంది. ఈ సంస్థలలో ఉత్పత్తి ఖర్చుని ప్రభుత్వం 80 శాతం ఉత్పత్తి సామర్థ్యం వాడకం పరంగా నిర్ణయిస్తుంది.

దిగుమతి ధరల విధానంలో దేశీయంగా తయారైన వస్తువు యొక్క ధరని నిర్ణయించాలంటే విదేశాలనుండి దిగుమతి చేసుకుంటే అయ్యే ధరని బట్టి నిర్ణయించబడుతుంది. ఈ విధానాన్ని హిందుస్తాన్ షిప్‌యార్డ్ షిప్ యొక్క ధర నిర్ణయంలో వాడుతోంది. 1968 వరకు పశ్చిమ జర్మనీ, జపాన్, మరియు యుగోస్లావియాలలో తయారైన షిప్‌ల ధరల యొక్క సగటు ధరని బట్టి ఇండియాలో షిప్ ధర నిర్ణయిస్తారు. 1981లో ఈ విధానం మారింది.

సబ్సిడీ ధరలను భారత ఆహార సంస్థలో వాడడం జరుగుతోంది. ఈ సంస్థ ఆహార ఉత్పత్తులను ప్రజలకు సప్లై చేయడానికి అయిన ఖర్చు ప్రభుత్వం నిర్ణయించిన ధర కన్నా ఎక్కువగా వుండడం చేత కేంద్ర ప్రభుత్వం ఆ తేడాని సబ్సిడీ రూపంలో ఈ సంస్థకి ఇస్తుంది. రాష్ట్రాల విద్యుచ్ఛక్తి బోర్డులు కూడా ఇదే విధానాన్ని అమలుచేస్తున్నాయి.

కాస్ట్ ప్లస్ ధర విధానంలో ప్రభుత్వం ఉత్పత్తి ఖర్చుకి అదనంగా 12 శాతం లాభాన్ని అనుమతిస్తుంది. ఈ విధానం హిందూస్తాన్ ఏరోనాటిక్స్, భారత్ డైనమిక్స్, మెజగాన్ డాక్స్ సంస్థలలో వాడబడుతోంది.

ఎరువుల ధరల పరంగా కార్యనిర్వాహక ధరల విధానాన్ని వాడడం జరుగుతోంది. దీంట్లో ఉత్పత్తి ఖర్చుని పరిగణన లోకి తీసుకోవడం జరుగుతుంది. అయితే సమర్ధవంతమైన సంస్థల ఉత్పత్తి ఖర్చుని తీసుకుని ధరలు నిర్ణయించడం జరుగుతుంది. గడిచిన పేజీల్లో ఈ విషయం గురించి చూడగలరు.

### 13.5.7 ధరల తీరుతెన్నులు (Trends in Prices):

స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత ధరలలో గణనీయ మార్పు వచ్చింది. ద్రవ్యోల్బణ పరిస్థితులు భారత్‌లో ఏర్పడ్డాయి. 8 మరియు 9 వపంచవర్ష ప్రణాళికా కాలంలో ద్రవ్యోల్బణం ఏక సంఖ్యకి **(Single Digit Inflation)** పరిమితం అయ్యింది. ఈ విషయం గురించి ఆలోచించినట్లయితే, మొదటి ప్రణాళిక విజయవంతమవడంతోనే సాధారణ స్థాయి సూచిక 99గా వుంది (1952-53 =100). అయితే ఆహార ధరల సూచిక తగ్గి 95గాను, చిరుధాన్యాల సూచిక 88 గాను, పప్పుధాన్యాల సూచిక 77గాను వుంది. ధరల పరిస్థితి సంతోషదాయకంగా వుంది. రెండవ ప్రణాళికా కాలంలో ధరలు 20 శాతం చొప్పున పెరగనారంభించాయి. ముఖ్యంగా 1960-65 కాలంలో. చైనా, పాకిస్థాన్‌లతో యుద్ధం కారణంగా 3వ ప్రణాళికలో ధరల పరిస్థితి విషమించింది. ధరల పెరుగుదల 4వ ప్రణాళికలో అత్యంత ప్రాధాన్యతను సంతరించుకుంది. దీనికి కారణాలలో

ముఖ్యమైనవి బంగ్లాదేశ్‌నుండి కాందిశీకుల వత్తిడి, 1972-73లో ఖరీఫ్ పంట పోవడం, మొదలైనవి. 1973-74 ధరలు బాగా పెరిగాయి. క్రూడ్ ఆయిల్ ధరలు 1973లో పెరగడం దీనికి యింకో కారణం. 1974లో హోల్‌సేల్ ధరల సూచిక 331కి చేరుకుంది (1961-62=100). యిదే అత్యధిక పెరుగుదల. ఈ ధరల నరికట్టడానికి ప్రభుత్వం నిర్బంధ డిపాజిట్ పథకం అమలు చేసింది. అటుతర్వాత ధరల సూచి 1975లో 309గాను, 1976లో 283గాను తగ్గుదల కనబడింది.

జనతా ప్రభుత్వం యొక్క పరిపాలనలో ధరలను విజయవంతంగా అదుపుజేయగల్గిందని చెప్పవచ్చు. అంటే 1977-79 కాలంలో ధరలు స్థిరీకరించబడ్డాయి. 1977లో 183 సూచిక, 1978లో 184 సూచిక, 1979లో 185 సూచిక జనతా ప్రభుత్వం సాధించింది. ఆహార ఉత్పత్తులు 131 మిలియన్ టన్నులకి, పారిశ్రామిక ఉత్పత్తి గణనీయవృద్ధి ధరల నియంత్రణకి దోహదపడ్డాయి. అటుతర్వాత 80 దశకంలో ధరలు మరల పెరగనారంభించాయి. దీనికి పంటల దిగుబడి పడిపోవడం, ఆయిల్ ధరలు పెరగడం మొదలైన కారణాలవల్ల ధరలు 1979-80లో ధరల సూచిక 218 వుండగా, 1984-85లో 338కి పెరిగింది. (1970-71 = 100)

1990 దశకంలో ధరల పెరుగుదల ఏర్పడ్డానికి కొంతమేరకు ప్రభుత్వ విధానాలే కారణం. ముఖ్యంగా ప్రభుత్వం కార్య నిర్వాహక ధరలను **(Administered Prices)** పెంచడం, పరోక్ష పన్నులను పెంచడం, రాజకీయ కారణాలవల్ల ఆహార ఉత్పత్తుల ధరలు పెరగడం, గల్ఫ్ సర్‌ఛార్జ్ వల్ల పెట్రోలియం ధరలు గణనీయంగా పెరగడం మొదలైనవి కారణంగా చెప్పవచ్చు. దీంతో ధరల సూచిక 1990-91లో 183గాను, 1994-95లో 275గాను, 1999-2000లో 366గాను (1980-82 = 100) పెరగడం జరిగింది. 1990-91లో ద్రవ్యోల్బణం రేటు 10.3 వుండగా, 1991-92లో 13.7 గాను, 1999-2000లో 3.7 గాను వుంది (1980-81 = 100). అదే 1993-94 ధరలలో 2001-02 లో ద్రవ్యోల్బణ రేటు 3.6కి పడిపోయింది. 2002-03లో ధరలు మరల పెరిగి మార్చి 2003కి ద్రవ్యోల్బణం 6 శాతానికి చేరుకుంది.

భారతదేశంలో ధరల పెరుగుదల డిమాండ్-సప్లైల మధ్యన ఏర్పడిన అమసతౌల్య పరిస్థితి కారణంగా ఏర్పడింది అని చెప్పవచ్చు. అంటే డిమాండ్ ప్రేరిత మరియు సప్లై ప్రేరిత ద్రవ్యోల్బణంగా పేర్కొనవచ్చు. డిమాండ్ ప్రేరిత ద్రవ్యోల్బణానికి కారణం ప్రభుత్వ వ్యయం గణనీయంగా పెరగడం, లోటు బడ్జెట్ విధానం, జనాభా పెరుగుదల, బ్లాక్ మార్కెట్టు వ్యవస్థ, మొదలైనవి చెప్పవచ్చును. సప్లై ప్రేరిత లేక వ్యయ ప్రేరిత ద్రవ్యోల్బణానికి, ఉత్పత్తిలో హెచ్చుతగ్గులు, పన్నుల విధానం, ార్యనిర్వాహక ధరలు, క్రూడ్ ఆయిల్ ధరలు పెరగడం మరియు ప్రపంచ ద్రవ్యోల్బణం, మొదలైనవి కారణంగా చెప్పవచ్చును. ఈ ద్రవ్యోల్బణాన్ని కోశ మరియు ద్రవ్య విధానాల ద్వారా నియంత్రించడం జరుగుతుంది. వీటితోపాటుగా సప్లై నిర్వహణ అంటే ...న్ని ఉత్పత్తులకు గరిష్ఠ ధరలు నిర్ణయించడం, ద్వంద్వ ధరల విధానాన్ని అవలంబించడం, ఆహార ధాన్యాల సరఫరాని పెంచడం, ప్రజా పంపిణి వ్యవస్థని కట్టుదిట్టం చేయడం, చమురు గింజల మరియు వంటనూనెల ధరలను నియంత్రించడం మొదలైన చర్యలు చేపట్టటం ద్వారా ధరలు భారతదేశంలో నియంత్రించబడుతున్నాయి.

## 13.6 సారాంశం-

ధరనిర్ణయ విధానం స్వేచ్ఛాయుత ప్రైవేటు మార్కెట్టు వ్యవస్థలో మార్కెట్టు లోని డిమాండ్ మరియు సప్లైవ్యవస్థలను బట్టి నిర్ణయమవుతే, ప్రణాళికాబద్ధ ఆర్థిక వ్యవస్థలో ముఖ్యంగా కేంద్రీకృత ప్రణాళికావ్యవస్థ ధరనిర్ణయాన్ని ప్రణాళికా సంఘమే చేస్తుంది. కేంద్రీకృత ప్రణాళికావ్యవస్థలో ఉత్పాదకవనరులన్నీ ప్రభుత్వయాజమాన్యం క్రింద వుంటాయి. ప్రజల అవసరాలు దీర్ఘకాలికంగా అంచనా వేసి తదనుగుణంగా వస్తుసేవలను ప్రభుత్వం ప్రజలకు అందిస్తుంది. ఈ వస్తు సేవల ధరలను

ప్రణాళికా సంఘమే నిర్ణయిస్తుంది. అయితే ప్రైవేటు మార్కెట్టు వ్యవస్థలో ధర "అదృశ్యహస్తం" ద్వారా అంటే మార్కెట్టులో డిమాండు సప్లైలలో సర్దుబాట్ల ద్వారా కొరత, ప్రయోజన సూత్రాల ఆధారంగా ధర నిర్ణయం జరుగుతుంది. ఇదంతా పూర్తిగా ఆటోమేటిక్‌గా జరిగి మార్కెట్టు సమతౌల్యస్థితిలో వుంటుంది. అంటే సంపూర్ణ పోటీ లక్షణాలన్ని వుంటాయన్నమాట. అదే ప్రణాళికా బద్ధ సామ్యవాద వ్యవస్థలో కొరత, ప్రయోజనాలను ప్రభుత్వమే లెక్క వేస్తుంది. వస్తు సేవల తయారీ పరంగా వినియోగదార్లకు స్వేచ్ఛ స్వాతంత్ర్యాలుండవు. ప్రభుత్వం ఏది సప్లై చేస్తే దానిని వినియోగించుకోవాలి. అయితే ప్రజల అవసరాలన్నిటిని కూలంకషంగా అంచనా వేస్తుంది. దేశం మొత్తం మీద ప్రయోజనం గరిష్టం అవుతుంది. అదే మార్కెట్టు వ్యవస్థలో మార్కెట్టులో వస్తుసేవల డిమాండ్ బట్టి ఉత్పత్తి అవుతుంది. దీంతో విలాసవంత వస్తువులు అధికంగాను నిత్యావసర వస్తువులు స్వల్పంగాను తయారవుతాయి. దీంతో మార్కెట్టు వ్యవస్థలో ఆదాయ వినియోగ అసమానతలు ఎక్కువగా వుంటాయి. ప్రణాళికా వ్యవస్థలో అసమానతలకి తావులేదు. ఇదంతా అధీకృత ప్రణాళికా సామ్యవాద వ్యవస్థలో కనబడుతుంది.

మార్కెట్లు వ్యవస్థలోను **(Free Market Economy)** మరియు ప్రణాళికా సామ్యవాద వ్యవస్థలోను విలువ నిర్ణయ విధానం వెనుకగల పరిస్థితులు వేరుగా వుంటాయి. మార్కెట్టు వ్యవస్థలో ధర నిర్ణయం ద్వారా వినియోగదారుల సంతృప్తి అభిలషణీయంగా వుంటుంది. సామ్యవాద వ్యవస్థలో ధరలు ప్రజల అవసరాలు విలువలను ప్రతిబింబిస్తాయని అనుకోవచ్చు. అయితే మార్కెట్టు వ్యవస్థలో వున్న లక్షణాలే సామ్యవాద వ్యవస్థలో వుండాలన్నది తప్పు. ఎందుకంటే ఒక గజం బద్ద పొడుగుని కొలవగలదేగాని పరిమాణాన్ని కొలవలేదు గదా. మార్కెట్టు వ్యవస్థలో ఒక వ్యక్తి డిమాండ్ మొత్తం ప్రజలందరి డిమాండని ఎట్లా అంటాము. అయితే సామ్యవాద ప్రణాళికా వ్యవస్థలో ప్రజల అవసరాలను గుర్తెరిగి ప్రవర్తిస్తుంది ప్రణాళికా సంఘం. మార్కెట్టు వ్యవస్థలో అసమానతలు ఉండడంవల్ల ప్రజల కోర్కెలు సార్థక డిమాండ్‌దగా పూర్తిగా మారక వినియోగదారుల సంతృప్తి గరిష్ఠం కాజాలదు. సోవియట్ ప్రణాళికలు సామాజిక శ్రేయస్సుపై ఆధారపడి విజయవంతమయ్యాయని మేక్స్ వెబ్స్ అభిప్రాయపడ్డాడు. సోవియట్ వ్యవస్థలో ద్రవ్యరహిత ఆర్థిక వ్యవస్థని ఏర్పాటు చేయడానికి సంకల్పం జరిగింది. అయితే ధరల వ్యవస్థ రష్యాలో కూడా మార్కెట్టు వ్యవస్థ మాదిరిగా అమలుజరుపబడింది. సోవియట్ రష్యాలో ప్రణాళికా సంఘం ఎక్కౌంటింగ్ ధరలు తయారుచేయడం ద్వారా ధరల వ్యవస్థ అమలు చేయబడింది. రష్యాలో ఆర్థిక ప్రక్రియలన్ని పూర్తిగా నియంత్రించబడ్డాయి. లడ్‌విగ్‌వాన్ మైజెస్ ఏమన్నాడంటే ప్రైవేటు ఆస్తిహక్కు లేకుండా విలువ నిర్ణయం కష్టం అని పేర్కొన్నాడు. లాంగే ప్రణాళికా వ్యవస్థలో కూడా ధరల వ్యవస్థ పనిచేయగలదు అని పేర్కొన్నాడు.

అల్పాభివృద్ధి దేశాలలో మార్కెట్టు వ్యవస్థ అసంపూర్ణ పోటీ పరిస్థితులలో వున్న కారణంగా ప్రభుత్వమే ధర నిర్ణయం చేయవలసి వుంటుంది. అంటే మార్కెట్టు నియంత్రించడం ద్వారానూ మరియు బలోపేతం చేయడం ద్వారాను ప్రణాళికా లక్ష్యాలు సాధించి ఆర్థికాభివృద్ధిని వేగవంతం చేసే అవకాశముంది. ఎక్కువగా అల్పాభివృద్ధి దేశాలు మిశ్రమ ఆర్థిక వ్యవస్థతో కూడుకున్న దేశాలు. అందుచేత ప్రభుత్వ జోక్యం ఆర్థిక వ్యవహారాల్లో ఎక్కువగా వుంటుంది. ధరలు నిర్ణయించడంతోపాటుగా నియంత్రించే పని కూడా పెట్టుకుని ప్రభుత్వం ద్రవ్యోల్బణం పరిస్థితులు అరికడుతుంది. ప్రణాళికా సంఘం ఈ పరిస్థితులలో ఎక్కౌంటింగ్ ధరలను అభివృద్ధి పరచడం మరియు అభివృద్ధికి తగిన ప్రోత్సాహకాలు అందచేయడం జరుగుతుంది.

ధర నిర్ణయ విధానంలో భాగంగా ధర నియంత్రణ వ్యవస్థ అవసరం. కోరుకున్న పెట్టుబడి ప్రక్రియలవైపు వనరులను మళ్ళించాలన్నా మరియు కీలక వస్తువులను కీలక ఉత్పత్తికి కేటాయించడం ద్వారా ఆర్థికాభివృద్ధిని అనుకున్న దిశగా తీసుకువెళ్ళవచ్చు. ధరల నియంత్రణ అంతా ఎక్సోజీనస్ ధరల పెరుగుదల ప్రభావం ఎన్డోజీనస్ ధర పెరుగుదలకి కారణం అవ్వడం ద్వారా వుంటుంది.

అల్పాభివృద్ధి దేశాలలో వేతనాల ప్రభావం మూలంగా ధరలు పెరిగే అవకాశాలు తక్కువ. వేతన నియంత్రణలు పనిచేయవు. అభివృద్ధి చెందిన దేశాలలో వేతన నియంత్రణలు పనిచేస్తాయి. ద్రవ్యోల్బణాన్ని అల్పాభివృద్ధి దేశాలలో అసంపూర్ణ పోటీ మార్కెట్లున్న కారణంగా ధర నియంత్రణతోబాటు రేషనింగ్ వ్యవస్థ, పంపిణీ వ్యవస్థ కట్టుదిట్టంగా అమలు చేయడం ద్వారా ధరల నియంత్రణ చక్కగా అమలు కాగలదు.

సోవియట్ యూనియన్‌లో విలువ సిద్ధాంతానికి తావులేకుండా పోయింది. వనరుల కేటాయింపు ప్రక్రియ ధరలకు ఏ విధమైన పాత్రలేదు. అయితే ధరలు ప్రణాళికా లక్ష్యాలను నెరవేర్చడానికి ఉపకరిస్తాయి. స్టాలిన్ స్థిర ధరలకు ప్రాధాన్యతనిచ్చాడు. ఉత్పత్తి పరంగా ప్రణాళికా సంస్థలు ప్రత్యామ్నాయ మార్గాలను అన్వేషించడం వల్ల ధరలు స్థిరంగా వుండే అవకాశం లేదు. 1967లో రష్యాలో కాస్ట్‌ప్లస్ ధరలను అమలు చేయడం జరిగింది. ఉత్పత్తి ఖర్చుతో పాటుగా మూల ధనంలో కొంత శాతాన్ని ధర నిర్ణయించడానికి ఆధారంగా తీసుకోవడం జరిగింది. అయితే లైబర్‌మేన్ మరియు నోవోజిలోవ్‌లో లాభార్జన దృష్టిలో వుంచుకుని ధర నిర్ణయం చేయాలన్నాడు. యింకొంతమంది ధరలు సప్లై-డిమాండ్ సమతౌల్యం ఆధారంగా వుండాలన్నారు. సోవియట్ రష్యాలో రాష్ట్రీయ ప్రణాళికా సంఘం, ధరలు నిర్ణయిస్తూ వుంటుంది. అయితే తరచుగా ధరలను సవరించే పరిస్థితి రష్యాలో లేదు. ప్రణాళికా సంఘం పని ఏమంటే ధరలను నిర్ణయించి మార్కెట్లను సమతౌల్యంలో వుంచడం. సోవియట్ రష్యాలో ఉపాంత ఉత్పత్తి ఖర్చు ఆధారిత ధరలపైన కూడా ఆలోచనలు సాగాయి. అధికారిక శాస్త్రవేత్త అయిన మేజిన్ బెర్గ్ ప్రత్యేక ధరల విధానాన్ని తయారు చేయడం జరిగింది. సోవియట్ ధరల ముఖ్య లోపం వినియోగదారుని డిమాండ్‌కి ధరకి మధ్యన డైరెక్టు సంబంధం లేకపోవడం.

సోవియట్ రష్యాలో వ్యవసాయ ధరలు ప్రచ్ఛన్న పన్ను విధానాన్ని సూచించేవి. అంటే అత్యల్ప ధర దగ్గర నిర్బంధంగా వ్యవసాయ ఉత్పత్తులను అమ్మకం చేయవలసి వుంది. పారిశ్రామిక ఉత్పత్తులకి అధిక ధరలు చెల్లించే పరిస్థితి వుంది. స్టాలిన్ మరణం తర్వాత ఈ పరిస్థితి అంతరించింది. 1965లో కృశ్చేవ్ పతనం తర్వాత వ్యవసాయ ఉత్పత్తులకు బోనస్ ధరని కూడా నిర్ణయించడం జరిగింది.

భారతదేశ విషయానికి వస్తే ప్రజాస్వామ్య మిశ్రమ ఆర్థిక వ్యవస్థలో కేంద్ర ప్రభుత్వ జోక్యంతో ప్రణాళికా సంఘం ధర నిర్ణయం, ధర నియంత్రణ, రేషనింగ్, ప్రజాపంపిణీ వ్యవస్థలను అమలు జరుపుతోంది. ప్రభుత్వం ధరల విధానంలో కార్యనిర్వాహక ధరలు, ద్వంద్వ ధరలు, మద్దత్తు ధరలు, ఉత్పత్తి ఖర్చు, ఆధారిత ధరలు, కాస్ట్‌ప్లస్ ధరలు, మొదలైన ధరలను అమలు చేస్తోంది. వ్యవసాయ ధరల విధానాలలో భాగంగా, ధరల స్థిరీకరణ, బఫ్ఫర్‌స్టాక్ నిర్వహణ, దిగుమతుల నియంత్రణ మొదలైనవి మద్దతు ధర నిర్ణయంతోపాటుగా అమలు చేస్తోంది. ఇక కేంద్ర ప్రభుత్వ సంస్థల విషయంలో ధర నిర్ణయంలో కాస్ట్‌ప్లస్ ధరలు, పోటీధరలు, దిగుమతి ధరలు, సబ్సిడీ ధరలు, కార్యనిర్వాహక ధరలను ప్రభుత్వం అమలు చేస్తోంది.

ధరల తీరుతెన్నులు స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత అనేక మార్పులకు లోనయ్యాయి. మొదటి పంచవర్ష ప్రణాళికలో సంతోషదాయకంగా వుంటే, 3,4 ప్రణాళికలలో ధరల సూచిక పెరిగి ద్రవ్యోల్బణానికి దారితీసింది. తర్వాత జనతా ప్రభుత్వంలో తగ్గి 6,7 ప్రణాళికలలో పెరిగి, 8,9 ప్రణాళికలలో తగ్గుముఖం పట్టాయి. అయితే 2002-03 సం॥లో ద్రవ్యోల్బణ రేటు 6 శాతానికి పెరిగింది. మొత్తం మీద ధరలు నియంత్రణలో వున్నాయి.

## 13.7 ముఖ్య పదాలు :

1. స్వేచ్ఛాయుత ప్రైవేటు మార్కెట్టు వ్యవస్థ **(Free Private Enterprise Economy)**
2. కేంద్రీకృత అధికారిక సామ్యవాద ప్రణాళికా వ్యవస్థ
   **(Centralised Authoritarian Socialistic Planned Economy)**
3. అదృశ్య హస్తం **(Invisible Hand)**
4. శ్రామిక విలువ సిద్ధాంతం **(Labour Theory of Value)**
5. సాధారణ ధర **(Normal Price)**
6. అభిలషణీయ వనరుల కేటాయింపు **(Optimum Allocation of Resources)**
7. పరస్పర ధర సంబంధాలు **(Reciprocal Price Relations)**
8. ఋణ నిధులు **(Loanable Funds)**
9. సామాజిక సమర్థత **(Social Efficiency)**
10. ఆర్థిక పరమైన సమర్థత **(Economic Efficiency)**
11. ఆర్థికపరమైన అంచనాలు **(Economic Accounting)**
12. వినియోగదారుల స్వేచ్ఛ **(Consumers' Sovereignty)**
13. ఉత్పత్తిదారుల స్వేచ్ఛ **(Producers' Sovereignty)**
14. అమ్మకానికుపకరించే మిగులు **(Marketable Surplus)**
15. నిర్మాణాత్మక అడ్డంకులు **(Structural Rigidities)**
16. మిగులు స్టాకు **(Buffer Stock)**
17. నియంత్రణ ధరలు **(Controlled Prices)**
18. కోటా **(Rationing)**
19. ఉత్పత్తి ఖర్చు కన్నా అధిక ధర **(Cost-Plus Price)**
20. సమర్థవంత ధరలు **(Efficiency Prices)**
21. సామాజిక అవసర సగటు ఉత్పత్తి ఖర్చు **(Socially Necessary Average Cost)**
22. ప్రచ్ఛన్న పన్ను విధానం **(Disguised Taxation)**
23. మద్దతు ధర **(Support Price / Procurement Price)**
24. కార్యనిర్వాహక ధరలు **(Administered Prices)**
25. ద్వంద్వ ధరల విధానం **(Dual Pricing System)**
26. దిగుమతి ధరల విధానం **(Import - Parity Pricing)**

## 13.8 నమూనా ప్రశ్నలు :

1. ధరల నిర్ణయ విధాన అవశ్యకత ప్రణాళికా బద్ధ ఆర్థిక వ్యవస్థలో ఎట్లా వుంటుందో వివరించండి.
2. స్వేచ్ఛాయుత మార్కెట్టు మరియు ప్రణాళికా వ్యవస్థలో ధర నిర్ణయం ఎట్లా జరుగుతుందో వివరించండి.
3. ధరల నియంత్రణ అంటే ఏమిటి? ధర నియంత్రణ అవశ్యకత ప్రణాళికాబద్ధ ఆర్థిక వ్యవస్థలో ఎట్లా వుంటుంది ?
4. సోవియట్ యూనియన్ యొక్క ధరల వ్యవస్థ గురించి చర్చించండి.
5. భారతదేశ ధరల వ్యవస్థ గురించి వ్రాయండి.
6. భారతదేశ పబ్లిక్‌రంగ సంస్థలలో ధర నిర్ణయ పద్ధతులను గురించి వ్రాయండి.
7. ఈ క్రింది వాటి గురించి వ్రాయండి.
   (i) కార్యనిర్వాహక ధరలు
   (ii) కాస్ట్ ప్లస్ ధర
   (iii) ఉపాంత ఉత్పత్తి ఖర్చు ధర
   (iv) దిగుమతి ధర విధానం
   (v) మద్దతు ధర

## 13.9 చదువదగిన గ్రంథాలు :


1. George N. Halun : Economic Systems, Oxford & IBA Pub. co. 1977.
2. J.S.Uppal : Indian Economic Planing, Mac. Millan Ltd., 1984.
3. Alec Nove : The Soviet Economic System, Goerge Allen & Unwin Ltd., 1977
4. W.A. Lewis : The Principles of Economic Planning. Goerge Allen & Unwin Ltd., 1969.
5. "__________" : Development Planning, Unwin Univ., Books, 1966.
6. K.N.Subra manyam : Economic Development & Planning in India. Deep & Deep Publications, New Delhi, 1988.
7. B.C. Tandon : Economic Planning, Chaitanya Publishing Co., 1975.
8. SS Wagle : Techniques of Planning, Vora & co. 1961.
9. Alak Ghosh & Sujit : Planning Techniques & Indian Plans

Kumar Ghosh Wheeler, 1983.

10. V.S.Mahajan : Planning & Socialistic Transformation of Indian Economy, Deep & Deep Publications, 1982, New Delhi.

11. Five Year Plan Decouments : I to X Plans.

12. R.Dutt & KPM Sundaram: Indian Economy, S Chand & Co., 2004.

13. M. Banerjee : Planning in India, Oxford & IBH Co., 1981

14. EFM Durbin : Problems of Economic Planning, Routledge & Kegan Paul Ltd., 1949. London.

డా॥ జి. దుర్గా ప్రసాద్

పాఠం - 14

# దీర్ఘకాలిక ప్రణాళిక
# (Perspective Plan)

**14.0 లక్ష్యం :**

ఈ పాఠం చదివిన తరువాత ఈ విషయాలను గూర్చి తెలుసుకోగలుగుతారు.

(i) ప్రణాళికా పద్ధతి

(ii) సోవియట్ యూనియన్ యొక్క దీర్ఘకాలిక ప్రణాళిక

(iii) భారతదేశ దీర్ఘకాలిక ప్రణాళిక

**II. విషయసూచిక :**


14.1 ఉపోద్ఘాతం

14.2 ప్రణాళికా పద్ధతి

14.2.1 మూలధన సంచయంలో దీర్ఘకాలిక వృద్ధి
14.2.2 ప్రణాళికా కాలం.

14.3 సోవియట్ యూనియన్ యొక్క దీర్ఘకాలిక ప్రణాళిక

14.4 దీర్ఘకాలిక ప్రణాళిక & భారతదేశం

14.4.1 దీర్ఘకాలిక ప్రణాళికాలోచన - 3వ పంచవర్ష ప్రణాళిక (1961-66)
14.4.2 1961-76 సంబంధించిన దీర్ఘకాలిక ఆలోచన
14.4.3 దీర్ఘకాలిక ప్రణాళిక - 4వ పంచవర్ష ప్రణాళిక (1969-1974)
14.4.3.1 స్థూల ఆర్థిక అంచనాలు - 4వ ప్రణాళిక - వ్యవసాయ రంగం, పారిశ్రామికాభివృద్ధి
14.4.4. దీర్ఘకాలిక ప్రణాళిక : 6వ పంచవర్షప్రణాళిక (1980 - 85)
14.4.5 దీర్ఘకాలిక ప్రణాళిక, 10వ పంచవర్ష ప్రణాళిక (2002-07).

14.5 మొదటి 8 పంచవర్ష ప్రణాళికలలో సాధించిన వృద్ధి (1950-51 నుండి 1996-97).

14.6 సారాంశం

14.7 ముఖ్యపదాలు

14.8 నమూనా ప్రశ్నలు

14.9 చదువవలసిన గ్రంథాలు

## 14.1 ఉపోద్ఘాతం :-

ప్రణాళిక అంటే ఒక నిరంతర ప్రక్రియ. దేశీయావసరాలను మరియు వనరులను దృష్టిలో వుంచుకుని ఒక ప్రత్యేక ప్రణాళికాకాలం లోపల సాధించగలిగే లక్ష్యాన్ని ఏర్పాటు చేసుకుని ఆ లక్ష్యం అనుకున్నట్లుగా సాధించడం జరిగితే మిగిలిన లక్ష్య సాధనను తరువాతి ప్రణాళికా కాలాల్లో లక్ష్యంగా చేసుకోవడం జరుగుతూ వుంటుంది. అయితే కాలం గడుస్తున్న కొద్దీ లక్ష్య నిర్ణయాలలో మార్పులు సంభవించి లక్ష్యాలు మార్పుచెందుతాయి. ప్రణాళికాసంఘం, ఈ అంశాలను అంటే ఆర్థిక పరిస్థితులను క్షుణ్ణంగా బేరీజు వేసుకొని ప్రణాళికా లక్ష్యాలను నిర్ణయిస్తుంది. ఈ ప్రణాళికా పద్ధతిని కాలాన్ని బట్టి, ముఖ్యంగా, మూడు రకాలుగా విభజించవచ్చు. అవి(i) స్వల్పకాలికప్రణాళిక(1సం॥), (ii) మధ్యకాలిక ప్రణాళిక (5 సం॥లు), (iii) దీర్ఘకాలిక ప్రణాళిక (15-20 సం॥లు). ఈ మూడో కోవకు చెందినదే 'పెర్స్‌పెక్టివ్ ప్రణాళిక' అని అంటారు. సాంవత్సరిక ప్రాధాన్యతలు మధ్యకాలిక ప్రణాళికలలోనూ, మధ్యకాలిక ప్రాధాన్యతలు దీర్ఘకాలిక ప్రణాళికలలోనూ ప్రతిబింబిస్తాయి. అయితే ఈ మూడింటిలోనూ కార్యాచరణ ప్రణాళిక ఒక్క సాంవత్సరిక ప్రణాళిక మాత్రమే. మిగతా రెండు ప్రణాళికా పద్ధతులు అనేక లక్ష్యాలతో కూడుకుని అమలు జరుపవీలుకానటువంటిది. సోవియట్ యూనియన్ మాదిరిగానే భారతదేశం కూడా ప్రపంచంలో అత్యంత వేగంగా పెరిగే 10 దేశాలలో ఒకటిగా స్థానాన్ని సంపాదించింది. అయితే ఉపాధి కల్పన, పేదరిక నిర్మూలన, మరియు సామాజికాభివృద్ధికి పెను సవాళ్ళుగా తయారైయ్యాయి.

ఈ విషయాలన్నింటిని ఈ పాఠ్యాంశంలో చర్చిద్దాం. ఈ పాఠ్యాంశంలో మొదటగా ప్రణాళికా పద్ధతి, ప్రణాళికా కాలం, మూలధన సంచయంలో దీర్ఘకాలికవృద్ధి మొదలైన విషయాలను అర్థచేసుకొని, అటుతర్వాత, సోవియట్ యూనియన్‌లో ప్రణాళికా పద్ధతి ముఖ్యంగా దీర్ఘకాలిక ప్రణాళికా పూర్వాపరాలను చర్చించగలము. భారతదేశంలో దీర్ఘకాలిక ప్రణాళిక ప్రారంభం ఎప్పుడు జరిగింది అటు తర్వాత ఎట్లా ఆ పద్ధతి అనుసరించబడిందో చూడగలము. చివరగా 1951 నుండి 1997 వరకు అంటే మొదటి 8 ప్రణాళికలలో సాధించిన వృద్ధిని పరిశీలించగలము.

## 14.2 ప్రణాళికా పద్ధతి:-

1930 దశాబ్దంలో సమకాలీన ప్రపంచంలో ఎదురైన ప్రశ్న "ప్రణాళిక లేక ప్రణాళిక అక్కఱలేదా" (**Plan or No Plan**). ఈ ప్రశ్న ఆనాడు ఎంతో చర్చనీయాంశం అయింది. ఆ తర్వాత అంటే 30వ దశాబ్దం తర్వాత ప్రపంచం ఎంతో, ప్రణాళికలనుపయోగించి, అనుభవాన్ని గడించింది. ముఖ్యంగా అభివృద్ధి చెందిన దేశాలు "ఆర్థిక ప్రణాళిక" పరంగా ఉపయోగాన్ని మరియు వాటి యొక్క సమర్ధతని తెలుసుకున్నాయి. యిక్కడ చెప్పుకోదగ్గ నిజం ఏంటంటే ఒక ఖచ్చితమైన లక్ష్యంతో ఒక ఆర్థిక ప్రక్రియను సమర్థవంతంగా పూర్తి చేయ్యాలంటే ప్రణాళిక అవసరం. ప్రొ॥ రాబిన్స్ ప్రకారం "అన్ని రకాల ఆర్థికపరమైన జీవనంలో ప్రణాళిక వుంటుంది. ప్రణాళిక అంటే ఒక లక్ష్యసాధనకై చేసే ప్రయత్నం. అలాగే ఎన్నిక చేసుకోడం మరియు కోరుకోడం అంటే ఆర్థికాభివృద్ధి" అని అన్నాడు. అవి తక్కువ కాలంలో కోరుకున్న ఆర్థికాభివృద్ధిని సాధించాలంటే ముఖ్యంగా అభివృద్ధి చెందుతున్న దేశాలకు ప్రణాళిక ఒక్కటే తరుణోపాయం. ప్రపంచంలో అభివృద్ధి చెందుతున్న దేశాలలో సోవియట్ రష్యాలో సాధించబడిన ప్రణాళికాబద్ధ ఆర్థిక ప్రగతికి ఆకర్షితులై తమ దేశాలలో కూడా ఆర్థికాభివృద్ధిని వేగవంతం చేసుకోవాలనే కోరిక బలంగా కలిగింది.

ఆర్థిక ప్రణాళిక ఎంతో కొంత ప్రపంచంలో అన్ని దేశాలలోనూ వుంది అని చెప్పవచ్చు. చాలా సందర్భాలలో ప్రణాళిక పరంగా తాత్కాలిక పద్ధతులను అవలంభించడం జరిగింది. వీటిలో ఎక్కువగా పెట్టుబడి చేసిన తర్వాత ఏర్పడిన పరిస్థితికి అనుగుణంగా చేపట్టబడినటువంటివే. యిటువంటి తాత్కాలిక ప్రణాళికా పద్ధతుల కారణంగా ఆర్థికపురోభివృద్ధి కుంటుపడే

పరిస్థితితోపాటుగా అందుబాటులో ఉన్న వనరుల దుర్వినియోగం కూడా జరుగుతుంది. అందుచేత ప్రణాళికా పద్ధతి, సరిపడేది. ఉపయోగించడంవల్ల ప్రయత్నాలు సఫలీకృతం అయి పెట్టుబడి ద్వారా ఆర్థికాభివృద్ధి వేగంగా సాధించే వీలుంది.

అల్పాభివృద్ధి దేశాలలో రెండు రకాల శక్తులు పనిచేస్తూ వుంటాయి. ఒకటి, ఆదాయాన్ని తగ్గించివేసే శక్తులు (**Income Depressing Forces**), రెండు, ఆదాయాన్ని పెంచివేసే శక్తులు (**Income Raising Forces**). ఆదాయాన్ని పెంచే శక్తులు, ఆదాయాన్ని తగ్గించే శక్తుల కన్నా బలంగా, వుంటే ఆర్థిక వృద్ధి అటువంటి ఆర్థిక వ్యవస్థలో జరుగుతుంది. అయితే అభివృద్ధి చెందుతున్న దేశాలలో ఆదాయాన్ని తగ్గించే శక్తులు బలంగాను, ఆదాయాన్ని పెంచే శక్తులు బలహీనంగా వుండటంచేత అభివృద్ధి సన్నగిల్లుతోంది. దీంతో పొదుపు, పెట్టుబడి, ఉత్పత్తి, ఉద్యోగిత, ఎగుమతులు అత్యంత తక్కువ స్థాయిలో స్థిరంగా వుండిపోతాయి. అటువంటి ఆర్థిక వ్యవస్థ ఆ తక్కువ స్థాయి దగ్గర చిక్కుకుని బయటపడలేక పోతున్నాయి. అంటే యిటువంటి దేశాలలో షాక్స్ (**Shocks**) యొక్క పని తీరు శక్తివంతంగాను ఉత్ప్రేరకాలు (**Stimulents**) ఆర్థిక వ్యవస్థలో శక్తి విహీనంగాను వుండి ఆర్థికాభివృద్ధి జరుగదు. ఉదా॥కి జనాభావృద్ధి అధికంగాను మరియు మూలధన సంచయవృద్ధి అత్యల్పంగాను వుంటుంది. అంతేకాకుండా మార్కెట్లలో అసంపూర్ణ పోటీ పరిస్థితులు నెలకొని పెట్టుబడికి తగిన ప్రోత్సాహం వుండదు. యింకా, విస్తృత పరచబడనటువంటి ఉత్పత్తి మరియు ఎగుమతులు, వ్యవసాయం మీద అధికంగా ఆధారపడడం (ఎందుకంటే అల్పదాయం వలన), ఆదాయ పంపిణీ వ్యవస్థలో అసమతౌల్యం వుండడం, నిరుద్యోగిత, అల్ప ఉద్యోగిత, సాంఘిక మరియు వ్యవస్థాపరమైన అడ్డంకులు, మొదలైనవి అల్పాభివృద్ధి దేశాలలో మనకు ఎదురౌతాయి.

అటువంటి దేశాలలో వేగంగాను మరియు సమూలమైన మార్పులు తీసుకురావడానికి ఈ దేశాలలో ప్రభుత్వాలు ప్రణాళికా యంత్రాంగంతో ముందుకు వచ్చాయి. ఈ ప్రణాళికా యంత్రాంగంతో ప్రభుత్వం ఆలోచనా పూర్వకంగాను మరియు చైతన్యవంతంగాను శక్తిని క్రోఢీకరించి ఆర్థిక వ్యవస్థయొక్క పనితీరుని మార్పుచేసి చైతన్యవంతంగా తయారుచేయ సంకల్పించింది. ఎంత వేగంగా అభివృద్ధి సాధించాలి అనే దిశగా ప్రణాళికను సిద్ధంచేయడం జరిగింది. అయితే ఈ వృద్ధి రేటు స్వేచ్ఛాయుత ప్రైవేటు యాజమాన్య వ్యవస్థ (**Free Enterprise Economy**) ఆర్థిక వ్యవస్థలో సాధించే రేటు కన్నా అధికంగా వుండేలాగున ప్రణాళికను తయారుచేయడం జరిగింది, అల్పాభివృద్ధి దేశాలలో ఇలా చేయడం వలన ప్రభుత్వం తన యొక్క నియంత్రణ శక్తితో ఎంతమేర ఆర్థిక వ్యవస్థని ఒక సక్రమమైన మార్గంలో ఉంచగల్గుతుందో తెలుస్తుంది. యిట్లా చేయడం వలన వెనుకబడిన కీలక రంగాలను అభివృద్ధి పరచి ఒక చైతన్యవంతమైన ఆర్థిక రంగాలుగా తీర్చిదిద్దే ప్రయత్నం చేస్తుంది ప్రభుత్వం. అల్పాభివృద్ధి దేశాలలో ప్రణాళిక అనేది నిరపేక్షంగా అత్యవసరం అని చెప్పవచ్చు. ఎందుకంటే వృద్ధిని పెంచే మార్గంగాను, స్థిరీకరణ సాధించే దిశగాను, సమసమాజ స్థాపన చేసే నిమిత్తం, సామాజిక పురోభివృద్ధి సాధించేటందుకు వీలుగా ప్రణాళికాబద్ధ విధానం అవసరం. లేనట్లయితే అంటే ప్రణాళిక లేనట్లయితే యివన్నీ వీలు కావు. అందుచేత, ప్రభుత్వం, "కనీస పరిష్కార కృషి" (**Critical Minimum Effort**) చేసి ఆదాయాన్ని పెంచే ధనాత్మకమైన ప్రోత్సాహకాలను ఆదాయాన్ని తగ్గించే ఋణాత్మకమైన ప్రోత్సాహకాలమించి పెరిగేటట్లుగా ప్రణాళిక ద్వారా ప్రయత్నం చేస్తుందని అనుకోవడంలో అతిశయోక్తి లేదు. అటువంటప్పుడు మాత్రమే ఆర్థికాభివృద్ధి సుసాధ్యం. అంతేకాకుండా, ప్రణాళిక మరియు ప్రభుత్వ జోక్యం, ఆర్థికాభివృద్ధిని వేగవంతం చేయడానికి మరియు ప్రజల జీవన ప్రమాణ స్థాయి పెంచడానికి అందునా అతి తక్కువ కాలంలో సాధించడానికి, అత్యంత ఆవశ్యకము. గున్నార్ మిర్డాల్ ప్రకారం, "మొత్తం ప్రణాళికా సిద్ధాంతం అంతా కూడా ఒక సహేతుకమైన విధివిధానం మరియు ప్రభుత్వ జోక్యమే దాని ముగింపు" కేంద్రీకృతమైన ప్రణాళికా వ్యవస్థలో ప్రభుత్వం పెట్టుబడిని సరియైన మార్గంలోనికి మళ్లించడానికి మరియు అనుకున్న ఆశయసిద్ధికై ఆర్థిక వ్యవస్థని నియంత్రిస్తుంది. దీంతో ప్రైవేటు రంగాన్ని దేశ అవసరాల నిమిత్తం నియంత్రిస్తుంది. అంతేకాకుండా ఆర్థిక వ్యవస్థ చైతన్యవంతమవుతుంది.

ఆలోచనలను మరియు ప్రవర్తనని హేతుబద్ధంగా మార్చి దేశం యొక్క సామాజిక - సాంస్కృతిక జీవనాన్ని ప్రభావితం చేస్తుంది.

ప్రణాళికా పద్ధతి ద్వారా ప్రభుత్వం యొక్క ప్రయత్నాల యొక్క సమర్ధతని పెంచడానికి ఉపకరిస్తుంది. ఎటువంటప్పుడంటే ఆ ప్రయత్నాలు కాలం పరంగాను మరియు స్థలంపరంగాను విస్తృత పరచబడినపుడు ప్రణాళిక ద్వారా సరిపడే సహకారంతో ప్రభుత్వం ఉత్పత్తి సాధనముల (**Inputs**) ను, వాటియొక్క వాడకం కనిష్ఠం చేసి కోరుకున్న ఉత్పత్తి (**Output**)ని గరిష్టం చేస్తుంది. **అందుచేత** ప్రణాళికను కనిష్ఠ-ఖర్చు (**Least-Cost**) విధానం అని అనవచ్చు. అయితే, అభివృద్ధి లక్ష్యాల పరిధి పెరిగితే, ప్రణాళిక క్లిష్టంగా మారిపోతుంది. వనరులు సాపేక్షికంగా మార్పు చెందని పరిస్థితులు వుంటాయి. అంటే వనరులు పెరగవు గదా. అప్పుడు ప్రణాళికా కాలం తగ్గి మార్పు వేగంగా వచ్చే అవకాశం వుంది. సప్లై అవ్యాకోచాలలో వృద్ధిలో మార్పు ఒక ప్రత్యేకమైన కాలపరిధి లోపల సాధించాలంటే ఆర్థిక ప్రక్రియలను సమన్వయం చేసుకుంటూ క్రమశిక్షణతో నిర్వహించవలసివుంటుంది. అభివృద్ధి విశ్లేషణలో ఎన్నో రకాల చలాంకాలుంటాయి. యివన్నీ వృద్ధి రేటుని ప్రభావితం చేస్తాయి. వీటన్నింటిని సమన్వయ పరచి వృద్ధి నమూన తయారుచేసి ఆర్థిక వృద్ధి విధానాన్ని అంచనా వేయడం చాలా కష్టమైన పని. ప్రణాళిక అనేది ఒక క్రమశిక్షణతో కూడుకున్నట్టి ఒక వ్యవస్థ, ఆ వ్యవస్థలో ముందుగా అనుకున్నట్టుగా ఆర్థిక వ్యవస్థను మరియు దాని ప్రవర్తనతోనూ సరియైన రీతిలో వుండేలాగున ఏర్పాటుచేసి ఆర్థికాభివృద్ధికి దోహదపడేట్లుగా చేయడం జరుగుతుంది. కోరుకున్న మార్పులు సాధించడానికి, అంచనావేయదగ్గ ఆర్థిక విశ్లేషణ (**Objective Economic Analysis**)ని అంచనా వేయలేని విధాన నిర్ణయాలలో (**Subjective Policy Decisions**) లో సమ్మిళితం చేసి ప్రణాళికను తయారుచేయడం జరుగుతుంది. ప్రభుత్వం రాజకీయ ప్రభావంతో అనేక విధాన నిర్ణయాలు చేయడం జరుగుతుంది. యివే తర్వాత అధికారిక ఆజ్ఞలు (**Directives**) గా మారతాయి. తద్వారా సామాజిక ఆర్థిక రంగాలలో. కోరుకున్న మార్పు తీసుకురావటానికి వీలుంటుంది. యిటువంటి అధికారిక ఆజ్ఞలు లేనిదే వృద్ధిని వేగవంతం చేయడానికి తగిన శక్తులు దేశంలో లోపించి అభివృద్ధి నెమ్మదిగా జరుగుతుంది. మారిస్‌డాబ్ మాటల్లో చెప్పాలంటే "ప్రణాళికా అనగా భవిష్యత్సూచన (**Forecast**) మరియు అధికారిక ఆజ్ఞ (**Directives**)ల సమ్మేళనం. అంతేకాకుండా చరిత్రలాగే ప్రణాళిక కూడా అంచనా వెయ్యదగ్గ (**objective**) మరియు వెయ్యలేని (**Subjective**) విషయాల సమ్మేళనం". అని అన్నాడు. ప్రణాళిక అంతాకూడా "ఆబ్జెక్టివ్" మరియు "సబ్జెక్టివ్" విషయాల కలయికే సామాజిక ఆర్థిక వ్యవస్థలో మార్పు క్రింద చెప్పవచ్చు. ప్రణాళిక అంతాకూడా భవిష్యత్సూచన సంబంధించిన విషయాలలో అంటే కోరుకున్న లక్ష్యాలపరంగా అంచనాలు వుంటాయి. ఈ విధమైన ఆలోచన ప్రణాళికా పద్ధతిలో తప్పనిసరి.

ప్రణాళికా పద్ధతిలో ఆర్థిక విశ్లేషణ యొక్క సిద్ధాంతపరమైన అంశాలు చోటు చేసుకుంటాయి. ప్రణాళిక ఎన్నో విషయాలతో కూడుకున్నట్టిదైతే (**Comprehensive Plan**), పెట్టుబడి ఎక్కువగాను మరియు ప్రణాళిక కాలపరిమితి ఎక్కువగాను వుంటుంది. దీనివల్ల అంచన వెయ్యలేని (**Subjective**) విషయాలు మరియు విధానాలు ఎక్కువగాను మరియు పెట్టుబడి కేటాయింపులు అధికంగా వుంటాయి. దీనినే దీర్ఘ కాలిక ప్రణాళిక అని అనవచ్చు. స్వల్పకాల ప్రణాళిక సాపేక్షంగా అంచనా వెయ్యదగ్గ విషయాలతో (**objective**) వుంటుంది. దీంట్లో కోరుకున్న ఆర్థిక వ్యవస్థకి సంబంధించిన అధికారిక ఆజ్ఞలో (**Directives**) కూడా వుంటాయి. ఈ అధికారిక ఆజ్ఞలో ఎంత అంచనా వేయ్యని విషయాలైన (**Subjective elements**) ప్రణాళికలో ఉపయోగార్థం ప్రణాళిక అమలుకు అనుకూలంగా మలచుకునే ప్రయత్నం వుంటుంది. కాబట్టి ఆర్థికవృద్ధిని వేగవంతం చెయ్యాలంటే ప్రణాళిక సాంకేతిక పరమైన పారిశ్రామిక నిర్మాణత అంశాలపై ఆధారపడి వుంటుంది. అంతే తప్ప, ఒక అల్పాభివృద్ధి చెందిన దేశంలోని సాంఘిక, ఆర్థిక లక్షణాల ప్రవర్తనపై ఆధారపడి వుండదు. అంటే అంచనాలు, లక్ష్యాలు పారిశ్రామిక వ్యవస్థయొక్క ఉత్పత్తి కారక - ఉత్పత్తి విశ్లేషణ (**Input - Output Analysis**) పై ఆధారపడి నిర్ణయించబడతాయి. యిటువంటి నిర్మాణ

సంబంధ విషయాలు వెనుకబడిన దేశాల ఆర్థికాభివృద్ధి పరంగా ఎంతో ముఖ్యమైనవి. ఉదా ॥ మూలధన సంచయంకి ప్రోత్సాహం, ఒక అభివృద్ధి చెందిన దేశంలో ఎలా యివ్వబడుతుందంటే డిమాండ్‌లో తగిన మార్పులు చేయడం ద్వారాను మరియు పన్నులలో సవరింపులు చేయడం ద్వారా జరుగుతుంది. అంటే దిగుమతిపై పరిమితులు విధించడం ద్వారాను మరియు ఉత్పత్తిలో సబ్సిడీలను అమలు చేయడం ద్వారాను దేశంలో నిర్మాణాత్మక మార్పులు చేపట్టబడతాయి. అదే వినియోగ పరమైన డిమాండ్‌లో మార్పు చేయాలంటే, ప్రభుత్వం ఋణ పథకాలు సరళీకృత విధానాలలో ప్రవేశపెట్టి డిమాండ్ నిర్మాణాత్మక మార్పులు ప్రణాళిక ద్వారా తీసుకురాబడతాయి. అదే ఒక అల్పాభివృద్ధి దేశంలో యిటువంటి డిమాండులో సర్దుబాట్లు చేయడం ద్వారా మూలధన సంచయానికి తగిన ప్రోత్సాహం రాదు. దీనివల్ల ద్రవ్యోల్బణ పరిస్థితులు ఏర్పడతాయి. ఎందుకంటే అల్ప ఉత్పాదకత ఉండటం కారణంగా ద్రవ్యోల్బణం ఏర్పడుతుంది. కాబట్టి యాజమాన్యదారుల కాల అభీష్టత ఎట్లా వుంటుందంటే తొందరగా లాభాన్ని సంపాదించే ఆర్థిక ప్రక్రియల వైపు ఆకర్షితులవుతారు. దీంతో సాంఘికపరమైన ఉత్పత్తి చేబట్టబడదు. ప్రైవేటు ఉద్యమదారులు ప్రైవేటు లాభాన్ని గరిష్ఠం చేసుకునే నిర్ణయహేతువులు ఆర్థిక వ్యవస్థలో వేర్వేరు రంగాల పరంగా అభిలాషణీయ వృద్ధి సాధించే నిర్ణయహేతువులతో సమానంగా వుండదు. ఇందులో వెనుకబడిన దేశంలో "లెజఫెయిర్" పనిజేయదు. అంటే మార్కెట్టు డిమాండ్ సప్లై ద్వారా దేశం అభివృద్ధి పథంలో నడుపబడదు. కాబట్టి ఒక వెనుకబడిన దేశం యొక్క ప్రభుత్వం ఆలోచన సహితంగా డైరెక్టుగా పెట్టుబడిని నియంత్రించవలసి వుంటుంది. దక్షిణ తూర్పు ఆసియా దేశాలలో అధికరేటులో ప్రభుత్వం పెట్టుబడి పెట్టడం అనేది ప్రైవేట్ పెట్టుబడిని ప్రోత్సహించడానికి ఉపకరించే ఒకానొక సాధనం, ప్రైవేటు పెట్టుబడుల స్థాయి ప్రభుత్వం యొక్క వ్యయస్థాయిపై ఆధారపడివుంటుంది, ఎక్కువ వెనుకబడిన దేశాలలో. ఆధునిక అనుభవం మరియు ఆర్థిక విశ్లేషణలతో ఆలోచిస్తే,కొన్ని పరిశ్రమలను మంచిగా ఒక్క ప్రభుత్వమే చేపట్టగలదు (**Jan Tinbergen, The Design of Development, 1958**). ఎందుకంటే ఈ పరిశ్రమలలో బహిర్గత ఆదాలు (**external economies**) ఎక్కువ వుండడం మరియు పెరుగుతున్న ప్రతిఫలాలలో వుండడం కారణం. అంతే కాకుండా ఏకస్వామ్య ధోరణులను అరికట్టాలంటే ప్రభుత్వం యొక్క జోక్యం అవసరం. అందుచేత, ప్రభుత్వ నిర్వహణ మరియు ప్రభుత్వ నియంత్రణ కీలక, భారీ రంగ పరిశ్రమల్లో వుంటే ఆర్థికాభివృద్ధిని సాధించే వీలుంది. ఈ కారణం చేతనే ప్రణాళికలు ప్రారంభం అయ్యాయి.


ఆర్థిక ప్రణాళిక అనేది సామాజిక సూన్యస్థితిలో జరగదు. అంటే ప్రణాళికలో సమాజానికి తగిన స్థానం కల్పించబడుతుంది. ప్రణాళికలో మానవులు, యంత్రాలు, వారియొక్క సమర్థతనిపెంచుకుని ఉత్పత్తిలో అదనపు విలువని అందిస్తాయి. అంటే ఉత్పత్తి కారకాల ఉత్పాదకత పెరుగుదల ద్వారా ఆర్థిక పురోభివృద్ధిలో చైతన్యాన్ని నిలబెట్టటం జరుగుతుంది. ఉత్పత్తికారకాల కందించే ప్రోత్సహకాలు (**incentives**) ద్వారా వీటి ఉత్పత్తి పెరుగుతుంది. ఈ ప్రోత్సాహకాలనేవి వెంటనే వచ్చే రాబడి క్రింద ఎల్లవేళల అనుకోడానికి లేదు. ఈ ప్రోత్సాహకాలు భవిష్యత్‌కాల అంచనాల రాబడులు క్రింద (**Future Expected Returns**) అని అనుకోవచ్చు. అందుచేత, ప్రణాళిక విజయవంతమవ్వాలంటే అంచనాలను (**expectations**) భవిష్యత్‌లో సాధనామార్గాలుగా అనుకోవచ్చు (**Perspective of future prospect**) అంటే అంచనాలే భవిష్యత్ ప్రణాళికకు మూలస్తంభాలు అని అనుకోవచ్చు. తేలిగ్గా చెప్పాలంటే ప్రజలు రేపటిగురించి ఆలోచించి ఈ రోజు చేసిన ప్రయత్నం మూలంగా రేపు రాబోయే ప్రతిఫలం గురించి నమ్మకం కలిగివుండాలి. అయితే అల్పాభివృద్ధి చెందిన దేశాలలో ప్రజలు వెంటనే రాగల ప్రతిఫలం (**Quick Returns**) గురించి ఎక్కువగా తాపత్రయపడతారు. అంటే ప్రజలు ఎక్కువకాలం ఆగలేరు. దీని వలన యిటువంటి సమాజంలో మూలధన సంచయం జరిగే అవకాశం చాలా తక్కువ. కాబట్టి ఉద్యమదారులలో ఒక ప్రత్యేక వ్యాపారం గురించిన ఆలోచన వుంటుందిగాని పారిశ్రామిక దీర్ఘకాల ఆలోచన (**Industrial perspective**) వుండదు. దీంతో పెట్టుబడి అంతా కూడా అనుత్పాదక రంగాలవైపుకి లేక

అంచనా వ్యాపారాలవైపుకి మళ్ళిపోతుంది. దీంతో అల్పకాల పరిధి (**Low Time Horizon**) పట్ల పారిశ్రామిక వేత్తలుగా మారిన వర్తకులు మొగ్గుచూపుతారు. ఇటువంటి పరిస్థితి, భారతదేశం, మధ్య ఆసియా, మరియు దక్షిణ అమెరికాలలో కనబడుతుంది. (**H.G. Aubrey, Investment Decisions in UDCs, 1955**). అల్పాభివృద్ధి దేశాలలో ఇటువంటి వ్యాపారాలకి అధికంగా యిష్టపడడం వల్ల ఆర్థిక వ్యవస్థ అంతా కూడా అత్యల్ప సమతౌల్య స్థితి దగ్గర స్థిరమై పోయింది. ఈ విషయాన్ని ఈ క్రింద యివ్వబడిన పటం. 1లో చూడగలరు.

సామాజిక - ఆర్థిక పరిస్థితిని ఉపాంత ఉత్పాదక మూలధన రేఖ (MP) మరియు ఉపాంతకాల అభీష్టతా రేఖ (Marginal Time Preference Curve), TP లను సరిపోల్చడం ద్వారా తెలుసుకోవచ్చును. TP రేఖ అనగా ఉపాంత కాల అభీష్టత రేఖ ఏం చెపుతుందంటే వినియోగం పరంగా ప్రస్తుత మరియు భవిష్యత్‌కాల అభిష్టతను తెలిజజేసే సామాజిక ఉదాసీన వక్రరేఖ, అంటే TP ప్రస్తుత వినియోగం

**పటం :1 : కాల అభీష్టతారేఖ - డబ్ల్యు.లియాంటిఫ్**

(Time Preference Curve)




మూలం - S.S. WAGLE, Technique of Planning, p.8.

మరియు భవిష్యత్ వినియోగాలను కాల అభీష్టతపరంగా (Time Preference) ఎట్లా సర్దుబాటు జరుగుతుందో తెలియజేసే ఉదాసీన వక్రరేఖ. MP అనగా ఉపాంత మూలధన ఉత్పాదక రేఖ ఏం చెబుతుందంటే పెట్టుబడి పెట్టిన మూల ధన స్టాకు మరియు దాని ద్వారా వచ్చిన ఉత్పత్తి ప్రవాహం రెండింటి సంబంధం (Capital output curve) రేఖ. ఈ రేఖ యొక్క వాలు (Slope) ఒక ప్రత్యేక మూలధన మొత్తం యొక్క ఉపాంత ఉత్పాదకతని తెలియజేస్తుంది. ఈ మూలధన ఉత్పాదకత, మూల ధన స్టాకు మరియు ఆదాయ స్థాయి పెరుగుతున్నప్పుడు, తగ్గిపోతుంది. ఈ కారణంగానే మూలధన ఉపాంత ఉత్పాదకత రేఖ క్రిందికి వాలి ఉన్నది. ఈ రెండు రేఖలను, TP మరియు MP, X-అక్షం మీద జాతీయ ఆదాయం (Y) తీసుకుని దాని ఆధారంగా వివరించడం జరుగుతుంది.

పటం 1 లో చూపిన, DF అంటే TP రేఖకి మరియు MP రేఖకి మధ్యన వున్న నిలువెత్తు తేడా (Vertical Gap = TP - MP). వేర్వేరు జాతీయాదాయాల దగ్గర ఈ తేడా ఎట్లా వుందో తెలుస్తుంది. TP మరియు MP ల కలయిక బిందువులు, a,b,c అనేవి రెండింటి మధ్య తేడాని 'O' గా చూపిస్తున్నాయి. ఈ రెండు రేఖలు ఖండించుకొన్న చోట్ల వాలు విలువ '0'గా వుంటుంది. (Value of Slope = 0 where TP & MP are intersecting at a,b,c). ఈ బిందువులు యింకొక విషయాన్ని కూడా తెలియజేస్తాయి. అది ఏంటంటే ఆ బిందువులు ఆదాయ స్థాయిలను కూడా తెలియజేస్తాయి. అక్కడ మూలధన ఉపాంత ఉత్పాదకత, ఉపాంత కాల అభీష్టతకి సమానం. ఈ పరిస్థితిలో మొత్తం జాతీయాదాయం అంతటిని వినియోగించడం జరుగుతుంది. ఆర్థిక వృద్ధి పరంగా ఆ సమతౌల్య స్థితిని ఆర్థిక వ్యవస్థ సాధించింది అని అనుకోవాలి. అయితే ఉపాంత కాల అభీష్టత తక్కువగాను ఉపాంత మూలధన ఉత్పాదక ఎక్కువగాను వుంటే పెట్టుబడి ధనాత్మకంగాను వుండి జాతీయాదాయం పెరుగుదల సాధిస్తుంది. **DF** రేఖ అప్పుడు క్రింది నుండి పైకి పెరుగుతుంది. అంటే '0' అంటే మూల నుండి పైకి పెరుగుతుంది. ఎప్పుడైతే **DF** '0' నుండి పై ఎదుగుదల ప్రారంభించిందో ప్రస్తుత వినియోగం ప్రస్తుత వస్తూత్పత్తిని దాటి పెరుగుతుంది. దీనికి కారణం సాపేక్షంగా **TP** అధికంగాను వుండడం మూలంగా **MP** తో పోల్చినప్పుడు, అంటే ప్రస్తుత కాలానికి ఎక్కువ సుముఖత చూపడం వల్ల వినియోగం ఎక్కువగా వుంటుంది. దీంతో తిరోగమన దశ ప్రారంభం అయి మూలధన స్టాకు తగ్గిపోయి జాతీయాదాయాన్ని తగ్గించేస్తుంది.

ఒక వెనుకబడిన దేశంలో అల్ప ఆదాయ పరిస్థితిలో అనగా **'Oa'** కన్న తక్కువ ఆదాయస్థితిలో ఆ ఆర్థికవ్యవస్థ **a** అనే సమతౌల్యస్థితి వరకు పెరుగుతుంది. బిందువులు **'a'** మరియు **'b'** ల మధ్య ఆర్థిక వ్యవస్థ తిరోగమన స్థితినుండి **TP** అనేది **MP** కన్నా అధికంగా వుంటుంది. అప్పుడు ఆ దేశం వెనక్కి చేరుకుని **'a'** దగ్గర స్థిర నివాసం ఏర్పాటు చేసుకుంటుంది. ఇటువంటి పరిస్థితులలో యిటువంటి అల్పాభివృద్ధి దేశాలు "ఒక మహాప్రయత్నం" **(Big Push)** ఒక భారీ తరహా పెట్టుబడి పథకం ద్వారా చేస్తే **ab** అనే "మూపురం" **(Hump)** ని ఆర్థిక వ్యవస్థ దాటి "స్వీయధారిత వృద్ధి" **(Self sustained gravity)** ని సాధిస్తుంది. తర్వాత **'b'** అనే బిందువు దాటిన తర్వాత **DF O-** అక్షం క్రిందకి చేరుకుంటుంది. అంటే **DF X-axis** క్రిందనుండి ప్రయాణం చేస్తుంది. అటువంటప్పుడు **TP<MP** గా వుంటుంది. దీంతో ఆర్థిక వ్యవస్థలో మూలధన సంచయం ప్రారంభమవుతుంది. పెట్టుబడి పెరుగుతుంది. ఆర్థిక వ్యవస్థ తనంతట తానుగా ప్రేరేపింపబడే శక్తి లేదా అలవాట్ల ద్వారా పెరుగుతుంది. అందుచేత, ఒక ఆర్థిక వ్యవస్థ అంటే అల్పాభివృద్ధి దేశంలో **'a'** అనే బిందువు అత్యల్ప ఆదాయ సమతౌల్య స్థితి దగ్గర స్థిరంగా **(Stagnation at a low level equilibrium income)** వుంటుంది. అయితే **'b'** స్థితిని అభివృద్ధి పథం వైపు పెరుగుతున్న **(Take off)** స్థితిగా వర్ణించవచ్చును. ఈ టేకాఫ్ స్థితి **'c'** బిందువు వరకు వుంటుంది. **'c'** తర్వాత పెరుగుదల అంతా కూడా ఆర్థిక వ్యవస్థ నిర్మాణాత్మక పరిస్థితులపై ఆధారపడి వుంటుంది. ఉదా॥ సాంకేతికపరమైన క్రొత్త పద్ధతులను **(innovations)**ని ప్రవేశపెట్టటం వలన **MP** రేఖ మార్పు చెందుతుంది. సాధారణంగా జాతీయాదాయం తక్కువగా వుంటే కాల అభీష్టత ఎక్కువగా వుండి **MP** రేఖ **TP** రేఖ క్రిందుగా వుంటుంది. ఒక వెనుకబడిన దేశం అల్ప ఆదాయ సమతౌల్యస్థితి దగ్గర స్థిరం పొందే లక్షణాన్ని సూచిస్తుంది. విదేశీ సహాయంలో ఏ చిన్న పెరుగుదల వున్నప్పటికి ఈ పరిస్థితిలో మార్పు వుండదు. అయితే భారీగా విదేశీ సహాయం అందడం జరిగితే **MP** రేఖ పైకి మళ్ళుతుంది. అలాంటప్పుడు మాత్రమే అల్పాఆదాయ స్థిరీకరణం స్థితినుండి తప్పించుకునే అవకాశం వుంటుంది. ఒక అల్పాభివృద్ధి దేశానికి అంత విదేశీ సహాయం అందడం దుర్లభం.

అందుచేత ప్రణాళికావసరాల నిమిత్తం ఉపాంత కాల అభీష్టతరేఖని క్రిందికి మళ్ళించే **(Lower)** అవకాశం ఏర్పడుతుంది. అదెలాగంటే, భవిష్యత్ రాబడులపై సామాజిక డిస్కౌంట్ రేటుని **(Social Discount Rate)** తగ్గించడం ద్వారా జరుగుతుంది.

దీనివలన **MP** రేఖకి **TP** రేఖకి మధ్యన ధనాత్మకమైన తేడా ఏర్పడుతుంది. యిలా జరిగితే ఆర్థికవృద్ధికి మార్గం సుగమం అవుతుంది. అందుచేత "దీర్ఘకాలిక ప్రణాళిక"లో ఒక అల్పాభివృద్ధి దేశంలో ఉపాంత కాల ఆభీష్టతారేఖని మంచిగా సర్దుబాటు చేసే అవకాశం వుంది. ఇదే విధానాన్ని అమెరికాలాంటి స్వేచ్ఛాయుత ఆర్థిక వ్యవస్థలో కూడా ఉపయోగించడం జరుగుతుంది. అట్టో ఎక్‌స్టీన్ (**Otto Eckstein**) ప్రకారం ఎన్నిక చేసిన డిస్కౌంటు రేటు మార్కెట్లు వడ్డీ రేటుతో పోలిస్తే తక్కువగా వుండేటట్లు చూసి అభివృద్ధి ప్రాజెక్టులను చేపట్టడం జరుగుతుంది. అది అభివృద్ధిచెందిన దేశమైన లేదా చెందుతున్న దేశంలోనైనా ఒకటేరకంగా ఉంటుంది. జాతీయ దృక్పథంలో చూస్తే, డిస్కౌంట్‌రేటుని తగ్గించి ఎన్ని చేసుకోవడం అనేది తప్పనిసరి, ఎందుకంటే వనరులను మరియు వాటి ఉపయోగితను దీర్ఘకాల అభివృద్ధి (**Perspective Development**)ని దృష్టిలో పెట్టుకుని సామాజికంగా జవాబుదారి తనాన్ని పెంపొందించడానికి.అంటే సమాజ భవిష్యత్ అవసరాలు దృష్టిలో వుంచుకుని వనరులను డిస్కౌంట్ రేటు అనుసరించడం వలన మూలధన తీవ్రతకి జరిగే (**Capital Deepening**) ప్రాజెక్టులలో పెట్టుబడి జరిగి తరహానునుసరించి అంతర్గత ఆదాలు మరియు బహిర్గత ఆదాలు ఏర్పడి ఆర్థిక వ్యవస్థ అభివృద్ధి పథంలో నడుస్తుంది. దీంతోరాగల ప్రణాళికా కాలంలో మూలధన సంచయం జరుగుతుంది. దీంతో పెట్టుబడి రేటు మరియు దాని దిశ ప్రణాళికాబద్ధ అభివృద్ధికి దోహదపడి ఆర్థికపరమైన వెనుకబాటు తనాన్ని రూపుమాపడానికి అవసరమైన కాలాన్ని (**Time span**) బాగా తగ్గించివేస్తుంది. అయితే ఇదంతా కూడా ప్రజల మానసిక దృక్పథంపై ఆధారపడివుంటుంది. ఈ దృక్పథం మంచిగా వుంటే ఉపాంత వినియోగ ప్రవృత్తి తక్కువగా వుండి మూలధన సంచయం జరుగుతుంది. దీనివల్ల, అల్ప ఆదాయస్థితినుండి తప్పించుకునే అవకాశం వుంటుంది. (**R.Nelson, A Theory of Low level equilibrium Trap in UDCs, 1956**). యిటువంటి ప్రవృత్తి వేగంగా అభివృద్ధి సాధించిన సోవియట్ రష్యాలోనూ, వేగవంతమైన చైనా అభివృద్ధిలోనూ, దక్షిణాసియా దేశాలలో బలంపుంజుకున్న ప్రణాళికా ప్రక్రియలలోనూ చూడగలం.

ఆలాగే సాంకేతికపరమైన క్రొత్త పద్ధతులను (**Technological Innovations**) ప్రవేశపెట్టడం వల్ల ఉత్పత్తికారకాల ఉత్పాదకత పెరిగి పరిశ్రమల మధ్యన బహిర్గత ఆదాలను తయారుచేస్తాయి. అల్పాభివృద్ధి దేశాలలో సాంకేతిక పరిజ్ఞానాన్ని ప్రవేశపెట్టటం వల్ల ఆర్థికాభివృద్ధికి ప్రేరణా ఉత్ప్రేరకంగా ఉపయోగపడదు. ఎందుకంటే పరిశ్రమకి, పరిశ్రమకి మధ్యన పెద్దగా సంబంధాలు ఉండవు. ప్రణాళికా బద్ధ పారిశ్రామికీకరణ ద్వారా సాంకేతిక విజ్ఞానాన్ని పరిశ్రమలన్నింటికి అందేలాగున చేయడం ద్వారా పరిశ్రమ పరిశ్రమకి మధ్యన బహిర్గత ఆదాలను ఉపయోగించుకునే అవకాశం ఉంది. అంతేకాకుండా ప్రణాళికా వ్యవస్థలో అల్పాభివృద్ధి దేశాలలో వ్యవస్థాపరమైన ప్రక్రియను (**Institutional Actions**) ముందుగా ప్రారంభించి అటుతర్వాత మానసిక పరివర్తనను పెంపొందించవలసి వుంటుంది. ఉదా॥ ముందుగా కార్మికుల బాగోగులు మంచిగా చూసినట్లయితే కార్మికుల ఉత్పాదకత పెరుగుతుంది. గున్నార్ మిర్డాల్ ప్రకారం, 'మానసిక ఆశావాదం వ్యవస్థాపరమైన మార్పులలో కల్పిస్తున్నప్పుడు సామాజిక – ఆర్థిక వృద్ధి ద్విగుణీకృతమయ్యే అవకాశం తరచుగా జరుగుతుంది'. (**Gunnar Myrdal, Economic Theory and Underdeveloped Regions, 1957**).

వృద్ధి నిలకడగా (**Steady rate**) వుండాలంటే పెట్టుబడి సంపూర్ణపోటీ పరిస్థితుల ద్వారా కేటాయించబడుతుంది. దీనివల్ల లాభాలు గరిష్ఠం అవుతాయి. యిదంతా ప్రైవేటు స్వేచ్ఛాయుత ఆర్థిక వ్యవస్థలో (**Free Enterprise Private Economy**), జరుగుతుంది. ఈ విధమైన పెట్టుబడి కేటాయింపులు ఆదాయ పంపిణీ అభిలాషణీయంగా ఉందని ఊహించుకోడం జరుగుతుంది. అయితే పేద దేశాలలో ఆదాయ పంపిణీ సక్రమంగా వుండదు (**More skewed**) అందుచేత భారీ పరిశ్రమలలో ఉత్పత్తి ఖర్చు తగ్గే విషయాన్ని ముందుగా ఊహించే పరిస్థితి ఏర్పడుతుంది. ఇది ఎప్పుడూ కల్గుతుందంటే పరిశ్రమని భారీతరహాగా నడిపినపుడు జరుగుతుంది. ఈ పరిస్థితిలో బహిర్గత ఆదాలు లేని కారణంగా అభివృద్ధి ప్రాజెక్టులను ముందుగా అనుకున్నట్లుగా సహాయసహకారాలు

**(Pre Planned Coordination)** అందించుకోవలసిన అవసరం ఏర్పడుతుంది. అలా చేయడం వల్ల ప్రాజెక్టులలో ఉత్పాదకత పెరుగుతుంది. ఉదా॥ బహుళార్థ సాధక నీటి పారుదల ప్రాజెక్టులు, నీటి ద్వారా విద్యుత్ ఉత్పాదన, ఐరన్ & స్టీల్ పరిశ్రమ, మొదలైనవి. యిటువంటి ప్రాజెక్టులను జాయింటుగా అంటే ఏక కాలంలో ప్రారంభించవలసిన అవసరం వుంది. ఈ ప్రాజెక్టులు ఒకదాని మీద మరొకటి భౌతికంగా ఎంతో ఆధారపడి వుంటాయి.

ఆర్థిక వృద్ధి ప్రారంభదశలో మూలధనం యొక్క ప్రైవేటు ఉపాంత ఉత్పాదత **(Private Marginal Productivity of Capital)** మూలధనం యొక్క సాంఘిక ఉపాంత ఉత్పాదకత కన్నా **(Social M.P.of capital)** తక్కువ ఉంటుంది. అభివృద్ధి చెందిన దేశాలలో వేర్వేరు పరిశ్రమలలో తయారైన బహిర్గత ఆదాలువల్ల పరిశ్రమలు ఒకదానిలో యింకోటి సహాయ సహకారాలు అందించుకోవడం వల్ల మనగల్గుతాయి. అంతేకాకుండా, ప్రైవేటు మరియు సాంఘిక ఉత్పాదకతల మధ్య తేడాని తీసివేయబడుతుంది. అటువంటి పరిస్థితి అల్పాభివృద్ధి దేశాలలో ఉండదు. అంతేకాక, మూలధనం యొక్క నికర ఉత్పాదకత సాధ్యమైనంత గరిష్ట స్థాయికి చేరుకున్న కారణంగా ప్రైవేటు పెట్టుబడులు ప్రోత్సహించబడవు. అందుచేత, అల్పాభివృద్ధి దేశాలలో ఆర్థికవృద్ధిని సాధించాలంటే ప్రభుత్వమే డైరెక్టుగా పెట్టుబడి చేసిన బహిర్గత ఆదాలు బయల్వెడలి అభివృద్ధి సాధించబడుతుంది. ప్రభుత్వం సాంఘిక మూలధన సంచయం జరగడానికి పెట్టుబడి పెడుతుంది. తద్వారా ప్రైవేటు ఉద్యామదారుల మూలధనం యొక్క ఉపాంత ఉత్పాదకత పెరుగుతుంది. ఈ విధానం అల్పాభివృద్ధి దేశాన్ని వేగవంతమైన పారిశ్రామికీకరణ దిశగా నడిపించడానికి పూర్తిగా సరిపోదు. ఎందుకంటే పరిశ్రమలు ఒక దానిలో నొకటి అంతర సంబంధాలు గల్గివుంటాయి. కాబట్టి ఒక పరిశ్రమ ప్రణాళికను నిర్ణయించాలంటే యితర పరిశ్రమల ప్రణాళికలు ముందుగా తెలియాలి. అందుచేత, సమానమైన పారిశ్రామిక వృద్ధిని ప్రోత్సహించాలంటే, పరిశ్రమల దీర్ఘకాల వృద్ధి **(Perspective of growth)** చాలా ముందుగా తెలియాలి. ప్రైవేటు ఉద్యమదారులు ఆ ప్రణాళికకు తగ్గట్టుగా వారి పరిశ్రమ యొక్క ప్రణాళికను తయారుచేస్తారు. అంతేకాకుండా, అల్పాభివృద్ధి దేశాలలో సాపేక్షంగా వున్న అనుత్పాదక వినియోగాన్ని మరియు సాపేక్షంగా నిరుపయోగంగా వున్న వనరులను ఉత్పాదక రంగాలవైపు మళ్లించాలి. ఉత్పత్తి పద్ధతులను అధికంగా వున్న ఉత్పత్తి కారకాలను ఎక్కువగా వాడేటట్లు మరియు తక్కువగా వున్న కారకాలని తక్కువగా వాడే విధంగా సర్దుబాటు చేయవలసి వుంటుంది. ఉత్పత్తి కారకాల ఉత్పాదకతను నిరంతరం పెంచుకునే విధంగా ప్రయత్నించడం వల్ల తద్వారా ఆదా అయిన వనరులను మూలధన సంచయం జరిగే విధంగా వుపయోగించాలి. దీని ద్వారా అల్పాభివృద్ధి దేశం దీర్ఘకాల ప్రయోజనాన్ని **(Perspective gain)** పొందే అవకాశం ఉంది. అంటే సామాజిక ప్రయోజనం నెరవేరడానికి వనరుల రేషనార్ ద్వారా వ్యక్తిత్వ పెట్టుబడులను నియంత్రించవలసి వుంది: కాబట్టి ఉత్పత్తి పద్ధతులను సామాజిక కొలమానం పరంగా సర్దుబాటు చేయ్యాలేతప్ప ప్రైవేటు గరిష్ఠ, లాభాపేక్ష పరంగాగాదు. ఈ విషయాలన్ని మనసులో వుంచుకుని వేర్వేరు పరిశ్రమల్లో పెట్టుబడిని చేయాలి. **(Simultaneous Investment in a Synchronous & Successive Manner)**. పెట్టుబడి కూడా చాలా భారీగా మారుతుంది. ఒక అల్పాభివృద్ధి దేశంలో యింత పెద్ద మొత్తంలో పెట్టుబడులు రావు. ఎందుకంటే ఉత్పాదకత తక్కువ మరియు తద్వారా పొదుపు తక్కువ. అందుచేత, ఆర్థిక వ్యవస్థలో స్వేఛ్ఛాయుత మార్కెట్టు విధానాన్ని ప్రభుత్వ జోక్యం ద్వారా మూలధన సంచయం నిమిత్తం నియంత్రించవలసి వుంటుంది.

మూలధన సంచయం వేగవంతం చేయ్యాలంటే భౌతిక పరమైన ప్రణాళిక ఎంతైనా అవసరం. తర్వాత, ఈ ప్రణాళికను విత్తం పరంగా నియంత్రించవలసి వుంటుంది. ఈ విత్త విషయాల్లో మార్పు భౌతిక విషయాల్లో మార్పుని సూచిస్తుంది. మూలధన సంచయంలో ఆశించిన వృద్ధి సాధించాలంటే ప్రణాళికను విత్తవిషయక మరియు భౌతిక విషయక అవసరాల సమ్మిళితంగా వుంటుంది. ప్రణాళిక ఏం చెబుతుందంటే భవిష్యత్తులో వేగవంతమైన మూలధన సంచయం పరంగా అంచనా లెక్కలను **(Projections)**

తెలియజేస్తుంది. అనగా మూలధన సంచయం పరంగా లక్ష్య సాధన గురించి ప్రణాళిక తెలియజేస్తుంది. ఆశించిన ఆర్థిక వృద్ధి హెరడ్ (Herrod's Gw) యొక్క తప్పనిసరి వృద్ధి (Warranted Growth Rate, Gw)కి దగ్గరగా వుంటే ప్రణాళిక అవసరమే లేదు. మూలధన సంచయం అధిక రేటులో జరగాలంటే ఆర్థిక వ్యవస్థపై పట్టు (Command) ప్రభుత్వానికి వుండాలి. దీనికి ఉదా॥ సోవియట్ రష్యా యొక్క గోస్‌ప్లాన్ (GOSPLAN). ప్రభుత్వానికి యిటువంటి నియంత్రణ వుంటే ప్రణాళికాబద్ధ ఆర్థిక ప్రగతి సుసాధ్యం.

**14.2.1 మూలధన సంచయంలో దీర్ఘకాలిక అభివృద్ధి : – (Developmental Perspective in Capital Formation) :-**

అభివృద్ధి అనగా వాస్తవిక మరియు ఆశించిన లేక వుండవలసిన జీవన ప్రమాణ స్థాయిల మధ్య పోలిక. ఈ పోలిక దేశీయంగాను, విదేశీయంగాను, కాలంపరంగాను, సమకాలీనంగాను వుంటుంది. దీనికి 4 కొలమానాలున్నాయి. అవి :

(i) కాల పరమైన పోలిక :- తలసరి వినియోగంలో కాలానుగుణ పెరుగుదలగా చెప్పవచ్చు. ఈ పెరుగుదల స్థిరంగాను మరియు సంఘం ఆశించిన రీతిలో వుంటుంది. అంటే, "నిన్నటి కన్నా ఒక వ్యక్తి యొక్క ఆర్థిక స్థితి ఈ రోజున మెరుగ్గా ఉందనుకుంటే, ఆ మెరుగైన స్థితి రేపటి రోజున కూడా చెడిపోదు?" అని అనుకోవచ్చు.

(ii) సమకాలీన పోలిక అంతర వ్యక్తిత్వ పోలికగాను మరియు అంతర విభాగపు పోలికగాను వుంటుంది. (a) అంతరవ్యక్తిత్వ పోలిక (Inter Personal Comparison) :- ఇది కాలపరమైన మార్పు యొక్క నాణ్యతని సూచిస్తుంది. ఆర్థికవృద్ధి జరిగితే వినియోగంలో అసమానతలు తగ్గిపోతాయి. ఈ అసమానతలు ప్రాంతాల మధ్యన మరియు వర్గాల మధ్యన వుండేవన్నీ తొలగిపోతాయి. అంటే ఒకడు ఎంత మెరుగ్గా వుంటే యింకొకడు అంతే మెరుగ్గా ఉండడం, ఒకడు ఎంత చెడిపోతే యింకొకడు కూడా అంతే చెడిపోవడం వంటిది. (b) అంతర విభాగపు పోలిక (Inter Displinary Comparison) : దీంట్లో ఆర్థిక వృద్ధిని అనగా అందుబాటులో వున్న సాంకేతిక పరిజ్ఞానాన్ని మరియు విజ్ఞానాన్ని పూర్తిగా వినియోగించుకోవడం ద్వారా వచ్చే అభివృద్ధితో అనుసంధానం చేయడం. సైన్స్, సాంకేతిక పురోభివృద్ధికి, నైపుణ్యత, నవకల్పన మొదలైన వాటిని ఆకళింపు చేసుకునే శక్తిలో (ABSORPTION CAPACITY) వృద్ధిరేటు సైన్స్, సాంకేతిక, నైపుణ్యత, నవకల్పనల పెరుగుదల రేటు కన్నా తక్కువగా వుండకూడదు. అలాంటపుడు మాత్రమే ఆర్థికాభివృద్ధి జరుగుతుంది. అయితే మూలధనం కాలం గడుస్తున్న కొద్దీ పాతపడిపోయే (obsolenscence) ప్రమాదాన్ని గుర్తించవలసి వుంటుంది. ఆర్థికాభివృద్ధిని అంచనా వేసేటపుడు, ప్రస్తుత సాంకేతిక విజ్ఞానం పరంగాను మరియు విజ్ఞానం పరంగాను ఒక వ్యక్తి ఆర్థిక పరిస్థితి మెరుగ్గా వుండాలి.

(iii) అంతర్జాతీయ పోలిక :- ఈ పోలిక కూడా సమకాలీనంగానే వుంటుంది. అంతర్జాతీయంగా జీవన ప్రమాణ స్థాయిలో వినియోగం పరంగా అసమానతలు తొలగిపోవడాన్ని "ఆర్థికాభివృద్ధి" అంటారు. అభివృద్ధి చెందిన దేశాలను ఒక వర్గంగా తీసుకుంటే, ఒక వెనుకబడిన దేశం అభివృద్ధి చెందాలంటే ఆ దేశం యొక్క వృద్ధి రేటు అభివృద్ధి చెందిన దేశాల వృద్ధిరేటుతో పోలిస్తే ఎక్కువగా వుండాలి. అలాకాకపోతే జీవన ప్రమాణ స్థాయిలో అంతర్జాతీయ అసమానతలు పెరిగి పోతాయి. అంతర్జాతీయంగా చూస్తే, ఒక వ్యక్తి ఇతర వ్యక్తులతో పోలిస్తే ఇదివరకటి కన్నా చెడిపోకుండా వుండడాన్నే 'ఆర్థికాభివృద్ధి' అని అనవచ్చు.

జాతీయ ప్రణాళికా వ్యవస్థలో ఆర్థికాభివృద్ధి పై నాల్గింటి పరంగా అంచనా వేయవలసి వుంటుంది. దీంట్లో వనరుల లభ్యత (Resource endowment) ఆర్థిక వృద్ధి పైన విధింపబడే ఒక పరిమితి. ఆర్థికాభివృద్ధి వేగాన్ని పొందుతున్న స్థితిలో, పై నాల్గింటిలో ఏదో ఒకటి పనికివచ్చే మిగతావి పనికిరాకుండా పోయే అవకాశం కూడా లేకపోలేదు. ఉదా॥కి, ఆర్థికాభివృద్ధి ప్రారంభదశలలో అంతర్జాతీయ పోలిక, అంతరవిభాగపు పోలిక చేయడం కష్టం, అయితే ప్రణాళికా శకం గడుస్తున్న కొద్దీ ఈ

పోలిక సుసాధ్యం. మూలధన సంచయాన్ని వేగవంతం చేస్తున్నప్పుడు జీవన ప్రమాణ స్థాయిలో అంతర వ్యక్తిత్వ తేడాలు పెరిగే అవకాశం వుంది. అయితే ఆర్థికాభివృద్ధి ప్రారంభమై వేగాన్ని పుంజుకున్నప్పుడు ఈ వ్యత్యాసాలు తగ్గుతాయి. యిక్కడ ఆర్థికాభివృద్ధి కొలవడానికి కాలానుగుణ పోలికను జీవన ప్రమాణ స్థాయి పరంగా అంచనా వెయ్యవచ్చు. ముఖ్యంగా ప్రణాళిక ప్రారంభ దశలలో. అయితే ప్రణాళికలు గడుస్తున్న కొద్దీ మిగతా పోలికలను (పై నాల్గింటిలో) ప్రాధాన్యత యివ్వడం జరుగుతుంది.

ఆర్థికాభివృద్ధి మూలధన సంచయంతో దగ్గర సంబంధం కలిగి వుంటుంది. అంతే తప్ప ఆర్థికాభివృద్ధి మరియు మూలధన సంచయనం అనే రెండు పదాల అర్థం మాత్రం ఒకటేకాదు. రెండు వేరు వేరు. మూలధన సంచయనం వలన ఉత్పాదకతా సామర్థ్యం (**Productive Capacity**) పెరుగుతుంది. దీంతో ఉత్పత్తి అధికం చేసే శక్తి పెరుగుతుంది. దీనివలన పెరిగిన వినియోగంలో కొలవబడిన జీవన ప్రమాణ స్థాయి పెరుగుతుంది. దీనినే ఆర్థికాభివృద్ధి అని అనవచ్చు. అయితే ఉత్పత్తికి మరియు మూలధన స్టాకుకి మధ్యన కాలపరమైన తేడావుంది. ఈ తేడా పరిశ్రమ మంచి పరిశ్రమకి మారుతుంది. అంతే కాకుండా పరిశ్రమలో ఉపయోగించిన మూలధన తీవ్రతపై ఆధారపడి వుంటుంది. దీనినే పెట్టుబడికి, రాబడికి మధ్య వున్న తేడా అనుకోవచ్చు. దీనినే జెస్టేషన్ పీరియడ్ (**Gestation Period**) అని అంటారు. ఒక అల్పాభివృద్ధి దేశం అభివృద్ధిని సాధించాలంటే మూలధన సంచయం జరిగి కొంతకాలం వేచివుండాలి. కొంతకాలం తర్వాత మాత్రమే ప్రజల వినియోగం పెరిగి ఆర్థికాభివృద్ధి జరుగుతుంది. ఈ వేచివుండే కాలం పెరుగుతుంది, ఎప్పుడంటే మూలధన వస్తు పరిశ్రమల ఉత్పత్తిని మరల మూలధన పరిశ్రమలకి కేటాయిస్తే. ఉదా ॥ ఒక స్టీల్ కర్మాగారం యొక్క స్టీలు ఉత్పత్తి ముఖ్యంగా యింకో స్టీలు కర్మాగార నిర్మాణానికి ఉపయోగించి నట్లయిన. ఈ కొత్త స్టీలు కర్మాగారం ప్రజల వినియోగానికి పనికిరాదు గదా. అందుచేత ప్రజల వినియోగ ఆదాయానికి (**Consumable Income**) మరియు దాని వెనుకనున్న మూలధన స్టాక్ మధ్యన సంబంధం పెద్దగా వుండదు. దీర్ఘకాల మూలధన సంచయవిధానం తర్వాత వచ్చేదే వినియోగ ఆదాయ పెరుగుదల. అందుచేత ఆర్థికాభివృద్ధిని వేగంగా సాధించాలి అని అనుకుంటే దానికి కావలసింది మూలధన సంచయం. మూలధన సంచయం జరిగేకాలంలో వినియోగ ఆదాయం తక్కువగా వుంటుంది కావున ఆర్థికవ్యవస్థపైకి బలహీనంగా కనబడుతుంది. అయితే జీవన ప్రమాణస్థాయి దీంతో తక్కువగా వున్ననూ నిజంగా అట్లా వున్నట్లు కాదు గదా! ఎందుకంటే మూలధన సంచయం జరుగుతోంది కాబట్టి. ఈ పరిస్థితి తాత్కాలికంగా సాంఘిక-ఆర్థిక బలహీనతలకు తాత్కాలికంగా దారి తీయవచ్చు. ముఖ్యంగా కాలంసంబంధమైన తేడా అధికంగా వున్నప్పుడు. అయితే జాతీయవాదంలో దీనిని అధిగమించవచ్చు. దానికి ఉదాహరణ సోవియట్ రష్యా. రెండవ ప్రపంచయుద్ధ కాలంలో రష్యా యిటువంటి బలహీనతలను అత్యంత శక్తివంతంగా ఎదుర్కొంది. ఒక అల్పాభివృద్ధి దేశంలో సమిష్టి వినియోగాన్ని స్థిరంగా వుంచి అదనపు ఉత్పాదకతా సామర్థ్యాన్ని మూలధన సంచయం నిమిత్తం నిరంతరం ఉపయోగించినట్లయిన, సాంఘిక, ఆర్థికాభివృద్ధి నెమ్మదిగా పెరగనారంభిస్తుంది. అయితే మూలధన సంచయం వేగంగా పెరిగి భవిష్యత్తులో ఆర్థికాభివృద్ధి పెరగడానికి దోహదపడుతుంది. వేగంగా పారిశ్రామికీకరణ జరుగుతున్న పరిస్థితులలో 'వాస్తవ' మరియు 'నిజ' ( **potential** ) తలసరి వినియోగస్థాయిల్లో చెప్పుకోదగ్గ తేడా (**Lag**) అభివృద్ధి చెందుతుంది. శ్రేయస్సుపరంగా చూస్తే, ఈ తేడా పారిశ్రామికీకరణలో ఆర్థిక అసమానతలు మరియు పెరుగుతున్న ఆదాయపరంగా పంపిణీలో అసమానతలు పెరిగే కొద్ది పెరిగే అవకాశం వుంది. అందుచేత, ఆర్థికాభివృద్ధి మూలధన సంచయంతో పోలిస్తే వెనుకపడి వుంటుంది. అంటే నాణ్యత పరంగాను మరియు పరిమాణం పరంగాను కూడా ఆర్థికాభివృద్ధి వెనుకపడి వుంటుంది. ఎందుకంటే, అసమానతలు పెరుగుతూ వుండడం మరియు పెరుగుతున్న ఉత్పత్తిని పునఃపెట్టుబడి పెట్టటం చేత ముఖ్యంగా గడుస్తున్న ప్రణాళికలో ఆర్థికాభివృద్ధిని వేగవంతం చేయడానికై మొదలైన కారణాలవల్ల ఆర్థికాభివృద్ధి మూలధన సంచయం కన్నా వెనుకబడి వుంటుంది.

సాధారణంగా, అభిలాషణీయ మూలధన సంచయం (**Optimum rate Of Capital Accumulation**) రేటు ఆర్థికాభివృద్ధి

స్థాయిపై ఆధారపడి వుంటుంది. ఈ రెండింటి మధ్య తేడా (lag) పెరిగితే, బహిర్గత అదాలు పూర్తిగా ఏర్పడవు. దీంతో ఉపాంత పెట్టుబడి సామర్థ్యం ఆర్థిక వ్యవస్థ మొత్తం మీద పడిపోతుంది. పెట్టుబడి సంబంధిత లాభాని దేశం పూర్తిగా జీర్ణించుకోలేదు (Absorptive Capacity). అందుచేత, అత్యధిక అభిలాషణీయ పెట్టుబడి రేటుని సాధించాలంటే, ఆర్థికవ్యవస్థ యొక్క పెట్టుబడి లాభాన్ని పూర్తిగా జీర్ణించుకునేలాగున తలసరి వినియోగాన్ని పెంచాలి. మూలధన నిర్మాణిత అభివృద్ధి చెందుతున్న కొద్దీ, వినియోగంలో కూడా పెరుగుదల ఉండకపోదు. ఈ పెరుగుదల అవసరం కూడా. అంటే మూలధన స్టాకు ద్వారా ఉత్పాదకత పెరిగినప్పటికి అదంతా తిరిగి మూలధన స్టాకు పెరగడానికి ఉపయోగించబడక వినియోగంవైపుకి లీకు అవుతుంది. ఈ లీకేజి మూలధన సంచయం జరిగేకొద్ది పెరుగుతుంది. అలానే వినియోగపు ఆదాయం (Consumable Incence) పెరుగుతుంది. ఉదాహరణకి ఒక స్టీల్ కర్మాగారం మూలంగా యింకొక స్టీల్ కర్మాగారం స్థాపించబడితే, అదే సమయంలో బొగ్గు, విద్యుచ్ఛక్తి, రవాణా మరియు ఇతర సంబంధిత ఉత్పత్తి జరుగుతుంది. దీంతో ఎన్నో వేర్వేరు వస్తువులు తయారై వినియోగానికి ఉపయోగపడతాయి. ఈ వినియోగవస్తువులు స్టీల్ కర్మాగారానికి ఉపకరించవు. అందుచేత, మూలధన స్టాకు ద్వారా అదనపు ఉత్పాదక సామర్థ్యం తయారై అదంతా మరల మూలధన స్టాకు తయారవడానికి ఉపకరించబడదు. యిలా ఎందుకు జరుగుతుందంటే, అనేక రకాల వస్తూత్పత్తి జరిగినపుడు (production of heterogencing output) అదంతా ముడి సరుకుగా ఇతర పరిశ్రమలకి ఉపకరించవు. ఎందుకంటే ప్రతి పరిశ్రమకి ఒక ప్రత్యేకమైన ముడిసరుకు (input) అవసరం అవుతుంది. దీనివల్ల లీకేజి అనేది ఏర్పడి వినియోగ వస్తువులుగా ఉపయోగపడతాయి. దీంతో మూలధన సంశయం యొక్క పెరుగుదల రేటు మందగిస్తుంది. అయితే ఆర్థికాభివృద్ధి రేటు పెరుగుతుంది.

వస్తు సంబంధ మూలధన సంచయం సమర్థవంతంగా పెంచాలంటే మానవ మూలధన సంచయం (Human capital formation) ఎంతైనా అవసరం. అసలు మూలధనం అంటే వస్తుపరమైన మూలధనం (Capital stock) మరియు మానవ సంబంధ మూలధనం (Human capital). అందుచేత, భౌతిక మూలధనం మరియు మానవ మూలధనం కలిపితే మూలధనం అవుతుంది. కాబట్టి, మానవ మూలధనం అంటే కార్మికుల చదువు, శిక్షణ, మరియు నైపుణ్యతపై ఆధారపడి వుండేదే మూలధనం. దీనికితోడు కార్మికులకు గృహవసతి, శానిటేషన్, ఆరోగ్యం, మంచి చుట్టుప్రక్కల వాతావరణం, వినోదకాలక్షేపాలు, సాంఘిక భద్రత మొదలైనవి శ్రామిక ఉత్పాదకతని పెంచుతాయి. తద్వారా ఆర్థిక వ్యవస్థ యొక్క సమిష్టి ఉత్పాదకత పెరుగుతుంది. మూలధనం మరియు శ్రామిక శక్తి కొంతవరకు ఒకదానిలో మరొకటి పూరకాలుగా పనిచేసి ఆర్థికాభివృద్ధిని వేగవంతం చేస్తాయి.

ఆర్థికాభివృద్ధి వేగవంతం చేయడానికి మూలధన సంచయం అధిక రేటులో పెరగాలి. వేగవంతమైన పెట్టుబడిని అనేక పరిశ్రమలలోనూ మరియు రంగాలలోను పెట్టుబడి పెట్టటం ద్వారా అల్పాభివృద్ధి దేశంలో పారిశ్రామికీకరణ జరగగలదు. ప్రారంభ దశలలో ప్రణాళికా బద్ధమైన పారిశ్రామికీకరణ నిమిత్తం మూలధన సంచయం వేగంగా జరగడానికై అదనపు ఉత్పత్తినంతా పునః పెట్టుబడి (Reinvestment of incremental output) పెట్టవలసివుంటుంది. అయితే తర్వాతి దశలలో వినియోగాన్ని పెంచవలసి వుంటుంది. ఎందుకంటే ఆర్థిక వ్యవస్థలో డిమాండు కొరత కారణంగా తిరోగమన ప్రభావాన్ని అరికట్టవలసి వుంటుంది. ఆర్థిక వ్యవస్థ టేకాఫ్ దశని సమర్థవంతంగా చేరుకోడానికై మూలధన సంచయం మరియు నిజ (potential) ఆర్థికాభివృద్ధి మధ్యనున్న తేడా (lag)ని, తలసరి వినియోగంలో పెరుగుదలని కనిష్ఠం చేయడం ద్వారాను మరియు పెట్టుబడిరేటుని గరిష్ఠం చేయడం ద్వారాను, పెంచవలసి వుంది. అందుచేత, ఆర్థికాభివృద్ధిని వేగవంతం చేయడంలో ప్రముఖ పాత్ర వహించేది సాంఘిక, ఆర్థిక సంబంధాలు. ప్రణాళికాబద్ధమైన వేగవంతమైన ఆర్థికాభివృద్ధిని కాలానుగుణంగా సర్దుబాటు చేసి మూలధన సంచయం మరియు నిజ ఆర్థికాభివృద్ధికి మధ్యనున్న తేడాని మార్పుచేయవలసివుంది. సాంఘిక, ఆర్థిక పరిస్థితులను బట్టి మరియు సామాజిక

ఆశయం అయిన దీర్ఘకాలిక ప్రణాళిక బట్టి, మూలధన సంచయం అధిక రేటులో పెరగడం ద్వారా ఒక అల్పాభివృద్ధి దేశం టేకాఫ్ **(Take off)** దశని చేరుకుంటుంది. దీంతోపాటుగా, అటుతర్వాత, వినియోగ ప్రమాణస్థాయిలో కొంత పెరుగుదల తప్పనిసరి. అలా జరిగితే, ఆర్థిక వ్యవస్థ "తనంటతానుగా పెరుగుదల" సాధించే ఆర్థికాభివృద్ధి దశకి సూనాయాసంగా చేరుకుంటుంది. **(This is what is known as Self-sustained Growth Rate of the Economy)**. అందుచేత చివరగా చెప్పేదేమిటంటే, "దీర్ఘకాలిక ప్రణాళిక" **(perspective planning)** అనేది పెట్టుబడియొక్క అభిలాషణీయత **(Desirability)** ని నిర్ణయించే సాధనంగా వుండాలి.

### 14.2.2 ప్రణాళికా కాలం :- (Period of Plan) :

కాలాన్ని దృష్టిలో వుంచుకుంటే, ప్రణాళికను మూడు రకాలుగా విభజించవచ్చు. అవి (i) స్వల్పకాలిక ప్రణాళిక, (ii) మధ్యకాలిక ప్రణాళిక, మరియు (iii) దీర్ఘకాలిక ప్రణాళిక. దీంట్లో మూడవ ప్రణాళికనే 'పెర్స్‌పెక్టివ్ ప్లాన్' అని పిలుస్తారు. స్వల్పకాలిక ప్రణాళిక అంటే సాంవత్సరిక ప్రణాళిక లేదా రెండు సం॥ల ప్రణాళిక అని అర్థం. సాంవత్సరిక ప్రణాళికలను భారత ప్రణాళికలలో 1966-67, 1967-68, 1968-69 సం॥లలో ప్రవేశపెట్టడం జరిగింది. తర్వాత అనేకసార్లు ప్రభుత్వాలు కేంద్రంలో మారినపుడు ఈ సాంవత్సరిక ప్రణాళికలను ప్రవేశపెట్టడం జరుగుతూ వుండేది. మధ్యకాలిక ప్రణాళిక అంటే 3 సం॥ల నుండి 7 సం॥లకు ఉన్న ప్రణాళిక. ముఖ్యంగా మధ్యకాలిక ప్రణాళిక అంటే 5 సం॥ల పంచవర్ష ప్రణాళికలను మధ్య కాలిక ప్రణాళికలుగా పిలవడం జరుగుతుంది. భారతదేశంలో అమలు అవుతున్న పంచవర్ష ప్రణాళికలను, రష్యాలో ఒకప్పటి పంచవర్ష ప్రణాళికలను తర్వాతికాలంలో ప్రవేశపెట్టిన 7 సం॥ల ప్రణాళికలు కూడా మధ్యకాలిక ప్రణాళికల క్రిందకే వస్తాయి. ఇక దీర్ఘకాలిక ప్రణాళిక అంటే 10 సం॥ల నుండి 20 సం॥ల వరకు వుండే ప్రణాళికను "పెర్స్‌పెక్టివ్" ప్రణాళిక అని అంటారు. ఈ ప్రణాళికను కూడా భారత్, రష్యాలలో ప్రవేశపెట్టబడ్డాయి. దీంట్లో ప్రభుత్వం ఆర్థికాభివృద్ధి పరంగా ఒక దీర్ఘకాల ఆలోచనని ప్రకటిస్తుంది. ప్రణాళికా కాలంలో ప్రణాళికా పరంగా ఒక దురాలోచనని ఆచరణలో పెడ్తారు. 5 సం॥ల ప్రణాళిక తయారు చేసినపుడు కూడా ఈ దీర్ఘ ప్రణాళికను దృష్టిలో వుంచుకుని అంచనాలు తయారుచేస్తారు. స్వల్పకాలిక ప్రణాళికను అత్యవసర సమయాల్లో అనగా యుద్ధాలు, ప్రకృతి వైపరీత్యాలు మొదలైనవి ఏర్పడినప్పుడు యిటువంటి ప్రణాళికలను తయారుచేస్తారు. ఈ సాంవత్సరిక ప్రణాళిక ఇతర రకాల ప్రణాళికలకు ప్రత్యామ్నాయంగా ఉపయోగపడదు. ఇది ఒక నియంత్రణ ప్రణాళిక **(Controlling Plan)**. అంటే ఒక్కసారి పార్లమెంట్‌లో పాస్ అయితే మూలధన సాంవత్సరిక బడ్జెట్ రూపంలో మంత్రులకు ద్రవ్యాన్ని ఖర్చుచేయడానికి అధికారం యివ్వబడుతుంది. అలాకాక 5 సం॥ల లేక 10 సం॥ల ప్రణాళిక ద్వారా యిటువంటి అధికారం మంత్రులకు రాదు. యిటువంటి ప్రణాళిక అధికారిక పత్రం కాదు. అయితే ఈ పత్రం అంటే 5 లేక 10 సంవత్సరాల ప్రణాళికా పత్రం ప్రభుత్వం యొక్క ఆలోచనలు తెలియజేసే ప్రకటన మాత్రమే. సాంవత్సరిక ప్రణాళికను "నియంత్రణ ప్రణాళిక" అని యింకొక కారణం ద్వారా చెప్పవచ్చు. అది ఏమిటంటే, సంవత్సరం తర్వాత సంవత్సరం ఈ సాంవత్సరిక ప్రణాళిక వనరులను మరియు సాధించదగ్గ లక్ష్యాలను సంబంధం వుండేలాగున చూస్తుంది. ఈ సాంవత్సరిక ప్రణాళిక దిశ మధ్యకాల మరియు దీర్ఘకాల ప్రణాళికల ద్వారా నిర్ణయించబడుతుంది. అయితే సాంవత్సరిక ప్రణాళిక, ప్రణాళికను అమలుచేయడానికి ఉపకరించే పత్రం **(Operative Document)**.

మొదటి అభివృద్ధి ప్రణాళిక అంటే 10 సం॥ల ప్రణాళిక. దీనికి మూడు కారణాలు ఉన్నాయి. **(W.A.Lewis, Development Planning p. 147 - 150)**. మొదటగా, అభివృద్ధి ప్రణాళిక తయారుచేయడానికి ముందుగా దీర్ఘకాల అవసరాలు **(Long Term Perspectives)** ను అంచనా వేయవలసివుంటుంది: "ఉదా॥ రోడ్ల అభివృద్ధి సంబంధించిన ప్రణాళికలో

ఒక భాగాన్ని తయారుచేసేటపుడు 10 సం॥లు భవిష్యత్‌లోకి ముందుగా దురాలోచన చేయవలసి వుంటుంది. అలాగే స్కూలు అధికారులు 10 సం॥ల కాలం ముందుకి చూడడం ద్వారా కావలసిన ఉపాధ్యాయులను తయారుచేయవచ్చు. అంతే తప్ప రాత్రికి రాత్రి ఉపాధ్యాయులను తయారు చేయలేము గదా! ప్రణాళికల నుండి ముఖ్యమైన లాభమేమిటంటే విధాన నిర్ణేతలను ఆగి ఆలోచించేటట్లుగాను, దీర్ఘకాల అభివృద్ధి లక్ష్యాలను తయారుచేసేలాగున, మరియు దీర్ఘకాల ఆలోచనలను మరియు అవసరాలను వెనువెంటనే కార్యరూపం దాల్చేలాగున వత్తిడి తెస్తుంది. రెండవది ఒక వ్యక్తిత్వ పరిశ్రమలో విధాన నిర్ణయంలో ఏది నిజమో ఆర్థిక వ్యవస్థ మొత్తం మీద అదే నిజం. ఒక అభివృద్ధి ప్రణాళిక యొక్క ముఖ్య లక్ష్యం స్వావలంబన ఆర్థికవృద్ధి (**Self-sustaining Growth**). అంటే నైపుణ్యం కల్గిన మానవ శక్తి సమూహాన్ని తయారుచేయడం, జాతీయాదాయంలో దేశీయ పొదుపు యొక్క శాతాన్ని పెంచడం, సహజవనరులు మరియు వాటియొక్క సమర్థవంతమైన ఉపయోగం పట్ల అవగాహన్ని పెంచడం, మరియు ఉద్యమత్వాన్ని మరియు పెట్టుబడిని ప్రోత్సహించే వ్యవస్థాగత సంస్థలను తయారుచేయడం వంటివి ఆర్థికాభివృద్ధికి సూచికలు. ఇదంతా ఎంతో కాలాన్ని తీసుకుంటుంది. అభివృద్ధి ప్రణాళిక ఒక దీర్ఘకాల విషయం. మూడవది దీర్ఘకాల ప్రణాళిక ద్వారా ఏర్పడే ఉపయోగం పూర్తిగా రాజకీయానికి సంబంధించినది. ఎప్పుడైతే అభివృద్ధి ప్రణాళికలో భాగంగా ప్రాజెక్టులు చేపట్టబడ్డాయో, ప్రతిప్రాంతం మరియు ప్రతివర్గము ఆ ప్రాజెక్టులపై గోల మొదలు పెడతాయి. దీంతో అందుబాటులో ఉన్న వనరులతో పోలిస్తే ప్రజాసౌకర్యాలకి డిమాండ్ విపరీతంగా పెరిగిపోతుంది. ప్రజల మద్దతు చెడిపోకుండా వుండే విధంగా ప్రజల యొక్క న్యాయబద్ధ కోర్కెల పట్ల ప్రభుత్వం సానుకూలంగా స్పందించేటట్లు తన యొక్క ఆతృతని ప్రకటిస్తుంది. అయితే ప్రతీదాన్ని ప్రణాళికలో పొందుపరచదు. ఈ కోర్కెలలో అధికభాగం 5 సం॥ల ప్రణాళికతో పోలిస్తే 10 సం॥ల ప్రణాళికలో ప్రవేశపెట్టటం జరుగుతుంది. ఎందుకంటే, మొదటి 5 సం॥లలో పోలిస్తే రెండవ 5 సం॥ల వనరులు తప్పనిసరిగా ఎక్కువ వుంటాయి. ఈ విధంగా చేయడం ద్వారా, రెండింతలు సంతోషాన్ని ప్రజలకందిస్తుంది. ఉదా॥కి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం సాగునీటి మరియు తాగునీటి ప్రాజెక్టులను రాగల 5 సం॥ల కాలంలో పూర్తి చేయడానికి కంకణం కట్టుకుంది. అయితే ఈ ప్రాజెక్టులన్ని పూర్తి అయ్యేనాటికి 10 సం॥ల పైనే పడుతుంది అని వేరే చెప్పనక్కరలేదు. యిటువంటి రాజకీయ అవసరాల ప్రాముఖ్యతను తక్కువగా అంచనా వేయడానికి వీలులేదు. ఎందుకంటే ప్రభుత్వం ప్రజల అవసరాలని గుర్తించింది అని ప్రజలకు తెలిస్తే, ప్రజలు అభివృద్ధి నిమిత్తం అధిక మొత్తంలో పన్నులు కట్టడానికి కూడా సిద్ధపడతారు అని ఆర్థర్ లెవీస్ వక్కాణించాడు. అంటే ప్రణాళికలో ప్రజల యొక్క మనోభావాలు ప్రతిబింబించినపుడు యిటువంటి పరిస్థితి వుంటుంది. ప్రణాళికలో ప్రజలు యిష్టపడిన ప్రాజెక్టులు స్థానాన్ని పొందలేకపోతే ప్రజలు ముందుకురారు. ఈ వాదనలన్ని 10 సం॥ల ప్రణాళికకు అనుకూలంగా చేసినప్పటికి, అంతకన్నా ఎక్కువ అనుకూలంగా 15 సం॥ అంతకన్నా ఎక్కువగా 20 సం॥ల ప్రణాళికలకి ఉపకరిస్తుంది. యిటువంటి దీర్ఘకాల ప్రణాళికలను "దూరాలోచన అవసర ప్రణాళిక" (**Perspective Plan**). ఈ ప్రణాళికలను కొన్ని రంగాలకు (**Sectors**) గాని లేక దేశం మొత్తాన్ని కాని దృష్టిలో వుంచుకుని తయారుచెయ్యడం జరుగుతుంది. అయితే <u>యిటువంటి ప్రణాళికలను ముద్రించడం జరగదు</u>. ఈ ప్రణాళికలు ప్రణాళికా నిర్మాతలకు ఆలంబనగా ఉపయోగపడతాయి. ఎలాగంటే ఆర్థిక వ్యవస్థ వృద్ధిని సాధిస్తున్నప్పుడు తలెత్తే సమస్యలను గురించి తెలియజేస్తుంది. ఈ ప్రణాళికలను ఎందుకు ముద్రించడం జరగదు అంటే రాగల 15 లేక 20 సం॥ల కాలంలో చేపట్టబోయే కార్యక్రమాల పరంగా ఈ ప్రణాళిక ఊహాజనిత పత్రం (**It is largely a guess work**). అందులో ఇమిడియున్న విషయాలు వెనువెంటనే తీసుకోదగ్గ నిర్ణయాల విషయంగా ఈ దీర్ఘకాల ప్రణాళిక అసందర్భమైనది. ముద్రణకి ఆమోదయోగ్యమైనది సాంవత్సరిక ప్రణాళిక. దీనికి 20 సం॥ల ప్రణాళికతో పోలిస్తే చాలా సంకుచితమైన ఆలోచన అవసరం, అయితే 10 సం॥ల ప్రణాళిక 5 సం॥ల ప్రణాళికలో వున్న లోటుపాట్లను అధిగమించగలదు. పంచవర్ష ప్రణాళికలో ముఖ్యమైన ఎన్నో విషయాలను అంటే లక్ష్యాలను అతి తక్కువ కాలంలో సాధించే ప్రయత్నం జరుగుతుంది. (**one of the chief bottleneck of a 5 year plan is its OVER CROWDING**). 10

సం॥ల ప్రణాళికను ఎందుకు ప్రచురించరంటే ఆ ప్రణాళిక అతి తక్కువ వ్యవధిలోనే కాలాతీతం (**Out of date** ) అవుతుంది. ఎందుకంటే అది ప్రభుత్వం యొక్క ఆలోచనలే ప్రతిబింబిస్తుంది తప్ప కార్యరూపం దాల్చచ్చు లేదా దాల్చకపోవచ్చు. ఒక పంచవర్ష ప్రణాళిక యొక్క రెండవ సం॥ చివరలో కొత్త పంచవర్ష ప్రణాళికకు సంబంధించిన పని ప్రారంభం అవుతుంది. ఈ క్రొత్త ప్రణాళిక గడిచిన ప్రణాళికయొక్క 4 సం॥ చివర అమలులోకి వస్తుంది. దీంతో 10 సం॥ల ప్రణాళికను పంచవర్ష ప్రణాళికలు అధిగమిస్తాయి (అంటే **5+5=10 years**) అందుచేత 5 సం॥ల ప్రణాళిక ఒక మంచి ప్రణాళికా కాలం. అయితే, 3, 4, 6 లేక 7 సంఖ్యలకు కూడా బహుళ ప్రాముఖ్యతను పొందిన సంఖ్యలే. రష్యాలో 1951 తర్వాత 7 సం॥ల "సప్తవర్ష ప్రణాళికలు" ప్రారంభించబడ్డాయి. మొత్తంమీద అభివృద్ధి ప్రణాళిక 10 సం॥లు వుండాలి. స్వల్పకాలిక ప్రణాళికలు ఈ దీర్ఘ ప్రణాళికను అధికమించాయి.

### 14.3 <u>సోవియట్ యూనియన్ యొక్క దీర్ఘకాలిక ప్రణాళిక</u> :

సోవియట్ యూనియన్‌లో ప్రణాళిక అంటే ఎన్నో అర్థాలు ఇవ్వబడతాయి. సోవియట్ ప్రణాళిక ఎన్నో రకాల ఆర్థిక ప్రక్రియలను సూచిస్తుంది. యివి ఎన్నోరకాల సమస్యలను సృష్టిస్తాయి. మధ్యకాలిక ప్రణాళిక (5 సం॥లది) మరియు దీర్ఘకాలిక ప్రణాళిక (**Perspective plan**) అంటే 15 సం॥లు అంతకన్నా ఎక్కువ కాలవ్యవధి గల్గిన ప్రణాళికలు సాంవత్సరిక ప్రణాళికతో పోలిస్తే కాల వ్యవధే కాకుండా ఈ రెండు రకాల ప్రణాళికలు ఎన్నో లక్ష్యాలతో కూడుకున్నట్టి మొత్తాలు (**Aggregate**) అందుచేత, ఈ రెండు ప్రణాళికలు అమలు జరపవీలులేనివి. కొంతమేర అమలు జరపవీలుకల్గినవి. (**Alec Nov: The Soviet Economic System, 1977, p.31**). ఈ ప్రణాళికలు అంటే 5 సం॥ల మరియు 15 సం॥లు అంతకన్న ఎక్కువ ప్రణాళికలు ముఖ్యంగా అభివృద్ధి ప్రణాళికలు. ఈ ప్రణాళికలు అదనపు మూలధనం తయారుచేయడానికి, భవిష్యత్ వస్తు సేవల అవసరాలు చూడటానికి ఉపయోగించపడతాయి. వీటిని అమలు అయ్యేటట్లు చూసే ప్రణాళిక పెట్టుబడి ప్రణాళిక. యిక్కడ ప్రణాళిక లక్ష్యం భవిష్యత్‌లో ఎన్నో రకాల వస్తు సేవలు తయారు చెయ్యడానికి సరిపడే సామర్థ్యాని కలుగజేయడం. ఈ రకంగా చేయడంలో కమ్యూనిస్ట్ పార్టీ మరియు ప్రభుత్వం యొక్క లక్ష్యాలు ప్రణాళికారూపంలో ఒక భవిష్యత్ కాలానికి కార్యరూపం దాల్చుతుంది. ఉదా॥కి ప్రధానంగా స్టీలుని ఉపయోగించేవారి డిమాండును అంచనా వేయడం ద్వారా స్టీలు పరంగా ఒక దీర్ఘకాల అభివృద్ధి ప్రణాళిక తయారు చేయబడుతుంది. అయితే ఈ ప్రణాళికలో ఎటువంటి యంత్రాలు భవష్యత్‌లో తయారుచేయాలి అన్నది మాత్రం నిర్ణయించదు. సామాజిక మరియు ఆర్థిక విధానాల పరంగా ఏర్పాటు చేసుకున్న లక్ష్యాల ఆధారంగా వస్తూత్పత్తి అవసరాలను ప్రణాళిక కర్తలు నిర్ణయించడం జరుగుతుంది. ఈ విధానంలో లక్ష్యాలను ఎంతవరకు సాధించగగలమో అన్న దాని మీద ఆధారపడి మరల పునః పరిశీలన చేయడం జరుగుతుంది. ఒకవేళ నాయకుల విధానాలను కార్యరూపంలోకి తీసుకురావడం కష్టం అయితే దానిని నాయకులచేత ఒప్పించి దేశ అవసరాలకనుగుణంగా సర్దుబాట్లుచేసి ప్రణాళికను తయారు చెయ్యవలసి వుంటుంది. అయితే ప్రణాళికలో ఎన్నో వస్తువులు కలసిన మొత్తం పరంగా ప్రణాళిక తయారు చేస్తారు. ఉదా॥ ఎన్నో యంత్రాలు కలిసిన మొత్తం (**Aggregate figure**) అంటే వ్యవసాయ యంత్రాలు అనే ప్రణాళికలు, ఎన్నో వందల వేల యంత్రాలుంటాయి. అయితే ప్రణాళిక మాత్రం యంత్రాల సమిష్టి విషయం పరంగా దీర్ఘకాల ప్రణాళిక తయారు చేస్తారు. సాంవత్సరిక ప్రణాళికలో మాత్రం ఏ యంత్రం తయారు చేయాలన్నది నిర్ణయిస్తారు. సోవియట్ యూనియన్ యొక్క 1971-75 ప్రణాళికలో 300 రకాల వస్తువర్గాలను చేర్చి ఒక సమిష్టి ప్రణాళికను తయారుచేయడం జరిగింది.

5 సం॥ల మరియు 15 సం॥ల ప్రణాళిక ఎందుకు అమలు జరుప వీలులేని ప్రణాళిక అని అంటున్నామంటే, ఈ ప్రణాళికలలో ఒక పరిశ్రమ నిర్వాహకుని పరంగా ఏ విధమైన ఆజ్ఞలు ఉండవు. అంటే ఏ విధమైల లక్ష్యాలు నిర్ణయించబడవు. అయితే 5 సం॥ల మధ్యకాలిక ప్రణాళిక మాత్రం నిర్మాణరంగ సంస్థల కొంత క్రియాశీలక కార్యక్రమాన్ని సూచించడం జరుగుతుంది. ఈ

ప్రణాళికను అమలు జరిపేవిధంగా చేయాలంటే ప్రణాళికలు వుండే సమిష్టి మొత్తం విషయాన్ని చిన్న చిన్న మొత్తాలుగా విభజించవలసి (**disaggregation**) వుంటుంది. ఏ పంచవర్ష ప్రణాళిక అయిన గడిచిన కాలంలో తీసుకున్న నిర్ణయాలు ఆధారంగా ప్రభావితం కాబడుతుంది. గడిచిన ప్రణాళికా కాలంలో చేపట్టిన పెట్టుబడి ప్రాజెక్టులను రాబోయే ప్రణాళికా కాలంలో వనరులను సమీకరించి పూర్తి చేయవలసి వుంటుంది. 5 సం॥ల ప్రణాళిక అమలు జరపవీలులేనిదని అంటే అర్థం, దీర్ఘకాల ప్రణాళికలను తయారుచెయ్యరాదని కాదు. ఈ దీర్ఘకాల ప్రణాళికను 5 సం॥లు గడిచిన తర్వాద యింకొక 5 సం॥లలో ఆ ప్రణాళికను చేపట్టటం జరుగుతుంది. అయితే వీటిలో తర్వాతి కాలాల్లో అనేక మార్పులు మరియు చేర్పులు చేయడం జరుగుతుంది. యిక్కడ సాంవత్సరిక ప్రణాళిక యొక్క ఆజ్ఞలను మాత్రమే పరిశ్రమ నిర్వాహకులు అమలుజరుపవలసి వుంటుంది. సోవియట్ యూనియన్‌లో పంచవర్ష ప్రణాళికలను ప్రణాళిక యొక్క మొదటి సం॥ దాటిన తర్వాత కాని ఆమోద ముద్ర పడడం జరగలేదు. ఉదా॥ 1966-70 ప్రణాళికను 1967 చివరకుగాని ఆమోదించడం జరుగలేదు. యిది సోవియట్ యూనియన్‌లో వున్న పరిస్థితి.

స్వల్పకాలిక ప్రణాళికలు, ప్రత్యకమైన ఆజ్ఞలు పరిశ్రమ స్థాయికి జారి చేయబడతాయి. ఈ ప్రణాళికలు ఎక్కువగా విభజన చేయడం జరగుతుంది. ఈ ప్రణాళికలో వ్యవసాయ పనిముట్లు అని కాకుండా ప్రత్యేకంగా తయారు చెయ్యవలసిన పనిముట్లను గురించి వివరణ వుంటుంది. దీనిని బట్టి వస్తూత్పత్తి ఎన్నో వందల కొద్ది లేక వేల కొద్ది వస్తువులుగా విభజించబడతాయి. ఈ వేల సంఖ్యగల వస్తువులను వేల సంఖ్యలో పరిశ్రమలు తయారు చెయ్యవలసి వుంటుంది. ప్రతి పరిశ్రమకి ఏ వస్తువు తయారు చేయ్యాలో పై స్థాయిలో నిర్ణయించబడుతుంది. అంతేకాకుండా ఒక పరిశ్రమ యొక్క ఉత్పత్తి యింకొక పరిశ్రమలో ముడిసరుకుగా ఉపయోగపడుతుంది. ఒక పరిశ్రమకి కావలసినది వేరొక పరిశ్రమనుండి వస్తుంది. ఈ పరిశ్రమల ప్రణాళికలో ఇతర పరిశ్రమలకి కావలసిన అవసరాల గురించిన అంచనా వుంటుంది. సోవియట్ పారిశ్రామిక సంస్థలు ఎక్కువగా ఇతర సోవియట్ పారిశ్రామిక సంస్థలకు అవసరమైన వస్తువులను తయారుచేస్తాయి. సోవియట్ పారిశ్రామిక ఉత్పత్తిలో 70 శాతం మూలధన వస్తువులే వుంటాయి.

రాష్ట్రీయ ప్రణాళికా సంఘం "గోస్‌ప్లాన్" (**GOSPLAN**) ని చూస్తుంది. ఈ సంఘం వివిధ విభాగాధిపతులతో చర్చించి పంచవర్ష ప్రణాళికను తయారుచేస్తుంది. రాజకీయ నాయకుల ద్వారా నిర్ణయించబడిన మార్గదర్శక సూత్రాలాధారంగా ప్రణాళికా రచన సాగుతుంది. పొలిట్ బ్యూరో యొక్క సూచనలు మరియు మార్గదర్శక సూత్రాలు దీర్ఘకాలిక ప్రణాళిక తయారుచేయడంలో మరింత ప్రముఖ పాత్రని నిర్వర్తిస్తాయి. ఎందుకంటే, భౌతిక ఉత్పాదక పరిధులను పెట్టుబడుల ద్వారా అధిగమించు వీలు దీర్ఘకాలిక ప్రణాళికలో ఉంది. అదే స్వల్ప కాలిక ప్రణాళికలో అత్యధికంగా అడ్డంకులు ఉంటాయి. దీంతో గడిచిన ప్రణాళికా కాలంలో ఉత్పత్తికారకాల ఉత్పత్తి (**input - output**) అవసరాల పరంగా తీసుకున్న నిర్ణయాలు ప్రధాన భూమికను స్వల్పకాలిక ప్రణాళికలో పోషించడం జరుగుతుంది. అయితే పొలిట్ బ్యూరో సభ్యుల జోక్యంలో వనరులను ప్రాథమిక అవసరాలకు తరలించే అవకాశం లేకపోలేదు. అంతేకాకుండా ప్రణాళికలో సవరణలు కూడా చోటుచేసుకుంటాయి. అనేక సంస్థలనుండి క్రొత్త ప్రతిపాదనలు, అర్జీలు యితర సమాచారం మొదలైనవి "గోస్‌ప్లాన్"కి చేరుతాయి. మంత్రివర్యులు వాళ్ల శాఖకు సంబంధించిన అనేక డిమాండ్లు ముందుంచుతారు. మంత్రి వర్గాలు మరియు పరిశ్రమల నిర్వాహకులు ముడిసరుకుల నిమిత్తం అర్జీలు పెట్టుకుంటారు. దీంతో పాటుగా రిపబ్లిక్ సంస్థల నుండి వారి ప్రాంతాల అభివృద్ధి పరంగా సమాచారం కూడా గోస్‌ప్లాన్‌కి అందుతుంది. ఈ ప్రతిపాదనలు దీర్ఘకాల ప్రణాళికలో ఎంతో ప్రాముఖ్యతను సంతరించుకుంటాయి. రక్షణ, విద్య, ఆరోగ్యం, రవాణా మొదలైన మంత్రివర్గాల నుండి కూడా ప్రతిపాదనలు ఉంటాయి. ఈ మంత్రివర్గాలు ప్రణాళికలో ఉంచవలసిన ప్రాజెక్టుల గురించి ప్రస్తావించవచ్చు. ఈ ప్రతిపాదనలన్నింటి మూలంగా ఉత్పత్తి కారకాల - ఉత్పత్తి ప్రభావం (**input - output implications**) ఏర్పడుతుంది.

కొరతగా వున్న వనరుల పరంగా డిమాండ్ ఎట్లావుందో తెలుస్తుంది. అయితే వనరులన్ని ప్రభుత్వ యాజమాన్యం క్రింద వుంటాయి కాబట్టి కొరతగా వున్న వనరుల పరంగా పోటీ అనేది పశ్చిమ దేశాల్లో వున్నట్లుగా వుండదు. ఎందుకంటే సోవియట్ యూనియన్ మొత్తాన్ని పారిశ్రామిక సంస్థగా గుర్తించబడడంచేత **(USSR Pvt.Ltd.)** ప్రభుత్వమే అన్ని విషయాలు నిర్ణయిస్తుంది. యిక్కడ గోస్ప్లాన్ పని ఏంటంటే మంత్రి మండలికి సలహాదారుగా ప్రవర్తిస్తూ మొత్తం అన్ని వర్గాల నుండి వచ్చిన డిమాండ్లను క్రోడీకరించి సాధ్యాసాధ్యాలను బేరీజు వేసుకుని ఏ డిమాండ్లయితే వాస్తవంగా చేయదగ్గవో చూసి వాటిని ప్రణాళికలో పొందుపరుస్తుంది. అయితే గోస్ప్లాన్ ఒక సూచన చేసే సంస్థ తప్ప దీనికి నిధులు కేటాయించే అధికారం లేదు. నిధుల కేటాయింపు అంతా కూడా మంత్రివర్గం చేతిలో వుంటుంది.

గోస్ప్లాన్ అనుసరించే ప్రధాన పద్ధతి ఏంటంటే వస్తు నిల్వలను **(Material Balances)** అంచనావేయడం. పంచవర్ష ప్రణాళికలో 300ల వస్తు నిల్వలను మొదటి ప్రణాళికలో తయారుచేయడం జరిగింది. ప్రతి ప్రధాన వస్తువు పరంగా అందుబాటులో వున్న సప్లై మూలాలను అంచనావేస్తుంది. వాటిని అవసరాలతో సరిపోలుస్తుంది. ఏదైనా తేడా వస్తే గోస్ప్లాన్ మంత్రి వర్గంలో కూడి సవరణలు మరియు సర్దుబాట్లు ఉత్పత్తిలో చేయడం జరుగుతుంది. ప్రణాళికా తయారీలో మంత్రివర్గం కీలకపాత్ర వహిస్తుంది. ప్రధానంగా గోస్ప్లాన్ ఏంచేస్తుందంటే వనరుల యొక్క అందుబాటు వాటియొక్క ఉపయోగానికి సరిపోవాలి. ఈ సమతౌల్యాన్ని ఎట్లా సాధిస్తుందంటే, మూలధన పెట్టుబడిని పాక్షికంగా పునః కేటాయించి వేర్వేరు రంగాల మధ్యన వనరుల అందుబాటు వాటియొక్క ఉపయోగానికి సరిపోయేటట్లు చూస్తుంది. తర్వాత, గోస్ప్లాన్ యింకో విషయాన్ని కూడా చూస్తుంది. అది, వస్తుసేవల సప్లై మరియు మొత్తం వ్యయార్హ ఆదాయాల మధ్యన సమతౌల్య స్థితి వుండేలాగున కూడా చూస్తుంది. ఉదా॥ రాగల 5 సం॥లలో వ్యక్తిత్వ ఆదాయం 20 శాతం పెరగాలి అని లక్ష్యంగా పెట్టుకుంటే, ఈ లక్ష్యాన్ని యిదే కాలంలో 20 శాతం వస్తూత్పత్తిలో పెరుగుదలతో ముడిపెట్టటం జరుగుతుంది. అందుచేత గోస్ప్లాన్ ప్రణాళికా తయారీలో కీలక పాత్రని పోషిస్తుంది.

సోవియట్ యూనియన్ ప్రణాళికలో ప్రస్తుత సం॥కి అధిక ప్రాధాన్యత యివ్వబడుతుంది. ఈ ప్రణాళికలో అత్యధికంగా ఉద్యోగులను వేసుకోవడం ద్వారా ప్రస్తుత సం॥పు ప్రణాళికను రూపొందించడం జరుగుతుంది. అంతేకాకుండా, పై స్థాయినుండి క్రింది స్థాయికి వచ్చే వత్తిళ్ళను కూడా అధికంగా సం॥పు ప్రణాళికలో చూస్తాము. ఈ వత్తిళ్ళను దీర్ఘ కాల్క ప్రణాళికలో చూడము. యిలా ఎందుకు జరుగుతుందంటే ప్రణాళికలో ఏ రంగంలోనైనా వస్తూత్పత్తిలో విఘాతం ఏర్పడినపుడు. ఈ కారణంచేత, దీర్ఘకాలిక ప్రణాళిక అంత అత్యవసరమైనది కాదు. నిజంగా ఈ దీర్ఘ కాలిక ప్రణాళిక పూర్తిచేయవలసిందే అయితే పూర్తిచేయడంలో విఫలం చెందటం మూలంగా ఏర్పడిన పరిస్థితి అంత అర్జంట్ కాదు. ప్రణాళికని **(Long Run)** ఏ సమయంలోనైనా మార్పు చేయవచ్చు. అందుచేత స్వల్పకాలిక ప్రణాళికకు ఉన్నంత అత్యవసర పరిస్థితి దీర్ఘకాలిక ప్రణాళికకు లేదు. అందుకే స్వల్పకాలిక ప్రణాళికకి సోవియట్ యూనియన్‌లో అధిక ప్రాధాన్యత ఇస్తారు. ఈ కారణాల వల్ల దీర్ఘకాలిక ప్రణాళికతో సంబంధం వున్న అధికారులను శక్తివంతులుగా చేయడానికై అనేక సందర్భాలలో గోస్ప్లాన్‌ని పునఃవ్యవస్థీకరించడం జరిగింది. ఉదా॥ 1955-56లో గోస్ప్లాన్ యొక్క విధులను రెండు సంస్థల పరంగా విడగొట్టటం జరిగింది. అవి : రాష్ట్రీయ ఆర్థిక సంఘం **(State Economic Commission, GOSEKO NOMKO MMISSIYA)** ఇది స్వల్పకాలిక ప్రణాళికను చూస్తుంది. రెండవది, గోస్ప్లాన్, రాష్ట్రీయ ప్రణాళికా సంఘం **(State Planning Committee)**. ఇది దీర్ఘకాల ప్రణాళికను పర్యవేక్షిస్తుంది. యిలా ఎందుకు చేయవలసి వచ్చిందంటే గోస్ప్లాన్ సాంవత్సరిక ప్రణాళికతో ఎక్కువగా శ్రద్ధ కనబరచడం వల్ల దీర్ఘకాల ప్రణాళిక అశ్రద్ధ చేయబడింది. అయితే 1957-60 కాలంలో పై రెండు విభాగాలను పునరేకీకరణ చేయడం జరిగింది. ఈ క్రొత్త సంఘాన్ని మరల గోస్ప్లానుగానే పిలవడం జరిగింది. ఈ గోస్ప్లాన్ సవరణలలో భాగంగా ఎన్నో అధికారాలను పొందింది. యిలా ఎందుకు పునరేకీకరణ

జరిగిందంటే స్వల్పకాలిక ప్రణాళిక మరియు దీర్ఘకాలిక ప్రణాళికను వేరుపర్చడం మూలంగా అనేక సమస్యలు తలెత్తాయి. ఈ రెండు ప్రణాళికలు అత్యంత దగ్గర సంబంధం కల్గివున్నాయి కాబట్టి, ముఖ్యంగా పెట్టుబడి ప్రణాళిక పరంగా ఈ విషయాన్ని చెప్పవచ్చు.

తర్వాత కృశ్చేవ్ కాలంలో రెండుసార్లు గోస్ప్లాన్‌ని పునర్వ్యవస్థీకరించడం జరిగింది. ఏప్రియల్ 1960, గోస్ప్లాన్ మరల విభజించబడింది. ఈ క్రొత్త విధానంలో, సాంవత్సరిక ప్రణాళికను గోస్ప్లాన్‌కి, దీర్ఘకాల ప్రణాళికను **(Perspective plan )** రాష్ట్రీయ ఆర్థిక మండలి **(State Economic Council, GOSEKONOMSOVET)**. ఈ విభజన 1957-60లో చేసిన విభజనతో పోలిస్తే తేడా కలిగి వుంది.

మార్చి 1963లో విభజనలో సవరణలు ప్రతిపాదించడం జరిగింది. అయితే ఈ విభజన ఆధారిత సూత్రాలు ఇదివరకటి పరిస్థితితో పోలిస్తే వేరుగా వుంది. ఈ విభజన "ప్రణాళిక" మరియు "ప్రణాళిక అమలు" అనేవాటి మీద ఆధారపడి చేయబడింది. ప్రణాళిక అమలు విభాగం అంటే ప్రస్తుతం అమలు జరుపబడే ప్రణాళిక. యిది ఎటువంటి పరిస్థితులలో జరిగిందంటే 1957లో రద్దుచేసిన పారిశ్రామిక మంత్రివర్గాలు 1963 నాటికి తిరిగి ప్రారంభించడం జరగలేదు. ఈ ప్రణాళిక అమలు అనే ప్రక్రియను సోవియట్ యూనియన్ యొక్క **SOVNARKHOZ** అనే సంస్థ ఈయబడింది. గోస్ప్లాన్ మాత్రం దీర్ఘకాలిక ప్రణాళికను తన దగ్గరే ఉంచడం జరిగింది. తర్వాత, అందరి విభాగాధిపతుల మధ్యన సహాయ సహకారాలందించడానికి కృశ్చేవ్ "జాతీయ ఆర్థిక వ్యవస్థ యొక్క ఉన్నతమండలి" **(Supreme Concil of National Economy)** ప్రారంభించడం జరిగింది.

కృశ్చేవ్ తర్వాత వచ్చిన అధ్యక్షులు ఈ ప్రణాళికా సంఘాలను ఎత్తివేయడం జరిగింది. ఎందుకంటే ఈ సంఘాల ద్వారా ఏర్పడినటువంటి అయోమయ పరిస్థితులను తొలగించడానికి ఈ సంఘాలను ఎత్తివేయడం జరిగింది. 1965లో మంత్రివర్గాన్ని మరల ప్రారంభించి గోస్ప్లాన్‌కి అది యిది అని కాకుండా మొత్తం ప్రణాళికా వ్యవస్థ అంతా కూడా దానికే అప్పజెప్పడం జరిగింది. అయితే స్వల్పకాలిక ప్రణాళిక మరియు దీర్ఘకాలిక ప్రణాళిక అనే విభజన కొనసాగింపబడింది.

సోవియట్ యూనియన్‌కి దీర్ఘకాల ప్రణాళిక పట్ల మక్కువ ఎక్కువ. అందుచేత, భవిష్యత్‌తో నిమిత్తం ప్రస్తుత కాలాన్ని త్యాగం చేయడానికి ఎంత మాత్రం వెనుకడుగు వేయలేదు. అందుచేత, రష్యా అధికరేటులో పెట్టుబడి పెట్టడానికి మరియు మూలధన వస్తువులకి ప్రాధాన్యత నివ్వడానికి ప్రయత్నం చేసింది. ఇక్కడ ఆలోచన ఏంటంటే రష్యా ఉత్పాదక సామర్థ్యాన్ని పెంచుకోవాలని చూసింది. అలా ఎప్పుడైతే జరిగిందో దాని అర్థం రష్యా దీర్ఘకాల ప్రణాళిక వైపు మొగ్గు చూపిందన్నమాట. అయితే రష్యా విచిత్రంగా ప్రస్తుత అవసరాలకి అధిక ప్రాధాన్యత నిచ్చినట్లుగా కూడా కనబడుతుంది. ప్రణాళికా సంబంధ వ్యక్తులు లక్ష్యాలను సాధించనట్లయిన సమస్యలో చిక్కుకునే అవకాశం వుంది. సాంవత్సరిక ప్రణాళికలో ఒక పరిశ్రమకు నిర్ణయించిన లక్ష్యాన్ని అ పరిశ్రమ నిర్వాహకుడు సాధించలేకపోతే అటువంటి వ్యక్తులను సైబీరియాలో వదిలివేయడం జరిగేది. దీంతో దీర్ఘకాల లక్ష్యాలు స్వల్పకాలిక లక్ష్యాల మూలంగా సమస్యలో చిక్కుకునే పరిస్థితి వస్తుంది. ఉదా॥కి సాంవత్సరిక ప్రణాళిక ఒక సం॥లో పంట దిగుబడి గురించి దృష్టి పెడుతుంది. అయితే దీర్ఘ కాలిక ప్రణాళిక పంట భూమి నాణ్యత దీర్ఘకాలంలో మంచిగా ఉండేలాగున లక్ష్యాన్ని నిర్ణయిస్తుంది. ఈ లక్ష్యాలు రెండు ఒకదానితోనొకటి వివాదాస్పదంగా ఉన్నాయి. దీర్ఘకాల లక్ష్యాన్ని సాధిద్దామా అంటే స్వల్పకాల లక్ష్యం సాధించడం వీలుకాదు. స్వల్పకాలిక లక్ష్యాన్ని సాధిద్దామా అంటే దీర్ఘకాలిక లక్ష్యాన్ని సాధించేవీలులేదు. అంతేకాకుండా, సాంకేతిక ప్రగతి జరుగుతున్నప్పుడు వెనువెంటనే ఫలితాన్ని చూపించవు. అలాంటపుడు సాంవత్సరీక లక్ష్యాలు ఎట్లాసాధించడం వీలవుతుంది. సాధించకపోతే నిర్వాహకులకు, కార్మికులకు, మంత్రివర్గాలకు దండన తప్పదు. ఎందుకంటే వారి

సామర్థ్యాన్ని అంచనా వెయ్యడంలో సమస్యలు తలెత్తుతాయి. ఒక సంస్థయొక్క నిర్వాహమే వారిపై అధికారులకు జవాబుదారిగా వుండాలి. అట్లావుండి వారు సాంవత్సరిక ప్రణాళికా ఆజ్ఞలను నెరవేర్చవలసి వుంటుంది. అయితే ఈ ప్రణాళికా ఆజ్ఞలు తరచుగా మార్పుచెందుతూ వుంటాయి. ఉదా॥ సాంవత్సరిక ప్రణాళిక ఒక సం॥కు సంబంధించిన "డిసెంబరు" నెలలో ఒక్కొక్కసారి మార్పుచేయడం జరుగుతుంది. అలాంటప్పుడు పరిశ్రమ నిర్వాహకుని లేదా ప్రణాళికా అధికారి యొక్క కాల-పరిధి దెబ్బతింటుంది. ఎందుకంటే ఈ నిర్వావహకుడు ప్రణాళికా కాలాన్ని పొడిగించలేడు కాబట్టి. సాంప్రదాయక సామ్యవాద ఆలోచన ప్రకారం దీర్ఘకాలిక ఆర్థిక మరియు సామాజిక లక్ష్యాలను పెట్టుబడిదారి ఆర్థిక వ్యవస్థ లాభాపేక్షతో పోలిస్తే రెండవ స్థానాన్ని యివ్వడం జరిగింది. ఆ కారణంచేతనే పెట్టుబడిదారి ఆర్థిక వ్యవస్థలలో అడవులు నరికివేయడం, కాలుష్యాన్ని పెంపొందించడం మొదలైనవి జరిగాయి. ఈ కారణాలచేత రేపటిగురించి ఆలోచించడానికి అధిక వడ్డీరేట్లు యివ్వవలసిన పరిస్థితి వచ్చింది. సోవియట్ యూనియన్‌లో ఆస్తిహక్కుకి ప్రత్యామ్నాయాన్ని ప్రణాళికా కాలంలో కనుగొనడం జరుగలేదు. ఈ కారణంచేత, సోవియట్ రష్యాలో అనేక సమస్యలు తలెత్తాయి. అంటే ఒక వ్యక్తి తాత్కాలికంగా ఒక యిల్లు అద్దెకి తీసుకుంటే ఆ యింటిని ఆ కిరాయిదారుడు, అసలు యింటి యజమానితో పోలిస్తే, అత్యంత అశుభ్రంగా ఎట్లాగయితే వుంచుతాడో అట్లాగే ఒక మినిస్టిరియల్ డిపార్ట్‌మెంట్ లేదా కర్మాగారంకి నియమింపబడిన ఒక తాత్కాలిక నిర్వాహకుడు ఆ పరిశ్రమ యొక్క భవిష్యత్‌పట్ల ఏ విధంగా ఆశక్తి చూపిస్తాడు. పశ్చిమ దేశాలకు ఒక కార్పోరేటు కంపెనీ నిర్వాహకుని కన్నా తక్కువగా సోవియట్ రష్యా యొక్క కర్మాగారా నిర్వహకుడు దానియొక్క భవిష్యత్ పట్ల నిమగ్నమైయుంటాడు. దీనినే తరహా ననుసరించి మానసికంగా ఆదాలు లేకపోవటం (**Psychological Diseconomies of Scale**) అని అనవచ్చు (**Alec Nove, The Soveit Economic System, p.48**) అంటే మినిస్టిరియల్ డిపార్ట్‌మెంట్‌తోగాని లేదా కర్మాగారంతోగాని నిర్వాహకుడు మమేకం చెందకపోవడం అనేది రష్యా సమస్య. ప్రణాళికలో జవాబుదారితనంపరంగా రష్యాలో నిర్వాహకులను బలిపశువులు చేసే పరిస్థితి కనబడుతుంది. అంటే కర్మాగారంలో వచ్చిన నష్టానికి తగిన కారణం చూపించినా నిర్వాహకుని లేధా దానికి కారణమైన వ్యక్తిని శిక్షించే సంస్కృతి వుంది. పరిస్థితులు విషమంగా వున్నప్పటికి నిర్వాహకుని శిక్షించడం జరుగుతుంది. ప్రణాళకి అమలులో సూక్ష్మ ఆర్థిక స్థాయిలో కేంద్రీకృత అధికారిక ప్రణాళిక (**Centralised Directive Planning**) లో అనేక బలహీనతలున్నాయి.

సోవియట్ రష్యాలో దీర్ఘకాలిక ప్రణాళిక మొదటగా 1927-28లో ఆలోచన వచ్చింది. దానిలో భాగంగా 5 సం॥లుగా అభివృద్ధి ప్రణాళిక తయారుచేసి 1929-33లో మొదటి పంచవర్ష ప్రణాళికను చేపట్టటం జరిగింది. అయితే 5 సం॥ల కాలాన్ని ఎందుకు తీసుకోవలసి వచ్చిందంటే ఆనాడు రష్యాలో చేపట్టి భారి సాంకేతిక ప్రాజెక్టుల నిర్మాణ కాలం 5 సం॥లు అయినందువల్ల పంచవర్ష ప్రణాళికలు అమలు అయ్యాయి. అటు తర్వాత 15 మరియు 20 సం॥ల దీర్ఘకాలికలే దూరాలోచన ప్రణాళిక (**Perspective**) ప్రణాళిక పట్ల డిమాండు పెరిగింది. మారిస్ డాబ్ మాటల్లో చెప్పాలంటే 5 సం॥ర కన్నా ఎక్కువ కాలంవున్న ప్రణాళికలలో ఎన్నో అనిశ్చిత పరిస్థితులు, ఎదురయ్యే అవకాశం వుంది. ఎందుకంటే దీర్ఘకాలిక ప్రణాళిక రాగల 15,20, సం॥ల కాలంలో దేశీయావసరాల గురించిన అంచనా తయారుచేయడం జరుగుతుంది. అందుకని వాడుకలో 5 సం॥ల ప్రణాళికనే ఖాయపర్చడం జరిగింది. గోయల్‌రో (**Goelro**) లేదా రాష్ట్రీయ సంఘం 1920-21లో విద్యుచ్ఛక్తిపరంగా 10-15 సం॥ల ప్రణాళికను తయారుచేయడం జరిగింది. అయితే ఈ ప్రణాళికా పూర్తిగా అమలు కాలేదు. అయినప్పటికి, సోవియట్ రష్యాలో దీర్ఘకాలిక ప్రణాళికకు బీజం పడిందని చెప్పవచ్చు.

## 14.4 దీర్ఘకాలిక ప్రణాళికా మరియు భారతదేశం:

సోవియట్ యూనియన్ లాగునే భారతదేశం కూడా దీర్ఘకాలిక ప్రణాళికా రచన చేసింది. మూడవ ప్రణాళికలో మొదటిసారిగా

దీర్ఘకాలిక ప్రణాళిక గురించిన ప్రస్తావన వచ్చింది. నాల్గవ ప్రణాళికలో ఈ ప్రణాళిక గురించి కూలంకషంగా చర్చించడం జరిగింది. ఏదైనా భారతదేశం సోవియట్ రష్యాను అనుకరించడం ద్వారా అభివృద్ధిని శీఘ్రతరం చేయసంకల్పించింది. భారతదేశం మధ్యకాలిక ప్రణాళికను పంచవర్ష ప్రణాళికల రూపంలో ప్రవేశపెట్టింది. సాంవత్సరిక ప్రణాళికా పంచవర్ష ప్రణాళికలో భాగమైనట్లుగానే పంచవర్ష ప్రణాళిక 10 లేక 15 సం॥ల దీర్ఘకాలిక అభివృద్ధిలో భాగం. అంటే దీర్ఘకాలిక ప్రణాళికను దృష్టిలో పెట్టుకునే పంచవర్ష ప్రణాళికల లక్ష్యాలు మరియు సాంవత్సరిక లక్ష్యాలు నిర్ణయించబడతాయి. ఎందుకంటే ప్రణాళిక అనేది ఏదో ఒక సంవత్సరానికో లేదా ఏదో ఒక 5 సం॥లకో పరిమితం అయినది కాదు. ప్రణాళిక ఒక నిరంతర ప్రక్రియ. ఏ లక్ష్యాన్నైనా 5 సం॥ల ఖాలంలో సాధించగలిగినంత దానిని మాత్రమే లక్ష్యంగా పెట్టుకోవడం జరుగుతుంది. ఉదా॥కి నిరుద్యోగితను పూర్తిగా నివారించాలంటే అది 5 సం॥లలో సాధించదగే విషయంకాదు. దీర్ఘకాలికంగా నిరుద్యోగిత అంచనాలు తయారుచేసి 5 సం॥లలో సాధించదగ్గ లక్ష్యాన్ని మరియు దీని ఆధారంగా 1 సం॥లో సాధింపతగ్గ లక్ష్యాన్ని నిర్ణయించడం జరుగుతుంది. అయితే ఒక్క సాంవత్సరిక ప్రణాళికా లక్ష్యాలలో మాత్రమే "అబ్జక్టివిటి" (**Objectivity**) వుంటుంది. అంటే లక్ష్యంలో అనుమానాలు కాని సందిగ్ధంకాని వుండబోదు. పంచవర్ష ప్రణాళికలో లక్ష్యసాధనలో కాలంగడుస్తున్న కొద్దీ అనేక మార్పులకు లోనవుతుంది. భారతదేశంలో పంచవర్ష ప్రణాళికను ప్రచురించి ఖరారు చేయడం మాత్రం జరుగుతుంది. దీర్ఘకాలిక ప్రణాళిక మాత్రం ప్రచురితమవకుండా ఖచ్చితమైన అంచనాలు లేకుండా వుంటుంది. దేశం యొక్క అవసరాలను దీర్ఘకాలంలో ఎట్లావుంటాయో ముందుగానే ఒక అవగాహనకు రావడం జరుగుతుంది. అటుతర్వాత, ఈ అంచనాలను కాలం దృష్టిలో పెట్టుకుని చిన్నచిన్న స్వల్పకాలిక ప్రణాళికలుగా విడగొట్టటం జరుగుతుంది. అంతేకాకుండా, ఈ దీర్ఘకాలిక ప్రణాళికను ప్రాంతీయ ప్రణాళికలుగాను, రంగాలవారి ప్రణాళికలుగాను కూడ రూపొందించడం జరుగుతుంది. ఈ విభజన వస్తూత్పత్తి పరంగా కూడా జరుగుతుంది. అంటే ఆహారోత్పత్తి, ఐరన్ మరియు స్టీల్ ఉత్పత్తి, ఎగుమతులు, మూలధన సంచయం, మానవ వనరుల అభివృద్ధి మొదలైన వాటిగా కూడా విభజించడం జరుగుతుంది. జాన్ టిన్‌బర్గన్ (**J.Tin Bergan**) ప్రకారం, "దీర్ఘకాలిక ప్రణాళిక" (**Perspective Plan**) స్వల్పకాలిక ప్రణాళికలు ఆధారంగా వుంటుంది. దీర్ఘకాలములో వుండేటటువంటి ఆర్థిక, సామాజిక సమస్యలను స్వల్పకాలిక ప్రణాళికలు దృష్టిలో వుంచుకోవడం జరుగుతుంది. దీర్ఘకాలిక ప్రణాళికలో ఆర్థిక చలాంకాలు వాటి ప్రభావాలను దీర్ఘకాలంలో షుమారుగా నిశ్చయంగా అంచనా వేయడం జరుగుతుంది. వీటిలో జనాభా వృద్ధి, విద్యా ప్రభావం, సాంకేతిక కారకాల వృద్ధి మొదలైన అంశాలుంటాయి. అయితే ఏ కారకాలైతే వేగంగా మారుతూ ఉంటాయో వాటిని దీర్ఘకాలిక ప్రణాళికలో తీసుకోనవసరం లేదు" అని వివరించాడు (**J. Tin Bergan, Development Planning, 1976**). దీర్ఘకాలిక ప్రణాళిక ముఖ్యంగా సాంకేతికపరమైన మరియు వైజ్ఞానిక పరమైన అంశాలతో ముడిపడివుండి ఆర్థిక వ్యవస్థ యొక్క దీర్ఘకాలిక అభివృద్ధిపై దృష్టి సారిస్తుంది. దీర్ఘకాలిక ప్రణాళికలో తయారుచేసిన దీర్ఘకాలిక అంచనాలు ఒక పంచవర్ష ప్రణాళిక పూర్తి అయిన తర్వాత మార్పు చెందే అవకాశం వుంది. దీర్ఘకాలిక ప్రణాళికలో అంచనాలు షుమారుగా చేసినవే తప్ప ఖచ్చితంగా చేసిన అంచనాలు కాదు.

పి.సి. మహల్‌నోబిస్ దీర్ఘకాలిక ప్రణాళికను ఒక నిరంతర ప్రక్రియ అంటూ ఈ ప్రణాళిక రెండు ముఖ్య లక్షణాలు కలిగి వుంటుందని అనడం జరిగింది. అవి:

(i) ఒక ప్రాజెక్టుకు సంబంధించిన ప్రణాళిక ఒక సాంవత్సరిక ప్రణాళికలో వుంటుంది. ఈ సాంవత్సరిక ప్రణాళిక పంచవర్ష ప్రణాళికలో భాగంగా వుంటుంది. ఈ పంచవర్ష ప్రణాళికలు ఒకదాని తర్వాత ఇంకొకటి దీర్ఘకాలిక ప్రణాళికలో

భాగంగా వుంటాయి. అంటే ఒక 20 లేక 30 సం॥ల దీర్ఘకాల ప్రణాళికలో భాగంగా వుంటాయి.

(ii) దీర్ఘకాలిక ప్రణాళిక ఒక ఆర్థిక వ్యవస్థ యొక్క దీర్ఘకాల వృద్ధిలో ముడిపడివున్న సాంకేతిక మరియు వైజ్ఞానిక అంశాలలో సంబంధాన్ని కలిగి వుంటుంది. అధ్యయనాలు మరియు పరిశోధనల సహాయంతో సమకాలీన సమస్యలను సరిదిద్దే ప్రయత్నం జరుగుతుంది. దీనినే అమలుజరపడానికి వీలుండే పరిశోధన (**Operational Research**) క్రిందకి వస్తుంది. ఈ ప్రణాళిక ఇంజనీర్లు, సాంకేతిక నిపుణులు, ఆర్థిక నిపుణులు, గణాంకనిపుణులు, ఆర్థిక-గణాంక నిపుణులు (**Econometricians**) మరియు కార్మికులు మొదలైన వారియొక్క సహాయ సహకారాలను కోరుకుంటుంది.

భారతదేశంలో ఈ దీర్ఘకాలిక ప్రణాళికను ప్రణాళిక సంఘంలో భాగంగా వున్న దీర్ఘ కాలిక ప్రణాళికా విభాగం (**Perspective Planning Division, PPD** ) తయారుచేస్తుంది. ప్రణాళిక తయారి గురించిన ఆలోచన ముందుగా **PPD** లో చర్చించడం జరుగుతుంది. అటుతర్వాత ఎన్నో దశలు దాటి ప్రణాళికగా రూపాంతరం చెందుతుంది. ప్రణాళికలో ముఖ్యంగా పొదుపు, పెట్టుబడులు గురించి చర్చించడం జరుగుతుంది. దీంట్లో రాజకీయ నిర్ణయాలు అధికంగా వత్తిడినిస్తుంటాయి. ప్రభుత్వం పొదుపు, పెట్టుబడుల పరంగా నిర్ణయాలు తీసుకున్నప్పటికి ఆర్థిక శాస్త్రవేత్తల ముఖ్యమైన పాత్ర యిక్కడ వుంటుంది. ఎందుకంటే వీరి ద్వారా ప్రభుత్వ నిర్ణయాలు పరంగా ఏర్పడిన స్వల్పకాలిక మరియు దీర్ఘకాలిక ప్రభావాలను చర్చించడం జరిగి ప్రత్యామ్నాయ నిర్ణయాలను పెట్టుబడిపరంగా సూచన చేయడం జరుగుతుంది. **PPD** మొదటగా 4వ ప్రణాళిక యొక్క పెట్టుబడి రేటు గురించి ప్రణాళిక ప్రారంభంలో చర్చించడం జరిగింది.

### 14.4.1 దీర్ఘకాలిక ప్రణాళిక ఆలోచన :- 3వ పంచవర్ష ప్రణాళిక (1961-66):

దీర్ఘకాలిక ప్రణాళిక పరంగా ఆలోచన 3వ పంచవర్ష ప్రణాళికతో ఆరంభమైందని చెప్పవచ్చును. 3వ పంచవర్ష ప్రణాళికారంభంలో దేశాన్ని పట్టిపీడిస్తున్న ప్రధాన సమస్యలు ఏమిటంటే అత్యల్ప వినియోగం, పొదుపు, ఉత్పాదకత, మరియు ఉద్యోగిత. ఇందునిమిత్తమై సహజ మరియు మానవ వనరులను విస్తృత పరచబడిన విజ్ఞానం, సాంకేతిక, మరియు మెరుగైన వ్యవస్థల ద్వారా సాధించాలని ఆకాంక్షించింది. అయితే వీటన్నింటిని ఒక దీర్ఘకాలిక ప్రణాళిక ద్వారా సాధించాలనే ఆలోచనకి ఈ ప్రణాళిక వచ్చింది. భారతదేశ జనాభా యొక్క వృద్ధిరేటు మరియు జాతీయాదాయవృద్ధిరేటు యించుమించు సమానంగా పెరగనారంభించాయి. అంటే ఆర్థిక వృద్ధి నిశ్చల స్థితి (**stapnation**) ని చేరుకుంది. ఈ కారణాలు ఆధారంగా భారతదేశ ఆర్థికాభివృద్ధిని ఒక దీర్ఘ కాలిక ప్రణాళికద్వారా సాధించే ప్రయత్నం ఆరంభమైంది. ఆర్థికాభివృద్ధి అనేది ఒక నిరంతర ప్రక్రియ. దీనియొక్క లక్ష్యాలు మరియు ప్రధాన్యతలు దీర్ఘకాలంలో అంటే 15 సం॥ల కాలంలో ముడిపెట్టబడతాయి. ప్రస్తుత నిర్ణయాలకు దీర్ఘకాలిక అభివృద్ధి అంచనాలు ఆలంబనగా వుంటాయి. ఈ దీర్ఘకాలిక ప్రణాళిక వేర్వేరు రంగాల మధ్యన అంతరసంబంధాన్ని పెంపొందిస్తుంది. అంతేకాకుండా వృద్ధిపరంగా ఏవైన అడ్డంకులను అర్థం చేసుకోడానికి తద్వారా సమస్యను సర్దుబాటు చేసుకోడానికి పనికి వస్తుంది. కొన్ని రంగాల అభివృద్ధిని ముందుగానే ప్రణాళికా బద్ధంగా చేయడమే దీర్ఘకాలిక ప్రణాళిక లక్ష్యం. ఉదా॥ పరిశ్రమల రంగం, విద్యుచ్ఛక్తి, రవాణా, సాంకేతిక విద్య, వైజ్ఞానిక పరిశోధన మొదలైన వాటిపట్ల భవిష్యత్‌ని ముందుగానే అంచనావేసి ప్రణాళిక తయారు చెయ్యడం ద్వారా దీర్ఘకాలిక ప్రణాళిక రూపొందించబడుతుంది. అంతేకాకుండా, వాస్తవంగాను మరియు అనుభవపూర్వకంగా సాధించిన ప్రగతి ఆధారంగా ఈ దీర్ఘకాలిక ప్రణాళికను పునఃపరిశీలించడం జరుగుతుంది.

మొదటి ప్రణాళిక మరియు రెండవ ప్రణాళికలు భారతదేశం యొక్క దీర్ఘకాల సాంఘిక ఆర్థికాభివృద్ధిలో వేర్వేరు దశలుగా చెప్పవచ్చు. మొదటి ప్రణాళిక ఆర్థిక వృద్ధి పరంగా అంచనాలను 30 సం॥ల కాలంపరంగా అంటే 1951 నుండి 1981 వరకు

చేయడం జరిగింది. ఈ అభివృద్ధి నమూనలో జాతీయాదాయం 1950-51 నుండి 1970-71 కాలానికి రెండు రెట్లు పెరగగలదని అంచనా. తలసరి ఆదాయం 1977-78 నాటికి రెండు రెట్లు అవగలదని అంచనా. మొదటి పంచవర్ష ప్రణాళిక అనుకోని విజయాన్ని సాధించింది కాబట్టి జాతీయాదాయం 1967-68 సం॥కే డబుల్ అవుతుందని తలసరి ఆదాయం 1973-74 సం॥కి డబుల్ అవుతుందని అనుకోవడం జరిగింది. జనాభా పెరుగుతున్నటువంటి పరిస్థితులలో మరియు జాతీయాదాయ పెరుగుదలరేటుని నిలకడగా 6 శాతం సాధిస్తున్నటువంటి పరిస్థితులలో, 2వ ప్రణాళిక (1956-61) లో ఆశించినట్లుగా తలసరి ఆదాయంలో (1950-51 స్థాయి), 5వ ప్రణాళిక (1974-79) మధ్యస్థానికి 2 రెట్లు అవ్వగలదనే అంచనా ఎంతవరకు సాధించబడుతుందనే దాని పరంగా అనుమానాలు వ్యక్తం చేయడం జరిగింది. అంతేకాకుండా, తలసరి మూలధన లభ్యత (**Availability Per Capita capital**) తక్కువ వున్న పరిస్థితులలో ఆర్థిక వృద్ధిరేటు క్షీణించే అవకాశం లేకపోలేదు. 1971 మరియు 1976 సం॥ల పరంగా తాత్కాలిక అంచనాల ప్రకారం జనాభా 1961-76 కాలంలో 187 మిలియన్లకి పెరగగలదని అంచనా వేయడం జరిగింది. ఈ జనాభా పెరుగుదలకి అనుగుణంగా శ్రామికశక్తి 70 మిలియన్లకి పెరగగలదని దీనిలో 17 మిలియన్లు 3వ పంచవర్ష ప్రణాళికకు సంబంధించినదిగా వుంటుందని అంచనా. ఈ కార్మిక జనాభా పెరుగుదలలో 2/3వ వంతు వ్యవసాయరంగంలో ఉపాధి పొందవలసివుంది. యిది అత్యంత క్లిష్టతరమైన సమస్య. అందుచేత రాగల 15 సం॥లలో అభివృద్ధి లక్ష్యాలను నిర్ణయించవలసివుందని 3వ ప్రణాళికా పత్రం పేర్కొంది.

పైన పేర్కొన్న విషయాల మూలంగా రాగల మూడు ప్రణాళికా కాలాల్లో (4,5 & 6 ప్రణాళికలు) అంటే 1969-70 **to** 1984-85 కాలంలో ఆర్థికాభివృద్ధిని సాధించడానికి అన్ని అవకాశాలను పూర్తిగాను మరియు సమర్థవంతంగాను సద్వినియోగం చేసుకోవాలని నిర్ణయించడం జరిగింది. అతి తక్కువ కాలంలో ఆర్థికాభివృద్ధి వేగంగా జరిగి స్వావలంబన సాధించే ప్రయత్నం చేయవలసివుంది. దీనిలో భాగంగా అన్ని రంగాలను అభివృద్ధిపరచి దేశాన్ని వైజ్ఞానిక సాంకేతిక అభివృద్ధి వైపుకి తీసుకుని వెళ్ళాలని నిర్ణయించడం అయినది. దీంతో ఉత్పాదకత మరియు జనాభా, ఉపాధి, మరియు సామాజిక మార్పును పొందే అవకాశం వుందని 3వ ప్రణాళిక దీర్ఘకాలిక విధానంలో వివరించింది.

వ్యవసాయరంగాన్ని అందుబాటులో వున్న వనరులను సద్వినియోగపరచుకొని ఆర్థికాభివృద్ధిని వేగిరపరచాలని ఆశించింది. దీర్ఘకాలంలో వ్యవసాయాభివృద్ధిని విస్తృత పరచి (**Diversification**) మరియు సమర్థవంతంగా తయారుచెయ్యాలి. దానిలో భాగంగా పశుసంవర్ధనం, పాడి పరిశ్రమ, మాంసం, పాడి పరిశ్రమ, చేపలు, కోళ్ళ పరిశ్రమ, వాణిజ్య పంటలు, మొదలైనవి అభివృద్ధి పరుప నిశ్చయించింది. నీటిపారుదల సౌకర్యాలను భారీగా కల్పించాలని కూడా అనుకోవడం జరిగింది. 175 మిలియన్ల హెక్టార్లకి ఈ సౌకర్యాన్ని కల్పించాలని లక్ష్యంగా పెట్టుకోవడం జరిగింది. ఎరువులు, క్రిమిసంహారక మందులు మొదలైనవాటికి కూడా ప్రాధాన్యత ఇవ్వబడింది. దీర్ఘకాలిక ప్రణాళికా లక్ష్యాలలో భాగంగా ఈ క్రింది విషయాలు వివరించడం జరిగింది. (**Third Five Year Plan, p.24**).

(i) వైజ్ఞానిక వ్యవసాయం పద్ధతులను ప్రవేశపెట్టడం మరియు ఆధునిక పనిముట్లను ఉపయోగించడం

(ii) వ్యవసాయరంగంలో గ్రామీణ ప్రాంతాల మానవ వనరులను పూర్తిగా ఉపయోగించడం.

(iii) సహకార వ్యవస్థలో గ్రామీణ ప్రాంతాన్ని సంఘటితం చేయడం.

(iv) ఒక పద్ధతి ప్రకారం వ్యవసాయ భూమిని ప్రణాళికాబద్ధంగా ఉపయోగించడం, మరియు

(v) వ్యవసాయేతర ఆర్థిక ప్రక్రియలను అభివృద్ధి చేయడం ద్వారా వృత్తిపరంగా ప్రత్యేకీకరణ జరిగేటట్లు చూడడం.

ఆర్థికాభివృద్ధిని వేగిరపరచడంలో పరిశ్రమల యొక్క అభివృద్ధి ఎంతైనా దోహదపడుతుందనడంలో సందేహం లేదు. భారతదేశ వనరులను దృష్టిలో వుంచుకుంటే పారిశ్రామికీకరణకి ఎంతో అవకాశం వుందనడంలో సందేహంలేదు. కీలక మరియు భారీ రంగ పరిశ్రమల అభివృద్ధి పారిశ్రామికీకరణలో కీలక పాత్రవహిస్తుంది. వీటిద్వారా బహిర్గత ఆదాలు తయారై చిన్న, మధ్యతరహా, భారీ పరిశ్రమలు ఇతర రంగాలలో అభివృద్ధిని సాధిస్తాయి.

దీర్ఘకాలిక ప్రణాళికలో కీలక పాత్ర వహించే యింకొక అంశం ఉత్పాదకత. దేశం అభివృద్ధి పథంలో పయనించాలంటే ఉత్పాదకత పెరగాలి. దానికి మానవ వనరుల అభివృద్ధి అవసరం. మానవ వనరుల అభివృద్ధి విద్యారంగ అభివృద్ధి ద్వారా సాధ్యపడుతుంది. దీంతో పాటుగా ఆరోగ్యం అందరికి అందించడం, వెనుకబడిన తరగతుల అభివృద్ధి, శ్రామికుల నైపుణ్యతను పెంచే సాంకేతిక విజ్ఞాన అభివృద్ధి మొదలైనవి దేశాభివృద్ధికి తోడ్పడతాయి. ఈ అభివృద్ధి దీర్ఘకాలికమైనది. అంటే షుమారు 20-25 సం॥ల కాలం తర్వాత మాత్రమే దేశానికి మానవ వనరులు అందివస్తాయి. దీనికొరకై ప్రభుత్వం విశ్వజనీన విద్య (**Universal Education**) 14 సం॥ల వయస్సులోపు పిల్లలకి ప్రవేశపెట్టాలని మన రాజ్యాంగం ఉద్భోధిస్తుంది. ఈ లక్ష్యాన్ని 4 మరియు 5వ ప్రణాళికలలో పూర్తిచేయవలసివుందని ఈ 3వ ప్రణాళిక నిర్ణయించింది.

3వ ప్రణాళికలో దీర్ఘకాలిక ప్రణాళికలలో భాగంగా జనాభా, ఉపాధి అవకాశాలు, సామాజిక విధానం, అభివృద్ధికి కావలసిన వనరులు, విదేశీ సహాయం మొదలైన విషయాల పరంగా లక్ష్యసాధనని వివరించింది.

### 14.4.2 1961-76 సంబంధించిన దీర్ఘకాలిక ఆలోచన (**Perspective Plan for 1961-76**) :

3వ ప్రణాళికలో 5 శాతం వృద్ధిరేటుని సాధించాలని నిర్ణయించడం జరిగింది. ఆనాటి జనాభారేటుని దృష్టిలో పెట్టుకుంటే, ఈ జాతీయ వృద్ధిరేటు తలసరి ఆదాయంలో కొంత తక్కువగా 4 శాతం పెరగవలసిందిగా సూచిస్తోంది. రాగల 15 సం॥లలో (1961-76)లలో జనాభా వృద్ధిరేటు 2 శాతంగా వుంటుందని అంచనా వేయడం జరిగింది. దీంతో రాగల కాలంలో దేశం అనేక రంగాల నుండి డిమాండ్ పరంగా వత్తిళ్ళను ఎదుర్కోవలసి వుంటుందని భావించడం జరిగింది. అంటే ఆహారం, ముడిసరుకులు, బట్ట, స్టీల్, సిమెంట్, బొగ్గు, విద్యుచ్ఛక్తి, రవాణా, ఉపాధి, విద్య, నిపుణత కల్గిన మానవ వనరులు, సాంఘిక సేవలు పరంగా వత్తిళ్ళు తీవ్రతరం అవుతాయని 3వ ప్రణాళిక అనుకోవడం జరిగింది. ఈ విషయంగా రాగల 15 సం॥లో వృద్ధిరేటుని 6 శాతం సాధించవలసిన అవసరాన్ని ఈ ప్రణాళిక గుర్తించింది. దీనిని దృష్టిలో వుంచుకొని 3వ ప్రణాళికలో భౌతిక కార్యక్రమాలు, మరియు లక్ష్యాలు నిర్ణయించడం జరిగింది. ఈ లక్ష్యాలన్ని పూర్తిగా సాధిస్తే, సమిష్టి జాతీయాదాయం ప్రణాళికా కాలంలో అంటే 5 సం॥లలో 34 శాతం పెరగగలదని లేదా సం॥కి 6 శాతం వుండగలదని ప్రణాళికలో ఆశించడమైనది. దీనికి ఆర్థిక స్థిరీకరణ, అవసరం మరియు పొదుపు జాతీయాదాయంలో 12 శాతానికి పెంచవలసిన అవసరాలగురించి ప్రస్తావించింది.

1960-61 ధరలలో జాతీయాదాయం రెండవ ప్రణాళికాంతంలో రూ. 14,500 కోట్లుండగా, 3వ ప్రణాళికలో రూ. 19,000 కోట్లకి, 4వ ప్రణాళికాంతానికి రూ. 25,000 కోట్లకి, 5వ ప్రణాళకాంతానికి రూ. 33,000 లేదా 34,000 కోట్లకి, భారతదేశ ఆర్థికాభివృద్ధి విశాల ప్రాధాన్యతలను దృష్టిలో వుంచుకుంటే, పెరగవలసివుందని 3వ ప్రణాళిక ఆశించింది. జనాభా పెరుగుదలని దృష్టిలో వుంచుకుంటే, తలసరి ఆదాయం 1960-61లో రూ. 330, 1966లో రూ. 385, 1971లో రూ. 450, మరియు 1976లో రూ. 530 పెరగగలదని అంచనావేయడం జరిగింది. దేశ ప్రగతికి పెరుగుతున్న పెట్టుబడి పట్టుకొమ్మలాంటిది. జాతీయాదాయంలో శాతంగా, పెట్టుబడి రెండవ ప్రణాళికాంతంలో 11 శాతంవుండగా, ఇది 3వ ప్రణాళికలో 14-15 శాతానికి, 4వ ప్రణాళికలో 17-18 శాతానికి, 5వ ప్రణాళికలో 19.20 శాతానికి పెరగగలదని అంచనావేయడం జరిగింది. 3వ ప్రణాళికలో

లక్ష్యంగా రూ. 10,500 కోట్ల పెట్టుబడితో పోలిస్తే, నికర పెట్టుబడి 4వ ప్రణాళికలో రూ. 17,000 కోట్లుగాను, మరియు 5వ ప్రణాళికలో రూ. 25,000 కోట్లుగాను పెరగగలదని ఆశించడమైనది. దీంతో సరితూగేటట్లుగా పొదుపు రెండవ ప్రణాళికాంతంలో వున్న 8.5 శాతం (జాతీయాదాయంలో), 3వ ప్రణాళికలో 11.5 శాతంగాను, 4వ ప్రణాళికలో 15.16 శాతంగాను, 5వ ప్రణాళికలో 18-19 శాతంగాను పెరగవలసివుందని నిర్ణయించడం జరిగింది. విదేశీ సహాయం కాలానుగుణంగా తగ్గి, మొత్తం పెట్టుబడిలో, 5వ ప్రణాళికాంతానికి భారతదేశ ఆర్థిక వ్యవస్థ శక్తివంతంగా తయారై సంతృప్తికరమైన వృద్ధి ఆ తర్వాత కాలంలో సాధించగలదని కూడా ఆశించడం జరిగింది.

దీర్ఘకాలిక ప్రణాళికలో భాగంగా 1970-71 సం॥కి ఈ క్రింది లక్ష్యాలను 3వ ప్రణాళిక యొక్క ముందస్తు అధ్యయనాల పరంగా నిర్ణయించడం జరిగింది :

**(Third Five Year Plan, p.29)**

| వివరం | లక్ష్యం | |
|---|---|---|
| స్టీల్ ఇన్‌గాట్స్ | 18-19 | మి.ట |
| దుక్క ఇనుము | 3-4 | మి.ట |
| అల్యూమినియం | 230-250'000 | టన్నులు |
| విద్యుచ్ఛక్తి | 21-30 | మి.కి.వాట్లు. |
| బొగ్గు | 170 - 180 | మి.ట. |
| చమురు శుద్ధి | 18-20 | మి.ట |
| నైట్రోజనస్ ఎరువులు | 2.0 - 2.2 | మి.ట. |
| సిమెంట్ | 24-26 | మి.ట |
| యంత్ర నిర్మాణం | 1600 | కోట్ల ఉత్పత్తి |
| రైల్వే రవాణా (కార్గో) | 380-420 | మి.ట. |
| ఆహారధాన్యాలు | 125 | మి.ట. |
| ఎగుమతులు | 1300 - 1400 | కోట్ల రూపాయలు. |

దీర్ఘకాలిక ప్రణాళిక పరంగా 3వ ప్రణాళిక యిట్లా చెప్పడం జరిగింది. "ప్రత్యేక పథకాలతోనూ మరియు విధానాలతో కూడుకున్నట్టి ఒక దీర్ఘకాలిక ప్రణాళిక, ఒక దేశం యొక్క ప్రణాళికను విజయవంతంగా నడిపించాలంటే అత్యంత అవసరం. ముఖ్యంగా భారతదేశంలో పాతుకుపోయిన సామాజిక మరియు ఆర్థిక రుగ్మతలు, అత్యధికం మరియు పెరుగుతున్న జనాభా, మరియు విస్తృతంగా మారుతున్న పరిస్థితులలో దీర్ఘకాలిక ప్రణాళికావశ్యకత ఎంతైనా వుంది". అని వివరించింది **(Third Five Year Plan, p.30)**. ఈ ప్రణాళిక సహాయంతో అనేక ప్రాంతాలలో లభ్యమయ్యే వనరులను అభివృద్ధి పరచడంలో గల సాధనాసాధనాలు గుర్తించి అభివృద్ధిలో ఏర్పడే లాభాలను దేశం మొత్తం మీద విస్తరింపబడేలాగుచేసి ఆర్థిక వృద్ధిని మరింతగా పొందేలాగున కృషిచేయవలసివుంది. కాబట్టి దీర్ఘకాలిక ప్రణాళిక వేర్వేరు ప్రాంతాల అవసరాలు మరియు అభివృద్ధిపరంగా అవకాశాలను మేళవించి దేశాభివృద్ధికై సమైక్య ప్రయత్నం చేయడానికై ఆర్థిక-సామాజిక వృద్ధిపరంగా ఒక అభివృద్ధి విధానాన్ని అందించవలసి వుంటుందని 3వ ప్రణాళిక తలచింది. యిటువంటి ప్రయత్నంలో కేంద్ర, రాష్ట్ర, స్థానిక ప్రభుత్వాలు మరియు

వైజ్ఞానిక, ఆర్థిక మరియు సామాజిక రంగాలలో పరిశోధన చేసే సంస్థల మధ్యన నిరంతరం సహాయ సహకారాలు అందించుకోవలసివుంది. ఈ ప్రయత్నాల వల్ల దీర్ఘకాలిక ప్రణాళికకు కావలసిన సమాచారం అంది ప్రణాళికలో మార్పులు చేర్పులు చేసే అవకాశం వుంటుంది. ప్రణాళికా సంఘం ఈ దిశగా ప్రయత్నాలు అపుడే ప్రారంభించింది. 5వ ప్రణాళికాంతం వరకు ఒక దీర్ఘ కాలిక ప్రణాళికను ప్రవేశపెట్టే అవకాశం ద్వారా ఆర్థికాభివృద్ధిని దీర్ఘ కాలంలో సాధించే వీలుంది.

### 14.4.3 దీర్ఘకాలిక ప్రణాళిక : 4వ పంచవర్ష ప్రణాళిక (1969-1974):

దీర్ఘకాలిక ప్రణాళిక (**Long Term Perspective Plan**) గురించిన మొదటి ప్రయత్నం 3వ ప్రణాళిక ఎట్లా చేపట్టారో గడిచిన పేజీల్లో చూశాము. ఈ మొదటి ప్రయత్నం దీర్ఘకాలిక ప్రణాళికా పరంగా ఒక ప్రారంభం మాత్రమే. అయితే దీర్ఘకాలిక ప్రణాళికకు ఒక ఖచ్చితమైన దిశను నిర్ణయించింది మాత్రం 4వ పంచవర్ష ప్రణాళిక.

నిజ ఆదాయం పరంగా 3వ ప్రణాళికలో చేసిన దీర్ఘకాల అంచనాలు 1973-74 సం॥కి అంటే 4వ ప్రణాళిక చివరకి అంచనాలుగా మిగిలిపోయాయి. అంటే పెరుగుదల ఆశించిన దానికంటే తక్కువగా వుందన్నమాట. 2వ ప్రణాళిక మరియు 3వ ప్రణాళికలో దీర్ఘకాల అంచనాల ప్రకారం రాగల 20 సం॥లలో (2వ ప్రణాళికనుండి) నిజతలసరి ఆదాయం డబుల్ అవుతుందని అనుకోవడం జరిగింది. 3వ ప్రణాళికలో దీర్ఘకాల లక్ష్యమైన 6 శాతం వృద్ధిరేటు ముఖ్యంగా జనాభా యొక్క వృద్ధిరేటుని, దాని పెరుగుదలని నియంత్రించడానికి చేసిన ప్రయత్నమే. అయితే ఆర్థిక వ్యవస్థలో పురోగతి ఆశించినంత ఫలితాలనివ్వలేదు.

వేర్వేరు రంగాల ఉత్పత్తి లక్ష్యాలను దృష్టిలో వుంచుకుంటే, ఆర్థిక వ్యవస్థ వృద్ధిరేటుని సంవత్సరానికి 5.5 శాతం చొప్పున సాధించగలదని 4వ ప్రణాళిక నిర్ణయించింది. ఎప్పుడు అంటే 1969 నుండి 1974 వరకు. దీర్ఘకాలిక లక్ష్యం విషయానికొస్తే అంతాకూడా పెట్టుబడి మీద ఆధారపడివుంటుంది. దేశంలోని అన్ని రంగాలలోనూ సాధించిన ప్రగతి, మరియు జనాభా పెరుగుదలరేటుని బట్టి దీర్ఘకాలిక వృద్ధిరేటుని 6.2 శాతంగా నిర్ణయించడం జరిగింది. అంటే 5వ ప్రణాళికను దాటి 1980-81వరకు సాధించగలదని అంచనా. దీని ఆధారంగా, నికరదేశీయ ఉత్పత్తి (**Net Domestic Product NDP**), 1968-69 ధరలలో 1980-81 సం॥నాటికి రూ. 58,200 కోట్లకి పెరగగలదని అంచనా. అంటే 1968-69తో పోలిస్తే 2 రెట్లు పెరగగలదని అర్థం. యిక తలసరి ఆదాయం 1968-69లో రూ. 552 వుండగా 1980-81కి రూ. 844 అవ్వగలదని అంచనావేయడం జరిగింది. మారిన పరిస్థితులలో, 3వ ప్రణాళిక యొక్క దీర్ఘకాలిక (1975-76) లక్ష్యమైన నిజ ఆదాయ వృద్ధిని 1975-76 తర్వాత 3 లేక 4 సం॥లలో సాధించే వీలుందని 4వ ప్రణాళిక పేర్కొంది.

#### 14.4.3.1 స్థూల ఆర్థిక అంచనాలు : 4వ ప్రణాళిక:

దీర్ఘకాలిక ప్రణాళికలో భాగంగా 1968-69 నుండి 1980-81 వరకు అంటే 12 సం॥లు తీసుకోవడం జరిగింది. 1980-81 నాటికి ఆదాయస్థాయిలో లక్ష్యాన్ని చేరుకోవడానికి, ఆ సం॥ తర్వాత 6.5 శాతం వృద్ధిని సం॥కి సాధించడానికి, నికరపెట్టుబడి రేటు 3వ ప్రణాళికాంతానికి వున్న 11.2 శాతం (**NNP** లో శాతం) 4వ ప్రణాళికాంతానికి 14.5 శాతంగాను మరియు 1980-81 నాటికి 17-18 శాతంగా వుండగలదని అంచనాలు తయారుచేయడం జరిగింది. ఈ వృద్ధిని సాధించడానికి తగినంత పొదుపు పెట్టుబడులలో పెరుగుదల సాధింపబడి తద్వారా ఉత్పాదక సామర్థ్యాన్ని పెంచే వీలుంది. ఈ క్రింది పట్టిక దీర్ఘకాలిక లక్ష్యాలు ఈయబడ్డాయి.

**(Projections of NDP and Expenditure)**

**పట్టిక-1 నికర దేశీయోత్పత్తి మరియు వ్యయం, 1968-69 నుండి 1980-81**

**(అంచనాలు)**

**రు. '00 కోట్లలో (1968-69 ధరలలో)**

| | వివరం | 1968-69 | 1980-81 | వృద్ధి శాతం |
|---|---|---|---|---|
| 1. | నికర దేశీయోత్పత్తి (ఉత్పత్తి కారకాల ఖర్చుపరంగా) | 290.7 | 582.2 | 200 |
| 2. | నికర దేశీయ వ్యయం | 320.7 | 642.4 | 200 |
| | పైదానిలో: నికర పెట్టుబడి వ్యయం | 32.3 | 102.5 | 317 |
| 3. | నికర దేశీయ తలసరి ఉత్పత్తి (రూపాయలలో) | 552 | 844 | 153 |
| 4. | జనాభా (సం॥ మధ్యస్థంలో) (అంచనా), (మిలియన్లు) | 527 | 690 | 131 |

<u>మూలం</u> : 4వ పంచవర్ష ప్రణాళిక, **p.** 32.

5వ ప్రణాళిక తర్వాత (74-79) పొదుపు పెరిగే సూచనలు వుండి విదేశీ అప్పుల మీద ఆధారపడడం తగ్గడమే కాకుండా విదేశీ అప్పులను తీర్చే పరిస్థితి కూడా వుందని అంచనాలు తెలియజేస్తున్నాయి. పెట్టుబడి దేశీయంగా పెరగగలదు. పై పట్టికలో పెట్టుబడి 1968-69 నుండి 1980-81 కాలంలో 317 శాతం పెరగగలదని సూచిస్తోంది. ప్రతియేటా పెరిగిన ఆదాయంలో 25 శాతం పొదుపుచేస్తే ప్రణాళికావసరాలు తీరే పరిస్థితి వుంటుందని నాల్గవ ప్రణాళిక చెప్పడం జరిగింది. ఆదాయం పెరుగుదలతో పోలిస్తే పొదుపు వేగంగా పెరగడంవల్ల సమిష్ఠి వినియోగం నెమ్మదిగా పెరిగే అవకాశం వుంది. వినియోగం 5.3 శాతం పెరిగితే ఆదాయం 6 శాతం చొప్పున సం॥కి పెరుగుదల వుండగలగదని అంచనా. పబ్లిక్ వినియోగం ప్రైవేటు వినియోగంతో పోలిస్తే వేగంగా పెరగగలదని ఆశించదమైనది. (1968-69 నుండి 1980-81 కాలంలో). పబ్లిక్ వ్యయాన్ని విద్య, ఆరోగ్యం, మరియు సామాజిక సేవలపై ఖర్చు చేయడం వల్ల దేశీయ ఉత్పాదకత పెరిగే అవకాశముందని 4వ ప్రణాళిక యొక్క దీర్ఘకాల అంచనాలు చెబుతున్నాయి. జనాభా పెరుగుదలని దృష్టిలో వుంచుకుని సమసమాజ స్థాపన దిశగా నడిపించడానికి ప్రభుత్వ వ్యయంలో 8-9 శాతం పెరుగుదల రేటు సాధించవలసిన అవసరాన్ని ప్రణాళిక గుర్తించింది. ప్రభుత్వ వినియోగం 1968-69లో రూ. 3100 కోట్లనుండి 1980-81లో 6200 కోట్లకి పెరిగింది. అంటే 12 సం॥లలో ప్రభుత్వ వ్యయం 200 శాతం పెరిగింది.

ఇక ప్రైవేటు వినియోగం 12 సం॥లలో (1968-69 నుండి 1980-81) 86 శాతం పెరగగలదని అంచనా. 1968-69లో రూ. 25740 కోట్లుండగా 1980-81లో రూ. 47790 కోట్లకి పెరిగింది. తలసరి వినియోగం యిదేకాలంలో రూ. 488 నుండి రూ. 693 కి పెరగగలదని లెక్కవేయడం జరిగింది. అయితే పేద ప్రజానీకం యొక్క వినియోగం బాగా తక్కువ వున్నట్లు 4వప్రణాళిక గుర్తించింది. గ్రామీణ ప్రాంతాలలో అత్యంత పేద ప్రజల తలసరి వినియోగం మొత్తం గ్రామీణ సగటు వినియోగంలో 35 శాతం వుంది. అదే పట్టణ ప్రాంతాలలో అత్యంత పేదరిక ప్రజల తలసరి వినియోగం పట్టణ తలసరి వినియోగంలో 28 శాతం వుంది. ఈ పేదల్లో అత్యధికులు ఎవరంటే, ఏ అనాథలు (**destitutes**), అంగవికలురు, పెన్షన్ తీసుకునేవారు మొదలైనవారు

ఉన్నారు. వీరికి అభివృద్ధి ప్రణాళికలో తగిన కేటాయింపులు చేస్తే తప్ప ఆర్థికాభివృద్ధి యొక్క లాభాలు వీరికి అందవని 4వ ప్రణాళిక తీర్మానించింది.

**వ్యవసాయరంగం :**

4వ పంచవర్ష ప్రణాళికలో స్థిరీకరణతో కూడుకున్నట్టి వృద్ధి (**Growth with Stability**) దీర్ఘ కాలిక ప్రణాళిక యొక్క లక్ష్యంగా తీసుకోవడం జరిగింది. దీని అర్థం డిమాండుకు తగినవిధంగా వస్తు సప్లై ఉండవలసిన అవసరం ఉంది, పెట్టుబడి అవసరాలు పోగా, నిత్యావసరాలు పోగా, నిత్యావసర వస్తువుల ధరలు స్థిరీకరించవలసివుంది. అయితే ఆర్థిక వృద్ధి నిమిత్తం సాపేక్షధరలను సరళీకృతం చేయవలసిన అవసరం గురించి ప్రణాళిక ముచ్చటించింది. 60 శాతం గృహస్థుల వినియోగం, మరియు గృహస్థుల వస్తు వినియోగంలో 85 శాతం వ్యవసాయ ఉత్పత్తులైవున్నాయి. వ్యవసాయ ఉత్పత్తులకి డిమాండ్ సం॥కి 4.7 శాతం చొప్పున పెరగగలదని అంచనా వేయడం జరిగింది. ఇందు నిమిత్తమై వ్యవసాయ ఉత్పత్తి వేగంగా పెరగవలసివుందని ప్రణాళిక పేర్కొనడం జరిగింది. ఈ క్రింది పట్టికలో వ్యవసాయ ఉత్పత్తి అంచనాలు యివ్వబడ్డాయి.

**పట్టిక : వ్యవసాయోత్పత్తి అంచనాలు (1968-69 టు 1980-81)**

| పంట | 1968-69 మి.ట. ఉత్పత్తి (**production**) | 1980-81 మి.ట. ఉత్పత్తి (**production**) |
|---|---|---|
| చిరుధాన్యాలు (**Cereals**) | 83.6 | 148.6 |
| పప్పుధాన్యాలు (**Pulses**) | 10.4 | 18.6 |
| చమురుగింజలు (**oil seeds**) | 6.9 | 15.2 |
| చెరకు (**sugarcane**) | 12.0 | 22.0 |
| బట్ట (**Cotton**) | 0.95 | 1.98 |

మూలం : 4వ పంచవర్ష ప్రణాళిక, **p.** 36

స్థూల పంటభూమి (**Gross cropped area**) 1966-67లో 156.6 మి.హె.లుండగా 1980-81 నాటికి 188 మి.హెలకు పెరగగలదని అంచనా. ఇది సం॥కి 1.3 శాతంగా వుంటుంది. అంటే ఈ రేటు మొదటి మూడు ప్రణాళికల రేటుకి సమానమని చెప్పవచ్చు. ఈ క్రింది పట్టికలో స్థూల పంటభూమి అంచనాలు దీర్ఘ కాలిక ప్రణాళికలో భాగంగా యివ్వబడ్డాయి.

**పట్టిక : పంట భూమి యొక్క వృద్ధి, 1966-67 to 1980-81**

(మి.హె.)

| వివరం | 1960-67 | 1980-81 |
|---|---|---|
| నికర విత్తిన భూమి | 137 | 151 |
| స్థూల విత్తిన భూమి | 156.6 | 188 |
| స్థూల నీటిపారుదల భూమి (**Gross irrigated area**) | 32.8 | 58 |
| స్థూల నీటిపారుదల లేని భూమి | 123.8 | 130 |

మూలం: 4వ పంచవర్ష ప్రణాళిక, **p.** 36.

పారిశ్రామికాభివృద్ధి :

వ్యవసాయ రంగంతోపాటుగా పారిశ్రామికాభివృద్ధి సాధించినట్లయిన దేశం స్వావలంబన దిశగా ప్రయాణం చేస్తుంది. 4వ ప్రణాళికలో భాగంగా దీర్ఘకాలిక అభివృద్ధి అంచనాలు వ్యవసాయ ఉత్పత్తి పరంగా సానుకూల పడాలంటే పారిశ్రామికరంగం మొత్తం మీద 9 శాతం వృద్ధిని సాధించవలసివుంది అని 4వ ప్రణాళిక పేర్కొంది. ఈ ప్రణాళిక లక్ష్యం ఏమిటంటే దేశీయావసరాల నిమిత్తం దిగుమతులు తగ్గించాలని లక్ష్యంగా పెట్టుకోవడం జరిగింది. ముఖ్యంగా ఎరువులు, మెటల్స్, పెట్రోలియం మరియు యంత్ర సామాగ్రిని అధిక శాతం ఆనాడు దిగుమతి చేసుకోవడం జరిగేది. ఉదా॥కు 1968-69లో 60 శాతం ఎరువులు, 64 శాతం ముడిచమురు, 65 శాతం అల్లాయ్ స్టీల్, 74శాతం కాపరు, 79 శాతం న్యూస్‌ప్రింట్‌లను దిగుమతుల ద్వారా భర్తీచేయడం జరిగింది. దేశీయ ఉత్పత్తిని ఈ రంగాలలో పెంచాలని 4వ ప్రణాళిక నిర్ణయించింది. దీర్ఘ ప్రణాళికలో భాగంగా, వేర్వేరు రంగాల ప్రాముఖ్యత నికర దేశీయోత్పతితలో 1968-69 నుండి 1980-81 కాలంలో ఎట్లా వుంటుందో ఈ క్రింది పట్టిక ద్వారా తెలుస్తుంది.

**పట్టిక : నికర దేశీయోత్పత్తిలో రంగాల వాటాలు (1968-69 నుండి 1980-81)**

రు. వందల కోట్లలో (1968-69 ధరలలో)

| రంగం | 968-69 | 1980-81 | వృద్ధి సూచిక 68'-69 టు 80-81 |
|---|---|---|---|
| వ్యవసాయం మరియు దాని అనుబంధ పరిశ్రమలు | 148.6 | 254 | 171 |
| మైనింగ్, ఉత్పాదక రంగం, మరియు నిర్మాణరంగం | 55.0 | 150 | 273 |
| ఇతరములు | 87.1 | 178 | 204 |
| నికరదేశీయోత్పత్తి | 290.7 | 582 | 200 |

మూలం : 4వ ప్రణాళిక, p. 39

దిగుమతుల ప్రభావాన్ని తగ్గించి దేశీయావసరాలను మరింతగా తీర్చుకునేందుకు దీర్ఘకాలిక ప్రణాళికలో భాగంగా ఈ క్రింది పట్టికలో చూపబడినట్లుగా వస్తూత్పత్తిని చేపట్టవలసి వుంది అని 4వ ప్రణాళిక పేర్కొంది.

**పట్టిక : ఎన్నిక చేసిన వస్తువుల అవసరమైన ఉత్పత్తి స్థాయి 1968-69 నుండి 1980-81**

| వస్తువు | | 1968-69 | 1980-81 |
|---|---|---|---|
| ఆహారధాన్యాలు | మి.టన్నులు | 94 | 167 |
| చెరకు | మి.ట. | 12 | 22 |
| చమురుగింజలు | మి.ట. | 6.9 | 15.2 |
| పంచదార | వేల.ట. | 3559 | 7500 |
| పేపరు | " | 647 | 1500 |

| | | | |
|---|---|---|---|
| న్యూస్ ప్రింట్ | " | 31 | 350 |
| నైట్రోజన్ ఎరువులు | " | 541 | 6400 |
| పాస్ఫేటిక్ ఎరువులు | " | 210 | 2500 |
| బొగ్గు | మి.ట. | 71.5 | 145 |
| పెట్రోలియం | మి.ట. | 15.4 | 46 |
| విద్యుచ్ఛక్తి | BKWW | 51.7 | 180 |
| ముడి ఇనుము | మి.ట. | 28.1 | 83 |
| సిమెంట్ | " | 12.2 | 32 |
| అల్యూమినియం | వేల.ట. | 125.3 | 500 |
| యంత్రపనిముట్లు | మిలియన్ రూపాయలు | 247 | 1150 |
| వాణిజ్య వాహనాలు . | వేల సంఖ్య | 35.6 | 175 |

దీర్ఘ కాలిక ప్రణాళికలో భాగంగా మెటల్స్, కెమికల్స్ మరియు యంత్ర సామాగ్రిని దేశీయంగా తయారుచేయడం పరంగా అంచనాలు గడిచిన పట్టికలో చూసాము. దీనిద్వారా దిగుమతులు తగ్గే అవకాశం వుంది. అయితే కొన్ని కీలకవస్తువుల విషయంగా దిగుమతులు పెరగవలసిన ఆవశ్యకతను 4వ ప్రణాళిక గుర్తించింది. యిందులో ఎరువులకు సంబంధించిన వస్తువులు, నాన్-ఫెర్రస్ మెటల్స్, ముడిచమురు మొదలైన వస్తువుల దిగుమతులు పెంచవలసివుంది. ఉదా॥కి. మెటల్స్ యొక్క దిగుమతులు 1967-68లో 200 కోట్లు నుండి 1980-81లో 450 కోట్లకి పెరగవలసివుంది. అలాగే యంత్ర సామాగ్రి 517 కోట్ల నుండి 1080 కోట్లకి, ముడిచమురు 125 కోట్లనుండి 330 కోట్లకి, ఎరువుల సామాగ్రి 212 కోట్లనుండి 430 కోట్లకి దిగుమతులు పెరగవలసిన అవసరం వుంది అని 4వ ప్రణాళికా అంచనాలు తయారుచేసింది.

దిగుమతులు పెంచుకునే సామర్ధ్యం దేనిమీద ఆధారపడి వుంటుందంటే ఎగుమతులు 'ఏ స్థాయిలో పెరుగుతున్నాయి' అనే దానిపై ఆధారపడి వుంటుంది. ఎగుమతులు పెరిగితే దిగుమతులను సమర్ధవంతంగా పెంచుకునే వీలుంది. భారతదేశ వాటా ప్రపంచ ఎగుమతులలో 1 శాతంకన్నా చాల తక్కువ. ఎగుమతులను ఎంత అభివృద్ధి పరుద్దామన్ననూ, భారతదేశ వాటా 1980-81లో ప్రపంచ ఎగుమతులలో ఏ మాత్రం మార్పు చెందదు. 1968-69 నుండి 1980-81లో ఎగుమతుల సాంవత్సరిక రేటు 7 శాతం మాత్రమే. దీర్ఘకాలిక అంచనాలు ఎగుమతుల పరంగా ఈ క్రింది పట్టికలో యివ్వడం జరిగింది.

**పట్టిక : ఎగుమతుల అంచనాలు, 1968-69 టు 1980-81**

(రు. కోట్లలో)

| వస్తువు | 1968-69 | 1980-81 | సాంవత్సరిక పెరుగుదలరేటు |
|---|---|---|---|
| 1. వ్యవసాయం మరియు దాని అనుబంధ పరిశ్రమలు | 450 | 958 | 6.5 |
| --- టీ | 156 | 190 | 1.7 |
| 2. మినరల్స్ | 132 | 316 | 7.6 |
| --ముడి ఇనుము | 88 | 252 | 9.2 |
| 3. ఉత్పాదక పరిశ్రమలు | 704 | 1639 | 7.3 |
| 4. ఇతరములు | 74 | 107 | 3.1 |
| 5. మొత్తం ఎగుమతులు | 1360 | 3020 | 6.9 |

<u>మూలం</u> : 4వ పంచవర్ష ప్రణాళిక, దీర్ఘకాల అంచనాలు, **p.** 43-44.

దీర్ఘకాల ప్రొజక్షన్స్‌లో పొదుపు పరంగా అంచనాలను కూడా 4వ ప్రణాళిక తయారుచేసింది. వాటిని ఈ క్రింది పట్టికలో పొందుపరచటం జరిగింది.

**రంగాలవారీగా జాతీయాదాయంలో నికర దేశీయ పొదుపు నిష్పత్తి**

**1968-69 నుండి 1980-81**

| రంగాలు | 1968-69 | 1980-81 |
|---|---|---|
| గృహరంగం | 6.4 | 8.4 |
| వ్యాపారరంగం | 1.0 | 1.4 |
| ప్రభుత్వ రంగం | 1.4 | 8.2 |
| మొత్తం దేశీయపొదుపు | 8.8 | 18.0 |

గృహరంగంలో పొదుపుని ఉపాంత పొదుపురేటు **(Marginal Savings Rate)** వ్యయార్హ ఆదాయంలో 12 శాతం వుంటుందనుకుని అంచనావేయడం జరిగింది. వ్యాపారరంగంలో దగ్గరే అట్టిపెట్టుకున్న లాభాలను **(Retained Profits)** ఉత్పాదక రంగం యొక్క వృద్ధిపరంగా చేసిన అంచనాలతోను మరియు ఉపాంత పొదుపు రేటు తోను సంబంధికరించి పొదుపుని అంచనా వేయడం జరిగింది. మొత్తం పొదుపుతో పోలిస్తే వ్యాపార రంగ పొదుపు వేగంగా పెరగగలదని లెక్కవేయడం జరిగింది. 1980-81కి నాటికి వ్యాపారరంగం యొక్క పొదుపులో పెరుగుదల కేవలం 1.4 శాతం మాత్రమే వుందని గ్రహించవచ్చు. పబ్లిక్ పొదుపు విషయాలు, పబ్లిక్‌రంగ సంస్థల యొక్క లాభార్జన విషయంలో ప్రణాళిక యొక్క అంచనాలు చూసినట్లయితే పెరిగే పోకడలు కనబడుతున్నాయి. ఈ లాభార్జనని పబ్లిక్ రంగ సంస్థలు పెట్టిన పెట్టుబడితో పోల్చి అంచనాలు తయారు చేయడం జరిగింది.

తర్వాత దీర్ఘకాల ప్రణాళికలో భాగంగా మానవ వనరుల ప్రణాళిక (**Man Power Planning**) గురించిన ప్రస్తావన కూడా వుంది. మానవ వనరుల విషయంలో దీర్ఘకాల ప్రతిపాదనలు మరియు అవసరాలను బట్టి ప్రస్తుత నిర్ణయాలు రూపుదిద్దుకుంటాయి. ఇక్కడ, ఇంజనీరింగ్ మరియు మెడికల్ విద్యలో విద్యార్థుల సంఖ్య నిర్ణయించడం ముఖ్యమైన విషయం. మానవ వనరుల శిక్షణా సౌకర్యాలు 3వ ప్రణాళికలో చేసిన నిర్ణయాల ఆధారంగా ఇంజనీరింగ్ మరియు మెడికల్ ఉద్యోగుల కొరత 4వ ప్రణాళికలో లేకపోయింది. ఇదే మాదిరిగా 5వ ప్రణాళికా లక్ష్యాలను అధిగమించడానికి వీలవుతుంది. మానవ వనరుల అభివృద్ధి పరంగా యిటువంటి దీర్ఘకాలిక ఆలోచన తప్పనిసరి.

దీర్ఘకాలిక అంచనాలలో భాగంగా 4వ ప్రణాళిక ఎన్నో ఇతర విషయాలనుకూడా పరిశీలించడం జరిగింది. వీటిలో పారిశ్రామికీకరణ దేశీయ డిజైన్ వ్యవస్థలో సాధించే ప్రయత్నం చేయడం, సహజవనరుల అన్వేషణ జరపడం, వైజ్ఞానిక పరిశోధనలు చేపట్టటం, కాలుష్యాన్ని నివారించడం, మొదలైనవి వున్నాయి.

ఆర్థికాభివృద్ధిపై దీర్ఘకాలిక ఆలోచన ఎందుకు అవసరమైనదంటే, ప్రణాళికా లక్ష్య సాధనయొక్క స్వభావాన్ని మరియు పరిమాణాన్ని కొలిచేటందుకు వీలుగా దీర్ఘకాలిక అంచనాలు తయారవుతున్నాయి. ఈ విధమైన అంచనాలు లేదా లెక్కలు ద్వారా కొన్ని రంగాలలో ఆశించిన ఫలితాలు పొందడానికి ఎక్కువ కాలంపట్టే అవకాశం వుండడం చేత ప్రస్తుత నిర్ణయాలను తీసుకునే ప్రయత్నంలో మార్గదర్శకం చేస్తాయి. యిటువంటి రంగాలు అశ్రద్ధ చేయబడొచ్చు. ఎందుకంటే భవిష్యత్ అవసరాల పరంగా వత్తిడిని ప్రస్తుత కాలంలో తీవ్రంగా అనుకోకపోవడంచేత దీర్ఘకాలం పట్టే అవసరాలను వదిలివేయడం జరుగుతుంది.

దీర్ఘకాలంలో పథకరచన మూలంగా, 6 శాతం వృద్ధి కొన్ని సం॥లపాటు నిలకడగా సాధించినట్లైతే, దీనిమూలంగా ప్రజల యొక్క జీవనస్థితిగతులు మరియు జీవన ప్రమాణ స్థాయిలలో చెప్పుకోదగ్గ మార్పులు ఏర్పడతాయి. ఉదా॥కి జనాభా వృద్ధి రేటు పడిపోతుందని దీర్ఘకాలిక ప్రణాళికలో భాగంగా అనుకోడం జరిగిందని అనుకుంటే అభివృద్ధిని సాధించే వీలుంటుంది. 12 సం॥ల కాలంలో (1968-69 **to** 1980-81) సాంవత్సరిక వృద్ధిరేటు గడిచిన పేజీల్లో అనుకున్నట్లుగా 6 శాతం కాకుండా 7.2 శాతం అయితే 1980-81 సం॥కి చేసిన ఆదాయ, ఉత్పత్తి లక్ష్యాలను 2 సం॥లు ముందుకు జరిపినట్లయితే, అంటే 1978-79 కి జరపవలసివుంటుంది. యిలా రేటుని శీఘ్రతరం చేయడంవల్ల అనేక సమస్యలు ఉత్పన్నమవుతాయి. అవి ఖచ్చితమైన దీర్ఘకాలిక ఆలోచన, మంచి ప్రణాళిక, సరిపడే విధానాలు, పెరిగిన పెట్టుబడి, మరియు పెరిగిన విదేశీ మారక ద్రవ్యనిల్వలు. వాటావల్ల ఆర్థికవృద్ధి వేగిరపరచబడుతుంది.

దీర్ఘకాలిక ప్రణాళికా విభాగం (**Perspective Planning Division**) 4వ ప్రణాళికను తయారుచేస్తూ దేశంలో 80 శాతం మంది ప్రజానీకం నెలకు కనీసం రూ. 35 సంపాదించలేని స్థితిలో వున్నారు, అంటే పేదరిక రేఖ దిగువన వున్నారు. 1960-61 ధరలలో, దీనిని ఆధారంగా చేసుకుని, 1975 నాటికి జీవన ప్రమాణ స్థాయిని పెంచి పేదవారు కనీసం రూ. 35 నెలకు పొందాలంటే జాతీయాదాయం 400 శాతంగాని, 1961-75 కాలంలో జాతీయాదాయం 10 శాతం సాంవత్సరిక పెరుగుదలను కాని సాధించవలసి వుంది. అంతేకాకుండా, 1966-1975 (4,5 పంచవర్ష ప్రణాళికా కాలాల్లో) కాలంలో 12 శాతం చొప్పున జాతీయాదాయం వృద్ధిని సాధించవలసి వుంది. ఈ పీరియడ్ యింకాస్త పొడిగించి 1981 వరకు చూసినట్లయిన 8 శాతం సాంవత్సరిక పెరుగుదల రేటుని సాధించవలసి వుంది. అంటే 1966-1981 కాలం అనమాట (**Perspectives of Development, 1961-76, Implications of planning for a minimum standards of living, 1962, p.10** ). జీవన ప్రమాణ స్థాయి రూ. 20/- నెలకు, ఒక వ్యక్తికి, వుండాలని 1975-76 కల్లా ఈ స్థాయిని సాధించాలని రాజకీయ నిర్ణయాన్ని కేంద్ర ప్రభుత్వం తీసుకోవడం

జరిగింది. ఆనాడు వున్న పరిస్థితులను దృష్టిలో వుంచుకుంటే 4,5 పంచవర్ష ప్రణాళికలలో 7 శాతం వృద్ధిరేటుని సాధిస్తే 1975-76కి అట్టడుగు 20 శాతం ప్రజానీకానికి 20 రూ॥ల కన్నా తక్కువ సంపాదించే శక్తి కలిగివుంటారు. అందుకని 1966-76 కాలంలో జాతీయాదాయ వృద్ధిరేటు 7 శాతంతోపాటు కేంద్ర ప్రభుత్వం ప్రత్యేక పథకాల ద్వారా ప్రజలకి (అట్టడుగు బీదవారికి) నెలకు 1 వ్యక్తికి కనీసం రూ 20/- సంపాదించే శక్తిని కల్పించవలసివుందని **PPD** పేర్కొంది. యింకనూ, 3వ పంచవర్ష ప్రణాళిక లక్ష్యం అయిన 7 శాతాన్ని పూర్తిగా సాధించబడలేదు కాబట్టి, ఆ సమస్యని అంటే లక్ష్యానికి (7%) సాధించిన దానికి మధ్యన తేడాని అధికమించడానికి **PPD**. ఏమందంటే 1966-76 (4,5 ప్రణాళికా కాలాల్లో) జాతీయాదాయ వృద్ధిరేటు 7 శాతం కాకుండా 7.5 శాతం కాని, 7.7 శాతం కాని వుండాలని ఆలోచన చేసింది.

**PPD** ప్రణాళికను తయారు చేయడంలో అనుసరించే విధానం ఏంటంటే దేశం ఆర్థిక వ్యవస్థ మొత్తం మీద (**Macro level**) అంచనాలు తయారు చేస్తుంది. అటుతర్వాత, సూక్ష్మస్థాయిలో (**Micro level**) వస్తునిల్వలను (**Material Balances**) తయారుచేస్తుంది. వస్తునిల్వలు అంటే "ఒక వస్తు పరం వేర్వేరు రంగాలనుండి ఉండే డిమాండు". దీంతోపాటుగా వస్తునిల్వలలో ఏం తెలుస్తుందంటే, ఆ మొత్తం డిమాండ్‌ని ఎట్లా తయారవుతుంది మరియు దిగుమతుల్లో ఆ వస్తువు పరంగా ఏవైనా ఉన్నాయా. ఈ విషయాలన్నింటిని **PPD** నిర్ణయిస్తుంది. **PPD** తయారుచేసిన వస్తు నిల్వలు ముఖ్య కీలక వస్తువుల పరంగా వుంటాయి. ఉదా॥ బొగ్గు, పెట్రోలియం, విద్యుచ్ఛక్తి, ముడు ఇనుము, లైమ్‌స్టోన్, సిమెంట్, బాక్సైట్, జిప్సమ్, ఉప్పు, పారిశ్రామిక గ్యాసెస్, రబ్బరు, కాల్షియమ్ కార్బైడ్, మెథనాల్, స్టీల్, అల్యూమినియం, కాపర్, సీసం, మొదలైనవి.

ఈ వివరాలతో పంచవర్ష ప్రణాళిక మెమోరాండమ్ (**Memorandum of Five Year Plan**) ప్రచురించడం జరుగుతుంది. దానిని వేర్వేరు కమిటీలలో సుదీర్ఘంగా చర్చించి **PPD** డ్రాఫ్ట్‌ప్లాన్‌ని తయారుచేస్తుంది. **PPD** సెప్టెంబర్ 1966లో 4వ ప్రణాళికను ప్రచురించింది. దాని పేరు " **The Draft Fourth Plan : Material and Financial Balances**" యిదే చివరగా మార్పులు చేర్పులలో 4వ పంచవర్ష ప్రణాళికగా మారుతుంది.

### 14.4.4 దీర్ఘకాలిక ప్రణాళిక 6వ పంచవర్ష ప్రణాళిక (1980-85):

6వ పంచవర్ష ప్రణాళిక 15 సం॥ల దీర్ఘ కాలిక ప్రణాళిక ఆధారంగా రూపొందించబడింది. ఈ దీర్ఘ కాలిక ప్రణాళికాలోచన ప్రకారం 6వ ప్రణాళికను కలుపుకుంటూ 1980 నుండి 1995 వరకు ఒక దీర్ఘ కాల ప్రణాళిక తయారుచేసి లక్ష్యాలు నిర్ణయించడం జరిగింది. ఈ సుదీర్ఘ ప్రణాళిక పేదరిక నిర్మూలన, లాభసాటి ఉపాధికల్పన మరియు సాంకేతిక మరియు ఆర్థిక స్వావలంబన మొదలైన లక్ష్యాలను సాధిస్తూ వేగవంతమైన ఆర్థిక పురోభివృద్ధి సాధించాలని ఆకాంక్షించింది. ఇక్కడ ముఖ్యంగా రెండు ప్రణాళికా లక్ష్యాలున్నాయి. అవి (i) అధిక ఆర్థిక వృద్ధిరేటు మరియు (ii) పేదరికం మరియూ నిరుద్యోగితలను పురోగామిగా తగ్గించడం ఈ ఉద్దేశ్యంగా 10 అతి ప్రధానమైన లక్ష్యసాధనని 6వ ప్రణాళిక సూచిస్తోంది. అవి :

(i) వనరుల వినియోగంలో మెరుగైన సమర్థత (**efficiency**) మరియు మెరుగైన ఉత్పాదకతలలో ఆర్థిక వృద్ధిరేటుని చెప్పుకోదగిన విధంగా పెంచడం,

(ii) ఆర్థిక మరియు సాంకేతిక స్వావలంబనను సాధించే ప్రక్రియలో ఆధునికరణ వ్యవస్థను బలోపేతం చేయడం,

(iii) పేదరికం మరియు నిరుద్యోగిత ప్రభావాన్ని పురోగామిగా తగ్గించడం

(iv) దేశీయ ఇందన వనరులను వేగంగా అభివృద్ధి పరచడం,

(v) కనీస అవసరాల పథకాన్ని (**Minimum Needs Programme**) దేశం మొత్తం మీద విస్తరింపజేస్తూ కాలానుగుణంగా, ఆర్థికంగాను మరియు సామాజికంగాను వెనుకబడిన ప్రజల జీవన స్థితిగతులను ప్రత్యేకించి మెరుగుపరచి దేశ ప్రజల జీవన నాణ్యతను పెంచడం.

(vi) ప్రభుత్వ పథకాలు మరియు సేవలు పేద ప్రజల వైపు ఎక్కువగా మొగ్గు చూపే విధంగా తయారుచేసి ఆర్థిక అసమానతలను నివారించాలి, అంటే పురోగామిగా తగ్గించాలి.

(vii) ప్రాంతీయ అసమానతలను పురోగామిగా తగ్గించి అభివృద్ధి పరమైన మరియు సాంకేతిక పరమైన లాభాలను అందించాలి.

(viii) జనాభా పెరుగుదలను అరికట్టి, "చిన్న కుటుంబమే చింతలు లేని కుటుంబం" అన్న విధానాన్ని విస్తృతపరచాలి.

(ix) స్వల్పకాలిక మరియూ దీర్ఘకాలిక లక్ష్యాలను సమన్వయంచేసి పర్యావరణాన్ని కాపాడి మెరుగుపరచాలి.

(x) అభివృద్ధి విధానంలో ప్రజలందరూ క్రియాశీలక పాత్ర పోషించేలాగున చెయ్యాలి.

ఈ క్రింది పట్టిక ఎన్నికచేసిన ఆర్థిక మరియు సామాజిక సూచికల సమాచారాన్ని 6వ ప్రణాళిక కాలం ( 1979-80 టు 1984-85) పరంగాను మరియు దీర్ఘకాలిక ప్రణాళిక పరంగాను (1981-95) యివ్వబడింది.

ఈ పట్టికలో చూసినట్లయితే, 6వ ప్రణాళిక స్థూల దేశీయోత్పత్తిలో 5.2 శాతాన్ని, తలసరి ఆదాయంలో 3.3 శాతాన్ని మరియు తలసరి కుటుంబ వినియోగంలో 2.8 శాతంని లక్ష్యంగా పెట్టుకుంది. 1950-51 నుండి 1978-79 వరకు స్థూల దేశీయోత్పత్తిలో 3.5 శాతం మరియు తలసరి ఆదాయంలో 1.4 శాతం సాధించడం జరిగింది. 6వ ప్రణాళికా కాలంలో లక్ష్యంగా పెట్టుకున్న వృద్ధిరేట్లను సాధించాలంటే అభివృద్ధి ఎంతో వేగాన్ని పుంజుకోవాల్సి వుంది.

**పట్టిక - దీర్ఘకాలిక అభివృద్ధి లక్ష్యాలు 1979-80 నుండి 1994-95**

**ఆర్థిక మరియు సామాజిక సూచికలు**

| వివరం | 1979-80 | 1984-85 | 1994-95 |
|---|---|---|---|
| | రూ. | రూ. | రూ. |
| 1. స్థూల దేశీయోత్పత్తి (రూ. కోట్లలో) (1979-80 ధరలలో) | 97051 | 125050 (5.2) | 213600 (5.5) |
| 2. తలసరి స్థూలదేశీయోత్పత్తి | 1484 | 1744 (3.28) | 2534 (3.81) |
| 3. తలసరి నెలసరి వినియోగ వ్యయం (రూ.) | 95.6 | 109.7 (2.79) | 152.0 (3.32) |
| 4. పేదరిక రేఖ దిగువన వున్న జనాభా శాతం | 48.4% | 30.0% | 8.8% |
| 5. ఉపాధికల్పన (మిలియన్ ప్రమాణ వ్యక్తిత్వ సంవత్సరాలు)* | 151 | 185 | 248 |

| | | | |
|---|---|---|---|
| 6. నెలసరి తలసరి వినియోగం: | | | |
| (i) ఆహారధాన్యాలు (కి.గ్రా) | 12.95 | 14.32<br>(2.03) | 25.50<br>(0.80) |
| (ii) పంచదార (కి.గ్రా) | 0.68 | 0.79<br>(3.00) | 1.15<br>(3.82) |
| (iii) బట్ట (మీటర్లు) | 0.85 | 0.92<br>(1.60) | 1.41<br>(4.36) |
| (iv) విద్యుచ్ఛక్తి (కి.వా. అవర్స్) | 14.27 | 22.19<br>(9.23) | 39.05<br>(5.81) |
| 7. తలసరి విలువ ఆధారిత విద్య (రూ.) | 20.03 | 24.07<br>(4.00) | 36.06<br>(4.00) |
| 8. వయోపరిమితి (సం॥లు) | | | |
| పురుషులు | 52.6 | 55.1 | 60.1 |
| స్త్రీలు | 51.6 | 54.3 | 59.8 |
| 9. పొదుపు (స్థూలదేశీయోత్పత్తిలో శాతం) (మార్కెట్ ధరలలో) | 21.24 | 24.48 | 27.52 |
| 10. పెట్టుబడి (స్థూల దేశీయోత్పత్తిలో శాతం) (మార్కెటు ధరలలో) | 21.76 | 25.11 | 26.92 |

* రోజుకి 8 గం॥లు పనిచేస్తూ సం॥లో 275 రోజులు ఉద్యోగంలో వుండాలి.

( ) బ్రాకెట్లలో ఉన్నవి సాంవత్సరిక కాంపౌండ్ వృద్ధి రేట్లు.

<u>మూలం</u> : 6వ పంచవర్ష ప్రణాళిక, p. 18.

### 14.4.5 దీర్ఘ కాలిక ప్రణాళిక – 10వ పంచవర్ష ప్రణాళిక (2002-03 నుండి 2006-07):

20వ శతాబ్దపు చివరి దశాబ్దంలో అభివృద్ధి ప్రణాళిక యొక్క పంథాలో మార్పువచ్చి ఆర్థికాభివృద్ధి ఉంటే ఒక్క వస్తుసేవల వృద్ధి మరియూ తలసరి ఆదాయ వృద్ధులే కాకుండా ఆర్థికాభివృద్ధిని మానవ శ్రేయస్సుని గరిష్ఠంచేసే ప్రక్రియగా గుర్తించి ప్రణాళిక యొక్క విధివిధానంలో చెప్పుకోదగిన మార్పు వచ్చింది. శ్రేయస్సు అంటే అన్ని వర్గాల ప్రజలకి ముఖ్యంగా పేదరిక రేఖ దిగువన వున్న ప్రజానీకానికి కావలసిన కనీస అవసరాలు పూర్తిగా అందడమే. ఈ కనీస అవసరాలలో ఆర్థికపరమైన వాటితోపాటుగా ఆరోగ్యం మరియు విద్య అందరికి అందాలి. అంటే ఆర్థికాభివృద్ధిని ప్రజల జీవన నాణ్యతలో కొలవాలన్నమాట. ఈ జీవన నాణ్యత అనగా ఆరోగ్యం, వయోపరిమితి, విద్య, మరియు నిలకడగా వుండే పర్యావరణం. ఆర్థికాభివృద్ధి స్థానే సాంఘికాభివృద్ధిని ప్రవేశపెట్టవలసి వుంటుంది. ప్రజలందరికి ఆర్థిక మరియు సాంఘికావసరాలు సమానంగా అందవలసివుందని 10వ పంచవర్ష ప్రణాళిక వివరించింది.

1980 దశాబ్దంలో స్థూల దేశీయోత్పత్తి (జి.డి.పి.) 5.7 శాతం వృద్ధిని సాధించగా ఆర్థిక సవరణలు ప్రారంభమైన తర్వాత దశలలో అనగా 8 మరియు 9వ ప్రణాళికా కాలంలో 6.1 శాతం వృద్ధి సాధించింది. ప్రపంచంలో వేగంగా వృద్ధిని సాధిస్తున్న 10 దేశాలలో ఇండియా స్థానాన్ని సంపాదించింది. ఇది ఎంతైనా ముదావహం. ఇతర విషయాల పరంగా కుడా భారత దేశం

అభివృద్ధిని సాధించింది. ఉదా॥ జనాభా వృద్ధిరేటు గడిచిన 4 దశాబ్దములలో మొదటిసారిగా 2 శాతం కన్నా పడిపోయింది. (అంటే 1.9 శాతం). చదువు వచ్చిన వారి శాతం 1991లో 52 వుండగా 2001కి 65 శాతంగా పెరిగింది. రాష్ట్రాలలో కూడా ఇదే విషయాన్ని గమనించగలం. ఇక ఇన్ఫర్మేషన్ టెక్నాలజీలో భారతదేశం ఇతరదేశాల పోటీని సమర్ధవంతంగా ఎదుర్కొనే స్థితికి జేరుకొంది. ఈ అభివృద్ధికి వ్యతిరేకంగా కొన్ని అంశాలు భారతదేశ ఆర్థికాభివృద్ధిని తగ్గించి వేశాయి అని చెప్పవచ్చు. ఉదా॥ 90 వ దశాబ్దంలో ఆశించిన దాని కంటే తక్కువగా ఉద్యోగిత కల్పింపబడింది. శిశుమరణాల రేటు ఎన్నో సం॥లుగా 1000కి 70 దగ్గర స్థిరంగా వుండిపోయింది. అంతేకాక, గ్రామీణ ప్రాంతాల్లో 60 శాతం కుటుంబాలకి పట్టణ ప్రాంతాల్లో 20 శాతం కుటుంబాలకి విద్యుచ్ఛక్తి సౌకర్యం లేదు. 60 శాతం మంది పట్టణ ప్రాంత వాసులకు మాత్రమే త్రాగునీటి సౌకర్యం కలుగజేయబడింది. అతి తక్కువ మందికి మాత్రమే ఇళ్ళలో సెప్టిక్ లెట్రిన్స్ వున్నాయి. ఈ విషయంగా గ్రామీణ ప్రాంతాలు యింకా దుర్భర పరిస్థితులలో వున్నాయి. భూ మరియు అడవుల సంపద నానాటికి తగ్గిపోతోంది. భూనీటి సంపద (**Ground Water Sources**) తగ్గిపోవడమే కాకుండా ప్రమాదకర స్థాయికి చేరుకోవడంవల్ల గ్రామీణ ఆర్థిక స్థితిగతులు దెబ్బతిన్నాయి. పట్టణాలలో కాలుష్య స్థాయి గణనీయంగా పెరిగిపోయింది. వీటన్నింటినీ 10వ ప్రణాళికలో ఎదుర్కోవలసి వుంది.

జనాభా పెరుగుదల రేటు తగ్గుదల ఉన్నప్పటికీ, శ్రామికవర్గ పెరుగుదలరేటు మాత్రం జనాభా పెరుగుదల రేటుకన్నా ఎక్కువగా వుంది. ఈ పరిస్థితి 1990 దశకంలో వుంది. అయితే అదృష్టంకొద్దీ నిరుద్యోగిత మాత్రం ప్రమాదకర స్థాయికి చేరుకోలేదు. ఈ పరిస్థితి అంటే కార్మకవర్గ పెరుగుదలరేటు పెరిగే సూచనలో వున్నాయి. ఎందుకంటే కార్మికులలో స్త్రీ కార్మికుల శాతం గణనీయంగా పెరిగింది. దీంతో నిరుద్యోగిత పెరిగే సూచనలున్నాయి. 1980 దశాబ్దంలోనూ మరియు 1990 ప్రారంభ దశాబ్దంలోనూ ఉపాధి అవకాశాలు 2 శాతం చొప్పున పెరగ్గా 1990 చివరి దశాబ్దంలో 1.1 శాతానికి పడిపోయింది. దీనివల్ల 2 మిలియన్ల కార్మికులు నిరుద్యోగులుగా మిగిలిపోతారు. ఒక సం॥కి 10వ ప్రణాళికాంతానికి బహిర్గత నిరుద్యోగిత (**Usual Principal and Subsidiary Status, UPSS basis**) 5 శాతానికి పెరిగిపోతుంది. (ప్రస్తుత రేటు 2.8 శాతం). ప్రస్తుత నిరుద్యోగిత అంటే అల్పఉద్యోగిత, మరియు నిరుద్యోగిత మొత్తం కలిపితే కార్మికులలో 9 శాతం వుంది. వీరిలో యువకుల శాతం 13. గ్రామీణ ప్రాంత యువకులలో అల్ప ఉద్యోగిత 1990 దశకం మధ్యస్థంలో బాగా పెరిగింది. మొత్తం నిరుద్యోగిత (**Under-employment + Unemployment**) 10 వ ప్రణాళిక చివరికి 11 శాతానికి పెరగగలదని అంచనా. దీంట్లో యువకులు 15 శాతం నుండి 16 శాతం వుండగలరు. దీనికి ముఖ్య కారణం భూమి–మానవ (**Land - Man ratio**) నిష్పత్తి పెరగడమే. వ్యవసాయ భూమి రాగల కాలంలో గణనీయంగా తగ్గే అవకాశం కనబడుతుంది. దీంతో అల్పఉద్యోగిత బాగా పెరిగిపోతుంది. దీంతోపాటుగా పర్యావరణ సమతౌల్యం (**Ecological Balance**), భూమి కొరతతో పాటుగా నీటి కొరత, స్త్రీ – పురుష నిష్పత్తి (**Sex ratio**) పడిపోవడం, ప్రాంతీయ అసమానతలు ఆర్థికాభివృద్ధి సూచికల పరంగా పెరగడం, ఇంధన మరియు ఆహార వనరుల రక్షణ లోపించడం, మొదలైనవి 10 వ ప్రణాళికలో పెను సవాళ్ళుగా ఉన్నాయి.

10వ ప్రణాళికలో **GDP** లో 8 శాతం వృద్ధిని లక్ష్యంగా పెట్టుకోవడం జరిగింది. ప్రస్తుత అంచనాల ప్రకారం ఎన్నో సంవత్సరాలుగా దేశం 6.5 శాతం వృద్ధిని మాత్రమే సాధించగలిగే స్థితిలో ఉంది. అయితే 10వ ప్రణాళిక 8 శాతం వృద్ధిని సాధించగల సత్తా భారతదేశానికి కలదని జాతీయాభివృద్ధి మండలి (**NDC**) అభిప్రాయపడింది. అయితే **GDP** లో వృద్ధితోపాటు, 10వ ప్రణాళిక మానవాభివృద్ధి పరంగా అనేక లక్ష్యాలను దీర్ఘకాలికంగా నిర్ణయించింది. అవి (10వ పంచవర్ష ప్రణాళిక, **Vol. I, PP 1-22** )

i పేదరిక నిష్పత్తి 2007 నాటికి 5 శాతం తగ్గేటట్లుగాను మరియు 2012 నాటికి 15 శాతం తగ్గే విధంగా లక్ష్యాలను నిర్ణయించింది.

ii లాభసాటిగాను మరియు అధిక నాణ్యతతో కూడుకున్నట్టి ఉపాధిని 10వ ప్రణాళికాంతానికి కల్పించడం, రాగల 10 సం॥లలో (2002-2012) : 100 మిలియన్ల ఉపాధికల్పన.

iii పిల్లలందరు 2007 నాటికి 5 సం॥ల విద్యాభ్యాసాన్ని పూర్తిచెయ్యాలనే లక్ష్యం.

iv స్త్రీ-పురుష వ్యత్యాసాలు విద్యలోను మరియు వేతనాల్లోనూ 2007 నాటికి కనీసం 50 శాతం తగ్గించాలి.

v జనాభాలో దశాబ్దపు వృద్ధిని 2001 నుండి 2011 కాలంలో 16.2 శాతానికి తగ్గించాలి.

vi అక్షరాస్యుల శాతాన్ని ప్రణాళికా కాలంలో 75 శాతానికి పెంచాలని నిర్ణయించడం జరిగింది.

vii శిశు మరణాలరేటుని 2007 నాటికి 1000కి 45గాను, మరియు 2012 నాటికి 1000కి 28గాను తగ్గాలన్నది లక్ష్యం.

viii తల్లుల మరణాలరేటు 2007 నాటికి 1000కి 2 గాను మరియు 2012 నాటికి 1000కి 1గాను తగ్గాలన్నది లక్ష్యం.

ix అడవుల విస్తరణ 2007 నాటికి 25 శాతంగాను మరియు 2012 నాటికి 33 శాతంగాను పెరగాలన్నది లక్ష్యం, మరియు

x అన్ని గ్రామాలకు రక్షిత మంచినీటి సరఫరా కల్పన.

ఈ లక్ష్యాన్ని ప్రణాళిక సంఘం యొక్క దీర్ఘకాలిక ప్రణాళికా లక్ష్యాలలో భాగంగానే కాకుండా, సాంఘిక న్యాయాన్ని పెంచేవిధంగా లక్ష్య నిర్ణయం చేసిందని చెప్పవచ్చు.

## 14.5 మొదటి 8 పంచవర్ష ప్రణాళికలలో సాధించిన అభివృద్ధి ( 1950-51 నుండి 1996-97):

దీర్ఘకాలిక లక్ష్యాల ద్వారా పంచవర్ష ప్రణాళికా లక్ష్యాలు మరియు పంచవర్ష ప్రణాళికా లక్ష్యాలు ఆధారంగా సాంవత్సరిక ప్రణాళికా లక్ష్యాలు నిర్ణయించడం జరుగుతుందని ప్రణాళిక అంటే ఒక నిరంతర ఆర్థిక ప్రక్రియని గడిచిన పేజీల్లో తెలుసుకున్నాము. ఇపుడు 1950-51 నుండి 1996-97 వరకు అనగా మొదటి 8 పంచవర్ష ప్రణాళికలలో సాధించిన అభివృద్ధిని ఈ క్రింది పట్టికలో చూసినట్లయితే ఎంతవరకు దీర్ఘకాలిక లక్ష్యాలు సాధించబడినాయో మనకు తెలియగలదు.

భారత ఆర్థిక వ్యవస్థ వృద్ధిరేటు చూస్తే, గడిచిన 8 ప్రణాళికలలో, 80-81 ధరలదగ్గర, 1950-51 నుండి 1980-81 వరకు 3.4 శాతం వృద్ధిని సాధించగా 1980-81 నుండి 1996-97 వరకు 5.5 శాతం వృద్ధిని సాధించడం జరిగింది. ఇదే కాలంలో తలసరి ఆదాయంలో వృద్ధి వరుసగా 1.4 శాతం మరియు 3.4 శాతం సాధించబడింది, 1980-81 ధరలలో ప్రణాళికలపరంగా చూస్తే, మొదటి ప్రణాళికలో జాతీయాదాయం,1980-81 ధరల దగ్గర, 3.6 శాతం, తలసరి ఆదాయం 1.8 శాతం సాధించగా, 8వ ప్రణాళికా కాలంలో జాతీయాదాయం 6.6 శాతం మరియు తలసరి ఆదాయం 4.6 శాతం వృద్ధిని సాధించడం జరిగింది. రంగాల వారీగా అభివృద్ధి చూస్తే, వ్యవసాయరంగం యొక్క వాటా జాతీయాదాయంలో తగ్గుతూ వస్తోంది. ఉదా॥ 1950-51లో వ్యవసాయరంగం వాటా 56.46 శాతం వుంటే 1996-97కి 31.04గా తగ్గిపోయింది. 2000 సం॥కి అది 25.20 శాతంగా యింకా పడిపోయింది. ఇది వ్యవసాయరంగ నిర్లక్ష్యానికి తార్కాణం. పారిశ్రామిక రంగం మరియు సేవల రంగాల వాటాలు జాతీయాదాయంలో బాగా పెరిగాయి. ఉదా ॥ 1950-51లో పారిశ్రామిరంగం మరియు సేవల రంగాల వాటాలు వరసగా 15.04% మరియు 28.50% వుండగా, 1996-97లో వరసగా 25.13% మరియు 43.83%గా పెరిగినవి. యిక వృద్ధిరేట్లురంగాల వారీగా చూస్తే వ్యవసాయరంగం క్షీణతకు గురై మిగతా రెండు రంగాలు వృద్ధిని సాధించాయి. ఉదా॥ వ్యవసాయరంగం.

పట్టిక. మొదటి ఎనిమిది పంచవర్ష ప్రణాళికలలో సాధించిన అభివృద్ధి 1950-51 to 1996-97
(ఆర్థిక మరియు సామాజిక సూచికలాధారంగా)

| | సూచికలు | 1950-51 | 1996-97 |
|---|---|---|---|
| 1. | నికర జాతీయోత్పత్తి (80-81 ధరలు) రు. కోట్లలో | 40,450 | 2,58,465 |
| 2. | తలసరి నికరజాతీయోత్పత్తి (80-81 ధరలు) రూ. | 1,127 | 2,761 |
| 3. | వ్యవసాయాభివృద్ధి (i) కెమికల్ ఎరువుల వినియోగం (మిలియన్ టన్నులు) | 0.7 | 14.3 |
| | (ii) నీటిపారుదల సౌకర్యంగల భూమి (మిలి.ట) | 22.6 | 80.7 |
| | (iii) ఆహారధాన్యాల ఉత్పత్తి (మిలి.ట) | 51 | 199 |
| | (iv) చమురు గింజల ఉత్పత్తి (మిలి.ట) | 5 | 24 |
| | (v) చెరకు (మిలి.ట) | 57 | 278 |
| 4. | పారిశ్రామికాభివృద్ధి: | | |
| | (i) బొగ్గు (మిలి.ట) | 32 | 308 |
| | (ii) సిమెంట్ (మిలి.ట) | 3 | 74 |
| | (iii) స్టీల్ (మిలి.ట) | 1 | 23 |
| | (iv) పెట్రోలియం (మిలి.ట) | 0.3 | 33 |
| | (v) అల్యూమినియం (వేల.ట) | 4 | 524 |
| | (vi)విద్యుచ్ఛక్తి (బిలి.కి.వాట్. అవర్) | 5 | 395 |
| 5. | తలసరి వినియోగం | | |
| | (i) చిరు మరియు గింజ ధాన్యాలు (కి.గ్రా) | 144 | 187 |
| | (ii) పంచదార (కి.గ్రా) | 5 | 14.6 |
| | (iii) వంటనూనెలు (కి.గ్రా) | 3.2 | 9.2 |
| | (iv) బట్ట (మీటర్లు) | 14 | 29 |
| 6. | జనాభా(కోట్లు) | 36.1 | 94.8 |
| 7. | జననాలరేటు (1000కి) | 39.9 | 27.2 |
| 8. | మరణాలరేటు (1000కి) | 27.4 | 9.0 |
| 9. | వయోః పరిమితి (సం॥లు) | | |
| | (i) పురుషులు | 32.1 | 60.4 |
| | (ii) స్త్రీలు | 31.7 | 60.8 |

<u>మూలం</u> : ఎకనామిక్ సర్వే, 2000-2001.

1950-51నుండి 90-91 వరకు 3.6 శాతం వృద్ధిని నమోదు చేసుకోగా, 1990-91 నుండి 1999-2000 కాలంలో ఈ వృద్ధిరేటు 2.6 శాతానికి పడిపోయింది. ఈ కారణం చేతనే వ్యవసాయరంగ వాటా జాతీయాదాయంలో పడిపోయింది. యిదేకాలంలో పారిశ్రామిక రంగం వాటా కూడా పడిపోయింది. 1950-51 నుండి 1990-91 కాలంలో దీనివాటా 6.2 శాతం వుండగా 1990-91 నుండి 2000 వరకు 5.45%కి పడిపోయింది. ఇదేకాలంలో సేవల రంగవాటా 4.1 శాతం నుండి 7.5 శాతానికి పెరిగింది. ఈ కారణం చేతనే సేవల రంగం వాటా జాతాయాదాయంలో ఈ రోజున 51 శాతానికి పెరిగింది. ద్వితీయరంగం మరియు తృతీయరంగాలు అభివృద్ధి చెందడంవల్ల, శ్రామిక పంపిణీలో కూడా రంగాల మధ్యన మార్పు వచ్చింది. ఉదా॥ వ్యవసాయరంగంలో 1951లో 72.1 శాతం నుండి ఆధారపడగా 2000 నాటికి అది 56.7 శాతానికి పడిపోయింది. అంటే ప్రత్యామ్నాయ వృత్తులు అభివృద్ధి చెందేయనమాట. పారిశ్రామిక రంగంలో ఇదే కాలంలో 10.7 శాతం నుండి 17.5 శాతానికి శ్రామిక పంపిణి పెరిగింది. అలాగే ఇదే కాలంలో తృతీయరంగంలో శ్రామిక పంపిణి 17.2 శాతం నుండి 25.8 శాతానికి పెరిగింది. ఉపాధి అవకాశాలు ద్వితీయ మరియు తృతీయ రంగాలలో పెరిగాయి.

ఈ రోజున భారత దేశ జనాభా 103 కోట్లు. 2010 నాటికి భారతదేశం చైనాని అధిగమించగలదని అంచనా. అంతేకాకుండా జనాభా సాంవత్సరిక పెరుగుదల రేటు 1.9 శాతం గడిచిన సం॥లలో ఎంత అభివృద్ధి సాధించినా అదంతా ఎక్కువ భాగం జనాభాని పెంచి పోషించడానికే సరిపోతుంది. పేదరికం అనేది యింకా భారతదేశాన్ని పట్టి పీడిస్తున్న పెనుభూతం. మొత్తం జనాభాలో 26% మంది ప్రజానీకం పేదరిక రేఖ దిగువనే వున్నారు. అయితే 2012 నాటికి పేదరికం అనేది భారత్‌లో ఖించుమించుగా వుండదని అంచనా.

ప్రభుత్వం ఆర్థిక వ్యవస్థ మీద పట్టుని కోల్పోతుంది. ఇది ముఖ్యంగా 1991లో కీ.శే. పి.వి.నరసింహారావుగారు, అంటే ఆనాటి ప్రధాని ప్రవేశపెట్టిన సరళీకృత ఆర్థిక విధానాల వల్ల ప్రభుత్వ రంగ సంస్థలకి, ప్రణాళికా బద్ధ ఆర్థిక ప్రగతికి ప్రాధాన్యత కోల్పోవడం జరుగుతోంది. పబ్లిక్ రంగ సంస్థలను ఒక్కొక్కటిగా అమ్మివేయడం అంటే ప్రైవేటీకరణ దిశగా దేశం పరిగెడుతోంది. మార్కెట్ వ్యవస్థ పునరుద్ధరించబడితే ప్రభుత్వ పాత్ర ఆర్థిక వ్యవస్థలో ప్రశ్నార్థకమవుతుంది.

## 14.6 సారాంశం :-

ఏ ఆర్థిక ప్రక్రియలోనైనా విజయాన్ని సాధించాలంటే ప్రణాళిక అవసరం. అల్పాభివృద్ధి దేశాలు ప్రణాళికలను అమలు చేయడం ద్వారా ఆర్థికాభివృద్ధిని సాధించాయనడంలో సందేహం లేదు. ఈ ప్రణాళికా ప్రక్రియకు దోహదకారి ఒకనాటి సోవియట్ యూనియన్. ఈ ప్రణాళికా పద్ధతిని ప్రపంచంలో అన్ని దేశాలు వాడుతున్నాయనడంలో ఎంతమాత్రం సందేహం లేదు. సోవియట్ యూనియన్ సాధించిన వేగవంతమైన అభివృద్ధిని దృష్టిలో పెట్టుకొని అల్పాభివృద్ధి దేశాలు ప్రణాళికా పద్ధతినుపయోగించి అభివృద్ధిని వేగవంతం చేయ ప్రయత్నం చేశాయి. అల్పాభివృద్ధి దేశాలలో పెట్టుబడిని భారీ తరహాలో చేసి దీర్ఘకాలంలో ఆర్థికవృద్ధిని స్వీయాధారిత వృద్ధిని సాధించే ప్రయత్నం (కనీస పరిష్కార కృషి) చేయడం ద్వారా అభివృద్ధిని వేగిరపరచవచ్చు. దీనికొరకై దీర్ఘకాలిక ప్రణాళికావశ్యకత ఎంతైనా వుంది. ఈ ప్రయత్నాన్ని ఒక ప్రభుత్వమే చేపట్టగలదు. ఎందుకంటే ఒక్క ప్రభుత్వమే ఒక దేశం యొక్క దీర్ఘకాలిక ప్రయోజనాల్ని కాపాడగలదు. అందుకనే ప్రణాళిక అంటే "భవిష్యత్సూచన" అని అనవచ్చు.

ఒక ఆర్థిక వ్యవస్థ వృద్ధిని సాధించాలంటే పొదుపు పెట్టుబడులు పెంచడం ద్వారా మూలధన సంచయం జరిగి అభివృద్ధి వేగవంతమవుతుంది. మూలధన సంచయనం ద్వారా అల్పాభివృద్ధి దేశం దీర్ఘకాల ప్రయోజనాన్ని **(Perspective gain)** పొందే అవకాశం వుంది. పారిశ్రామికీకరణ శీఘ్రతరం అవుతుంది. మూలధన సంచయాన్ని వృద్ధి చేయటానికి భౌతిక ప్రణాళిక

అవసరం. ఈ ప్రణాళికలో విత్తసంబంధ మరియు భౌతిక సంబంధ విషయాలు సమ్మిళితంగా వుంటాయి. ఈ ప్రణాళిక సమర్ధవంతంగా ఉపయోగించుకోవాలంటే ప్రభుత్వానికి ఆర్థిక వ్యవస్థపై తగినంత పట్టువుండాలి. ఉదా॥ సోవియట్ యూనియన్ యొక్క గోస్‌ప్లాన్. మూలధన ప్రణాళికలో వస్తుమూలధనంతోపాటు మానవ మూలధనం, విద్య, నైపుణ్యం, శిక్షణ రూపాలలో స్థానాన్ని పొందుతుంది. ఈ మొత్తం మూలధనం సంచయం జరిగితే ఆర్థికాభివృద్ధి ఉత్పాదక సామర్థ్యం పెరగడం ద్వారా శీఘ్రతరం అవుతుంది. దీర్ఘకాలిక ప్రణాళిక పెట్టుబడి యొక్క అభిలషణీయత నిర్ణయించే సాధనంగా వుంటుంది.

ప్రణాళిక కాలాన్నిబట్టి మూడు రకాలుగా వుంటుంది. (i) స్వల్పకాలిక ప్రణాళిక, (ii) మధ్యకాలిక ప్రణాళిక, మరియు (iii) దీర్ఘకాలిక ప్రణాళిక. దీర్ఘకాలిక ప్రణాళికనే "పెర్స్‌పెక్టివ్ ప్లాన్" అని అంటారు. ఈ మూడు ప్రణాళికలు ఒకదానితోనొకటి సంబంధం కల్గివుంటాయి. ఎందుకంటే ప్రణాళిక అనేది ఒక నిరంతర ప్రక్రియ. ముందుగా దీర్ఘకాల ప్రణాళికా లక్ష్యాలను నిర్ణయించి వాటిని పంచవర్షప్రణాళిక లక్ష్య నిర్ణయంలో మార్గదర్శకంగా ఉపయోగించి మరల సాంవత్సర ప్రణాళికలో ఈ పంచవర్ష లక్ష్యాలను పొందుపరచడం జరుగుతుంది. ఈ మూడింటిలో ఒక సాంవత్సరిక ప్రణాళిక మాత్రమే లక్ష్య నిర్ణయం మరియు సాధన విషయంలో "ఆబ్జెక్టివిటి" వుంటుంది. ఈ సాంవత్సరిక ప్రణాళిక మాత్రమే ప్రభుత్వం యొక్క కార్యచరణ పథకాల్ని మరియు విధానాల్ని ప్రచురిత ప్రకటన క్రింద చూపిస్తుంది. దీర్ఘకాలిక ప్రణాళికలో రాజకీయ సంబంధ, మరియు ఊహాజనిత విషయాలుండి ఎక్కువగా "సబ్జెక్టివ్"గా వుంటుంది. మనదేశం పంచవర్ష ప్రణాళిక ప్రచురితమైనప్పటికి ఖచ్చితమైన కార్యాచరణ పథకం ఒక్క సాంవత్సరిక ప్రణాళికలోనే వుంటుంది. అయితే దీర్ఘకాలిక ప్రణాళికలో కాల సంబంధ లోపాలుంటాయి. అందుచేత పంచవర్ష ప్రణాళిక ఒక మంచి ప్రణాళికా కాలం క్రింద చెప్పవచ్చు. సోవియట్ యూనియన్‌లో పంచవర్ష ప్రణాళికలు 1928-33 నుండి ప్రారంభం అయ్యాయి. 1951 తర్వాత రష్యాలో 7 సంవత్సరాల ప్రణాళికలు ప్రారంభించడం జరిగింది. సోవియట్ యూనియన్‌లో దీర్ఘకాలిక ప్రణాళిక పట్ల మక్కువ ఎక్కువ. భారత్‌లో దీర్ఘకాలిక ప్రణాళికాలోచన మొదటిగా 3వ పంచవర్ష ప్రణాళికా కాలంలో వచ్చింది. 4వ పంచవర్ష ప్రణాళికలో ఈ విషయంగా ఖచ్చితమైన నిర్ణయాలు చేయడం జరిగింది. అటు తర్వాత ప్రతి ప్రణాళికలోను ఈ ప్రక్రియ కొనసాగింపబడింది.

సోవియట్ యూనియన్‌లో మధ్యకాలిక ప్రణాళిక (5 సం॥లు), దీర్ఘకాలిక ప్రణాళిక (15 సం॥, ఆపైన) మరియు సాంవత్సరిక ప్రణాళిక (1 సం॥)లు వాడుకలో వున్నాయి. మధ్యకాలిక మరియు దీర్ఘకాలిక ప్రణాళికలు అభివృద్ధి ప్రణాళికలు. వీటిలో ఎన్నో లక్ష్యాలు ఏర్పాటు చేస్తారు. అయితే ఈ ప్రణాళికలు అమలు జరుప వీలులేనివి. సాంవత్సరిక ప్రణాళిక మాత్రమే కార్యరూపం దాల్చుతుంది. స్టీలు డిమాండ్ అంచనావేసి దీర్ఘకాల ప్రణాళిక తయారుచేసి ఒక సం॥లో ఏయే రకాల స్టీల్‌ని ఉత్పత్తి చేయాలో, నిర్ణయం జరుగుతుంది. అంతేకాకుండా సాంవత్సరిక ప్రణాళికలలో క్రింది స్థాయి వరకు లక్ష్యాలు నిర్ణయించబడతాయి. సోవియట్ ప్రణాళిక సంఘంపేరు గోస్‌ప్లాన్. పంచవర్ష ప్రణాళికలను తయారుచేస్తుంది. ఈ గోస్‌ప్లాన్ క్రింది స్థాయినుండి సవరణలు, మార్పులు, చేర్పులు చేపడుతుంది. దీర్ఘకాలిక అంచనాలను కూడా తయారుచేస్తుంది. ఈ గోస్‌ప్లాన్ ముఖ్యంగా వస్తు నిల్వలను (Material Balances) తయారు చేస్తుంది. అంటే వస్తు డిమాండ్‌ని అంచనా వేస్తుంది. 1955-56లో గోస్‌ప్లాన్‌ను పునః వ్యవస్థీకరించి రాష్ట్రీయ ఆర్థిక సంఘం అని మరియు రాష్ట్రీయ ప్రణాళికా సంఘం అని విభజించి మొదటి విభాగం స్వల్పకాలిక ప్రణాళికలను చూస్తే రెండవది దీర్ఘకాలిక ప్రణాళికను చూస్తుంది. తర్వాత కాలంలో కూడా గోస్‌ప్లాన్‌లో ఎన్నో మార్పులు వచ్చాయి. సోవియట్ యూనియన్ మూలధన సంచయానికి అధిక ప్రాధాన్యత ఇవ్వడం ద్వారా దీర్ఘకాలిక ప్రణాళిక పట్ల మక్కువ చూపిందనవచ్చు. లక్ష్య సాధనలో సంబంధిత నిర్వాహకులు విఫలం అయితే కఠినంగా దండించడం జరిగింది. అయితే స్వల్పకాలిక, దీర్ఘకాలిక ప్రణాళికల మధ్య ఉన్న పరస్పర విరుద్ధత కారణంగా ఈ దండనలో ఆబ్జెక్టివిటి లోపించిందని చెప్పవచ్చు. గోయల్‌రో అనే సంస్థ

1920-21లో మొదటగా విద్యుచ్ఛక్తి పరంగా 10-15 సం॥ల ప్రణాళికలను తయారు చేసింది. అయితే ఇది పూర్తిగా అమలు కాలేదు.

భారత్ సోవియట్ యూనియన్‌ని అనుకరణలో భాగంగా దీర్ఘకాలిక ప్రణాళికను 4వ ప్రణాళిక నుండి ప్రారంభించింది. దీని రూపశిల్పి పి.సి. మహల్‌నోబిస్. ఆయన ప్రకారం సాంవత్సరిక, మధ్యకాలిక మరియు దీర్ఘకాలిక ప్రణాళికలు ఒకదానిలోనొకటి సంబంధాన్ని కలిగి వుంటాయన్నాడు. ఈ ప్రణాళికా సంఘంలోని దీర్ఘకాలిక ప్రణాళికా విభాగం (Perspective Planning Division) తయారుచేస్తుంది. మొదటి ప్రణాళిక మరియు రెండవ ప్రణాళిక భారత్ యొక్క దీర్ఘకాల ఆర్థిక మరియు సాంఘికాభివృద్ధిలో వేర్వేరు దశలుగా చెప్పవచ్చు. దీర్ఘకాలిక ప్రణాళిక 3వ ప్రణాళికలో ప్రారంభమైందని చెప్పవచ్చు. ఆనాటి ప్రధాన సమస్యలు అత్యల్ప వినియోగం, పొదుపు, ఉత్పాదకత, మరియు ఉద్యోగిత. ఈ ప్రణాళిక దీర్ఘకాలిక లక్ష్యాలలో భాగంగా వ్యవసాయాభివృద్ధిని సూచించింది. ఈ ప్రణాళికలో దీర్ఘ కాలిక లక్ష్యాలను 1961-76 సం॥కు సూచించడం జరిగింది. ఈ కాలంలో జనాభావృద్ధి రేటు 2 శాతంగా వుంటుందని అంచనావేసి రాగల 15 సం॥లలో జాతీయాదాయవృద్ధిని 6 శాతం సాధించాలని నిర్ణయించడం జరిగింది. దీర్ఘకాలిక ప్రణాళిక పరంగా 3వ ప్రణాళికలో చేసిన ప్రయత్నం ఒక ప్రారంభం మాత్రమే.

దీర్ఘకాలిక ప్రణాళిక పరంగా ఒక ఖచ్చితమైన దిశను ఏర్పాటు చేసింది 4వ ప్రణాళిక మాత్రమే. 3వ ప్రణాళికలో చేసిన దీర్ఘ కాలిక లక్ష్యాలు 4వ ప్రణాళికా కాలానికి కూడా సాధించబడలేదు. అంటే 6 శాతం వృద్ధి లక్ష్యం సాధించబడలేదు. 4వ ప్రణాళికలో 1968-69 నుండి 1980-81 వరకు అంటే 12 సం॥ల దీర్ఘకాలిక ప్రణాళికను తయారుచేయడం జరిగింది. ఈ ప్రణాళికా ఆధారంగా జాతీయాదాయం 1980-81 తర్వాత 6.5 శాతం పెరగగలదని, పెట్టుబడి వృద్ధిరేటు 1980-81 నాటికి 17-18 శాతంగా వుండగలదని అంచనా వేయడం జరిగింది. పొదుపు, వినియోగాలు పెరిగే అవకాశం వుందని తద్వారా విదేశీ సహాయం మీద ఆధారపడడం తగ్గుతుందని అంచనా. నికర దేశీయోత్పత్తి రూ॥ 291 కోట్లనుండి రూ॥ 582 కోట్లకు చేరుకుంటుందని అంచనా (1968-69 నుండి 1980-81). వ్యవసాయోత్పత్తి, పంటభూమి విస్తీర్ణత, పారిశ్రామిక ఉత్పత్తి, ఎగుమతులు దీర్ఘకాలిక లక్ష్యాలు నిర్ణయించడం జరిగింది.

4వ ప్రణాళిక తర్వాత 6వ పంచవర్ష ప్రణాళిక 1980-1995 కాలానికి అంటే 15 సం॥ల దీర్ఘ కాలిక ప్రణాళికను తయారుచేసింది. ఈ ప్రణాళికలో ముఖ్యంగా పేదరిక నిర్మూలన, లాభసాటి ఉపాధికల్పన, మరియు సాంకేతిక మరియు ఆర్థిక స్వావలంబన లక్ష్యంగా చేసుకుని వేగవంతమైన అభివృద్ధిని సాధించాలని నిర్ణయించడం జరిగింది. 6వ ప్రణాళికాకాలంలో 5.2 శాతం వృద్ధిని, 1994-95 నాటికి 5.5 శాతం వృద్ధిని లక్ష్యంగా పెట్టుకుంది. అయితే 6వ ప్రణాళిక యొక్క ముందు కాలంలో సాధించిన వృద్ధిని దృష్టిలో పెట్టుకుంటే ఆర్థిక వ్యవస్థ యింగా వేగంగా పెరగవలసి వుంది. పేదరిక రేఖ దిగువన జనాభా శాతం 1995 నాటికి 8.8 శాతం తగ్గగలదని అంచనా.

తర్వాత 10వ ప్రణాళికలో దీర్ఘకాలిక ప్రక్రియద్వారా మానన శ్రేయస్సుని గరిష్ఠంచేసి తద్వారా మానవ జీవన నాణ్యతను పెంచే యోచన చేయడం జరిగింది. భారతదేశం 1980 దశాబ్దంలో GDP 5.7 శాతం వృద్ధి సాధించగా 8,9 ప్రణాళికలలో 6.1 శాతం సాధించడం జరిగింది. జనాభా 1.9 శాతానికి పడిపోయింది. అయితే ఉపాధికల్పన, శిశుమరణాలు, ప్రాంతీయ అసమానతలు పెరిగాయి. 10వ ప్రణాళికలో GDP 8 శాతం వృద్ధిని లక్ష్యంగా పెట్టుకుంది. దీర్ఘకాలంలో పేదరిక నిష్పత్తిని 2012 నాటికి 15 శాతంకి తగ్గేటట్లు లక్ష్యంగా పెట్టుకోవడం జరిగింది. ఇదేకాలంలో శిశుమరణాల రేటు 1000కి 28కి తగ్గించాలన్నది లక్ష్యం. అన్ని గ్రామాలకు మంచినీటి సౌకర్యం కల్పన యింకొక లక్ష్యం.

గడిచిన 8 ప్రణాళికలలో అనగా 1951 నుండి 1997 కాలంలో అభివృద్ధిని చూస్తే 1950-51 నుండి 1980-81 వరకు 3.4 శాతం వృద్ధిని సాధించగా, 1980-81 నుండి 1996-97 వరకు 5.5 శాతం వృద్ధిని సాధించడం జరిగింది. తలసరి ఆదాయంలో వరసగా 1.4 శాతం మరియు 3.4 శాతం వృద్ధి సాధించబడింది. 8వ ప్రణాళికలో జాతీయదాయం 6.6 శాతం, తలసరి ఆదాయం 4.6 శాతం వృద్ధిని నమోదు చేసుకున్నాయి. జాతీయాదాయంలో వ్యవసాయరంగ వాటా తగ్గి సేవల రంగం వాటా పెరిగింది.

1991లో ప్రవేశపెట్టిబడిన సరళీకృత ఆర్థిక విధానాల ద్వారా భారతదేశం ప్రపంచ దేశాలతోపాటుగా మార్కెట్ వ్యవస్థ వైపు పరుగులు తీస్తోంది. ఆర్థిక వ్యవస్థలో ప్రభుత్వం యొక్క పాత్ర ప్రశ్నార్థకం అయ్యే సూచనలు కనబడుతున్నాయి. ప్రణాళికా పద్ధతికి ప్రాధాన్యం అంతరించే ప్రమాదం పొంచివుంది.

----

## 14.7 పాఠ్యాంశంలోని ముఖ్య పదాలు :-

1. ఆదాయాన్ని తగ్గించేసే శక్తులు (Income Depressing Forces)
2. ఆదాయాన్ని పెంచివేసే శక్తులు (Income Raising Forces)
3. ఉత్ప్రేరకాలు (**Stimulants**)
4. షాక్స్ (**Shocks**)
5. ప్రైవేటు యాజమాన్య వ్యవస్థ (**Free Enterprise Economy**)
6. కనీస పరిష్కార కృషి (**Critical Minimum Effort**)
7. అంచనావేయదగ్గ ఆర్థిక విశ్లేషణ (**Objective Economic Analysis**))
8. అంచనావేయలేని విధాన నిర్ణయాలు (**Subjective Policy Decisions**)
9. అధికారిక ఆజ్ఞలు (**Directives**)
10. భవిష్యత్సూచన (**Forecast**)
11. ఉత్పత్తి కారక - ఉత్పత్తి విశ్లేషణ (**Input-Output Analysis**)
12. బహిర్గత ఆదాలు (**External Economies**)
13. పారిశ్రామిక దీర్ఘకాల ఆలోచన (**Industrial Perspective**)
14. అల్పకాల పరిధి (**Long time Horizon**)
15. ఉపాంతకాల అభీష్టతారేఖ (**Marginal Time Preference Curve**)
16. ఉపాంత ఉత్పాదక మూలధన రేఖ (**Marginal Efficiency of Capital Curve**)
17. దీర్ఘకాల అభివృద్ధి (**Perspective Development**)
18. మూలధన తీవ్రత (**Capital Deepening**)
19. మహాప్రయత్నం (**Big Push**)
20. ప్రైవేటు ఉపాంత మూలధన ఉత్పాదకత (**Private Marginal Productivity of Capital**)
21. సాంఘిక ఉపాంత మూలధన ఉత్పాదకత (**Social Marginal Productivity of Capital**)

22. దీర్ఘకాల ప్రయోజనం (**Perspective Gain**)
23. మానవ మూలధన సంచయం (**Human Capital Formation**)
24. అదనపు ఉత్పత్తి పునఃపంపిణీ (**Reinvestment of Investimental output**)
25. దీర్ఘకాలిక ప్రణాళిక (**Perspective Planning**)
26. స్వావలంబన వృద్ధి (**Self-Sustained Growth**)
27. వస్తు నిల్వలు (**Material Balances**)
28. రాష్ట్రీయ ఆర్థిక సంఘం (**State Economic Commission**)
29. రాష్ట్రీయ ప్రణాళికా సంఘం (**State Planning Committee**)
30. రాష్ట్రీయ ఆర్థిక మండలి (**State Economic Council**)
31. జాతీయ ఆర్థిక వ్యవస్థ యొక్క ఉన్నత మండలి (**Supreme Council of National Economy**)
32. తరహానుసరించి మానసికంగా ఆదాలు లేకపోవడం (**Psychological Diseconomies of Scale**)
33. కేంద్రీకృత అధికారిక ప్రణాళిక (**Centralised Directive Planning**)
34. దగ్గర అట్టిపెట్టుకున్న లాభాలు (**Retained Profits**)
35. మానవ వనరుల ప్రణాళిక (**Man Power Planning**)
36. దీర్ఘకాలిక ప్రణాళికా విభాగం (**Perspective Planning Division**)

**14.8** నమూనా ప్రశ్నలు :

**(i)** ప్రణాళికా పద్ధతి అంటే ఏంటో వివరించి దీర్ఘకాలిక ప్రణాళికావశ్యకతను వివరించండి.

**(ii)** సోవియట్ యూనియన్‌లో దీర్ఘకాలిక ప్రణాళిక యొక్క పూర్వాపరాలు తెలియజేయండి.

**(iii)** భారతదేశంలో దీర్ఘకాలిక ప్రణాళిక దిశగా చేసిన ప్రయత్నాలు సవివరంగా వ్రాయండి.

**(iv)** ఈ క్రింది వాటి గురించి వ్రాయండి.

**(a)** స్వల్పకాలిక ప్రణాళిక

**(b)** మధ్యకాలిక ప్రణాళిక

**(c)** దీర్ఘకాలిక ప్రణాళిక

**(d)** దీర్ఘకాలిక ప్రణాళికా విభాగం.

**(e)** గోస్‌ప్లాన్

**(f)** 1968-69 నుండి 1980-81 సంబంధించిన దీర్ఘకాలిక ప్రణాళిక గురించి వ్రాయండి.

**(g)** 1980-95కు సంబంధించిన దీర్ఘకాలిక ప్రణాళిక గురించి వ్రాయండి.

**(v)** దీర్ఘకాలిక ప్రణాళికా లక్ష్యాలను దృష్టిలో వుంచుకుని భారతదేశం ఆర్థికాభివృద్ధి ఎట్లా సాధించిందో తెలుపగలరు.

**14.9** చదువదగిన గ్రంథాలు :-


| | | | |
|---|---|---|---|
| i. | W.Arthur Lewis | : | Development Planning, Unwin University Books, 1966. |
| ii. | W.Arthur Lewis | : | The Principles of Economic Planning, George Allen & Unwin, 1969. |
| iii. | AleNove | : | The Soviet Economic System, George Allen & Unwil 1977 |
| iv. | George N. Hallen | : | Economic Systems, Oxford & IBH Publishing Co., 1977. |
| v. | JS Upal | : | Indian Economic Planning, Mac Millan, 1984. |
| vi. | V.S. Mahajan | : | Planning & Socialistic Transformation of Indian Economy, Deep & Deep Publications, 1982, New Delhi. |
| vii. | Alok Ghosh & Sujit Kumar Ghosh | : | Planning Techniques & Indian Plans Wheeler, 1983. |
| viii. | S.S. Wagle | : | Techniques of Planning, Vora & Co., 1961 |
| ix. | B.C.Tandon | : | Economic Planning,Chaitanya Publishing Co., 1975. |
| x. | Asok Rudra | : | Indian Planning Models. |
| xi. | E.F.M.Durbin | : | Problems of Economic Planning, Rontledge & Kegan Paul Ltd., 1959 |
| xii. | K.N.Subramanya, | : | Economic Development & Planning in India, Deep & Deep Publications, 1988 |
| xiii. | Govt. of India, | : | III Five Year Plan Document |
| xiv. | Govt. of India | : | IV Five Year Plan Document |
| xv. | Govt. of India | : | VI Five Year Plan Document. |
| xvi. | Govt. of India | : | X Five Year Plan Document, 3 Vols. |
| xvii. | Govt. of India | : | Economic Surveys, 2000-01, 2002-03. |


డా॥ జి. దుర్గాప్రసాద్.

పాఠం - 15

# భారత పంచవర్ష ప్రణాళికలో వృద్ధి (ప్రణాళిక) నమూనాలు

## లక్ష్యం

ప్రణాళిక అనేది నూతనమయినది కాదు. అభివృద్ధి చెందిన దేశములలో కూడా ప్రభుత్వ జోక్యము, ప్రణాళికా యుక్త అభివృద్ధి ఉండినది. సమగ్ర ప్రణాళిక రష్యా దేశము అవలంభించినది. ఆర్థిక - సాంఘిక లక్ష్యములను సాధించుటకు ప్రణాళిక అవసరము. ఆర్థిక మార్పులకనుగుణంగా సరళ ఆర్థిక వ్యవస్థ విస్మరించుటకు ప్రణాళిక అవసరము. ఆర్థిక మార్పుల కనుగుణంగా సరళ ఆర్థిక వ్యవస్థ నిర్మించుటకు, వ్యాపార చక్రములను నివారించుటకు, ఉత్పత్తి ఉద్యోగిత అత్యధికం చేయుటకు, శ్రామిక సంక్షేమం పెంపొందించుటకు, ఆర్థిక కార్యకలాపాల సంవిధానమునకు, కృత్రిమ కొరతల నివారణకు, వనరుల అభిలషణీయ వినియోగమునకు ప్రణాళిక అవసరమవుతుంది. అభివృద్ధి చెందిన దేశాలలో పేదరిక విషవలయములు చేధించి ఆర్థికాభివృద్ధి సాధించుటకు, ఉద్యోగిత పెంచుటకు, సాంఘిక ఆర్థిక వ్యవస్థా మూలధన కల్పన, సంతులిత వృద్ధి సాధించుటకు, మూలధన మార్కెటు అభివృద్ధి పరచుటకు, దేశీయ, అంతర్జాతీయ వ్యాపారం పెంచుటకు, ఆర్థిక స్థిరత్వం సాధించుటకు ద్రవ్యోల్బణ ఒత్తుడులను నివారించుటకు, ఆదాయ - సంపద వ్యత్యాసాలను తగ్గించుటకు, జనాభా నియంత్రణ, సాంఘీక వ్యవస్థ నిర్మించి, ఉద్యమిత్వం ప్రోత్సహించి మార్కెటు యంత్రాంగమును మెరుగుపరచుటకు ప్రణాళిక అవశ్యకత ఉంది.

## విషయసూచిక :


15.1 ఉపోద్ఘాతం
15.2 ప్రణాళిక నమూనాలు
15.3 మొదటి పంచవర్ష ప్రణాళిక నమూనా
15.4 రెండవ పంచవర్ష ప్రణాళిక నమూనా
15.5 మూడవ పంచవర్ష ప్రణాళిక నమూనా
15.6 నాల్గవ పంచవర్ష ప్రణాళిక నమూనా
15.7 అయిదవ పంచవర్ష ప్రణాళిక నమూనా
15.8 ఆరవ పంచవర్ష ప్రణాళిక నమూనా
15.9 ఏడవ పంచవర్ష ప్రణాళిక నమూనా
15.10 ఎనిమిదవ పంచవర్ష ప్రణాళిక నమూనా
15.11 తొమ్మిదవ పంచవర్ష ప్రణాళిక నమూనా
15.12 పదవ పంచవర్ష ప్రణాళిక నమూనా
15.13 ప్రణాళిక నమూనాలో కొన్ని అంశాలను తీసివేయుట
15.14 లోపాలు
15.15 ప్రణాళిక నమూనా ఉపయోగములు
15.16 ముగింపు
15.17 ముఖ్యపదాలు
15.18 నమూనా ప్రశ్నలు
15.19 చదువదగిన గ్రంథాలు

## 15.0 ఉపోద్ఘాతం

ఈ పాఠ్యాంశంను చదువుట వలన బ్రిటీషు పరిపాలన నుండి 15 ఆగష్టు 1947 స్వాతంత్ర్యం పొందిన తర్వాత భారతదేశ ప్రభుత్వము ఆర్థిక ప్రణాళిక అనేది దేశంలో అన్ని సమస్యలకు శాశ్వత పరిష్కారము అని గ్రహించి ప్రణాళికలకు ప్రాముఖ్యత ఇచ్చారు. (Richard. S. Eckaus) రిచర్డ్.యస్. యుకాస్ ప్రకారం భారతదేశ ప్రణాళిక విధానం అన్ని అల్పాభివృద్ధి దేశాలతో పోల్చిన (Sophisticated) మిగతా అల్పాభివృద్ధి దేశాల వల్ల భారతదేశం కూడా ఆర్థిక ప్రణాళికను అమలు చేయటం ప్రారంభించింది. ఆర్థిక కొత్త ప్రజాస్వామ్య ప్రక్రియ ఉన్న దేశాలలో వారి అభిప్రాయాలను పరిశీలించాయి. ఈ ఆర్థిక వేత్తలు భారతదేశ ఆర్థిక సమస్యలను గురించి ప్రాముఖ్యంగా చర్చించారు. ఈ పాఠ్యాంశం చదువుట ద్వారా ప్రణాళిక నమూనాలను గురించి తెలుసుకుంటారు.

## 15.2. ప్రణాళిక నమూనాలు

ఆర్థికాభివృద్ధి ప్రణాళికను తయారుచేయుటకు ఉపయోగించు వివిధ గణిత నమూనాల ఆధారంగా ప్రణాళికను వివరించారు. లక్ష్యాలను సాధించుటకు వివిధ రకాలైన సాధనాలను అభిలషణీయంగా ఉపయోగించాలి అని నమూనా ద్వారా వివరించారు. ప్రణాళికా నిర్వహణ క్రింది విధంగా వివరించవచ్చును.

1. అవసరమైన ప్రణాళిక నిర్మాణల ద్వారా లక్ష్యాలను అంచనావేయుట
2. ఆర్థిక వ్యవస్థలో ప్రణాళికా కాలంలో పరిమాణ పథకం సమర్థవంతంగా పనిచేయుట
3. పథకంలో మిశ్రమలైన ప్రణాళికలకు నిర్మాణాత్మక అంశాలను కల్పించుట
4. ప్రణాళిక ఆధారంను ప్రణాళిక నిర్ణయాలను సమర్థవంతముగా తీసుకొని ప్రణాళికా వ్యవస్థను మెరుగుపరచుట

## 15 3. మొదటి పంచవర్ష ప్రణాళిక నమూనా

మొదటి పంచవర్ష ప్రణాళిక హారడ్ - డొమార్ నమూనా (Haerad - domar model) పై ఆధారపడి ఉంది. ఈ ప్రణాళిక 1952లో అమలులోనికి వచ్చింది. ఈ ప్రణాళికలు పొదుపు, పెట్టుబడి, మూలధన ఉత్పత్తి నిష్పత్తి, దీర్ఘకాల లక్ష్యాలు మరియు స్వల్పకాల జాతీయ ఆదాయ ప్రణాళికలను అంచనా వేస్తుంది.

ప్రమేయాలు

1.
2. అంతర్జాతీయ వ్యాపారంలేని ఆర్థిక వ్యవస్థ
3. ధరలలో మార్పులేదు
4. ఉపాంత ఉత్పత్తి మూలధననిష్పత్తి మరియు

ఈ నమూనా ఆధారంగా స్థిర పారపర్య వృద్ధి నిర్ణయాకాలు

$$\frac{\Delta Y}{Y} = \frac{\Delta I}{I} = \alpha\beta$$

$\frac{\Delta Y}{Y}$ = ఆదాయ వృద్ధి రేటు

$\frac{\Delta I}{I}$ = పెట్టుబడి వృద్ధి రేటు

$\alpha$ = ఉపాంత ప్రవృత్తి (Marginal propersity)

$\beta$ = ఉత్పత్తి - మూలధన నిష్పత్తి

$$\frac{\Delta Y}{Y} = \frac{Y_{t+1} - Y_t}{Y_t} = \alpha\beta$$

$$Y_{t+1} - Y_t = Y_t (\alpha \beta)$$

$$Y_{t+1} = Y_t + Y_t (\alpha \beta)$$

$$Y_{t+1} = Y_t (1 + \alpha\beta)$$

(If) t = 0 అయిన

$$Y_1 = Y_0 \ (1 + \alpha\beta)$$

(if) t = 1 అయిన

$$Y_{1+1} = Y_1 (1 + \alpha\beta)$$

$$Y_2 = Y_1 (1 + 2\beta)$$

$$= Y_O (1+\alpha\beta)^2$$

$$Y_t = Y_O (1+\alpha\beta)^t$$

మొదటి పంచవర్ష ప్రణాళిక జాతీయ ఆదాయంలో అంచనా పెట్టుబడి రేటు 5 శాతం, మూలధన ఉత్పత్తి నిష్పత్తి విలువ 3:1, అంచనా విలువ 20 శాతం. 1955 - 56 పెట్టుబడి వృద్ధి 7 శాతం కాగా, 1960-61 లో 11 శాతం, 1967 - 68 లో జాతీయ ఆదాయంలో 20 శాతం ఉంది. అంచనా జనాభా వృద్ధి రేటు 1.25 శాతం. 1971-72 లో రెండు స్వల్పకాల వ్యవధిలో పెట్టుబడి, ఉత్పత్తి వృద్ధి జాతీయ ఆదాయం రెట్టింపు అవుతుంది. 1950-51 పోల్చిన 1977-78 లో తలసరి ఆదాయం 70 శాతం పెరిగాయి.

**లోపాలు :**

1. నిర్మాణాత్మకమైన సమస్యలను నిర్లక్ష్య పరిచింది
2. అభివృద్ధి ప్రక్రియను మూలధన సంచయనం లేటుగా తీసుకోవడం జరిగింది
3. స్థిర ఉపాంత పొదుపు రేటు పొదుపును విస్మరించింది
4. అభివృద్ధి ప్రక్రియ ఎదుర్కొనే వాస్తవిక సమస్యలను గురించి చర్చించలేము.

## 15.4. రెండవ పంచవర్ష ప్రణాళిక నమూనా :

ఈ నమూనాను ప్రతిపాదించిన ఆచార్య. P.C. మహాలనోబిస్ (P.C. Mahalauobus). ఈ నమూనా గుణాంక సమీకరణాలు

$Y_t = Y_0 (1 + \alpha\beta - e)^t$

Y = జాతీయ తలసరి ఆదాయం Y సంవత్సరములో

$\alpha$ = పెట్టుబడి రేటు

e = పెరుగుతున్న జనాభా రేటు

$\beta$ = నికర పెట్టుబడి వలన జాతీయ ఉత్పత్తి.

మహాలనోబిస్ ప్రకారం ముఖ్యమైన వ్యూహం ఏదనగా భారీ పరిశ్రమలలో పెట్టుబడిని పెంచుట, సేవారంగంలో వ్యయం పెంచుట, కొనుగోలు శక్తి పెంచుట, క్రొత్త డిమాండ్‌ను సృష్టించుట మరొకవైపు పెట్టుబడి పెంచుట ద్వారా వినియోగ వస్తువుల సప్లయి పెంచుట మరియు పెరుగుతున్న డిమాండ్‌కు అనుగుణంగా చిన్న తరహా, కుటుంబ తరహా పరిశ్రమలలో ఉత్పత్తి పెంచుట అని వివరించారు.

ప్రణాళిక అనగా పెరుగుతున్న డిమాండ్ ద్వారా పెరుగుతున్న ఉత్పత్తి వలన ఆర్థిక వ్యవస్థ విస్తరణ జరిగే ప్రక్రియ అని మహాలనోబిస్ వివరించారు.

ప్రమేయాలు :

1) అంతర్జాతీయ వ్యాపారం లేని ఆర్థికవ్యవస్థ

2) ప్రణాళిక కాలంలో ధరలలో (మార్పులు) తేడా లేవు

3) ఈ ప్రణాళికలలో పెట్టుబడి పెట్టే కాలం మరియు ఉత్పత్తి ప్రక్రియ మధ్య కాల పరిమితి ఒకే సంవత్సరములో జరుగుతుంది.

4) వినియోగ ఉపాంత ఉత్పత్తి స్థిరంగా ఉంటుంది.

5) వినియోగ వస్తు రంగం ఉత్పత్తి, మూలధన రంగం ఉత్పత్తి సామర్థ్యం గరిష్ట స్థాయిలో ఉంటుంది.

6) మూలధన వస్తువుల సప్లయి పెట్టుబడి నిర్ణయిస్తుంది

7) మూలధన మార్పిడి కాలం స్థిరంగా ఉంటుంది

8) వివిధ రంగాలలో మూలధన శ్రామిక నిష్పత్తితో పోల్చిన ఉత్పత్తి మూలధన నిష్పత్తి స్వతంత్ర్యంగా ఉంటాయి.

9) ఒక రంగంలో పెరిగిన జాతీయ ఆదాయాలను వేరొక రంగంలో తగ్గించి తటస్థం చేయలేము.

10) మూలధన వస్తు రంగం ఉత్పత్తి ఇతర రెండు రంగాలలో ఉత్పాదకలుగా ఉపయోగించవచ్చు.

రెండవ పంచవర్ష ప్రణాళికను రెండు విధాలుగా వర్గీకరించడం జరిగింది.

1. రెండు రంగాల నమూనా (Two sector model)

2. నాలుగు రంగాల గల నమూనా (Four Sector Model)

Two Sector Model : రెండు రంగాల నమూనా : రెండు రంగాల నమూనాలో ఆర్థిక వ్యవస్థ రెండు భాగాలుగా (రంగాలుగా) విభజించబడింది.

1. వినియోగ వస్తువుల రంగం (Consumer good Sector) - 'C'

2. పెట్టుబడి వస్తువుల రంగం (Investment good sector) - 'K'

ఆదాయ వృద్ధి ప్రక్రియను ఈ క్రింది సమీకరణంలతో వివరించారు.

$$Y_t = Y_0 \left[ \frac{1 + (\lambda_K \beta_K + \lambda_C \beta_C) \{(1 + \beta_K \lambda K)^t - 1\}}{\beta_K \lambda_K} \right]$$

$\lambda_K$ = K రంగంలో నికర పెట్టుబడి నిష్పత్తి

$\lambda_C$ = C రంగంలో నికర పెట్టుబడి నిష్పత్తి

$\beta_K$ = K రంగంలో ఉత్పత్తి మూలధన నిష్పత్తి

$\beta_C$ = C రంగంలో ఉత్పత్తి మూలధన నిష్పత్తి

$\alpha_0$ = ప్రారంభంలోని పెట్టుబడి రేటు

$Y_0$ = శూన్య కాలంలో ఆదాయ స్థాయి

$Y_t - t$ కాలంలో ఆదాయ స్థాయి

Four Sector Model : నాలుగు రంగాల నమూనా : నాలుగు రంగాల నమూనాలో ఆర్థిక వ్యవస్థ 4 రంగాలుగా విభజింపబడినది.

1) పెట్టుబడి వస్తువుల రంగం 'K'

2) కర్మాగారంలో ఉత్పత్తి అయిన వినియోగ వస్తు రంగం 'C'

3) (కుటీర) కుటుంబ రంగం ద్వారా ఉత్పత్తి అయిన వినియోగ వస్తువులు '$C_2$'

4) సేవలన ఉత్పత్తిచేయు రంగం '$C_3$'

మహాలనొబిన్ ప్రకారం రెండు రంగాల నమూనాలో ఆదాయ వృద్ధి నమీకరణాల ద్వారా ఆదాయ వృద్ధి అనేది $\beta_K, \beta_C, \lambda_K, \lambda_C$ and $\alpha_0$ లపై ఆధారపడి ఉంది. ప్రారంభ దశలో వృద్ధి రేటు చాలా నెమ్మదిగా ఉండి కాలానుగుణంగా వేగంగా పెరుగుతుంది.

సమీకరణాలు : (Two Sector Modal)

$\lambda_K I_t + \lambda_C I_t = It$ ------------------ 1

$\lambda_K It$ = K రంగంలో మొత్తం పెట్టుబడి

$\lambda_C It$ = c రంగంలో మొత్తం పెట్టుబడి

It = ఆర్థిక వ్యవస్థలో మొత్తం పెట్టుబడి

$\Delta I_t = \lambda_K . I_{t-1} . \beta k$

$\Delta K_t$ or. $\Delta I_t$ = K రంగంలో పెరిగిన ఉత్పత్తి

$\lambda_K . I_t - 1$ = t−1 కాలంలో K రంగంలో మొత్తం పెట్టుబడి

$\Delta C_t = \lambda_C . I_{t-1} . \beta_C$ ----- 3

$\Delta C_t$ = 'C' రంగంలో పెరిగిన ఉత్పత్తి

$\lambda_C . I_{t-1}$ = t−1 కాలంలో C రంగంలో మొత్తం పెట్టుబడి

$Y_t = I_t + C_t$ ------4

$\Delta Y_t = \Delta I_t + \Delta C_t$ ----------5

$\Delta Y_t = \lambda_K . I_{t-1} . \beta_K + \lambda_C . I_{t-1} . \beta_C$ -----6

$\Delta Y_{t-1} = I_{t-1} (\lambda K . \beta K + \lambda C . \beta C)$ -----7

$\Delta Y_{t-1} = I_{t-2} (\lambda K . \beta K + \lambda C . \beta C)$ -----8

$\Delta Y_{t-} \Delta Y_{t-1} = I_{t-1} (\lambda K . \beta K + \lambda C . \beta C) - It - 2 (\lambda K . \beta K + \lambda C . \beta C)$ ----9

$$\frac{\Delta Y_t - \Delta Y_{t-1}}{\Delta Y_{t-1}} = \frac{I_{t-1} (\lambda k . \beta k + \lambda c . \beta c) - I_{t-2} (\lambda k . \beta k + \lambda c . \beta c)}{I_{t-2} (\lambda k . \beta k + \lambda c . \beta c)} \quad \text{-----10}$$

$$= \frac{(\lambda k . \beta k + \lambda c . \beta c) I_{t-1} - I_{t-2}}{I_{t\ 2} (\lambda c . \beta k + \lambda c . \beta c)} \quad \text{-------11}$$

$$= \frac{I_{t-1} - I_{t-2}}{I_{t-2}} \quad \text{-----12}$$

$$< \frac{\Delta I_t}{I_{t-2}} \quad \text{-----13}$$

( $\Delta I_{t-1}$ అనేది t - 1 కాలన్ని అదనంగా కలిపినది)

$$\frac{\Delta Y_t - \Delta Y_{t-1}}{\Delta Y_{t-1}} = \frac{\Delta I_{t-1}}{I_{t-2}} \quad \text{-----14}$$

$$\Delta I_t = \lambda k . I_{t-1} . \beta k$$

$$\Delta I_{t-1} = \lambda k . I_{t-2} . \beta k \quad \text{--------15}$$

$$\frac{\Delta Y_t - \Delta Y_{t-1}}{\Delta Y_{t-1}} = \frac{\lambda k . I_{t-2} . \beta k}{I_{t-2}} \quad \text{------16}$$

$$\frac{\Delta Y_t - \Delta Y_{t-1}}{\Delta Y_{t-1}} \quad \lambda k . \beta k \quad \text{---------17}$$

$$\Delta Y_t - \Delta Y_{t-1} = \lambda k . \beta k . \Delta Y_{t-1} \quad \text{----18}$$

$$\Delta Y_t = \Delta Y_{t-1} . \lambda k . \beta k + \Delta Y_{t-1} \quad \text{----19}$$

$$\Delta Y_t = \Delta Y_{t-1} [\lambda k . \beta k + 1] \quad \text{------20}$$

20 వ సమీకరణం కాల వ్యవధిలో ఎంత ఉత్పత్తి పెరిగిందో తెలుపుతుంది.

$$\Delta Y_t = \Delta Y_{t-1} (1 + \lambda c . \beta c)$$

t = 1 అయినట్లైన $\Delta Y_1 = \Delta Y_0 (1 + \lambda k . \beta k)$ ------21

t = 2 అయిన $\Delta Y_2 = \Delta Y_{2-1} (1 + \lambda k . \beta k)$

$$\Delta Y_2 = \Delta Y_1 (1 + \lambda k . \beta k)$$

$$\Delta Y_2 = \Delta Y_0 (1 + \lambda k . \beta k)(1 + \lambda k . \beta k)$$

$$= \Delta Y_0 (1 + \lambda k . \beta k)^2 \quad \text{------22}$$

t = 3 అయిన

$$= \Delta Y_0 (1+\lambda k.\beta k)^3 \quad \text{-----23}$$

$$\Delta Y_t = \Delta Y_0 (1+\lambda k.\beta k)^t \quad \text{-----24}$$

$$\Delta Y_t = \Delta Y_1 (1+\lambda k.\beta k)^{t-1} \quad \text{-----25}$$

$$Y_t = Y_0 + \Delta Y_1 + \Delta Y_2 + \Delta Y_3 + \ldots\ldots\ldots\ldots \Delta Y_t \quad \text{----26}$$

$$Y_t = Y_0 + \Delta Y_1 + \Delta Y_1 (1+\Delta k.\beta k) + \Delta Y_1 (1+\lambda k.\beta k)^2 + \ldots\ldots + \Delta Y_1 (1+\lambda k.\beta k)^{t-1} \quad \text{----------27}$$

$$Y_t = Y_0 + \Delta Y_1 \left[1+(1+\lambda k.\beta k)+(1+\lambda k.\beta k)^2+\ldots\ldots\ldots+(1+\lambda k.\beta k)^{t-1}\right] \quad \text{----------28}$$

గణాంక రూపంలో

$$\frac{a\left(r^{n-1}\right)}{r-1}$$

$$= \frac{1(1+\lambda k.\beta k)^t -}{1+\lambda k.\beta k - 1} \quad \text{--------29}$$

$$= \frac{(1+\lambda k.\beta k)^t - 1}{\lambda k.\beta k} \quad \text{--------30}$$

$$Y_t = Y_0 + \Delta Y_1 \left[\frac{(1+\gamma k\,\beta k)^t - 1}{\lambda k\ \beta k}\right] \quad \text{----------31}$$

$$\Delta Y_t = I^{t-1} (\lambda k \beta k + \lambda c\, \beta c)$$

$$\Delta Y_1 = I_0 (\lambda k\, \beta k + \lambda c\, \beta c) \quad \text{--------32}$$

32 సమీకరణంను 31లో ప్రతిపాదించిన

$$Y_t = Y_0 + I_0 \left[\frac{(\lambda k\, \beta k + \lambda c\, \beta c)(1+\lambda k\, \beta k)^t - 1}{\lambda k\, \beta k}\right] \quad \text{--------33}$$

## 15.5. మూడవ పంచవర్ష ప్రణాళిక నమూనా

మూడవ పంచవర్ష ప్రణాళిక విశిష్టమైన ప్రణాళిక నమూనాను కలిగిలేదు. S. చక్రవర్తి తన ఆర్టికల్ "The Mathematical Frame work of third model" వివరించిన వివిధ సంబంధాలపై ఆధారపడి ఉన్నవి. S. చక్రవర్తి 13 సమీకరణల ద్వారా వివిధ సంబంధాలను వివరించారు.

1. మొత్తం పెట్టుబడి, మొత్తం దేశీయ పొదుపు సంకలనం మరియు నికర విదేశీ సహాయంకు సమానంగా ఉంటుంది.

   $I = \sum I_t = \sum S_t + F$

   I = పెట్టుబడి (Investment)

   S = పొదుపు (Saving)

   F = విదేశీ సహాయం (Foreign aid)

2. జాతీయ ఆదాయంలో నికర పెరుగుదల మొత్తం కాలంలో పెట్టుబడిని ఉత్పత్తి మూలధన నిష్పత్తి హెచ్చించిన మొత్తానికి సమానంగా ఉంటుంది.

   $\Delta Y = \beta_1$

   $\Delta Y$ = పెట్టుబడిలో పెరుగుదల

   $\beta$ = ఉత్పత్తి మూలధన నిష్పత్తి

3. t కాలంలో పొదుపు అనేది పొదుపు అదే కాలం మరియు t కాలంలో పొదుపుకు సమానంగా ఉంటుంది.

   $S_t = S_0 + t_\alpha$

   $\alpha$ = సంవత్సరం మొత్తంలో పెరిగిన జాతీయ పొదుపు.

4. వ్యవసాయ రంగ ఉత్పత్తి డిమాండ్ జనాభా స్థాయి మరియు తలసరి ఆదాయంపై ఆధారపడి ఉంటుంది.

   $$DA(t) = P_t \left[\frac{Y_r}{P}\right]_t^n$$

5. వ్యవసాయ రంగ ఉత్పత్తిలో పెరుగుదల అనే వ్యవసాయ రంగంలో పెట్టుబడిని మూలధన నిష్పత్తిలో హెచ్చించిన మొత్తానికి సమానంగా ఉంటాయి.

   $\Delta Y_A = \beta_A I_A$

6. మొత్తం పన్ను ద్వారా వచ్చే ఆదాయం స్వతంత్ర ప్రతిపత్తి గల పన్ను ఆదాయం + కాలంపై ఆధారపడిన పన్ను ఆదాయం

   $It = nT_t^1 + T_t^{11}$

7. పెరిగిన పన్ను ఆదాయం అనేది భారత వినియోగ సగటు, వ్యవసాయ రంగం మరియు వ్యవసాయేతర రంగం ఆదాయం పెరుగుదలకు సమానంగా ఉంటుంది.

   $$\frac{T^1}{T} = r_1 \frac{\Delta C}{C} + r_2 \frac{\Delta Y_{NA}}{Y_{NA}} + r_3 \frac{\Delta Y_A}{Y_A}$$

8. ప్రభుత్వ వ్యయం మొత్తం ప్రస్తుత వ్యయం + వెనుకకు తీసుకున్న మొత్తం పెట్టుబడి వ్యయం నిష్పత్తి

$\Sigma E(t) = E_C(t) + P:I$

9. మొత్తం పెరిగిన ప్రభుత్వ రుణం మొత్తం వ్యయంలో నుండి మొత్తం పన్ను ఆదాయం మరియు ప్రభుత్వ సంస్థల మిగులును తీసివేయగా వచ్చే మొత్తానికి సమానంగా ఉంటుంది.

$\Delta D = \Delta E_t - [\Sigma T_t + \Sigma R_t]$

10. మొత్తం ఉత్పత్తి పెరుగుదల అనేది వ్యవసాయరంగ ఉత్పత్తి మరియు వ్యవసాయేతర రంగం ఉత్పత్తికి సమానంగా ఉంటుంది.

$\Delta Y = \Delta Y_A + \Delta Y_{NA}$

11. మొత్తం పెట్టుబడి వ్యవసాయ రంగం, వ్యవసాయేతర రంగ పెట్టుబడికి సమానంగా ఉంటుంది.

12. పెరిగిన ఉత్పత్తిని వినియోగించడం లేదా పొదుపు చేయడం జరుగుతుంది.

$\Delta Y_t = \Delta C_1 + \Delta S_t$

13. వ్యవసాయ రంగ వస్తువుల డిమాండ్ పెరుగుదల వ్యవసాయరంగ వస్తువుల సప్లయి పెరుగుదలకు సమానంగా ఉంటుంది.

$\Delta D_A = \Delta Y_A$

ఈ సమీకరణాల ద్వారా ఈ నమూనాను నిర్ణయ నమూనా (Decision Model) అని చెప్పవచ్చును. రెండు చలాంకముల విలువలను తీసుకొని ఈ సమీకరణలను ఉపయోగించి వివరించవచ్చును. మూడవ పంచవర్ష ప్రణాళిక అంచనా ప్రకారం జనాభా వృద్ధి రేటు 23:1. పొదుపు రేటు 1960 - 61 లో 8.5% (శాతం) కాగా 1965 - 66 లో 11.5% శాతానికి పెరిగింది. మూడవ ప్రణాళికా అంచనాలు అధిగమించలేకపోయినది.

## 15.6. నాల్గవ పంచవర్ష ప్రణాళిక :

Manne మరియు Rudre అనే ఆర్థిక వేత్తలు ఈ నాల్గవ పంచవర్ష ప్రణాళికలు Open consitercy Model అనుగుణ్యత కలిగిన నమూనా రూపొందించారు. ఈ ప్రణాళిక రూపలకల్పనలో ప్రణాళిక సంఘంలో వివిధ విభాగాలైన ఆర్థిక విభాగం మరియు Perspective planning దీర్ఘదర్శి ప్రణాళిక విభాగంల ఆధారంగా ప్రణాళిక నమూనాను వివరించెను. (loontief) లియాన్ టిఫ్ ఉత్పాదక ఉత్పత్తి (Input - Output) మాత్రిక పద్ధతి ఆధారంగా 30 రంగముల అవిరుద్ధ నమూనా రూపొందించబడినది. విదేశీ అంశములకు లోనయిన ఆర్థిక వ్యవస్థ (Open economy) ను కలిగి ఉంది. మొత్తం స్వదేశీ వ్యయం మొత్తం భాగాన్ని, వ్యక్తిగత వస్తువుల చివర డిమాండ్‌కు మార్పు చేయుట అనేది ముఖ్యమైనా ఆర్థిక లావాదేవిలలో స్వల్పంగా మూడు రంగాలలో కొనసాగుతాయి.

1. మొదట వ్యవసాయ రంగంపై ఆధారపడి, ఘనులు, లోహము, అటవీ ఉత్పత్తులు, వినియోగ వస్తువులకు ముఖ్యమైన మూలం. రెండవది పెట్టుబడి వస్తువుల మూలం (దిగుమతి ప్రత్యామ్నాయం, మూడవది అన్ని రంగములకు చెందిన మధ్యరకం వస్తు రంగం (Universal intermediate gouds) శక్తి, ఇంధనం రవాణా రసాయనములు మొదలైనవి.

Manne మరియు Rudra పరస్పర పరిశ్రమ మాత్రిక ఉపయోగించి (inter industrial Matrix) అభివృద్ధి పరిచి మూలధన ఉత్పత్తి నిష్పత్తిని అంచనా వేశారు. డిమాండ్ అంచనాలను కూడా వివరించారు. 30 × 30 రంగం నమూనాలో 900 లో పరిశీలించి 240 శూన్య కాని ఫలితాలను కనుగొన్నారు.

నాల్గవ పంచవర్ష ప్రణాళికకు ఆచార్య. చక్రవర్తి, ఆచార్య ఇకాస్, లెఫ్బర్ మరియు ఆచార్య. పారేఖ్ తాత్కాలిక సంబంధ నమూనా CELP నమూనా వివరించారు.

### 15.6.1. CELP MODEL

ఈ నమూనా 11 రంగాలుగా విభజింపబడినది

1. వ్యవసాయ రంగం
2. గనులు
3. పరికరములు
4. రసాయనాలు
5. సిమెంటు మరియు లోహేతర రంగం
6. ఆహారం, ఆరోగ్యం, దస్తులు (clothing)
7. విద్యుచ్ఛక్తి
8. రవాణా
9. నిర్మాణం
10. గృహ నిర్మాణం
11. మిగిలిన రంగాలు

అయిదు సంవత్సరాల కాలంలో మొత్తం వినియోగాన్ని ఈ నమూనా సూచిస్తుంది.

$$\sum_{t=1}^{s} \frac{C}{(1+r)^t}$$

t = కాల వ్యవధి

r = (సామాజిక) సాంఘీక డిసౌంట్ రేటు

**CELP లక్షణాలు :**

1. ముందు నమూనాల నిర్మాణాత్మక లక్షణాలను సంకలనం

2. ప్రారంభ దశ నుండి ఆశించిన స్థాయి వరకు అభివృద్ధిని సాధించుట

3. ప్రారంభంలో పెట్టుబడికి, అమలులో నున్న పెట్టుబడికి, పూర్తి అయిన తర్వాత పెట్టుబడికి మధ్య తేడాలను గురించి స్పష్టమైన భావనను తెలియజేస్తుంది.

సాంఘీక అవస్థాపనా కార్యక్రమాలలో ఉన్న పెట్టుబడి మరియు దిగుమతులలో పాక్షిక బహిర్గత మరియు పాక్షిక అంతర్గతాలుగా పరిగణించారు.

ఈ నమూనా ద్వారా Ashok Rudra సంభవించిన లాభాలను వివరించారు.

1. యంత్రాల ద్వారా వచ్చిన ఉత్పత్తి, టక్కు ప్రాముఖ్యముగా పెట్టుబడి ద్వారా నిర్ణయించవచ్చు. ఆహార ధాన్యాలు, నూలు, జౌళి పరిశ్రమలు స్వదేశీ వినియోగం మరియు పెట్రోలియం ఉత్పత్తులు విద్యుచ్ఛక్తి అనేవి రెండింటిపై ఆధారపడి ఉన్నది.

2. గనులు ఉత్పత్తి అనేది సూక్ష్మమైన పరిశ్రమలపై దిగ ప్రత్యామ్నాయం అనే ప్రక్రీయ పై ఆధారపడి ఉంది.

## 15.7. అయిదవ పంచవర్ష ప్రణాళిక

భారత ప్రణాళిక సంఘపు దీర్ఘదర్శి ప్రణాళిక రూపొందించిన అయిదవ పంచవర్ష ప్రణాళిక నమూనా అనేది ("Technical Note on the Approach to 5th plari of Indin 1974 - 79") "అయిదవ ప్రణాళికకు సాంకేతిక వివరణ" పై ఆధారపడి ఉన్నది. అనేక రంగాలున్న వ్యవస్థలు స్థిర ఉత్పాదికత ఉత్పత్తి నమూనాను సవరించి వివరించారు. 1979 నాటికి పేదరికాన్ని నిర్మూలించి స్వావలంబనం (స్వయం ప్రయోజనం సాధించాలి) అనేది ఈ ప్రణాళిక ముఖ్య ఉద్దేశ్యం. ఈ నమూనాలో 66 రంగములు తీసుకొనబడినవి. ఉత్పాదికత, ఉత్పత్తి గుణకము మరియు రంగాల స్థాయిలో డిమాండ్ నమూనా మొత్తం ఉత్పత్తిలో రంగాల అంచనా మధ్య సంబంధము వివరించాయి.

$$X_i^t + M_i^t = \sum_{j=1}^{n} a_{ij}^t X_j^t + C_i^t + G_i^t + E_i^t + I_i^t + ST_i \text{-----------------------} 1$$

$X_i^t$ = t కాలంలో i రంగంలో ఉత్పత్తి కారకాల వ్యయం వద్ద లెక్కించిన మొత్తం ఉత్పత్తి

$M_i^t$ = t కాలంలో i రంగపు దిగుమతులు

$C_i^t$ = t కాలంలో i రంగపు ప్రైవేటు వినియోగ వ్యయం

$G_i^t$ = t కాలంలో i రంగపు ప్రభుత్వ వినియోగ వ్యయం

$E_i^t$ = t కాలంలో i రంగపు ఎగుమతులు

Sti= t కాలంలో i రంగంలో వస్తువుల స్టాకు అధికముగా ఉన్న ఉత్పత్తి

$a_{ij}^t$ = t = ఉత్పాదికత - ఉత్పాదిత గుణకము

ఆర్థిక వ్యవస్థలో సాంకేతిక లక్షణాలు ప్రభావం పరస్పర పరిశ్రమ సంబంధంపై ఉంటుంది. ఉత్పాదకత ఉత్పత్తి మాత్రిక, భౌతిక వస్తు సమతౌల్యములు ఉపయోగించబడినవి. ఒక వినియోగ ఉప నమూనా (Consumption Sub - Model) రూపొందించబడినది. దీనికి జాతీయ సాంపిల్ సర్వే మరియు ప్రయివేటు వినియోగ వ్యయ అంచనాలు ఆధారంగ తీసుకొనబడింది. ఉత్పత్తి అవకాశములు మరియు దేశీయ ఉపయోగించుకొనగల శక్తి ఆధారంగా ప్రధాన రంగములకు దిగుమతులకు ఉత్పాదికత - ఉత్పత్తి మాత్రిక ఆధారంగ ఒక నమూనా తయారు చేయబడినది. బహిర్గత అంశాలు ఆధారంగా ఎగుమతులకు నమూనా రూపొందించబడినది. ఉత్పత్తి అనేది డిమాండ్ మరియు సప్లయి ఆధారంగా అంచనా వేయటం జరిగేది ప్రవేటు వినియోగం మరియు ఎగుమతుల అంతర్గతంగా ఈ విధంగా అంచనా వేశారు.

$$M_i^t = \sum_{j=1}^{n} m_{ij}^t X_j^t + C_i^t C_i^t + g_i^t C_i^t + f_i^t + I_i^t$$

Mij = దిగుమతుల మధ్యనున్న ఉత్పాదికత గుణకము

$C_i^t g_i^t f_i^t$ = వినియోగము, ప్రభుత్వ వినియోగం, మొత్తం స్థిర పెట్టుబడి గుణకము

మొదటి సమీకరణంలో ఈ విలువలను ప్రతిపాదించినట్లైన

$$X_i^t = \sum_{j=1}^{n} \left(a_{ij}^t - m_{ij}^t\right) X_j^t + \left(1 - C_i^t\right) C_i^t + \left(1 - g_i^t\right) G_i^t + \left(1 - f_i^t\right) I_i^t$$

$$E_i^t + S_i \left(X_i^t - X_i^O\right)$$

$S_i$ = పెరుగుతున్న విల్వ గుణకం

$X_i^0$ – i రంగంలో ప్రామాణిక కాలంలో స్థూల పెట్టుబడి

పై సమీకరణాలు ప్రతిరంగంలో n వ్యవస్థలో ఒకే సమీకరణాన్ని కల్పించింది. మొత్తం అయిదవ పంచవర్ష ప్రణాళికకు పెట్టిన పెట్టుబడి అంచనాలను అమలుపరచింది. మొత్తం పెట్టుబడి అంచనా 91 శాతం. ఇందులో 58 శాతం ప్రభుత్వ రంగం, 42 శాతం ప్రైవేటు రంగం నుండి పెట్టుబడి ఉంటుంది. 27 శాతం ప్రభుత్వ రంగం నుండి, 73 శాతం ప్రైవేటు రంగం నుండి పొదుపు వస్తుంది (ప్రైవేటురంగంలో సంఘం పొదుపు కుటుంబ రంగం నుండి పొదుపు)

ప్రణాళిక రెండు చలాంకములను వివరిస్తుంది

1. మార్పులేని నాణ్యత

2. నిశ్చయించిన అసమానతలు తగ్గుదల గుణకము

అయిదవ పంచవర్ష ప్రణాళిక నమూనా సూచన ముఖ్యంగా పేదరికాన్ని నిర్మూలించి, స్వాలంబన సాధించుట

## 15.8. ఆరవ పంచవర్ష ప్రణాళిక

దీర్ఘకాలిక ప్రణాళిక సంఘం రూపొందించిన "ఆరవ పంచరవ్ష ప్రణాళికకు సాంకేతిక వివరణ" ఆధారంగా ఆరవ పంచవర్ష ప్రణాళికను రూపొందించారు. ఈ ప్రణాళిక ఉత్పాదికత ఉత్పత్తిలో 89 రంగం వర్గీకరణ ఆధారంగా స్థూల నమూనాను నిర్మాణం రూపొందించారు. ఈ ప్రణాళిక అయిదవ పంచవర్ష ప్రణాళికను పోటీ ఉంటుంది. ఈ ప్రణాళిక నమూనా (core model) మూల నమూనా మరియు చాలా ఉప నమూనా Sub model కలిగి ఉంటుంది. (core model) మూల నమూనా అంశాలను కలిగి ఉంటుంది

1. ఉత్పాదికత - ఉత్పా
2. పెట్టుబడి
3. ప్రైవేటు వినియోగం
4. విత్త వనరులు
5. దిగుమతులు
6. ఉద్యోగిత
7. దీర్ఘకాల ప్రణాళిక

(sub model) ఉప నమూనా ఉండే అంశాలు

1. వ్యవసాయము
2. ఎగుమతులు
3. జనాభా పరిమాణాలు (Demogeaphy)
4. స్వయం ప్రతిపత్తి పెట్టుబడి (authnomus investment)
5. దీర్ఘకాల లక్ష్యాలు :

వివరణాత్మక నమూనా ఉత్పాదికము, ఉత్పాదిత నమూనా, స్థూల ఆర్థిక నమూనా, వినియోగ ఉప నమూనా (consumption sub model) ను కలిగిన స్థిర లియోన్ టిఫ్ నమూనా. ఈ నమూనాను గణాంక సమీకరణంలో ఈ విధంగా వివరించాయి.

$$X_i = \sum_{j=1}^{89} a_{ij} X_i + C_i + G_i + I_i + E_i + ST_i - M_i - i$$

$X_i$ = i రంగం యొక్క మొత్తం ఉత్పత్తి

$a_{ij}$ = ఉత్పాదికము, ఉత్పాదిత గుణకము

$C_i$ = i రంగం యొక్క ప్రైవేటు వినియోగం

$G_i$ = i రంగం యొక్క ప్రభుత్వ వినియోగం

$I_i$ = i రంగం యొక్క మొత్తం స్థిర పెట్టుబడి

$ST_i$ = i రంగంలో మారుతున్న

$M_i$ = i రంగం దిగుమతి వస్తువులు, కారకేతర సేవలు

ఈ నమూనా మొత్తం 15 సంవత్సరాల కాలమును కలిగి ఉన్నవి. ఈ కాల వ్యవధిని రెండు భాగాలుగా (అనగా 1980-81 నుండి 1994 - 95) విభజించడం జరిగింది.

1. 1980-81 నుండి 1984-85 వరకు గల 5 సంవత్సరాల మధ్య కాలము

2. 10 సంవత్సరాల దీర్ఘకాల వ్యవధి (1985-86 - 1994-95)

ఆరవ పంచవర్ష ప్రణాళికలో 5.2% వృద్ధి రేటు, ఏడవ పంచవర్ష ప్రణాళికలో 5.5% వృద్ధి రేటుతో లక్ష్యాలను సాధించవచ్చు. దీని కొరకు 1979-80 ధరల ఆధారంగా GDP సూచికలైన సామాజిక ఆర్థిక సూచికలను ఎక్కువ మొత్తంలో ఉపయోగించటం జరిగింది. ఇంతే కాక వినియోగం, పొదుపు, పెట్టుబడి, ఉద్యోగిత, తలసరి ఆదాయం మరియు దారిద్ర్య రేఖకు దిగువ ఉన్న ప్రజలను కూడా తీసుకోవటం జరిగింది. సాంకేతిక వివరణ ఆరవ పంచవర్ష ప్రణాళిక యొక్క ముఖ్య లక్షణాలను వివరించింది.

1. హరడ్ మరియు డోమర్ సమీకరణాలను విస్తరించి, సవరించిన సప్లయి సమీకరణ పద్ధతి, (Accomodate sectoral disaggregation) ఆర్థిక రంగాల విచ్ఛిన్నత పెట్టుబడి ఖాళీ వివరణ ప్రశ్నలు విదేశీ వ్యాపార రంగం యొక్క ఉనికి.

2. వినియోగం మరియు దిగుమతులే కాకుండా పెట్టుబడితో లియాన్ టఫ్ ఉత్పాదికతము, ఉత్పాదిత పద్ధతిని అంతర్గతంగా (endogenining) చేసే డిమాండ్ సమీకరణాలు కలిగిన పద్ధతి (వ్యవస్థ)

3. అసమానత సంబంధాలు $M_x < R$ వస్తు సేవలు, మూలధన శ్రామికులు, విదేశీ మారకాలు, పునఃచైతన్యాన్ని ఇచ్చే ఉత్పత్తి కలిగిన మార్కెట్‌లో డిమాండ్ సప్లయిని మించరాదు.

## 15.9. ఏడవ పంచవర్ష ప్రణాళిక

ఏడవ పంచవర్ష ప్రణాళిక యొక్క స్థూల మరియు శాఖల నిర్మాణాలు ఆరవ పంచవర్ష ప్రణాళికపైన ఆధారపడి ఉంది. ఈ నమూనా యొక్క స్థూల శాఖలు అనేది 89 రంగపు ఉత్పాదికతము, ఉత్పాదిత నమూనా ఆధారపడి యున్నది. 50 రంగములుగా వర్గీకరణ చేయబడినది. 1984-85లో స్థూల జాతీయ ఉత్పత్తిలో జాతీయ పొదుపు శాతం 23.3 ఉండగా ఇది 1989 - 90 నాటిక్కి 24.5 శాతం పెరిగే అవకాశం ఉంది. ఉపాంత పొదుపు రేటు 28.4%. మొత్తం పెట్టుబడి 1984-85 కి 24.5% ను, 1989-90లో 25.9% కి పెరుగుతుంది అని భావించారు. వ్యవసాయ రంగం ఉత్పత్తిలో 4% వృద్ధి రేటును అంచనా వేసివారు. పారిశ్రామిక వస్తువులు 8.3% విద్యుత్‌చ్ఛక్తి, నీరు సప్లయి మరియు ఇంధనం 12% రవాణా 8 శాతం మరియు మిగిలిన సేవలు 6.6 శాతం పెరుగుతుంది అని అంచనా వేశారు. ఏడవ పంచవర్ష

ప్రణాళికలో జాతీయ ఆదాయాన్ని అంచనా వేశారు. వ్యవసాయ మరియు ఇతర రంగాలలో 33% (స్థూల జాతీయ ఉత్పత్తిలో) శాతం అని అంచనా వేశారు. మిగతా రంగాలైనటువంటి గనులు, తయారైన ఉత్పత్తులు, నిర్మాణము, విద్యుచ్ఛక్తి మరియు రవాణా భాగం 34.4 శాతంగా అంచనా వేశారు. మొత్తం మీద ఏడవ పంచవర్ష ప్రణాళికాంతానికి పారిశ్రామిక రంగం, వ్యవసాయరంగం మరియు సేవా రంగంలో $\frac{1}{3}$% ఆదాయం పెరుగుతుంది.

## 15.10 ఎనిమిదవ పంచవర్ష ప్రణాళిక :

ప్రణాళిక సంఘ విభాగమైన భారత ప్రణాళిక సంఘపు దర్శీదర్శి ప్రణాళిక రూపొందించిన "ఎనిమిదవ పంచవర్ష ప్రణాళిక (1992 - 97) కు సాంకేతిక వివరణ" పై ఈ నమూనా ఆధారపడి ఉన్నది. ఈ విశ్లేషణ నమూనా స్థూల ఆర్థిక నమూనాను, ఉత్పాదికత నమూనా, పెట్టుబడినమూనాను మరియు వ్యవసాయం, పరిశ్రమలు, వ్యాపారం, వినియోగం మరియు విత్త వనరులు కలిగిన 5 విభజన నమూనాలను కలిగి ఉంది.

1. స్థూల ఆర్థిక నమూనా నిర్మాణాత్మక సంబంధాలు కలిగినటువంటి స్థూల చలాంకాలైన కారకధర వద్ద GDP వద్ద మార్కెటు ధర, స్థూల నికర ఉత్పత్తి (GNP) స్థూల జాతీయ పొదుపు (GNP), స్థూల స్థిర పెట్టుబడి, వ్యయ ఆదాయ, disposable income మొత్తం వినియోగం, వస్తువుల ఎగుమతులు, దిగుమతులు మరియు కారకేతర సేవలు (non factor service) కొన్ని చలాంకములైన వినియోగం, మరియు ఎగుమతులు బహిర్గతంగా నిర్ణయించబడతాయి. ఈ స్థూల ఆర్థికనము 1991-92 ధరల ఆధారంగా 115 రంగాల ఉత్పాదికత - ఉత్పత్తి వర్గీకరణ ఆధారంగా తయారు చేయడం అయినది.

2. పెట్టుబడి నమూనా అవసరమయిన ఉత్పత్తి స్థాయిపై ఆధారపడి ఉంది

1) గమ్యమైన పెట్టుబడి (నిర్దేశించిన పెట్టుబడి)

2) మూలమైన పెట్టుబడి

గమ్యమైన పెట్టుబడి మూలంగా మార్చిన మూలధన గుణక మాత్రిక ఆధారంగా అంచనా వేయవచ్చు. ఈ అంచనాలు ఉత్పాదకము ఉత్పాదిత మాత్రికను కూడా పరిగణలోనికి తీసుకుంటారు.

(cousistency model) అనుగుణ్యాత నమూనా ద్వారా వృద్ధి రేటు, వివిధ రంగాల ఉత్పత్తి ప్రక్రియను ఈ ప్రణాళికలో వివరించడమైనది. డిమాండ్ (Final demand) లో ముఖ్యమైన భాగాలు. ప్రైవేటు వినియోగం, ప్రభుత్వ వినియోగం, పొదుపు, పెట్టుబడి బహిర్గత నిర్ణయకాలు ఉపనమూనాలో పనిచేస్తాయి. గత సమాచారంతో ఆధిపత్యం గల (Parametem) పై ఉపనమూనా ఆధారపడి ఉంటుంది. నమూనా గణాంకల ఆధారంగా ఎనిమిదవ పంచవర్ష ప్రణాళిక అంచనాలను (gross value added) at factor cost ప్రణాళిక వృద్ధి రేటు ఈ విధంగా ఉన్నాయి. వ్యవసాయరంగం 3.1 శాతం, ఘనులు 8 శాతం, తయారీ వస్తువులు 7.3 శాతం, విద్యుచ్ఛక్తి ఇంధనం, మరియు నీరు 7.8 శాతం, నిర్మాణం 4.7 శాతం, రవాణా 6.7 శాతం, సమాచారం (Communication) 6% మరియు మిగిలిన సేవలు 6 శాతం.

8 వ పంచవర్ష ప్రణాళిక కూడా దీర్ఘదర్శి ప్రణాళిక వల్ల 15 సంవత్సరముల కాలం కలిగి ఉంది. (1991 - 92 నుండి 2006 - 07) దీర్ఘకాల సామాజిక అవసరాలు, దీర్ఘకాల క్షేత్రములు మరియు అభివృద్ధికి అవకాశం ఉంది. దీర్ఘకాల వృద్ధి విశ్లేషణ వివరణ అనేది జనాభా సరళి, వనరుల లభ్యత, ఉద్యమిత వనరులు, సాంకేతిక పరిజ్ఞానం పై ఆధారపడి ఉంటాయి.

8 పంచవర్ష ప్రణాళిక అంచనాలు గణనన స్థూల ఆర్థిక నమూనా, అమగుణ్యత (Cousistency models) ఉత్పాదిక - ఉత్పాదికత నమూనా ఆధారంగా వివరించారు. వృద్ధి యొక్క స్థూల (paratmetem) అంచనాలు.

1. 1992-97 లో వార్షిక స్థూల దేశీయ ఉత్పత్తి వృద్ధి రేటు 5.6 శాతం

1997 - 2002 లో వార్షిక స్థూల దేశీయ ఉత్పత్తి వృద్ధి రేటు 6.05 శాతం

2002 - 2007 లో వార్షిక స్థూల దేశీయ ఉత్పత్తి వృద్ధి రేటు 6.51 శాతం

2. వార్షిక పొదుపు రేటు 21.6 శాతం - 1992-97

వార్షిక పొదుపు రేటు 23.2 శాతం - 1997 - 2002

వార్షిక పొదుపు రేటు 25.4 శాతం - 2002 - 2007

3. వార్షిక వినియోగ రేటు 1992-97లో 5.6 శాతం

వార్షిక వినియోగ రేటు 1997 - 2002 లో 5.62 శాతం

వార్షిక వినియోగ రేటు 2002 - 2007 లో 6.18 శాతం

## 15.11 తొమ్మిదవ పంచవర్ష ప్రణాళిక :

తొమ్మిదవ పంచవర్ష ప్రణాళిక (1997-2002) నమూనా 8 వ పంచవర్ష ప్రణాళికపై ఆధారపడి ఉంటుంది.

ప్రమేయాలు :

1. ప్రణాళిక ప్రాతిపదిక సంవత్సరంగా 1996-97 తీసుకున్నాము.

2. గణాంకములు 1996-97 ధరలు ఆధారంగా లెక్కించారు.

3. ప్రభుత్వ మరియు మొత్తం దేశీయ పొదుపు సరళి

4. ప్రభుత్వ పొదుపులో ప్రభుత్వ పాత్ర ముఖ్యమైన దోహదకారి

   1. సబ్సిడీలను మెరుగుపరచుట 2. GDP లో ప్రభుత్వ వినియోగ వ్యయం భారం

5. ప్రణాళిక కాలంలో కేంద్రంలో 4 శాతం కోశలోటు బడ్జెట్, అంచనా 4 శాతం సాధించుటకు ప్రభుత్వ పెట్టుబడి

6. ICOR (Incremental capital output ratio) అవస్థాపనా సౌకర్యమైన పెట్టుబడి పెట్టుట ద్వారా 4.3 శాతం పెంచుట.

పై ప్రమేయాలు ఆధారంగా దీర్ఘదర్శి ప్రణాళిక రెండు రకాల వృద్ధి ప్రక్రియాలు కలిగి ఉంటుంది.

1. వార్షిక GDP వృద్ధి అంచనా రేటు 6.2 శాతం

2. వార్షిక (aceeterateal GDP) 7 శాతం

9 వ పంచవర్ష ప్రణాళిక ముఖ్య లక్ష్యం సామాజిక న్యాయం మరియు సమానత్వపు వృద్ధి. ఈ ప్రణాళిక నమూనా కాల వ్యవధిలో జనాభా వృద్ధి రేటు 1.57 శాతం, శ్రామిక శక్తి 2.85 శాతం.

## 15.12 పదవ పంచవర్ష ప్రణాళిక :

పదవ పంచవర్ష ప్రణాళిక లక్ష్యం ఆర్థిక వ్యవస్థ 8 శాతం వృద్ధి

లక్ష్యాలు :

1. 2012 కి 15 శాతం, 2007 కి 5 శాతం పేదరికాన్ని తగ్గించుట
2. ఈ ప్రణాళిక లబ్ధిపొందే ఉద్యోగితా అవకాశాలు కల్పించుట
3. 2003 నాటికి అందరికీ ప్రాథమిక విద్య
4. అక్షరాస్యతల అంతరాన్ని 2007 నాటికి 50 శాతం తగ్గించుట
5. 2001 - 2011 దశాబ్ద కాలంలో జనాభాను 16.2 శాతానికి తగ్గించుట
6. ప్రణాళిక కాలంలో 75 శాతం అక్షరాస్యతను పెంచుట
7. శైశవ మరణాల రేటు తగ్గించుట
8. ప్రసూతి మరణాల రేటు తగ్గించుట
9. 2007 కి 25 శాతం, 2012 కి 33 శాతం అడవుల పెంపుదల
10. అన్ని గ్రామాలకు మంచినీటి సౌకర్యం కల్పించుట
11. 2007 నాటికి కాలుష్య భరితమైన నదులను పరిశుభ్రపరచుట.

## 15.13 ప్రణాళిక నమూనాల నుండి కొన్ని అంశాలను తొలగించుట :

భారతదేశ ప్రణాళిక నమూనాలలో విస్మరించిన కొన్ని అంశాలను అశోకరుద్ర (Ashok Ruder) వివరించారు.

1. ప్రణాళిక నమూనాలు సామాజిక, రాజకీయ, చారిత్రాత్మక కారణాలను గురించి వివరించలేదు. ప్రణాళిక నమూనాలు మిశ్రమ వ్యవస్థ కలిగిన భారత ఆర్థిక విధానంలో వ్యవసాయరంగంపై జనాభాలో ఎక్కువ శాతం ఆధారపడి ఉన్నారు అనే అంశాన్ని విస్మరించి నిర్మాణాత్మక లక్షణాలు వివరించుటలో విఫలం అయినది.
2. ప్రణాళిక నమూనాలో ప్రకృతి సహజ వనరులను ఉద్యోగితను నిర్లక్ష్యం చేశారు.
3. ప్రణాళిక నమూనా మానవ వనరుల పాత్రను విస్మరించారు.
4. ప్రణాళికా నమూనాలో వ్యవస్థాపన మూలధనంను నిర్లక్ష్యం చేశాయి

ఎ) విద్య, ఆరోగ్యం

బి) శాస్త్ర సాంకేతిక పరిశోధన

సి) రోడ్లు, బిల్డింగులు, బ్రిడ్జిలు, నౌకాశ్రయం, విమానాశ్రయం, వాణిజ్యం మరియు (Communication) సమాచారం

డి) రక్షణ

ఈ) చట్ట పరిపాలన

యఫ్) నివాస ఇల్లు

జి) నగర పాలన మరియు మున్సిపల్ నిర్మాణం

5. ఈ ప్రణాళిక నమూనాలో అంతర్గత నమూనా ఆధారంగా పాక్షిక ఉత్పత్తి ఉత్పాదికము, పెట్టుబడిని నిర్ణయించబడమైంది. కాని బహిర్గత డిమాండ్ ప్రాముఖ్యం కూడా చాలా ఉంటుంది.

6 ఈ నమూనా ఆర్థిక వ్యవస్థలో ప్రవర్తనా పద్ధతులను నిర్లక్ష్యం చేసింది. వినియోగ వస్తువులు సప్లయి మరియు ఇతర దేశీయ పొదుపుల మధ్య సంబంధం, ఆదాయ పంపిణీల మధ్య సంబంధాన్ని పరిశీలించి వివరించాలి.

## 15.14 లోపాలు :

1. ఒక రంగం నుండి ఇంకొక రంగం మధ్య పరస్పర సంబంధం కలిగిన నమూనాలు భారతదేశంలో అభివృద్ధి పరచలేము
2. ఈ ప్రణాళికలు సరళరేఖయమైన (Linearity) అనే ప్రమేయంపై ఆధారపడి ఉన్నాయి. లియోంటిఫ్ ప్రమేయం పైన స్థిర గుణకం, అపరిమితం, పరిమితమైన లభ్యత తర్కము జరుగుతూ ఉంది. కాబట్టి వివిధ రకాలైన ఉత్పాదికములు ప్రణాళికలో అమలు పరుచలేము.
3. ఈ నమూనా సాంకేతిక మార్పుపై నిర్హేతుకమైన ప్రవర్తన కలిగి ఉంది. అందువలన ప్రణాళిక రూపకల్పనలు ఈ నమూనాలను మార్గదర్శకం కానీవు.
4. గుణకములో మార్పులు నిర్హేతుకమైనవి.
5. ప్రణాళిక నమూనాలు స్పష్టమైన ప్రకటనలు ఉపయోగించలేదు.

## 15.15. ఉపయోగములు

1. యంత్రాల ఉత్పత్తి ఉక్కు పెట్టుబడి స్థాయిని బట్టి నిర్ణయిచడం జరిగింది. దీనిపై ఆహార ధాన్యాలు, ఊలు వస్త్రాలు, దేశీయ వినియోగం మరియు పెట్రోలియం ఉత్పత్తి, విద్యుచ్ఛక్తి ఆధారపడి ఉంటాయి.
2. దిగుమతి ప్రత్యామ్నాయ పథకం ప్రకారం లోహ పరిశ్రమ ఉత్పత్తి చాలా సున్నితమైనది.
3. దిగుమతి ప్రత్యామ్నాయ పథకం ప్రకారం మొత్తం పెట్టుబడి ప్రభావితమైనది.
4. GDP కంటే వేగంగా పెట్టుబడి రేటు ఉండాలి.
5. ఆదాయ పంపిణీలో అసమానతలలోని తగ్గుదల ఉత్పత్తి విధానంలో మార్పును తీసుకువస్తుంది. ఈ మార్పు ఆహార ధాన్యాల డిమాండ్ తగ్గించి, తయారీ వస్తువుల డిమాండ్ పెంచుతుంది
6. సహాయ ప్రక్రియ వలన వినియోగం, పెట్టుబడి వృద్ధిలో తగ్గుదల, స్వావలంబనకు దారి తీస్తుంది.
7. స్వావలంబన సాధించుట వలన మూలధన సాంద్రత కలిగిన దిగుమతి ప్రత్యామ్నాయ రంగంలో పెట్టుబడి భాగము ఎక్కువగా ఉంది.
8. విదేశీ సహాయం మొత్తం వినియోగాన్ని వేగంగా పెంచుతుంది అంతేకాక పొదుపు నిరోధకాలు కూడా లేవు
9. ఒక స్థాయి వద్ద పొదుపు నిరోధకాలు నిర్మాణాత్మకాలు కావు
10. పొదుపు నిరోధకాలు లేనప్పుడు విదేశీ సహాయం వ్యక్తిగతమైన పొదుపును పెంచుతాయి.

## 15.16. ముగింపు

ఈ ప్రణాళిక ప్రయోజకత అనేది వాటి పనితనముపై ఆధారపడి ఉంటుంది. ఇకాస్ మరియు పరేఖ్ (Eckaus and Parekh) ఈ నమూనాలను అంచనా వేశారు. వీరి పరిశీలనలను అధికార పూర్వకంగా వివరించారు. వీరి ప్రకారం ఆర్థిక లక్ష్యాలకు పరస్పర రంగ సంబంధాల అనుగుణ్యత (consistant) వివరణను కల్పించాలి. దేశీయ లక్ష్యాలు మరియు అన్ని రకాల అభివృద్ధి నమూనాలు కలసి ప్రయోజనం కొరకు నిర్ణయం తీసుకున్నట్లైనా ఈ లక్ష్యాలను సాధించవచ్చు ఈ నమూనాలు సాంకేతిక పరిజ్ఞాం ఉపయోగించి మరింత అభివృద్ధి సాధించుటకు ఎటువంటి పద్ధతులను ఉపయోగించాలో సూచిస్తాము.

## 15.17. ముఖ్య పదాలు

| | | |
|---|---|---|
| Planning Commission | - | ప్రణాళిక సంఘం |
| Sophisticated | - | అభివృద్ధి చెందిన ఆధునిక |
| Vicious circle of Poverty | - | పేదరిక విషవలయం |
| Marginal output capital ratio | - | ఉపాంత ఉత్పత్తి మూలధన నిష్పత్తి |
| Perspective planning | - | దీర్ఘదర్శి ప్రణాళిక |
| Input - output matrix | - | ఉత్పాదిక - ఉత్పత్తి నమూనా |
| Open economy | - | విదేశీ అంశాలకులోనయిన ఆర్థిక వ్యవస్థ |
| Structural chartateristics | - | నిర్మాణాత్మక లక్షణాలు |
| Self - reliance | - | స్వాలంబన |
| autonomus investment | - | స్వయం ప్రతిపత్తి కలిగిన పెట్టుబడి |
| Demography | - | జనాభా పరిణామం |
| Gross Domestic product | - | స్థూల దేశీయు ఉత్పత్తి |
| disposable income | - | వ్యయర్హ ఆదాయం |
| Consistency Model | - | అనిరుద్ధ నమూనా |
| Linearity | - | ఏక ఘాతము (సరళరేఖీయమైన) |

## 15.18. నమూనా ప్రశ్నలు :

1. వివిధ పంచవర్ష ప్రణాళికలు అనుసరించిన వృద్ధి నమూనాలను వివరించుము
2. ప్రణాళిక నమూనాలను వివరించి లోపాలను విశ్లేషించుము
3. ప్రణాళిక నమూనాలను వివరించి అభివృద్ధి చెందుతున్న దేశాలలో వాటి ఉపయోగితను తెలుపుము
4. నమూనా అనగానేమి ? ప్రణాళిక నమూనా ఉద్దేశ్యాలను వివరింపుము.

## 15.19. చదువదగిన గ్రంథాలు


(1) S.K. Misra & V.K. Puri : Indian economy, Himalaya publishing House

(2) Sundaram & Radm datta : Indian economy

(3) Dhas : Dimensious of Indian Economy

(4) R.K. Lekhi : Economics of Development and Planning, Kalyani puslishers

(5) M.L. Jhengan : Theory of Economic Development & planning, (p) Ltd. publication

(6) Misra & Puri : Economics of Growth Dimensions